


**"నువ్వు ఎవరినైనా ప్రేమించావా?" రమ్య అడిగిన ప్రశ్నకి, రాస్తున్న నా చేతిలోంచి పెన్ జారిపోయింది. ఆ తడబాటు ఒక లిప్తకాలమే! మళ్ళీ పెన్ చేతిలోకి తీసుకుని-**

**"ప్రేమంటే?" అన్నాను.**

**"అయ్యో మందారా... నీకెలా చెప్పాలీ? అతన్ని చూడకపోతే నాకు అన్నం సహించదు. నిద్ర రాదు, అస్తమానం అతనే గుర్తొస్తాడు. అతను ఫోన్ చెయ్యకపోతే పిచ్చెక్కిపోతుంది. పట్టించుకోవట్లేదు అనిపిస్తే ఏడుపొస్తుంది. అసలు అతనితో తప్ప ఎవరితో మాట్లాడాలనిపించదు.. ఒకవేళ మాట్లాడినా అతని గురించే మాట్లాడాలనిపిస్తుంది..."**

ఇరవై రెండేళ్ళ అమాయకమైన ఆడపిల్ల లవ్‌ని తనకి తెలిసిన విధంగా డిఫైన్ చేస్తోంది. నేనీ వయసుదాటి ఏడేళ్ళు అయింది.

"ఇరవై తొమ్మిది ఏళ్ళు వచ్చాయి. ఆ వయసుకి నాకు తొమ్మిదేళ్ళ కొడుకున్నాడు తెలుసా? ఇంకా పెళ్ళికి తొందర లేదంటుంది. దానికి మీరేమో వంతపాడ్తారు..." అని అమ్మ అస్తమానం నాన్నతో నా పెళ్ళీడు దాటి పోయిందని కన్‌ఫర్మ్ చేస్తుంటుంది!

"అక్కా... మాట్లాడవేం? నువ్వు ఎవరినైనా ప్రేమించావా?" రమ్య మళ్ళీ అడిగింది.

"చూడు... మీ అక్క పెళ్ళి వారంలో వుంది. మనం ఇంకా శుభలేఖల మీద పేర్లు రాయడంలోనే వున్నాం. పిన్ని కొన్ని బజారుపనులు కూడా అప్పజెప్పింది నాకు... త్వరగా వాటికి పసుపుపెట్టి, కవర్లలో పెట్టు... అన్నట్లు నీ బట్టలు టైలర్ ఇచ్చాడా? సౌమ్య ఫ్రెండ్స్ రెండు రోజుల ముందే వస్తున్నారు అంది. వాళ్ళకి ఎదురింటి మేడ మీద రూమ్స్‌లో ఏర్పాట్లుచెయ్యాలి... పద... త్వరగా కానీ..." అని లేచాను.

"వినయ్ వస్తాడంటావా? అమ్మా నాన్నా ఏం అనుకుంటారో అని రావడం మానేస్తాడేమో.. ప్రొద్దుటనుండీ ఒక్కసారి కూడా ఫోన్ చెయ్యలేదు! అతని కోసమే రెడ్ ఘాగ్రా కుట్టించుకున్నాను. తనకి నేను చెవులకి పెట్టుకునే పొడవాటి జూకాలంటే కూడా చాలా ఇష్టం తెలుసా.. అసలు వినయ్‌కి.."

రమ్య మళ్ళీ తన ధోరణిలో పడింది. "నేను పనివాళ్ళకి ఎదురింటి రూమ్స్ చూపించి, కడిగి శుభ్రం చెయ్యమని చెప్పివస్తా... పూనే నుండి విజయత్తా, నారాయణ మావయ్యా వస్తున్నారు... స్టేషన్‌కి ఎవరైనా వెళ్ళారో లేదో అన్నయ్యకి చెప్పాలి..." అంటూ ఆ గదిలోంచి బయటపడ్డాను.

తాతయ్య దగ్గు వినిపిస్తోంది.

"మా దగ్గరకి కూడా వచ్చి కొన్నాళ్ళు వుండండి మావయ్యా" నారాయణ మావయ్య గొంతు వినిపించి లోపలికి నడిచాను.



"ఆయనకి కొడుకులంటేనే ప్రేమ! నా దగ్గరికి రారు" విజయత్త నిష్టూరం.

"మందారా... పప్పన్నం ఎప్పుడు పెట్టిస్తావే?" మావయ్య నన్ను చూసి హాస్యం ఆడాడు.

"అప్పుడే ఏం తొందరలెండి.. దానికన్నా చిన్నది రమ్య పెళ్ళి కూడా అయ్యాకా ఆలోచిస్తుంది!" అత్తయ్య హాస్యం అనుకుంటూ పుల్లవిరుపు మాటలు విసుర్తుంది.


"ఎంతసేపైంది వచ్చి మావయ్యా? స్టేషన్‌కి ఎవరొచ్చారురా?" అడిగాను.

"మీ అన్నయ్య వచ్చాడులే. మీ వదినకి ఏవో పరీక్షలటగా రాలేదని చెప్పాడు. అయినా పెళ్ళయి ఐదేళ్ళు కావస్తోంది. పిల్లాపీచు లేకుండా ఇంకా చదువులెందుకటా?

ఆస్ట్రేలియాలో బాగానే సెటిల్ అయ్యారుగా! ఎంత చదివినా డాక్టర్లనేగా అనేది?" అన్నాడు మావయ్య.

మా చిన్నప్పుడు ఈయనకి పూనాలో పెద్ద ఉద్యోగం అని గొప్పగా చెప్పేవారంతా. విజయత్త కూడా పుట్టింటికొస్తే హిందీ మాటలు వాడుతూ అతిశయం చూపించేది! ఇప్పుడు ప్రతి వాళ్ళ పిల్లలూ, విదేశాలలో వుండడంతో వీళ్ళ పూనా గొప్ప తగ్గింది. అందుకే ఆయనకి చిరాకు!

తాతయ్య నా మొహంలో చిరాకును గమనించి "విజయా.. వెళ్ళి స్నానాలు చేసి ఫలహారాలు చెయ్యండమ్మా.." అన్నారు.



"బావా... ఎప్పుడు వచ్చితివీ.." అని హాస్యంగా పద్యం పాడుతూ చిన్నబాబాయ్ గదిలోకి వచ్చాడు.

"ఇప్పుడే వచ్చాం వేణూ... మీ ఆవిడా, సుపుత్రుడూ వచ్చారా?" మావయ్యా అడిగాడు.

"వాళ్ళావిడకి ఉద్యోగం కదా... సెలవు దొరికిందో లేదో పాపం?" విజయత్త, చిన్నమరదలి మీద చురకవేసే అవకాశం వదులుకోలేదు.

"పిల్లలు వున్నవాళ్ళకి ఖర్చు లెక్కువ అక్కా... ఇద్దరం చేస్తే కానీ గడవదు....." వేణుబాబాయ్ ఎదురుదెబ్బ కొట్టాడు.

విజయత్త మొహం చిన్నబోయింది. వీళ్ళకి పిల్లలు లేరు. అలా అని ఎవరి పిల్లల్నీ ప్రేమగా చేరదియ్యడం నేనెప్పుడూ చూడలేదు.

"అక్కా... వదిన నీ కోసం పూతరేకులు చుట్టించింది. మా ఆడబిడ్డకి ఇష్టం! ఓ యాభై తీసి విడిగా పెట్టండి అని వంటవాళ్ళతో చెప్తుంటే విన్నా. పద!" అని అంతలోనే హాస్యం ఆడాడు బాబాయ్.

చిన్నప్పుడు బాబాయ్‌తో "ఇవి తినేవి కావు! కాయితపు చుట్టలు" అని చెప్పి, విజయత్త బాబాయ్‌వి కూడా లాక్కుని తినేసేదిట. అంతిష్టం అని బామ్మ బతికున్నప్పుడు చెప్పేది.

"మందారా..." అని పిలుస్తూ పిన్ని గదిలోకి వచ్చింది.

"లక్ష్మీ... పనులన్నీ మందారే చేస్తున్నట్లుంది.

## కొత్త సీరియల్ ప్రారంభం

మీ తోడికోడలుకి రావడానికి తీరుబడి అవలేదా?" అడిగింది విజయత్త. ఈసారి మా అమ్మ మీద విసురు.

"నిర్మలక్కయ్యకి నాలుగురోజులుగా చలికి ఆయాసం వస్తోంది. అందుకే నేనే రెస్ట్ తీసుకోమన్నాను. బావగారూ, శ్రీరాం, మందారా అంతా పెళ్ళి పనుల్లో తెగ తిరుగుతున్నారు పాపం!" అంది లక్ష్మి పిన్ని.

"పదండి స్నానాలు చేద్దాం. నాకు ఆకలేస్తోంది" అని లేచి విజయత్త "టిఫిన్లు వంట వాళ్ళే చేసారా?" అడిగింది.

"ఔను వదినా... ఉప్మా కాదులే... నీ కోసం పూరీ కూరా చేయించాను" అంది పిన్ని నవ్వుతూ.

ఎవరింటికెళ్ళినా ఉప్మా పెడ్తే హేళన చేస్తుంది విజయత్త.

విష్ణు బాబాయ్‌కీ, లక్ష్మి పిన్నికీ ఇద్దరూ ఆడపిల్లలే. మొదటి పిల్ల సౌమ్య పెళ్ళి చేస్తున్నారు.

మా నాన్న ఇంటికి పెద్దవాడు. తరువాత విజయత్త. ఆవిడ వెనకాల ఇద్దరు బాబాయ్‌లు.

మా నాన్న ఆంధ్రాబ్యాంక్‌లో చేసి రిటైరయ్యారు. అన్నయ్య మెడిసిన్ చేసి, తనతో బాటు చదువుకున్న శృతిని పెళ్ళి చేసుకుని ఆస్ట్రేలియాలో సెటిల్ అయ్యాడు. నేను సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా ఉద్యోగం చేస్తున్నా, పెళ్ళి కాలేదు కాబట్టి ఇంకా సెటిల్ అవలేదని పెద్దవాళ్ళ అభిప్రాయం.

వేణుబాబాయ్‌కి ఇద్దరూ మగ పిల్లలే. ఇంకా ఇంటర్ మీడియెట్, ఇంజనీరింగ్ ఫస్ట్ ఇయర్ చదువుతున్నారు. రాధ పిన్ని కూడా టీచర్‌గా గవర్న

# ప్రేమలో పడిందట!



**రెండుసార్లు ప్రేమ విఫలమైన తరువాత బిపాసా బసు మరో వ్యక్తితో ప్రేమలో పడిందట! ఈ విషయాన్ని ఆమె స్వయంగా చెప్పుకొచ్చింది. ఓ వ్యక్తితో గాఢంగా ప్రేమలో పడిందట! వీరిద్దరూ కలిసి తిరగడం బాలీవుడ్ జనాల కంట్లో కూడా పడింది. ఈ ప్రేమన్నా పెళ్ళి దాకా వెళుతుందా? అన్న అనుమానం కొందరు వ్యక్తం చేస్తుండగా, బిపాసా మాత్రం తమ ప్రేమ ఫలిస్తుందన్న ధీమాతో వుంది.**

మెంట్ ఉద్యోగం చేస్తుంది.

"చంద్రుడు నిర్మలొదిన్ని కింద నడవనీయడు. అంత గారాబం" అంటుంది నాన్న గురించి విజయత్త.

అమ్మకి ఆరోగ్యం తక్కువ. అందుకే నాన్న కాస్త కేర్ తీసుకుంటారు. అదీ హేళనే అత్తకి.

"తాతయ్యా మందులు వేసుకున్నావా?" అని ఆయన మందులు డబ్బా తెరిచాను.

"చంద్రుడు ఇచ్చాడులే, నువ్వెళ్ళి లక్ష్మి పిన్నికి తోడుగా వుండు. విజయ నాలికకి పదునెక్కువ!" అన్నాడు తాతయ్య.

నాన్నపేరు చంద్రశేఖరం అయితే ఇంట్లో అంతా చంద్రుడు అని పిలుస్తారు.

"మందారా...." పిన్ని కేక వినిపించింది.

"వస్తున్నా పిన్నీ..." అని అటు నడిచా.

"ష్... ఏవిటది?... ఇంక ఆరు రోజులు.... అప్పుడే అంత తొందరైతే ఎలా?" బాల్కనీలో సౌమ్య ఫోన్‌లో మాట్లాడ్తోంది. నేను అటు చూసేసరికి సిగ్గుపడి పోయింది. "శ్రీనాథా?" రహస్యంగా అడిగాను. తల ఊపింది.

నేను నవ్వి వంట గదికేసి నడుస్తుంటే, రమ్య వేసిన ప్రశ్న గుర్తొచ్చింది.

"నువ్వు ఎవరినైనా ప్రేమించావా?"

ప్రేమించానా?

పొగమంచు అని అస్పష్టంగా ఒక రూపం నా కేసి వస్తున్నట్లు అనిపించింది.

అతను ఎవరు? నాకేమౌతాడు?

అతన్ని నేను ప్రేమించానా?

అసలెక్కడుంటాడు?

నాకు అతను పూర్తిగా తెలుసా?

ఆలోచనలో పడ్డాను.

●●●

శాన్‌ఫ్రాన్సిస్కోలో ఫ్లైట్ ల్యాండ్ అవుతుంటేనే ఆ స్టేట్ నేను చూసిన మిగతా అన్ని యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలోకి అందమైనదని అర్థమై పోయింది.

ఆకాశంలో ఎవరో బంగారు మెట్లతో ఒక వంతెన నిర్మించినట్లు, గోల్డెన్ గేట్ మెరుస్తూ కనిపిస్తోంది.

చలి రివ్వున కొడ్తోంది. మబ్బులు తెరచాపలు వీస్తాయి.

కళ్ళు విప్పార్చుకుని ఎదురైన ప్రతి వ్యక్తినీ చూస్తున్నాను. ప్రతి అనుభవాన్నీ స్మృతి పథంలో పొందు పరుచుకుంటున్నాను. బ్యాగేజ్ కలెక్ట్ చేసుకున్నాక ఎదురుగుండా వున్న గడియారం కేసి చూసాను. టైం తొమ్మిది అవుతోంది. బయట ఇంకా వెలుతురు వున్నట్లే వుంది. నాలో చలీ, భయం ఒకేసారి కలిగాయి. గ్లౌజెస్ వేసుకున్న చేతివేళ్ల కోటు జేబులోంచి తీసి కాయిన్స్ లెక్కపెట్టుకుని పే ఫోన్ కేసి నడిచాను.

శాలిని మతిమరుపు నాకు తెలుసు! ఒకవేళ నన్ను పికప్ చేసుకోవటం మర్చిపోయిందేమో అనిపించింది. పాకెట్‌లోంచి చిన్న డైరీ తీసి నెంబర్ చూసి డయల్ చేసాను.

చాలాసేపు రింగ్ అయి కట్ అయిపోయింది.

భయం పెరిగింది. మళ్ళీ డయల్ చేసాను. ఈ సారి కూడా సేమ్. చాలా రింగ్ లొచ్చాక కట్ అయిపోయి వాయిస్ మెషిన్‌లో నా మెసేజ్ రికార్డు చెయ్యమని చెప్తోంది.

"నేను... మందారనే శాలూ... నువ్వు ఎయిర్ పోర్ట్‌కి రాలేదా? నాకు భయం వేస్తోంది. వెంటనే రా!" అని ఫోన్ పెట్టేసాను.

వెంకట్ మావయ్యా "ఇంకో నాలుగురోజులు డల్లాస్‌లోనే వుండి ఇండియా వెళ్ళు. ఎందుకు శాన్‌ఫ్రాన్సిస్కో వెళ్ళడం? చలి చాలా వుంటుంది ఇక్కడకన్నా.." అన్నాడు. భారతి అత్తయ్యా పిల్లలు నిక్కీ, కిరణ్‌లు వుండమని బతిమిలాడారు. నేనే వినకుండా "మా శాలూని చాలా మిస్ అవుతున్నాను" అని వచ్చేసాను.

ఇంకోసారి ట్రై చేస్తుంటే ఒక అమెరికన్ యువతి విసుగ్గా చూడడం కనిపించింది. ఆమె వెనకాల క్యూలో ఇంకో నలుగురు వున్నారు.

మొహమాటం వేసి "సారీ" అంటూ బయట కొచ్చేసి మళ్ళీ లైన్‌లో చివర నిలబడ్డాను. ఒక్కొక్కరే ఫోన్‌లో మాట్లాడి వెళ్తున్నారు. కొంతమంది తమ సెల్‌ఫోన్లూ, లాప్‌ట్యాప్‌లూ చార్జ్ చేసుకుంటూ, నేలమీద కాళ్ళు జాపుకుని కూర్చుని కనిపించారు. నిక్కీ తన సెల్‌ఫోన్ ఇస్తానంది. నేనే వద్దన్నాను.

నా టర్న్ వచ్చి మళ్ళీ పే ఫోన్‌లో కాయిన్‌వేసి శాలూ నెంబర్ డయల్‌చేసాను. ఈసారి పలికింది. కానీ శాలూ కాదు. ఒక మగ కంఠం.

"హలో..."

"హలో... ఈజ్ శాలినీ దేర్?" భయంగా అడిగాను.

"నో! ఐ గెస్ షీ ఈజ్ ఔట్ ఆఫ్ స్టేషన్ ఫర్ ఎ వైల్... హర్ సెల్ ఫోన్ ఈజ్ విత్ మీ... ఎనీథింగ్ టూ కన్వే?" అని స్టైలుగా అడిగాడు.

"శాలూ.... శాలూ లేదా? సారీ... ఐయామ్ ఫ్రం ఇండియా.. ఐ నో నోవన్ హియర్ ఎక్సెప్ట్ శాలూ... ప్లీజ్ గివ్ హర్ అదర్ నెంబర్ ఇఫ్ యూ హేవ్?" అని ఆల్‌మోస్ట్ ఏడుపు గొంతుతో అడిగాను.

"మీరు ప్రస్తుతం ఎక్కడున్నారు?" అతను అచ్చమైన తెలుగులో అడిగాడు.

"శాన్‌ఫ్రాన్సిస్కో ఎయిర్‌పోర్ట్‌లో... టెర్మినల్ ఫైవ్... గేట్ ఫోర్‌లో..."

"నాకో గంట పడ్తుంది రావడానికి... మీరు స్టార్‌బక్స్ కెళ్ళి ఒక కపచినో ఆర్డర్ ఇచ్చి, తాగుతూ

**పెళ్ళికాని ఇరవై తొమ్మిదేళ్ళ సాఫ్ట్‌వేర్ ఇంజనీరు మందారమాల. ముగ్గురన్న దమ్ములు, ఓ చెల్లెలు. దిట్టంగా బంధువులూ ఉన్న కుటుంబంలో పెద్దకొడుకు కూతురీ మందారమాల. ఆఫీసు పనిమీద మొదటి సారి అమెరికా వచ్చింది. శాన్‌ఫ్రాన్సిస్కోలో తన స్నేహితురాలు శాలినీని నమ్ముకుని అక్కడ ఏర్‌పోర్ట్‌లో దిగింది. కానీ శాలినీ హేండ్ ఇచ్చింది. మందారమాలని సంజయ్ పికప్ చేసుకుని తీసుకెళ్ళాడు.**



**భార్య:** ఎందుకలా గంట నుంచి చెవి తెగిన మేకలా అరుస్తున్నారు?



**భర్త:** చూడు వీడికి చెవుడొచ్చింది. నేను ఎంత అరిచినా నా వైపు అస్సలు చూడడం లేదు.

**భార్య:** వాడికి చెవుడు కాదు. మీకు చత్వారం ముదిరిపోయింది. వాడు మన అబ్బాయి కాదు. ఎదురింటి అబ్బాయి.

కూర్చోండి...

బై ది బై... నా పేరు సంజయ్... మే ఐ నో యువర్ నేమ్?" అడిగాడు.

"సారీ, మందార... మందారమాల..." అన్నాను.

అతను పెట్టేసాడు.

నాకు శాలూ మీద చెప్పలేనంత కోపం వచ్చింది. వెంకట్ మావయ్య నాతో బాటే ఎయిర్ పోర్ట్ కొచ్చి బిజినెస్ పని మీద సియాటిల్ వెళ్ళాడు. భారతి అత్తయ్యకి డ్రైవింగ్ రాదు. పిల్లలింకా చిన్నవాళ్ళు.

మళ్ళీ వెనక్కి వెళ్ళిపోదామన్నా అక్కడ అర్ధ రాత్రి అవుతుంది. వాళ్ళని ఇబ్బంది పెట్టిన దాన్ని అవుతాను.

సంజయ్ వచ్చేవరకూ స్టార్‌బక్స్‌లో వెయిట్ చెయ్యడం తప్ప గత్యంతరం లేదు.

వెళ్ళి అతను చెప్పినట్లే ఒక కపాచినో ఆర్డర్ ఇచ్చి, తీసుకుని కూర్చున్నాను.

కొంచెం భయం తగ్గింది. వేడివేడి చేదు కాఫీ గొంతు దిగుతుంటే హాయిగా అనిపించింది.

అప్పుడు అనుమానాలన్నీ ఒక్కసారిగా బయటకొచ్చాయి. ఈ సంజయ్ ఎవరు? శాలిని అపార్ట్ మెంట్‌లో ఎందుకున్నాడు? అసలు తన ఐటినరీ తీసుకుని "వావ్! నువ్వు వున్న ఐదురోజులూ సెలవు పెట్టేస్తాను. వియ్ విల్ ఎన్‌జాయ్ లైకె హెల్ బే... బీ!" అని ఫోన్‌లో ముద్దులు పెట్టేసి, అల్లరి చేసిన శాలూ ఎక్కడికెళ్ళిపోయిందీ, ఎందుకెళ్ళి పోయిందీ?

రకరకాల సందేహాలొచ్చాయి. అసలు ఇతన్ని నమ్మి ఈ రాత్రి ఇతనితో వెళ్ళడం ఎంతవరకూ సబబు? మంచివాడే అయి వుంటాడా? ఒంటరిగా వున్నానని ఏమైనా చేస్తేనో? అమ్మో! ఆఫీస్ పని అని నెల రోజులకి న్యూయార్క్ వచ్చిన నేను ఏ శాడిస్ట్ చేతిలోనో రేప్ అయి శవంగా మారితే... నా తల్లిదండ్రులు ఎలా తట్టుకుంటారు?

కాఫీ ఇంకా చేదుగా మారింది.

శాలినీ వచ్చేసరికి నన్ను చంపి ఏ ఫ్రిజ్‌లోనో దాచి పెడితేనో?

అసలు ఇంతకీ అతను ఎలా వుంటాడో? నా కళ్ళు ఆత్రంగా ఎయిర్‌పోర్ట్ అంతా ఇండియన్ మగశాల్తీల కోసం వెదకడం మొదలెట్టాయి.

దూరంగా ఒక బ్రౌన్ స్కిన్ కనిపించింది. వడివడిగా, కంగారుగా ఇటే వస్తున్నాడు. బట్టతలా, బాన బొజ్జా, నలభై పైనే వుండచ్చు వయసు!

ఇతనా సంజయ్? ఆ గొంతుకీ ఇతనికీ మేచ్ కుదరటం లేదు! కానీ నేను ఫోన్‌లో వాయిస్ విని ఊహించుకుని, ఎంతమందినో ప్రత్యక్షంగా చూసి మోసపోయాను. కాబట్టి ఆశ్చర్య పోనవసరం లేదు.

అతను నా దగ్గరగా వచ్చాడు. నా బ్యాగ్ కేసి చూసాడు. నా కేసి చూసాడు. మళ్ళీ బ్యాగ్‌కేసి చూసాడు. మళ్ళీ నా కేసి చూసాడు. నేను పలకరింపుగా నవ్వాను.

అతని మొహంలో నవ్వు లేదు. చాలా సీరియస్‌గా చూసాడు.

మై గాడ్! శాడిస్ట్‌లానే వున్నాడు. నన్ను తీసుకెళ్ళి... ఈ రాత్రి... అతని మనసులో రకరకాల వూహలున్నప్పుడు ఎలా నవ్వుతాడూ? నా పిచ్చికానీ...

అతను నవ్వలేదు. పెదవి విప్పి మాట్లాడలేదు కూడా! ముందుకి నడిచాడు.

'అదేవిటీ? ఇలా ఎగాదిగా చూసి వెళ్ళిపోతున్నాడు. నేను... నేను నచ్చక వెళ్ళిపోతున్నాడా?'

"హాయ్ అంకుల్...' ఒక అమ్మాయి పరిగెత్తుకొచ్చింది. "ఆప్ రాజ్‌బీర్ అంకుల్ హైనా?"

"హా... హా... నైనా!"

"ఎస్ అంకుల్.. ఐ యామ్ నైనా!"

"ఓ గ్రేట్... లుకింగ్ గ్రేట్ స్వీట్ హార్ట్! వెల్‌కమ్ టు అమెరికా.. కమాన్ లెట్స్‌గో... సబీ ఇంత్‌జార్ కర్ రహీహై" ఆయన ఆ పిల్లని చూసి మొహం నిండా నవ్వు పులుముకుని బుగ్గమీద మృదువుగా పెదాలు తాకించి, లగేజ్ ట్రాలీ తోసుకుంటూ ముందుకి నడిచాడు.

'ఓ... ఆయన నా కోసం కాదన్నమాట!' కాస్త రిలీఫ్‌గా అనిపించినా, మళ్ళీ యాంగ్జయిటీ మొదలైంది. ఈ శాలినీ ఎందుకిలా చేసిందీ... సంజయ్. ఎందుకు రాలేదూ?

రాత్రి పది దాటింది...

"చీకటి పడి తిరగకూడదు. వెలుతురు వుండగా ఇంటికి వచ్చెయ్యాలని చెప్తే వినవు. పైగా నేను పాతకాలం మాటలు చెప్తున్నానని మీ నాన్నకీ నీకూ హేళన! ఆడపిల్లవి... రేపు జరగకూడనిది ఏదైనా జరిగితే?" అని అమ్మ మందలించడం గుర్తొచ్చింది.

"నిర్మలా... రోజులు మారాయి. ఆడఉద్యోగాలూ మగ ఉద్యోగాలూ అని వేరే వేరే లేవు! ఎవరైనా సమానంగా పని చెయ్యాలి" అని నాన్న అమ్మకి

## ఆ నలుగురే నా జీవితం!



**ఈ మాటలు అన్నది అనుష్క శర్మ. విరాట్ మొన్నా మధ్య వరల్డ్ కప్‌లో సరిగా ఆడకపోయేసరికి అందరూ అనుష్కను ఆడిపోసుకున్నారు. వారి మాటలు మొదట తనను బాధపెట్టినా, తరువాత అలాంటి మాటలను పట్టించుకోవడం మానేసిందట! విరాట్ ఆడకపోవడానికీ, నాకూ ఏమిటి సంబంధం? ఏమాత్రం ఆలోచించకుండా మాట్లాడేవారి మాటలకు నేనెందుకు బాధపడాలి? అసలు మా అమ్మా, నాన్నా, నా సోదరుడు, విరాట్ అంటే బాధపడాలి. ఈ నలుగురే నా జీవితం. వీరు అంటేనే బాధపడతాను అంటూ చెబుతోంది.**

కూరలు తరిగి పెడ్తూ చెప్పడమూ గుర్తొచ్చింది.

అన్నయ్య కూడా గుర్తొచ్చాడు.

"ఏరా శ్రీరాం నీకొక్కడికే చెల్లెలుందా? కాలేజీ నుండి వచ్చేదాక బస్‌స్టాప్‌లో నిలబడ్తావు?" అని వాడి ఫ్రెండ్స్ వెక్కిరించేవారు.

నా కళ్ళు రెండూ నీటి చెలమలే అయ్యాయి.

కర్చీఫ్ తీసి తుడుచుకుని, ముక్కులు ఎగబీలుస్తుండగా.

"ఆర్ యూ మిస్ మందారమాలా?" అని వినిపించింది.

ఠక్కున తలతిప్పి చూసాను.

ట్రిమ్ చెయ్యని గెడ్డంతో, పొడుగ్గా పెరిగిన జుట్టుతో, టోర్న్ జీన్స్ టీ షర్ట్‌లో ఒక అబ్బాయి ఎదురుగా నిలబడి కనిపించాడు.

"ఎస్... సంజయ్?" కొంచెం ఆనందంగా అన్నాను.

"యా.. సంజయ్..." చెయ్యి జాపాడు.


నేను చెయ్యి కలిపాను. వెంటనే వదిలేసి.. "కమ్.." అని స్పీడ్‌గా నడవడం మొదలు పెట్టాడు.

సూట్‌కేస్ లాక్కుంటూ నేను అతని వెనకాల పరిగెడ్తున్నా అందుకోలేక పోతున్నాను.

క్కున్నాను. కానీ ఇప్పుడది చెయ్యి ఇచ్చింది. ఏం చెయ్యాలో తెలీని దిక్కుతోచని స్థితిలో వున్నప్పుడు ఒక తెలుగు గెడ్డం గొంతు నన్ను కాపాడడానికి దయతలచి వచ్చింది. దయ తలిచిన అతనిమీద కోపం తెచ్చుకునే హక్కు నాకులేదు గాక లేదు!

అతను డిక్కీ తెరిచాక, సూట్‌కేసులు ఎత్తి పెట్టడానికి ప్రయత్నిస్తూ అసహాయంగా నేను అతని కేసి చూసాను.

అతను ముందుకొచ్చి, సూట్‌కేసు మీదున్న నా చేతిని తీసి పారేసి, దాన్ని ఎత్తి డిక్కీలో పెట్టాడు. అతను దగ్గరకి రాగానే నేను అతనికన్నా ఎంత పొట్టో తెలిసింది. అంతే కాదు. అతను చాలా తెలుపు. ఫీచర్స్ షార్ప్‌గా వున్నాయి. చూపు తీక్షణంగా వుంది. ఎక్కువగా మాట్లాడే తత్వం లేని వాడులా వున్నాడు. ఈ విషయానికి భయం వేసింది. చిన్నప్పటి నుండీ నేను నమ్మిన విషయం ఒకటుంది. కడుపులో ఏమీ దాచుకోకుండా మాట్లాడే వాళ్ళు మనసులో నిర్మలంగా వుంటారని నమ్ముతూ వచ్చాను. కానీ ఇతను ఎక్కువగా మాట్లాడడం లేదంటే, మనసులో ఏమనుకుంటున్నాడో అని




అంతమంది జనంలో మిస్ అయిపోతానేమో అని భయంగా అనిపించింది. కానీ అతనికి ఆ ధ్యాసే వున్నట్లు లేదు. బయటకి వచ్చి చూస్తే రోడ్ క్రాస్ చేసి పార్కింగ్ వైపు నడుస్తూ దూరంగా కనపడ్డాడు.

నేను రెండు కార్లకి అడ్డం పడి పరిగెత్తాను. అమెరికా కాబట్టి అల్లంత దూరంలోనే ఆగిపోయి... "టేక్ కేర్.. హేవ్ ఎ గుడ్ డే యంగ్ లేడీ.." అన్నాడొకతను. అదో పెద్ద తిట్టు. అక్కడ తిట్లు కూడా అంత పొలైట్‌గా వుంటాయి!

"సారీ... సారీ..." అంటూ రోడ్ దాటాను. అతను తన కారు దగ్గరికి వెళ్ళి డోర్ తెరిచేటప్పుడు స్లో అయి, నా కోసం వెనక్కి తిరిగి చూసాడు.

నా కళ్ళలో లీలగా కోపం తొంగి చూసింది. కానీ వెంటనే నా పరిస్థితి నాకు గుర్తొచ్చింది. ఈ దేశంలో నాకు తెలిసిన వాళ్ళు గుప్పెడు మంది వున్నారు. అందులో నాతోకలిసి బీటెక్ చేసిన శాలినీ ఒకత్తి! దాన్ని నమ్ముకుని నా లాస్ట్ లెగ్ శాన్‌ఫ్రాన్సిస్కో నుండి ఇండియాకి టికెట్ కొను

భయం మొదలైంది.

"బెల్ట్ పెట్టుకోండి" నేను ఎక్కి కూర్చున్నాక చెప్పాడు.

"శాలినీ ఇలా ఎందుకు చేసిందీ? ఎక్కడి కెళ్ళింది? మీరు శాలినీకి ఏమౌతారు? నేను వస్తానని మీతో ఏమైనా చెప్పిందా?" గబగబా అడిగాను.

అతను సమాధానం చెప్పలేదు. నా గుండెలు మళ్ళీ వేగంగా కొట్టుకున్నాయి. అసలు శాలిని ఎవరో ఇతనికి తెలీదేమో.. "ఐ యామ్ ఫ్రం ఇండియా..." అన్న మాట విని నా పరిస్థితిని ఎడ్వాంటేజ్‌గా తీసుకోవాలనుకున్నాడేమో!

"నాకో గంట పడ్తుంది రావడానికి.." అన్నాడు. ఈలోగా అక్కడ ఏమేం ఏర్పాట్లు చేసొచ్చాడో! అతని ఫోన్ లాక్కుని 911కి డయల్ చెయ్యనా? కారు స్లో అయితే, డోర్ తెరిచి దూకెయ్యనా?

"శాలినీ ఈజ్ మై ఫ్రెండ్. నిన్న రాత్రి ఒక ఫ్రెండ్ సూసైడ్ ఎంటెప్ట్ చేసిందని తెలిసి, అర్ధరాత్రి బయలుదేరి ఎల్.ఏ. వెళ్ళింది. వెళ్ళేటప్పుడు తన సెల్ కూడా తీసుకెళ్ళడం మర్చిపోయింది. ఎక్కడికెళ్ళిందో, ఎప్పుడొస్తుందో నాకు అస్సలు తెలీదు. అక్కడ ఫ్రెండ్ నెంబర్ కూడా తెలీదు!" అని చెప్పి కార్‌లో మ్యూజిక్ ఆన్ చేసి, రిలాక్స్ అయినట్లు తల ఊపుతూ డ్రైవ్ చెయ్య సాగాడు.

అతను చెప్పింది నిజమేనా? మళ్ళీ నా ఆలోచనలు మొదలయ్యాయి. ఒకవేళ శాలినిని కూడా ఇతనే చంపేసి ఏ ఫ్రిజ్‌లోనో దాచేసి (ఛీ! ఈ ఫ్రిజ్‌లో దాచడం ఈ మధ్య ఛానెల్‌లో ఓ క్రైమ్ స్టోరీలో చూసాను. అది మనసులోంచి పోడం లేదు) దాన్ని చంపినట్లే నన్ను కూడా చంపడానికి తీసుకెళ్ళటం లేదు కదా!

"మీరు శాలినికి ఎంతకాలంగా తెలుసూ?" ఎలాగైనా అతని గురించి కూపీ లాగాలని ప్రయత్నించాను.

"గుర్తులేదు" నిర్లక్ష్యంగా వచ్చింది సమాధానం.

"మీరు దాని బోయ్ ఫ్రెండా?"

"వాట్?"

అతని గొంతులో చిరాకు విని "ఏం లేదు" అనేసాను.

"ఇంతకుముందు అమెరికా వచ్చారా?" అడిగాడు.

"ఇదే ఫస్ట్ టైం"

"డల్లాస్ నుండి వస్తున్నారా?"

"అవును. అక్కడ మా మేనమామ తోడల్లుడు వుంటాడు.

అతను అర్థం కానట్లు నావైపు తిరిగి చూసాడు.

"తోడల్లుడు... అంటే ఆయనా, మా క్రిష్టుడు మావయ్యా ఒక ఇంటి అల్లుళ్ళన్న మాట. మా స్వంత అత్తయ్య ప్రమీలకి భారతత్తయ్య చెల్లెలన్న మాట. భారతత్తయ్య భర్త వెంకట్ మావయ్య అన్నమాట... అసలు వెనక్కి తిరిగి వెళ్ళిపోదామా అనుకున్నాను. కానీ వెంకట్ మావయ్య ఆఫీస్ పని మీద సియోటిల్ వెళ్ళాడు. నేను ట్రెయినింగ్‌కి న్యూయార్క్ వచ్చాను. అక్కడి నుండి డల్లాస్, డల్లాస్ నుండి కాలిఫోర్నియా..." అని అతనివైపు చూస్తే ఇయర్‌ఫోన్స్‌లో మ్యూజిక్ వింటూ, తల లయబద్ధంగా ఊపుతూ కనిపించాడు! అంటే నేను చెప్పినదేం వినలేదన్నమాట.

"అదిగో... గోల్డెన్ గేట్... కనపడ్తోందా? మనం వెళ్ళే దారిలో వైన్‌యార్డ్స్ వస్తాయి. డూ యూ లైక్ వైన్?" అడిగాడు.

"నో... నో... ఐ డోంట్ డ్రింక్" అన్నాను.

"యూ డోంట్ ఈట్ గ్రేప్ టూ?" అడిగాడు.

"ఆ... గ్రేప్స్... యా! గ్రేప్స్ ఐ లైక్.." అన్నాను.

అతను నవ్వుతాడు అనుకున్నాను. కానీ అతని మొహం సీరియస్‌గానే వుంది.

"శాలూ ఫ్రెండ్... అదే సూసైడ్ చేసుకోబోయిన అమ్మాయి పేరు ఏవిటీ?" అడిగాను.

భుజాలెగరేసాడు తెలీదన్నట్లు.

అతని భుజాలు పట్టి వూపుతూ "అసలు నువ్వు చెప్తున్నది అంతా నిజమేనా?" అని అరవాలనిపించింది.

కానీ టెన్షన్ వల్లా, ప్రయాణం వల్లా, నాకు తెలీకుండానే కళ్ళు కూరుకుపోయి నిద్ర వచ్చేసింది. అలా నిద్రలోకి జారిపోయాను.

***(ఇంకా వుంది)***

2

# ఎందుకీ సందె గాలి?



-బలభద్రపాత్రుని రమణి

**ఎవరో భుజం పట్టి కుదుపుతుంటే మెలకువ వచ్చింది.**

**సంజయ్ కొంచెం గట్టిగా "దిగండి.... ఇదే శాలినీ అపార్ట్‌మెంట్" అన్నాడు.**

**అతని వెనకాల దిగి లోపలికి వెళ్తుంటే రెడ్‌రోజెస్ మొక్కలు విరగబూసి కనిపించాయి. ఇది మిల్క్‌టాస్ ఏరియా అన్నమాట అనుకుని శాలిని ఎడ్రస్ గుర్తు చేసుకున్నాను.**

**చిన్న అపార్ట్‌మెంట్. అస్సలు నీట్‌గా పెట్టుకోలేదు. లివింగ్ రూంలో సోఫానిండా మేగజైన్స్, పిల్లోలూ, పాప్‌కారన్, ఎదురుగా టీపాయ్ మీద తిని వదిలేసిన పిజ్జా డబ్బాలూ, కిచెన్ ఫ్లాట్‌ఫార్మ్ అంతా నానా గందరగోళం. రెండు బెడ్ రూమ్స్‌లో ఒకటి వాడ్తున్నట్లు వుంది. మంచం నిండా విడిచిన బట్టలూ.**

నాకు శాలినీ కనిపిస్తే ముందు దాని చెవులు మెలివెయ్యాలనిపించింది. మేం బి.టెక్ ఫస్ట్ ఇయర్‌లో వున్నప్పుడు వాళ్ళమ్మ కాన్సర్‌తో పోయింది. కానీ విశాల ఆంటీ ఎంత పొందిగ్గా వుండేదో, ఇల్లు ఎంత శుభ్రంగా వుంచేదో నాకు గుర్తుంది. అమ్మ అలవాట్లూ, శుభ్రాలూ డెఫినెట్‌గా ఆడపిల్లకి రావాలి. లేకపోతే అమ్మకి తిట్లు తెచ్చిన వాళ్ళం అవుతాం అనుకున్నాను.

నేను బాత్‌రూంలోకి వెళ్ళి ఫ్రెషప్ అయ్యాక కడుపులో ఏదో అలజడి మొదలయి... అది ఆకలని అర్థమైంది.

నైట్ డ్రెస్ వేసుకుని తలకి టవల్ చుట్టుకుని, ముందు గదిలోకి వచ్చేసరికి సంజయ్ ఏదో తింటూ కనిపించాడు.

"యూ లైక్ టు హేవ్ దిస్..." అని నా ముందుకి ఓ ప్లేట్ తోసాడు.

"నేను వెజిటేరియన్‌ని" అన్నాను.

"ఇది కూడా వెజిటేరియనే... బరిటో... మెక్సికన్ ఫుడ్" అన్నాడు.

"థాంక్స్!" అని తీసుకుని తింటుంటే, అప్పడాల పిండితో రొట్టె చేసి, దానిలో అన్నం, ఉడికించిన బీన్స్ పెట్టి చుట్టినట్లు అనిపించింది. ఏమైనా క్షుద్బాధ తీరింది. ఇదైనా తెప్పించినందుకు ఇతనికి థాంక్స్ చెప్పుకోవాల్సిందే.

అతను టీవీ ఛానెల్స్ తిప్పుతూ ఒక చోట ఆగాడు.

ఒక ఇటాలియన్ మూవీ ఏదో వస్తోంది. ఒక అమ్మాయి పరిగెడ్తోంది. టన్నల్‌లో చీకట్లో... ఆమె వెనకాల ఒకడు పరిగెడ్తున్నాడు. అచ్చు సీరియల్ కిల్లర్‌లా వున్నాడు. సంజయ్ వైపు చూసాను. సీరియస్‌గా టీ.వీ. చూస్తున్నాడు!

ఆమెకి చీకట్లో దారి కనిపించడం లేదు. పడిపోయింది. మళ్ళీ లేచి పరిగెడ్తోంది.. అతను దగ్గరకి వచ్చేస్తున్నాడు. చాలాచాలా దగ్గరికి వచ్చేసాడు. ఆమెకి కనిపించడం లేదు. వెనకనుండి ఆమెని పట్టుకుని, దగ్గరకు లాక్కున్నాడు. భయంతో ఆమె కళ్ళు పెద్దవి అయ్యాయి.

'కెవ్వు'మని అరుపు...

టీ.వీ.లోంచి కాదు.. అది నేనే అరిచానని తెలిసి సిగ్గేసింది.

సంజయ్ నావైపు సీరియస్‌గా చూసాడు. ఏ మాత్రం నవ్వు లేదు ఆ చూపులో..

"నేను... నే వెళ్ళి పడుకుంటాను" అని లేచాను.

అతనేం మాట్లాడలేదు.

నేను వెళ్ళి రూం తలుపు బోల్ట్ వేసుకుని పడుకోబోతుంటే, రూం తలుపు మీద టకటకా కొట్టినట్లు వినిపించి, వెళ్ళి తలుపు తీసాను. అతను నిలబడి వున్నాడు.

"డోంట్ లాక్ యువర్ డోర్" అన్నాడు. అర్థం కాక "ఆ?" అన్నాను.

"నా రూంలో ఫ్లష్ పాడయింది. ఐ విల్ యూజ్ దిస్ రెస్ట్ రూం ఓన్లీ... తలుపు బోల్ట్ పెట్టుకోవద్దు" అన్నాడు.

మళ్ళీ నాలో అనుమానాలు మొదలయ్యాయి.

భయంతో తల ఊపాను.

> ### జరిగిన కథ
>
> పెళ్ళికాని ఇరవై ఐదేళ్ళ సాఫ్ట్‌వేర్ ఇంజనీరు మందారమాల. ముగ్గురు అన్నదమ్ములు, ఓ చెల్లెలు, దిట్టంగా బంధువులు ఉన్న కుటుంబంలో పెద్ద కొడుకు కూతురు మందారమాల. ఆఫీసు పనిమీద శాన్‌ఫ్రాన్సిస్కో వెళ్ళి తన స్నేహితురాలు శాలినీని నమ్ముకుని అక్కడ ఏర్‌పోర్ట్‌లో దిగింది. కానీ శాలినీ హేండ్ ఇచ్చింది. రిసీవింగ్‌కి రాలేదు. ఆమె ఫోన్ కూడా వదిలేసి ముఖ్యమైన పనిమీద వెళ్ళిపోయింది. ఏర్‌పోర్ట్‌లో మందారమాలను సంజయ్ పికప్ చేసుకున్నాడు. ఆ తర్వాత.....

వెళ్ళి బ్లాంకెట్ గొంతు వరకూ కప్పుకుని పడుకున్నాను.

నిద్ర పట్టడం లేదు.

ఏ నిమిషాన లోపలికొస్తాడో అని భయం. చుట్టు చూసాను. ఎదురుగా ఫ్లవర్‌వాజ్ కనిపించింది. బరువుగానే వున్నట్లు వుంది. అది పక్కలో పెట్టుకుని పడుకుంటేనో... అతను ఏమైనా చేస్తే కొట్టచ్చు! అనిపించి, నెమ్మదిగా వెళ్ళి అది తెచ్చుకుని పక్కలో పెట్టుకుని పడుకున్నాను.

నిద్రొచ్చేస్తోంది. కానీ నిద్ర పోవాలంటే భయం వేస్తోంది.

ఒక నిర్నిద్రా ఆర్ద్రగీతము నా మనసులో మెలితిరిగింది.

ఎక్కడ ఆలోచించడం దుఃఖాన్ని ఇస్తుందో...

ఎక్కడ కళ్ళు కన్నీటిని వర్షించే భారమైన మబ్బులౌతాయో!

ఆ లోకాన్ని వీడి, మసకబారిన అడవుల్లోకి
ఆకుల సందుల్లోకి, నేరానా నీకు తోడుగా...
ఆకుల నడుమ నీవు వదిలేసిన ఈ
వేదనని నీతో పాటు నేనూ వదలగలనా?...

అంటాడు 'ఓడ్ ఆన్ నైటింగేల్'లో కీట్స్... భావుకత్వం భరించరాని ఆనందాన్నిస్తుంది...

కళ్ళనిండా నీళ్ళనిస్తుంది...

మనసుని తేలిక చేస్తుంది...

ఎక్కడో వెండి మబ్బుతేరుపై చందమామతో బాటు తేలుతున్నట్లు అయిపోయింది.

•••

నాకు మెలుకువ వచ్చేసింది... కాదు... మెలుకువ తెచ్చాడు!... ఎదురుగా అతను!

నాకు వాస్తవం గుర్తొచ్చింది.

నా వంటి వైపు చూసుకున్నాను.

బ్లాంకెట్ లేదు..

నా బట్టలు స్థానభ్రంశం చెందాయి..

అతను తీక్షణంగా చూస్తున్నాడు!



నాకు భయం మొదలయింది. లేచి కూర్చున్నాను.

"నేను ఆఫీస్‌కి వెళ్తున్నాను.." అతను చెప్పాడు.

"మరి నేనో?" అన్నాను.

"వాట్?"

అతని మొహంలో షాక్.

"మరి నేను ఒంటరిగా..." ఏం అనాలో తెలీక మాటలు కూడబలుక్కున్నాను.

"ఐ కాంట్ బేబీ సిట్... యూ!"

చాలా హార్ష్‌గా అన్నాడు.

దెబ్బతిన్నట్లు చూసాను.

అతను గదిలోంచి బయటికి వెళ్ళిపోయాడు.

"వెయిట్... వెయిట్" అతని వెనకాలే పరిగెత్తాను.

కిచెన్‌లో శాండ్‌విచ్ చేసుకుంటున్నాడు.

"ఒకసారి లాప్‌టాప్ కావాలి.." అడిగాను.

అతను తల తిప్పకుండానే నిర్లక్ష్యంగా "ఐ పాడ్ సోఫాలో వుంది" అన్నాడు.

నేను సోఫాలోంచి అతని ఐపాడ్ తీసుకొచ్చి "పాస్‌వర్డ్ కొట్టి ఇవ్వండి" అన్నాను.

అతను ఎడమ చేత్తో 'కీస్' ప్రెస్ చేసి ఇచ్చాడు.

నేను శాలినికి మెయిల్ పెట్టాను.

"ఎక్కడున్నావే రాక్షసీ.... ఇక్కడ నీ అపార్ట్‌మెంట్‌లో ఉన్నవాడు నీ బోయ్‌ఫ్రెండా? ఏం చేస్తాడో అని రాత్రంతా హడలి చచ్చా... ఇంకో ఐదురోజులు నేనిక్కడ గడపాలి... వెంటనే ఫోన్ చేసి తగలడు.. లేదా నువ్వు మిస్సింగ్ అని పోలీస్ కంప్లైంట్ ఇస్తా!" అని.

"నాకు లేట్ అవుతోంది" అతను షూష్ వేసుకుంటూ అరిచాడు.

"యా... అయిపోయింది" అతని ఐపాడ్ ఇచ్చేసాను. అతను అది తీసుకుని కార్లో పెట్టి మళ్ళీ వెనక్కొచ్చాడు. వస్తాడని అనుకోలేదు!

బయటకి వెళ్ళాలి అంటే ఇలా ఈ బర్గలర్ అలారం ఆన్‌చేసి వెళ్ళాలి. వచ్చాకా మళ్ళీ ఆఫ్‌చేసి లోపలికి రావాలి. లేదా పోలీస్‌లొస్తారు" అన్నాడు.

నాకు ఇంత ఏడుపు ఎప్పుడూ రాలేదు.

"ఎప్పుడొస్తారూ?" అడిగాను.

అతను మళ్ళీ తీక్షణంగా చూసాడు. అలా చూడడం తప్ప ఇంకోలా ఇతనికి రానట్లుంది.

"నేను రాత్రి మీ గదిలోకొచ్చి రేప్ చేస్తానేమోనని భయంతో రాత్రంతా వెపన్స్ పక్కన పెట్టుకుని పడుకున్నారు. ఇప్పుడు ఈ రేపిస్ట్... కిల్లర్ వెళ్ళిపోతే ఆనందించాలి కానీ ఎందుకింత భయం?" అన్నాడు.

"ఆ?" నాకు నోట మాట రాలేదు. అతను నా పక్కలో ఫ్లవర్ వాజ్ చూసాడా? అవును... అందుకే నేను కళ్ళిప్పేసరికి అతని రియాక్షన్ అంత హార్ష్‌గా వుంది.

"అదీ... అదీ..." నసిగాను.

"మెయిల్ ఇచ్చాకా లాగ్ అవుట్ అవడం తెలీదా?" అడిగాడు.

'ఓ మైగాడ్ నేను శాలూకి ఇచ్చిన మెయిల్ చదివేసాడన్నమాట!

అందుకే అంత కోపంగా ఉన్నాడు.

"సారీ..." అంతకన్నా ఏం అనాలో తోచలేదు.

"ఇట్స్ ఓకే" వెనక్కి తిరిగాడు.

"మీ నెంబర్ ఇచ్చి వెళ్ళండి" అన్నాను.

అతను వెనక్కి తిరిగాడు.

"ఎందుకూ? నాకు మిమ్మల్ని చూసుకోవడం తప్ప వేరే పనిలేదా? నేను బిజినెస్ పని మీద ఫీనిక్స్ వెళ్తున్నాను... ఎప్పుడొస్తానో తెలీదు... డెఫినెట్‌గా మీరు ఇక్కడ వుండగా రాను" అన్నాడు.

చాలా అవమానకరంగా మాట్లాడాడు.

రోషంతో నా ముక్కుపుటాలు అదిరాయి. కళ్ళు వర్షించడానికి సిద్ధంగా వున్నాయి.

"థాంక్స్" అన్నాను.

"వెల్‌కం" అతను వెళ్ళిపోయాడు. విధి ఎంత విచిత్రమైనదీ!

నిన్నంతా అతన్ని చూసి భయపడ్డాను...

ఇప్పుడు దూరం అవుతుంటే భయపడ్డాను. ఎవడు అన్నాడో కానీ "నోన్ డెవిల్ ఈజ్ బెటర్ దెన్ అన్ నోన్ గాడ్" అని!

కిచెన్‌లోకొచ్చి చిందరవందరగా వున్న గట్టు చూసాను.

ఇల్లు శుభ్రం చేస్తుంటే కనీసం ఆలోచనలు రాకుండా ఆపగలనేమో అనుకుని, సామాన్లు సర్ది,

ఇల్లు తుడుస్తుంటే, శాలిని చెప్పిన ఒక వల్గర్ జోక్ గుర్తొచ్చింది.

"ఫ్లైట్ పడిపోతోంది అని తెలిసాకా, అంతా పానిక్‌గా మారి, ఏడుస్తూ, ప్రార్థన చేసుకుంటూ, తమ తమ వాళ్ళని తలుచుకుంటున్నారట.

ఒకావిడ "మేక్ మీ ఫీల్ లైక్ ఎ విమెన్... కమాన్... ఎనీ మేన్!" అందట.

ఒక అతను హడావుడిగా ముందుకొచ్చి గబగబా, కోటూ, షర్టూ, ప్యాంటూ, అన్నీ విప్పేసాడట.

అంతా నోరు తెరిచి ఆశ్చర్యంగా చూస్తుండగా.

"కమాన్ వాష్ దెమ్ లేడీ!" అన్నాడట.

నాకు శాలూ జోక్స్ గుర్తుకు రాగానే పెదాల మీదకి నవ్వొచ్చింది.

# కొద్దిగా తగ్గమ్మా

తన గురించి ఎప్పుడూ అతిగా చెప్పుకోవడం తాప్సీకి అలవాటని చాలా మంది అంటూంటారు. ఇదే విషయం మరోమారు రుజువైంది. 'గంగ' సినిమా చేస్తే తప్ప తనలోని టాలెంట్‌ను పరిశ్రమ గుర్తించలేకపోయిందని అంటోంది. తాప్సీకి ఏమాత్రం నటన వచ్చు అన్న సంగతి అందరికీ తెలిసిందే అంటున్నారు సినీ జనాలు. ఆ విషయాన్ని మర్చిపోయి తానేదో పెద్ద నటి అయినట్టు, తనని ఇంత వరకూ గుర్తించలేదనట్టు మాట్లాడడం విడ్డూరంగా వుందని అంటున్నారు.



దీనికి బోయ్‌ఫ్రెండ్ విషయంలో ఇంత బేడ్ టేస్ట్ ఏవిటీ? అనిపించింది.

ఇల్లు శుభ్రం చేస్తుంటే ఫోన్ రింగ్ అయింది. ఆ మోప్ అక్కడ పారేసి గబగబా వెళ్ళి ఫోన్ తీసాను.

"హాయ్... దిసీజ్ లారా ఫ్రం మేమో... యూ హేవ్ ఏన్ ఎపాయింట్‌మెంట్ ఎట్ ఎలివెనోక్లాక్ మిస్ షాలినీ..." అని అమెరికన్ ఏక్సెంట్‌లో పలికింది.

"సారీ శాలినీ ఈజ్ నాట్ ఎట్ హోమ్. విల్ యూ ప్లీజ్ టెల్ హర్ దట్ హర్ ఫ్రెండ్ ఈజ్ వెయిటింగ్ ఎట్ హోమ్... వెన్ షీ మీట్స్ యూ టుడే? ఐయామ్ మందారా ఫ్రం ఇండియా..."

నేను ఆతృతగా చెప్తుంటే ఆమె "హేవ్ ఏ నైస్ డే" అని ఫోన్ పెట్టేసింది.

ఛ! నేనింత డెస్పరేట్‌గా వున్నానని ఆవిడకేం తెలుసు? పిచ్చిది అనుకుని వుంటుంది!

ఫ్రిజ్ తెరిచి చూసాను. ఏపిల్, బటర్ కనిపించాయి. ఫ్రిజ్ మీద రెండు స్లైస్‌లు బ్రెడ్.

సోఫాలో కూర్చుని తింటూ టీ.వీ.ఆన్ చేసాను.

న్యూస్ స్క్రోలింగ్ వెళ్తోంది. సిటీలో ఒక సీరియల్ కిల్లర్ తిరుగుతున్నాడనీ, అతని విక్టిమ్స్ ఒంటరిగా వున్న ఆడపిల్లలనీ. నిన్న రెండు మర్డర్లు ఇళ్ళల్లోకి దూరి చేసాడనీ, అతని పోలికలు చెప్తూ రివార్డు మనీ మాటిమాటికీ చెప్తున్నారు.

నేను కిటికీవైపు చూసాను. ఇక్కడ వీళ్ళే ఇళ్ళు కట్టుకుంటారు. ఇంటిని తిరిగి ఎలా ముక్కలుగా విడదియ్యాలో ఇక్కడ స్కూలు పిల్లాడికి కూడా తెలుసు!

నాలో మళ్ళీ భయం మొదలయింది. స్నానం చేస్తుంటే ఏదో శబ్దం అయింది. నా గుండె ఆగినంత పనైంది. గబగబా బట్టలు చుట్టుకుని బయటికి వచ్చాను. ఎవరూ లేరు. ఒక పెయింటింగ్ కింద హాలు మధ్యలో పడి వుంది! ఎలా పడిందీ... భయంగా చూసాను. నా వూహకి అందలేదు.

అసలు శాలినీ ఏమైందీ? నా మెయిల్ చూడలేదా? అమ్మో! అదీ ఒంటరిగా వస్తూ ఆ ఆగంతకుడి చేతిలో పడి... ఆ ఊహకే గుండె ఆగినంత పనైంది. పోనీ పోలీసులకి ఫోన్ చేస్తేనో?

ఫోన్ తీసుకున్నాను. వాళ్ళు వస్తే ఇంట్లోకి ఎలా వచ్చావంటారు.. సంజయ్ తెచ్చాడని చెప్తాను. సంజయ్ డీటైల్స్ అడుగుతారు. నాకేమీ తెలీదని చెప్తాను. ఒక రాత్రంతా ఒకే ఇంటిలో కలిసుండీ, అతని డీటైల్స్ ఏం తెలీవు అంటే వీళ్ళు నమ్ముతారా? దానికేమైనా అయితే... అది నా మీదకి వస్తుందేమో! అయినా... చెప్పాలి... అసలు దాని క్షేమ సమాచారాలు తెలియాలి!

ఫోన్ చేతిలోకి తీసుకున్నాను. గట్టిగా ట్రింగ్ ట్రింగ్‌మని శబ్దం... అది డోర్‌బెల్. శాలినీ వచ్చేసిందేమో.. ఆనందంగా పరిగెత్తబోయి ఆగిపోయాను.

ఒకవేళ సీరియల్ కిల్లర్ ఏమో! మళ్ళీ డోర్ బెల్ మోగింది.

విండో కొద్దిగా తెరిచి "హూ ఈజ్ దట్?" అన్నాను.

"హౌస్ కీపింగ్ లేడీ!" అన్నాడు.

"నో!... నాట్ రిక్వైర్డ్" హార్ష్‌గా అనే వుంటాను.

"దిస్ ఈజ్ యువర్ హౌస్ కీపింగ్ డే లేడీ" అని మళ్ళీ చెప్పాడు.

తప్పకుండా వీడు సీరియల్ కిల్లరే అయివుంటాడు. ఇంకొంచెం ముందుకు ఒంగి తొంగిచూసాను. దృఢంగా, పొడుగ్గా నాలాంటి వాళ్ళని పదిమందిని ఒంటిచేత్తో ఆపి, గొంతు పిసికేట్లు కనిపించాడు.

"నో... సారీ.. వీ కాంట్ హేవ్ దట్ ప్రివిలేజ్ టుడే.. ఐ యామ్ సిక్" అన్నాను.

"ఓకే లేడీ... హేవ్ ఎ నైస్ డే!" అతను వెళ్ళిపోతున్నాడు.

"హూ! నైస్ డే... నైస్ డే! ... ఛ!" అనుకున్నాను.

**లిజీ ఆత్మహత్యాయత్నం చేసిందని తెలిసి చూడ్డానికి వెళ్ళి యాక్సిడెంట్‌లో చిక్కుకుంది శాలిని. దాంతో మందారను పికప్ చేసుకోలేకపోయిందామె. దేశం కాని దేశంలో శాలిని ఇంట్లో అభద్రతకు గురైంది మందార. తనను ఎవరో ఏదో చేస్తున్నారనే ఊహలతో భయంగా గడిపింది. మందారను ఒంటరిగా ఒదిలిపెట్టొద్దని శాలిని చెప్పడంతో సంజయ్ ఇంటికి వచ్చేస్తాడు. మందారకు ధైర్యం చెప్పడానికి సంజయ్ చేసిన ప్రయోగం ఆమెలో కొత్త అనుభూతుల్ని నింపింది.**

ఒకవేళ వెళ్ళినట్టే వెళ్ళి వస్తాడేమో! సూట్‌కేస్ లోంచి ఆంజనేయస్వామి ఫోటో తీసి ఆంజనేయ దండకం చదువుకుంటూ కూర్చున్నాను.

సాయంత్రం... ఎంతకీ చీకటిపడదు! ఈ జైలు ఏవిటో అర్థం కావడం లేదు. పోలీస్‌కి ఫోన్ చేస్తే... ఏం ఎదుర్కోవలసి వస్తుందో ఏమో! నాకు మానసిక వత్తిడి వల్ల నిద్రొచ్చేస్తోంది.

తలుపులన్నీ ఒకసారి చూసి హాల్లో సోఫాలో పడుకోవాలని నిర్ణయించుకున్నాను.

పడుకోగానే నిద్రాదేవి కరుణించేసింది.

ఎవరో తలుపులు తోసుకుని లోపలికి వచ్చేసారు. నేను కళ్ళు తెరవగానే, నా పీక పట్టుకున్నాడు. ఇందాక వెళ్ళిపోయినట్లే నటించి మళ్ళీవచ్చేసాడు హౌస్ కీపింగ్ వాడు... కాదు... కాదు... సీరియల్ కిల్లర్!

నా మెడ ఎంత గట్టిగా పట్టుకున్నాడంటే, నా కనుగుడ్లు పైకి ఉబ్బుకొచ్చాయి... చాలా బలిష్టుడు. నేను తప్పించుకోలేను. కన్న తల్లితండ్రుల్నీ, పుట్టిన నేలనీ, నా అన్నవాళ్ళనీ అందర్నీ వదిలి పెట్టి వచ్చి, ఇలా వాడిచేతుల్లో బలి అవడం రాసి పెట్టినట్లుంది...

అయ్యో! గాలి ఆడడం లేదు. ప్రాణాలు పోతున్నాయి. బలమైన వస్తువుతో నా తలమీద కొట్టినట్లున్నాడు. 'ధన్‌న్‌న్' మన్న శబ్దం!

ఊపిరి ఆగిపోయింది....

మళ్ళీ అదే శబ్దం...

ట్రింగ్... ట్రింగ్... ట్రింగ్... డోర్‌బెల్ మోగుతోంది.

వీడి చేతుల్లోంచి నేను విడిపించుకుంటే కదా వెళ్ళి తలుపు తీయగలిగేది.. కష్టపడి పెనుగులాడ్తున్నాను.

వాడు వికృతంగా నవ్వుతున్నాడు.

మళ్ళీ డోర్ బెల్ మోగింది.

"హెల్ప్... హెల్ప్... హెల్ప్...." అరవబోయాను. గొంతు సహకరించలేదు.

నా మీదకి ఒంగి వున్న వాడి మొహం పట్టుకుని బలంగా తోసెయ్యాలని, ఓపిక అంతా చేతుల్లోకి తెచ్చుకుని అతని మెడ కోసం తడిమాను.

ఏవీ దొరకలేదు. కళ్ళు తెరిచాను. ఎదురుగా ఎవరూ లేరు! డోర్ బెల్ మోగుతోంది. చెమటలు ధారాపాతంగా తలలోంచి కారిపోతున్నాయి. కల అదీ! అమ్మో... ఎంత వాస్తవంగా వుందీ.

పరిగెత్తుకు వెళ్ళి, విండో తెరిచి చూసాను.

ఎవరూ కనిపించలేదు.

నిజంగా వచ్చాడేమో... నాలో ఇంక శక్తిలేదు. ఏడుపొచ్చేస్తోంది! ఏడుపు గొంతుతో "హూ ఈజ్ దట్?" అన్నాను.

అతను కిటికీ దగ్గరగా వచ్చాడు.

'కెవ్వు'న అరవబోయి ఆపుకున్నాను.

అతను సంజయ్!

●●●

"ఇట్స్ ఓకే... ఇట్స్ ఓకే"

నా చెవిలో సంజయ్ మంద్రంగా అనడం వినిపిస్తోంది.

"నాకు... నాకు... చాలా భయం వేస్తోంది.."

వెక్కిళ్ళ మధ్య చెప్పాను.

"అర్థమైంది"

నేను కొంచెం భయం తగ్గి కనురెప్పలు తెరిచాను.

అతని గుండెల మీద నేను.... గట్టిగా హత్తుకుని... ఓ చెయ్యి అతని మెడచుట్టూ వేసి ఉంది. ఇంకో చేత్తో అతని కోటు గుండీ పట్టుకోసం అన్నట్లు పట్టుకుని వున్నాను.

కొద్దిగా... గాలి దూరే అంత ఎడం కూడా లేనట్లుగా... అతన్ని హత్తుకుని... అతను వంగడం వల్ల అతని పెదవులు నా పెదవులని తాకుతూ... అత్యంత దగ్గరగా... అలా ఎంత సేపటి నుండీ వున్నానో!

"మందారా..." అతను పిలిచాడు.



## దాని గురించి అస్సలు తెలియదట!

సిని
మాల్లో శృంగార
సన్నివేశాల్లో నటించడం తప్ప
నిజజీవితంలో దాని గురించి తనకు
బొత్తిగా అవగాహన లేదని అంటోంది
ఆలియాభట్! తనకు చాలా మంది బాయ్
ఫ్రెండ్స్ వున్నా వారెవ్వరితోనూ తనకు ఫిజి
కల్ రిలేషన్‌షిప్ లేదని అందుకే నిజ జీవి
తంలో శృంగారం గురించి తనకు
ఏమాత్రం అవగాహన లేదని అంటోంది.
ఆలియాభట్ గురించి తెలిసిన వారు
మాత్రం ఆమె మాటలు విని నవ్వుకుంటు
న్నారట!

అతన్ని అమాంతం వదిలెయ్యాలి. కానీ నేను వదలలేదు. అంత సేపటినుండీ పడిన భయం అంతా అతనికి దగ్గరగా వుండడం వలన పోయినట్లుగా అనిపిస్తోంది.

అంతకుమించి... ఏదో హాయి.... కొత్తగా... వింతగా...

"ఇట్స్ ఆల్ రైట్" అతను మృదువుగా విడిపించుకున్నాడు.

నాకు వాస్తవం గుర్తొచ్చింది!

అతను శాలూ బోయ్ ఫ్రెండ్. నేనిలా... అదిలేని సమయంలో... ఇతనికి ఇంత చేరువగా... తప్పు!

కళ్ళు తుడుచుకుని... "థాంక్స్" అన్నాను.

"దేనికీ? మీరు కౌగలించుకుంటే ఊరుకున్నందుకా?"

చెంపమీద చెళ్ళున కొట్టినట్లు అయింది.

"మళ్ళీ వచ్చినందుకు..." మాటలు కూడ బలుక్కుని అన్నాను.

నిజమే! శాలినీ బాధ్యతారాహిత్యంగా నేను వస్తున్నా పట్టించుకోకుండా వెళ్ళిపోయింది. ఇతను ఫోన్ రిసీవ్ చేసుకున్న పాపానికి వచ్చాడు!

అతన్ని నేను కాసేపు రేపిస్ట్‌గా... కాసేపు సీరియల్ కిల్లర్‌గా చిత్రించుకుని, ఎంత అవమానించానూ! ఫ్లవర్‌వాజ్ నా పక్కలో చూసీ, నా మెయిల్ చదివీ అతను ఇంత శాంతంగా, బేలన్స్‌డ్‌గా వున్నాడంటే... మంచివాడే.

"అసలు ప్రొద్దుట నేనంత హడావుడిగా ఎందుకెళ్ళానో తెలుసా?" అడిగాడు కాఫీ కప్పుతో వచ్చి సంజయ్.

"ఎందుకూ?" అడిగాను.

"నిన్న ఇద్దరు అమ్మాయిల్నీ, ఇవాళ ప్రొద్దుటే ఇంకో అమ్మాయినీ చంపేసొచ్చా... ఇంకో అమ్మాయిని రాత్రికల్లా... పూర్తి చేస్తా!" నా మొహానికి దగ్గరగా తన మొహాన్ని తెచ్చి అన్నాడు.

"మీ మొహం..." అన్నాను.

"ఆ?"

"మీ మొహం కొంచెం దూరంగా జరపండి" నవ్వు ఆపుకుంటూ అన్నాను.

"జోక్ అనుకోకు! ఖర్చయిపోతావు" హఠాత్తుగా సీరియస్‌గా మారి అన్నాడు.

"సరే"

"దేనికి?"

"మీరు అన్నదానికి"

"ఉట్టిగా కాదు. రేప్‌చేసి చంపుతా!" అతను కాఫీ సిప్ చేసి, పెదవులు నాలికతో తుడుచుకుంటూ అన్నాడు.

నా మొహం ఎర్రబడింది.

"స్టే... దేర్! జోక్స్‌కి కూడా ఓ లిమిట్ వుంటుంది" కొద్దిగా కోపంగా అన్నాను.

"జోక్ కాదని ముందే చెప్పా! మిస్... మందార మాలా" అన్నాడు.

నాకు ఇబ్బందిగా ఉంది.

"నిన్న రాత్రి మిస్ అయ్యా రేప్! అలిసిపోయి వచ్చింది పాపం.. రేప్ రేపు చేద్దాంలే అని ఆగిపోయా!" అతను కోటు విప్పుతూ అన్నాడు.

"ఇంక ఆపండి... సంజయ్ మీరంటే నాకు చాలా గౌరవం కలిగింది. ఇలాంటి చెత్త జోక్స్

వద్దు. నా కిష్టం లేదు" లేస్తూ అన్నాను.

"చెత్తజోక్స్ నాకూ ఇష్టం లేదు. నిజాలే మాట్లాడు కుందాం.. ఏదీ ఎక్కడ మీకు ఓకే? లివింగ్ రూం... సోఫానా... బెడ్‌రూమా? లేక వెరైటీగా.. బాత్ రూమా?" నవ్వుతూ అడిగాడు.

"షటప్" నాకు నిజంగానే కోపం వచ్చింది.

"ఇందాక భయం వల్ల... మిమ్మల్ని దగ్గరగా.. అదే.. మీకు దగ్గరగా వచ్చానని.. ఇలా ఎడ్వాంటేజ్ తీసుకుని అసహ్యంగా మాట్లాడకండి సంజయ్! అసలు ఈ ఇరవై నాలుగు గంటలలో... మీరెవరో, ఏం చేస్తారో... ఎలాంటి వారో కూడా నేను తెలుసు కోలేక పోయాను! ఇంత అతి చనువు మంచిది కాదు" ఆవేశంగా అన్నాను.

అతను షర్ట్ బటన్స్ కూడా విప్పేసాడు.

"ఒకరి గురించి ఒకరికి ఏవీ తెలియక్కర్లేదు మందారా.. అప్పుడే థ్రిల్!" అన్నాడు.

నేను వేగంగా కిచెన్‌లోకి వెళ్ళి చాకు చేతిలోకి తీసుకున్నాను.

అతను తీక్షణంగా చూస్తూ నా వేపు అడుగులు వేస్తున్నాడు.

నేను చాకు అతని వైపు పెట్టి "ప్లీజ్... ఆగిపోండి.. ఇదంతా జోక్‌కి అని చెప్పండి" అన్నాను.

"ఐ యామ్ సీరియస్! ఐ వాంట్ టూ రేప్ యూ" అన్నాడు.

అతను దగ్గరగా వచ్చేసాడు.

చాకు పట్టుకున్న నా చెయ్యి వణుకుతోంది. దీన్ని అలాగే పట్టుకుని మెలితిప్పాడు. చాకు విడిచేసాను.

నన్ను ఒక ఊపులో అతని దగ్గరగా లాక్కున్నాడు.

నేను దూరం జరిగే లోపే... అతని పెదవులు నా పెదవులని బలంగా హత్తుకున్నాయి.

అరక్షణం సేపు నాకు షాకు కమ్మినట్లైంది. అచేతనంగా ఉండిపోయాను. అతని సామీప్యం.... స్పర్శ.. వెచ్చదనం ఒళ్ళంత తగుల్తూ, ఇంతకుముందు నాకు తెలీని వింతైన అనుభూతిని ఇచ్చింది!

నా పెదవులు ఇంకా దగ్గరగా జరిగాయి. అక్కడ అమృతం ఏదో లభ్యం అవుతున్నట్లు, అవి నా మాట వినకుండా అరవిచ్చుకున్నాయి!

అతని ముఖం దూరం జరిగింది.

నన్ను రెండు చేతులతో దూరంగా జరిపాడు.

ఇంకా ఆ కళ్ళు ఎప్పటిలాగే తీక్షణంగా చూస్తు న్నాయి.

"నీకు ఈ అబలత్వం, భయం పోయి ఎదురు తిరుగుతావు అనుకున్నాను... ఆడపిల్లకి రక్షణ ఆమె ధైర్యమే! ఫ్లవర్‌వాజ్‌లూ... చాకులూ కాదు మందారా... సారీ! చాలా భయపెట్టినట్లున్నాను" అన్నాడు.

'లేదు... లేదు' అని నా మనసు చెప్తోంది. కానీ సిగ్గుతో, ఏదో తెలినీ నిస్సత్తువతో మాట్లాడలేక పోయాను!

అతను గదిలోకి వెళ్ళిపోయాడు.

ఆవేదనా.. ఆరాటం... భయం.. ఇవన్నీ తమలో దాచుకుని నా అధరాలు నీ అధరాలను చేరగానే.. నా భరించలేని ఒంటరితనాన్ని నీ హృదిగదిలోకి తీసు కున్నావు!

మన పెదవులు పట్టు వదలగానే, చల్లబడి చిగురు టాకులా వణికిపోతోంది నా హృదయం!

సంశయమా? అయిష్టమా? అద్భుతమా?

ఎందుకీ అనుభవం ఇంత హఠాత్తుగా ఇచ్చావూ?

మళ్ళీ ఎప్పుడు?

అచేతనమై నేను సోఫాలో ఒదిగిపోయాను.

మెలుకువలో కనులు మూసుకుని నేను స్వప్ని స్తున్నాను. ఈ ప్రపంచంలో నాకంటూ ఓ అస్తిత్వం, నా ఈ తనువుకి ఓ స్పందనా వున్నాయని నా వణికే దేహం చెప్తోంది!

ఎందుకిలా అవుతోంది?

ప్రథమ పురుష స్పర్శ వల్లా? లేక అతనంటే నా మనసులో ఇష్టం ఏర్పడిందా? అతన్ని చూడాలనీ, అతను ఇక్కడే కాసేపు ఉంటే బావుండుననీ, నాతో మాట్లాడాలనీ అనిపిస్తోంది! ఏమిటిది? ప్రేమా?

వివేకం ఛళ్ళున కొరడా పెట్టి కొట్టినట్లైంది. అతను శాలినీ బోయ్‌ఫ్రెండ్. వారిద్దరి మధ్య ఎంత గాఢానుబంధం వుందో నాకేం తెలుసు?

'ఛ' అదేంటీ? అతను దగ్గరికి అడుగేస్తే చాకుతో పొడవాలనీ, వీలైతే చెంపలు వాయించాలనీ అను కున్న నేను... అతను దగ్గరవగానే ఇలా బలహీన మైన లత వృక్షాన్ని పెనవేసుకున్నట్లు...

అతని చూపుల వలలో నా ఆత్మ చిక్కుకుంది.

అతను వెళ్ళిపోయాడు!

అయినా ఆ హర్ష కిరణపు స్మృతులను స్వప్నిస్తు న్నాను! మళ్ళీ ఎప్పుడు ఈ నేల రాల ప్రయత్నిస్తున్న శతపత్రంపై హిమాంశు కిరణంలా పరామర్శిస్తాడో!

రెండు కన్నీటి బొట్లు నా కళ్ళనుండి మెడ మీదుగా వక్షాన్ని తాకాయి.

ఓ అభయం నిర్నిద్రాగానమై మనసుని ఓదార్చింది.

•••

నా బుగ్గలకి తాకుతున్న వెచ్చని స్పర్శ, రాత్రి స్వప్నాల తాలూకు ఆనవాళ్ళు అనుకుని, అరవిచ్చిన పెదవులతో చిన్న నిట్టూర్పు విడిచాను!

"సారీ డార్లింగ్... సారీ డియర్"

నా బుగ్గలని ఎవరో ముద్దాడుతున్నారు.

కళ్ళు తెరిచి, దిగ్గున లేచి కూర్చున్నాను.



# మనిషి ముక్కు 50 వేల రకాల వాసనలను పసిగట్టగలదు.

ఎదురుగా శాలిని.

"శాలూ.... నువ్వా? దెయ్యం... రాక్షసీ! నిన్నేం చెయ్యాలే అసలు? అసలు ఏం జరిగిందో తెలుసా? నేను.. నేను.." ఆ పైన నన్ను మాట్లాడనివ్వకుండా అది నన్ను గాఢంగా కౌగలించుకుంది.

ఒక చేత్తో! అప్పుడు చూసాను, రెండో చేతికి ప్లాస్టర్ వుంది.

"ఏక్సిడెంట్ అయింది. కంగారు పడ్తావని చెప్ప లేదు. డాక్టర్ అపాయింట్‌మెంట్ కాన్సిల్ చేద్దామని డెంటిస్ట్‌కి ఫోన్ చేస్తే రిసెప్షనిస్ట్ నీ గురించి చెప్పింది! ఎంత భయపడ్తున్నావో అర్థమై, సంజయ్‌కి కాల్ చేసి, నిన్ను ఇలా వదిలిపెట్టి వచ్చినందుకు బాగా తిట్టి, వెనక్కి పంపించాను. వాడికి కొంచెం తిక్క! నిన్ను ఏమైనా అంటే అస్సలు పట్టించుకోకు.. మనిషి మాత్రం చాలా మంచివాడు!" అని గడగడా మాట్లా డేసింది.

"అతనికి చెప్పావా వచ్చి నన్ను పికప్ చేసు కోమని?" ఆశ్చర్యంగా అడిగాను.

"లిజీ సూసైడ్ చేసుకోబోయిందని తెలిసి హఠా త్తుగా వెళ్ళాల్సొచ్చింది! నిన్ను ఎవరికీ అప్పగించ కుండా ఎలా వెళ్తాను చెప్పు? నీ దగ్గర ఫోన్ లేదని తెలుసు! నా ఫోన్‌కి ఫోన్ చేస్తావనే వాడికిచ్చి వెళ్ళాను. సంజయ్ చెప్పలేదా?" అంది.

సంజయ్‌ని లాగి ఎడాపెడా చెంపలు వాయించాలి అనిపించింది!

శాలూ నీ గురించి ఇంత కేర్ తీసుకుందని చెప్ప కుండా, తనో ధర్మాత్ముడిలా ఎంత నాటకం ఆడాడూ?

"శాలూ... రాత్రి..." అని నేను చెప్పబోతుంటే.

"శాలూ.... శాలూ..." అన్న సంజయ్ గొంతు విని పించింది.

"యా... కమింగ్... మందారా... లేవే.." అంటూ శాలిని తుర్రున పరిగెత్తింది.

"ఏమంటోంది నీ ఫ్రెండ్? రాణీ రుద్రమదేవో... ఝాన్సీలక్ష్మీబాయో... ఏదో పేరుంది కదా!" సంజయ్ గొంతు వెటకారంగా వినిపించింది.

"నిన్ను చంపెయ్యాలిరా.." శాలూ వాయిస్!

"వదలవే... రాక్షసీ... అసలు నిన్నే... చంపె య్యాలి..." అని అతని గొంతు.


ఇద్దరూ పెద్దగా నవ్వుతూ... పరుగులు పెడ్తున్న ధ్వని!

నాకెందుకో ఏడుపొచ్చింది!

ఒక్కోసారి ఎందుకు ఏడుపొస్తుందో చెప్పలేం. మనకి కారణం తెలుసు. ఒక్క ముక్కలో ఎదుటి వాళ్ళకి చెప్పలేం.

అసలు మనకి మనం చెప్పుకోడానికే సిగ్గేస్తుంది.

**(ఇంకా వుంది)**





# ఎందుకీ సందె గాలి?

-బలభద్రపాత్రుని రమణి

3

**శాలిని వంట చేస్తున్న నా దగ్గరకొచ్చి అంది "ఇలా నువ్వు నా కిచెన్‌లో వంట చేస్తూ కనిపిస్తే మనం చదువుకునే రోజులు గుర్తొస్తున్నాయి. అర్ధరాత్రి ఆకలేస్తే లేచి ఉప్మా చేసుకుని తినేవాళ్లం. ఆదివారాలు మీ అమ్మ 'బొబ్బట్లూ పులిహోరా చేసాను శాలూని రమ్మనవే' అని ఆప్యాయంగా పిలిచి పెట్టేది... ఇల్లు! ఇల్లంటే అది... ఇలా నాలుగు గోడలు కాదు! ఇల్లంటే ఒక భరోసా... ఒక నిశ్చింత!" అంది. దాని కళ్లల్లో చెమరింపు చూసాను. అమ్మ గుర్తొచ్చి ఉంటుంది! నేను చేస్తున్న పని వదిలేసి దాన్ని దగ్గరగా తీసుకున్నాను. అది నా భుజం మీద తలపెట్టి గట్టిగా కళ్ళు మూసుకుంది! దాని కళ్ళ నుండి ముత్యపు బిందువుల్లా రెండు కన్నీటి బొట్లు రాలాయి.**

'ఇలా భుజాల మీద తలలు పెట్టి ఏడవడం సంజయ్‌లీలా భన్సాలీ స్టైలా?" సంజయ్ గొంతు వినిపించింది.

"వీడొకడు... అన్నీ వెటకారాలే.." పక్కనే వున్న అప్పడాలకర్ర తీసి కొట్టబోయింది శాలిని.

అతను రావడం రెండు నిమిషాలు ఆలస్యం అయితే అడిగెయ్యాలనుకున్నాను. సంజయ్‌ని పెళ్ళి చేసుకుని ఇల్లు ఏర్పరచుకోకూడదు! బుల్లి బుల్లి పాపాయిలు పుడ్తారు. ఈ ఒంటరితనం వుండదు... అని! కానీ అతను వచ్చేసాడు.

"ఏవిటి స్పెషల్స్?" అడిగాడు ముక్కులు ఎగ బీల్చి వాసన చూస్తూ.

"సాంబారూ, బంగాళాదుంపల వేపుడూ, పూరీ, బగరా బైగన్ చేసింది నా ఫ్రెండ్" గొప్పగా చెప్పింది శాలూ.

"గొప్పగా చెప్పడం కాదు... చెయ్యడం కూడా నేర్చుకో..." అని ఒక ప్లేట్ తీసుకుని గబగబా పూరీలూ, కూరా వడ్డించుకుని తినడం ప్రారంభించాడు.

అతను తింటూ వుంటే నేను ఆశగా అతని మెచ్చుకోలు కోసం చూసాను. అతను తినేసి "శాలూ ఈరోజు ఏవిటి ప్రోగ్రామ్?" అంటూ ప్లేటు సింక్‌లో కడిగి పెట్టేసాడు.

నేను కొద్దిగా ఆశాభంగం చెందాను.

శాలూ వెళ్ళి అతని వీపు మీద గుప్పెళ్ళు బిగించి కొడ్తూ "ఇవాళ నువ్వు దాని టూర్‌గైడ్‌వి... నేను ఈవెనింగ్ ఆఫీస్ అయిపోగానే వచ్చి మీతో జాయిన్ అవుతాను. గోల్డెన్ గేట్ అవీ చూపించు... మధ్యలో ఏదైనా షాపింగ్ అంటే విసుక్కోకుండా టూర్‌కి తీసుకెళ్ళు... సరేనా?" అంది.

"సీరియల్ కిల్లర్‌తో ఆవిడ వస్తుందా?" నా వైపు చూస్తూ సీరియస్‌గా అడిగాడు సంజయ్.

"శాలూ... తనతో నేను వెళ్ళను" చిరుకోపంగా అన్నాను.

"వీడు మంచివాడేనే... కొంచెం రఫ్‌గా కనిపించాలని గెడ్డం పెంచుతాడు అంతే!" అతని చెంపల మీద సుతారంగా కొడ్తూ అంది.

ఎందుకో శాలినీకి సంజయ్‌తో వున్న చనువు నాకు అస్సలు నచ్చలేదు. ఇంతకు ముందే అతన్ని పెళ్ళి చేసుకో. ఇల్లూ, పిల్లలూ ఏర్పరుచుకో అని చెప్దాం అనుకున్నానే. ఏమైంది నా మనసుకి? ఎన్నడూ లేనటువంటి ఇంత సందిగ్ధం?

"గెట్ రెడీ ఇన్ ఫైవ్ మినిట్స్" అని సంజయ్ నాకు వేలు చూపించి చెప్పి గదిలోకెళ్ళాడు.

"రా... త్వరగా తినేద్దాం... నీ ఘుమఘుమలు నన్ను టెంప్ట్ చేసేస్తున్నాయి..." అని శాలినీ ప్లేట్‌లో అన్నం, సాంబారూ వేసుకుని తింటూ... "వావ్? ఎన్నాళ్ళయిందో ఇంత మంచి ఫుడ్ తినీ?" అంది.

"ఆ మహానుభావుడికి నచ్చినట్లు లేదు?" కినుకగా అన్నాను.

"వాడికి రుచులవీ తెలీవు! జడపదార్థం. భావుకత్వం.. మొహమాటం... ఈ రెండూ వాడి నుంచి ఆశించావో.. ఢమాల్ అవుతావు. సిరెంజితో వాడి ఒంట్లోకి ఎక్కించినా ఎక్కవు అవి!... "పూరీ వెయ్యి" అని ప్లేట్ పట్టింది. ఇద్దరం తింటున్నంతసేపూ సంజయ్ గురించి కబుర్లు చెప్తూనే వుంది.

నేను అడగాలనుకున్న ప్రశ్న నన్ను అడగనివ్వ లేదు అది.

•••

స్టీమర్ లాంటిది ఎక్కి డెక్ మీద కూర్చున్నాం. చలిగాలి రివ్వున కొడ్తోంది. ప్యాంట్, టాప్ వేసుకున్నాను కాబట్టి సరిపోయింది. చీర కానీ స్కర్ట్ కానీ అయితే అమ్మో, ఎగిరిపోయేవి.

అతను సెల్‌లో ఎవరితోనో మాట్లాడుతున్నాడు. మొహం సీరియస్‌గా వుంది. "నో మామ్... డోంట్ ఫోర్స్ మీ... మళ్ళీ కాల్ చేస్తాను" అని ఫోన్ ఆఫ్ చేసి నా వైపు తిరిగాడు.

నేను చిన్నగా నవ్వాను.

"అమ్మ" అన్నాడు వివరణ ఇస్తున్నట్లు.

ఆ మాట ఎంతో దగ్గరగా అనిపించింది.

"ఎందుకు సీరియస్‌గా మాట్లాడారూ?" అన్నాను.

"సీరియస్‌గా మాట్లాడాల్సిన టాపిక్ కాబట్టి" అన్నాడు.

నేనింకేం మాట్లాడలేదు.

"తూర్పుగోదావరి జిల్లాలో పల్లెటూరిలో వుంటుంది. చాలా చాదస్తం. ఏమీ మారదు. నా దగ్గరకి రాదు. మా నాన్నగారు పోయారు. బాదరాబందీలు వద్దు అంటే వినదు. స్కూలు నడుపుతుంది. పని ఎక్కువగా చెయ్యొద్దు అంటే అస్సలు వినదు. ఇరవైమంది పిల్లలకి రోజూ భోజనం పెడ్తుంది. వంట మనిషిని పెట్టుకోమంటే నా మాట వినదు. పెద్ద జోక్ ఏవిటంటే నేను తాను చెప్పేది ఏదీ వినను అని కంప్లైంట్ చేస్తుంది" అన్నాడు.

"ఆవిడ ఏం చెప్తుందీ?" అడిగాను.

అతను నాకు దగ్గరగా జరిగి కూర్చున్నాడు. నెమ్మదిగా, మంద్రంగా మాట్లాడినా వినపడేటట్లు "మనకి చాలా ఆస్తి వుంది. ఇండియా వచ్చెయ్యమంటుంది. తను చూసిన అమ్మాయిని పెళ్ళి చేసుకోమంటుంది" అన్నాడు.

"మీకు చాలా ఆస్తి వుందా?" అడిగాను.

అతను తల వెనక్కి వాల్చి "హాహాహా' అని పెద్దగా నవ్వాడు. అతను అంత పెద్దగా నవ్వుతాడనీ, నవ్వితే అతని నవ్వు బావుంటుందని అప్పుడే తెలిసింది. అద్భుతమైన దృశ్యమేదో చూస్తున్నట్లు

## జరిగిన కథ

పెళ్ళికాని ఇరవై ఐదేళ్ళ సాఫ్ట్‌వేర్ ఇంజనీరు మందారమాల. ముగ్గురు అన్నదమ్ములు, ఓ చెల్లెలు, దిట్టంగా బంధువులు ఉన్న కుటుంబంలో పెద్ద కొడుకు కూతురు మందారమాల. ఆఫీసు పనిమీద శాన్‌ఫ్రాన్సిస్కోలో తన స్నేహితురాలు శాలినీని నమ్ముకుని అక్కడ ఏర్‌పోర్ట్‌లో దిగింది. కానీ శాలినీ హేండ్ ఇచ్చింది. సంజయ్ ఆమెను పికప్ చేసుకున్నాడు. ఆ దేశంకాని దేశంలో తెలియని మగవాడితో ఒకే అపార్ట్‌మెంట్‌లో బిక్కుబిక్కుమంటూ రకరకాల భయాలతో రోజంతా గడిపింది మందారమాల. ఆ ప్రయత్నంలో సంజయ్‌పై ఎఫెక్షన్ ఆరంభమైంది. ఆ తర్వాత.....

కళ్ళు విపార్చి చూస్తుండిపోయాను.

"మా అమ్మకి 'చాలా' అంటే ఏవిటో తెలుసా? ఒక ఇల్లూ, రెండెకరాలూ అవన్నీ అమ్మితే పాతిక లక్షలు రావు... అవే చాలా... అంటుంది. ఒకసారి రెండువేలు పెట్టి చీర కొని తీసుకెళ్తే... ఇంత ఖరీదు చీర ఎందుకురా?" అంది. "అమ్మా ఏ కాలంలో వున్నావు? ఇప్పుడు ఆడపిల్లలు ఫోర్టీన్ థౌజెండ్‌కి తక్కువ శారీ కొనట్లేదు.." అని చెప్పానన్నాడు.

"ఆవిడ అదృష్టవంతురాలు. కొంతమందికి ఎంత వున్నా 'చాలా' అనిపించదు. ఇంకా ఇంకా డబ్బు కోసం పరుగులు పెడ్తూనే వుంటారు.. నిర్భాగ్యులు!" అన్నాను.

"శాలిని లాంటి అమ్మాయిలని చూస్తే అమ్మకి ఆశ్చర్యం. ఫొటోస్ చూపిస్తే "జుట్టు ఎందుకు పెంచుకోదు? బొట్టు ఎందుకు పెట్టుకోదు?" అని రకరకాల ప్రశ్నలు వేస్తుంది అన్నాడు.

నాకు అతని ప్రోబ్లెం అర్థం అయింది. శాలూని పెళ్ళి చేసుకుంటానని వాళ్ళ అమ్మని అతను ఒప్పించలేక పోతున్నాడన్నమాట!


"కమాన్" లేస్తూ అన్నాడు.

నావ తీరం చేరినా నా ఆలోచనలు ఇంకా సుళ్ళు తిరుగుతున్నాయి!

నేను దిగేటప్పుడు భయంగా అతని చేతిని పట్టుకున్నాను. అతను నెమ్మదిగా నన్ను దింపాడు.

దిగాక కూడా అతని చేతిని వదలలేదు. అతని పక్కన అలా అడుగులేస్తూంటే ఎందుకో... చాలా గొప్ప ధైర్యంగా అనిపిస్తోంది. ఆ నిశ్చింతని ఓ పురుషుడు ఇవ్వడమే రాగమా? ఆ కాసేపు అతను శాలూ బోయ్‌ఫ్రెండ్ అన్న విషయం మర్చిపోయి, అతనితో ఉత్సాహంగా కబుర్లు చెప్పాను. ఇద్దరం స్టార్‌బక్స్‌కి వెళ్ళాం. కాఫీ తాగాం. అతను ఎక్కువగా మాట్లాడకపోయినా గుడ్ లిజనర్. శాలూ నేనూ చేసిన అల్లరిపనులూ, అమ్మానాన్నా అన్నయ్యల గురించిన విశేషాలు చెప్పాను. ఇద్దరికీ కొత్త పోయింది.

అతను నేనూ శాండ్‌విచ్ తింటుంటే, చెయ్యి సాచి నా బుగ్గమీద అంటిన చీజ్ తుడిచాడు. నేను



ఒక్కక్షణం మూగబోయాను. అలా ముట్టుకుంటాడు అనుకోలేదు. అతను అదో పెద్ద విషయంలా ఫీల్ అవలేదు.

"నేను ఇక్కడ ప్లేస్‌మెంట్స్ చూస్తుంటాను. ఐ హేవ్ మై ఓన్ బిజినెస్... నా ఎపార్ట్‌మెంట్ డబ్లిన్‌లో వుంది. కానీ కొత్తగా పెళ్లయిన ఫ్రెండ్ ఇల్లు చూసుకునేదాకా అందులో వుంటానన్నాడు. మే బీ వన్ ఆర్ టూ వీక్స్" అన్నాడు.

నా బుగ్గ అతని మునివేళ్ళ స్పర్శని ఇంకా అనుభవిస్తోంది! అతని చెయ్యి ఇంకా అక్కడే వున్నట్లుగా వుంది.

"నిన్న నేను కాస్త ఓవర్ చేసాను కదూ?" అన్నాడు.

"ఏ విషయంలో?" అడిగాను.

"అదే... రేప్.." అని నవ్వాడు.

నా మొహం ఎర్రబడి ఉంటుంది. బుగ్గల్లోకి ఒక్కసారిగా సిగ్గుతో రక్తం ప్రవహించినట్లయింది.

"అవును... అసహ్యంగా.. " అన్నాను.

"నిజ జీవితంలో ఆ పరిస్థితే వస్తే ఏం చేస్తావు మందారా?... ఏడుస్తావు.. తర్వాత లొంగిపోతావా?" అడిగాడు.

నాకు ఒక్కసారిగా ఆ టైంలో నేను లోనైన భావ సంచలనం గుర్తొచ్చింది... "ఛ... నేను అతను పెదవుల మీద పెదవులు ఆన్చగానే, విదిలించుకోవడం ఆపేసాను. ఎందుకలా చేసాను? అతనేం అనుకుని వుంటాడు?" అనుకోగానే సిగ్గేసింది. మాట పెగల్లేదు. తల వంచుకున్నాను.

"కమాన్ లెట్స్ ఎంజాయ్" అనేట్లుగానైనా

**సంజయ్, మందారమాల షాపింగ్‌మాల్‌కు వెళ్ళారు. అతడంటే ఎంతో ఇష్టం కలుగుతోంది మందారమాలకు. 'నీ స్పర్శ ఎంతో బావుంది... నన్ను అచేతనురాలిని చేసింది. మెదడుతో పని లేకుండా శరీరం నిర్ణయాలు తీసుకుంటుందని నిన్ననే తెలిసింది అని చెప్తే అతనికి అర్థం అవుతుందా?' ఆలోచిస్తోంది మందారా. కానీ కొద్దిసేపట్లో శాలినీ వచ్చేస్తుంది. అతడిని హగ్ చేసుకుంటుంది. ఆ విశాలమైన ఛాతీని తన స్వంత ఆస్తిలా భావించి తల ఆనుస్తుంది. అతడు శాలినీ ఫియాన్స్. ఆ విషయం గుర్తుకు రాగానే మందార అతడికి దూరంగా జరిగింది. తర్వాత ఆమె వచ్చాక ముగ్గురూ కూర్చున్నారు. నీ పెళ్లి సంగతి చెప్పు... ఏ మన్మథుడూ నీ మనసుని ఇంకా దోచలేదా?" నవ్వుతూ అడిగింది శాలిని.**

వుండాలి లేదా "ఐ విల్ కిల్ యూ" అని తగలకూడని చోట తన్నేట్లు అయినా వుండాలి" అన్నాడు.

నా మనసులో అనుకున్నాను. రెండూ కాదు.. నీ స్పర్శ ఎంతో బావుంది... నన్ను అచేతనురాలిని చేసింది. మెదడుతో పని లేకుండా శరీరం నిర్ణయాలు తీసుకుంటుందని నిన్ననే తెలిసింది' అని చెప్తే అతనికి అర్థం అవుతుందా? అసలు నేను చెప్పగలనా? ఏమో... శాలిని అయితే చెప్పగలదేమో!

ఇద్దరం ఈవినింగ్ దాకా మాల్‌లో తిరిగాం. అన్నయ్యకి రేబాన్ గ్లాసెస్, అమ్మకి ఓ పెర్కొలేటర్, నాన్నగారికో బ్లేజర్ కొన్నాను.

శాలినీ ఫోన్ వచ్చింది అతనికి. మేం ఎక్కడున్నామో గుర్తులు చెప్పాడు.

అతని కుడిబుగ్గ మీద చిన్న పుట్టుమచ్చ! ఎంతో అందంగా వుంది. దాన్నే చూస్తున్నాను. ఇంకా కొంచెం సేపట్లో శాలూ వచ్చేస్తుంది. అతన్ని



## తెలుగు వారికి ఆ భాగ్యం లేదా సమంతా?

మొదటి నుంచీ సమంత తెలుగు సినిమాల్లో చాలా పద్ధతిగా కనిపిస్తూ వచ్చింది. తమిళంలో కూడా మొదట అదే ఫార్ములా ప్రయోగించినా మారిన పరిస్థితుల దృష్ట్యా అక్కడ టూ పీస్ బికినీ వేయక తప్పలేదు సమంతకు. తెలుగు, తమిళంలో రూపొందిన ఓ సినిమాలో సమంత టూపీస్ బికినీతో ఓ పాటలో సందడి చేసింది. ఆ పాటలో సమంత 26 సెకన్లు బికినీతో కనపడుతుంది. కోలీవుడ్‌లో సెన్సార్ వారూ ఈ బికినీని చూసీచూడనట్టు వదిలేసినా తెలుగులో మాత్రం కేవలం ఐదు సెకన్లకే కుదించారు. ఇక యూ ట్యూబ్‌లో అయితే సమంత బికినీ సీన్లే కానరావడం లేదట! మొత్తానికి తెలుగు వారికి సమంతని బికినీలో చూసే అదృష్టం లేకుండా పోయిందని సినీ జనాలు అంటున్నారు.

హగ్ చేసుకుంటుంది. ఈ విశాలమైన ఛాతీమీద తన స్వంత ఆస్తిలా తల ఆనుస్తుంది. ఆ చేతిని తన చేతిలోకి తీసుకుంటుంది. బలమైన ఆ చేతులు రెండూ ఆమెని హత్తుకుంటాయి. ఆ గరకు మీసాలు ఆమె పెదవిమీద.. ఇంక ఆలోచించలేక ఆపేసాను. అతను శాలినీ స్వంతం. తప్పు నా మనసు ఇలా తప్పటడుగులు వెయ్యకూడదు. అది నా ఫ్రెండ్. అతను దాని ఫియాన్స్! ఈ ఆలోచన రాగానే అతనికి దూరంగా జరిగాను.

"హాయ్..." శాలూ మమ్మల్ని చూసి పరిగెత్తుకొచ్చింది. వస్తూనే నన్ను హగ్ చేసుకుని బుగ్గల మీద ముద్దులు పెట్టి, అటు తిరిగి "సంజూ... యూ ఆర్ మై డార్లింగ్" అని అతన్ని హగ్ చేసుకుని చెవిలో ఏదో చెప్పింది. అతను పెద్దగా నవ్వాడు.

దాని సంగతి నాకు తెలుసు. చాలా కొంటె జోక్ ఏదో వేసి వుంటుంది!

నా భుజం మీద చెయ్యివేసి... "వీడు నిన్నేం ఇబ్బంది పెట్టలేదు. కదా... కొన్ని విషయాల్లో వితండవాదం చేసి విసుగు తెప్పిస్తాడు. అసలే నువ్వు సున్నితమైన మనసున్న దానివి. తట్టుకోలేవు" అంది.

నేను అతని వైపు చూసాను.

'అమ్మయ్య... నా డ్యూటీ అయిపోయింది. నీ ఫ్రెండ్‌కి నిన్ను అప్పజెప్పేసాను...' అన్నట్లు రిలాక్స్‌గా కనిపించాడు.

ప్రొద్దుటి నుండీ సాయంత్రం దాకా అతని పక్కన నడుస్తూ, ఎన్నో కళ్ళు మమ్మల్ని పరికించి చూస్తోంటే, వాటిలో ఈర్ష్యని వెతుక్కుంటూ ఎంత ఆనందాన్ని అనుభవించాను? ఇప్పుడు ఇక నా సమయం అయిపోయింది అనుకున్నాను.

•••

"ఈ బ్లౌజ్ దీని మీదికి మేచ్ అయిందంటావా?" రమ్య నన్ను కుదిపి అడిగింది.

ఇహలోకంలోకొచ్చి ఒక తెల్లని చమ్కీల బ్లౌజు అస్సలు వీపు లేకుండా తాళ్ళతో వున్నది రమ్య చేతిలో చూసాను. ఎదురుగా ఎర్రని షూగా "ఆ... ఆ?... ఏమో?" అన్నాను.

"మందారా నీకు అస్సలు ఫ్యాషన్స్ తెలీవు.. రేపు పెళ్ళికి ఏం కుట్టించుకుంటావు? అమ్మమ్మల్లా పట్టుచీర కట్టుకుంటావా?" రమ్య ఆరిందిలా అడుగుతోంది.

"ఇవన్నీ వేసుకోవడం నాకు అలవాటు లేదు. జీన్స్ వేసుకుంటే తాతయ్య అరుస్తారు. అందుకే పట్టుచీరే కట్టుకుంటాను... ఎగ్జాట్లీ అమ్మమ్మ చీరే! అమ్మది..." అని నవ్వాను.

"పోనీ పార్లర్‌కైనా వెళ్తావా? హెయిర్‌కి పీకాక్ బ్లూ డై చేయించుకుందామా? అందరిలో స్పెషల్‌గా కనిపిస్తాం" ఎగ్జైట్ అయిపోతూ రమ్య అడిగింది.

ఇంతలో నా సెల్ మోగింది. తీస్తే లక్ష్మి పిన్ని. "మందారా... పెళ్ళిపాటల లింక్ పంపించానుగా... వియ్యాలవారి మీద ఏమైనా నేర్చుకో తల్లీ! మనందరిలో పాడగలదానివి నువ్వే.." అంది.

"అలాగే పిన్నీ" అని ఆవిడ ఇంకో రెండు బజారు పనులు పురమాయిస్తే విని, రమ్యతో "త్వరగా కానీ... ఇంకా కొనాల్సినవి వున్నాయి" అన్నాను.

రమ్య టైలర్‌తో ఓ అరగంట సేపు బ్లౌజ్‌కి వీపు వేలుకన్నా ఎక్కువా, రెండు వేళ్ళ కన్నా తక్కువా వుండాలని అర్థమయ్యేటట్లు చెప్పి బయటికి వచ్చింది.

నేను ట్రాఫిక్ ఎక్కువగా వుందని నా కారు బదులు దాని మోపెడ్ మీద వచ్చాను. అది మోపెడ్ స్టార్టు చేసే లోగా వినయ్ ఫోన్ వచ్చింది. "అరె యార్.. సుబేసే కహా మర్‌గయా?... సర్లే త్వరగా రా... సెవెన్‌కల్లా లాబెల్లా దగ్గర వెయిట్ చెయ్యి... పెళ్ళి దగ్గరకొస్తోంది... మరి పన్లుండవా?" అని "అబ్బా... పక్కన మీ అక్కే వుంది. ఇప్పుడు ఇవ్వలేను... పెట్టేస్తున్నా" అని పెట్టేసింది.

"ఇచ్చెయ్... ఇచ్చెయ్" అన్నాను నేను అర్థమయినట్లు.

"పోవే! వినయ్ అంటే!" అంది మురిపెంగా.

రమ్యని చూస్తుంటే ముచ్చటేసింది. హాయిగా మనసు దాచుకోకుండా అన్నీ చెప్పెయ్యగలదు. ప్రేమలో వుండడం గొప్ప అవకాశంగా, అదృష్టంగా మాట్లాడుతోంది. రేపు వాళ్ళ అమ్మా నాన్నా కాదన్నా అందరినీ ఎదిరించైనా వినయ్‌ని పెళ్ళి చేసుకుంటుంది. తనకి కావలసినట్లు జీవితాన్ని దిద్దుకుంటుంది! ఈ కాలపు అమ్మాయి.

లక్ష్మి పిన్ని చెప్పినవన్నీ సూపర్‌మార్కెట్‌లో కొని వెనక్కి తిరిగితే రమ్య కనిపించలేదు. 'ఈ పిల్లతో చచ్చిపోతున్నాను' అనుకుని బయటకొచ్చి చూస్తే ఒక అబ్బాయితో మాట్లాడ్తోంది. నేను పిలవబోయి ఆగిపోయాను. అతను పొట్టిగా లావుగా వున్నాడు, రమ్యతో ఏదో గొడవ పడ్తున్నట్లు వేలు చూపిస్తూ మాట్లాడ్తున్నాడు. రమ్య కూడా ఏం తగ్గకుండా అతనితో విసురుగా మాట్లాడ్తోంది. నేను దగ్గరకి వెళ్ళేసరికే అతను వెనక్కి తిరిగి కళ్ళకి గ్లాసెస్ పెట్టుకుంటూ వెళ్ళిపోతున్నాడు.

"ఎవరే?" అన్నాను.

"పనికిరాని వెధవ... మా కాలేజీలోనే చదివాడు. ఎందుకూ పనికి రాడు. నన్నే బెదిరించాలని చూసాడు. పప్పులేం ఉడకవు అని తిట్టి పంపించా" రోషంగా అంది రమ్య.

## నటించడం రాదట!

ఈ మాట అన్నది నిత్య. అయితే నటించడం రాదు అన్నది తనకు కాదు. కొందరు హీరోలకు అస్సలు నటించడమే రాకపోయినా స్టార్ హీరోలుగా చెలామణి అవుతున్నారనీ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది నిత్య. అయితే దక్షిణాదిన స్టార్ హీరోలుగా వెలుగుతున్న ఎవరికి నటన రాదో ఆ విషయం మాత్రం చెప్పలేదు. దీంతో దక్షిణాదిన చాలా మంది హీరోలు నిత్య పేరు వింటేనే మండి పడిపోతున్నారట! నోరుంది కదాని ఏదంటే అది మాట్లాడితే బాగుండదు అంటూ కొందరు అప్పుడే హెచ్చరికలు కూడా పంపారని వినికిడి. సినిమాల సక్సెస్‌తో అందరి నోళ్ళల్లో నానాలే తప్ప ఇలా నోరు జారడం అంత మంచి పద్ధతి కాదనీ, ఆమె సన్నిహితులు సైతం ఆమెకు సలహా ఇస్తున్నారట!



"అసలు ఎందుకు బెదిరించాడు? ఏమైందీ?" ఆదుర్దాగా అడిగాను.

రమ్య ఊపిరి పీల్చి వదిలి... "ఊ... ప్రేమించాడట. నేను వినయ్‌తో తిరగడం చూస్తే ఊర్కోడట!" అంది.

"అదేవిటీ? అతనెవరు ఆ మాట అనడానికీ?" అన్నాను.

"నేనూ అదే అన్నాను... నేను జాయిన్ అయిన కొత్తల్లో ఒకటి రెండుసార్లు క్యాంటీన్‌లో అతనితో కలిసి కూర్చున్నాను. ఓ సారి సినిమాకి వెళ్ళాం. ఒంటరిగా కాదు. ఇంకో ఇద్దరు ఫ్రెండ్స్‌తో కలిసి. నా మీద ఏదో పెద్ద హక్కు ఉన్నట్లు ప్రవర్తిస్తుంటే దూరం పెట్టా... ఇదిగో ఇప్పుడిలా వెంటపడి బెదిరిస్తున్నాడు.." అంది.

నేను షాక్‌గా అది చెప్పేది విన్నాను. "నీకు భయం వెయ్యడం లేదూ?" అన్నాను.

"ఎందుకూ? నేనేం చేసాను? వినయ్ కనిపించేదాకా నాకు లవ్ అంటే ఏవిటో తెలీదు. కాలేజీలో ప్రతి అమ్మాయీ, ఓ అబ్బాయితో తిరుగుతుంటే, నేను ఇతనితో ఫ్రెండ్‌షిప్ చేసాను. అన్నీ బ్యాక్‌లాగ్స్... మొద్దు, చదవడు. క్లాసులు ఎటెండ్ అవడు. నాకు నచ్చలేదు. మాట్లాడ్డం మానేసా.. అదిగో అప్పటినుండీ ఇలా నన్ను వేధిస్తున్నాడు. ఇవన్నీ ఇంట్లో చెప్పకు... వాళ్ళు నీకన్నా పాతతరం వాళ్ళు బెదిరిపోతారు.. పద వెళ్దాం!" అంది.

"అతని పేరేమిటీ?" అడిగాను.

"ధనుష్" అంది.

●●●

"ఇంటికొచ్చి పెళ్ళి పనులు మొదలయినప్పటి నుండీ స్టోర్ రూంలో సరుకుల సంగతీ, వంట సంగతీ చూస్తున్న వరహాలు అమ్మమ్మకి సరుకులు అప్పజెప్పి, మిగతా డబ్బులు లక్ష్మి పిన్నికి ఇద్దామని ఆవిడ రూంలోకి వెళ్తుంటే, బాబాయ్ అరుపులు వినిపించాయి. "నోర్మూయ్... ఏవిటా మాటలు? రెండు రోజుల్లో పెళ్ళి పెట్టుకుని, ఇప్పుడు మగపెళ్ళివారితో జగడం పెట్టుకుంటామా? అప్పుడు ఆడపడుచులు లేరని లాంఛనాలు లేవు అనుకున్నాం. ఇప్పుడా అత్తగారే అడుగుతోందీ. తప్పేదేముందీ... ఇంకో మూడు లక్షలు... ఆ డైమండ్ నెక్లెస్ ఏదో కొనిచ్చేస్తే సరీ!" అన్నాడు.

"ఎక్కడనుండి తెస్తాం అదీ? అనుకున్న దాని కన్నా ఎక్కువ అవుతోంది. ఈ సంగీత్‌లూ, మెహందీలూ మన సంప్రదాయమా? మనకెందుకు చెప్పండీ... అవన్నీ కూడా కావాలని పట్టుపట్టారు. లేకపోతే ఇంకో రెండు లక్షలు కలిసొచ్చేది" అంది పిన్ని.

"మా అన్నయ్యని అడుగుతాను. లేదా నా ఫ్రెండ్ శ్రీపతి దగ్గర అప్పు తీసుకుందాం... ఇప్పుడు ఇవన్నీ ఆలోచించే టైం కాదు" అన్నాడు బాబాయ్.

"అన్నీ ఒక్కదానికే వూడ్చి పెడ్తే... రేపు రెండో దానికెక్కడ నుండి తెస్తామూ? మీరు రిటైర్‌మెంట్‌కి దగ్గరలో వున్నారు. తెలుస్తోందా?" పిన్ని గొంతు పెంచింది.

"నోర్మూయ్. నేను చూస్కుంటాగా... అవన్నీ నీకెందుకూ... బాబాయ్ బయటికి వచ్చి నన్ను చూసి తడబడి "ఏంటమ్మా?" అన్నాడు.

"పిన్నికి డబ్బులు ఇవ్వాలి" అన్నాను.


"సరే" అంటూ ఆయన హాల్లోకి వెళ్ళి పోయాడు.

నేను లోపలికి వెళ్ళేసరికి పిన్ని కళ్ళు తుడుచుకుంటోంది.

"పిన్నీ... నేనంతా విన్నాను" అన్నాను.

ఆవిడ కంగారు పడింది.

"డబ్బుల కోసం మీరు బాధపడవద్దు... నా సేవింగ్స్ ఎకౌంట్‌లో వున్నాయి. తీసిస్తా... కానీ..." అని ఆగాను. ఆవిడ తలెత్తి చూసింది.. "ఈ ఖర్చూ... ఆర్భాటం... ఇవన్నీ అవసరమా? ముందే మా శక్తికి తగినంతే చేస్తాం అని ఎందుకు మాట్లాడుకోలేదూ? ఈ మెహందీలూ, సంగీత్‌లూ అయ్యాకా... ఆరోజు విందు ఎవరు గుర్తు చేసుకుంటారూ? డబ్బులు నేలపాలు కాదూ? ఇలా అన్నానని ఏం అనుకోకు... మన మధ్య తరగతి వాళ్ళం పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్నట్లు ఈ ఖర్చులన్నీ చెయ్యడం ఎందుకో నాకు నచ్చట్లేదు" అనేసాను. అన్నాకా అయ్యో.. ఎందుకు




అన్నానా? అని బాధపడ్డాను.

పిన్ని నా తల నిమిరింది. "ఇవి మన చేతుల్లో లేవమ్మా... అలా అని పూర్తిగా మగ పెళ్ళివారి చేతుల్లో కూడా లేదు! సమాజం అనేది మనని సర్కస్‌లో బఫూన్లని ఆడించినట్టు ఆడిస్తోంది. ఆ రింగ్ మాస్టర్ చెప్పినట్లు మనం ఆడాల్సిందే. నేను ఏదైనా కాదంటే మీ బాబాయ్ గయ్యిమంటారు. సౌమ్యకి తెలిస్తే బాధపడ్తుంది అంటారు. నిజమే.. జీవితంలో ఒక్కసారి జరిగే పెళ్ళి, దానికి ఓ వేడుకగా అందమైన కలగా మిగిలి పోవాలని ఆయన ప్రయత్నం... కానీ" పిన్ని గొంతు గాద్గదికం అయి ముక్కు కొంగుతో తుడుచుకోడానికి ఒక్క సెకను ఆగింది.

"ఇద్దరూ ఆడపిల్లలే... రేపు ఈయన రిటైర్ అయ్యాక మా పరిస్థితి ఏవిటి? కట్నం అక్కర్లేదు అంటూనే రెండు ఫ్లాట్లూ చెరొకొకళ్ళకీ కదా... అని ఇంకా బ్యాంక్‌లోను తీరకుండానే ఇంకో ఫ్లాటు సౌమ్య పేరు మీద పెట్టాలన్నారు. రేపు రమ్యకి ఈ ఇల్లుచ్చేసాకా మీ గతి ఏవిటి? మీకు కొడుకులు కూడా లేరే.." పిన్నికి భవిష్యత్తు అంటే ఉన్న భయం కంఠంలో వణుకులా వచ్చింది. "నేను రాధ పిన్నిలా సంపాదనాపరురాలిని కాదు... నేనేం మాట్లాడినా మీ బాబాయ్. నా సంపాదన నా ఇష్టం అంటారు" అంది.

పిన్ని భుజం మీద చెయ్యివేసాను. ఏం చెప్పాలి? వాళ్ళని చూసి వీళ్ళూ, వీళ్ళని చూసి వాళ్ళూ, కన్యాశుల్కం పోయినా ఇంకా ఈ లాంచనాలూ, భారీ ఖర్చులూ అనే జాడ్యాల్ని వదిలించుకోలేక అప్పుల పాలై పోతున్నారు.

"మీ గురించి బాధపడకు.. నేనున్నాగా!" అన్నాను.

"నీ కంత పెద్దమనసుంది! కానీ రేపు నీకొచ్చే మొగుడు ఊర్కుంటాడా? ఇవాళ కాకపోతే రేపు నువ్వూ ఒక ఇంటికి వెళ్ళేదానివేగా..." అంది నవ్వు తెచ్చుకుని.

"ఆ పెళ్ళి ఏమోకానీ, ఒకసారి మా ఇంటికి వెళ్ళొస్తా. అమ్మకెలా వుందో" అన్నాను.

"భోజనాలకి ఇక్కడికే వచ్చెయ్యండి" అంది పిన్ని. ఇప్పటికే ఇల్లు సరిపోవడం లేదు. విజయత్త ఎదురు ఫ్లాట్‌లో విడిది తీసుకుంటే వాస్తు బాలేదని అక్కడ పడుకోనని గొడవ! ఎంతైనా ఆడబడుచురికం చూపించెయ్యాలి ఈ రెండు రోజుల్లో అని ఆవిడ తాపత్రయం.

"రేపు ఉదయమే వస్తాగా" అని బయటికి నడిచాను.

కారు స్టార్ట్ చేసి రివర్స్ చేస్తుంటే రమ్య స్కూటీ ఎక్కినదల్లా దిగి, చెయ్యి ఊపుతూ నా దగ్గరకొచ్చి విండో తియ్యమని సైగ చేసి "ఆ ధనుష్ గాడి సంగతి ఎక్కడా అనకు!... కొన్నాళ్ళు తిరిగితే ప్రేమ అనుకుంటున్నాడు. పిచ్చి వెధవ! వాడిని డీల్ చేసుకోవడం నాకు వచ్చు" అంది.

"సరే" అని విండో వేసేసాను.

'కొన్నాళ్ళు తిరిగితే ప్రేమ అనుకుంటున్నాడు... మరి ప్రేమ అంటే ఏవిటి?' మళ్ళీ నా మస్తిష్కంలో ఆలోచనలు.

●●●

శాన్‌ఫ్రాన్సిస్కో ఎయిర్‌పోర్ట్‌లో ఆ రోజు...

"నీవు వెళ్ళిపోయావు.. కరిగిపోయిన జీవన సంధ్యలో తళుక్కుమన్న ఏ హర్ష కిరణపు స్మృతులనో నెమరేసుకుంటూ... స్వప్నిస్తుంటాను.." అని మనసులో అనుకుంటూ చుట్టూ చూసాను.

"పెళ్ళి సంగతేం చేసావు?" శాలిని పిజ్జాతీసి నా ప్లేట్లో పెడ్తూ అడిగింది. ముందు నీ సంగతి చెప్పు" అన్నాను.

"మా ఇంట్లో మొన్ననే ఓ పెళ్ళి జరిగింది. అందుకే కొంత గ్యాప్ ఇద్దాం అనుకుంటున్నా.." అంది.

"అదేవిటీ? ఎవరి పెళ్ళి? మీ అన్నయ్య ఎవరో మలయాళీ అమ్మాయిని చేసుకుని అప్పుడే నాలుగేళ్ళు అయిందిగా!" అన్నాను.

"ఇంకెవరూ లేరా ఏవిటీ మా ఇంట్లో? గెస్" అల్లరిగా నవ్వింది.

గెస్ చెయ్యలేనని తల అడ్డంగా తిప్పాను.

"మా నాన్న" అంది.

షాక్ అయ్యాను. సంజీవరావు అంకుల్, విశాలి ఆంటీని ఒక్క నిమిషం కూడా వదలలేనట్లు వుండే వారు. ఆవిడ పోయాక చాలాకాలం ఎవరెళ్ళినా ఏడుస్తూ, మామూలు మనిషి కాలేకపోయారు.

"మీ నాన్నగారు మళ్ళీ పెళ్ళి చేసుకున్నారా? నాకు చెప్పలేదేం?" ఆశ్చర్యంగా అన్నాను.

"పిజ్జా చల్లారిపోతోంది... ముందు తిను" అంది.

"ఎవర్ని?" కుతూహలంగా అడిగాను.

"నేను అడగలేదు" అమె కోక్ తాగుతూ నిర్లక్ష్యంగా అనడంలో కొంచెం కోపం కనిపించింది.

అమ్మ స్థానంలోకొచ్చిన ఇంకో ఆడదాని మీద ఆడపిల్లలకి కోపమే వుంటుంది.

"నువ్వు వెళ్ళలేదా?" అడిగాను.

"డాన్స్ చెయ్యడానికా?" చేతులు గాల్లోకి ఊపుతూ అడిగింది.

"నీకు ఆవిడెవరో చూడాలనిపించలేదా?"

"ఆడది.. అది తెలుసుగా" అంది.

"పాపం! ఒంటరితనం భరించలేకపోయి వుంటారు. ఆంటీ అంటే మీ నాన్నకి చాలా ప్రేమ. ఎలా చిన్న పిల్లాడిలా ఏడ్చారో నాకు ఇంకా గుర్తే" అన్నాను.

"అవును... మీ అమ్మ పోయినందుకు కాదు! భార్య పోయినందుకు.. మగవాడికి తన అవసరాలు తీర్చే భార్యపోతే హేండికాప్డ్ అయిపోతాడు. అదే ఆడది ధైర్యంగా పిల్లల్ని పెంచుతూ బాధ్యతలు సక్రమంగా నెరవేరుస్తూ, బ్రతుకుతుంది" అంది.

"నీకు కోపం రావడం సహజం... కానీ ఆయన ఈ నిర్ణయం తీసుకోడానికి చాలా ఆలోచించే ఉంటారుగా" అన్నాను.

"హూ కేర్స్?" అంది.

"సరే! మరి నువ్వు కూడా త్వరగా పెళ్ళి చేసేస్కో... నీ కంటూ ఓ ఇల్లూ.." అని చెప్తుంటే "ఉందిగా... నిన్నటిదాకా ఉన్నావు.. అది నీకు ఇల్లు.. అన్పించలేదా? అయితే హోటల్ బిల్లు కట్టేసి వెళ్ళు" నవ్వుతూ అంది శాలినీ.

"బీ సీరియస్... నీ పెళ్ళి సంగతి చెప్పు... సంజయ్ విషయం ఏవిటీ?" అన్నాను.

"లైక్ టు హేవ్ ఏ బీర్?" రెండు బీర్ కేన్స్ కొనుక్కుని వచ్చి అడుగుతూ సంజయ్ ఎదురుగా కూర్చున్నాడు.

"నో థాంక్స్" కోక్ చూపించాను.

"టాపిక్ మార్చకు... నీ పెళ్ళి సంగతి చెప్పు... ఏ మన్మథుడూ నీ మనసుని ఇంకా దోచలేదా?" నవ్వుతూ అడిగింది శాలిని.

*(ఇంకావుంది)*



# ఎందుకీ సందె గాలి?

**-బలభద్రపాత్రుని రమణి**

4

**సంజయ్ వెనక్కి జార్లగిలబడి కళ్ళు మూసుకుని బీర్ సిప్ చేస్తున్నాడు. అతని పెదవుల మీద తడి... ఆ రాత్రి.. ఆ స్పర్శ... నా పెదవుల మీద ఇంకా ఉన్నట్లే వుంది.. ముద్దు ఒద్దు అనే అమ్మాయి అబద్ధానికి... పెదాల మీద పుట్టే చిరునవ్వు ఒక సాక్ష్యం!**

**అధరం మీద నీ తడి ఆరకముందే... ఉదయం కరిగి మళ్ళీ నిశీధౌతోంది!**

"చెప్పవే? మీ అమ్మా నాన్న తొందరపడట్లేదా? అందు లోనూ నువ్వు ఒంటరిగా బొంబాయిలో ఉండి ఉద్యోగం చేస్తున్నావు.. మీ అమ్మ చాలా ఆర్థడాక్స్" అంది.

"అమ్మ పాపం తన శక్తి మేరా ప్రయత్నిస్తోంది. ఒకళ్ళిద్దరు పెళ్ళి కొడుకులని కూడా పంపించింది" అన్నాను.

"వెరీ ఇంట్రెస్టింగ్... చెప్పు... చెప్పు... ఎలా ఉన్నారూ? ఏం మాట్లాడావు?" అంది శాలిని.

నాకు అనుకోకుండా నవ్వొచ్చేసింది. పెద్దగా నవ్వాను.

సంజయ్ కళ్ళు తెరిచి ముందుకు ఒంగి కూర్చున్నాడు.

"ఒకరోజు మధ్యాహ్నం లంచ్‌టైంలో అమ్మ ఫోన్ చేసింది. ఈవెనింగ్ నేను ఎయిర్‌పోర్ట్ దగ్గ రున్న హోటల్ దగ్గర వెయిట్ చేస్తే వీళ్ళు పంపే పురుషోత్తం అనే పెళ్ళి కొడుకువచ్చి నన్నుచూసు కుంటాడనీ... ఎక్కువసేపు అఖ్ఖర్లేదని, ఒక కాఫీ తాగి జస్ట్ అరగంట స్పెండ్ చేస్తే చాలనీ.."

"పురుషోత్తమా?... కనీసం పుష్ అన్న షార్ట్‌ఫార్మ్ అయినా పెట్టుకుందాం" అంది శాలిని.

నేను నవ్వి "సర్లే... కొంతలో కొంత మోడర్న్‌గా వుందిలే అని ఒప్పుకున్నాను" అన్నాను.

"ఎలా వున్నాడా పురుషోత్తముడూ? బావున్నాడా." శాలిని ఆగలేకపోతోంది.

"అతను నా సెల్‌కి ఫోన్‌చేసి మీరు ఏ కలర్ డ్రెస్ వేసుకున్నారని అడిగాడు. నేను ఎల్లో చుడీ దార్ అని చెప్పాను".

"అతనేం వేసుకున్నాడో చెప్పలేదా?"

"ఆమెని చెప్పనీ" సంజయ్ విసుక్కున్నాడు. అతను కూడా వింటున్నాడని అప్పుడు తెలిసింది నాకు.

"అతను బ్లూ టీ షర్ట్, నేవీ బ్లూ జీన్స్‌లో వస్తున్నానని చెప్పాడు. నేను వెళ్ళి ఒక ఐస్‌క్రీమ్ ఆర్డరిచ్చి అతనికోసం ఎదురుచూస్తూ ఆఫీస్ మెయిల్స్ చెక్ చేసుకుంటున్నాను.."

"ఇంకా కొంచెం బ్రీఫ్‌గా చెప్పగలరా?" సంజయ్ గొంతులో విసుగు!

"అతనొచ్చాడు... దూరం నుండే నన్ను చూసి ఎందుకన్నా మంచిదన్నట్లు సెల్‌కి రింగ్ చేసాడు. నేను తీసి హలో అనగానే, పది అడుగుల దూరం నుండి చెయ్యి ఊపాడు..."

"ఎలా ఉన్నాడు?" శాలిని ప్రశ్న.

"హృతిక్ రోషన్‌లా..."


"అంత బావున్నాడా?" ఆమె ఆశ్చర్యం.

"ఇతని చేతికి కూడా ఆరు వేళ్ళున్నాయి... చెయ్యి ఊపగానే కనపడ్డాయి. బొటనవేలు పక్కన ఇంకో వేలు!"

"మనిషి ఎలా ఉన్నాడు?"

"అప్పుడే మొదలవుతున్న బట్ట తల... నల్లగా ఉన్నాడు. మనిషి పొడుగ్గానే ఉన్నాడు. టీ షర్ట్ లోంచి బొజ్జ ఉబ్బుగా కనిపిస్తోంది".

"లేచి వచ్చెయ్యకపోయావా?" విసుగ్గా అంది



## జరిగిన కథ

*పెళ్ళికాని ఇరవైఐదేళ్ళ సాఫ్ట్‌వేర్ ఇంజనీరు మందారమాల. ఓ పెద్ద కుటుంబంలో పెద్ద కొడుకు కూతురామె. ఆఫీసు పనిమీద శాన్ ఫ్రాన్సిస్కో వెళ్ళి స్నేహితురాల్ని నమ్ముకుం టుంది. కానీ ఏర్‌పోర్ట్‌కు శాలినీ రాకుండా డుమ్మా కొడుతుంది. ఆమె బదులు సంజయ్ వచ్చి మందారను రిసీవ్ చేసుకుంటాడు. దేశం కాని దేశంలో ఆ రాత్రి అపరిచితుడైన వ్యక్తితో అపార్ట్‌మెంట్‌లో ఎలా గడపడం? మందార మాల అనేక రకాల భయాలకు గురవుతుంది. ఆ నేపథ్యంలో సంజయ్‌మీద ఆమెకు ఎఫెక్షన్ ఆరంభమవుతుంది. కానీ సంజయ్ శాలినీ ఫియాన్స్ అని ఊహించుకోగానే ఆమె జావగారి పోతుంది. తెలియని ఆవేదన ఆమె మనసు నిండా ఆవరించుకుంటుంది. ఇండియా వచ్చిన తర్వాత కూడా మాటల సందర్భాల్లో సంజయ్ తలపులు ఆమెను వేధిస్తూనే ఉంటాయి.*

**ఆ తర్వాత....**

శాలిని.

"ఫిజికల్ అపియరెన్స్‌కి మరీ అంత ఇంపార్టెన్స్ ఇవ్వక్కర్లేదు అనుకున్నాను" అన్నాను.

"ఓహో... మరి నచ్చేసాడా?" అడిగింది.

"మాట్లాడిన అరగంటలో అతను మీ శాలరీ ఎంతొస్తుందీ... ఇంటికి ఎంత పంపిస్తారూ? మంత్లీ ఎక్స్‌పెన్సెస్ ఎంతవుతాయీ? మీ అమ్మా నాన్నలకీ స్వంతఇల్లేనా? మీ అన్నయ్య వాళ్ళకి డబ్బు పంపిస్తాడా? లాంటి విషయాలు ఎక్కువగా మాట్లాడాడు" అన్నాను.

"మంచి బిజినెస్ మైండ్" అంది శాలిని.

"నేను నాకు అర్జెంట్ పనుందని బిల్ పే చేసి లేచొచ్చేసాను" అన్నాను.

"బిల్ పే చేస్తుంటే అతను ఊరుకున్నాడా?" అడిగింది ఆశ్చర్యంగా.

"ఊరుకున్నాడు... ఎలాగూ వర్క్‌అవుట్ అయ్యేట్టు లేదు. ఎందుకివ్వాలి అనుకున్నట్లున్నాడు" అన్నాను.

ఈ మాటకి సంజయ్ చిన్నగా నవ్వాడు.

మాట మారుస్తూ "మీ పెళ్ళెప్పుడు?" ఇద్దర్నీ మార్చి మార్చి చూస్తూ అడిగాను.

"నీకు చెప్పకుండా ఏం కాదులే" అంది శాలిని.

సంజయ్ లేచి నిలబడి "కమాన్... చెకిన్ టైం అవుతోంది" అన్నాడు.

నేను లేచి శాలినిని గట్టిగా హగ్ చేసుకున్నాను. ఎందుకో మనసంతా భారమైంది.

"డిసెంబర్‌లో ఇండియా వస్తాను. నీ దగ్గరే దిగుతాను" అంది.

"నువ్వు అవుట్ ఆఫ్ సైట్... అవుట్ ఆఫ్ మైండ్ అన్నట్లుంటావు.. నే వెళ్ళాక ఫోన్ కూడా చెయ్యవు" కంప్లైంట్‌లా చెప్పాను.

"చేస్తానే. నాకు నువ్వు తప్ప ఎవరున్నారు చెప్పు?" అని బుగ్గమీద ముద్దుపెట్టింది.

శాలినిని వదిలి నా బ్యాగ్ చేతిలోకి తీసుకోడానికి వెనక్కి తిరగ్గానే సంజయ్ రెండు చేతులూ జాచి నన్ను కౌగలించుకున్నాడు. అనుకోని ఆ సంఘటనకి ఉక్కిరిబిక్కిరయ్యాను.

అతని గెడ్డం నా బుగ్గకి గుచ్చుకుంటోంది. అతని బాహువులు ఉక్కు కవచాల్లా నా చుట్టూ ఉన్నాయి. అతని షర్ట్ లోంచి బయటకొస్తున్న ఆ వెంట్రుకలు నా మెడ దగ్గరగా చక్కిలిగింతలు పెట్టాయి. ఆ నిమిషం అక్కడే అలా ఆగిపోయింది!


శ్వాసిస్తే కనురెప్పలు బరువెక్కుతాయని... నిర్నిమేషమై అలా నిశ్చలంగా చూస్తుండి పోయాను.

ఎంత? సరిగ్గా ఆకాశం నుండి ఓ చుక్కజారి భూమి మీద పడి ఇంకిపోయేంతసేపు! అయితేనేం... అది అజరామరం. రెండు ఆత్మలని ఒక ఆలింగనం ఏకం చేసిన సంయోగం!

కనురెప్పలు అంత బరువుగా వుంటాయని మొదటిసారి తెలిసింది. ఎత్తడానికే కష్టం అయి... నెమ్మదిగా తలెత్తి అతని కళ్ళల్లోకి చూస్తూ, మౌనంగా ఆ కనుపాపల్ని ప్రశ్నించాను. 'నన్ను గుర్తు పెట్టుకుంటావా? ఓ పాంధురాలు నీ వసారాలో కాసేపు విశ్రమించిందనీ, నీ చల్లని పరిష్వంగంలో సేద దీరిందని నన్ను గుర్తుంచుకుంటావా?'

"హేపీ జర్నీ" నేను జరగగానే చెయ్యి కలిపి, నా సూట్‌కేస్ అందుకున్నాడు.

"మందారా..." అని శాలిని నా చేతిని



అందుకుని ముద్దు పెట్టుకుంది. దాని కళ్ళల్లో చెమరింపు.

ఎందుకో నా నెచ్చెలిని ఒంటరిగా వదిలి వెళ్ళడం లేదు. పక్కన కొండంత అండ వుందన్న నిశ్చింత కలిగింది.

సెక్యూరిటీ చెక్‌ఇన్‌లోంచి అవతలికి వెళ్తూ వెనక్కి తిరిగిచూసాను. సంజయ్ చేతులు కట్టుకుని చూస్తున్నాడు. శాలిని రెండు చేతులూ ఎత్తి ఊపుతోంది.

నా కంటికొసల కన్నీరు... తిరిగి తిరిగి చూస్తూ లైన్ మలుపు తిరిగేసరికి ఇద్దరూ అదృశ్యం అయ్యారు. నాకు తెలుసు. శాలూ ఏడుస్తుంది. అతను దగ్గరికి తీసుకుని ఓదారుస్తాడు! మరి నాకెవరున్నారు అలా ఓదార్చడానికి?

బుగ్గమీద నుండి జారిన కన్నీటిబొట్టు ఉప్పగా నా పెదవిని తాకితే.. శాలినిని అతను ఓదారుస్తాడనా? నాకెవరూ లేరనా?.

•••

"అందరిళ్ళలో తోరణాలు కడ్తున్నారు. మన ఇంట్లో మాత్రం ఆ శుభఘడియ రావడం లేదు. నేను బ్రతికుండగా రాదేమో" అమ్మ నన్ను చూడగానే సణుగుడు మొదలెట్టేసింది.

"అమ్మా.. నీకు కూతురి పెళ్ళికాలేదని బాధా? లేక అందరికీ అయిపోతున్నాయని బాధా?" అడిగాను.

"నీ ఎడతెడ్డం మాటలకేం లే? సౌమ్య నీ వయసుదే. కొంచెం చిన్నది కూడానూ! రమ్యకి కూడా చేసేస్తారుట? ఎంత అప్రదిష్ట పెద్దపిల్లవి నీకు కాకుండా?" అమ్మ నోరు నొక్కుకుంది.

"కాకుండానా? నేను చేసుకోకుండానా?" అడిగాను.

నాన్న మధ్యలో కొచ్చారు. "ఇంట్లో శుభకార్యం, బంధువులంతా వచ్చారు. దాని మూడ్ పాడు చెయ్యకు!" అని నన్ను లోపలికి వెళ్ళమని సైగ చేసారు.

అసలు నేనేం తప్పు చేసానని గిల్టీగా ఫీల్ అవ్వాలీ... అదే అన్నయ్య ముప్పై వచ్చేదాక పెళ్ళి చేసుకోనంటే వీళ్ళు ఇలాగే సమాజానికి భయపడేవారా? నాకు దుగ్ధగా వుంది! నేను పెళ్ళి చేసుకోవాలనుకుంటే చేసుకుంటాను కానీ, బాబాయ్ పిల్లలకి పెళ్ళిళ్ళు అయిపోతున్నాయి కాబట్టి చేసుకుంటానా? అస్సలు లాజిక్ లేదు ఎక్కడా? అని మనసులో విసుక్కున్నాను.

"త్వరగా అన్నం తిని మందులేసుకుని పడుకో నిర్మలా... రేపు అయినా నువ్వు వెళ్ళకపోతే బావుండదు! విజయ బావగారూ కూడా వచ్చారుట" అన్నారు నాన్న.

ఒంట్లో బాలేని మనిషి, వాళ్ళు ఏమనుకుంటారో అని ఎందుకు వెళ్ళాలి? అది కూడా నాకు తెలీదు! అసలు ఈ రీతి రివాజుల్ని సంజయ్ ఎంత విసుక్కుంటాడో అనిపించింది!

సంజయ్ గుర్తుకి రాగానే, ఈ చిరాకు అంతా నా మొహంలో మాయం అయింది.

డాబా మీదకి వెళ్ళి సన్నజాజి పందిరి దగ్గర కూర్చున్నాను.

'ఎందుకీ సందెగాలీ? సందెగాలి తేలి మురళీ...' అన్నపాట అనుకోకుండా పెదవుల మీద కొచ్చేసింది. 'విందులు విందులు చేసే... ఎందుకీ సందెగాలీ?'

"మే ఐ స్పీక్ టు మందారా?" ఆ కంఠం ఎక్కడో విన్నట్లు అనిపించింది. కానీ బాస్ టార్గెట్ రీచ్ అవలేదని లోపల క్యాబిన్‌లో క్లాస్ పీకడంతో చాలా చిరాగ్గా వున్నాను.

"ఎస్.... దిస్ ఈజ్ మై సెల్" కొంచెం రూడ్‌గా అన్నానేమో!

"దిసీజ్ సంజయ్.."

"ఆ?... సంజయ్?" ఆ గొంతు దిగంతాల ఆవలి నుండి మృదుమధురంగా పలుకుతోంది. ఆ పేరు ఎలా మరిచిపోగలను?

"నేను సంజయ్‌ని... సీరియల్ కిల్లర్‌ని" చిన్న నవ్వు.

"ఓ మైగాడ్!" కొంచెం గట్టిగా అరిచినట్టున్నాను. "ఎక్కడి నుండి?" మీరొచ్చారా ఇండియా?"

"లేదు.. నా ఆఫీస్‌లో... కాలిఫోర్నియాలోనే ఉన్నాను. నా సెల్ నుండి మాట్లాడ్తున్నాను. మందారా... చిన్నహెల్ప్ చెయ్యగలరా?" అడిగాడు.

"తప్పకుండా చేస్తాను... ఎవరినైనా ఎయిర్‌పోర్ట్‌కెళ్ళి దింపుకుని నా ఇంటికి తెచ్చుకోవాలా?" అల్లరిగా అడిగాను.

"అమ్మకి ఒంట్లో బాలేదుట. నేను ఇంకో పది రోజుల దాకా ఇక్కడ వర్క్‌లో టైట్‌గా ఉన్నాను. ఎవరో ఫ్రెండ్ ముంబయి వస్తుంటే అవసరమైన మెడిసిన్స్ పంపించాను. అమ్మకి అవి ఎలాగైనా చేరెయ్యాలి. మీకు తెలిసిన వాళ్ళు ఎవరైనా రాజమండ్రి, వైజాగ్‌ల దగ్గర్లో వున్నారా?" అడిగాడు.

"ఉన్నారు. అలాగే పంపిస్తాను" క్షణం ఆలస్యం చెయ్యకుండా చెప్పాను.

"థాంక్స్.. ఈవెనింగ్‌కల్లా అతను చేరుతాడు. నీ నెంబర్ ఇచ్చాను. అతనేవచ్చి ఇస్తాడు. శ్రమేం అక్కర్లేదు. మీ వాళ్ళకి అవి కొరియర్ చేసి అమ్మకి అందించమనండి చాలు!" అన్నాడు.

"అలాగే" అన్నాను.

"నేను నెలాఖరిలో ఇండియా వస్తాను. ఈసారి అమ్మతో పెద్దకొట్లాట పడేట్లు వుంది! నాతో తీసుకొచ్చేస్తాను" అన్నాడు.

"ఆ పని చెయ్యండి. ఆవిడొస్తే కోడలు కూడా వస్తుంది" అన్నాను.

"మందారా... ఇంకా నేను సెటిల్ అవలేదు.." అన్నాడు.

"మా శాలిని సెటిల్ అయిందిగా" అనాలోచితంగా అనేసాను.

"ఎవ్రి ఇండివిద్యుయల్ ఈజ్ డిఫరెంట్" అన్నాడు.

"శాలూ ఎలా వుంది?"

"వీలైతే తననీ లాక్కొస్తా..."

ఎందుకో నాకు ఉత్సాహం మీద నీళ్ళు జల్లినట్లు అనిపించింది.

"వస్తే... ఏకంగా పెళ్ళయ్యాక వెళ్ళవచ్చు" అన్నా.

"మళ్ళీ మాట్లాడదాం. నా నెంబర్ ఫీడ్ చేసుకోండి. మెడిసిన్స్ రాగానే కీప్ ఎ మెసేజ్ ప్లీజ్!"

ఆ తర్వాత కట్ అయింది.

"అతనేనా! మాట్లాడింది? అలా రిసీవర్ చెంపకి ఆన్చుకుంటే, సంజయ్ ఊపిరి నా చెంపలకి తగుల్తున్నట్లు వెచ్చగా వుంది. బహుశా అంత

## సన్నీని పొమ్మన్న రాఖీ సావంత్!



సన్నీలియోన్‌కి, రాఖీసావంత్‌కి మధ్య చాలా కాలంగా కోల్డ్ వార్ జరుగుతోంది. ఒకానొక సందర్భంలో సన్నీ కాస్త తగ్గినా, రాఖీ ఏ మాత్రం తగ్గడం లేదు. ఈ మధ్య ఓ ఫ్యాషన్ షోలో సన్నీ మీద విరుచుకు పడింది. సన్నీ వలనే దేశ సంస్కృతి నాశనమైపోతోందనీ, పిల్లలు చెడిపోతున్నారనీ, అందుకని సన్నీ దేశం విడిచి పోవాలని అంది. ఈ మాటలు సన్నీ చెవిన పడ్డాయో లేదో గానీ, సన్నీ మాత్రం కామ్‌గానే ఉందని అంటున్నారు.



**కాలిఫోర్నియా ఎయిర్‌పోర్టులో సంజయ్ పరిష్వంగం మందారమాల మనసులో గాఢముద్రవేసింది. ఇండియా వచ్చిన తర్వాత కూడా అతడి జ్ఞాపకాలు ఆమెను తరుముతూనే ఉన్నాయి. ఇంట్లో ఆమె పెళ్ళి ప్రస్తావన రాగానే మళ్ళీ సంజయే మందారమాలకు గుర్తుకు వచ్చాడు. ఇంతలో అతడే ఆమెకు ఫోన్ చేశాడు. మందారమాల ఉబ్బితబ్బిబ్బయింది. ఇంతకీ సంజయ్ ఆమెకు ఎందుకు ఫోన్ చేశాడు? రెక్కలు కట్టుకుని సంజయ్ తల్లి దగ్గరకు మందార ఏ ఉద్దేశంతో వెళ్ళింది?**

వరకూ తాకని ప్రథమ పురుష స్పర్శకేమో నేను అంతగా స్పందించాను అనుకున్నాను.

‘ఛ... తప్పు! శాలిని నా ప్రాణస్నేహితురాలు... సంజయ్‌కాస్త చనువుగా మాట్లాడాడని నేను ప్రేమించేస్తే ఎలా?’ అని వివేకం వెన్ను తట్టింది.

సాయంత్రం ఇంటికెళ్ళగానే నెట్లో రాజమండ్రికి ఫ్లైట్స్ ఎక్కడ నుండి ఉన్నాయో చెక్ చేసాను. వైజాగ్ ఫ్లైట్ బెటర్ అనిపించింది.

నేను రాత్రి భోజనానికి కూర్చోబోతుండగా నా సెల్ మోగింది. సంజయ్ ఫ్రెండ్ మరళీట. మందులు ఎక్కడ ఇవ్వాలని అడ్రెస్ అడిగాడు. చెప్పాను.

•••

టాక్సీలో వెళ్తుంటే, బాటకి అటూ ఇటూ పచ్చని అరటి చెట్లూ, కొబ్బరి చెట్లు సైనికులు కవాతులు చేస్తున్నట్లు ఉన్నాయి. నీటిమీద వాలిన కొంగలు ఒంటికాలి మీద జపం చేస్తున్న ఋషుల్లా ధ్యాన నిమగ్నులై కనిపించాయి. కడియం మీదుగా వెళ్తుంటే మారేడుమాకల వైపు పూల పరిమళం!

రంగు రంగుల్లో గులాబీలు గుంభనంగా ఒదిగి నిలబడితే, పకపకలాడుతున్నట్లు చేమంతుల చెలులు తలలెత్తి చూస్తున్నాయి. మల్లెలు మత్తు భారానికి తలలొంచుకుని నిలబడినట్లూ, కనకాంబరాలు ఆకు కనిపించకుండా తమ చీరలు ఆరేసినట్లూ బంతులు అందాల విందులతో విస్తళ్ళేసి బంతికి ఎదురు చూస్తున్నట్లూ అనిపించాయి! ఇవన్నీ కాక మిమ్మల్ని ‘మరువం మరువం’ అంటూ గాలిలో తేలి వస్తున్న మరువపు సువాసనలు!

కారాపి దిగి అప్పుడపుడూ ఆ అందాలన్నీ నా కెమేరాలో బంధిస్తూనే వున్నాను.

చీర గోచీపోసి ఎగ్గట్టి పొలాల్లో కలుపు తీస్తున్న ఎరుపూ, ఆకుపచ్చ, పసుపూ చీరల్లో అతివలు కూడా ఆ పూలల్లో కలిసిపోయి కనిపించారు. అరటి తోటల మధ్య నుండి వెళ్తుంటే ఆ హరితం మనస్సుని హరిస్తోంది. కొబ్బరాకులు వింజామరల్లా తలలూపుతుంటే ఆకాకునీ అంత శ్రద్ధగా కత్తిరించిన ఆ దేవదేవుడికి తలవంచి నమస్కరించాను. దూరంగా ఓ గోపురం... దాని నిండా వాలిన రామచిలుకలూ, వాటి ధ్వనులూ, నేపథ్యంగా గుడిలో గంటలూ వినిపించాయి.

“ఇదేనమ్మా అఖిలేశ్వరం.... పోస్ట్ ఆఫీస్ దగ్గర ఆపనా? మీకు కావల్సిన వాళ్ళ అడ్రెస్ అడగచ్చు” అన్నాడు డ్రైవర్.

“అలాగే” అన్నాను.

అప్పుడు కలిగింది నా మదిలో సంశయం! నేను ఇలా సంజయ్ తల్లిని కలవడానికి రావడం సరైన పనేనా?

అసలు సంజయ్ ఏమన్నాడూ? అమ్మకి బాలేదు.. మందులు పంపిస్తున్నా... ఎవరైనా తెలిసిన వాళ్ళున్నారా? కొరియర్ చేస్తే రాజమండ్రి వచ్చి తీసుకెళ్తారా? అని కానీ నేనెందుకిలా సంజయ్ చెప్పిన పని స్వయంగా చెయ్యాలని తహతహలాడానూ? అతని తల్లిని కలుసుకోవాలన్న ఈ తపనని ఏవంటారూ? ఆవిడ ఏమనుకుంటుందో? ఎలా మాట్లాడ్తుందో? అసలే పాత కాలం మనిషి, చాదస్తం అని సంజయ్ చెప్పాడు! కొద్దిగా జంకు మొదలైంది.

“త్రిపురేశ్వరి గారి ఇల్లెక్కడండీ?” అని కారు దిగి కనిపించిన మొదటి వ్యక్తిని అడిగాను.

ఆయనకి నలభై ఏళ్ళుంటాయి. చేతిలో సొర కాయ వుంది. నుదిటికి నామాలూ ఉన్నాయి. పంచె, పైన నీరుకావి రంగు చొక్కాకి, జాడలు జాడలుగా నీలిమందు పెట్టిన గుర్తులూ, కళ్ళు చిట్లించి “అక్కయ్య గారిల్లా.. ఏ ఊరు నుండొచ్చారూ? ఏమౌతారూ? స్నేహితులా? బంధువులా? అని దడదడా ప్రశ్నలేసాడు.

“వారి అబ్బాయి పంపించాడు” అన్నాను.



## ఆవిడ దేవుడి బిడ్డట!

త్రిషకి ముప్ఫైలో అరవై వచ్చేసినట్టుంది అంటున్నారు కోలీవుడ్ జనాలు. ఇప్పుడు ఇదంతా ఎందుకంటే....త్రిష తన పెళ్ళి రద్దయిన విషయం అంగీకరిస్తూనే, దాని కారణాలు మాత్రం అడగొద్దంది. కొన్ని సంఘటనలు అలా జరుగుతాయి. వాటికి తలొంచాల్సిందే! నేను దేవుడి బిడ్డను. ఆయన నా భవిష్యత్తును ఎలా నిర్దేశిస్తే అలా సాగిపోతాను అంటూ వేదాంతం వల్లిస్తోంది.

“సంజయ్ బాబా?” పొలికేక పెట్టాడు.

“రేయ్ లింగం ఇలా... ఈ కాయిట్టెకెళ్ళి ఇంట్లో పెట్రా...” అనగానే ఓ కుర్రాడు లాగూ పైకి లాక్కుంటూ వచ్చి ఆ సొరకాయ అందుకున్నాడు.

“అమ్మకిచ్చి పాలు పోసి వండద్దూ, ఆవపెట్టి వండమను... అక్కయ్య గారింటి కెళ్ళొస్తా...” అని కారెక్కి “పదండి... ఇటే ఎదరకి... రైట్... రైట్...” అని హుషారుగా డ్రైవర్ని హుషారు చేసాడు.

ఆ చొరవకీ, సాయానికీ నాకు ముచ్చట వేసింది! పల్లెటూళ్ళ గురించి వినడమే కానీ ఎప్పుడూ చూడలేదు. మనుషుల్లో సాయం చేసే గుణం. అంతా మనవాళ్ళే అనుకునే మనస్తత్వం ఇతన్ని చూస్తే తెలుస్తోంది!

కొన్ని పూరిళ్ళూ, కొన్ని డాబా ఇళ్ళూ, బంగాళా పెంకుల ఇళ్ళూ, ఒక దానికొకటి సంబంధం లేకుండా ఉన్నాయి. అందరిళ్ళ ముందూ పేడ నీళ్ళూ కల్లాపి చల్లి ముగ్గులు పెట్టి ఉన్నాయి. గుమ్మాలకి పసుపు కుంకాలున్నాయి.

వాకిళ్ళలో కావిళ్ళ మీద కూరలు అమ్ముతున్న వాళ్ళూ, నీళ్ళు మోసే వాళ్ళూ కూడా కనిపించారు. ఆ ఇరుకు సందుల్లో కారు నడిచినట్లు వెళ్తోంది. సైకిల్ చక్రాలని పుల్లతో తోస్తూ పరుగులెత్తుతున్న పిల్లలు ఆ ఆట మానేసి మా కారు వెనక పరిగెత్తుకొస్తున్నారు. నాకెందుకో సంజయ్ కూడా వాళ్ళల్లో ఒకడిగా పరిగెడ్తూ, లాగు పైకి లాక్కుంటూ ఆ వయసులో కనిపిస్తున్నాడు! నవ్వుకున్నాను.

“ఇదే, ఇదే ఇల్లు! ఆపు” అన్నాడతను. నా ఆలోచనలకి బ్రేక్ పడింది.

మళ్ళీ కంగారు మొదలయింది!

“మందారా... క్రిందకి రా అమ్మా... అమ్మకి అన్నం పెడ్తవు గానీ, మళ్ళీ ఆయాసం అంటోంది” అని నాన్నగారు డాబా ఎక్కుతూ చెప్పడంతో నా ఆలోచనల గొలుసు తెగింది.

“వస్తున్నా నాన్నా...” అని కిందకెళ్ళాను. “కోడల్ని తీసుకు రావాల్సింది. మళ్ళీచూస్తానో

లేదో?" అమ్మ అప్పగింతలు మొదలెట్టింది. అన్నయ్య ఇంజక్షన్ చేస్తున్నాడు. "శ్రీరాం దీని పెళ్ళి అయ్యే దాకా వుంటానట్రా?" అమ్మ అడుగుతోంది.

"నీ మనవల పెళ్ళిళ్ళు కూడా చూస్తావు" అన్నయ్య నవ్వాడు.

"ఒద్దురా... ఈ మాయదారి జబ్బుతో అన్నాళ్ళు బతకలేను" అమ్మ బాధగా అంటోంది.


నేను వంటింట్లో కెళ్ళి కంచంలో అన్నం, అరిటి కాయ వేపుడూ, బచ్చలకూర పులుసూ వడ్డించి తెచ్చి స్టూల్ మీద పెట్టి "రామ్మా అన్నం పెడ్తాను" అన్నాను.

"మీ ఇద్దరూ వున్నంతసేపు ఇలా అపురూపాలు చేస్తారు. ఎల్లుండి చెక్కేస్తారు. నన్నెవరు పట్టించు కుంటారూ?" అమ్మ చిన్నపిల్లలా గునిసింది.

"నాతో వచ్చెయ్యమ్మా" అన్నయ్య అడిగాడు.

"ఒద్దులే!" అంది అమ్మ. ఆ నిర్లిప్తత ఎందుకో నాకు తెలుసు.

అన్నయ్య తన ఇష్టానుసారం శృతిని పెళ్ళి చేసుకోవడం అమ్మకి అరగని విషయం. ఆవిడ




మాకు చిన్నప్పటి నుండీ తెలిసిన వాసుదేవరావు గారి అమ్మాయి నీలిమని చేసుకోమంది. అన్నయ్య మా భాష కాని అమ్మాయిని, రిజిస్టర్ మ్యారేజ్ చేసుకుంటాననడం ఆవిడకి నచ్చలేదు! కానీ ఎటు వంటి గొడవా చెయ్యకుండా పెళ్ళికి ఒప్పు కుంది. సమయం వచ్చినప్పుడల్లా "నేను చూసి చేసుకున్న కోడలా? ఏవన్నానా?" అంటూ ఉంటుంది.

శృతి ఈ కాలపుపిల్ల. అత్తమామల్ని అతి మర్యాదగా కాదు ఆత్మీయంగా చూస్తుంది.

'డాడ్... మామ్' అని తన తల్లితండ్రుల్ని పిలిచినట్టే పిలుస్తుంది. వీళ్ళు వెళ్తే తను 'శ్రీ' అని అన్నయ్యని పిలవడం కానీ, బట్టలు కానీ, పనులు చేసే విధానం కానీ ఏవీ మార్చుకోదు! లేట్‌గా లేస్తుంది. వంటవాడు చేసిన బ్రేక్‌ఫాస్ట్ తిని, భర్తతో కలిసి హాస్పటల్‌కి వెళ్ళిపోతుంది. రోజూ సాయంత్రం డిన్నర్‌కి బయటికి వెళ్దామా? 'డాడ్ పానీపూర్ తిందామా? మామ్ టెంపుల్‌కి వెళ్దామా?' అంటుంది. వాళ్ళ అమ్మానాన్నలతో మరాఠీ మాట్లాడ్తుంది. వంట మనిషికూడా మరాఠీ ఆవిడే! నాకు శృతిలో మంచి ఫ్రెండ్ కని పించింది. నన్ను ఆడబడుచుగా స్పెషల్‌గా చూడటం లేదని అమ్మ బాధ. చూడకూడదనే నా అభిప్రాయం!

శృతికి మీరొచ్చి వుంటే ఇష్టం అమ్మా... అన్నాడు అన్నయ్య.

"ఆ అమ్మాయి అంత లేట్‌గా లేవడం, కనీసం ఆదివారం అయినా ఆ లాగుచొక్కాలు కాకుండా మన బట్టలు వేసుకోకపోవడం నాకు నచ్చదురా" అంది అమ్మ ఆయాసపడ్తూనే.

"అమ్మా... నేనూ పెళ్ళిచేసుకుంటే ఏమీ మార్చుకోను. ఇలాగే మా అత్తగారు నా గురించి కంప్లైంట్స్ చెప్తే నీకెలా వుంటుంది? ఆలోచించు.. శృతి ఈ కాలం పిల్ల.. అలాగే ఉంటుంది. మీతో ప్రేమగా ఉండగలదు. ఫార్మల్‌గా ఉండలేదు.. అర్థం చేసుకోండి" అన్నాను.

అమ్మకి నా మాటలు నచ్చలేదు. ఈ టాపిక్ నా పెళ్ళి టాపిక్ రాగానే నా మీద అమ్మకి చాలా కోపం వచ్చేస్తుంది. ఇంజెక్షన్ ఇచ్చాక ఆయాసం తగ్గినట్లుంది. నేను చారు తెచ్చివేస్తే అన్నం కలుపుకుని తినేసింది.

నాన్నగారూ, నేనూ అన్నయ్య భోజనాలు చేస్తుంటే, "సౌమ్య పెళ్ళికి వాడికి తొమ్మిది లక్షలు ఖర్చు అవుతోంది.. ఇంకా రమ్య వుంది పెళ్ళికి" అన్నారు నాన్న.

"ఈ అరేంజెడ్ మ్యారేజెస్‌లో సంప్రదాయం అంటూ ఇలాగే డబ్బులు దుబారా అవుతాయి" అన్నాడు అన్నయ్య.

"పోనీ నీ చెల్లెల్ని లవ్‌మ్యారేజ్ అయినా చేసు కోమను" అన్నారు నాన్న.

"నాన్నా... ఇలా ఎవరి పెళ్ళిళ్ళు జరుగుతున్నా, నువ్వూ అమ్మా నా మీద రెచ్చిపోయి సెటైర్లు వేసే ట్లయితే, నేను హైదరాబాద్ రాను" అని ఖచ్చి తంగా చెప్పేసాను.

"దాన్ని వదిలెయ్యండి నాన్నా" అన్నయ్య నా సైడ్ తీసుకున్నాడు.

భోజనాలయ్యాక నా అసిస్టెంట్ రీతూకి ఫోన్‌చేసి ఆఫీస్ పరిస్థితి కనుక్కున్నాను.

"ఇక్కడ సంగతులు వదిలెయ్. షాదీని ఎంజాయ్ చెయ్యి. మీలో కష్టమ్స్ ఎక్కువగా" రీతూ అంది.

'అవును కష్టాలూ ఎక్కువే' అనుకున్నాను.

"ఏం చేస్తున్నావురా చిన్నూ" అన్నయ్య గది లోకి వచ్చాడు. చాలా ముద్దొస్తే ఇద్దరమే వుంటే 'చిన్నూ' అని పిలుస్తాడు.

"ఆఫీస్ ఫోన్స్ అన్నయ్యా" అన్నాను.

"నాన్న అన్నారని కాదు! నీ మనసులో ఎవ రైనా వుంటే చెప్పరా... మాట్లాడదాం. శృతి కూడా కనుక్కోమంది. లేదా తన కజిన్ డాక్టర్ వున్నాడు. ఓసారి మాట్లాడమంది" అన్నాడు.

'నా మనసులో ఎవరైనా ఉన్నారా?' ఈ ప్రశ్నకి లేదూ అంటే అబద్ధం అవుతుంది! 'ఉన్నారా' అంటే చెప్పమంటారు. చెప్పలేని పరిస్థితి!

"నాకు ఇంకా కొంచెం టైం కావాలిరా" అన్నాను.

"ఓకే... సరే.. ఇబ్బందిపెట్టను... గుడ్‌నైట్" అన్నయ్య వెళ్ళిపోయాడు.

"ఏం చెప్పాలి? ఏం చెయ్యాలి?" నా మన సుని అడిగాను.

నేను అఖిలేశ్వరపురం వెళ్ళబట్టీ, సంజయ్ తల్లిని కలుసుకోబట్టీ నాకు కొత్త సంగతులు తెలి సాయి.

•••

నన్ను తీసుకొచ్చిన అతని పేరు సూర్యనారా యణ. అతన్ని "మీ పేరేమిటి?" అని అడిగితే "సూర్నారాయణ" అన్నాడు హడావిడిగా.

కారు దిగగానే అతను "అక్కయ్యగారూ... ఏవండీ... అక్కయ్యగారూ, మీ ఇంటికి చుట్టా లొచ్చారండీ.. పోస్ట్ ఆఫీస్ దగ్గర కనపడితే అట్టుకొచ్చాను" అరుస్తూ లోపలికి వెళ్లాడు.

"ఎవరు సూరయ్యా?" అన్న స్వరంతో బాటు ఓ పెద్దావిడ బయటకొచ్చింది. ఆవిడ తెల్లచీర కట్టుకుంది. జుట్టు జారు ముడి వేసుకుంది. పాలల్లో కుంకుమ కలిసినట్టు మంచి ఛాయ. అక్కడక్కడా నెరిసిన వెంట్రుకలు. నుదుట ఎర్రని నిలువు గీత తిరుచూర్ణం పెట్టుకుంది. 'ఈవిడ వయసులో ఎంత అందంగా వుండి వుంటుందీ?' అనిపించింది ఆవిడ సౌష్టవం చూస్తుంటే.

"ఈ అమ్మాయిని మన సంజయ్‌బాబు పంపాడుట. సూరయ్య హడావిడిగా చెప్పి, నేను వెళ్ళాలి... ఇంకా ఉత్తరాలు బట్వాడా చెయ్యాలి. చాలా పనుంది" అని "వెళ్ళొస్తానమ్మా" అని నాకు నమస్కారం పెట్టి, నేను చేతులు జోడించేలోగా వెళ్ళిపోయాడు.

నేను ఆ జోడించిన చేతులతోటే ఆవిడ వైపు తిరిగాను. ఆవిడ నన్ను కళ్ళు చిట్లించి చూసి, "రామ్మా" అని లోనికి దారి తీసింది.

అది చాలా పాతకాలం మేడ. వరండాకి కట కటాలూ లోపలకి నడుస్తుంటే పొడవాటి నడవా, విశాలమైన ఆవరణ, మధ్యలో నీళ్ళకి సిమెంట్‌తో కట్టిన తొట్టి, చుట్టూతా గదులూ, పైకి మేడమెట్లు.

ఆవిడ హాల్లో మధ్యగా వేసిన గొలుసుల ఉయ్యాలలో కూర్చుని నన్ను కూర్చోమని ఓ చెక్కకుర్చీ చూపించింది. "పార్వతీ మంచినీళ్ళు తీసుకురా" అంది. ఆ తరువాత నా వైపు తిరిగి "మా సంజయ్ ఎలా తెలుసూ?" అంది.

**(ఇంకా వుంది)**



# ఎందుకీ సందె గాలి?

-బలభద్రపాత్రుని రమణి


5

**"నేను అమెరికా వెళ్ళినప్పుడు మా ఫ్రెండ్ శాలిని ద్వారా తెలుసు. మీ ఒంట్లో ఎలా వుందీ?" అడిగాను. ఆవిడ మంచంలో పడుకుని వుంటుందని నేను ఊహించాను.**

**"నాకేమైందమ్మా? నిక్షేపంగా వున్నాను" అందావిడ.**

**నేను షాక్ అయ్యాను. మరి సంజయ్ అలా చెప్పాడే? "మీకు ఒంట్లో బాలేదని మందులు అర్జెంటుగా అందించమనీ సంజయ్ ఫోన్‌చేస్తే... నేను ముంబయి నుండి వచ్చాను" అన్నాను.**

**"అవునమ్మా... ఆ మందులు చాలా అవసరమే... కానీ నాకు కాదు.. కాశీగాడికి.. అలా అని చెప్పకుండా వాడు నాకని చెప్పాడు. ఏవీ?" అని అడిగింది.**



నేను ఇంకా ఆశ్చర్యంగానే చూస్తూ నా ఎయిర్‌బ్యాగ్ తీసి మందులు తీసిచ్చాను.

"చూడమ్మా... ఇవి ఇక్కడ దొరకడం లేదట. కాశీగాడికి గొంతు కేన్సర్ వచ్చింది. పధ్నాలుగేళ్ళ పిల్లాడు! తండ్రి మందు ఇప్పించలేక వదిలేసాడు.. మా సంజూ పోయినసారి వచ్చినప్పుడు తీసుకెళ్ళి హైదరాబాద్‌లో కొంతకాలం వుంచి రేడియమో ఏదో ఇప్పించాడు. ఇప్పుడు రాజమండ్రిలోనే మా హోమ్‌లో పెట్టాడు. వాడికి అన్నీ ఖరీదైన మందులు రాస్తారు. కొన్ని ఇక్కడ దొరకవు. సంజూ అక్కడినుండి తెప్పిస్తాడు. హూ... వాడితో కలిసి ఇరవైమంది పిల్లలమ్మా నాకు. మా సంజూ చిన్నతనం నుండీ అంతే... వీధిలో కెళ్తే వచ్చేటప్పుడు వాడి చేతిలో కాలు విరిగిన కుక్క పిల్లో, చిన్న పిల్లి పిల్లో వుండేది! "అమ్మా... దీనికి తల్లి చచ్చిపోయింది... పాపం! త్వరగా పాలు పొయ్యి అని అరుస్తూ వచ్చేవాడు! ఇప్పుడు పెద్దయ్యాక పిల్లలు... మొన్న ఆ మధ్య ఎవరో కేన్సర్ పిల్లకి బోన్‌మేరోనో ఏదో ఇస్తున్నానని చెప్పాడు. పిల్లాడు అందుకు బోలెడు ఇంజెక్షన్లు చేయించుకున్నాడు.. ఐదు నెలలు వీడు పిలిచినప్పుడల్లా ఆస్పత్రికి వెళ్లాల్సొచ్చిందట... చివరకి ఆ పిల్ల బతికిందట. "ఆవిడ పైకి చూసి దణ్ణం పెట్టింది" అంతా రామయ్య మహిమ.

నాకు సంజయ్ కొంచెం కొంచెం అర్థమవుతున్నాడు. "మీరు మంచి కొడుకుని కన్నారు. అదృష్టవంతులు!" అన్నాను.

ఆవిడ కొంగుతో కళ్ళద్దుకుంటూ "ఆ పిల్లాడు ఎప్పుడూ తన గురించి ఆలోచించకుండా, ఇలా తలసామియా పిల్లలకి రక్తదానాలనీ, బోన్‌మేరోలనీ ఇస్తూ, సంపాదించిందంతా వీళ్ళకే ఖర్చు చేస్తూ, ఓ ఇల్లూ ఇల్లాలూ అనక తిరుగుతుంటే ఎంత కష్టంగా వుంటుందో తెలుసా తల్లీ? ఏవైనా చెప్పబోతే కస్సున అరిచి ఫోన్ పెట్టేస్తాడు. ఆ కృష్ణమూర్తి గారి అమ్మాయి రేణుక ఇంజనీరింగ్ పాసయింది. అందంగా వుంటుంది. ఓసారి వచ్చి చూడరా అంటుంటే కోపగించుకుంటాడు. 'నాకు టైం లేదు' అంటాడు.

పార్వతి అన్నావిడ ముతక చీర కట్టుకుని ఒక ట్రేలో గ్లాసులో నీళ్ళూ, ఇంకో గ్లాసులో కాఫీ తీసుకొచ్చింది.

"తీసుకో అమ్మా... కాఫీ తాగి స్నానం చెయ్యి... భోంచేసి కాసేపు పడుకో... ముంబయి అంటే ఇక్కడుందా? ఎంత దూరాన పడి వచ్చావో పాపం!" అందావిడ.

నేను కాఫీ తీసుకున్నాను. పెదవులకి ఆన్చుకున్నాను.

"నన్ను అమెరికా రమ్మంటాడు. ఎలా వెళ్ళగలను చెప్పూ? నన్ను వూరికే వుంచాడా? బోలెడు బాధ్యతలు... బడి పెట్టించాడు.. ఆ

మాస్టర్లు సరిగ్గా వుండరు. పిల్లల్ని ఈ కూలి జనం బడికి పంపరు. వీళ్ళని చూసుకోవాలి. గవర్నమెంట్ సాయం ఏం లేదు. నా పంట డబ్బులన్నీ ఆ బడికే పోతాయి. 20 మంది అనాథపిల్లల్ని జేరేసి వాళ్ళకోసం ఓ సత్రం కట్టించాడు. ఇదిగో నన్నే నమ్ముకుని ఉన్న పార్వతీ, దాని కూతురు ఏడేళ్ళ కాళీ! వీళ్ళనీ ఈ బాధ్య తలనీ వదిలేసి అమెరికా ఎలా వెళ్ళగలను చెప్పూ? రానంటే కోపం..." ఆవిడ కొడుకుమీద ఫిర్యాదు చేస్తు న్నట్లు లేదు. గొంతు నిండా అభిమానం పొంగి పొరలు తోంది.

"ఏం చదువుకున్నావమ్మా?"

చెప్పాను.

"అంత చదువుకుని కూడా నిండుగా చీర కట్టుకుని, నుదుట బొట్టు పెట్టుకున్నావు... చేతులకి గాజులు వేసుకున్నావు.. చాలా సంతోషం అమ్మా... మీ వారేం చేస్తారు?"

ఆ పల్లెటూరి పెద్దావిడ చాలా సహజంగా ఆ ప్రశ్న అడిగేసింది. చాలాచోట్ల అమాయకంగా "మీ వారేం చేస్తారూ? పిల్లలెంతమందీ?" అని అడిగేస్తారు. ఆడపిల్లకి మరి పెళ్ళిచేసుకుని పిల్లల్ని కనడం సహజం కదా!

"నాకింకా పెళ్ళి కాలేదండీ" గ్లాసు తీసుకుని నీళ్ళ తొట్టి దగ్గరకి నడుస్తూ అన్నాను.

"అయ్యో అలా వుంచమ్మా.... పార్వతీ..." ఆవిడ పిలిచింది. పార్వతి చప్పున వచ్చి నా చేతిలోంచి గ్లాసు అందుకుంది.

"ఏదో పెద్దదాన్ని అలా అడిగినందుకు ఏవీ అనుకోకమ్మా... లక్షణంగా వున్నావు... ఎవరైనా ఇట్టే ఎగరేసుకుపోతారు! వెళ్ళి స్నానం చేసిరా... ఈలోగా నేను మా రామయ్యకి నివేదన చేసుకుంటాను" అని ఆవిడ లేచింది.

•••

అరిటాకులో ఆప్యాయతంతా వడ్డించినట్లుగా వుంది. ఆవ పెట్టిన అరిటికాయ కూర, గోంగూర పచ్చడి, పొట్లకాయ పెరుగుపచ్చడి, దోసకాయ పప్పు, అప్పడాలు వడియాలు, ముక్కల పులుసు... త్రిపు రేశ్వరి గారు నా దగ్గర కూర్చుని "వెన్నెకాచిన నెయ్యి వేసుకోమ్మా... పప్పులోకి బావుంటుంది. గోంగూర పచ్చడి కారంగా వుందా? వెన్నపూస నంజుకో... ఇంకాస్త కూర వడ్డించనా?" అంటూ కొసరి కొసరి వడ్డించారు.

"అమ్మో... ఇన్ని తినలేను" అన్నాను.

## జరిగిన కథ

పెళ్ళికాని ఇరవైఐదేళ్ళ సాఫ్ట్‌వేర్ ఇంజనీరు మందార మాల. ఆఫీసు పనిమీద శాన్‌ఫ్రాన్సిస్కో వెళ్ళి స్నేహితురాల్ని నమ్ముకుంటుంది. కానీ ఏర్‌పోర్ట్‌కు శాలినీ రాకుండా డుమ్మా కొడుతుంది. ఆమె బదులు సంజయ్‌వచ్చి మందారను రిసీవ్ చేసుకుంటాడు. దేశంకాని దేశంలో ఆ రాత్రి అపరిచితుడైన వ్యక్తితో అపార్ట్‌మెంట్‌లో ఎలా గడపడం? మందారమాల అనేక రకాల భయాలకు గురవుతుంది. ఆ నేపథ్యంలో సంజయ్‌మీద ఆమెకు ఎఫెక్షన్ ఆరంభమవుతుంది. కానీ సంజయ్ శాలినీ ఫియాన్స్ అని ఊహించుకోగానే ఆమె జావగారిపోతుంది. తెలియని ఆవేదన ఆమె మనసు నిండా ఆవరించుకుంటుంది. ఇండియా వచ్చిన తర్వాత కూడా మాటల సందర్భాల్లో సంజయ్ తలపులు ఆమెను వేధిస్తూనే ఉంటాయి. సంజయ్ ఫోన్‌చేస్తే మహదానందపడిపోతుంది. అవసరం లేకపోయినా తనే స్వయంగా రెక్కలు కట్టుకుని అతడి తల్లిదగ్గరకు తూర్పు గోదావరిజిల్లా గ్రామానికి బయలుదేరివెళ్తుంది మెడిసిన్స్ ఇవ్వాలనే వంకతో! ఆ తర్వాత....

స్టీలుగ్లాసులో పొగలు కక్కుతున్న సేమ్యా, పాయసం తీసుకొచ్చి పెట్టింది పార్వతి. దానిలో నెయ్యి పూసలుగా కనిపిస్తోంది. మధ్యలో జీడిపప్పూ, కిస్‌మిస్ వలయాలుగా తిరుగుతున్నాయి.



ఇవన్నీకాక నల్లని చట్టిలోంచి తెచ్చివేసిన గెడ్డ పెరుగూ.

"సంజూ ఇక్కడ వున్నంత కాలం రోజూ గోంగూర పచ్చడి కలిపి పెట్టాల్సిందే. పాపం... అక్కడ ఏం తింటున్నాడో బిడ్డ?" అందావిడ.

"వాడికీ రుచీ, మొహమాటం ఈ రెండూ తెలీవే" అన్న శాలిని మాటలు గుర్తొచ్చాయి.

శాలినిలాంటి కోడలు వస్తే ఈవిడకి ఎలా వుంటుందీ అని ఓసారి ఆలోచించాను.

అది చచ్చినా చీరకట్టుకోదు. జుట్టు బోయ్ కట్. బొట్టు పెట్టుకోగా నేను కూడా చూడలేదు. అది త్రీ ఫోర్త్స్ తప్ప చుడీదార్‌లాంటి ఇండియన్ డ్రెసెస్ కూడా పొరపాటున అయినా వేసుకోదు! ఇక్కడ వంటగదే ఓ గర్భగుడిలా వుంది. చుట్టూ దేవుడి పటాలూ... హారతి వాసన, ఎర్రని మందారాలూ, తెల్లని నంది వర్ధనాలతో నిలువెల్లా అలంకరించుకున్న అమ్మవారూ! ఇలా పీటవేసి నేల మీద కూర్చోపెట్టి అన్నం పెడ్తే అది తినగలదా?

"కాశీ గాడిని చూసి మందులు ఇచ్చి వద్దాం. కాసేపు గదిలోకెళ్ళి పడుకోమ్మా" అందావిడ.

నేను విశాలమైన పడక గదిలోకి నడిచాను. పందిరి మంచం పైన పరుపూ తెల్లని దుప్పటీ, నెమళ్ళు కుట్టిన దిండు గలీబులూ! అలా తల ఆన్చగానే చాకింటి వాసన వేస్తూ కమ్మగా వున్నాయి.

"మంచినీళ్ళు" పార్వతి లోపలికి వచ్చింది. అక్కడున్న మేజాబల్ల మీద మంచినీళ్ళ చెంబూ గ్లాసు పెడ్తూ "సంజయ్‌బాబు వచ్చినప్పుడు మాత్రమే ఈ గది వాడతాడమ్మా. ఎన్నాళ్ళయిందో ఈ కిటికీలు తెరిచి" అని కిటికీలు తెరిచి పరదాలు లాగింది. "ఫ్యాన్ కాస్త డబడబ చప్పుడు చేస్తుంది" అని ఫ్యాన్ వేసింది.

ఇది సంజయ్ గది, సంజయ్ మంచం, సంజయ్ పరుపు... ఆ భావనే చాలా గమ్మత్తుగా... ఎంతో ఆనందంగా అనిపించింది.

పార్వతి వెళ్ళిపోయాక చుట్టూ చూసాను. గోడకి టెన్నిస్ రాకెట్, పక్కనే గిటార్. బల్లమీద చాలా యంగ్‌గా, గెడ్డం నున్నగా చేసుకుని పొట్రిక్రాఫ్‌తో నవ్వుతున్న సంజయ్ ఫోటో, అప్పుడు ఏ ఇరవై రెండు ఇరవై మూడు వుంటాయో, పాలు కారే చెక్కిళ్ళతో ముద్దుగా వున్నాడు.

ఒకసారి ఆవిడ చెప్పినవన్నీ మననం చేసుకున్నాను. తలసామియా పిల్లలకి రక్తదానాలూ, కాశీకి కేన్సర్ చికిత్సా, అనాథాశ్రమం, ఉచిత విద్యాబోధనా, ఇంట్లో దిక్కులేని పార్వతీ, కాశీ ఇవన్నీ ఈ తల్లీ కొడుకులూ ఎంత నిరాడంబరంగా చేస్తున్నారూ! మనకి ఏవీ కాని వాళ్ళని నాలుగు రోజులైనా మన సిటీల్లో మన ఇళ్ళల్లో వుంచుకుంటామా? ఏవిటో బరువు ఫీలయిపోతాము. వాళ్ళతో బాత్‌రూం షేర్ చేసుకోవడం, బెడ్ ఇవ్వడం, మనం తినేదే వాళ్ళకీ పెట్టడం... అన్నీ చాలా కష్టంగా ఫీల్ అవుతాం! ఎంతైనా ఈ పల్లెటూరి గాలిలో ఆప్యాయతలింకా వెల్లివిరుస్తున్నాయి... కిటికీ బయట వేపచెట్టు గాలికి కదిలినప్పుడల్లా 'హా...హా... హా..' అని అదోలాటి హాయైన ధ్వని. దానిమీద కూర్చున్న పెంకి కోయిల 'కుహూ' అని కమ్మగా కూస్తోంది. కడుపులో గెడ్డ పెరుగు అతి తియ్యని నిద్ర పొమ్మంటోంది. కళ్ళు నా ప్రమేయం లేకుండా మూతలు పడిపోయాయి.

●●●

'సూరీడు నెలరేడు సిరి గల దొరలే కాదులే.. పూరి గుడిశల్లో, పేదా ముంగిళ్ళల్లో వెలిగేటి దీపాలు లే!' అన్నట్లు బడికి వుండడానికి పై కప్పు వున్నా, పైన చాలా చోట్లా పెంకులు లేవు. ఎండాకాలం కాబట్టి బానే వున్నట్లు వుంది. అదే వానాకాలం అయితే పిల్లలకి ఇబ్బందే.

పిల్లలు చాలా మందే వున్నారు. టీచర్ పేరు రాధారాణిట. ఆవిడ సవరం పెట్టి పెద్దజడ వేసుకుంది. కళ్ళ చివర్ల కాటుక గీతలా గీసుకుంది. మేం వెళ్ళేసరికీ "పాలిచ్చే జంతువుల పేర్లు ఏవైనా రెండు

**సంజూ తల్లి ఊళ్ళో ఓ సంబంధం సిద్ధంగా ఉంచింది. మరోవైపు కాలిఫోర్నియాలో సంజూ, శాలినీ కలిసి ఉంటున్నారు. ఇంకోవైపు మందారమాల సంజూని ఆరాధిస్తోంది. అసలు సంజూ తన పెళ్ళి గురించి ఏం ఆలోచిస్తున్నాడు? అతడి ఆశయాలేంటీ? మందార అతణ్ణి ఎలా అర్థం చేసుకుంది?**

రాయండి.. పిల్లలూ... మీకు తెలుసుగా... ఆవైనా, మేకైనా, గుర్రమైనా..."

అది వినగానే నాకు నవ్వొచ్చింది.

త్రిపురేశ్వరి గారు "టీచర్... ఈ అమ్మాయి మా సంజూ స్నేహితురాలు. ముంబయి నుండి వచ్చింది" ఆ ముంబయి అనేటప్పుడు చాలా గొప్పగా కళ్ళు పెట్టి చెప్పిందావిడ.

"మన కాశీకి మందులు పంపించాడు బాబు. మళ్ళీ హైదరాబాద్ ఓసారి తీసుకెళ్ళి వంశీకి చూపిద్దాం. మందారా... వంశీ అంటే డాక్టర్, కాన్సర్ స్పెషలిస్ట్. మా బాబుకి మంచి స్నేహితుడు" అంది. రాధారాణి నాకు నమస్కారం చేసింది.

"మీరు పాఠం చెప్పుకోండి. నేను మిగతా తరగతులు చూపిస్తాను.. రామ్మా" అని త్రిపురేశ్వరిగారు దారి తీసారు.

రాధారాణి మళ్ళీ పాఠం కొనసాగించింది. ఈలోగానే పిల్లలు కాకిగోల చెయ్యడం గమనించాను. బడిలో పిల్లలు గోల చెయ్యకపోతే ఇంకెవరు చేస్తారూ? నవ్వుకున్నాను.

అన్ని తరగతులూ ఇంచుమించూ అలాగే ఉన్నాయి. పిల్లలు నేల మీదే కూర్చొని రాసుకుంటూ కనిపించారు.

ఓపెన్‌గా వున్న గ్రౌండ్‌లో పిల్లలు కబడ్డీ ఆడ్తూ కనిపించారు. ఇంకా కొంచెం దూరంలో ఇంకొందరు 'కో' ఆట ఆడ్తూ కనిపించారు. ఆడా మగా అనే వ్యత్యాసం లేకుండా కలిపే ఆడిస్తున్నాడు డ్రిల్ మాస్టరు సుబ్రమణ్యం గారు.

"ఈ బడిని ఇంకా వసతులతో అభివృద్ధి చెయ్యాలన్నది నా ఆకాంక్ష! సంజయ్ మాత్రం ఎంతకని చెయ్యగలడు పాపం? టీచర్లు మేం ఇచ్చింది పుచ్చుకుంటారు కాబట్టి ఏదో నడిపిస్తున్నాం... గవర్నమెంట్ గ్రాంట్స్ ఏవీ లేవు.." త్రిపురేశ్వరి గారి కళ్ళల్లో బాధ కనిపించింది.

"వీరంతా కూలీ నాలీ చేసుకునే వాళ్ళ పిల్లలు. వీళ్ళని తల్లిదండ్రులు బడికి పంపడమే గగనం. ఇంక యూనిఫామ్‌లూ, పుస్తకాలూ అంటే మొదటికే మానిపించేస్తారు. అవి మేవే అన్నీ చూస్తున్నాం" అందావిడ.

ఆ తరువాత హోంకి వెళ్ళాం. అది మాత్రం ధారాళంగా గాలీ వెలుతురూ వస్తూ, బంగాళాపెంకులతో వున్న ఐదు గదుల ఇల్లు.

కాశీ మంచం మీద పడుకుని ఏదో రాస్తున్నాడు. "కాశీ... నీకోసం ఎవరొచ్చారో చూడు.." అన్న త్రిపురేశ్వరి గారి గొంతు వినగానే, గబుక్కున తలతిప్పి "అమ్మా" అన్నాడు.

"ఈ అమ్మాయి మందారమాల... నీ కోసం సంజూ బాబు మందులు పంపించాడు. అవి పట్టుకుని ముంబయి నుండి వచ్చింది" అన్నారావిడ.

# అందర్నీ మించిపోతుందట!



*ఇప్పటి దాకా అంజలి అనగానే సాంప్రదాయ బద్ధంగా కనిపించే రూపమే టక్కున గుర్తుకొస్తుంది. ఇక నుంచి ఆ రూపం కనుమరుగైపోయే ప్రమాదం ఉంది. అసలు సంగతి ఏమిటంటే, ఇప్పటిదాకా అందాల ఆరబోతకు కొద్దిగా దూరంగా ఉన్న అంజలి తాజాగా ఓ తమిళ సినిమాలో అందాలను ఆరబోసిందట! ఇంతకుమున్నెన్నడూ చూడని అంజలిని ఈ సినిమాలో చూస్తారని దర్శకనిర్మాతలు సైతం చెబుతున్నారట. అంతేకాదు, ఈ సినిమా తరువాత అంజలి తోటి హీరోయిన్లు శృతి, రకూల్, సమంతలకు గట్టి పోటీ ఇవ్వడం ఖాయమని తమిళ తంబిలు జోస్యం కూడా చెప్పేస్తున్నారు.*

## ఐదోసారి పెళ్ళికి సిద్ధమయిన

# అదాశర్మ



అదాశర్మ ఏంటి? ఐదోసారి పెళ్ళికూతురు కావడం ఏమిటి? అని ఆశ్చర్యపోతున్నారా? ఈ విషయాన్ని ఆదాశర్మ ట్విటర్‌లో పెడితేనే అందరికీ తెలిసింది. అయితే నిజం పెళ్ళికూతురు మాత్రం కాదట! ఓ సినిమాలో పెళ్ళికూతురి గెటప్‌లో కనిపిస్తుందట! సినిమాల పరంగా ఇప్పటి వరకూ ఐదుసార్లు పెళ్ళిపీటలెక్కాను అంటూ చెబుతోంది అదాశర్మ. నిజం పెళ్ళికి బాగానే రిహార్సల్స్ చేస్తోందని కొందరు సరదాగా కామెంట్ చేశారట కూడా!

"సంజూ బాబా?" కాశీ మొహం వెలిగిపోయింది. ముందుకి ఒంగి నన్ను గొప్ప కుతూహలంగా చూసాడు. పదేళ్ళ పిల్లాడిలా పీలగా వున్నాడు.

"నమస్కారం మేడం" అన్నాడు.

"నమస్తే" అన్నాను.

"సంజూ బాబూ బావున్నారా? ఎప్పుడొస్తారుటా?" అడిగాడు.

ఏం చెప్పాలో నాకు తోచలేదు.

"నీకు నయం అయిపోయింది అని వంశీ ఫోన్ చెయ్యగానే వస్తాడట. మరి మందులవీ వేళకి వేసుకో. డాక్టర్ గారు రేపొస్తారు. బుధవారం కదూ!" అందావిడ.

కాశీ నా చేతి వైపు చూస్తూ కొంచెం సందేహంగా, కొంచెం సిగ్గుగా "మీ చేతిని కలపచ్చా?" అన్నాడు.

"తప్పకుండా" కాశీ చేతిని నా చేతిలోకి తీసుకున్నాను.

"సంజూ బాబుకి ఇది షేక్‌హాండ్... నా తరపున" అని నా చేతిని వూపాడు.

ఆ కళ్ళల్లో సాక్షాత్ సంజయ్‌ని చూస్తున్నంత ఆనందం.

"ఈ పిచ్చి నాగన్నకి వాడంటే ప్రాణం" అన్నారు త్రిపురేశ్వరి.

"కాదు... ఆయన నా దైవం... సర్వస్వం" కాశీ గట్టిగా చెప్పి, నా వైపు వంగి "నాకు తగ్గగానే నన్నూ అమెరికా తీసుకెళ్తా అన్నారు... అందుకే టెన్త్ క్లాసు పుస్తకాలు చదువుకుంటున్నాను. సంజూబాబు తన తోనే వుంచుకుంటానన్నారు. తెలుసా?" అన్నాడు.

అతని కళ్ళల్లో, తనకి పూర్తిగా నయమయిపోయి అమెరికాకి ఫ్లయిట్ ఎక్కి వెళ్ళిపోతున్న కల కనిపించింది!

"తప్పకుండా వెళ్తావు" అతని తల నిమిరాను.

"చూడండి... లెక్కల్లో నేను ఫస్ట్... ఈ చాప్టర్ అంతా చేసేసాను" చూపించాడు.

"నిజమే!" తీసుకుని చూస్తూ చెప్పాను.

"కస్తూరీ... వాడికి జావ ఇచ్చారా? భోజనం గుజ్జులా చేసి పెడ్తున్నారా? మింగలేడు... కారాలు అవీ లేకుండా పక్కకి తీసెయ్యి.." అని ఆవిడ ఒక అమ్మాయితో మాట్లాడ్తున్నారు.

"అమ్మా... అమ్మా..." అంటూ ఇంకా కొంతమంది మగ పిల్లలు ఆవిడ చుట్టూ చేరారు. వాళ్ళల్లో పాల బుగ్గలతో, ఇంకా పెద్దగా ఊహరాని పసివాళ్ళు కూడా వున్నారు.

"ఏరా ఏసోబూ.... ఆమ్ము తిన్నావా? శీనూ... నీ బొమ్మల పుస్తకం ఏదీ?" అని ఆవిడ కబుర్లాడ్తున్నారు. ఇవన్నీ వదిలేసి ఆవిడ అమెరికా ఎలా వస్తారూ? ఇవన్నీ ఆవిడకి సంజూ పెట్టిన బాధ్యతలేగా!

కాశీ నాతో ఎన్నో కబుర్లూ, తను వేసిన బొమ్మలూ చూపించాడు. "డాక్టర్ గారూ సంజూ బాబు ఫ్రెండ్... నాకు తగ్గిపోతుందన్నారు" అని గొప్ప నమ్మకంగా చెప్పాడు. అక్కడ నుండి వచ్చేస్తుంటే ఎంతో వదిలేసి వస్తున్నట్లు అనిపించింది.

ఒక్కక్షణం ఆ ముంబయి, ఉద్యోగం, మా బాస్, రీతూ, గోలా... అన్నీ వదిలేసి ఈ ఊళ్ళో బడిలో చదువు చెప్పుకుంటూ వుండిపోదామా? అనిపించింది.

సూర్నాయణగారు సంచీలో ఉత్తరాలతో, యూనిఫామ్‌తో ఎదురుపడ్డారు.

"మందారమ్మా... మా ఇంటికి కూడా ఓపాలి రండి" అని ఆహ్వానించారు. ఆయన వాటం మాట్లాడేటప్పుడు హడావిడీ, భలే వుంది.

"గోంగూర చాలా వుంది. కోసుకు వెళ్ళు తమ్ముడూ" అన్నారు త్రిపురేశ్వరి.

మేం ఇంటికి వస్తుంటే, పొలాలకి అడ్డం పడి ఓ అబ్బాయిపెద్ద రాగి చెంబులో పాలు పట్టుకువచ్చాడు.

"రాజుగారు పంపించారు జున్నుపాలు" అన్నాడు. ఆ మాటకే నాకు నోరు ఊరింది. హైదరాబాదులో అమ్మ జున్నుపాలని ఎప్పుడు కొన్నా గట్టిగా అవదు. కతుకూ కతుకు, నీళ్ళకి నీళ్ళూ అయ్యేది అదే. చిన్నప్పుడు బామ్మగారి వూళ్ళో గట్టి జున్ను తినేవాళ్ళం!

త్రిపురేశ్వరి గారు పాలు పట్టుకుని వంటగదిలోకి వెళ్తూ "జున్ను వండి వస్తాను... కూర్చో తల్లీ మా సంజూకి ఎంతో ఇష్టం పాపం!" అన్నారు. నేను అక్కడున్న ఫోటోలు చూస్తున్నాను. చాలామంది మగవాళ్ళు కోట్లూ తలపాగాలతో కుర్చీల్లో మహారాజుల్లా కూర్చునుంటే, వాళ్ళ భార్యలు పొడుగు చేతుల జాకెట్లతో, ఒంటినిండా నగలతో వాళ్ళ వెనక చంటి పిల్లల్ని చంకనేసుకుని నిలబడి వున్నారు. ఇంకా కొంచెం పెద్ద పిల్లలు నేల మీద వరుసగా తలలెత్తి నిక్కర్లలో, పరికిణీల్లో కూర్చుని వున్నారు.

"ఏం చేస్తున్నావమ్మా?" త్రిపురేశ్వరిగారు పెద్ద వెండి గిన్నెలో జున్ను పెట్టి పట్టుకొచ్చారు.

"అప్పుడే ఎలా చేసారు?" ఆశ్చర్యంగా అడిగాను.

"నేను బెల్లం పొడీ, మిరియాల పొడీ గుండ కొట్టి పెట్టుకుంటాను రెడీగా" అన్నారావిడ.

"ఇంత తినలేనండీ" అని ఆవిడ ఎంత బతిమాలినా సగం తీయించేసా. అంత కమ్మని జున్ను నేన్నెడూ తినలేదు.

"డ్రైవర్‌కి కబురు చేస్తా. ఇంక నేను బయలుదేరుతాను" అన్నాను సాయంత్రం.

"వీల్లేదు... రాత్రిపూట అందులోనూ శుక్రవారం పంపిస్తానా? ఉదయం వెళ్దువుగాని" అని ఆవిడ ఆర్డర్ వేసేసారు.

నేను ఆవిడ గదిలో ఉన్న పుస్తకాలన్నీ చూస్తూంటే ఆవిడ వెనగ్గా వచ్చి "ఇటుచూడమ్మా" అన్నారు.

నేను తల తిప్పి చూస్తే... "ఈయన శరభయ్య గారు మా ఎం.ఎల్.ఏ.." అని ఒక ఫోటో చూపించారు. ఆయన బడిలో జెండా వందనం చేస్తున్నారు. పక్కన త్రిపురేశ్వరి గారూ, పిల్లలూనూ.

"ఈ అమ్మాయి కోమలి... వాళ్ళ అమ్మాయి. మన సంజూని అడుగుతున్నారు. పిల్ల బావుంది కదూ... ఈ సంబంధం చేసుకుంటే ఆయన బడి గురించి గవర్నమెంట్‌లో తిప్పలు పడి గ్రాంట్స్ తెస్తారు. అభివృద్ధి చెయ్యొచ్చు. ఆ మాటే సంజూతో అంటే, ఇంతెత్తున ఎగిరిపడ్డాడు! నా పెళ్ళినీ నా ఆశయాన్నీ వ్యాపారం చేస్తావా? అంటూ... ఇందులో అందరి బాగూ వుందిగా... కోమలికి ఏం తక్కువ? లక్షణంగా లేదూ? ప్రైవేట్‌గా బి.ఏ. కట్టి పాసయింది. అన్ని పనులూ వచ్చు. అసలు బొమ్మల పేరంటం చేస్తే నువ్వు చూడాల్సిందే! రెండు కళ్ళూ చాలవు... పాట పాడితే అపర సరస్వతే.. వంట ఎంత బాగా చేస్తుందో.."

నాకు ఆవిడ చెప్తున్న కొద్దీ గుండెల్లో సన్నగా

మంట మొదలయింది. ఎందుకో తెలీదు కోడలిలో ఈవిడ కోరుకునే గుణాలివా? మరి సంజయ్ శాలినితో కలిసి వుంటున్నాడే... ఎలా? శాలిని గురించి ఈవిడకి తెలుసా? చెప్దామా అనిపించింది. వివేకం కాదనీ వూరుకున్నాను.

"నువ్వైనా వాడితో చెప్పు... ఈ అమ్మాయిని చేసుకుంటే అన్నివిధాలా బావుంటుంది. నిశ్చింతగా వుండచ్చని!" అందావిడ.

నేను 'సంజయ్'కి పెళ్ళి సంబంధం మాట్లా డాలా? అందుకా నేను ఇంత దూరం వచ్చిందీ! నాకు మతి పోయినట్లయింది.

'అలాగే' అన్నట్లు తల వూపాను.

ఆవిడ సాయంత్రం అమ్మవారి ఆలయానికి తీసుకెళ్ళారు. త్రిపురసుందరీ దేవి, ఎర్రని పట్టుచీరలో ధగద్ధగాయమానంగా నగలతో, పసుపురాసిన మొహంతో ఎర్రని బొట్టుతో, ముక్కుకి నత్తుతో వెలిగి పోతున్నారు. నేను హారతి పళ్ళెంలో వంద కాయితం వేసి భక్తిగా నమస్కరించాను. నాకు సంజయ్‌లాంటి తోడుని తీసుకురా' అని. చాలా లోపాయికారీగా, వ్యాపారాత్మకంగా నా మనస్సులో భావం అమ్మవారికి, త్రిపురేశ్వరి గారికి తెలీకుండా చెప్పే శాను అనిపించింది.

చేసారు. ఎన్నిసార్లు లేచారో, ఎన్నిసార్లు కూర్చున్నారో వంట చేస్తూ, మళ్ళీ బడికీ, ఆశ్రమానికీ ప్రతిరోజూ వెళ్తానంటున్నారు!

ఆ రాత్రి సంజూ మంచం మీద పడుకోగానే కోమలి గుర్తొచ్చింది.

బయట లాండ్‌లైన్ మోగుతోంది. త్రిపు రేశ్వరిగారు పడుకున్నారేమో, పార్వతి కూడా అలిసి పోయి పడుకునుంటుంది. లేచి బయటికి వచ్చాను. ఫోన్ ఆగకుండా మోగుతోంది. వెళ్ళి తీసాను.

"హలో" అనగానే 'అమ్మా' అన్న సంజూ గొంతు వినిపించింది.

నాకు ఒక్క సెకండ్ చాలా సిగ్గుగా అనిపించింది! ఇలా వాళ్లింట్లో నేను దొంగలా పట్టుబడ్డట్లు అనిపించింది.

"నేను... నేను... మందారమాలని" అన్నాను.

"వాట్?" అతను షాక్ అయ్యాడు.

"ఇదెలా పాజిబుల్?" అరిచినట్లు అడిగాడు.

"మీరు పంపిన మందులు మీ అమ్మగారికి అర్జెంటుగా అందచెయ్యాలనీ, నేనే వచ్చేసా..." అన్నాను గిల్టీగా.

"యూ ఆర్ ఇంపాజిబుల్!" అతను నవ్వాడు.

"ఎనీ హౌ థాంక్స్... ఎలావుంది మా ఊరు? అమ్మ ఎలా మాట్లాడింది?" అడిగాడు.

మగవాళ్ళు అంతా ఇంతే... సాధారణంగా ఏ ఆడ పేరు చెప్పినా చేస్తున్న పని ఆపకుండా... 'ఆవిడెవరూ?' అని అడుగుతారు.

నాకు నాన్న, అన్నయ్య తోటీ కూడా ఇది అలవాటే!

కార్డ్‌లెస్ తీసుకుని గదిలోకి వచ్చి మంచం మీద వాలాను.

"కోమలి... మీ ఎం.ఎల్.ఏ. గారి అమ్మాయి... మీ అమ్మ మీకు పెళ్ళి సంబంధం చూస్తున్నారు..' అన్నాను.

"ఇంకేంటి సంగతులు?" టాపిక్ మార్చేసాడు.

మగాళ్ళకి ఇష్టం లేని టాపిక్ అయితే చటుక్కున 'ఇంకేంటీ?' అంటారు.

"రేపు తెల్లవారుఝామున బయలుదేరుతున్నా... డ్రైవర్ని రమ్మన్నాను. టికెట్ దొరుకుతుందో లేదో... నెట్ సరిగ్గా పని చెయ్యడం లేదిక్కడ" అన్నాను.

"దొరుకుతుందిలే.. నో ప్రాబ్లెమ్.. అమ్మ చాద స్తంగా మాట్లాడితే ఏమీ అనుకోవద్దు. అమ్మకి ఉదయం చెప్పు... నేను మాట్లాడా అనీ" అన్నాడు.

"మీరు రేపు చెయ్యొచ్చుగా" అన్నాను.

"ఇక్కడ మీ శాలినీ చాలా పెద్ద చిక్కు తెచ్చి పెట్టింది. ఎవరో అమ్మాయిని మొగుడు కొట్టాడనీ డొమెస్టిక్ వయలెన్స్ కేసు పెట్టించింది. రేపు తనతో కోర్టు కెళ్ళాలిట. శాలూ ఎప్పుడేం తెచ్చిపెడ్తుందో తెలీదు... సర్లే తర్వాత చెప్తా... ఎక్కడ పడుకుంటున్నావ్?" అనుకోని ప్రశ్న ఠక్కున వేసాడు.

"మీ గదిలో..."

"నా మంచం మీద పడుకుంటున్నావా?" ఆ గొంతులో టీజింగ్ లేదు కానీ నాకు సిగ్గేసింది.

"ఓ పని చెయ్యి..."

ఊపిరి బిగబట్టి వింటున్నాను.

"గోడ దగ్గర పెట్టిన భోషాణం తియ్యి... అందులో నా పుస్తకాలుంటాయి. గెట్ మీ ఎ రెయిన్‌బో అనే పుస్తకం తీస్కో... సరేనా?" అన్నాడు.

"ఊ...."

"నా పరుపు గొప్ప అదృష్టం చేసుకుందన్నమాట!" ఆ గొంతులో ఇప్పుడు టీజింగ్ వుంది. ఇంత రొమాంటిగ్గా అతను మాట్లాడగలడని నేను అస్సలు వూహించలేదు!

"సంజూ...." అలకగా అన్నాను.

"నీ శరీరపు పరిమళం అద్దుతున్నందుకు... థాంక్స్!"

అప్పటికే నా బుగ్గల్లోకి వెచ్చని ఆవిర్లు ప్రవ హించి ఎర్రబారినట్లున్నాయి!

"నో కిడ్డింగ్" అన్నా.

"ఇవి కిడ్స్ మాట్లాడే మాటలు కావు!" అన్నాడు.

"మరి?"

"వయసులో వున్న అబ్బాయి అందమైన అమ్మా యితో మాట్లాడే మాటలు.."

"అవునా?"

"అందులోనూ అర్ధరాత్రి పూట నిద్రలేపి..."

"మీరు నన్ను ఎప్పుడూ ఇలా షాక్ అయ్యేటట్లు చేస్తుంటారు" అలకగా అన్నాను.

"ఆ రోజు రేప్ చేస్తా అనడం గుర్తొచ్చిందా?"

"ఊ"

"ఆడపిల్లలకి కాస్త నెగిటివ్‌గా కనిపిస్తేనే ఇష్టం..."


"అబ్బా! తెలిసినట్లు చెప్తున్నారే?"

"అందుకేగా ఆ అమ్మాయి ఈరోజు నా బెడ్ మీద పడుకుని కలలు కంటోంది".

"ఛ! బెడ్ మీద పడుకుంటే ఇంత చులకనా?"

"కాదు... గొప్ప ప్రేమ పుట్టుకొచ్చేస్తోంది నీ మీద మందూ!"

**(ఇంకా వుంది)**




ఇద్దరం గుడి అరుగుమీద కూర్చుంటే, దొప్పలో వేడివేడి చక్రపొంగలీ, దద్ధోజనం పెట్టారు. అమ్మో... వదులుకుంటే మళ్ళీ దొరకని రుచి... అలా అని తిన లేను... ఎలా?

"రాత్రికి ఏం వంట చెయ్యనూ? గోంగూర పులుసు వండనా?" ఆవిడ మళ్ళీ తిండి గురించే మొదలెట్టారు.

"రాత్రికి ఏవీ ఒద్దు... ప్లీజ్" బతిమిలాడాను.

ఆవిడ తల అడ్డంగా వూపి "నేను పిండి చేసుకుంటా, పోనీ అదే తిందువుగాని... అందులోకి పెద్దవంకాయ కాల్చి పులుసు పచ్చడి చేస్తాను" అన్నారు.

ఈవిడ అభిమానం అంతా నాకు సంజూ మీద ప్రేమ ఉందని తెలిస్తే నిలుస్తుందా? వెంటనే టీ.వీ. సీరియల్‌లో అత్తగారై పోతుందా? అన్న ఆలోచన వచ్చి నవ్వొచ్చింది.

కోవెల నుండి ఇంటికి నడిచొచ్చేటప్పటికీ తిన్నదంతా అరిగిపోయినట్లే అయింది. ఆవిడ ఆరోగ్య రహస్యం అదే అనిపించింది.

రాత్రి ఆవిడ కాళ్ళకి పార్వతి ఆముదం రాసింది. మధుమేహం వుందమ్మా. కాళ్ళ మంటలు అందావిడ.

అయినా ఆవిడ నడిచినంతా, చేసినంతా నేను చెయ్యలేను. మజ్జిగ చిలకడం దగ్గర నుండీ, శాస్త్రో క్తంగా చేసే పూజ వరకూ అన్నీ పీటమీద కూర్చుని

ప్రతి అబ్బాయికీ వాళ్ళమ్మ అమ్మాయిలతో ఎలా మాట్లాడ్తుందో అన్నది టెన్షనే కదా!

"చాలా అపురూపంగా... సంజూనే వచ్చినట్లు చూసు కుంటున్నారు... మందులు అమ్మకి కాదటగా?" అన్నాను.

"యా... నేను చేసే పనులన్నీ నీకు ఎక్స్‌ప్లైన్ చెయ్యలేక అలా అన్నాను..." అన్నాడు.

"కాశీని చూసాను.." అన్నాను.

"వాడెలా వున్నాడూ?" ఆతృతగా అడిగాడు.

"బాగా రికవర్ అవుతున్నాడట. నా చేతిని పట్టు కుని ఏం అన్నాడో తెలుసా?.... ఈ షేక్‌హాండ్ మీకు కాదు... మా సంజూ బాబుకి అన్నాడు" నవ్వుతూ చెప్పాను.

"హూ! వాడికి అమెరికా తీసుకొస్తా అని చెప్పా... ఎప్పుడూ అమెరికా డ్రీమ్సే వాడికి... మనిషికి కలలుండాలి మందారా.. అవే పిచ్చి విల్‌పవర్ నిస్తాయి... ఆ స్ఫూర్తితోనే వాడు ఆ రోగాన్ని జయిస్తాడు చూడు!" అన్నాడు.

అతను కాశీ గురించి బడి గురించీ గొప్ప ఉత్సాహంగా మాట్లాడాడు.

నాకు శరభయ్య గారి గురించీ కోమలి గురించీ చెప్పాలా వద్దా అనే సందేహం కలిగింది... అది మాత్రం ఎందుకు ఎడిట్ చెయ్యాలీ అనిపించి "కోమలి ఫోటో చూసా... బావుంది" అన్నా.

"ఆవిడెవరూ?" వెంటనే అడిగాడు.




**ఆ నిమిషంలో అతను శాలిని బోయ్‌ఫ్రెండ్ అనీ కోమలికి వరుడనీ నా మనసులోకి రాలేదు.**

**ఫోన్ బుగ్గకి ఆన్చుకుని బోర్లా పడుకున్నాను.**

**"నా పక్కమీద బోర్లా పడుకున్నావా?" ఉలిక్కి పడ్డాను.. "ఎలా తెలిసిందీ?"**

**"రిసీవర్‌లో నీ ఊపిరి... అలాగే పడుకో.. బావుంటుంది".**

"ఎవరికి?"

"మళ్ళీ నా పక్కమీద పడుకున్నప్పుడు నాకు."

"ఊహూ! పడుకోను" పెంకెగా వెల్లకిల్లా తిరిగాను. "ఎంత బావుందో.."

"ఏవిటీ?"

"ఒక అమ్మాయి అలా తిరగామరగా పడుకుని నా మంచాన్ని దున్నేస్తుంటే.."

అతని నవ్వు నాకు తగని సిగ్గు కలిగించింది.

"మీకు ఇది ఓవర్ అనిపించట్లేదూ?"

"ఏవిటి నేను ఫోన్‌లో మాట్లాడ్తూ ఊహించుకోడమా? మరేం చేద్దాం.. మధ్యలో సముద్రాలూ... కొండలూ.. అడ్డం ఉన్నాయి... లోతైనా సముద్రాలూ... ఎత్తైన..."

"సంజూ...." కంగారుగా అనేసాను. నాకు ఏం అనేస్తాడో అని కలవరంగా అనిపించింది... నిజం చెప్పాలంటే పులకరింతగా కూడా అనిపించింది!

"ఇంత రొమేంటిక్‌గా మాట్లాడగలనని నాకు ఇంతవరకూ తెలీనే తెలీదు".

"అన్నీ దొంగవేషాలు... నా కన్నా ముందు ఏ అమ్మాయి తోటీ మాట్లాడనట్లు!"

"నిజంగా ఏ అమ్మాయితోటీ ఇలా మాట్లాడలేదు.. మా అమ్మ మీద ఒట్టు!"

"అయ్యో.. అంత మాట ఎందుకు?"

"అనుమానం ముందు పుట్టి మీ ఆడపిల్లలు తరువాత పుడ్తారు కాబట్టి".

"చాలాతెలుసే ఆడపిల్లల గురించి"

"ఎవరితోనూ ఎందుకు రొమేంటిగ్గా మాట్లాడలేదో చెప్పనా?"

"చెప్పండీ?"

"ఇలా బుగ్గలు ఎర్రబడి, సిగ్గుతో కళ్ళు వాలిపోయే అమ్మాయి ఇప్పటిదాకా తగల్లేదు కాబట్టి.."

"అవునా? కనిపిస్తోందా?" అల్లరిగా అడిగా.

"నైటీనా ... పైజామానా?"

"ఎందుకు?"

"ఊహించుకుందామనీ.."

"నైటీ..."

"అంటే ఊహించుకోమనా?"

"ఫోన్ పెట్టేస్తా"

"ఇష్టం లేదా?"

నేను జవాబివ్వలేదు.

"ఫ్రంట్ ఓపెనా? బ్యాకా?"

"ఇట్స్ టూ మచ్!" నిజంగానే సిగ్గుతో అన్నాను.

"మందారా.. కళ్ళు మూసుకుంటే నువ్వు గుర్తు రావడానికి అడిగాను.. నిన్ను విప్పమనడానికి కాదు!"

"ఛ!"

"ఆ రోజు నువ్వు ఫ్లవర్‌వాజ్ పక్కలో పెట్టుకుని వుండకపోతే..."

"ఉండకపోతే?"

"ఎందుకులే... ఛాన్స్‌మిస్ అయిందిగా! మళ్ళీ ఛాన్స్ వచ్చినప్పుడు చెప్తా".

"శాలుకి మీరిలా నాతో మట్లాడ్తున్నారని తెలిస్తే..?"

"వాడు అలా కూడా మాట్లాడకలడా? నాతో ఎప్పుడూ మాట్లాడలేదే? అని ఆశ్చర్యపోతుంది".

"అంతేనా?"

"అంతే... శాలూ గురించి నాకు తెలుసు" ధీమాగా అన్నాడు.

"శాలుతో ఇలా ఎందుకు మాట్లాడరూ?"

"ఇంకో అబ్బాయితో మాట్లాడినట్లు వుంటుంది".

### జరిగిన కథ

*పెళ్ళికాని ఇరవైఏడేళ్ళ సాఫ్ట్‌వేర్ ఇంజనీరు మందారమాల. ఓ పెద్ద కుటుంబంలో పెద్ద కొడుకు కూతురామె. ఆఫీసు పనిమీద శాన్‌ఫ్రాన్సిస్కోలో బాల్య స్నేహితురాలు శాలినీ ఇంటికి వెళ్ళినప్పుడు అక్కడ సంజయ్ పరిచయం అవుతాడు. సంజయ్ మందారమాల హృదయాన్ని ఆకట్టుకుంటాడు. సంజయ్ శాలినీ ఫియాన్స్ అని ఊహించుకోగానే మందారమాల జావగారిపోతుంది. అయినా సరే అతడినే ఆరాధిస్తూ ఉంటుంది. సంజయ్ ఫోన్ చేసి సహాయం చెయ్యమని అడుగుతాడు. మహదానందంగా రెక్కలు కట్టుకుని అతడి తల్లిదగ్గరకు తూర్పుగోదావరిజిల్లా గ్రామానికి బయలుదేరి వెళ్తుంది మందార. సంజయ్ తల్లి త్రిపురేశ్వరి సంప్రదాయ పద్ధతులు, వారి ఉన్నతాశయాలు చూసి అర్థం చేసుకుంటుంది. శాలినీని కోడలుగా సంజయ్‌తల్లి అంగీకరించే అవకాశం లేదని అర్థం చేసుకుంటుంది.*

*ఆ తర్వాత....*

"దానితో ఈ మాట చెప్తా".

"కొడ్తుంది"

"మిమ్మల్నా?"

"కాదు... నిన్ను! అంత మంచి కాంప్లిమెంట్ ఇస్తే కంప్లైంట్‌లా చెప్తావేంటి మా సంజూ గురించని".

"శాలూ అంటే మీకు చాలా ఇష్టమా?"

"చాలా"

ఈర్ష్యగా అనిపించింది.

"మరి నాతో ఇంతసేపు రొమాంటిక్‌గా ఎందుకు మట్లాడావు?" అని అడగాలనిపించింది.

"కిటికీ తలుపు తీసిపెట్టు... పారిజాతాల పరిమళాలు లోపలికొస్తాయి... వాటిని ప్రేమగా పలకరించు... లేదంటే అలుగుతాయి! నేను చెప్పిన బుక్‌తీస్కో... నా గిఫ్ట్‌గా... మిగతారాత్రి నా ఆలోచనలతో జాగారం చెయ్యకుండా పడుకో... స్వీట్ డ్రీమ్స్... గుడ్‌నైట్".

"గుడ్ నైట్"

సంజయ్ ఫోన్ పెట్టేసే ధ్వని వినబడేదాకా నేను పెట్టలేదు. ఇంకా రిసీవర్‌లో అతని గుసగుసలు నా చెవులకి తగుల్తున్నట్లే వున్నాయి!

అసలు ఈ ప్రేమ అనే భావం అనుభవించాలే కానీ ఇంకొకరికి వర్ణించ సాధ్యం కాదు!

బోర్లా పడుకున్నా... దుప్పటి కళ్ళప్పి చూస్తున్నట్లనిపించి, మళ్ళీ వెల్లకిలా తిరిగేసా..... తలగడతో చెప్పుకునే కబురులే మిగిలినవీ.

అవి కూడా వాడిపోయి జాలి వేస్తున్నవీ... ఆ రాత్రి అతనన్నట్లే నిదురమ్మ నా వైపు రాలేదు!

•••


ఎర్రెర్రని నా కళ్ళు చూసి పారిజాతాలు బుగ్గలు నొక్కుకున్నాయి... ఆ ఎరుపు వాటి బుగ్గల్లోకి చేరింది! రాత్రంతా గడియారం ముళ్ళు నిజంగా ముళ్ళై గుచ్చుకున్నాయి. నన్ను క్షణం కూడా వదలకుండా జాగారం చేయించిన సంజయ్ తలపులకి తలుపులేసి గొళ్ళెంపెట్టి లేస్తుంటే, బోషాణం కనిపించింది. వెళ్ళి పుస్తకాలూ, అతని స్వెట్టర్, జాకెట్ లాంటివి ఒకటొకటే తీసి ఆ గెట్ మీ ఎ రెయిన్‌బో బుక్ దొరక పుచ్చుకున్నా. అందమైన అబ్బాయి ఓ అందమైన అమ్మాయి మొహాన్ని రెండు చేతుల్లోకి తీసుకుని ముద్దు పెడ్తున్న ముఖచిత్రం వుంది.

అలాగే చూస్తుంటే, సంజూ నన్ను అలా దగ్గరికి తీసుకున్నట్లు... పెదవుల మీద తన పెదవులు ఆన్చినట్లూ అనిపించింది.

"కాఫీ తేనా అమ్మా?" పార్వతి తలుపుతోస్తూ అంది.
"మొహం కడుక్కుని నేనే వస్తా" అని బాత్ రూం వైపు నడిచా.
లలిత అష్టోత్తరం వినిపిస్తోంది లోపలనుంచి.
పార్వతి నురగలు కక్కే కాఫీ తెచ్చింది.
త్రిపురేశ్వరిగారు పూజచేసి బయటికి వచ్చి "రాత్రి నిద్ర పట్టిందా?" అని అడిగారు.
"రాత్రి... సంజయ్ ఫోన్ చేసారు" అని చెప్తుంటే కాస్త సిగ్గేసింది. నా ఎర్రటి కళ్ళు పట్టిం చేస్తాయేమోనని!
"అవునా? నిద్ర మాత్ర వేసుకుంటాగా... నిద్ర పట్టేసింది. ఏవన్నాడూ?" ఆవిడ ఆనందంగా అడి గారు.
"అదే కాశీ గురించీ, బడి గురించీ, మీ గురించీ.."
"హూ.. నా గురించి ఆఖర్న అడుగుతాడని నాకు తెలుసు" అన్నారావిడ.
నేను స్నానం చేసి చీర కట్టుకుని బయటకి, వచ్చే సరికి పార్వతి వెండి పళ్ళెంలో పసుపు మీద ఎర్రపూలున్న క్రేప్ సిల్క్ చీరా, కొబ్బరి బొండం, మల్లెపూల దండా పెట్టు కుని రెడీగా వుంది. నా నుదుట బొట్టుపెట్టి అవి నా చేతిలో పెట్టింది. నేను ఒంగి త్రిపురేశ్వరి గారి కాళ్ళకి దణ్ణం పెట్టాను.
"శీఘ్రమేవ కళ్యాణ ప్రాప్తిరస్తు" అన్నారావిడ. భారంగా నిట్టూర్చొచ్చింది.
"రా... టిఫిన్ చేద్దాం" అన్నారు.
టేబుల్ మీద అరిటాకులు తెల్లని వెన్నముద్ద ల్లాంటి ఇడ్లీలూ, కొబ్బరి చట్నీ, వడలు, అల్లం చట్నీ.
"దార్లోకి పెరుగన్నం బాక్స్‌లో పెట్టాను. తినమ్మా" అన్నారు.
"అయ్యో... వద్దు" అన్నా వినలేదు.
నేను బయటికి వస్తూ వుంటే ఆవిడ నా చెయ్యి పట్టుకుని "మా వాడితో ఆ కోమలి గురించీ.." అన్నారు.
"అలాగే... చెప్తా" అన్నాను.
కారు మలుపుతిరిగే చోట కూడా నేను వెనక్కి చూస్తే ఆవిడింకా బయటే నిలబడి చూస్తూ కని పించారు.
ఈ అమ్మ బిడ్డ గురించి ఎంత తపన పడ్తోందో... మా అమ్మ కూడా ఇంతే పడ్తోంది! అమ్మలే ఇందుకేమో... బిడ్డల గురించి తపన పడ డానికి!

•••

సౌమ్యని పెళ్ళి కూతుర్ని చేసారు. పెళ్ళివారు రాత్రి వైజాగ్ నుండి బస్‌లో బయలుదేరుతున్నా రట.. విడిదింట్లో అన్నయ్య మంచాలూ, పరు పులూ వేయిస్తున్నాడు. లైట్లు కూడా సిరీస్ బల్బులు పెట్టిస్తున్నారు.
సౌమ్యకి ఒళ్ళంతా పసు పుతో నలుగు పెట్టారేమో పచ్చగా మెరిసిపోతోంది.



రాత్రికి గోరింటాకు పెడ్తారుట. చేతికి ఐదు వంద లట ఒక్కో చేతికీ. అలా ఎంతమంది పెట్టించు కుంటే అన్ని ఐదువందలు. అరవైచేతులు ఇక్కడే వున్నాయి. ఇంకా మగపెళ్ళి వారు ఎంత మంది వస్తారో!

రిటర్న్ గిఫ్ట్‌గా జ్యువెల్రీ బాక్స్‌లు కొని తెచ్చింది లక్ష్మి పిన్ని. అన్నీ లెఖ్ఖపెట్టి కవర్లలో పెట్టి, ఒక డ్రమ్ములో వేసి పెట్టాను.

వరహాలమ్మమ్మకి అప్పుడే వంటచేసే క్రిష్ణ మూర్తితో లడాయి అవుతోంది. "నూనెలు అలా పోసెయ్యకు... స్టౌ దగ్గర చూడు ఎంత జిడ్డు చేసావో... బూందీకి ఐదుశేర్లు సెనగపిండి ఇచ్చాను. ఇంతకొంచెమే ఐందా? తియ్యి బయటికి ఎక్కడ దాచావో?"

వీళ్ళకి ముప్పై ఏళ్ళుగా ఇలాగే పోట్లాట అవుతోంది అని మా బాబాయ్ చెప్పారు. వేణు బాబాయ్ సన్నాయి వాళ్ళ దగ్గర చేరి నాద స్వరమూ తనూవూదుతూ 'రసికరాజ తగువారము కాదా..' అని వాయిస్తున్నాడు. రాధ పిన్ని వీణ వాయిస్తోంది. ఇద్దరికీ సంగీతం మీద అభి రుచి ఎక్కువ. రాధ పిన్ని హారతి పాటలన్నీ తనే పాడుతుంది. ఉద యమే ఊరు నుండి దిగింది.

విజయత్త కంట తడి పెట్టి, పోయిన బామ్మని తలుచుకుని తాతయ్య దగ్గర బుడిబుడి రాగాలు తీస్తోంది.

"ఒంటిమీదున్న నగలన్నీ నీకే ఇచ్చిపోయింది కదే... ఇంకా ఏడుస్తావేం?" అని తాతయ్య హాస్య మాడుతున్నాడు.

లక్ష్మి పిన్ని అక్కా, చెల్లెలూ, తమ్ముడూ వచ్చారు. వస్తూనే కొన్ని పనులు అందుకున్నారు. వాళ్ళ అక్కని విజయత్త "పిండి వంటలయ్యా కావచ్చారే వదినగారూ... తిండానికా?" అంది పరి హాసంగా.

ఆ మాటలు పాపం ఆవిడకి గుచ్చుకునే వుం టాయి. "లేదు వదినగారూ... మీరు తిని ఆయా సంతో కూర్చుని లేవలేరు.. చెయ్యి అందిద్దామని వచ్చాను" అంది.

పిల్లలు ఇంటి ముందరవేసిన పందిట్లోపరుగు లెట్టి ఆడుతున్నారు. పడి దెబ్బలు తగిలించుకుని ఏడుస్తున్నారు.

పెద్దవాళ్ళు పెట్టెల దగ్గర కూర్చుని నగలూ, పట్టు చీరలూ చూసుకుంటూ, కబుర్లలో మునిగి పోయి వాళ్ళని పట్టించుకోవడం లేదు.

నారాయణ మావయ్య, నాన్నా, ఇంకా కొందరు మగాళ్ళు చతుర్ముఖ పారాయ ణంలో మునిగిపోయారు. పేకాటలో పడ్డే వాళ్ళకి ఆకళ్ళు కూడా వెయ్యవు.

రమ్య అందరికీ కాఫీలు అందిస్తోంది.

వాకిట్లో కళ్లాపి చల్లి ముగ్గులు పెడ్తుంటే నేను వాటిల్లో రంగులు నింపుతున్నాను.

ఒక బైక్ వచ్చి ముగ్గు మీద ఆగింది. 'ఛ... ఎవరిలా? ముగ్గు పాడు చేసిందీ?' అని తలెత్తి చూసాను.

అతన్ని చూడగానే ఎవరో గుర్తు రాలా... ఆ అబ్బాయి దిగి దూకుడుగా ఇంట్లోకి వెళ్తుంటే గుర్తొ చ్చింది. 'ధనుష్'. రమ్యతో గొడవపడ్డ అబ్బాయి.

'అమ్మో... పెళ్ళి ఇంట్లో ఏం రభస జరుగుతుందో అని నా గుండెలు గుబగుబలాడాయి. అతని వెంటే పరిగెత్తాను. ధనుష్ "రమ్యా" అని పిలుస్తున్నాడు.

"ఒక్క నిమిషం..." అని అతన్ని ఆగమన్నాను.

"ఏంటీ?" అన్నాడు. అతను ఏదో కొట్లాటకి వచ్చినట్లే ర్యాష్‌గా మాట్లాడ్తున్నాడు.

"బయటికి రండి మాట్లాడదాం" అన్నాను.

"రమ్యతో మాట్లాడాలి".

"అదే... అందుకే... నాతో రండి" అని బయటికి తీసుకొస్తుంటే విష్ణు బాబాయ్ గదిలోంచి వచ్చి "ఎవరు ఈ అబ్బాయి?" అన్నాడు.

"అదే కనుక్కుంటున్నా బాబాయ్" అని అతన్ని బయటికి లాక్కొచ్చేసా.

ధనుష్ "రమ్మని పిలవండి... అర్జెంటుగా మాట్లాడాలి" అని సిగరెట్ తీసి నోట్లో పెట్టు కున్నాడు.

"రమ్య అక్క పెళ్ళి జరుగుతోంది. ఇంకాసేపట్లో పెళ్ళి వారొస్తారు. ఇప్పుడు మాట్లాడాల్సినంత అవ సరం ఏమిటీ?" అన్నాను.

"మీరెవరు?" పొగవదుల్తూ అడిగాడు.

"వాళ్ళ కజిన్‌ని... అక్కనౌతాను" అన్నాను.

"రమ్య నా గర్ల్ ఫ్రెండ్... వేరేవాడితో అక్కడా ఇక్కడా కనిపిస్తే నేను వూర్కోను. ఈ విషయం తనకి అర్థం అయ్యేట్లు చెప్పామనీ... నా దగ్గరున్న మా ఫోటోలు వాళ్ళ నాన్నకీ అమ్మకీ చూపించి, వాళ్ళక్క పెళ్ళితో బాటే, మాదీ జరిగేట్లు చేద్దామని వచ్చాను" అన్నాడు.

"ధనుష్... ప్లీజ్.... కోపం కంట్రోల్ చేస్కో. వివే కంతో బిహేవ్ చెయ్యి" అన్నాను.

"నా పేరు కూడా చెప్పిందా.." ఆశ్చర్యంగా అడిగాడు.

"అవును... అది చిన్నపిల్ల! తెలిసీ తెలీని వయసు. నిన్నుహర్ట్ చేసి వుంటే క్షమించు! అంతే కానీ పెళ్ళింట్లో గొడవ చెయ్యకు. ప్లీజ్... వెళ్ళిపో.." అన్నాను.

"చూడండీ... అది వినయ్‌తో తిరుగుతోంది. నేను భరించలేను" కోపంగా అన్నాడు.

"నీ మీద ఇష్టం ఉంటే నీతో మాట్లాడ్తుంది. కదా... అండర్‌స్టాండ్! సీన్ క్రియేట్ చెయ్యకు" అన్నాను.

"నేను రమ్యతో క్లోజ్‌గా వున్న ఫోటోస్ నా దగ్గ రున్నాయి. ఎఫ్.బీ పెడ్తా... ఈజీగా వదలను... జాగ్రత్తగా ఉండమని చెప్పండి. ముందు పిల వండి" బెదిరిస్తున్నట్లు అన్నాడు.

పక్కనుండి బాబాయ్ కొడుకు జ్యూస్ తీసు కెళ్తున్నాడు గాజు గ్లాసుల్లో, ఆగమని ఒకటి తీసు కుని ధనుష్‌కి అందించాను. "కూల్‌డౌన్.. నువ్వు మామూలుగా అయితే రమ్యని పిలుస్తా... మాట్లా డచ్చు... ఇది తాగు" అన్నాను.

"నేను మోసం చేస్తే ఊరుకునే వాడిని కాదు!".

"మందారా.. ఏవిటీ?" శ్రీరాం అన్నయ్య

## అందం దాచుకోవడానికి కాదట!

ఇప్పుడొస్తున్న హీరోయిన్లకు బోల్డ్‌గా మాట్లాడడం అనేది వెన్నతో పెట్టిన విద్యగా మారిపోయింది. ఒక్కో హీరోయిన్ తమ మనసులో ఉన్నది ఉన్నట్టుగా బయట పెట్టడానికి ఏమాత్రం వెనుకాడడం లేదు. ఎవరో ఏదో అంటారనీ, అను కుంటారనీ అస్సలు జడవడం లేదు. కొత్త హీరోయిన్లు సైతం ఈ బాటలోనే పయనిస్తున్నారు. తెలుగు 'దృశ్యం'లో వెంకటేష్ పెద్ద కూతురుగా నటించిన కృతిక కూడా ఓపెన్‌గా మాట్లాడేస్తోంది. దేవుడు అందం ఇచ్చింది దాచుకోవడానికి కాదట! నలుగురికీ కనువిందు చేయడానికట! అసలు ఈ ఫీల్డులో గ్లామర్‌గా కనిపించకపోతే ఎలాగా? మడికట్టుకుని కూర్చుంటే పనులు జరగవు. నా మటకు నాకు గ్లామర్‌గా కనిపించడానికి ఎలాంటి అభ్యంతరాలు లేవంటూ చెప్పుకొచ్చింది.



## అసలు కారణం రెమ్యునరేషనే!



ఇటీవలి కాలంలో కాజల్ టాలీవుడ్‌లో పెద్దగా సినిమాలు ఒప్పుకోవడం లేదు. దానికి కారణం డేట్లు లేవు అని కాజల్ చెబుతున్నా, అసలు కారణం రెమ్యునరేషన్ అట! తెలుగులో రెండు కోట్లు ఇస్తే హీరో, బ్యానర్, దర్శకుడు ఎవరు? ఇలాంటి విషయాలు పట్టించుకోకుండా సినిమా చేస్తానందట! ఆమెకు కోలీవుడ్‌లోనూ, బాలీవుడ్‌లోనూ 60 నుంచి 70 లక్షలు మాత్రమే ఇస్తున్నారట! అక్కడ ఎంత ఇచ్చినా పుచ్చుకుని టాలీవుడ్‌కి వచ్చేసరికి మాత్రం ఇక్కడ నిర్మాతలకు చుక్కలు చూపిస్తోందట!

అడుగుతూ దగ్గర కొస్తున్నాడు.

"వీడియో బాగా తియ్యాలి... మా అన్నయ్య... డాక్టర్... మా బంధువులంతా బాగా కవర్ అవ్వాలి. సరేనా?" అని అన్నయ్యతో "వీడియో అబ్బాయి అడ్వాన్స్ కావాలని వచ్చాడు" అన్నయ్యా అన్నాను.

"ఎంత?" అన్నయ్య జేబులో చెయ్యిపెట్టాడు. నేనిస్తాలే. నువ్వు వెళ్ళి పని చూస్కో" అన్నాను.

ధనుష్ నా వైపు తిరిగి "రమ్యని పిలవండి" అన్నాడు.

"పిలుస్తా... కానీ మీరు ప్రస్తుతం వెళ్ళిపోండి. ఫోన్ నెంబర్ ఇస్తే, తను ఫ్రీ అవగానే నేనే మీకు కాల్ చేస్తా. నన్ను నమ్మండి" అన్నాను.

"ఆ వినయ్‌గాడి కాళ్ళూ చేతులూ బావుండాలంటే, రమ్య నన్ను కలవాలి.. రేపు సాయంత్రం లోగా" అన్నాడు వేలు చూపిస్తూ.

"రేపు రాత్రి పెళ్ళి... ఎలా కలుస్తుంది?" అడిగాను.

"నాకు తెలీదు! కలవాలి" కోపంగా చెప్పాడు.

జేబులో చెయ్యి పెట్టుకున్నాడు. లోపల ఏసిడ్ సీసా ఏవైనా ఉందేమో అని భయం వేసింది. "ఒకే.... కలుస్తుంది లే" అన్నాను. "సరే నెంబర్ తీస్కోండి" అని ఇచ్చి "లేదా... ఈ ఇంట్లో పెళ్ళి జరగదు.." అని క్రూరంగా నవ్వి బైక్ కేసి నడిచాడు.

నా సెల్‌లో సేవ్‌చేసిన ఆ నెంబర్ కేసి దీక్షగా చూసాను. ఏం చెయ్యాలి? వీడు మామూలు వాడిలా లేడు! అన్నంత పనీ చేసేట్లు ఉన్నాడు.

గబుక్కున వెనక్కి తిరిగి వెళ్తుంటే, "నువ్వు మా నిర్మల కూతురివేనా?... ఏమ్మా నన్ను గుర్తు పట్టావా?" అని ఒక పెద్దావిడ నా చెయ్యి పట్టి ఆపింది.

"అవునండీ" అని విడిపించుకుని పరిగెత్తినట్లు లోపలికి వెళ్ళాను.

"కజరారే... కజరారే..." అని మ్యూజిక్‌తో పాటు డాన్స్ ప్రాక్టీస్ చేస్తున్నారు రమ్య దాని ఫ్రెండ్సూ. కొరియోగ్రాఫర్ స్టెప్స్ చూపిస్తున్నాడు. నాకు ఒళ్ళు మండిపోయింది. చేసేదంతాచేసి ఇక్కడ గజ్జె కట్టి ఆడ్తోంది. మొహంలో చీకూ చింతా కొంచెం అయినా లేదు!

"రమ్యా" పిలిచాను.

"తర్వాత... ముందు డాన్స్ ప్రాక్టీస్ చెయ్యనీ" అని మళ్ళీ గెంతుతోంది.

మధ్యలో కెళ్ళి దాని చెయ్యిపట్టి బరబరా లాక్కుంటూ స్టోర్ రూంలోకి తీసుకెళ్ళి తలుపేసాను.

"ఏవిటీ? ఏం కావాలీ?" వరహాలమ్మమ్మ అరుస్తోంది. నేను దానితో కోపంగా "ధనుష్ వచ్చాడు తెలుసా?" అన్నాను.

"అవునా? నేను వాడి ఫోన్స్ తియ్యడం లేదు. అందుకే వచ్చి వుంటాడు. ఏంటిటా?" నిర్లక్ష్యంగా అంది.

"నేను చూసి ఆపబట్టి సరిపోయింది. లేకపోతే ఇంట్లోకొచ్చి మీ అమ్మా నాన్నతో మీ ఫొటోలు చూపించి రచ్చరచ్చ చేసేవాడు. అసలు ఏం ఫొటోలవీ? ఏం చేసావ్ వాడితో?" అన్నాను.

"అరె.. నేనేదో తప్పు చేసినట్లు మాట్లాడ్తావేంటే? అందరం కలిసి నాగార్జునసాగర్ వెళ్ళాం. నా నడుం చుట్టూ చెయ్యి వేసి, నా భుజం మీద చేయి వేసి ఫోటోస్ తీయించుకున్నాడు. అంతే!"

"నిజం చెప్పు... ఇంకా ఎక్కువ దూరం వెళ్ళలేదుగా?" గట్టిగా అడిగాను.

"మందారా... నన్ను నమ్మవా? వాడితో ఎక్కువ దూరం వెళ్తే వినయ్‌ని ఎందుకు ప్రేమిస్తానూ?" అంది.

"వినయ్‌కి వీడితో తిరిగినట్లు తెలుసా?" అడిగాను.

"తెలుసు! మా ఫ్రెండ్స్ అందరికీ తెలుసు".

"ఒకడితో కాలక్షేపం. ఇంకోడితో ప్రేమ, మరొకడితో పెళ్ళా?" కోపంగా అడిగాను.

"ష్!.... నెమ్మదిగా.." నా నోరు నొక్కింది. "నేను వినయ్‌నే ప్రేమించాను. అతన్నే పెళ్ళి చేసుకుంటాను. అయినా... నీకు అసలు ప్రేమ అంటేనే తెలీదు. ఇవన్నీ ఎలా అర్థమౌతాయి? వదిలెయ్... వాడిని నేను డీల్ చేసుకుంటాను. మా ఫ్రెండ్ శిరీషా వాళ్ళ మావయ్య పెద్ద గూండా. అతనికి ఫోన్‌చేసి వీడి డిటైల్స్ ఇస్తే రేపాపాటికి ఎముకలు సున్నం అయి గవర్నమెంట్ హాస్పిటల్‌లో ఫ్రీ బ్రెడ్డూ, బెడ్డూ మీదుంటాడు!" అంది.

"ఎంత ఎదిగిపోయావే?' వాడిని గూండాలతో కొట్టిస్తే. వాడు వూర్కుంటాడా? వచ్చాక నీ మీద ఏ ఏసిడ్ అయినా పోస్తే... తెల్లారి లేస్తే ఎన్ని వింటున్నాం? వాడసలే రౌడీలా రఫ్‌గా ఉన్నాడు. పిన్నీ బాబాయ్‌కి తెలిస్తే గుండె ఆగిపోతుంది. మగపెళ్ళి వారికి తెలిస్తే సౌమ్య గురించి ఏం అనుకుంటారు? ఎంత సిగ్గుచేటు? ఆలోచించావా?" అన్నాను.

"మరేం చెయ్యమంటావ్?" విసుగ్గా అంది. "మంచిగా మాట్లాడి, పెళ్ళయ్యేవరకూ కూల్‌గా వుండమను. తర్వాత ఏదో ఒకటి ఆలోచిద్దాం. కాల్ చెయ్యి. నువ్వు రేపు సాయంత్రంలోగా కలవకపోతే మళ్ళీ వచ్చి గొడవచేస్తా అన్నాడు. పెళ్ళి ఆపుచేస్తా అన్నాడు".

"అంత మాటన్నాడా? రాస్కెల్?" రమ్య కోపంగా సెల్ తీసి నెంబర్ డయల్ చేసింది.

"రమ్యా కూల్" అన్నాను.

"ఏరా... మా ఇంటికొచ్చి ఏం వాగావు? పిచ్చి పిచ్చి వేషాలు వేస్తే పోలీసు కేసుపెడ్తా... నిర్భయ్ కేసు... సెంట్రల్ పోలీస్ అరెస్ట్ చేస్తారు. జీవితాంతం ఊచలు లెక్కపెడ్తావు.... ఖబడ్దార్! మా ఇంటిదగ్గర దరిదాపుల్లో కనిపించినా మర్యాద దక్కదు. మా నాన్నకి పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో చాలా ఇన్‌ఫ్లుయన్స్ ఉంది. రాస్కెల్" అని ఫోన్ పెట్టేసింది.

నేను కొయ్యలా నిలబడి చూస్తుండిపోయాను.

"టెన్షన్ మత్ లేరే!" అని నా బుగ్గ మీద కొట్టి తలుపు తోసుకుని బయటికి వెళ్ళిపోయింది.

నేనైతే ఇలాంటి పరిస్థితిని ఇలా హాండిల్ చేయగలనా? ఏవిటి నా కన్నా ఐదేళ్లు చిన్నదాని ధైర్యం! అవాక్కయి పోయాను.

వరహాలమ్మమ్మ లోపలికి వచ్చింది. "ఏం చేస్తున్నారే ఇక్కడా? తలంబ్రాల బియ్యం నూకలు తీసి జల్లించి ఈ డబ్బాలో పోసాను. మీ అమ్మకి చెప్పు... పనసపొట్టు కొట్టించుకురండిరా... అంటే కాయలు తెచ్చి నా మొహాన పడేసారు. ఇవన్నీ పొట్టులా కొట్టాలిట... ఒకటే కాళ్ళు నెప్పులు!" ఆవిడ "గంధపు వుండలూ, పసుపు కొమ్ములూ"

**సంజయ్ ఓ రోజు హఠాత్తుగా ముంబయిలో మందార ఫ్లాట్‌కి వచ్చేశాడు. ఇద్దరూ మునార్ వెళ్ళారు. సంజూకి దగ్గరగా మందార...! ప్రేమను వ్యక్తీకరించడానికి అదే తగిన ప్రదేశం! తన సందేహాలన్నీ అడగటం మొదలు పెట్టింది మందార. ముఖ్యంగా శాలూ సంగతేంటి? అని అడిగింది. సంజూ ఏం సమాధానం చెప్పాడు? అసలు సంజూ మందారను ప్రేమిస్తున్నాడా? లేదా?**

అని వాటి మీద చాక్‌పీస్‌తో రాస్తోంది. ఈ వయసులో కూడా అప్పగించిన పని పూర్తి చెయ్యాలని ఎంత డెడికేషనూ?

వరహాలమ్మమ్మకి పిల్లలు కూడా లేరు. వాళ్ళాయన పెళ్ళయిన ఏడాదిలోనే టీ.బీ వచ్చి పోయాడట. అలా అప్పటి నుండీ ఎవరింట్లో శుభకార్యం అయినా ఇలా వచ్చి కష్టపడి పనిచేసి మంచిపేరు తెచ్చుకుంటుంది!

రేపు సాయంత్రం లోగా ఈ రమ్య వాడిని కలిసి మాట్లాడకపోతే ఆ ధనుష్‌గాడు ఏం గొడవ చేస్తాడో ఖర్మ!

రమ్య ఎంత సునాయాసంగా అనేసిందీ "ప్రేమ గురించి నీకేం తెలుసని!"

●●●

"టార్గెట్స్... టార్గెట్స్... టార్గెట్స్...!' డే అండ్ నైట్ వాటి గురించి మనం ఇలా ఆఫీస్‌లో తన్నుకోవడం,,, నో యార్... లైఫ్ ఈజ్ గెట్టింగ్ బోర్డ్! నేను జాబ్ మానేస్తా... ఏ పల్లెటూర్లోనో స్కూల్ టీచర్‌గా చేర్తా" కోపంగా అన్నాను.

"ఓ... గాడ్స్ మస్ట్ బి క్రేజీలోలా ఏ ఆఫ్రికా అడవుల్లోకో వెళ్ళిపో" అంది రీతూ.

"ఈ మనుషుల కన్నా ఆ యానిమల్స్ చాలా




బెటర్" అన్నాను.

"కాఫీ తాగు" కాఫీ అందించింది.

"రీతూ నేను నిజంగానే లీవ్‌పెట్టి ఎక్కడికైనా వెళ్దాం అనుకుంటున్నా" సీరియస్‌గా చెప్పాను.

"ఓ.కే. మునార్ వెళ్ళు. మీ బాబాయ్‌కి చెప్తా అన్ని ఎరేంజ్‌మెంట్స్ చేస్తాడు" అంది రీతూ. "ఐ యామ్ సీరియస్"" అన్నాను.

"నేనూ సీరియస్‌గా అంటున్నాను. ఇదిగో మా అంకుల్ నెంబర్" అని ఫోన్ తీసి నాకు ఫార్వర్డ్ చేసింది.

అప్పటిదాకా లేని ఐడియా అప్పుడొచ్చింది. అవును. ఒంటరిగా ఎక్కడికైనా వెళ్ళి నాలుగురోజులు గడిపితే ఈ స్ట్రెస్ నుండి రిలీఫ్ వస్తుందని!

మిగతా ఏర్పాట్లన్నీ కొంజప్పన్ చకచకా చేసేసాడు.

నా ఫ్లాట్ రోజూ క్లీన్ చేస్తూ వుండమని పని మనిషికి ఒక కీ ఇచ్చి, నేను సూట్‌కేస్‌లో డ్రెసెస్ సర్దుకుంటున్నాను.

డోర్‌బెల్ ఆగకుండా మోగింది.

'ఈ టైంలో ఎవరబ్బా?' అనుకుంటూ వెళ్ళి డోర్‌కున్న మిర్రర్‌లోంచి చూసా... షర్ట్ తప్ప ఏం కనిపించలేదు.

"ఎవరూ?"

"టెలిగ్రాం"

"ఆ?" తలుపు కొద్దిగాతీసా... తెరిచిన నోరు తెరిచినట్లే వుండిపోయా.

"టెలిగ్రాఫ్ ఆఫీస్ మూత పడిందన్న విషయం కూడా గమనించలేదా నువ్వు?" అతను నవ్వుతూ లోపలికొచ్చేసాడు.

"సంజయ్" నా నోరు అప్పటికి పెగిలింది ఆశ్చర్యంగా.

"ఎస్!.... సంజూనే... ఎలా వున్నావు?" అతను చెయ్యి జాపాడు.

అనుకోకుండా ఆ చేతిని అందుకున్నాను.

"ఏవిటిలా చెప్పా చెయ్యకుండా?"

"రాకూడదా?" సీరియస్‌గా అడిగాడు. "చెప్పి వచ్చుంటే ఇంకా బావుండేది" అన్నాను.

నేను ప్యాక్ చేసున్న సూట్‌కేసూ, ఎయిర్‌బ్యాగూ వైపు చూసి "ఏవిటీ? ఎక్కడికి ఎగిరిపోయే ప్లాన్‌లో ఉన్నట్లున్నావూ?" అన్నాడు.

●●●

కొచ్చిన్‌లో దిగి కొంజప్పన్ ఇచ్చిన నెంబర్‌కి ఫోన్ చేసాను. డ్రైవర్ పలికాడు. బయటికి రాగానే, 'మందార' అనే ప్లె కార్డ్‌తో ఒక మిడిల్ ఏజ్ అతను బట్టతలతో, కనపడ్డాడు.

"ఎస్... ఐ యామ్ మందారా" అని ముందుకి వెళ్ళాను. అతను నన్నూ నా పక్కన సూట్‌కేస్‌తో ఉన్న సంజయ్‌నీ చూసి "గుడ్ మార్నింగ్ మేడం" అని ముందుకి నడిచాడు.

టాక్సీ స్టార్ట్ అయ్యాక సంజయ్ అడిగాడు. "నేను ఇలా నీతో రావడం మీ ఇంట్లో తెలిస్తే ఏం అంటారు?"

"ఓ మైగాడ్" నా గుండెల మీద చెయ్యేసుకున్నాను.

కొంజప్పన్ హిందీ, ఇంగ్లీషూ కలిపి మాతో మాట్లాడేస్తున్నాడు.

"న్యూ మేరీడ్ హైనా సాబ్?... వెరీ ప్లెజెంట్ ప్లేస్... రొంబా హనీమూన్ స్పెషల్ సాబ్... పసంద్ కరేగా ఆప్" అని.

"నేనెప్పుడూ వెనకవి ముందూ, ముందువి వెనకా చేస్తుంటాను ఇలాగే!... హనీమూన్‌కి పెళ్ళికి ముందే వచ్చేసాను" అన్నాడు సంజయ్.

"ఏయ్?" కోపంగా చూసాను.

"మందారా... సడెన్‌గా మా ఊరెళ్ళి కాశీగాడిని చూడాలనిపించింది. బయల్దేరి వచ్చేసాను. కాశీని చూడగానే వాడు ఆనందంగా" ఆ మిస్ వచ్చారే... ఆవిడ ఎంత బావున్నారో తెలుసా? ఇంతా..." అంటూ నీ మొహాన్ని వాడికి చాతనైనట్లు మందార పువ్వులు వేసి చూపించాడు. నీ గురించే తెగ మాట్లాడాడు... అమ్మ అన్నం పెడ్తూ పెళ్ళి సంబంధం గురించి మాట్లాడింది.

"కోమలిని ఓ సారి చూడరా.. అని మొదలెట్టింది"

"మీరేమన్నారూ?" ఆత్రుతగా అడిగాను.

"కోమలిని చూడడానికి వెళ్ళాను".

నేను ఊపిరి బిగబట్టి వింటున్నాను.

"కోమలి నాకు కాఫీ ఇచ్చి, 'అమెరికాలో బంగారం చవకేనా?" అని అడిగింది...

"ఆ?" అన్నాను.

"అవును... మొదటిమాట అదే అడిగింది. ఈలోగా వాళ్ళ అమ్మ ఏం జంతికలో, చక్కిలాలో ఇవ్వడానికి లోపలికి పిలిచింది. ఆమె అలా లోపలికి వెళ్ళగానే నేను ఇలా లేచి బయటికి వచ్చేసాను".

"ఏం?"

"నాకు మంచు తడిసిన మల్లెపూవులా తెల్లని కుర్తాలో, కురులు గాలికి వదిలేసి, మెడలో, చేతులకీ, చెవులకీ ఏవున్నాయో పట్టించుకోకుండా... కొమ్మల్లో వాలే పక్షులనీ, ఆకాశంలో విరిసే ఇంద్ర ధనుస్సునీ చూసే అమ్మాయి కావాలి. నడిచే నగలకొట్టు కాదు!" అని నా ముంగురులు సవరిస్తూ దగ్గరికి జరిగాడు.

ఎంత దగ్గరికి అంటే... అతని ఉచ్ఛ్వాశ నిశ్వాసాలు నా చెంపలకి తగుల్తున్నాయి. అతని మీసాలకొస నా బుగ్గకి ఆనుతోంది.

"మరి శాలూ... శాలూ సంగతేంటీ?" నా మనసులో సంగతి బయట పెట్టాను.

"శాలినీ నాకు మంచి ఫ్రెండ్... అంతే" అన్నాడు.

ఆ మాట నాకు వేయి సన్నాయి స్వరాలు మోసుకొచ్చినట్లు అనిపించింది.

"మరి శాలినీ... శాలినీకి ఈ విషయంలో క్లారిటీ ఉందా?" అడిగాను.

"తెలీదు!" అతను పొడిగా అన్నాడు.

"ఒకవేళ దానికి మీ మీద.."

అతను నా ముక్కు పట్టి ఊపుతూ "అటు చూడు... ఎంత అందమైన ప్రకృతో... ఆ రబ్బర్.... కోకో... స్పైసెస్ మొక్కలు చూడు! దీన్ని గాడ్స్ ఓన్‌స్టేట్ అని ఎందుకు అన్నారో తెలుసా? ఆ జల ధారల్నీ... అందమైన పువ్వుల్నీ పక్షుల్నీ చూడు... ఇంత సంపద ఎక్కడా కనిపించదు" అన్నాడు.

ఎర్రని ముక్కున్న, పసుపు పచ్చరంగు రెక్కల మీద నల్ల చుక్కలున్న, పిట్ట ఒకటి 'కూ' అని కూస్తూ, 'నీ బుగ్గల ఎరుపు చూస్కో' అంది నన్ను!

ఎక్కడిదో ఓ సుమ పరిమళం నన్ను అదాటుగా వచ్చి చుట్టి, 'ఇన్నాళ్ళూ నా సువాసనలో మత్తు వుందనుకున్నాను. కాదు... నీ ప్రియుడి కంటిచూపు ముందు ఓడిపోయాను సుమా!" అంది.

చల్లని పిల్లగాలి... పిల్లా దగ్గరకి జరుగు... ఆ గాఢ పరిష్వంగంలో ఒదగని తనువు ఓ తనువా? అని మేలమాడింది!

కళ్ళు అరమోడ్పులవుతుండగా, నేను అతనికి చాలా దగ్గరగా వున్నట్టు తెలిసింది. అతని కుడిచెయ్యి బలంగా నన్ను తనకేసి పొదువుకోవడం తెలిసింది.

ఎంతో హాయైన చోటు దొరకడంతో, ఒంట్లోని శక్తి అంతా ఇగిరి పోయినట్టు, నా ఒళ్ళు సోలి పోయింది. అతని విశాలమైన ఛాతీమీద తల పెట్టిన నాతో ఆ గుచ్చుకునే వెంట్రుకలు... నీ బుగ్గల నునుపు మరింత పెరిగేను చూడు అని గుసగుసలు చెప్పాయి!

*(ఇంకావుంది)*

7

# ఎందుకీ సందె గాలి?

-బలభద్రపాత్రుని రమణి



డ్రైవర్ రాబర్ట్ ఎన్నో విషయాలు నాన్‌స్టాప్‌గా చెప్తూనే ఉన్నాడు. నేను చిన్న కునుకు తీసి లేచానని నాకో అరగంట తర్వాత తెలిసింది.

"రా... స్పైసెస్ అమ్ముతారట ఇక్కడ" అని నన్ను తట్టి లేపాడు సంజయ్.

నేను కెమేరా తీసుకుని కిందకి దిగాను. అతను స్పైసెస్ బేరమాడ్తుంటే, నేను అతన్ని ఫొటోలు తీసాను.

"అలాకాదు.." అని సంజూ కెమేరా తీసుకొని చుట్టూచూసి, అటుగా వెళ్తున్న ఓ అబ్బాయిని పిలిచి కెమేరా చూపించి ఫోటోలు తియ్యమని రిక్వెస్ట్‌చేసి, నా దగ్గరకొచ్చి నన్ను దగ్గరగా తీసుకుని నిలబడ్డాడు. అతని పక్కన నేను ఎంత పొట్టో నాకు అప్పుడు తెలిసింది.

ఆ అబ్బాయి ఉత్సాహంగా "ఇంకా దగ్గరగా... ఇంకా దగ్గరకి.." అంటూ సజెషన్స్ ఇస్తూ, మాకు పది పన్నెండు ఫోటోలు తీసాడు.

సంజయ్ నా భుజం మీదున్న చెయ్యి తియ్యకుండానే... "థాంక్స్ బాస్" అని అతని చేతిలో నుండి కెమేరా తీసుకున్నాడు. అలాగే రకరకాల పువ్వులూ, పిట్టలూ కనిపించినప్పుడల్లా "మందూ ఇక్కడ" "అక్కడ" అంటూ నన్ను నిలబెట్టి ఫోటోస్ తీసాడు.

మునార్‌లో మాకు బర్డ్ వ్యూ వ్యాలీలో కాటేజ్ బుక్ అయింది. రాబర్ట్ ఎలా కారు నడిపాడో కానీ... దానికి చాలా మెళకువ కావాలి. అంతా ఎత్తుపల్లాలే, నడవడం మరీ కష్టం. కాలు బెణికితే, నేరుగా లోయలోకే పడిపోవడం!

"మిస్సెడ్ కాల్ గివింగ్... ఐ కమింగ్ సర్.. అచ్చా సాబ్.. చల్తే సాబ్" అన్నాడు రాబర్ట్. ఒక కుర్రాడు వచ్చి లాక్ తీసి, రూం చూపించి బ్రేక్ ఫాస్ట్ తెస్తా అని వెళ్ళాడు.

"అబద్ధం ఎందుకు ఆడారూ?" బ్యాగ్ తీసి టవల్ తీస్కుంటూ అలకగా అన్నాను.

"అబద్ధమా? ఎప్పుడూ?" అడిగాడు.

"రాబర్ట్... న్యూలీ మేరీడా అంటే?" అన్నాను. నాకు నవ్వొస్తోంది. ఆపుకుంటూ అన్నాను.

"నేనేం మాట్లాడలేదు.... అబద్ధం ఆడలేదు" అన్నాడు.

"కాదు అని కూడా అనలేదుగా" అన్నాను.

"సరే..." సెల్ తీసాడు.

"ఏం చేస్తున్నారు?"

"రాబర్ట్‌కి.... చెప్పేస్తా".

"ఏమని?" కంగారుగా అడిగాను.

"మాకు పెళ్ళి కాలేదు... లేపుకొచ్చానని" అన్నాడు.

"యూ....." నేను అక్కడున్న దిండు తీసి కొట్టాను. తను మళ్ళీ కొట్టాడు. నేను కొట్టబోయి ఆపేసి "దీనితో దెబ్బ తగలదు. నేను కొట్టను" అన్నాను.

"అది ఇప్పుడు అర్థమైందా? టూ ఇంటిలిజెంట్" అని నవ్వాడు.

"ఏం డ్రెస్ వేసుకోవాలీ?" నాలో అనుకున్నానో, అతన్ని అడిగానో నాకే అర్థం కాలేదు. వెతుకుతున్నాను.

"నువ్వు ఏం వేసుకున్నా ఓకే.. వేసుకోకపోతే ఇంకా బావుంటావు" షూస్ విప్పి చేతులు వాష్ బేసిన్లో కడుక్కుంటూ అన్నాడు.

నేను నడుం మీద చేతులు పెట్టుకుని "వెంట రానిచ్చానని అతి చనువులు చూపిస్తే పూర్కోను" అన్నాను.

"నేనేమీ చెయ్యను" సీరియస్‌గా చెప్పాడు.

"గుడ్..." నేను డ్రెస్ బయటికి తీసి 'ఇది ఎలా వుందీ?" అని బ్లాక్ టాప్ చూపించాను.

"బ్లాకా?"

"గ్రే బ్లాక్... నాట్ ఎగ్జాక్ట్ బ్లాక్..." అని చెప్పబోయాను.

"ప్లీజ్ ..... కన్‌ఫ్యూజ్ చెయ్యకు. నాకు ఏదో ఏడు రంగులు తెలుసు. వైట్ అండ్ బ్లాక్ తెలుసు! ఇలా బేబీ పింక్... గ్రేయిస్ బ్లాక్... మెజెంతా రెడ్... రగ్బీ ఆరెంజ్... ఈ పేర్లు మీ ఆడపిల్లలకే తెలుస్తాయి! అసలు అన్ని తెలీడం అవసరమా? మీ బ్రెయిన్‌లో ఉన్నదంతా వాటికే ఖర్చు పెట్టేస్తారా? ఇంక దేనికీ వాడరా?" అన్నాడు.

నాకు నవ్వొచ్చింది. "సరే... స్నానం చేసొస్తా" అని బాత్‌రూంలో కెళ్ళాను.

"ఏ...య్" అని అరిచాడు.

"ఏవిటీ?" సగం తెరిచి అడిగాను.

"లోపల గడియ పెట్టుకోకు" అన్నాడు.

"వాట్?" కోపంగా అన్నాను.

"కొత్త ప్రదేశాల్లో రిస్క్ తీసుకోకు! నేను రాను... ఇలాగే మంచం మీద పడకునే వుంటా... ప్రామిస్.. గడియ రాకపోతే మళ్ళీ ప్రమాదం!" అన్నాడు.

"నో ప్రాబ్లెమ్" అని గడియ పెట్టేసుకున్నాను.

గోరువెచ్చని నీళ్ళు షవర్‌లోంచి మీద పడ్తుంటే, ఏవిటీ... సంజయ్ బయట మంచం మీద పడుకుని ఉండగా, నేను ఇలా బాత్‌రూంలో స్నానం చేస్తున్నానా?.... మేం ఇద్దరం కలిసి ఇలా మునార్ వచ్చామా? ఎందుకిలా జరుగుతోందీ? అతనితో నాకేవిటి అనుబంధం? ఒక్కసారైనా... అతనితో భవిష్యత్తు గురించి మాట్లాడలేదు. అతని ఉద్దేశం ఏమిటో తెలుసుకోలేదు నేను!

శాలినికి అతని మీద ఎలాంటి అభిప్రాయముందో అతనికి తెలీదుట! తల్లి చెప్పిందని కోమలిని పెళ్ళి చూపులు చూడ్డానికి వెళ్ళాడు! నేను మునార్ వెళ్తున్నానని తెలిసి 'నేనూ వస్తా' అని బయల్దేరి పోయాడు!

నేనేం అనలేదు. అంటే... నాకూ చాలా ఇష్టం అని అర్థమేగా!

నీళ్ళు అలా మొత్తంగా తడిపేసి, నున్నటి శరీరం మీద నుండి జారుతుంటే, అతని గరకు

## జరిగిన కథ

పెళ్ళికాని ఇరవైఐదేళ్ళ సాఫ్ట్‌వేర్ ఇంజనీరు మందారమాల. శాన్‌ఫ్రాన్సిస్కోలో బాల్య స్నేహితురాలు శాలినీ ఇంటికి వెళ్ళినప్పుడు అక్కడ సంజయ్ పరిచయం అవుతాడు. మందారమాల హృదయాన్ని ఆకట్టుకుంటాడు సంజయ్. ఫోన్ చేసి సహాయం చెయ్యమని ఆమెను అడుగుతాడు. అడిగిందే తడవుగా మందార తూర్పుగోదావరిజిల్లా గ్రామానికి బయలుదేరివెళ్ళి సంజయ్‌తల్లి త్రిపురేశ్వరి సంప్రదాయపద్ధతులు, వారి ఉన్నతాశయాలను అర్థంచేసుకుంటుంది. సంజయ్ ఫోన్‌లో రొమాంటిక్‌గా మాట్లాడటం, ఆకస్మాత్తుగా సంజయ్ ముంబయ్‌లో మందార ఫ్లాట్‌కి రావడం, వాళ్ళిద్దరూ మునార్ కలిసి వెళ్లడం అంతా కలలోలా జరిగిపోతుంది. సంజయ్‌తో తన ప్రేమకు శాలినీ అడ్డుకాదని తెలుసుకుని తెగ ఆనంద పడుతుంది మందార. ఆమెపట్ల తన ప్రేమను బహిర్గతం చేస్తాడు సంజయ్. ఆ తర్వాత...

చెంపలూ, గుచ్చుకునే మీసం, గట్టి ఛాతీ గుర్తొచ్చాయి! 'అమ్మో... ఇప్పుడు ఏమైనా జరిగితే... నేను అందుకు సిద్ధంగా ఉన్నానా... అనిపించింది.

మొదటిసారి భయం వేసింది!

టవల్ గుండెల మీదకి లాక్కున్నాను.

అద్దంలో తడిసిన నా ప్రతిబింబం నాకే ముద్దొచ్చింది!

సృష్టిలో తప్పులన్నీ ఇష్టం వల్లనే జరుగుతాయి.

ఇష్టం లేకుండా నేను అతన్ని నాతో రానిస్తానా? అతను దగ్గరకి తీస్కుంటే వూర్కుంటానా? అతని గాఢ పరిష్వంగంలో అనుభూతిని ఆస్వాదిస్తానా? అతను వేసే రొమేంటిక్ జోక్స్‌కి నవ్వుతానా? అతను నా గురించి ఏవనుకుంటాడూ? ఉన్నదే అనుకుంటాడు! ఈ అమ్మాయికి నేనంటే ఇష్టం... నేను తాకకపోతే ఆశాభంగం చెందుతుందీ అనుకుంటాడు.... అంత చనువిచ్చి... 'అతి చనువు తీసుకుంటే వూర్కునేది లేదు' అని వార్నింగులిస్తే.. మరి నేను దగ్గరకి తీసుకుంటే, అరమోడ్పులయిన కన్నులతో ఎందుకలా ఒదిగిపోతున్నావు? అని అడిగితే... నా దగ్గర జవాబుందా?

"నీళ్ళన్నీ నువ్వే పోసేసుకుంటే మరి నాకో?" బయట నుండి సంజయ్ తలుపు మీద కొడ్తూ అరిచాడు.

నవ్వుకుని డ్రెస్ వేసుకుని, తలుపు తీసాను.

"ఓ మైగాడ్! బట్టలు లోపలికి తీసుకెళ్ళావా?" అన్నాడు అల్లరిగా.

"ఇందాకా ఏం చెప్పాను?" కోపం నటిస్తూ అడిగాను.

"నీళ్ళ రాపిడికి నీ అందం ఎంతనున్నబడిందో చూడాలని ఎదురు చూసాను. కోప్పడకు! సౌందర్యారాధన మందూ" అన్నాడు.

'మందూ ఏమిటీ? అసహ్యంగా...." అన్నాను.

"బాలేదా? మ్యాడ్... ఎలా వుందీ?" అడిగాడు.

అక్కడున్న ఫ్లవర్‌వాజ్ ఎత్తి కొట్టబోయాను... "అరె... పక్కలో పెట్టుకుని పడుకోడానికి ఇక్కడా ఓ ఫ్లవర్‌వాజ్ వుందే నీకు?" అన్నాడు.

"చాలు! వెళ్ళండి... వెళ్ళి స్నానం చేసి రండి" అని లోపలికి తోసాను.

బ్లాక్‌టాప్ మీదకి వైట్ మీద ఆరెంజ్ చుక్కలున్న స్కర్ట్ వేసుకుని, జుట్టు బ్రష్ చేస్తూ అద్దంలో చూసుకుని, 'స్త్రీ ఎందుకు అందంగా కనిపించాలనుకుంటుందా?' అని ఆలోచించాను. పురుషుడికి అందంగా కనిపించడానికి... తనకి నచ్చిన, ఇష్టమైన పురుషుడికి అందంగా కనిపించడానికి... అని జవాబొచ్చింది!



"నాన్‌సెన్స్.. మనకి మనం అందంగా ఉండడానికి. వాడికెందుకు అందంగా కనిపించడం' అని స్త్రీవాదులు అనవచ్చు! కానీ ఈ వయసులో ఆడపిల్ల ఎందుకు పులకిస్తుందీ?... ఏ చూపుకి ఆమె ఒళ్ళు రాగరంజితమౌతుంది? ఏ స్పర్శకి తనువు వెదురు వేణువైనట్లు స్వరాలూదుతుంది? ఇవన్నీ ప్రకృతి సహజం కదా... ఎన్నో కళ్ళు మనని చూస్తాయి. కేవలం ఒక చూపుకీ... ఒక మాటకీ... ఒక స్పర్శకీ ఎందుకు ఆకర్షించబడ్తాం. ఏ పురుషుడు మెచ్చుకున్నా ఒకటే అనుకోదు... తనకి నచ్చిన పురుషుడు... తన అందం గుర్తించాలని తాపత్రయపడ్తుంది. ఈ చదువులూ... ఉద్యోగాలూ ఆ పరస్పర ఆకర్షణశక్తిని ఆపగలవా?

బాత్‌రూంలోంచి విజిల్ వినిపిస్తోంది. "పైలా పైలా ప్యార్ హై".

చెవులకి చిన్న రింగ్స్, మెడలో సన్నపాటి చెయిన్ వేసుకున్నాను. నుదుట చిన్న స్టిక్కర్ బొట్టు పెట్టుకున్నాను.

త్రిపురేశ్వరిగారి రూపం గుర్తొస్తోంది. ఇలా పెళ్ళి కాకుండా ఒక అమ్మాయి, తన కొడుకుతో కలిసి పరాయి ఊరు వెళ్ళిందంటే ఆవిడ ఏం అనుకుంటుందీ?

పట్టుచీర కట్టుకుని, ఒంటి నిండా నగలు

**మునార్‌లోని కాటేజీలో ఆ రాత్రి మందార మాల, సంజూ ఇద్దరూ ఒకరి పక్కన ఒకరు! చేతికి అందేంత దూరంలో...? తప్పొప్పుల గీతే వారికి సరిహద్దు... మరి ఆ రాత్రి సంజూ మందార మధ్య ఏం జరిగింది? తర్వాత సంజూ యూ ఎస్ వెళ్ళిపోయాడు. అప్పటి నుండి ఆమెతో ఎందుకు మాట్లాడటం మానేశాడు? అతడి నుండి కబురు లేదు. మందార మనసు నిండా భయం.. మందారను సంజూ మోసం చేశాడా?**

పెట్టుకుని, నుదుట కుంకుమ బొట్టుతో, జడలో పూవులతో కోమలీ, ఆ పక్కనే స్కర్ట్‌లో నేనూ కనిపించాము. త్రిపురేశ్వరిగారు తప్పకుండా మొహం చిట్లించుకుని వెళ్ళిపోతారు అనిపించింది.

"హాయ్ ఏంజిల్... లుకింగ్ ప్రెట్టీ" నా వెనగ్గా ఎప్పుడొచ్చి నిలబడ్డాడో సంజయ్, గెడ్డం నా తలకి ఆనించి అన్నాడు.

అతని శరీరం నుండి ఉడుకులోన్ సువాసనలు వెలువడ్తున్నాయి.

ఎందుకీ మనిషి ఏం చేసినా నాకు కొత్తగా లేదు? ఎంతో అలవాటుగా... అతను అలాగే చేస్తాడు అన్నట్లుంది!

"సంజూ... మీ అమ్మగారికి ఈ విషయం తెలిస్తే ఏం అనుకుంటారు?" అడిగాను.

"ఏం అనుకుంటుందో నీకెందుకూ? అది ఆవిడ పని కదా!... ఎవరి పని వాళ్ళు చేస్కోవాలి. అటూ ఇటూ, అన్నీ నీ బ్రెయినే చేస్తే ఎలా? అలసిపోదూ?" అడిగాడు.

"బీ సీరియస్" అతని వైపు తిరిగాను.

"నువ్వే ధైర్యంతో వచ్చావు నాతో కలిసి?" నా రెండు భుజాలు పట్టుకుని అడిగాడు.

అతని కళ్ళు నా కళ్ళల్లోకి గుచ్చిగుచ్చి చూస్తున్నాయి.

"అంటే... అంటే..." అని నీళ్ళు నమిలాను. ఇతను నన్ను బ్లేమ్ చేస్తున్నాడా అనిపించింది.

"నీ వయసుకీ, నీ చదువుకీ, నీకున్న ఎక్స్‌పోజర్‌కీ ఏదో ఒక జ్ఞాపకం వుంది కదా! ఆలోచించగలవు కదా... పాపం ఎన్నడూ అఖిలేశ్వరపురం దాటి రాని ఆవిడ ఆలోచనల గురించి నీకెందుకూ?" నన్ను వదిలేసి వెళ్ళి డ్రెస్ అప్ అవుతున్నాడు.

అతని మాటల గురించే ఆలోచిస్తూ ఉండిపోయాను.

మిస్డ్ కాల్ ఇస్తే రాబర్ట్ వచ్చాడు. ఇద్దర్నీ లంచ్‌కి తీసుకెళ్ళాడు.

అప్పుడే ఎవరో నార్త్ ఇండియన్స్ ఓ మినీ బస్‌లో పిల్లాజెల్లాతో దిగారు. అందరం బఫేకి వెళ్ళాం. కొబ్బరి, అరటికాయా లేని ఐటమ్స్ సాధారణంగా ఆ ఏరియాలో వండరు అనుకుంట. స్వీట్ కూడా పనసపండుతో, అరటికాయతో చేసారు.

"నాకు ఈ ఇడియప్పం చాలా ఇష్టం!" సంజయ్ స్పూన్‌తో తీసి నా నోటికి అందించాడు. నేను అనాలోచితంగా నోరు తెరిచాను.

పక్కనున్న వయసు మళ్ళిన జంటలో పెద్దావిడ నవ్వింది. నేనూ నవ్వాను. కొన్నిసార్లు అనిపిస్తుంది. ఈ క్షణం ఇలా నిలిచిపోతే బావుండ్ను అని!" ఇది అలాంటి క్షణం!

లంచ్ అయ్యాక రాబర్ట్ చుట్టు పక్కల ప్రదేశాలు తిప్పి చూపించాడు.

ఎంతో అందమైన ప్రకృతి. సౌందర్యం అంతా ఒకచోట పోగుపడ్డట్లు... ఎన్నిరకాల లతలు, తీగలు... పువ్వులు... పక్షులు!

నడవడం మాత్రం చాలా కష్టంగా ఉంది. ఆ లోయల్లో సన్నని కాలిబాట మీద నడవడానికి నా హైహీల్స్ అస్సలు సహకరించడం లేదు.

"సంజూ... నేనింక నడవలేను" అతని చేతిని పట్టుకుని అన్నాను.

"రాత్రికి నీ కాళ్ళకి నూనె రాసి మసాజ్ చేస్తాలే" అని నవ్వాడు.

నేను ఎర్రగా చూసాను.

సంధ్య ఎర్రెర్రగా వచ్చి నీలి చీరలో వస్తున్న నిశీధిని చూసి మూతి ముడుచుకుని వెళ్ళిపోయింది! తళకులు చీర కట్టుకున్న నిశిని చూసి, కాంతులు చిందే తెల్లని ప్రభాతం అందిట... నల్లని దానా? ఎంత సింగారించుకున్నా... నా అందం ముందు నువ్వు వెల వెలా బోవాల్సిందేకదా అని!

దానికి నిశి నవ్వి 'కవులు, రసికులు నా కోసం వేవేల కళ్ళతో ఎదురుచూసి కవిత్వాలు అల్లుతారు... నా అందాలకి గురికాబడనిదెందం వుందా? అందిట.

ఆ సమయాన 'నారాయణ' అంటూ అటుగా వెళ్తున్న నారదుడు కనిపించి, ఇద్దరూ ఆయన్నే పిలిచి "మా ఇద్దరిలో ఎవరు అందగత్తెలు?" అని అడిగారట. దానికి ఆ త్రికాల జ్ఞాని నవ్వి.

ప్రభాతాన్ని 'అమ్మా వస్తూ నువ్వు బాగుంటావు" అని నిశితో 'వెళ్తూ నువ్వు బాగుంటావమ్మా' అన్నాడట.

అది గుర్తొచ్చి నవ్వొచ్చింది.

అందమైన రాత్రివేళ...

రాత్రి అందంగా ఉందా? నా మనసులో భావాలు అందంగా ఉన్నాయా? తెలీడం లేదు.

ఫ్లవర్‌వాజ్‌లో పెట్టిన పేర్లు తెలీని పువ్వులు సుగంధాలు విరజిమ్ముతున్నాయి.

"మన ఫస్ట్ నైట్ మంచి ప్లేస్‌లోనే ఏర్పాటు అయింది." మంచం మీద దిండు సరిచేస్తూ సంజూ అన్నాడు.

నేను ఉలిక్కిపడి "ఫస్ట్ నైటా?" అడిగాను.

"మరి ఈ నైట్ మన ట్రిప్‌లో మొదటిది కదా?" అమాయకత్వం నటించాడు.

"సంజూ... మీరు... ప్లీజ్! హద్దుల్లో ఉండండి" బుంగమూతి పెట్టి అన్నాను.

"సంజూ వచ్చి నా చుట్టూ చెయ్యి వేసి "ఫ్రాంక్‌గా మాట్లాడుకుందాం.. మనం ఏం చెయ్యొద్దా? చెయ్యాలా?... టెల్‌మీ! అంతా నీ ఇష్టం... నేను ఏం ఎదురు చెప్పను?" అన్నాడు.

వెన్నెల వేడికి రాత్రి కరిగి తెల్లనౌతోంది!

అతను నా బుగ్గలు తన దోశిట్లోకి తీసుకుని "షెల్ వీ?" అన్నాడు.

## కాజల్ నిజమే చెప్పింది!

చాలామంది హీరోయిన్లు 'తాము సినిమాల మీద ఇష్టంతోనే వచ్చామని' చెబుతుంటారు. కానీ కాజల్ మాత్రం ఇందుకు పూర్తిగా విరుద్ధం. ఇక్కడకు తను కేవలం డబ్బు సంపాదించడానికే వచ్చిందట! ఆ తరువాత సినిమాలంటే ఇష్టం ఏర్పడిందట! ఇదంతా ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది. నిజాన్ని నిర్భయంగా ఒప్పుకున్న కాజల్‌ను చాలామందే అభినందిస్తున్నారట కూడా!



సన్నగా భయం లాంటిది వెన్నెముక గుండా నరాల్లో ప్రవహించింది. అంత దగ్గరగా నిలబడ్డ అతను చాచిన చేతుల వైపు చూస్తూ...

వివేకం ఒద్దు ఒద్దన్న వేడ్కోలుని పట్టించు కోనా? అని ఆలోచించాను....

'టూ బీ ఆర్ నాట్ టూ బీ!"

ఏ అమ్మాయికైనా పెళ్ళి కాకుండా ఇలాంటి పరిస్థితి వచ్చి ఉంటుందా.. వస్తే ఏం చేస్తుందీ?

•••

సౌమ్య పెళ్ళి కూతురి అలంకరణలో వెలిగి పోతోంది. లక్ష్మి పిన్ని కళ్ళల్లో మాటిమాటికీ కళ్ళ నుండి నీళ్ళొస్తున్నాయి.

పెళ్ళివారు తరలి వచ్చారు.

"అంబ వరమీయవె... మాకు అభయ మీయవె..

త్రిపుర... సుందరి అభయమీయవె...

తోరణములు కట్టి తొలుత పెళ్ళి కొడుకులు

ఏ వేళ చేసెడి భాగ్యమీయవె..."

అని మంగళహారతి పాడ్తోంది రాధ పిన్ని.

ఎదుర్కోలు అవుతోంది, పెళ్ళికొడుకు సూట్‌లో హుందాగా ఉన్నాడు.

సౌమ్య సిగ్గుల మొగ్గగా మారి పీటల మీదకి రావడానికి బుట్టలో కూర్చుని ఉంది!

ఆమె మనసులో రాబోయే క్షణాలని తలుచు కుని ఎంత ఉద్విగ్నతతగా ఉందో నేను ఊహించ గలను.

•••

ఆ రాత్రి... నేనూ సంజూ ఒంటరిగా... మునా ర్‌లో గెస్ట్ హౌస్‌లో... అడుగుదూరంలో చెయ్యి సాచి అతను... తప్పొప్పుల గీత మీద నిలబడి... అడుగు అటు వెయ్యనా... ఇటెయ్యనా అని నేను!

....వయసూ, మనసూ అతనివైపు అడుగు వెయ్యమంటున్నాయి. త్రిపురేశ్వరిగారు చెప్పిన కోమలి, నా ఆప్తమిత్రురాలు శాలినీ 'తప్పు' వైపు నిలబడి నన్ను ఇటు లాగుతున్నాయి!

సంజయ్ రెండు చేతులూ సాచాడు!

కళ్ళు మూసుకుని 'ఇతను లేకుండా నేను బ్రతకలేను!' అనుకుని అటు అడుగెయ్యబోయాను.

•••

నా ఫోన్ ట్రింగ్ ట్రింగ్‌మని మోగుతోంది.

కళ్ళిప్పి ఫోన్ తీస్తే "మిస్... రమ్య ఏమందీ?" ధనుష్ గొంతు.

గబుక్కున అక్కడినుండి పక్కకి వచ్చి "ధనుష్... ఇంక కాసేపట్లో మంగళసూత్రధారణ... మీరిలా చెయ్యడం తప్పు!... నా మాట వినండి..." అని నేను ఏదో చెప్పబోయాను.

"నేను అన్నీ చూస్తున్నాను. రమ్య ఆరెంజ్ కలర్ గాగ్రా చోళీలో ఆ వినయ్‌గాడితో కబుర్లు చెప్తోంది. దానికి నా వార్నింగ్ చీమ కుట్టినట్లు కూడా లేనట్టుంది. "బహుశా మీరు సీరియస్‌గా చెప్పి ఉండరు!" అన్నాడు.

నేను రమ్యకోసం వెతికాను. నిజమే! దాని మొహంలో టెన్షన్‌గానీ, చీమ కుట్టినట్లు బాధకానీ లేదు. ఫ్రెండ్స్ మధ్య నవ్వుతూ కబుర్లు చెప్తోంది. దాని భుజం మీద చెయ్యి వేసి అందరి ముందూ ధైర్యంగా పెళ్ళి పందిరిలో ఉన్నవాడు వినయే అయి ఉంటాడు.

విష్ణు బాబయ్య ఈ దృశ్యం చూస్తే ఏమంటాడో! కంగారుగా మా పెద్దవాళ్ళు అందరూ ఏం చేస్తున్నారా అని చుట్టూ వెతికాను.

"నేను నోర్మూసుకుని ఉండేవాడిని కాదు. రమ్యని స్టోర్ రూం దగ్గరకి పంపిస్తారా? నేనొచ్చి చెయ్యిపట్టి లాక్కెళ్ళనా?" అని ధనుష్ టోన్ పెంచాడు.

ఓ పక్క సన్నాయి మోత... శృతి పెంచే సారు.

సౌమ్యని మేనమామలు బుట్టలో తీసు కొస్తున్నారు.

"ధనుష్ ప్లీజ్... నాకేమీ వినపడట్లేదు... ఓ గంట ఆగండి... నేను రమ్యని తీసుకొస్తాను... అంతదాకా మీరేమీ తొందర పడకండి... పెళ్ళి పందిట్లో అందరి ముందూ..."

సన్నాయిమోత పెరిగిపోయింది. గొడవ గొడ వగా అందరూ మాట్లాడేస్తున్నారు.

"ఒసేయ్... ఆ నీలం రంగు పట్టుచీర ఎంత బావుందో చూడు...

"మా వియ్యంకుడి తమ్ముడి కొడుకు... యూ.ఎస్‌లో జాబ్ చేస్తున్నాడు... పెళ్ళి కొడుకే!"

"జ్యోతులకి సిద్ధం చేసారా?"

"మన రావులపాలెం అన్నయ్య వచ్చాడు పలక రించారా?"

"ఇది మా చంద్రుడి కూతురు మందార మాల... పెద్ద చదువులు చదివింది... పాపం ఇంకా పెళ్ళి కాలేదు.

"ఆ ఈవెంట్ మేనేజర్‌ని పిలవండి... అంద రికీ వెల్‌కమ్ డ్రింక్స్ అందలేదు..."

నేను ధనుష్ మాట వినపడకా, అతను ఏం చేస్తానని బెదిరిస్తున్నాడో అర్థం కాకా... నిస్స హాయంగా చూస్తూ ఉండిపోయాను.

వధూవరులైన అమ్మాయి, అబ్బాయీ మధ్యలో 'తెరసెల్లా' కట్టారు.

శ్రీనాథ్ సౌమ్యని చూడటానికి చాలా కష్ట పడ్తున్నాడు. పురోహితుడు జీలకర్రా. బెల్లం చేతిలోపెట్టి ఆమె తలమీద అతని చేత పెట్టించాడు. అదే మాదిరిగా అతని తలమీద కూడా జీలకర్రా బెల్లం పెట్టించాడు.

ఇద్దరి చేతులూ ఒకరి తలని ఒకరివి తాకు తుండగా, శ్రీనాథ్ తెరక్రింద నుండి ఇంకో చేత్తో ఆమె కాలి వేళ్ళు లాగాడు.

సౌమ్య సిగ్గుల దొంతరే అయింది.

తెరలు తొలగి, అరమరికలు అలిగి పక్కకెళ్ళి ఒకరి చూపులు ఒకరితో కలిసి, చేతులతో తడిమి 'నీకు నేను జీవిత కాలపు నేస్తాన్ని' అని చెప్తూ...

'ఎర్రజాబిలి చేయి గిల్లీ, రాముడేడని అడుగు తూంటే'.

చూడలేనని పెదవి చెప్పే, చెప్పలేమని కనులు చెప్పే..

నల్లపూసైనాడు దేవుడు.

నల్లనీ రఘురాముడయ్యే...

మాంగల్యధారణ సుముహూర్తం... ఆ క్షణం

## జేజమ్మ రేంజ్ ఇది!

'బాహుబలి' కోసం అనుష్క పడిన శ్రమ అందరికీ తెలిసిందే! అయితే ఆ శ్రమకు తగిన ప్రతిఫలమే ముట్టింది అంటున్నారు సినీ జనాలు. ఈ సినిమా కోసం అనుష్క నాలుగు కోట్లు తీసుకుందట! ఈ సినిమా బహుభాషల్లో రూపొందడం, దానికి తోడు ఏకంగా రెండు సంవత్సరాల కాల్‌షీట్లు ఇవ్వడం వంటి కారణాలతో అనుష్కకు అంత రెమ్యున రేషన్ సమంజసమే అయినా, మిగతా సినిమాలకూ అంతే పుచ్చుకుంటుందా? అన్న అనుమానాన్ని పలువురు వ్యక్తం చేస్తున్నారు. మొత్తానికి ఈ సినిమా అనుష్క రేంజ్‌ని పెంచిందని సినీ జనాలు అంటున్నారు.



దగ్గరకొచ్చేసింది.

సౌమ్య జడని అమ్మ వెనక నుండి ఎత్తి పట్టుకుంది.

లక్ష్మిపిన్నీ విష్ణు బాబాయ్ కన్నుల నిండా ఆనంద భాష్పాలతో చూస్తున్నారు.

రమ్య అక్క వెనుక చేరి చెవుల్లో గుసగుసలాడ్తోంది.

ఆమె భుజం మీద చెయ్యి పడింది. నేనూ కంగారుగా చూసాను. ధనుష్ ఆమె భుజం మీద చెయ్యివేసి క్రూరంగా చూస్తున్నాడు.

నేను ఆలస్యం చెయ్యలేదు. గబగబా వెళ్ళి అతని చేతిలో అక్షింతలు పెట్టి, రమ్యని కళ్ళతో అక్కడి నుండి తప్పుకోమని సైగ చేసాను.

గట్టి మేళం మోగుతోంది. ధనుష్ కోపంగా చూసాడు.

'ఉడత వీపున వేలు విడిచిన పుడమి అల్లుడు రాముడే... ఎడమ చేతను శివుని విల్లుని ఎత్తినా ఆ రాముడే... ఎత్తగలడా సీత జడనూ తాళి కట్టే వేళలో..'

శ్రీనాధ్ సౌమ్య మెడలో మూడు ముళ్ళూ వేసేసాడు.

అందరూ అక్షింతల వర్షం కురిపించారు.

ధనుష్ కూడా అరచేతిలో ఉన్న అక్షింతలు విసిరేసాడు.

ఆ మోతలో ఏవీ వినపడట్లేదు.

నా కళ్ళలో చెమ్మ!

సౌమ్య శ్రీనాధ్ దంపతులయ్యారు.

ఇప్పుడింక లోకం వీళ్ళ గురించి పట్టించుకోదు! పసుపు పూసిన ఒక తాడులో, ఓ పసుపు కొమ్ములో ఏడు జన్మలకి బంధం వేసేటంత మహత్యం ఉందా?

ఆ రాత్రి... నేనూ సంజయ్... ఎందుకు అంతదగ్గరగా వచ్చీ... కోరికలని అదుపు చెయ్యలేక... తమకంతో ఒకరికోసం ఒకరం పుట్టామేమో అన్న తదాత్మ్యతతో.... ఆ సంఘటన గుర్తు రాగానే నా బుగ్గల్లోకి వెచ్చని ఆవిర్లు వచ్చాయి.

•••

ఆ రాత్రిని నేను నా డయిరీలో దాచి పెట్టాను! డయిరీని మళ్ళీ నా బట్టల మధ్య వెచ్చగా మూసి పెట్టాను! ఎవరైనా తెరుస్తారేమోనన్న భయంతో...

ఆ రాత్రి... నా జీవితాన్ని దారి మార్చేసింది... ఒక మలుపు తిప్పేసింది! కొత్త సంగతొకటి చెప్పింది... నేను బతుకుతున్నది నా కోసం కాదని!

మునార్ నుండి ముంబయి వచ్చిన వారం వరకూ నేను మామూలు మనిషిని కాలేక పోయాను. వెళ్ళే ముందు సంజూ నన్ను చుట్టిన తన చేతిని తీసి, నా భుజాలని పట్టి కళ్ళల్లోకి చూస్తూ "మందారా.. నేను నీ కోసం త్వరలో వస్తాను. నా శరీరం మాత్రమే యూ.ఎస్ వెళ్తోంది. నేను కాదు!" అని నేను ఊహించే లోపలే నా పెదవులని ముద్దు పెట్టుకున్నాడు. ఆ క్షణం నిలిచిపోతే బావుండ్ను అనిపించింది.

ముద్దు!... శరీరాలని మాత్రమే కాదు. మనసులని కూడా సంగమించగలిగినంత శక్తి దానికి వుందని నాకు సంజూ కనిపించే దాకా తెలీదు!

అతను నా పెదవులను తన నాలికతో స్పృశించి, అవి లేత చిగురుల్లా తడిసి, విడివడ్డాకా, వాటి మధ్యగా తన పెదవుల రాపిడితో నిప్పు పుట్టించి, 'అబ్బా' అన్న కేక నా నోట్లోంచి రావడానికి, పెదవులు తెరవగానే నాలుక జొప్పించి, పెదవిమీద చిరుపంటి గాటుకి నేను అలకగా చూస్తే, తన ముద్దుతో వాటిని స్వాంతనపరిచి, ఎన్నో అనుభూతులను తన నాలికతో నా నాలిక మీద రాస్తూ, పెదాలని రసాలూరుతున్న మధుర ఫలాలలా జుర్రుతూ, జుంటి తేనెలందిస్తూ, కాసేపు నా ముద్దుని ఆనందిస్తూ, మరి కాసేపు తను నన్ను అచేతనం చేసి ఆతృతగా ఆస్వాదిస్తూ, తమకంతో తడిసి ముద్దవుతూ... అలా క్షణాలు గంటలుగా.... గంటలు రోజులుగా... మార్చ గలిగేశక్తి ఆ ముద్దులో ఉందని విశ్వ రహస్యాన్ని బోధిస్తూ, నా తనువుని శృతి చేసాడు.

ఆ పెదవులు నా పెదవుల నుండి దూరం అవుతుంటే, నా శరీరం నుండి నా ప్రాణాలని ఏ రాక్షసుడో ఎత్తుకు పోతున్నాడన్నట్లు విలవిల్లాడాను!

సంజూ ఎక్కిన విమానం గాల్లోకి లేస్తుంటే నా కళ్ళకేమీ కనపడక... బయట ఎయిర్‌పోర్ట్‌లో ఒకచోట కూలబడ్డాను! అతను తన నాలికతో నా నాలికమీద ఏ ప్రమాణాలు రాసాడని అతని మీద ఇంత నమ్మకం... ఈ నిరీక్షణ! ఇదేనా ప్రేమంటే?



**గర్భస్థ శిశువు పుట్టడానికి ఆరు నెలలకు ముందునుండే పళ్ళు పెరుగుదల ప్రారంభం అవుతుంది. అంటే పిండంలో 9 - 12వ వారం నుండే పన్ను ఎదుగుదల ప్రారంభమవుతుందన్నమాట.**

•••

ఆశగా ప్రతి రోజూ అతని మెయిల్స్ కోసం ఇన్‌బాక్స్ చెక్ చేసుకోవడం... అతని ఫోన్ కాల్ కోసం నిలువెల్లా చెవులై ఎదురుచూడడం.. ఆఫీస్‌లో రొటీన్‌పనీ, బాస్‌లతో ఆర్గ్యుమెంట్స్‌తో గడిచిపోతోంది.

ఒకరోజు హఠాత్తుగా శాలిని దగ్గర నుండి ఫోన్ వచ్చింది. "ఫ్లయిట్ ఎక్కాను.. రేపు సాయంత్రం నీ దగ్గర వుంటాను" అని. సంజూకి ఫోన్ చెయ్యడానికి ప్రయత్నించాను. అది అతని ఆన్సరింగ్ మిషన్‌కి వెళ్ళిపోతోంది. అతని కంఠస్వరం వినడానికి నా మనసు తపించిపోతోంది.

మొదటిసారి బాగా ఏడ్చాను! జీవితం మీద విరక్తి వచ్చింది! ప్రేమ అనేది వరం కాదు శాపం ఆడదానికి అని తెలిసొచ్చింది.

అతను ఇంక నాతో మాట్లాడడా? నా మీద ఇంట్రెస్ట్ పోయిందా? బహుశా శాలూతో ఇదంతా జోక్‌గా చెప్పి నవ్వుకుంటున్నాడా. లేదా... ఇంకో అమ్మాయితో ఇలాగే... ఇంక ఆలోచించలేక పోయాను. నా ప్రేమానుభవం నాకు నిద్రలేని రాత్రులనీ, రుచి తెలీని బ్రతుకునీ ఇచ్చింది!

అప్పటిదాకా ఇష్టమైన సినిమాలూ, పాటలూ, స్నేహితులూ, తిండీ అన్నీ బోర్‌గా అనిపించాయి. అతని రూపం... అతని స్వరం... ఒంటరిగా కూర్చుని అతని జ్ఞాపకాలు నెమరు వేసుకోవడం. నలుగురిలో ఉన్నప్పుడు నాకు చేరువగా అతన్ని ఊహించుకోవడం... ఇవే దినచర్యగా మారాయి!

అతను మెచ్చుకున్న డ్రెస్... అతను ముట్టుకున్న వస్తువులు.. అతని స్పర్శ సోకిన శరీరం... ఇవే సత్యం అనిపిస్తున్నాయి.

వెళ్ళాక చేరానని మెయిల్ పెట్టాడు. అంతే! ఆ తర్వాత ఏ కబురూ లేదు. ఇప్పుడు హఠాత్తుగా శాలినీ రాక! నాకు ఎందుకో శాలూ వస్తోందని ఆనందంగా అనిపించలేదు. భయంగా అనిపించింది!

(ఇంకా వుంది)



# ఎందుకీ సందె గాలి?



**-బలభద్రపాత్రుని రమణి**

8

**శాలూ ఏమీ మారలేదు! గడగడా మాట్లాడ్తూనే ఉంది. రాత్రి డిన్నర్‌కి బయటికి వెళ్ళాం. 'కదక్ రోటీ' అని ఆర్డరిచ్చింది. తర్వాత "మందారా ఏమయిందే? నీ మొహంలో నవ్వులేదు... ఎంతో మారిపోయినట్టున్నావు? ఎనీథింగ్ రాంగ్?" అని అడిగింది.**

**నేను తల అడ్డంగా ఊపి "ఎవ్రిథింగ్ రైట్" అన్నాను.**

శాలిని టేబుల్ మీదున్న ఫోర్క్‌తో ఆడ్తూ "డాడీ రమ్మన్నారు. ఆస్తి పంపకాలట... బహుశా హీఈజ్ బికమింగ్ ఏ ఫాదర్ ఎగైన్!" అంది.

"ఓ!" అన్నాను. మళ్ళీ ఈ వయసులో అంకుల్ ఫాదర్ అవడం, శాలినికి ఈ వయసులో ఓ చిన్న తమ్ముడో చెల్లెలో పుట్టబోవడాన్ని ఎలా రిసీవ్ చేసుకోవాలో అర్థం కాలేదు!

"నాకేమైనా అయితే ప్రాపర్టీ విషయంలో నీకు ప్రాబ్లం రాకూడదని విల్లు రాస్తున్నాను అన్నారు" అంది.

"వైజ్ డెసిషన్" అన్నాను.

"మందారా... నాకీ ఒంటరి జీవితం చాలా బోర్ కొట్టోంది" అంది.

ఏం చెప్తుందో నాకు తెలుసు! ఉద్విగ్నంగా ఎదురు చూశాను.

"నేను పెళ్ళి చేసుకోవాలనుకుంటున్నాను" నేను ఆ మాటకి 'కంగ్రాట్స్' అందామనుకునే లోపే, వెయిట్రెస్ వచ్చి ఫుడ్ సర్వ్ చెయ్యడం మొదలెట్టింది.

ఆమె వెళ్ళేవరకూ ఆగాం.. ఆమె వెళ్ళగానే శాలూ నా చేతిని పట్టుకుని "నువ్వే ఈ హెల్ప్ చేసి పెట్టాలి... సంజూతో మా పెళ్ళి విషయం మాట్లాడాలి.. ప్లీజ్" అంది.

నేను నిరుత్తరురాలినయ్యాను!

"నువ్వు తప్ప నాకు ఈ ప్రపంచంలో ఇంత ఆప్తులు ఎవరూ లేరు!" అంది.

ఐస్‌క్రీమ్ చేదుగా ఎలా అనిపిస్తుందో నాకు ఆ వేళ అర్థమయింది!

•••

"వివరామెరుగని వియ్యపురాలుకి విడిదిని చూపితిమీ... వివరామెరుగని వియ్యపురాలూ విడిదిన ఉండదుగా...

బనరసు చీరా నక్కీ రవికా... విడిదికి పంపితిమీ... ఇవన్నీ మేము ఎరగనే లేదని వియ్యపురాల నేనూ..." అని బూజంబంతిలో వియ్యపురాలిని ఆట పట్టిస్తూ పిన్నులు పాట పాడ్తున్నారు.

వియ్యపురాలుకి అప్పడాల పిండితో తేళ్ళూ, పాములూ చేసి వేయించి "అమ్మో... తేళ్ళూ పాములూ తినే వియ్యపురాలిని మేం చూడలేదమ్మా" అని బుగ్గలు నొక్కుకున్నారు.

ఆవిడా తక్కువ తినలేదు.

"విందు చేసిరమ్మా... వియ్యాలావారూ... విందు మాట చెప్తే... కళ్ళే తిరిగెనమ్మా..

పప్పు ఉడకలేదూ... కూరా తరగలేదు.. అప్పడాల్ వడియాల్ అసలే కానరావూ..." అని పాడింది.

తరువాత లక్ష్మి పిన్నికి రకరకాల రంగుల బట్టలు కలిపి కుట్టిన కుచ్చుల జాకెట్టు వేసి, తల మీద టోపీపెట్టి ఫోటోలు తీయించారు!

ఇవన్నీ తెలుగువాళ్ళ పెళ్ళిళ్ళలో ముచ్చట్లు, ఒకరి మనసుకి ఒకరిని దగ్గర చేసే స్నేహశీలమైన ముచ్చట్లు! అంతేకానీ వియ్యాలవారు అంటే ఒకరికి ఒకరు ప్రతిపక్షం వాళ్ళు అని మొహాలు మాడ్చుకుంటే, ఏ సరదా ఉండదు.

తాతయ్య తెల్లటి లాల్చీ వేసుకుని, కొత్త పంచె కట్టుకుని, చేతికర్రతో ఓపిక తెచ్చుకుని అటూ ఇటూ తిరుగుతున్నారు.

పళ్ళెంలో బొబ్బట్లు పట్టుకుని, అటుగా వెళ్తున్న నన్ను దగ్గరగా పిలిచి, తల నిమిరి "నీ పెళ్ళిలో కూడా బూరె ముక్కతిని పోవాలనుందే" అన్నారు.

"నువ్వు పోతా అంటే పోనిస్తానా?" అని నేను నవ్వి వెళ్ళిపోయాను.

"ఈ అమ్మాయి సౌమ్యకి అక్కటకదా... ఇంకా పెళ్ళి కాలేదా?" నా వెనకాల ఎవరో మాట్లాడుకోవటం వినిపించింది. నేను అటూఇటూ తిరుగుతుంటే 'పెళ్ళి కాకుండా ఎలా సిగ్గులేకుండా తిరుగుతోందో అన్నట్లు అంతా నా వైపే చూస్తున్నారనిపిస్తోంది.

శాలూ వచ్చి "సంజూతో మా పెళ్ళి విషయం నువ్వే మాట్లాడి పెట్టాలి" అనగానే, గిరగిరా తిప్పుతున్న జెయింట్‌వీల్ నన్ను కింద పడేసినట్టు అయింది.

మనసంతా చేదుబారింది.

"ఐస్‌క్రీమ్ త్వరగా తిను... కరిగిపోతుంది. తర్వాత మజా ఉండదు" అంది శాలిని.

నేను అడగకూడని ప్రశ్న ఒకటి నా మనసులోంచి తన్నుకొచ్చేసింది "నువ్వూ, సంజూ... ఫిజికల్‌గా ఒకటయ్యారా?"

శాలిని తలెత్తి ఆశ్చర్యంగా నా వైపు చూసింది. "వాట్?" అంది.

ఆ క్షణం నా గుండెలు గుబగుబలాడాయి. "సరిగ్గానే విన్నావు.." అన్నాను ధైర్యం కూడగట్టుకుని.

ఆమె ఎత్తిన కనుబొమలు మామూలుగా అయ్యాయి. ఏం చెప్తుందోనని అడిగేశాక మళ్ళీ నా గుండెలు గుబగుబలాడ్డం మొదలయ్యాయి!

శాలిని పెదవులు విశాలమై, పల్చని నవ్వు పరుచుకుంది. కాసేపట్లో ఆ నవ్వు ఎక్కువై, పడి పడి నవ్వడం మొదలెట్టింది.

రెస్టారెంట్‌లో అందరూ మా వంకే చూస్తున్నారు... నాలో భయం ఎక్కువ కాసాగింది. 'ఒకవేళ... ఎంతపిచ్చిదానివే... ఏమీ లేకుండా ఇంత

## జరిగిన కథ

పెళ్ళికాని అందమైన సాఫ్ట్‌వేర్ ఇంజనీరు మందారమాల. యూఎస్‌లో స్నేహితురాలు శాలిని ఇంటికి వెళ్ళినప్పుడు అక్కడ సంజయ్ మందారమాల హృదయాన్ని ఆకట్టుకుంటాడు. మందార ఇండియా వచ్చేశాక ఫోన్ చేసి సహాయం చెయ్యమని అడుగుతాడు. మందార వెంటనే తూర్పుగోదావరిజిల్లాలో సంజయ్ సొంతూరు వెళ్ళి అతడి తల్లి త్రిపురేశ్వరి సంప్రదాయపద్ధతులు, వారి ఉన్నతాశయాలను అర్థంచేసుకుంటుంది. సంజయ్ ఫోన్‌లో రొమాంటిక్‌గా మాట్లాడటం, తర్వాత అతడు ముంబయ్‌లో మందార ఫ్లాట్‌కి వెళ్ళడం, వాళ్ళిద్దరూ మున్నార్ వెళ్లడం, ఒక్కటైపోవడం మందార జీవితంలో అంతా కలలోలా జరిగిపోతుంది. యూఎస్ తిరిగి వెళ్ళినప్పటి నుండీ ఇక మందారతో మాటలు కట్ చేస్తాడు సంజయ్. అందరిలాంటి వాడేనా ఇతడు కూడా? అని విరక్తి చెందుతుంది మందార. ఆడదానికి ప్రేమ ఒక శాపం అని ఏడుస్తుంది. ఇంతలో యూఎస్ నుండి శాలూ తన దగ్గరకు వస్తున్నట్టు మందారకు కబురందుతుంది. కానీ మందారకు సంతోషం కలగలేదు. ఎందుకో భయం వేస్తోంది. **ఆ తర్వాత....**

కాలంగా ఒకే ఇంట్లో ఉన్నాం అనుకుంటున్నావా?' అంటుందేమో!

'అవును... మా మధ్య శారీరక సంబంధం ఉంది' అంటే, నా పరిస్థితి ఏమిటి?

అసలు ఈ ప్రశ్న నేను వెయ్యకపోతే ఎంత బావుండేది! మనశ్శాంతిగా ఉండేదానిని కదా!

ఇలాగే నేను నా మనశ్శాంతిని పోగొట్టుకుంటుంటాను!

"శాలూ... ఏవిటా నవ్వు?" మందలింపుగా అని ఆమె భుజం పట్టి ఆపాను.

"సంజూని చూస్తే నీకేం అనిపించిందే? ఒంటరిగా ఆడపిల్ల దొరికితే... ఊరుకుంటాడని పించిందా? ఊరికే ఉండడు అనిపించిందా?" అంది నా కళ్ళలోకి చూసి.

భగవంతుడా! నేనేం సమాధానం చెప్పాలి? "నాకేం తెలుసూ?" అన్నాను.

"నువ్వు అతనితో నా ఫ్లాట్‌లో ఉన్నావుగా?" తెలివిగా అంది.

దీనికి నేనేం జవాబు చెప్పాలి? చిన్నప్పటి నుంచీ ఒక్కరోజు కూడా అబద్ధం చెప్పలేదు.

ఒక రోజు అది ఇంటర్‌మీడియెట్‌లో క్లాస్ బంక్ కొట్టి పవన్ కళ్యాణ్ సినిమాకి వెళ్ళింది. మర్నాడు రికార్డ్ సబ్‌మిషన్, బోటనీ మేడంతో 'స్టమక్‌ఏక్ మేమ్' అని కడుపు పట్టుకుని వంకర్లు పోతూ అబద్ధం చెప్పింది.

మేడం ఎర్రగా చూసి 'సినిమాకి వెళ్ళావు కదూ! నిన్న నా క్లాస్ బంక్ చేసి' అంది.

'సారీ మామ్' అని క్షమార్పణలు చెప్పేసింది కానీ శాలూ ఆ రోజు లంచ్ చెయ్యలేదు.

'ఎవరు చెప్పారో ఆవిడకి నిజం... చెప్తా వాళ్ళ సంగతి' అని బుసలు కొట్టింది.

ఈవెనింగ్ ఇంటికొచ్చేటప్పుడు నేను బస్ స్టాప్‌లో 'శాలూ... సారీ... నేనే మేడంకి నిజం చెప్పేశానే' అన్నాను.

అది నా వైపు నమ్మలేనట్లు చూసి, గిరుక్కున మొహం తిప్పుకుని ఆటో ఎక్కి ఇంటికెళ్ళిపోయింది. మర్నాడు ప్రొద్దుటే నేను వాళ్ళ ఇంటికి వెళ్ళినా మాట్లాడలేదు. గబగబా ఒక్కత్తే వెళ్తున్నట్లు కాలేజ్‌కి వెళ్ళిపోయింది. నేను పక్కనే నడుస్తున్నా, నా వైపైనా చూడలేదు! అలా మూడు రోజులు అది పగ సాధించాకా, నేను ఏడుస్తూ లంచ్ తినకుండా 'సారీ అన్నానుగా.. అలా మేడంకి అబద్ధాలు చెప్పడం నాకు నచ్చలేదు.... ఇంకెప్పుడూ చెయ్యకు... నువ్వు మాట్లాడకపోతే, నేను కాలేజీకే రాను. చదువు మానేస్తా... పెళ్ళి చేసుకుని పిల్లల్ని కంటా, కనీసం ఆరుగుర్ని కంటా... అందరి పేర్లూ శాలినీ అనే పెట్టి తిడ్తుంటా!' అని ఏడుస్తూ ఏవేవో భీషణ ప్రతిజ్ఞలు చేస్తుంటే... ఫక్కున నవ్వేసి, నన్ను కౌగలించుకుంది. అదీ దానికోపం...

ఇప్పుడు దాని దగ్గర నిజం చెప్తే... అమ్మో! నన్ను ఇక్కడే గొంతు పిసికి చంపేస్తుందేమో!

'ఏవే స్నేహితురాలని నా గదిలో ఉండమంటే.... నా టవల్... నా సబ్బు... నా పక్కతో బాటు నా ప్రియుడ్ని కూడా...' అని చెంపలు వాయిస్తుందేమో అందరి ముందూ! నిజంగా భయం వేస్తోంది.

నేను వేసిన ప్రశ్నకి అది తిరిగి రామబాణం లాంటి ఇంకో ప్రశ్న సంధించింది!

నిజం చెప్తే అది ఏవైనా అఘాయిత్యం చేసుకుంటుందేమో!

చెప్పకపోతే... నా సర్వస్వం తనదే అంటుందేమో!

వెనుక గొయ్యి ముందు నుయ్యి! ఇదీ నా పరిస్థితి.

"నా సంగతి వేరు.. మీ ఇద్దరూ క్లోజ్ కదా... పెళ్ళి కూడా చేసుకుందాం అనుకుంటున్నారూ.." అని లోపాయికారీగా ఆపేసాను.

శాలిని టేబుల్ మీదున్న నైఫ్‌ని గుండ్రంగా తిప్పుతూ ఆలోచిస్తోంది. దాని చేతిలో కత్తి సింబాలిక్‌గా బాలేదు!

'నీ అపార్ట్‌మెంట్‌లో మా ఇద్దరి మధ్యా ఏం జరగలేదు కానీ... మున్నార్‌లో...' అని నిజం చెప్పేస్తే.

ఆ కత్తి నా గుండెల్లో దిగేదేమో "హాయ్ మందారా..." అంటూ నీతూ కంఠం వినిపించింది. నేను రక్షింపబడ్డాను. ఇద్దరికీ ఒకళ్ళకి ఒకళ్ళని పరిచయం చేసి, నీతూకి కూడా ఐస్‌క్రీమ్ తెప్పించాను. వాళ్ళిద్దరూ మాట్లాడుకుంటుంటే... రాత్రి దీన్ని ఎలా తప్పించుకోవాలీ? అని ఆలోచించాను.

నా చేతిలో ఫోన్ ఆగకుండా మోగుతోంది!

అబ్బా! ఇటు మగపెళ్ళి వారింకా వెళ్ళలేదు. ఈ ధను



**ఆ రాత్రి మున్నార్‌లో... షల్ వీ? వద్దా? కావాలా? నీ ఇష్టం అని మందారను అడిగాడు సంజయ్. ఎదురుగా నీలి బెడ్‌లైట్‌లో జాబిలి ముఖంలాంటి తెల్లటి పడక. ఎదురుగా చేతులు జాచి అతడు! ఆమె కనురెప్పలు మత్తుగా సోలి పోయాయి. ఆమె పైట, చీరకుచ్చిళ్ళు పరాజితులై ఓ మూలకు చేరాయి!**

ష్‌గాడి గోలొకటీ... ఆగకుండా మోగుతోంది నా చేతిలో సెల్.

ఓపక్క సౌమ్యని అప్పగింతలకి సిద్ధం చేస్తు న్నారు. ఎందుకైనా మంచిదని, రాధ పిన్నీ అమ్మా, విజయత్తా కళ్ళు తుడుచుకుంటూ, ఏడిచే మూడ్‌లోకొస్తున్నారు.

ఈలోగా ఈ ధనుష్‌గాడి ఫోన్... ఏడిసినట్టుంది!

రమ్య కోసం వెతికాను. ఎక్కడో ఎవరితోటో విరగబడి నవ్వుతోంది. దానికి చీకూ చింతా లేన ట్టుంది. మధ్యలో నేను నలిగిపోయి, మధ్యన పడి చచ్చిపోతున్నాను.

ఫోన్‌తీసి "హలో" అన్నాను.

"మీరు మాటమీద నిలబడ్తారనీ, రమ్య చేత మాట్లాడిస్తారనీ ఇంతసేపు ఓపికపట్టాను... కానీ మీరూ పెద్దవాళ్ళలాగే దగా చేస్తున్నారు!" అని ఏదేదో అంటున్నాడు.

"ఇంకా పెళ్ళివారు వెళ్ళలేదు. రమ్యతో సావ కాశంగా మాట్లాడే వ్యవధి లేదు. ధనుష్ చదువు కున్నవాడివి.. కొంచెం ఓపికపట్టు" అన్నాను.

"ఓపిక పట్టాలా? ఎంతకాలం? రమ్య ఆ వినయ్ గాడిని పెళ్ళి చేసుకునే దాకా ఓపిక పట్టాలా?" అరిచాడు.

నాకూ తిక్కరేగి "అసలు నీ మీద ఇష్టం లేని పిల్లని పెళ్ళి చేసుకుని నువ్వేం సుఖపడ్తావు? వదిలెయ్.... దానిష్టం వచ్చినట్టు దాన్ని చేసు కోనీ... నీకూ నీకు తగ్గ పిల్ల వస్తుంది!" అన్నాను.

"నా టైం, డబ్బూ, ఎనర్జీ అన్నీ వేస్ట్ చేసిన దాన్ని వది లేస్తా అనుకున్నావా? అది లైఫ్‌లాంగ్ ఏడిచేటట్టు చేస్తా... దాని మొహం మీద యాసిడ్ పోస్తా.." అని కోపంగా అరుస్తున్నాడు.

నేను నా స్మార్ట్ ఫోన్‌లో రికార్డ్ నొక్కేసా! వీడి ప్రతాపం ఇంక విమెన్ ప్రొటెక్షన్ సెల్‌లో చూపించాల్సిన తరుణం వచ్చే సింది! వీడినింక ఏ దేవుడూ కాపాడలేడు... అని మనసులో గట్టిగా అనుకున్నా.

కానీ ఇందులో రమ్య తప్పేం లేదా?

రమ్య అతన్ని నమ్మించి, వెనక తిప్పుకుని వదిలేస్తే ఒకటీ.. రేపు వినయ్ రమ్యని తిప్పుకుని వదిలేస్తే ఒకటీనా? అసలు ఏది తప్పు? ప్రేమలో పడ్డాం అనుకోవడమా? కొద్ది కాలం తరువాత పడలేదని తెలిసి లేచి ఇంకోళ్ళని చూసుకోవ డమా? ఆ బాధలోనే ఉండిపోవడమా? బాధ పెట్టిన వాళ్ళ మీద పగ పెంచుకోడమా? ఇంకోళ్ళని చూసుకోకుండా జన్మంతా వృధా చేసుకుని ఏడుస్తూ తిరగడంతో గడపడమా? ఇదంతా తేలిగ్గా తీసుకోవాలి... జీవితం విలువైనదని, ఇంకొకరి మీద ఆ ప్రేమని చూపించడమా?

అసలు ఈ ప్రేమ కాన్సెప్ట్‌లో ఏది ఒప్పు? ఏది తప్పు?



నా పరిస్థితి ఏవిటి?

●●●

బెడ్‌లైట్ మంద్రంగా వెలుగుతోంది.

శాలిని నా పీకమీద తన చెయ్యి వేసింది! 'కెవ్వ్'మని అరుస్తూ లేచి కూర్చున్నాను. మెడ తడుముకున్నాను. నొప్పిగా ఉంది. భయంగా చూశాను.

శాలిని నిద్రలో ఉంది. ఏదో కలవరిస్తోంది. బహుశా 'సంజూ' అంటోందేమో! లేచి నెమ్మదిగా, మంచినీళ్ళు తాగి దాని వైపు చూశాను.

అమాయకంగా, నిశ్చింత అంతా దాని సొత్తే అన్నట్టు నిద్రపోతోంది.

ఆ రాత్రి దాని ఆప్త స్నేహితురాలు ఏం చేసిందో చెప్తే, దాని రియాక్షన్ ఎలా ఉంటుందో... కొద్దిగా ఊహించగలను.

శాలిని చిన్నగా నవ్వుతోంది.

ఆ నవ్వు నాలో గిల్ట్‌ని పెంచింది!

ఆ రాత్రి... మున్నార్‌లో...

'షల్ వీ?.... వద్దా? కావాలా? నీ ఇష్టం' అన్నాడు సంజయ్.

రివ్వున చలిగాలి కొడ్తోంది. గదిలో సన్న జాజుల పరిమళం గల రూమ్ ఫ్రెష్‌నర్. నీలి కాంతులు పరుస్తున్న బెడ్‌లైట్. వెన్నెల చిన్న బోయేట్టూ, జాబిలి మొహం చాటేట్టూ ఉన్న తెల్లని పడక!

ఎదురుగా చేతులు చాచి అతను...

ఆ చేతుల్లో వాలిపోవాలని మనసు తహ తహలాడ్తున్నా, బిడియం అడ్డుపడి ఆపుతుంటే తమాయించుకోలేని తమకంతో తనువు!

కనులు మత్తుగా సోలిపోతుంటే బరువైన కనురెప్పలు ఎత్తడానికి నా శక్తి చాలడం లేదు! భుజం మీద అతని చేతిస్పర్శ... ఆ తరువాత ఏమైందో తెలీని పులకింత... పెదవుల మీద నునుపైన రాపిడి... ఆ పైన సన్నని మంట! ఆ నొప్పికి అరవిరిసిన పెదవుల మధ్యన సందడి చేసే అతని నాలుక! ఎన్నో కథలూ కవితలూ రాస్తూ యాగీ చేసే పెదవులు..

రొమ్ము మీద నుంచి పొట్టమీదకి, పర్వతం మీద నుంచి కిందకి జారే నది వలె పడే ఆ పైట... ఎంతో హొయలు పోతూ చిందులు తొక్కే చీరకుచ్చిళ్ళూ, పరాజితులై, తల వాల్చి, ముడుచు కుని ఓ మూల చేరాయి. ఏదో అగ్ని లోలోపలే రాజుకుంది. అదేనేమో కోర్కె అంటే... నిగ్రహం గురించి ఎన్నో విన్నాను. ఇలాంటి ప్రేమ పొందిన రాత్రి... ఒంటరిగా కోర్కెల సెగళ్ళు రగిల్చేవాడితో నిగ్రహంగా ఉన్న వాళ్ళని చూడాలనిపించింది! సాధ్యమా?

ఈ రాత్రి ఇంత మాధుర్యం ఎలా సంత

రించుకుంది? రోజూ వినే గాలి పాట ఇంత మనోహరంగా ఎందుకు మారింది? తెలిసినా నా తనువే ఇంత సౌందర్యంగా ఎందుకు మెరుస్తోందో?

మధురమైన స్వరం పలకడం వీణలోని గొప్పతనమా? వీణ మీటే వాడి పనితనమా? రాగాలు పలికే ఈ తనువు నిగ్రహంతో విరాగాలు పలికితే ఏవిటి లాభం?

ప్రేమంటే... శారీరకమా? వేరే రకమా? ఏవిటి? ఆ ప్రశ్నలన్నీ అతని చేతివేళ్ళూ, గరకు మీసం, చురుకైన నాలికా పరిశోధిస్తున్నాయి. నగ్నమైన వీపు పరుపుమీద ఇంకోవైపు తగలడం కూడా సహించలేక, ఆ ఇంకో వైపు కూడా అతనే అవడానికి ప్రయత్నిస్తూ... నా అస్థిత్వాన్ని కొన్ని ఘడియలు కోల్పోయేట్టు, ఏవో స్వప్నలోకాల్లో సంచరింపచేస్తూ... మొదటిసారి స్త్రీ పురుష సంబంధం మీద ఎంతో గౌరవం కలిగింది!

ఆ రాత్రి పరిపూర్ణంగా సిద్ధత్వం సంతరించుకుంది... 'తప్పని' ఒక లిప్తకాలం కూడా అనిపించని 'సిద్ధత్వం'!

•••

శాలిని ఏడుస్తోంది!

ఆ సన్నని స్వరానికి నాకు మెలుకువ వచ్చింది. గాభరాగా లేచి "ఏమైందే? నిద్రలో కల వచ్చిందా?" అన్నాను. శాలిని అమాంతం నన్ను చుట్టేసి ఇంకా ఏడుపు పెంచింది.

"ఏమైంది? చెప్పేదు?" అన్నాను.

"సంజూ నన్ను కాదని వేరే అమ్మాయితో వెళ్ళిపోతున్నట్లు కలొచ్చిందే... ఉక్రోషం పట్టలేక వాడిమీదకి హేండ్ స్టిక్ విసిరేశాను... దాని చివర సింహతలాటం ఇత్తడిది ఉంది! నెమరకణతకి తగిలినట్లుంది... బొటబొట రక్తం కారుతోంది." అని ఏడ్చింది.

"ఆ అమ్మాయి ఎలా వుంది?" అదిరే గుండెలతో అడిగాను.

ఇంజనీరింగ్‌లో మాస్టర్స్ చేసిన ఇద్దరు మైనారిటీ తీరిన అమ్మాయిలు ఇంత పూలిష్‌గా కలని గురించి డిస్కస్ చేస్తారని ఎవరైనా ఊహిస్తారా? అదీ పెద్ద పోస్టులలో ఉద్యోగాలు చేస్తున్న వాళ్ళు!

"ఆ అమ్మాయి సన్నగా... నీకన్నా కొంచెం పొడవుగా..." అని నా వైపు ఎగాదిగా చూసింది.




**రహస్యం**



***టీచర్:*** *సృష్టిలో అన్నిటికన్నా వేగంగా ప్రయాణించేది ఏది?*

***టింకు:*** *మా అమ్మకి మా నాన్న చెప్పే రహస్యం టీచర్!*

గుండెలు అదరడం నా నైటీలోంచి కూడా స్పష్టంగా కనిపించేటట్లున్నాయి!

శాలిని చప్పున తల అడ్డంగా తిప్పి, "ఏమోనే ఈ కలల్లో మొహాలూ, రంగులూ క్లియర్‌గా కనిపించవు! అయినా నన్ను కాదని దానితో పోతుంటే, అది ఎలా ఉంటే మనకెందుకూ? ఎలా ఉన్నా నా శత్రువే!" అంది.

'శత్రువు' ఆ మాట గుండెల్లో తూటాలా దిగింది. చిన్నప్పటి నుండీ నేను తింటే కానీ అది అన్నం తినను అనేది. నేను గోరింటాకు పెట్టుకోను అంటే అదీ మానేసేది. దానికి కొత్త బట్టలు కొంటే, నాకూ కొనేదాకా వాళ్ళ అమ్మ దగ్గర మారాం చేసేది! నా ప్రాణంలో ప్రాణం, సహచరి... ప్రియసఖి! ఇది నాకు శత్రువా? అయ్యో... నా బుద్ధి ఇలా తగలడిందేం? నా రాత ఇలా కాలిపోయిందేం? అని మనసులో చాలా బాధపడ్డాను.

"నీ ఒళ్ళో పడుకోనా?" అడిగింది.

దాని వైపు జాలిగా చూసాను.

అది నా ఒళ్ళో పడుకుంది. వాళ్ళమ్మ పోయినప్పుడు కూడా ఇలాగే ఆ రాత్రి నా ఒళ్ళో పడుకుంది. "నీ దగ్గర ఉంటే నాకు శాంతిగా భద్రతగా ఉంటుందే" అనేది.

దాని అభద్రతకి నేనే కారణం అని చెప్తే ఏం అంటుందో?

అది ఇంకా ఏడుస్తున్నట్లుంది! కన్నీళ్ళు నా ఒళ్ళోకి వెచ్చగా జారిపడ్డాయి.

"కల వస్తే ఏడుస్తారా ఎక్కడైనా?" అన్నాను.

"పగటి కలలు నిజం అవుతాయటే" అంది భయంగా.

అవునేమో... కానీ ఇది నా పక్కన పడుకుని ఉండగా ఈ కల రావడం ఏమిటీ?

శాలిని నా చుట్టూ వేసిన చెయ్యి నాకు పాములా కనిపించింది! నిజం తెలిస్తే ఇది కాటేస్తుందేమో!

కాఫీ కలిపి శాలూకి అందించి నేను ఆఫీస్‌కి రెడీ అవుతున్నాను. అమ్మ ఫోన్ వచ్చింది. నేను గెడ్డం కింద ఫోన్ పెట్టుకుని మాట్లాడ్తూ, స్టౌ మీదున్న ఉప్మా కలుపుతున్నాను.

అమ్మ మళ్ళీ పాత పాటే... "గుండు వారి మాలతికి అసలు పెళ్ళే కాదనుకున్నాం... గ్రహణం మొర్రి, దానికీ పెళ్ళి అయిపోయింది.. నీకన్నా పెద్దది సంగీతం టీచర్ ఆడబిడ్డ మాణిక్యాంబ, తనకీ పెళ్ళి కుదిరిందిట... నీకన్నా చిన్నది నామాలు మాస్టారి ఆఖరి కూతురు.."

"అమ్మా... ఆపు! ప్రపంచంలో అందరికీ పెళ్ళిళ్ళు అయిపోనీ... ఈ భరతఖండంలో, జంబు ద్వీపంలో నేనే పెళ్ళి కాని ఆఖరి అమ్మాయిగా మిగిలిపోనీ... నాకేమీ పర్వాలేదు.. ఈ మేట్రిమోనియల్ అడ్వర్‌టైజింగ్ మానేసెయ్యి. ఇంకేదైనా మాట్లాడు" అంటుండగా శాలూ వచ్చి "అమ్మా... నేను మాట్లాడ్తానే" అంది.

ఇది నేను ఊహించలేదు. "ఇదిగో శాలిని వచ్చింది. నీతో మాట్లాడ్తుందట.." అని ఫోన్ శాలూకి ఇచ్చాను.

"ఆంటీ... ఎలా ఉన్నారు? అవును... బావున్నాను.. ఏంటీ... పెళ్ళిచేసుకోను అంటోందా? చూసే అమ్మా నాన్నలుంటే దానికి విలువ తెలీడం లేదు ఆంటీ.. మా నాన్నని చూశారుగా... ఈ వయసులో ఆయన పెళ్ళి కొడుకయి, కొత్త సంసారం మొదలుపెట్టాడు. బహుశా నాకో చిట్టి తమ్ముడ్ని కూడా ఇవ్వబోతున్నారు అనుకుంట... నేనూ చూసుకుంటున్నాను ఆంటీ... అబ్బాయా? అబ్బాయి మందారకి కూడా తెలుసు. మీరే అడగండి ఎలా ఉంటాడో!... ఏమో నా పెళ్ళి దాని చేతిలో వుంది... అదే నాకు పెద్ద దిక్కు..."

వింటున్న నా గుండెల్లో ఒక్కొక్కమాటా శరాఘాతమై తగుల్తోంది!.... "ఇటివ్వే!" అని ఫోన్ లాక్కుని "అమ్మా.. ఆఫీస్‌కి టైం అవుతోంది... తర్వాత మాట్లాడ్తా" అని పెట్టేసా.

"అమ్మ సంబంధాలు చూస్తుంటే మాయ రోగమా చేసుకోడానికీ? నాకు అమ్మ లేదు. నాన్న పట్టించుకోడు... కనీసం స్నేహితురాలు నేనున్నా కదే... నీకేం పర్వాలేదు అనదు! చూడు..." శాలిని కోపంగా మొహం పెట్టి అంటోంది.

అసలు దీనికి నిజం చెప్పేస్తేనో అన్న ఆలోచన ఒక్క నిమిషం వచ్చింది. కానీ ఆ ఆలోచన మానుకున్నాను. దాని మొహంలో దుఃఖం, మనసులో అలజడికీ నేను కారణభూతం అవలేను. త్వరగా ఆఫీస్‌కి వెళ్ళి, శాలిని లేని చోట నుంచి సంజయ్‌కి ఫోన్ చెయ్యాలి. అతన్నే ఈ సమస్య డీల్ చెయ్యమని అడగాలి. అని త్వరత్వరగా పని పూర్తిచేసుకుని "శాలూ... నేను



ఆఫీస్‌కి వెళ్ళొస్తాను" అన్నాను.

"నేనో?" అడిగింది.

"త్వరగా వచ్చేస్తా... ఈలోగా ఏమైనా పను లుంటే చేసుకో.." అన్నాను. వెళ్ళు... కానీ సాయంత్రం డాడీ దగ్గరకి నాతో బాటే నువ్వూ రావాలి" అంది.

"ముంబై వస్తున్నారా అంకుల్?" ఆశ్చర్యంగా అడిగాను.

"అవును... వాళ్ళింటికి. హైదరాబాద్ నేను రానన్నాను" అంది.

"సరే" అని మొబైల్, ఐపేడ్ తీసుకుని పరి గెడ్తుంటే "కీస్" అని అందించింది.

బయటపడ్డాక ఒక్కసారిగా 'ఫ్రీజ్ అయిన నాలో చలనం వచ్చినట్లుగా, గాలి అందుతున్న ట్లుగా, హాయిగా అనిపించింది! ఒకప్పుడు శాలి నితో కలిసి గడపడం ఎంత మధురంగా ఉండేదీ? రాత్రి పొద్దుపోయే దాకా ఒకరింటి గేట్లలో ఒకరం మాట్లాడ్తూ, విడవలేక వేలాడేవాళ్ళం! "వెళ్తానే" అనగానే "నేనొచ్చి దింపుతానే" అని వాళ్ళింటి దాకా నేను వెళ్తే, "నేనొచ్చి దింపుతానే" అని మళ్ళీ అదొచ్చేది మా ఇంటిదాకా.

"ఇలా తెల్లారిపోతుంది.... ఇంక చాలు దింపడం, అన్నయ్యని పంపించు" అని వాళ్ళమ్మో, మా అమ్మో అరిచేదాకా ఈ దింపడం ప్రహసనం ఇలా సాగేది!

అదెప్పుడైనా ఊరికెళ్తే... గంటలు లెక్కపెట్టే దాన్ని. అది వేరే కాలేజీకి వెళ్ళిపోయాకా, ఆది వారాల కోసం తెగ ఎదురుచూసే వాళ్ళం! ఇప్పుడే మయిపోయింది ఆ స్నేహం?

'సంజూ!' హూ.... అతని వల్ల మా స్నేహం పాడయిపోయింది. పోనీ సంజూని శాలూకోసం త్యాగం చేసేస్తేనో!

"నల్లవాడే... అమ్మమ్మా అల్లరి పిల్లవాడే..
చిన్నవాడే అమ్మమ్మా రాధకే దక్కినాడే...
కాదమ్మా కాదూ రుక్మిణికే దక్కుతాడు" అంటూ చిన్నతనంలో టీవీలో ఆ సినిమా చూసి "ఎంత ఫూలిష్‌గా వుందీ... అసలు ఆ హీరో మనోభావాలు తెలుసుకోకుండా వీళ్ళు ఓ ఓణీనో, జడ బిళ్ళో మార్చుకున్నట్లు అతన్ని తన స్నేహితు రాలికి ఇచ్చెయ్యడం... అతను నిస్సహాయంగా చూడడం.. అని తెగ నవ్వుకున్నాం నేనూ శాలూ!

ఈ పరిస్థితి మా జీవితంలోనే వస్తుందని కలలో కూడా అనుకోలేదు!

నీతూ అడిగింది. "మందారా ఎందుకంత టెన్షన్‌గా ఉన్నారూ?" అని. నీతూ ఓ రకంగా దీని కంతటికీ కారణం. టెన్షన్ రిలీఫ్‌కి అంటూ మున్నార్ పంపించింది. తగుదునమ్మా అంటూ నా సామాన్లతో బాటుగా ఇతగాడూ తయా రయ్యాడు... ఏదో కార్లో ఓ పక్క ఉంటాడ్లే అను కున్నా కానీ, ఇలా జీవితంలో మొత్తం భాగం ఆక్రమిస్తాడని అనుకోలేదు!

"నిన్న ఒక సినిమా చూసా యూ ట్యూబ్‌లో.. భలే ఉంది" అంటూ నీతూ కబుర్లు ప్రారం భించింది. తను పెట్టిన పుచ్చపండు ముక్కలు తింటూ వింటున్నా.

"ఓ అమ్మాయి అనుకోకుండా ఓ అబ్బాయితో ఓ రాత్రి శీలం కోల్పోతుంది.... కానీ ఆమె మీదే పంచప్రాణాలూ పెట్టుకున్న, చిన్నప్పటి నుంచీ 'మొగుడు' అనుకుంటున్న బావ యుద్ధం నుండి వస్తాడు. అతను చావు చివరి అంచుదాకా వెళ్ళి ఈమె కోసమే బ్రతికి వచ్చానంటాడు! ఈ అమ్మా యికి అగ్నిపరీక్ష..." నీతూ సెల్‌ఫోన్ మోగింది.

తను ఫోన్ తీస్తుంటే, నాకు టెన్షన్ ఆగడం లేదు! "తర్వాత తియ్యి... ముందు కథ పూర్తి చెయ్యి" అన్నాను.

నీతూ రహస్యం చెప్తున్నట్లు "ప్రతాప్" అనేసి పక్కకి వెళ్ళిపోయింది. ప్రతాప్ ఆమె ఫియాన్స్. నాకు ఆ రెండు నిమిషాలూ నిప్పుల మీద కూర్చున్నట్లుంది. ఏం చెయ్యాలో తోచక అర్ధరాత్రి అని తెలిసినా సంజూకి కాల్ చేసాను. సెల్ ఆఫ్‌లో ఉంది!

ఎదురుగా వున్న ఇండియా హెరిటేజ్ క్యాలెం డర్ చూసాను.

మడికట్టులో మధురమీనాక్షి గుడిలో ఓ అమ్మాయి పూలసజ్జతో. నాకు త్రిపురేశ్వరి గారు చెప్పిన కోమలి గుర్తుకొచ్చింది.

ఓ పక్క కోమలి... ఇంకో పక్క శాలిని, మధ్యలో నేను.. ఆ చివర సంజయ్. ఇది ట్రయాం గిల్ లవ్ స్టోరీ కాదు. స్క్వేర్... ఛీ! ఇలా ఇరు క్కున్నానేంటీ? నీతూ వచ్చి "సారీ... ఎక్కడున్నాం?" అంది.

"బావ తనకోసమే బ్రతికి వచ్చాడు..." అందించా.

"ఆ రాత్రంతా ఆలోచించి ఆ అమ్మాయి తెలివైన డెసిషన్ తీసుకుంది... నేనైతే క్లాప్స్ కొట్టా" అంది.

"ఏవిటదీ?" కుతూహలంతో ముందుకి వంగి అడిగాను.

నా సెల్ ఆగకుండా మోగింది. చిరాగ్గా చూసా. శాలూ చేస్తోంది. తియ్యొద్దు అనుకుని కూడా అది మళ్ళీ చేస్తుంది అని తీశాను.

"నాన్నకి హార్ట్ ఎటాక్ వచ్చిందట. నానావతికి తీసుకెళ్ళారట... నేను వెళ్తున్నా. నువ్వు కూడా రా" అని ఫోన్ పెట్టేసింది.

నేను కొయ్యబారిపోయాను. ఇప్పుడు అంకు ల్‌కి హార్ట్ ఎటాక్ ఏవిటీ? నాన్‌సెన్స్... టైమూ పాడూ లేదా? ఒక పక్క కొత్తగా పెళ్ళి చేసుకుని, ఆ అమ్మాయి తల్లి కాబోతుంటే...

"ఏమైందీ?" నీతూ నా మొహంలో టెన్షన్ చూసి అడిగింది.

"మా శాలూ డాడీకి హార్ట్ ఎటాక్ వచ్చిం దిట, నేను అర్జెంటుగా వెళ్ళాలి.." అన్నాను.

"సో సారీ" అంది నీతూ.

నేను హేండ్‌బ్యాగ్ తీసుకుని లేచి కారి డార్లో పరుగు పెడ్తున్నట్లు వెళ్ళాక, నీతూ కథలో ఎండింగ్ చెప్పలేదని గుర్తొచ్చింది!

అయినా ఇపుడా టాపిక్ ఎత్తితే హాస్యా స్పదంగా ఉంటుంది అని లిఫ్ట్ బటన్ ప్రెస్ చేశాను.


కార్లో వెళ్తున్నా, ఓ పక్క శాలినీతో మాట్లా డ్తున్నా కథలో అమ్మాయి ఏం చేసిందా? అని ఆలోచిస్తూనే ఉన్నా!

(ఇంకావుంది)

balaramanee@gmail.com

## ఎవరేం అనుకుంటే నాకేంటి?

ఇన్నాళ్ళూ సన్నీపై రాఖీసావంత్ విమర్శ నాస్త్రాలు గుప్పిస్తూ వస్తోంది. ఒకానొక దశలో సన్నీని దేశం నుంచి తరిమేయాలని కూడా సెలవిచ్చింది. రాఖీ ఎంత నోరు పారేసు కున్నా సన్నీ లియోన్ ఇంత వరకూ ఎక్కడా ఏ విధంగానూ స్పందించలేదు. ఇటీవల మాత్రం కాస్త ఘాటుగానే రాఖీకి జవా బిచ్చింది. 'ఎవరేం అనుకుంటే నాకేంటి? నా విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరు' అంటూ కాస్త ఘాటుగానే సమాధానమిస్తోంది.






# ఎందుకీ సందె గాలి?

9

**-బలభద్రపాత్రుని రమణి**



**ఆవిడకి నలభై ఏళ్ళుంటాయేమో! ఆకుపచ్చ రంగు చుడీదార్ మీద వైట్ చున్నీ వేసుకుని, నెత్తిమీద నుండి ముసుగేసుకుంది. ఆవిడ ఏడుస్తుంటే భుజాలు కదులుతున్నాయి. కళ్ళు మూసుకునే ఉంది. పెద్దబొట్టు పెట్టుకుంది. అందమైన మనిషే. అంకుల్ ఈవిడ్ని ప్రేమించడంలో పెళ్ళి చేసుకోడంలో ఆశ్చర్యం ఏమీ లేదు! పేరు అల్కా.**

శాలిని డాక్టర్‌తో మాట్లాడి నా దగ్గరకి వచ్చింది. "ఏవన్నారు డాక్టర్?" అడిగాను.

"ఇంకో ఇరవై నాలుగు గంటల పాటు ఏం చెప్పలేం అన్నారు' అంది.

నేను శాలిని భుజం చుట్టూ చెయ్యివేసి "ఇలా అవుతుంది అనుకోలేదు.... అసలు అంకుల్ హార్ట్ పేషెంటా?" అన్నాను.

"ఏం టెన్షన్సో మనకేం తెలుస్తాయి?" అంది శాలిని చిరాగ్గా.

శాలిని మొహంలో బాధ, దిగులూ కనిపించింది. ఎంతైనా తండ్రి కదా! తల్లి ఎటూ లేదు. అప్పటికే సాయంత్రం నుండి నిలబడే వుంది.

"క్యాంటిన్‌లో కొంచెం కాఫీ తాగుదాం రా" అన్నాను.

"హూ! వయసుకి తగ్గట్టు ఉండాలి. కొత్త బాధ్యతలు నెత్తిమీద వేసుకునే ఓపిక ఉండాలి కదా" అని విసుక్కుంది.

ఆవిడ వింటుందేమో దాని మాటలు అని భయంగా అటు చూశాను.

అదే సమయానికి ఆవిడ కూడా తలెత్తి మా వైపు చూసింది. ఆ చూపులో నాకెంతో గాంభీర్యం కరుణా కనిపించాయి.

"పద" శాలిని మెట్ల వైపు వెళ్తుంటే హాస్పిటల్ కారిడార్లో, బెంచ్ మీద ఒక్కతే కూర్చున్న ఆవిడ వైపు చూసి "ఆవిడ తాగుతారేమో అడుగు" అన్నాను.

శాలిని మొహం చిట్లించి "నువ్వు అడుగు... తాగుతా అంటే... ఆవిడ్ని తీసుకెళ్ళు" అంది.

ఆవిడతో నేను మాట్లాడ్డం, ఆవిడతో వెళ్ళడం శాలినికి ఇష్టం లేదని అర్థమైంది.

నేనే వెళ్ళి "ఆప్ చాయ్ యా కాఫీ పీయోగే?" అని అడిగాను.

"వాటర్ బాటిల్ తెస్తారా?" అడిగింది.

"ష్యూర్" అని శాలిని దగ్గరకి వచ్చాను.

"శాలూ... మధ్యాహ్నం కూడా నువ్వేమీ తినలేదు అనుకుంటాను... వడా పావ్ తింటావా?" అడిగాను.

అది సడెన్‌గా క్యాంటిన్‌లో కూర్చున్నాక ఏడవడం మొదలు పెట్టింది.


"ఆ రాక్షసి వల్లే ఆయనకి టెన్షన్స్ పెరిగినట్లున్నాయి. ఇలా హాస్పిటల్ పాలయ్యారు.. నాకు తండ్రి కూడా మిగిలేట్లు లేడు... నేను అనాథని అయిపోతున్నాను" అంటూ.

నేను దాన్ని దగ్గరికి తీసుకుని "డాడీకి ఏం కాదు.. నువ్వు పానిక్ అయ్యావు.... కానీ ఆవిడ్ని బ్లేమ్ చెయ్యకు.. అది తప్పు" అన్నాను.

### జరిగిన కథ

*పెళ్ళికాని అందమైన సాఫ్ట్‌వేర్ ఇంజనీరు మందారమాల. యూఎస్‌లో స్నేహితురాలు శాలినీ ఇంటికి వెళ్ళినప్పుడు అక్కడ సంజయ్ మందారమాల హృదయాన్ని ఆకట్టుకుంటాడు. మందార ఇండియా వచ్చేశాక ఫోన్ చేసి సహాయం చెయ్యమని అడుగుతాడు. మందార వెంటనే తూర్పుగోదావరి జిల్లాలో సంజయ్ సొంతూరు వెళ్ళి అతడి తల్లి త్రిపురేశ్వరి సంప్రదాయపద్ధతులు, వారి ఉన్నతాశయాలను అర్థంచేసుకుంటుంది. సంజయ్ ఫోన్‌లో రొమాంటిక్‌గా మాట్లాడటం, తర్వాత అతడు ముంబయ్‌లో మందార ఫ్లాట్‌కి వెళ్ళడం, వాళ్ళిద్దరూ మున్నార్ వెళ్లడం, ఒక్కటైపోవడం మందార జీవితంలో అంతా కలలోలా జరిగిపోతుంది.*

*యూఎస్ తిరిగి వెళ్ళినప్పటి నుండీ ఇక మందారతో మాటలు కట్ చేస్తాడు సంజయ్. అందరిలాంటివాడేనా ఇతడు కూడా? అని విరక్తి చెందుతుంది మందార. ఆడదానికి ప్రేమ ఒక శాపం అని ఏడుస్తుంది. ఇంతలో యూఎస్ నుండి శాలూ దిగింది. సంజూతో తన పెళ్ళి సంగతి గురించి నువ్వే మాట్లాడాలి మందారా! అని శాలూ అడిగింది. షాక్ తగిలింది మందారకు. సంజూని ప్రియ స్నేహితురాలు శాలూకి తాను త్యాగం చెయ్యాలా? సందిగ్ధంలో పడింది మందార. ఆ తర్వాత....*




ఎవరో ఒకరు వచ్చి మన హృదయపు తలుపులు తడతారు. ఆ తలుపు తియ్యక పోతే తీసేవరకూ తడతారు! కానీ సంజూ అలాకాదు, మందారమాల హృదయపు తలుపులు విరగ్గొట్టుకుని లోనికి ప్రవేశించాడు! కానీ ఇప్పుడు మందారకు శాలూ అడ్డుగా నిలబడింది. సంజూని, మందార శాలూకి త్యాగం చేస్తుందా? హాస్పిటల్ బెడ్‌పై ఉన్న తన తండ్రికి ఇతడే నీ అల్లుడు అని సంజూని శాలూ పరిచయం చేస్తుందా?

"ఏవిటి తప్పు?" కోపంగా అడిగింది.

"ఆయనకి ఏవైనా అయితే, నీ జీవితంలో సడెన్‌గా వచ్చే మార్పేం లేదు. ఏడాదికోసారి ఫాదర్స్ డే రోజున విష్ చెయ్యడం, ఆయన యూ.ఎస్. వస్తే ఆయన్ని షాపింగ్‌లకి తీసుకెళ్ళడం తప్ప! కానీ ఆవిడ ఒంటరిదై పోతుంది.... రెండోసారి ఆవిడ జీవితంలో పార్టనర్‌ని పోగొట్టుకుంటుంది... లేదా ఆయన ఈ ప్రమాదం నుండి బయటపడినా, ఆయన్ని ఆవిడ చిన్న పిల్లాడిలా చూసుకోవాలి. కేవలం నర్స్‌లా సేవలు చేస్తూ... పైగా గర్భిణీ! ఆ పిల్లాడ్ని పెంచాలి.... ఎంతో జీవితం ముందు ముందు ఉంది! అవన్నీ ఆలోచిస్తే ఆవిడ నీకన్నా ఎక్కువ ఏడవాలి. ఎక్కువ భయపడాలి!" అన్నాను.

"ఎవరు చేసుకోమన్నారు ఈ వయసులో ఆవిణ్ణి ఈ పెళ్ళి? నవ యువకుడు అనుకుందా?" కోపంగా అంది.

"ఒక్క నిమిషం.... నువ్వు అమెరికాలోనే ఉండగా ఆయనకి ఈ పరిస్థితి వచ్చి ఉంటే... అని ఆలోచించాలి. ఆయన్ని హాస్పిటల్‌కి ఎవరు తీసుకొచ్చే వారూ? అంత ఇంట్లో ఆయన ఒంటరిగా పని వాళ్ళు వెళ్ళిపోయాక, హార్ట్ ఎటాక్ వచ్చి పడిపోయి, మెడికల్ ఎయిడ్ అందకపోతే... నెక్స్‌ట్ డే మార్నింగ్ పని మనిషి వచ్చేదాకా ఎవరికీ... తెలిసేది కాదు! ఆవిడ ఉంది కాబట్టి ముందు టాబ్లెట్స్ వేసి, తర్వాత హోటల్ వాళ్ళకి తెలియబరిచి, హాస్పిటల్‌కి తీసుకొచ్చి అడ్మిట్ చేసింది. ఆ కంపానియన్‌షిప్ కోసమే అంకుల్ పెళ్ళి చేసుకున్నారు. పిల్లలు రెక్కలు వచ్చి ఎగిరి పోతే... తన కోసం ఆయన ఒక తోడు చూసుకోవడం నీకు భరించరాని అపరాధంలా కనిపిస్తోందా?" అని ధాటిగా అడిగాను.

శాలిని నావైపు బిత్తరచూపులు చూసింది. మొదటి సారిగా 'అల్కా' గురించి ఆలోచిస్తున్నట్టు కనిపించింది.

టీ తాగాక "శాండ్‌విచెస్, వాటర్‌బాటిల్" అని ఆర్డర్ ఇచ్చింది. అవి వాళ్ళ పిన్ని కోసమని తెలిసి, నాకు కొంచెం గర్వంగా అనిపించింది. నేను దాన్ని ప్రభావితం చెయ్యగలిగాననా? లేక నా స్నేహానికి విలువిచ్చి, అది నా మాట విందనా? ఏమో, దానిలో పరివర్తన నాకు నచ్చింది.

మేం వెళ్ళేసరికి కారిడార్లో అక్కడా, అక్కడా చెక్క బల్ల మీద ఒకరిద్దరు దూరం దూరంగా కూర్చుని కనిపించారు.

అల్కా కళ్ళు మూసుకుని ఒక్కటే ధ్యానం చేస్తున్నట్లు కూర్చుని కనిపించింది.

"ఆంటీ..." అని నేను భుజం మీద చెయ్యి వేశాను. ఆవిడ కళ్ళు తెరిచింది.

"ఇవి తినండి" నేను శాండ్‌విచెస్ ప్యాకెట్, వాటర్ బాటిల్ ఇచ్చాను.

"ఎందుకమ్మా?" ఆకలి లేదు.." అంది.

శాలిని ఎటో చూస్తూ దూరంగా నిలబడింది.

ఆయనకి ఎలా ఉందటా? నేను చూడచ్చా?" అల్కా అడిగింది.

"అడుగుదాం.. ముందు మీరు తినండి" అన్నాను.

ఆవిడ ఆ ప్యాకెట్ ఓపెన్ చెయ్యకుండా వాటర్ బాటిల్ ఓపెన్ చేసి నీళ్ళు తాగింది.

నేను కావాలనే ఆవిడ పక్కన స్థలం వదిలేసి కొంచెం ఎడంగా కూర్చుని, శాలినీని పిలిచాను "రా కూర్చో"అని.

అది మా మధ్యలో ఉన్న స్థలాన్ని చూసి తల అడ్డంగా ఊపింది.

"ఎంతసేపు నిలబడ్తావ్?" అన్నాను.

శాలిని జవాబు చెప్పలేదు.

అల్కా మళ్ళీ కళ్ళు మూసుకుని ధ్యానం మొదలు పెట్టింది.

అల్కామీద నాకు చెప్పలేని జాలి కలిగింది. ఇరవై మూడో ఏట, జీవితంలో దారుణమైన అను భవాలు జరిగి అతని నుండి వేరయ్యాక, మళ్ళీ నల భయ్యో ఏట సంజీవరావు అంకుల్ ఆమెకి ప్రేమని అందించారు! ఇంత షార్ట్ టైం లోనే ఇలా జరగాలా? ఏ ఇరవయ్యేళ్ళో ఇద్దరూ హాయిగా చెట్టాపట్టాలేసుకు తిరుగుతూ గడిపేస్తే ఎంత బావుండేదీ?

శాలిని ఫోన్ చేస్తోంది.

బహుశా సంజయ్‌కే అయ్యుంటుంది!

అది మాట్లాడ్తుంటే, నా మనసులో ఏదో మెలి తిరిగిన భావం! సంజయ్ అనునయిస్తున్నాడా? నేను రానా? అని అడుగుతున్నాడా? అతను నిజంగా వస్తే, అది అతన్ని చుట్టుకుపోయి గుండెల్లో తలపెట్టి ఏడుస్తుంటే నేను చూడగలనా? అసలు జీవితంలో ఉన్నంత ఫిక్షన్ ఏ సినిమాలోనూ ఉండదు! అని పించింది.

"మీరేమైనా తిన్నారా?" అల్కా నన్ను అడిగింది.

"నేను ఆఫ్టర్‌నూన్ ఆఫీస్‌లో లంచ్ చేసొచ్చాను" అన్నాను.

"శాలినీ తిందా?" అడిగింది.

అల్కాకి శాలినితో మాట్లాడాలంటే బెరుకుగా ఉంది. మొదటిసారి వాళ్ళిద్దరూ ఈ హాస్పిటల్లోనే కలుసుకున్నారు. పరిచయం చెయ్యాల్సిన మనిషి స్పృహలో లేడు.. ఆపరేషన్ టేబుల్ మీద ఉన్నాడు. ఇది ఎంత అసౌకర్యమైన పరిస్థితీ?

"శాలూ.... ఈవిడ నీ పిన్నీ... ఇకనుండీ అలాగే పిలవాలిరా" అని అంకుల్ పరిచయం చేస్తే ఎంత బావుండేదీ?

ఆవిడ శాలినిని కనీసం చిరునవ్వుతో "హాయ్ శాలినీ" అని పలకరించి స్నేహం చూపించగలిగేది. రావడం రావడం ఆవిడ వల్లే తన తండ్రికి ఈ పరి స్థితి వచ్చింది అన్నట్లు అది కోపంగా వాడిగా మాట్లాడ్తూ ఆవిడ వైపు చూపుల అస్త్రాన్ని వదిలితే, ఆవిడ స్త్రీ సహజమైన బెరుకుతో ముడుచుకు పోయింది. శాలిని అన్నకి ఫోన్ చేస్తే అందలేదు.

శాలిని నా దగ్గరికి వచ్చి "సంజయ్‌కి ఫోన్ చేశాను" అంది.

"ఏవన్నాడూ?" అడిగాను.

"కంగారు పడకు. ధైర్యంగా ఉండు అన్నాడు. నేను అతను వస్తే బావుంటుంది అన్నాను' అంది.

"అతనా?" ఆశ్చర్యంగా చూశాను.

"డాడీకి పరిచయం చెయ్యాలి... కనీసం ఆయనకి



# కెరీర్ అంతా సెకండ్ హీరోయిన్నేనా?

*అని తెగ ఫీలయిపోతోంది బాపు బొమ్మ ప్రణీత. 'అత్తారింటికి దారేది'తో హిట్టు కొట్టినా ఈ బొమ్మకు ఇంత వరకూ సరైన సినిమా రాలేదు. ఎంత సేపూ సెకండ్ హీరోయిన్‌గానే నన్ను ట్రీట్ చేస్తున్నారు తప్ప మెయిన్ హీరోయిన్ రోల్ ఇవ్వడం లేదంటూ బాధపడిపోతోంది. ఈ కారణంతోనే 'డిక్టేటర్' నుంచి తప్పుకుందని అంటున్నారు. ఆ సినిమాలో అంజలి మెయిన్ రోల్ చేస్తుండగా ప్రణీత సెకండ్ హీరోయిన్‌గా ఎంపికయింది. అంజలి మెయిన్ క్యారక్టర్ కావడంతో, ఆ సినిమా నుంచి ప్రణీత తప్పుకుందట! అసలు కారణం ఇది కాగా, డేట్లు లేవన్నది మరో కారణంగా చెబుతోందట బాపూ బొమ్మ!*

నిశ్చింతగా ఉంటుంది" అంది.

దాని భావం నాకు అర్థమైంది! "డాడీ నేను ఇతన్ని పెళ్ళి చేసుకోబోతున్నాను... ఇతని చేతుల్లో నా జీవితం సేఫ్‌గా ఉంటుంది.. నువ్వు నా గురించి బెంగపడకు" అని చె ప్పాలని దాని ప్రయత్నం.

నిన్నటిదాకా 'నేనూ సంజూ మెయిన్ కేరెక్టర్స్... అది ఎక్స్‌ట్రా' అనుకున్నాను.

కానీ ఇవాళ తారుమారు అయింది.

'శాలినీ, సంజయ్ మెయిన్ కేరెక్టర్స్... నేను సినిమాల్లో చూపించే హీరోయిన్ ఫ్రెండ్‌గా ఎక్స్‌ట్రా కేరెక్టర్!'.

అల్కా వైపు చూశాను. ఆవిడా, అంకుల్ నిన్నటి దాకా మెయిన్ కేరెక్టర్స్ శాలిని సపోర్టింగ్ కేరెక్టర్! ఇవాళ 'మా డాడీ... నేనూ' అని అది పదేపదే మాట్లా డ్తుంటే, ఆవిడ డైలాగ్స్ కూడా లేని జూనియర్ ఆర్టిస్టా అనిపిస్తోంది! పై వాడి స్క్రీన్‌ప్లే ముందు ఎవరూ ఆగరు కదా!

నాకూ సంజయ్‌తో మాట్లాడాలని ఉంది! ఎలా? దీని ముందు ఎలా మాట్లాడాలి? శాలిని లేకుండా అతనితో మాట్లాడ్డం ఎలా?

అంకుల్‌కి ఆపరేషన్ అయ్యాక డాక్టర్ బయటికి వచ్చారు. శాలిని ఆతృతగా ఎదురెళ్ళింది.

"ఆయన వైఫ్ మాత్రం లోపలికి రావచ్చు. అదీ కొన్ని క్షణాలు మాత్రమే" అన్నారు.

అల్కా కళ్ళు తుడుచుకుంటూ ఆయన వెంట వెళ్ళింది. మళ్ళీ శాలిని సపోర్టింగ్ ఆర్టిస్ట్ అయింది! వండర్‌ఫుల్ స్క్రీన్‌ప్లే అనుకుంటూ నేను జరిగేది చూస్తున్నా.

శాలిని నా వైపు చూసి "చూశావా? ఆయన పిల్లల్ని ఎంత దూరం చేసుకున్నాడో?" అంది.

"నువ్వు మరి ఆయనతో అహర్నిశలూ ఉండ లేవుగా. ఆయన చేసినది సరైన పని అని ఇప్పుడు అనిపిస్తోంది" అన్నాను.

అది నా పక్కన కూర్చుంది. చాలా వ్యాకులంగా ఉంది.

"సంజయ్ వస్తాడంటావా?" అడిగింది.

"వస్తానన్నాడా?" అడిగాను.

"తనే నేను రానా? అన్నాడు.... రా అన్నాను" అంది.

"అయితే వస్తాడు" అన్నాను.

సంజయ్ వస్తే ఆ డ్రామా ఇంకెలా ఉంటుందో... తలుచుకుంటేనే కంపర మెత్తుతోంది! చేసేదంతా చేసి హాయిగా కూర్చున్నాడు అనుకున్నాను... కానీ ఇంగితం వీపు మీద చర్నాకోలాతో కొట్టి 'ఏం నీకు మాత్రం జ్ఞానం లేదా? పసి పిల్లవా?' అంటోంది.

అల్కా మొహం తుడుచుకుంటూ బయటికి వచ్చింది. చిన్న రిలీఫ్ ఉంది ఆవిడ మొహంలో.

"ఎలా వున్నారు?" నేను అడిగాను.

"మాట్లాడలేదు. ఇంకా స్పృహలోకి రాలేదు... కానీ గండం గడిచిందిట" ఆవిడ పైకి చూసి దణ్ణం పెట్టింది. "నేను సిద్ధి వినాయక గుడికి వెళ్ళి వస్తాను" అంది.

"కారులో..." అని నేను అంటుంటే, "వద్దు కాలి నడకన వెళ్తాను" అంది.

"అమ్మో... చాలాదూరం" అని నేను అంటూ ఉండగానే ఆవిడ "భగవంతుడు చేసిన ఉపకారానికి ఎంతచేసినా తక్కువే!" అంటూ శాలిని దగ్గరికి వెళ్ళింది.

"డాడీకి ఏం పర్వాలేదమ్మా... కంగారుపడకు" ఆవిడ దానితో డైరెక్ట్‌గా మాట్లాడిన మొదటి మాట అది.

శాలిని తలెత్తి చూసి తల ఊపింది. మాట్లాడలేదు.

"ఆయనకి ఇంతకుముందు ఒకసారి బాత్ రూంలో కాలు జారి పడ్తే లెగ్‌కి సర్జరీ అయింది. అప్పుడు నెల రోజులు బెడ్ మీద ఉండి పోయారు. చూసేదిక్కు లేక పట్టించుకునే వాళ్ళు లేక అలమ టించిపోయారు. అప్పుడు నా సంగతి వాళ్ళ కొలీగ్ ఆయనకి చెప్తే, నన్ను కలిశారు. ఇద్దరం ఒకరికి ఒకరం ఆలంబన అవుదాం అనిపించి, ఈ వివాహం చేసు కున్నాం" ఆవిడ గబగబా చెప్పి "ఆయన చాలా మంచి వారు... పిల్లలంటే చాలా ప్రేమ. వస్తాను" అనేసి వెళ్ళి

పోయింది.

అల్కా అంటే నాకు చాలా గౌరవం పెరిగి పోయింది. ఎంత బాగా డీల్ చేసిందీ పరిస్థితిని. చెట్టంత సవితి కూతురికి ఆయనా తానూ చేసింది తప్పుకాదని ఎంత కన్విన్సింగ్‌గా చెప్పి వెళ్ళిందీ! అదీ ధైర్యం అంటే... అనిపించింది.

"కేవలం మనిషికి మనిషి తోడు అయితే... ఈవిడ ప్రెగ్నెంట్ ఎలా అయిందిటా?" శాలిని వ్యంగ్యంగా నాతో అంది.

"శాలూ...." మందలింపుగా అన్నాను.

నాకు ఆ రాత్రి గుర్తొచ్చింది. అది అనుకునీ ప్లాన్ చేసుకునీ చేసే పనా? అసలు స్త్రీకి పురుషుడి మీదా, పురుషుడికి స్త్రీ మీదా ఇష్టం కలిగితే స్పర్శ ద్వారా కాక ఎలా తెలియ చేసుకుంటారు? అదంతా ఎంత క్షణికంగా... ఎంత అనాలోచితంగా... ఎంత గమ్మత్తుగా... జరిగిపోతుందీ? ఈ విషయం నేను చెప్తే, అది 'నీకెలా తెలుసూ?' అంటుందేమో!

నర్స్ వచ్చి "ఆయనకి స్పృహ వచ్చింది... మీరు వచ్చి చూస్తారా?" అని శాలినీని అడిగేదాకా ఇద్దరం అలా కూర్చునే ఉన్నాం. ఈసారి శాలినితోబాటు నన్నుకూడా ఎలవ్ చేసారు.

సంజీవరావు అంకుల్‌ని ఇలా ఎప్పుడూ చూడలేదు! పదేళ్ళ వార్ధక్యం మీద పడిన వాడిలా కనిపించారు. ఎప్పుడూ సఫారీలో కానీ, ఫుల్‌టక్ చేసిన సూట్‌లో కానీ ఉండే ఆయన బెడ్‌మీద ఇలా గొట్టాలతో కనిపిస్తే బాధగా అనిపించింది.

ఆయన శాలినిని దగ్గరకి పిలిచారు. అది దగ్గరకి వెళ్ళి ఆయన చేతిని తన చేతిలోకి తీసుకుని నిమిరింది.

ఆయన నెమ్మదిగా "పెళ్ళిచేసుకో... తోడు చాలా ముఖ్యం" అన్నారు.

శాలిని తల ఊపింది.

"అల్కా మంచిది. ఆమె మీద కోపం వద్దు" క్లుప్తంగా చెప్పారు.

"మీరు ఎక్కువ మాట్లాడకూడదు. రెస్ట్ తీసుకోండి" శాలిని చెప్పింది.

"ఒక వేళ నాకేమైనా అయితే..."

"ఏం కాదు" అంది శాలిని.

"అల్కాని చూసుకో" ఆయన పూర్తి చేశాడు. శాలిని కన్నీళ్ళతో "అలాగే డాడీ" అంది.

ఆయన దాని తల నిమిరి "ఐ యామ్ ప్రౌడ్ ఆఫ్ యూ మై చైల్డ్" అన్నారు.

ఇద్దరం బయటికి వచ్చేసాం.

శాలిని నన్ను కౌగలించుకుని "డాడీని అలా చూడలేకపోయానే.. మామూలుగా అవుతారంటావా?" అని ఏడ్చేసింది.

ఇప్పుడు అంకుల్, శాలినీ, అల్కా అంతా మెయిన్ ఆర్టిస్ట్స్. నేను మాత్రం సపోర్టింగ్!

"అవుతారు... ధైర్యంగా ఉండు" అన్నాను.

ఒక్క నిమిషంలో స్క్రీన్‌ప్లే మార్చేసాడు ఆ పైవాడు. అంకుల్‌కి ఏమైనా అయితే శాలిని ఇప్పుడు అల్కాకి గార్డియన్!

•••

"సంజయ్... నేను మందారని".

నా గొంతు వినగానే సంజూ "హాయ్ ఏంజిల్? ఏవిటీ... టెన్స్‌గా ఉన్నావ్? శాలూ డాడీ గురించా?" అన్నాడు.

"కాదు... మన గురించి"

"మన గురించా?"

"సంజూ... అది ఇప్పుడు హాస్పిటల్లో ఉంది. నువ్వు వస్తే నిన్ను కాబోయే అల్లుడిగా వాళ్ళ నాన్నకి

## రకూల్‌తో ఫోటో దిగితే కోటి...!



అమెరికాలోని ఓ సాంస్కృతిక సంస్థ వారు ఓ కొత్త పథకాన్ని ప్రవేశపెట్టారు. తాము ఏర్పాటు చేయబోయే కార్యక్రమాలకి రకూల్‌ప్రీత్ సింగ్ వస్తోందనీ, ఆమెతో ఫోటో దిగితే కోటిరూపాయల దాకా అవుతుందని ప్రచారం మొదలు పెట్టేశారు. దాంతో రకూల్‌ను చూడడానికే కాదు, ఆమెతో ఫోటో దిగడానికి కూడా అక్కడి కుర్రకారు ఎగబడుతున్నారట! మొత్తానికి రకూల్ ఫీవర్ అమెరికా యూత్‌కి కూడా సోకిందని సినీ జనాలు అంటున్నారు. తనకంత డిమాండ్ ఉంది కాబట్టే రకూల్ ఈ మధ్య తెగ నోరు పారేసుకుంటోందన్న విమర్శలు కూడా అక్కడక్కడా వినిపిస్తున్నాయి. సీనియర్, జూనియర్ అని చూడకుండా ఎవరిని ఎంత మాట పడితే అంత మాట అనేస్తోంది. ఈ మధ్య త్రిష, తమన్నాల మీద కూడా కామెంట్లు చేసింది.

పరిచయం చేస్తా అంటోంది. ఆయనకి చివరిరోజుల్లో మనశ్శాంతి కోసం... నువ్వు చెప్తావా? నేను చెప్పనా మనసంగతి?"

"మందారా... శాలినీ అనుకోవడం మీద మన లైఫ్ ఆధారపడి లేదు... పెళ్ళి చిన్న విషయం... ఇప్పుడు మనం మాట్లాడాల్సిన టాపిక్ అది కాదు. ఒక వేళ శాలూ అడిగితే నేను జవాబు చెప్పగలను... యూ డోంట్ వర్రీ ఎబౌట్ ఇట్... ఐ లవ్ యూ... నీకు నా మీద నమ్మకం లేదా?"

"ఉంది... కానీ శాలూ నన్నే నీతో తన పెళ్ళి విషయం మాట్లాడమంటోంది. ఏం చెప్పను?" అడిగాను.

"అతనొస్తే మాట్లాడ్తా అని చెప్పు... నా మీద వదిలేసి నిశ్చింతగా ఉండు" అన్నాడు.

సంజయ్ అంతే! ఏదైనా చాలా తేలికగా తీసుకుంటాడు. అసలు సమస్యే కాదంటాడు. దాని హృదయం బద్దలవుతుందేమో అని ఆలోచించడు. అయితే మన తప్పేంటి? అంటాడు. విచిత్రమైన మనిషి! నీతూ వచ్చి "హాయ్ మందారా..." అంది. ఇంకా సంజూ మాటల గురించే ఆలోచిస్తున్న నాకు నీతూని చూడగానే నిన్నటి సినిమా కథ గుర్తొచ్చింది.

"నీతూ నిన్న సినిమా క్లైమాక్స్ చెప్పలేదు నువ్వు... ఏమైందీ?" అన్నాను.

నీతూ వెంటనే స్టూల్ జరుపుకుని నా ముందు కూర్చొని... ఓ... ఆ అమ్మాయి ఏం చేసింది అనికదూ? హాయిగా తమ ఇద్దరి మధ్య జరిగిన ఫిజికల్ ఇంటిమసీనీ, సెక్స్ వగైరా మర్చిపోమని బోయ్ ఫ్రెండ్‌కి ఒక మెయిల్‌పెట్టి, బావని పెళ్ళి చేసుకుంది... చివరిగా... ఇతని ఫ్రూండ్స్‌కి నేను ఆయింట్‌మెంట్‌ని అయితే, ఇంకేం కావాలి ఈ జీవితానికి! అంటుంది. ఎలా వుంది?" అంది.

నాకు ఒక నిమిషం లోకం అంతా గిర్రున తిరిగింది. అతనితో ఏమీ జరగలేదు... ఇతనితో శారీరక సంబంధం ఉంది కనుక ఇతన్నే చేసుకుంటుందనుకున్నాను.. అంటే. శారీరక సంబంధానికి ఏమీ విలువ లేదా?

నీతూ గట్టిగా వాదించింది. "తన కోసం ప్రాణాలు నిలుపుకుని, తను కాదంటే చచ్చిపోతాను అనే వాడే ఆ అమ్మాయికి ముఖ్యం. ఇతను కాదు! అసలు సెక్స్ అనేది వయసులో ఉన్నప్పుడు ఒక ఏక్సిడెంట్... అస్సలు పెద్దగా ఇంపార్టెన్స్ ఇవ్వవలసిందేం లేదు!"

నీతూ మాటలు ఇంకాసేపు వింటే, సంజయ్‌ని శాలూ కోసం వదిలేసి, నేను మా అమ్మ చూసే ఏ గుణపాఠం వీరభద్రం సంబంధాన్నో ఓకే చేసేస్తానేమో అనిపించింది!

సంజయ్‌ని శాలినీ కోసం నేను త్యాగం చేస్తే... అని ఆలోచించాను.

అతని గాఢ పరిష్వంగం... మధురమైన ముద్దు.... గుచ్చుకునే మీసం... చిలిపి కవ్వింతా గుర్తొచ్చి 'నో' అన్నాయి నా బాడీ పార్టులు!

శాలిని హాస్పిటల్లోనే వుంది. నేను బలవంతంగా అల్కాని తీసుకుని ఆమె హోటల్ రూం చెక్ ఔట్ చేయించి నా ఫ్లాట్‌కి తీసుకొచ్చాను.

ఆవిడ చొరవగా కిచెన్‌లోకెళ్ళి మా ఇద్దరికీ గ్రీన్ టీ చేసి తీసుకొచ్చింది!

"జీవితం మృగతృష్ణ లాంటిది... దాని వెనక పరుగులు పెట్టిన కొద్దీ దూరం అవుతుంది. మన తృష్ణ మాత్రం తీరదు" అంది.

టీ సిప్ చేస్తూ నేనూ ఆలోచనలో పడ్డాను. "సంజూ నాకు ఎండమావేనా? అతను శాలినికి దక్కుతాడా?"

"పెళ్ళి గురించి ఏం ఆలోచించావమ్మా?" అల్కా కూడా నన్ను అందరూ వేసే ప్రశ్నే అడిగేసింది.

ఏం ఆలోచించలేదన్నట్లు పెదవి విరిచాను.

"బోయ్‌ఫ్రెండ్స్ ఎవరూ లేరా?" నవ్వుతూ అడిగింది.

'ఉన్నాడు కానీ మీ సవితి కూతురు పెళ్ళిచేసుకుంటా అంటోంది' అని చెప్పలేకపోయాను.

"ఒంటరిగా ఉండడం ఒక్కోసారి బాధాకరం కదా!" అంది.

ఏం చెప్పాలో తెలీలేదు!

సంజూ నా జీవితంలోకి రానంత సేపూ అసలు ఒంటరిగా ఉన్నానన్న స్పృహే లేకుండా కెరీర్ అనీ, చదువులనీ బ్రతికేసాను! అతను వచ్చి అంతా తల్లకిందులు చేశాడు.

'నేనూ, నా ప్రపంచం' కాస్తా 'అతనూ, నా

ప్రపంచం' అయింది. ప్రథమ స్థానం అతను తీసేసుకున్నాడు.

ఇదేనా ప్రేమంటే?

'ఎవరో ఒకరు సడెన్‌గా వచ్చి మూసి ఉన్న మన హృదయపు తలుపులు తడ్తారు... మనం తియ్యక పోతే తీసేటంత వరకూ తడ్తారు!' అల్కా చెప్పింది.

అతను తలుపులు విరక్కొట్టుకుని నా హృదయంలోకి జొరబడ్డాడు! అనుకున్నాను.


"ప్రేమంటే... ఒక మనిషి తలపులు ధారగా కురుస్తుంటే... దోసిళ్ళతో పట్టుకుంటున్నా... ఇంకా ఇంకా మన దోసిలిలో స్థలం మిగుల్తూనే ఉండడం!"

అల్కా వైపు ఆశ్చర్యంగా చూశాను. మంచి భావుకురాలు! రచయిత్రి అయి వుంటుంది.

"మీరు రాస్తారా?" అడిగాను.

"చాలా రాశాను..." దీర్ఘంగా నిట్టూర్చింది. పుట్టింట్లో జమా ఖర్చులు రాసేదాన్ని... నా జీతం తప్ప నా మనసుతో వాళ్ళకి పని లేదని నా తల్లి తండ్రులు పోయాక అన్నదమ్ములు డిక్లేర్ చేశారు. తరువాత ప్రేమ అనుకుని ఒక మనిషికి చాలా ప్రేమలేఖలు రాశాను. అవి ఏం చేసాడో కానీ నా జీవితాన్ని మాత్రం చింపి పోగులు పెట్టాడు... కొన ప్రాణాలతో బయటపడి నా అస్థిత్వం కోసం పోరాడుతూ మౌనంగా ఎవరికీ కనిపించని కన్నీటిరాతలు చాలా రాసుకున్నాను... నా ఒంటరి జీవితంలో ఒక రోజు సంజీవరావు గారు వచ్చారు... చీకట్లో ఒక కాంతిరేఖ కనిపించినట్లు అయింది! నేను ఒంటరిని... ఆయన ఒంటరి... ఇద్దరికీ ఆ బాధ తెలుసు... సెయిలింగ్ ఇన్ ద సేమ్ బోట్ అనిపించింది. ఆయనకి జబ్బు చేస్తే సేవ చేశాను.

ఆయన ఇంట్లో రాత్రింబగళ్ళు ఉండి పోతుంటే లోకం నానా రకాలుగా కూసింది! వాళ్ళ నోళ్ళు మూయించడానికి పెళ్ళి చేసుకున్నాం. పిల్లలకి ఆయన తెలియబరిచారు... అఫ్‌కోర్స్ అంగీకారం అడగలేదు! ఆయన ఒంటరితనం, జబ్బులు, కష్టాలతో సంబంధం లేని పిల్లలకి ఆయన సుఖాలతో ఏ సంబంధం అనుకున్నారు అనుకుంట! నాకు ఎటూ అడగడానికి ఎవరూ లేరు. చిన్నతమ్ముడు ఇల్లు కట్టుకుంటున్నానని ఉన్న బ్యాంక్ బాలెన్స్ ఊడ్చుకుని వెళ్ళిపోయాడు... ఒక చెల్లెలు వచ్చి ఏడ్చి పిల్లని ఎం.ఎస్.కి పంపించాలి. డబ్బు లేదంటే, నా మిగిలిన నగలన్నీ ఇచ్చి "నేను కొత్త జీవితం ఏర్పాటు చేసుకుంటున్నాను.. దయచేసి ఇటువైపు ఎవరూ రాకండి.. మీకు తోడబుట్టిన రుణాలు తీర్చేసుకున్నాను అని చెప్పాను" అంది.




అల్కా మీద నాకు చాలా వాత్సల్యం కలిగింది... జాలి కాదు! ఆవిడ జీవితం చాలామంది లాగే వుంది. ఎవరిని నమ్మాలో ఎవరిని నమ్మకూడదో తెలీని పరిస్థితి!

కష్టంలో ఉన్నప్పుడు ఒక్క అడుగు కూడా వేసి చెయ్యి అందించలేని లోకం... సుఖపడి పోతుంటే మాత్రం ఓర్వలేదు! నానా రకాలుగా బాణాలు వేసి గాయపరచాలనే చూస్తుంటుంది.

ఒకవేళ నా జీవితం కూడా అల్కాలా అవుతుందా? అనే ప్రశ్న మొదలయింది.

అల్కా 'హేక్' అని టీ కప్పుకింద పెట్టి బాత్ రూంలోకి పరిగెత్తింది.

నాకు అప్పుడు గుర్తొచ్చింది. ఆమె ప్రెగ్నెంట్ అని.

ఆమె బయటికి రాగానే నేప్‌కిన్ అందిస్తూ "సారీ... మీరు ఏమీ తినలేదు. ఇలా ఒట్టి కడుపుతో ఉండకూడదు... ముందు ఫ్రూట్స్ తినండి... ఈలోగా వంట చేసేస్తా" అని ఫ్రిజ్‌లోంచి ఏపిల్స్, గ్రేప్స్ తీసి ఇచ్చాను.

ఆమె నిస్త్రాణగా అవి తీసుకుని తింటుంటే, మొహంలో ఆకలి కనిపించింది! ఆ ఆకలి తప్పకుండా బిడ్డ ఆకలే కానీ తన ఆకలికాదు... ఇది మొదలు... ప్రతి పనీ తన కోసం కాకుండా బిడ్డల గురించి ఆలోచించి చెయ్యడం.

కుక్కర్ పెట్టి, ఆలూ కట్ చేస్తూ "ఈ ప్రెగ్నెన్సీ మీకు.. బర్డెన్‌గా లేదా?" అడిగాను.

అల్కా తన కడుపు మీద చెయ్యి వేసుకుంది.. "లేదు! గొప్ప సంతృప్తిగా... ఎంతో రక్షణగా ఉంది" అంది.

"అంకుల్ వయసు అయిపోయింది... మీరు ఒంటరిగా ఈ బిడ్డని పెంచడం..." అని ఆగిపోయాను.

"నేను ఎన్నోరోజుల నుంచీ అమ్మని అవుదామని కలలు కంటున్నాను. ఎవరైనా అనాథ బిడ్డని తెచ్చి పెంచుకుందామా... అని కూడా చాలాసార్లు ఆలోచించాను! హూ... దొరకలేదు... ఇలా నా కడుపున పుట్టడం... కనగలగడం... అదృష్టం కాదా?" అంది.

"నిజమే అనుకోండీ... కానీ ఈ వయసులో రిస్క్ ఏమో... కనీ పెంచీ చదివించీ..." అని చెప్తుంటే, నన్ను మధ్యలో ఆపేసింది.

"మీ నాన్నగారూ అమ్మా ఇలా అనుకున్నారా? పెళ్ళయిన కొత్తల్లో హాయిగా ఇద్దరే స్వేచ్ఛగా సినిమాలు చూస్తూ... ఉన్నదంతా వాళ్ళిద్దరికే ఖర్చుపెట్టుకుంటూ... ఎందుకు హేపీగా లేరూ? పిల్లల్ని కని... ఆ ఖర్చులూ... వాళ్ళ జబ్బులూ... టెన్షన్లూ ఎందుకు కొని తెచ్చుకున్నారు? ఇప్పుడు కూడా వాళ్ళకి జీవితంలో అత్యంత ఆనందాన్ని ఇచ్చే సంగతులు ఏవిటీ?" అల్కా నవ్వుతూనే అడుగుతోంది. కానీ నన్ను నిలేస్తున్నట్లుగా ఉన్నాయి.

స్వేచ్ఛకోసం బంధాలని తెంచుకోవడం సుఖం కాదు! జీవితం కోసం బంధాలను పెంచుకోవడం ఆనందం! అని చెప్తోంది.

అల్కాకి పప్పూ, చారూ, ఆలూ ఫ్రైతో భోజనం పెట్టాను. ఆమెతో కలిసి భోం చేస్తుంటే, ఈవిడ నాకు కొత్త కాదు. ఎన్నో ఏళ్ళ నుండీ ఫ్రెండే... చాలా రోజులకి కలిసాం... అనిపించింది! ఒక్కొక్క మనిషిలో అలాంటి గొప్పదనం ఉంటుంది.

"ఉలవచారూ క్రీమ్ వేసుకుంటారా?" గబుక్కున గుర్తొచ్చి లేస్తూ అన్నాను.

"థాంక్యూ మందారా" అంది అల్కా.

"దేనికీ? ఉలవచారు మీ కిష్టమా?" ఫ్రిజ్‌లోంచి తెచ్చి వేస్తూ అడిగాను.

"కాదు... ఏదో స్నేహితురాలి పిన్ని కాబట్టి తెచ్చాను.... పెట్టానంటే పెట్టాను. అనుకోకుండా ప్రేమగా భోజనం పెడ్తున్నావ్... నాకు ఏం కావాలో కనుక్కుని 'అమ్మ'లా పెడ్తున్నావ్" ఆవిడ కళ్ళలో సన్నటి నీటి తెర!

'You are so friendly...' ఆవిడ భుజం తట్టాను.

"శాలినీకి నా మీద ఇంకా కోపం తగ్గలేదనుకుంటా" అంది.

"లేదు... అదే మిమ్మల్ని ఈ స్థితిలో హాస్పిటల్లో ఉంచకూడదు.. ఇంటికి తీసుకెళ్ళమంది" అన్నాను.

"అవన్నీ మానవతా దృక్పథంతో చెయ్యడం సరే... కానీ నన్ను తన ఫాదర్ జీవితంలో యాక్సెప్ట్ చెయ్యలేక పోతోంది" అంది అల్కా.

"దానికి షార్ట్ టెంపర్ తప్ప మనసు మంచిదే! షీ విల్ యాక్సెప్ట్" చెప్పాను.

శాలూ ఫోన్ చేసింది. అంకుల్‌కి ఈ పూట ఫరవాలేదుట. కండీషన్ స్టేబుల్‌గా ఉందట. ఫోన్ పెట్టేసే ముందు "ఆవిడ ఎలా ఉంది?" అడిగింది.

"మీ పిన్నా?" కావాలనే అన్నాను.

"మై ఫాదర్స్ సెకండ్ వైఫ్!" వాడిగా అంది.

దాని కోపం ఇంకా తగ్గలేదు.

ఆ రాత్రి అల్కా పక్క రూంలో పడుకుని ఆలోచించా! మొన్న శాలినీ వచ్చినప్పటి నుండీ ఎంత టెన్షన్? మొదట సంజూ గురించి.. తరువాత అంకుల్ గురించి... అస్సలు ఊపిరి తీసుకోవడానికి అవకాశం ఇవ్వకుండా ఈ దేవుడు ఎంత బిజీగా పెట్టాడు మనుషుల్ని? ఎన్ని అనుకోని మలుపులు?

థాంక్‌గాడ్... అంకుల్ పరిస్థితి మెరుగుపడ్తోంది. అల్కా గురించి కొత్తగా వర్రీ అవక్కర్లేదు. షీ ఈజ్ కేపబుల్... ఆయన్ని చూసుకుంటుంది. నా సంగతేమిటీ? ధైర్యం కూడ గట్టుకుని నిజం చెప్పేస్తే ఎలా? మహా అయితే తిడ్తుంది... ఏడుస్తుంది.. సంజూని కూడా తిడ్తుంది.... అంతేగా!

'చెప్పేద్దాం!' అని లైట్ ఆఫ్ చేసి దుప్పటి గుండెల దాకా కప్పుకుని 'మందారా.. నువ్వు నిశ్చింతగా పడుకో!' అని నాకు నేనే చెప్పుకున్నాను.

కానీ అన్నీ మనం అనుకున్నట్లు అయితే జీవితం ఎందుకవుతుందీ?

**(ఇంకా వుంది)**




# ఎందుకీ సందె గాలి?

-బలభద్రపాత్రుని రమణి

10

**తెల్లవారు జామున కల... ఎవరో నా చెంపలు స్పృశిస్తున్నారు... పెదాల మీద గరుకు స్పర్శ!... నుదురు మీద వేళ్ళ కదలిక... కళ్ళు తెరిస్తే ఆ తీపి కరిగి పోతుందేమో అని అలాగే పడుకున్నాను.. చెవి దగ్గర తడితడిగా పెదవుల స్పర్శ... ఎవరో మంద్రంగా పిల్లనగ్రోవి ఊదినట్లు నా చెవిలో... 'మందారా' అని పిలుస్తున్నారు!**



కళ్ళు తెరవాలనే ఉంది. కానీ సాధ్యం కావడం లేదు. గుండెల మీద ఎవరిదో మొహం... నా చేత్తో తడిమాను. ఆ జుట్టు నాకు పరిచయం... ఈ పెదవుల రుచి నాకు తెలిసిందే... ఆ కంఠం నాకు ప్రాణప్రదమైనది! తెరవలేక తెరవలేక కళ్ళు తెరిచి చూస్తే... నా గుండెల మీద గెడ్డం ఆన్చి... నా కళ్ళల్లో కళ్ళు పెట్టి చూస్తూ... సంజయ్!

•••

గతంలోంచి బయటపడి రమ్యకోసం వెదికాను.

రమ్య చెయ్యి పట్టుకుని నేను హడావిడిగా లాక్కెళ్ళాను.

"ఏంటి మందారా? ఏమైందీ?" అని నిద్ర మత్తులో విసుగ్గా అడిగింది.

"అవతల నీ జీవితం నాశనం అవుతోంది. ఆ ధనుష్ గాడు నీ మొహం మీద యాసిడ్ పోస్తానంటున్నాడు. ఓ వైపు మీ అమ్మా నాన్నా ఈ విషయం తెలిస్తే ప్రాణాలు తీసుకుంటారు" అన్నాను.

"వాణ్ణి సీరియస్‌గా తీసుకోనక్కర్లేదు అని చెప్పాగా... శంకర్‌దాదాకి చెప్పి వాడి కాళ్ళు విరగ్గొటిస్తే..."

"నోర్ముయ్.." అంత గట్టిగా అరుస్తానని నేను కూడా అనుకోలేదు!

'ఏవిటే? సినిమాలు చూసి అదే జీవితం అనుకుంటున్నావా? ప్రతి వాడితో తిరగడం, అక్కడా ఇక్కడా చేతులేస్తే వేయించుకోవడం, ఫొటోలు ఫేస్‌బుక్‌లో అప్‌లోడ్ చేయించుకోవడం, ఆ తరువాత నిన్ను జస్ట్ ఫ్రెండ్‌గా చూశాను. సారీ! అని ఇంకోడితో 'లవ్వు'... మొదటివాడు ఎదురు తిరిగితే కిరాయి గూండాలకి చెప్తారా? ఆ కిరాయి గూండాలు ఆ తరువాత నిన్ను వదుల్తారా? వాడు మాత్రం మగాడు కాదూ? నీలాంటి దాన్ని చులకనగా చూసి ఎడ్వాంటేజ్ తీసుకోరూ? రేపు వాడు నిజంగానే నీ మొహం మీద యాసిడ్ పోస్తే... ఒక్కసారి ఈ యాసిడ్ దాడుల్లో గాయపడి ప్రాణాలు పోయిన అమ్మాయిల్ని గుర్తు తెచ్చుకో... ఎంత నరకం? కన్న వాళ్ళకి ఎంత కడుపు కోత?"

రమ్య మొహంలో మొదటిసారి భయం చూశాను.

"అప్పో సప్పో చేసి మిమ్మల్ని పెద్దవాళ్ళు కాలేజీలకి పంపించేది ఇందుకా?"

"మీరెప్పుడూ ఇలాంటి పనులు చెయ్యలేదా? వయసులో ఉన్న వాళ్ళు ప్రేమించుకోరా?" రమ్య రోషంగా అడిగింది.

"ప్రేమ... ఏవన్నావ్? ప్రేమా? బాగ్స్ భుజాన వేసుకుని, కాలేజీ బంక్ కొట్టి, చీకట్లో సినిమా హాల్లో బోయ్‌ఫ్రెండ్ మిమ్మల్ని అక్కడా ఇక్కడా తగుల్తుంటే, లవ్ పుట్టేస్తుందా? చదవాల్సిన పరీక్షలూ, అమ్మా నాన్నల కలలూ, జీవితంలో ఏంబిషన్స్ ఇవన్నీ తుంగలో తొక్కి, వాడి కాలు తొక్కడం, వాడు మీ భుజాల మీదుగా చేతులు కిందకి జార్చి చీకట్లో నొక్కడం... ఇదేనా ప్రేమంటే? ఇంకా లైఫ్‌లో 'ఓనమా'లు దిద్దుకోకుండానే, గ్రంథం మొత్తం చదివేసిన ఫీలింగ్ నీకు?"

అది మాటలు రానట్లు చూస్తూ ఉండి పోయింది.

"అడిగావుగా... చెప్తా విను! నీకు వచ్చినలాంటి రొమాంటిక్ ఫీలింగ్స్ నాకూ వచ్చేవి... ఆ వయసులో ఉన్న ప్రతి ఆడపిల్లకీ వస్తాయి... కానీ అద్భుతమైన ఆ యవ్వనపు రసస్పందన, ప్రేమ అనే మకరందం అందుకోవాలంటే, పువ్వు పుష్పించాలి... మొగ్గలోనే అందుకోవాలీ, జుర్రుకోవాలీ అనుకుంటే బలవంతంగా మొగ్గని రేకులు చిదిపినట్టే... అది జీవితంలో వికసించదు. నేల రాలిపోయి నలుగురి కాళ్ళ కిందా నలిగి పోతుంది. వచ్చీరాని యవ్వనంలో తొందరపడి కాలుజారిన చాలామంది ఆడపిల్లల కథలు ఇవే.."

అంత ఘాటుగా, కోపంగా నేను మాట్లాడాకా

రమ్యలో మార్పు వచ్చింది.

"ఇప్పుడేం చేద్దాం మందారా... అక్కా?" అంది తడబడ్తూ.

"నాతోరా" చెప్పాను.

●●●

వరదాచారి గారు నేను చెప్పినదంతా శ్రద్ధగా విన్నారు.

ఆయన ఐ.పీ.ఎస్ ఆఫీసర్. ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ చీఫ్ ఇన్‌చార్జ్‌గా వచ్చారు. మా క్లాస్‌మేట్ వకుళ నాన్నగారు.

చాలా నిదానంగా రమ్య వైపు చూశారు.

"నీ ఫోటోలూ, నీకు సంబంధించిన వీడియోలూ, వగైరా ఆ అబ్బాయి.. అదే ధనుష్ దగ్గర ఉన్నాయా?" అడిగారు.

"ఫొటోలు... సెల్‌లో తీసినవి..." అంది రమ్య.



"అ అబ్బాయి తండ్రి ఏం చేస్తాడో, ఇల్లు ఎక్కడో డీటైల్స్ తెలుసా?" అడిగారు.

రమ్య చెప్పింది.

"ధనుష్ చదువులో ఎలా ఉంటాడూ?" అడిగారు.

"జస్ట్ ఏవరేజ్" అంది.

"హూ" నవ్వారాయన.

"ఫోన్ నెంబర్ చెప్పండి ధనుష్‌ది" నేను చెప్పాను.

"సరే... వెళ్ళిరండి.. ఇంక మీ జోలికి రాడు" అన్నారాయన.

"చాలా థాంక్స్ అంకుల్" చేతులు జోడించి, రమ్యని మోచేత్తో పొడిచాను నమస్కారం చెయ్యమని.

"మందారా నువ్వు వాడి మాటలు రికార్డ్ చేసి చాలా మంచి పని చేశావమ్మా... మా డిపార్ట్‌మెంట్‌కి పని కొస్తావు" ఆయన నవ్వారు.

మేము బయట కొస్తుంటే "అక్కా.. నువ్వు వాడి మాటలు రికార్డ్ చేశావా?" ఆశ్చర్యంగా అడిగింది రమ్య.

"రమ్యా... నీ శంకర్‌దాదా కన్నా వరదాచారి గారు బెటర్‌గా డీల్ చేస్తారు. కానీ మధ్యలో వినయ్ లైఫ్‌ని రిస్క్‌లో పడేశావు.... అతన్ని జాగ్రత్తగా ఉండమని హెచ్చరించు" అన్నాను.

"అలాగే అక్కా" అంది వినయంగా.

●●●

మళ్ళీ నా ప్రేమ గుర్తొచ్చింది!

"సంజూ..." అన్నాను నిద్ర మత్తులో, నా గుండెల మీదుగా ముఖాన్ని తెచ్చి, కళ్ళల్లో కళ్ళుపెట్టి చూశాడు. నేను ఆశ్చర్యంగా అతని మొహాన్ని నా రెండు చేతుల్తో పట్టుకున్నాను.

"నువ్వేనా?" అడిగాను.

"నీ 'నేనే' చెప్పాడు.

ఆ తరువాత నేనేమీ అనే పరిస్థితి లేదు! అతని పెదవులు నా పెదవులని మాట్లాడనియ్య లేదు.

వేకువ తెల్లబోతూ చూస్తుంటే, చీకటి చిన్నబోయి జారుకుంది.

అతని ముఖాన్ని నా నుండి విడదీసి, అతని జుట్టుని చెరిపి "ఏయ్! ఎలా వచ్చావ్ ఇంత త్వరగా? ఫోన్ అయినా చెయ్యలేదే?" అన్నాను.

"రావలసి వచ్చింది. ఆప్తుల కోసం" అన్నాడు.

నాకు షాక్ కొట్టినట్లుగా శాలూ గుర్తొచ్చింది. ఇతను అది రమ్మంటే వచ్చాడు, నా కోసం కాదు. అనిపించింది. సన్నగా ఈర్ష్య నన్ను చుట్టేసింది.

"నిద్ర లే... కళ్ళు తెరు" అన్నాడు.

"అసలు నిద్రపోతేగా?" అని ఆవలిస్తూ లేచి కూర్చున్నాను.

"కాఫీ ఇవ్వు" అన్నాడు.

నేను కిచెన్‌లోకి వెళ్ళేసరికి డికాషన్ తీసి, పాలు కాస్తూ అల్కా కనిపించింది!

వాస్తవం నా కళ్ళ ముందు ఆడింది.

"అయ్యో... మీకు ఎందుకు శ్రమ?" అన్నాను.

"నాకు పని చెయ్యకపోతే తోచదమ్మా" అంది.

"మందారా... షాంపూ... ఏది ఇందులో?" అంటూ కిచెన్‌లోకి వచ్చిన సంజయ్‌ని చూసి ఆవిడ విస్తుపోయింది.

## జరిగిన కథ

పెళ్ళికాని అందమైన సాఫ్ట్‌వేర్ ఇంజనీరు మందారమాల. యూఎస్‌లో స్నేహితురాలు శాలినీ ఇంటికి వెళ్ళినప్పుడు అక్కడ సంజయ్ మందారమాల హృదయాన్ని ఆకట్టుకుంటాడు. ఇండియా వచ్చేశాక సంజూతో మందారకు ఇంటిమసీ పెరుగుతుంది. సంజయ్ ఫోన్‌లో రొమాంటిక్‌గా మాట్లాడతాడు. తర్వాత అతడు యూఎస్ నుంచి ముంబయ్‌లో మందార ఫ్లాట్‌కి రావడం, వాళ్ళిద్దరూ మున్నార్ వెళ్లడం, ఒక్కటైపోవడం కలలోలా జరిగిపోతుంది. యూఎస్ తిరిగి వెళ్ళినప్పటి నుండీ మందారకు సరిగ్గా ఫోన్ చేయడం మానేస్తాడు. సంజూ కూడా అందరిలాంటి వాడేనా? ఆడదానికి ప్రేమ ఒక శాపం అని ఏడుస్తుంది మందార. ఇంతలో యూఎస్ నుండి శాలూ వస్తుంది. 'సంజూతో నా పెళ్ళి సంగతి గురించి నువ్వే మాట్లాడాలి మందారా!' అని శాలూ అడగ్గానే షాక్ తింటుంది మందార. సంజూని శాలూకి తాను త్యాగం చెయ్యాలా? సందిగ్ధంలో పడుతుంది మందార. ఇంతలో శాలూ తండ్రి సంజీవరావుని ఆసుపత్రిలో జేరుస్తారు. శాలూకి ఆమె సవతి తల్లి అల్కాకి సయోధ్య కుదురుస్తుంది మందార. అల్కా అంటే ఆమెకు సదభిప్రాయం ఏర్పడుతుంది. ఆ తర్వాత....

"సంజయ్... శాలూ ఫ్రెండ్... అదే మా ఇద్దరికీ ఫ్రెండ్... అమెరికా నుండి వచ్చాడు" అన్నాను.

నేను నా 'ఉడ్ బీ' అని పరిచయం చేస్తే, శాలినీ కూడా ఓ గంట తరువాత అదే చెప్తూ పరిచయం చేస్తుందేమోనని భయం వేసింది!

బ్రేక్‌ఫాస్ట్‌కి ఏం చేద్దాం అని ఆలోచిస్తుంటే, అసలు సంజూ ఇంట్లో తినొద్దంటాడేమో... నన్ను సెలవు పెట్టెయ్యమంటాడేమో అని అతనికోసం వస్తే అప్పుడే స్నానం చేసేసి, డ్రెస్ అప్ అయి, బుద్ధిగా లాల్చీ పైజమాలో కూర్చుని అల్కాతో మాట్లాడుతున్నాడు.

నేను బయటికి రాగానే "మేం ఇద్దరం శాలూ దగ్గరకి వెళ్తున్నాం, రాత్రంతా ఏం హైరానా పడిందో ఏమో ఒక్కతే... నువ్వు ఆఫీస్‌కి వెళ్ళిపో" అన్నాడు.

అల్కా లేచి తన హేండ్ బ్యాగ్‌తో రెడీగా నిలబడింది.

నన్ను రమ్మని మాట వరసకి కూడా అనలేదు. "కారు తీసుకెళ్తావా?" అన్నాను.

"వద్దు... నీకు ఇబ్బంది... ఆప్ ఆయియే" అన్నాడు అల్కాతో.

ఇద్దరూ వెళ్ళి పోతుంటే, బాల్కనీలో నిలబడి చూశాను.

శాలూ అతన్ని చూడగానే పరిగెత్తుకొచ్చి కౌగలించుకుంటుంది. అది నాకు తెలుసు! ఆ ఇబ్బంది తప్పించుకోవడానికి ఇలా చేశాడా అనుకున్నాను!

"ఈ రోజు కూడా రారనుకున్నాను" అంది నీతూ నన్ను చూసి.

"నీతూ నిన్న కథలో హీరోయిన్ తన బావ కోసం, ప్రేమించిన వాడిని మోసం చెయ్యడం కరెక్టేనా?" అడిగాను.

"మోసం కాదు.. కరెక్ట్ సెలక్షన్! మన కోసం పడి ప్రాణాలు వదిలే వాళ్ళున్నప్పుడు 'వన్ నైట్ స్టాండ్'కి ఎందుకు ఇంపార్టెన్స్ ఇవ్వాలి?" అంది.

'వన్ నైట్ స్టాండ్' ఆ మాట నాకు గుచ్చుకుంది. నిజంగా మాదీ అంతేనా? డీప్ లవ్‌కాదా?

నేను అతన్ని ప్రేమించాను... మరి అతను?

శాలూ అతని భుజం మీద వాలి ఉంటుంది... అతను ఆమె తల నిమురుతూ "శాలూ... నేను వచ్చాగా... ఇంక అన్నీ నేను చూసుకుంటా, దిగులు పడకు" అంటాడు.

"రా... డాడీకి మన విషయం చెప్దాం... ఆయన జబ్బు చిటికెలో మాయం అవుతుంది...." అని అతని చెయ్యి పట్టుకుని లోపలికి తీసుకెళ్తుంది.

అల్కా, అంకుల్ తల దగ్గర నిలబడి ఉంటుంది.

శాలినీ "డాడీ... సంజూ వచ్చేశాడు! ఇతనే నా 'ఉడ్ బీ' అంటుంది".

అంకుల్ మొహంలో వెలుగొస్తుంది. అల్కా వైపు చూస్తాడు.

ఆమె నవ్వుతుంది.

శాలిని చేతిని సంజూ చేతిలో పెడ్తాడు. తల్లి దండ్రులుగా తమ వంతు బాధ్యత తీర్చుకున్నందుకు ఆ ఇద్దరూ ఆనందంగా చూస్తారు. అల్కా తన కళ్ళు తుడుచుకుని అంకుల్ కళ్ళు తుడుస్తుంది.

"క్యాంటిన్‌కి వెళ్దామా?" నీతూ నా భుజం మీద చెయ్యి వేస్తూ అడిగింది.

"నా కడుపు నిండిపోయినట్లుంది..." అన్నాను. ఎందుకో ఈ ఆఫీస్‌లోంచి రోడ్డు మీదకి పరిగెత్తుకెళ్ళి 'ఈ ప్రేమలన్నీ ట్రాష్' అని అరవాలనిపించింది.

అంతలో వివేకం హెచ్చరించింది. సంజూ నన్నేం మోసం చెయ్యలేదు! శాలిని తండ్రితో అసలేం చెప్పాడో కూడా తెలీదు! ఎందుకు నాకీ బాధ? ఏవిటీ దుఃఖం?

నేను 'ఎక్స్‌ట్రా ఆర్టిస్టుని: శాలినీ, సంజయ్ హీరో హీరోయిన్లు! ఆంటీ అంకుల్ సపోర్టింగ్ ఆర్టిస్ట్స్! ఈ ఆలోచన నన్ను కాల్చేస్తోంది.

"ఏదో ఒకటి తిందాం... కమ్" నీతూ బలవంతం చేసింది.

సమోసా తింటుంటే, మనసేకాదు, నోరూ చేదుగా మారింది!

"వద్దు" ప్లేట్ దూరంగా తోసేశాను.

నా సెల్ మోగుతోంది. ఆత్రుతగా దాని కోసం బ్యాగ్ అంతా వెతికాను. వినిపిస్తోందే కానీ, కనిపించదు. ప్రతి సెకనూ ఒక యుగంలా అనిపిస్తోంది.

సెల్ కనిపించింది. అది శాలూ నెంబర్. ఎంతో నిరుత్సాహంగా అనిపించినా, తీసి "హలో" అన్నాను.

"మందారా..." అని శాలూ ఏడుస్తోంది.

"ఏమైందే?"

"డాడీ ఈజ్ నో మోర్!" అది వెక్కిళ్ళు పెట్టి ఏడుస్తోంది. అప్రయత్నంగా నాకూ ఏడుపొచ్చేసింది!

●●●

ఎన్నో కథలకి ముగింపులు మార్చి, సడెన్‌గా జీవితాలను ఒక మలుపు తిప్పి... సంజీవరావు అంకుల్ ఈ లోకం నుండి శాశ్వతంగా తప్పుకున్నాడు.

●●●

సంజయ్ వచ్చే దాకా అంకుల్ మాట్లాడుతూనే ఉన్నారట. ఇతన్ని చూసి, దగ్గరకి పిలిచి "శాలూ అంతా చెప్పింది... దాన్ని నువ్వే బాగా చూసుకోవాలి..." అని శాలూ చేతిని సంజూ చేతిలో పెట్టారట. మళ్ళీ చాతీనొప్పి వచ్చిందట. డాక్టర్ వచ్చి చూసి గుండె ఆగిపోవడంతో షాక్స్ పెట్టారట. అయినా ఆయన చలనం లేకుండా అల్కా వైపు చేతిని చాపి, ఆమె కళ్ళల్లోకి చూస్తూ నిశ్చలంగా ఉండిపోయారట. అల్కాని పట్టుకోవడం ఎవరి తరం కాలేదు.

ఆమె దుఃఖం ఎవరు మాత్రం తీర్చగలరు? ఆమె మళ్ళీ ఒంటరిదై పోయింది.

నేను వెళ్లేసరికే బాడీని మార్చురీలో పెట్టారు. హైదరాబాద్ తీసుకెళ్ళడం గురించి సంజూ, శాలూ మాట్లాడుకుంటున్నారు.

జరిగినదంతా ఏడుస్తూనే అల్కా నాతో చెప్పింది. అంటే శాలినీ, సంజయ్‌ల పెళ్ళి విషయం విని, అంకుల్ నిశ్చింతగా పోయారన్నమాట!

సంజయ్ వైపు చూశాను. బిజీగా ఎవరితోనో ఫోన్‌లో మాట్లాడుతూ, శాలినీని దగ్గరకి తీసుకుని ఓదారుస్తూ కనిపించాడు. నన్ను పట్టించుకోలేదు.

**శాలినీ తండ్రి పోతూపోతూ ఆమె చేతిని సంజూ చేతిలో పెట్టి తృప్తిగా చనిపోయాడు. యూఎస్ నుండి వచ్చిన సంజూ శాలూ వెంటే ఉన్నాడు! మందారను పట్టించుకోలేదు. కిచెన్‌లో గిన్నెలన్నీ విసిరికొట్టింది మందార. నీతూ ఫోన్ చేస్తే ఆఫీసుకు రాను అని బ్లంట్‌గా సమాధానం చెప్పింది. సంజూ విషయంలో శాలినీకి ఉన్నంత నమ్మకం మందారకు లేదు. ఎందుకని? సంజూ నిజంగా మందారను పట్టించుకోవడం లేదా? లేక మందార అతన్ని సరిగా అర్థం చేసుకోలేదా?**

"సంజూ వస్తే, అన్నీ అతనే చూసుకుంటాడు..." అని శాలిని అనడం నాకు గుర్తొచ్చింది.

అల్కాని ఓదారుస్తూ ఆమె పక్కన కూర్చున్నాను.

"నా బిడ్డ దురదృష్టవంతుడు" అంది ఆమె.

●●●

మనిషి పోవడం దుఃఖ కారణమే. తండ్రి పోవడం, భర్త పోవడం చాలా బాధాకరం. వాళ్ళ దుఃఖం నేను కాదనలేను. కానీ, ఎదురుగా నా కళ్ళ ముందే సంజూ నాకు సంబంధించిన వ్యక్తిలా కాక చాలా పరాయిగా కనిపిస్తూ, శాలినీని, అల్కానీ తీసుకుని బాడీతో బాటు టాక్సీలో హైదరాబాదు వెళ్తూ, ఒక్కసారి కూడా 'నువ్వూ వస్తావా?' అని అడగక పోవడం, నన్ను పట్టించుకోక పోవడం, ఇంకా బాధాకరం.

ప్రేమ ఎంత నరకమో తెలియాలంటే, ప్రేమలో పడడం తప్ప గత్యంతరం లేదు!

టాక్సీ స్టార్ట్ అవబోతుంటే "సంజూ" అని పిలిచాను. "మందారా థాంక్స్ ఫర్ ఎవ్రిథింగ్... టేక్ కేర్" అన్నాడు.

"థాంక్స్" అన్న ఒక్క ముక్కతో బంధం తుంచేశాడా? చనిపోతున్న వ్యక్తికి ఇచ్చిన మాటకు కట్టుబడి జీవితాంతం శాలినితో ఉండి పోతాడా? అనిపించింది.

శాలినీని దగ్గరగా తీసుకుని కూర్చున్నాడు. శాలిని దుఃఖంతో నాకు చెయ్యి చూపించింది.

అల్కా కళ్ళు మూసుకుని ధ్యానంలో ఉంది.

సంజయ్‌నే చూస్తున్నాను. అతను శాలిని కళ్ళు తుడుస్తున్నాడు. నా వైపు చూడలేదు.

●●●

ధనుష్ తండ్రి వచ్చాడని రమ్య రహస్యంగా నా చెవిలో చెప్పింది.

నేను ఉలిక్కిపడి నా తలపుల్లోంచి బయటపడి, "బాబాయ్ ఉన్నారా?" అడిగాను.

"నాన్నతోటే మాట్లాడుతున్నాడు" అంది.

నేను హడావిడిగా బయటకి వెళ్ళాను.

ఆయన బట్టతలతో నడి వయసులో బక్కపలచగా ఉన్నాడు. చూడగానే మర్యాదస్తుడే అనిపించాడు.



సాధారణంగా హీరోయిన్లు పెళ్ళి మాట అడిగితే 'ఇప్పుడే కాదు' అంటూ సింపుల్‌గా తప్పించుకుంటారు. కానీ కాజల్ మాత్రం ఉన్నది ఉన్నట్టు చెప్పేస్తోంది. తనకు సరైన వాడు దొరకకపోవడం వలనే ఇంత వరకూ పెళ్ళి

## సరైనవాడు దొరకలేదట!

చేసుకోలేదట! కరెక్ట్ పర్సన్ కనిపిస్తే వెంటనే చేసుకుంటానని అంటోంది. పెళ్ళయిన తరువాత కూడా నేను నటిస్తాను కాబట్టి నా పెళ్ళి గురించి ఎవరూ అతిగా ఆలోచించకండి అంటూ సలహా ఇస్తోంది.

కళ్ళు ఎర్రగా ఏడ్చినట్లు ఉన్నాయి.

"బాబూ... నేను వాడికి బుద్ధిచెప్తాను.. పోలీస్ దెబ్బలు ఓర్చుకోలేడు. కేసు వెనక్కి తీసుకోండి. మీ కాళ్ళు పట్టుకుంటాను" అంటున్నాడు.

"ఏవిటిదంతా?" బాబాయ్‌కే అర్థం కావడం లేదు. పిన్ని చాలా కంగారుపడి, తలుపులు దగ్గరగా వేస్తూ, "రమ్యా... ఈయన ఏవంటున్నారూ?" అంది.

బయట ఇంకా చాలామంది చుట్టాలున్నారు. తాతయ్య దగ్గు వినిపిస్తోంది. పెద్దాయనకి తెలిస్తే తట్టుకోలేడు. విజయత్తకి ఆరాలెక్కువ. తెలిస్తే ఊరంతా టాంటాం చేస్తుంది. పరిస్థితిని ఎలా హాండిల్ చెయ్యాలో నాకు తెలీడం లేదు!

"బాబాయ్... నేను చెప్తాను" అని ముందుకి వెళ్ళాను.

"ధనుష్ రమ్య వెంట పడ్తున్నాడు. అది వేరే ఇంకెవరినైనా పెళ్ళి చేసుకుంటే, మొహం మీద యాసిడ్ పోస్తా అన్నాడు. నేను అతన్ని బుజ్జగించి, బతిమాలి చూశాను. వినలేదు. అందుకే ఉమెన్ ప్రొటెక్షన్ సెల్‌లో కేసు పెట్టాం" అన్నాను.

"ఏదో తెలీనితనం! నేను బుద్ధి చెప్పుకుంటాను. ట్రాన్స్‌ఫర్ చేయించుకుని, వేరే స్టేట్‌కి వెళ్ళిపోతాం తల్లీ. ఇంక మీ అమ్మాయి పేరే ఎత్తకుండా చూస్తాను. వాళ్ళమ్మ హార్ట్ పేషంట్... కనికరించండి!" ఆయన చేతులు జోడించి అడుగుతున్నాడు.

బాబాయ్ నా వైపూ ఆయన వైపూ అయోమయంగా చూస్తున్నాడు.

నేను "అలాగే... నేను వరదాచారి అంకుల్‌తో మాట్లాడ్తాను... కానీ మనం ముందు ధనుష్‌ని కలవాలి... అతనిలో మార్పు వచ్చిందో లేదో నేను చూడాలి. అప్పుడే కంప్లైంట్ వాపసు తీసుకుంటాను" అన్నాను.

"అలాగే... వెళ్దాం రా తల్లీ... నేను కారు తెచ్చాను" అన్నాడాయన.

"మందారా... ఇంకా పిల్ల పెళ్ళయి అత్తారింట్లో గృహ ప్రవేశం చెయ్యలేదు! ఇంతలోనే ఈ ఉపద్రవం, పోలీస్ కేసులూ, గొడవలూ ఏవిటి? నాకేం బోధ పడడం లేదు" అన్నాడు బాబాయ్.

"రమ్యదేం తప్పులేదు. నేను చూసుకుంటాగా... మీరు వర్రీ కాకండి బాబాయ్" అన్నాను.

రమ్య ఏడుస్తూ "ఐ యామ్ సారీ అక్కా" అని నన్ను చుట్టేసింది. జరిగిన వాటికి బెదిరిపోయినట్టుంది. పెద్దగా ఏడవడం మొదలెట్టింది.

"ష్... అందరూ వింటారు... ఊరుకో" అని దాన్ని ఊరుకోపెట్టి, నేనూ అన్నయ్యా మా కార్లోనే వస్తాం అని ధనుష్ తండ్రిని ఫాలో అవమని పోలీస్ స్టేషన్‌కి బయలుదేరాం.

జరగబోయే పరిస్థితులను ఊహించలేక తప్పటడుగులు వెయ్యడం ఈ వయసులో సినిమా పాటకి స్టెప్పులు వెయ్యడం అంత ఈజీ!

ధనుష్‌కి వాస్తవం తెలియచేశారు అప్పటికే స్టేషన్‌లో. అతను తల ఎత్తలేదు. తలవంచుకుని అన్నింటికీ తల ఊపాడు.

"లైఫ్ అంటే మూడు గంటల్లో అయిపోయే సినిమా కాదు. మీరు చేసే ప్రతి పనీ మీ ఫ్యామిలీ మీద ఎఫెక్ట్ చూపిస్తుంది. మీ అమ్మా నాన్నల మొహాలు చూడు" అన్నాను.

ధనుష్ కన్నీళ్ళతో తండ్రి వైపు చూశాడు. ఆయన కొడ్తాడు అనుకున్నాను. కానీ, ఏడుస్తున్న కొడుకుని దగ్గరకి తీసుకుని కౌగలించుకున్నాడు. ఇంతకన్నా 'చెప్పు దెబ్బ' ఏవుందీ? కన్నవాళ్ళ ప్రేమని ఈ తరం అర్థం చేసుకోగలదా?

అన్ని సంతకాలూ అయి మేం వచ్చేస్తుంటే "సారీ" అన్నాడు ధనుష్ నాతో.

"వెళ్ళు వెళ్ళి కాళ్ళ మీద పడు.. నీ ఫ్యూచర్ నాశనం అయిపోకుండా ఆ అమ్మాయి కాపాడింది" అన్నాడు వాళ్ళ నాన్న.

నేను ఆగి ధనుష్ భుజం మీద చెయ్యివేశాను. "ఆవేశం స్థానంలో ఆలోచన పెంచుకో... ప్లీజ్ నీ లైఫ్ చాలా వాల్యుబుల్... ఇలాంటి అర్థం లేని పనుల కోసం నాశనం చేసుకోకు" అన్నాను.

అతను కన్నీళ్ళు కార్చాడు.

మేం కారు ఎక్కాక కూడా నేనింకా చాలా ఎమోషనల్‌గానే ఉన్నాను.

అన్నయ్య నా చేతి మీద చెయ్యివేసి "రిలాక్స్ బుజ్జీ" అన్నాడు.

"రమ్య ఎందుకింత వరకూ తెచ్చుకుంది?" ఆ ధనుష్ నిజంగానే దాన్ని ఏమైనా చేసి వుంటే... దాని జీవితం ఏమయ్యేది?... ఛ! బుద్ధిలేని పనులు?" బాధగా అన్నాను.

అన్నయ్య పెదవుల మీద చిరునవ్వు మెరిసింది. "నీలో ఇంత ఆలోచనా, తెలివీ ఎక్కడివిరా? ఎంత ఆరిందాతనం?... నీ గురించి నేనింక బెంగపడేదేమీ లేదు! ఐ హేవ్ కాన్ఫిడెన్స్ ఆన్ యూ" అన్నాడు.

అన్నయ్య వైపు చూశాను. చాలా గిల్టీగా అనిపించింది. ఈ కాన్ఫిడెన్స్‌కి నేను అర్హురాలినా? నా జీవితం కూడా నేను చింపుకుని కూర్చున్నాను. కుట్టడానికి

## మంచిమాట

సంకలనం: శివసతీపురం శర్మ

✡ *లక్షోప్యేహి సర్వపాతకానామాగమనద్వారమ్.*

అన్ని పాపాలూ వచ్చి చేరే ద్వారం లంచం.

✡ పక్కన అడవిలేని పర్వతాలు వికారంగా కనిపించడమే కాదు, అవి భూగోళానికి అనారోగ్య సంకేతాలు.

-డా. ఈ. ఫైఫర్

✡ నేర్పు భగవంతుడు ఇచ్చిన వరం. వినయంగా ఉండాలి. కీర్తి మనుషులు ఇచ్చేది. కృతజ్ఞతతో ఉండాలి. నిన్ను నువ్వు చేసుకునేది మోసం. జాగ్రత్తగా వ్యవహరించాలి.

-జాన్ ఉడెన్

✡ పెద్ద పెద్ద కలలు కనాలి. అయితే వాటిని చాలా చిన్నగా ప్రారంభించాలి. గొప్ప కళాకారులందరూ పియానో దగ్గర కూర్చున్న తొలి రోజునే గొప్ప పాటలు పాడలేదు.

-కెవిన్ ఓ రూర్కీ

శ్లో॥ *ఉద్యోగం కలహః కండూః, ద్యూతం మద్యం పరస్త్రీయః!*
*ఆహారో మైథునం నిద్రా, సేవనాత్తు వివర్ధతే!*

అధికారం, తగవు, దురద, జూదం, తాగుడు, పరస్త్రీ కాంక్ష, తిండి, మిథునచర్య, నిద్ర...ఇవన్నీ సేవించిన కొలదీ అంటే...అనుభవించిన కొలదీ వాటి పట్ల తృప్తి కలగదు కదా, ఇంకా ఎక్కువ కావాలనిపిస్తాయి.

శ్లో॥ *దాతా దరిద్రః, కృపణో ధనాఢ్యః*
*పాపీ చిరాయుః, సుకృతీ గతాయుః!*
*రాజా஽ కులీనః, సుకులీ చ భృత్యః*
*కలౌ యుగే షడ్గుణ మాశ్రయంతి.*

దాత దరిద్రుడు కావడం, లోభి ధనవంతుడు అవడం, పాపిచిరాయువు కావడం, పుణ్యశీలుడు అల్పాయుష్కుడవడం, హీనకులుడు రాజు కావడం, ఉత్తమకులీనుడు సేవకుడు అవడం...ఈ ఆరు లక్షణాలూ కలియుగానికి సహజం.

ప॥ *పెద్దలమంచును రాజుల*
*వద్దనుగూర్చుండి నీచవాక్కులు బలికే*
*పెద్దలు భువిలో పీతిరి*
*గద్దలురా కుందవరపు కవిచౌడప్పా!*

మేం పెద్ద మనుషులం అంటూ రాజుల దగ్గర చేరి, వారికి నీచమైన మాటలు చెప్పేవాళ్ళు పెద్దలా? కాదు కాదు, వాళ్ళు ఈ భూమి మీద పీతిరి గద్దలు అంటాడు కవి చౌడప్ప.

ప॥ *మౌనముచేత మూగయు, స మంచితవక్త్రప్రలాపి, చెంగటం*
*బూని వసింప దిట్ట దమముందట దవ్వగ నుండెనేని శా*
*లీనుడు, దాల్మి భీరు డవలిప్తుడు దాలిమిలేని బంటు, భూ*
*జానుల సేవ దుష్కర మ సాధ్యము యోగులకైన నిద్ధరన్!*

సేవకుడు మితభాషి అయితే వాణ్ణి మూగవాడు అంటారు. చక్కగా మాట్లాడితే మాటకారి అంటారు. దగ్గరగా ఉంటే నేర్పరి అంటారు. దూరంగా ఉంటే చేతగాని వాడు అంటారు. ఓర్పుగా ఉంటే పిరికివాడంటారు. మాట పడకపోతే రౌడీ అంటారు. ఈ భూమి మీద సేవకుడు ఎలా నడుచుకోవాలో యోగులకు కూడా అర్థం కాదు.

వీలా?

"ఎవరూ తెలివైన వాళ్ళు ఉండరు అన్నయ్యా... ఎక్కడో అక్కడ తప్పటడుగు వేస్తాం" అన్నాను.

"తప్పు చెయ్యడానికి అర్హత... ఏవీ తెలీని వయసు! నువ్వు అది దాటి మెచ్యూరిటీ వైపు వచ్చేశావు" అన్నాడు అన్నయ్య.

'తప్పు' చెయ్యడానికి వయసు ప్రతిబంధకమా? అన్నయ్యకి ఏం తెలీదు. ఏ వయసులో అయినా 'తప్పు'లు జరుగుతాయి.

రమ్య పద్దెనిమిదికి... నేను ముప్పైకి సంజీవరావు అంకుల్ డెబ్బైకి... వయసు తప్పుని ఆపగలదా?

మేం ఇంటి కొచ్చేశాక కూడా రమ్య విషయం కళ్ళతో తప్ప మేం బాబాయ్, పిన్నిలకి ఏం చెప్పలేదు.

రమ్య తలుపులు వేసుకుని ఏడుస్తోంది. ఎంత ప్రమాదం దాటిందో దానికి ఇప్పుడు తెలుస్తోంది!

సౌమ్య అత్తవారింట్లో గృహప్రవేశం, సత్యనారాయణ వ్రతమంట. అందరూ వెళ్ళారు. పిన్ని నన్ను రమ్మని చాలా అడిగి, నేను అలసిపోయాను అనడంతో వదిలిపెట్టి వెళ్ళిపోయింది.

రాధ పిన్ని కూడా నాతో బాటు ఉండిపోయింది. వాళ్ళంతా వెళ్లాక రాధ పిన్ని "మందారా మనం సౌమ్య గది సర్దాలి...రా" అంది.


"ఇప్పుడెందుకు పిన్నీ... ఇప్పుడేగా కాస్త సావకాశం దొరికింది" బద్ధకంగా అన్నాను వేళ్ళు విరుచుకుంటూ.

"అయ్యో... నీకెలా చెప్పాలీ? రేపు శోభనం కదా. అది మళ్ళీ సాయంత్రానికి మొగుడితో వస్తుంది. మళ్ళీ ఓ ముప్పై మంది భోజనాలకి అవుతారు. దంపత తాంబూలాలూ అవీ ఉంటాయి... పురోహితుడు పదకొండుంపావుకి అనుకుంట.. ముహూర్తం పెట్టాడు" అని గుసగుసగా చెప్పింది.

నాకు వినడానికే చాలా సిగ్గుగా అనిపించింది. "అసహ్యంగా అందరూ గదిలోకి వెళ్ళి తాంబూలాలు అందుకుంటారా? పైగా ఆ పనికి ముహూర్తం కూడానా? ఏవిటిది పిన్నీ? ఈ రోజుల్లో కూడా?" చిరాగ్గా అన్నాను.

"అయ్యో.... ముహూర్తబలం ఉండద్దూ? అన్నీ సంప్రదాయం ప్రకారం చేస్తున్నప్పుడు ఇదీ తప్పదు. అయినా పెళ్ళికాని పిల్లవి, నీతో మాట్లాడ్డం నాదే తప్పులే!" అంది పిన్ని.

నాకు ఎక్కడ తగలాలో అక్కడ సూటిగా తగిలింది ఆ మాట! పెళ్ళికాని పిల్లని... నాకేవీ తెలీదు అనుకుంటున్నారు వీళ్ళు! అసలు ఆ రోజు... ఆ రాత్రి మేం ముహూర్తం చూసుకున్నామా? అది సుముహూర్తమా? దుర్ముహూర్తమా? ఎందుకు నా ప్రేమ ఇలా అయిందీ?




●●●

జీవితంలో అంత అసహనం ఎన్నడూ కలగలేదు. కిచెన్‌లో పాత్రలన్నీ ఎత్తెత్తి పడేసాను. ఆఫీస్‌కి రాలేదేవిటని నీతూ ఫోన్ చేస్తే "రాను" అని బ్లంట్‌గా సమాధానం ఇచ్చాను.

హైదరాబాద్ వెళ్ళిన సంజయ్. దారిలోంచి నాకు ఒక్క ఫోన్ కూడా చెయ్యలేదు! అసలు నేను అనేదాన్ని ఈ విశ్వంలో ఉన్నట్లే అతనికి గుర్తులేదనుకుంటాను.

శాలినీ చేసింది.

"సంజూ ఉన్నాడు కాబట్టి అన్నీ సక్రమంగా జరిగాయి.. అన్నయ్య ఒక్కడే వచ్చాడు. టెన్త్ డే సింపుల్‌గా చేద్దాం అనుకుంటున్నాం. నువ్వు వస్తావా? సంజూనే చూసుకుంటున్నాడు. సంజూ లేకపోతే నేనేమైపోయే దాన్నో..." ఇలా సంజూ, సంజూ, సంజూ... ఇదే గోల!

ఆ సంజూ మాత్రం నాకు ఫోన్ చెయ్యలేదు. నేను ఎంత పిచ్చిదాన్నో నాకు అర్థం అయింది. శాలిని అంత ధైర్యంగా 'అతను నా వాడు' అని ఉండగలిగింది. కానీ నేను ఎందుకు ఉండలేకపోతున్నాను? నాకా నమ్మకం, ధీమా లేవు. మాది. 'వన్ నైట్ స్టాండ్' దానిది చాలా ఏళ్ళ సహచర్యం!

అంకుల్ అల్కా చేతిని శాలిని చేతిలో పెట్టారు. శాలిని చేతిని సంజయ్ చేతిలో పెట్టారు. అందుకే వాళ్ళందరూ బాండ్ అయ్యారు. మరి నేనో? నేను ఒంటరిని... ఒకటి... ఒంటరి అంకె! నేను ఒకటిని! రాత్రంతా భారంగా గడిచింది. నా దిండు తడిసిపోయింది.

ఆఫీస్‌లో కూడా అన్నీ తప్పులే చేశాను. నా ప్రాణానికి బ్రాంచ్ హెడ్ లేడీ వచ్చింది. లేడీ బాసెస్ మగాళ్ళలా లిబరల్‌గా ఉండరు. నన్ను గదిలోకి పిలిచి తలంటు పోసి పంపించింది!

నీతూ అడిగింది. "ఎందుకు మందారా ఈ మధ్య చాలా డిస్టర్బ్‌డ్‌గా కనిపిస్తున్నావూ?" అని.

లైఫ్ డిస్టర్బ్ అయింది, అని చెప్పలేకపోయాను.

మధ్యలో అంకుల్ పోయారని విని అమ్మా నాన్నా వెళ్ళొచ్చారుట. అమ్మ ఫోన్ "ఆ శాలిని పక్క సంజయ్ అన్న కుర్రాణ్ణి చూశాను. ఈడూ జోడూగా కనిపిస్తున్నారు. ఫోన్‌లో నాకు చెప్పింది ఇతని గురించేనా? ఎంత బావున్నాడో? చూడు... అది కూడా చూసేసుకుంది. నువ్వు 'ఊ' అను... కస్తూరి తమ్ముడు ఉన్నాడట అమెరికాలో. సాఫ్ట్‌వేర్ ఇంజనీరట... ఒకసారి ఫోటో చూడు చాలు.." అంటూ.

"అమ్మా... నాకు అవసరం అయినప్పుడు చెప్తా" అన్నాను.

"ఏం అవసరం అయినప్పుడే? పెళ్ళా? ఏవిటా మాటలు?"

ఆవిడ ఇంకా ఏదేదో అంటుంటే ఫోన్ పెట్టేశాను. మాటకి మాటా పెరిగితే, ఈ మూడ్‌లో ఏవంటానో అని భయం వేసింది.

అమ్మానాన్నలు చూసిన సంబంధం బుద్ధిగా చేసుకుని, పిల్లల్ని కని కాపురం చేసుకోక, ఈ సంజూ నా జీవితంలోకి ఎందుకొచ్చినట్లూ? 'ఛీ... వస్తే మాత్రం నాకు బుద్ధి లేదూ? ఆ రాత్రి... అసలు... ఏవని ఆలోచించానూ? ఇడియట్‌ని?

చాలా సేపటికి తట్టింది.

అసలు ఆ రాత్రి ఏవీ ఆలోచించలేదు.

నేను చాలా తెలివైనదానిని అని మా వాళ్ళూ, మా అన్నయ్య అంతా అనుకుంటున్నారు! హహ! ఎవరి తెలివితేటలు మాత్రం ఆ సమయంలో పని కొస్తాయి?

రాధ పిన్ని నవ్వుతూ "మల్లెపూలు, గులాబీలూ తీసుకొద్దాం మందారా, అసలు పళ్ళెంలో ఈ సువాసనలు వచ్చే కాండిల్స్ పెట్టి, లైట్లు తీసేద్దాం. బావుంటుంది కదూ!" అని ఏదేదో చెప్తోంది.

నాకు ఆ రాత్రి చల్లని గాలీ, తెల్లని పక్కా, పక్కన మధురమైన సంగీతం, మంద్రమైన నీలి రంగుకాంతీ అన్నీ గుర్తొస్తున్నాయి.

"సౌమ్యని మోటుగా తయారు చెయ్యకూడదు.. ఈ పట్టుచీరలూ, వడ్డాణాలతో..." పిన్ని అంటుంటే.

ఒకటి ఒకటిగా నన్ను విడిచి దూరంగా వెలివేయబడ్డ నా బట్టలు.. ఒద్దు ఒద్దంటూ వేడికోలుతో... వేడికి దగ్గరయిన నా తనువూ, పొరలు పొరలుగా తొలగిన నా సిగ్గూ, రాత్రంతా నాతో బాటు జాగారం చేసిన దీపం, వగలని తనివి తీరా చూసిన అగరు పొగలు... కాంక్షతో కూడిన అతని తీపి నవ్వూ, అనంతమైన అనురాగాన్ని జలపాతంలా కురిపించిన అతని చూపులూ, ఆపై ఎగసిపడే కోరికా... తీరం చేర్చే ఆలంబనా..

"మందారా.. ఏం ఆలోచిస్తున్నావ్?" రాధ పిన్ని కుదిపి అడిగింది.

"అదా... అదీ..." తడబడ్డాను.

"ఇది అపురూపమైన రాత్రి కావాలి మందారా.. ఆడపిల్ల తన సర్వస్వం అరిటాకులో పెట్టి అందించే నైవేద్యం... భర్తనే భగవంతుడిగా కొలిచి అర్పిస్తుంది" పిన్ని చెప్పుకుపోతోంది.

'దీనికి ముహూర్తాలూ, మేళతాళాలూ, తంతూ ఎందుకు పిన్నీ?' అనాలనిపించింది.

పిన్ని తన ధోరణిలోంచి బయటపడి నా దగ్గర కొచ్చి నా తల నిమిరి "ఇవన్నీ ఈపాటికి నీకు కూడా జరగాల్సిన ముచ్చట్లు తల్లీ!... కానీ నువ్వు ఎందుకో మొండిగా పెళ్ళికి సరేననడం లేదు... ఇవన్నీ ఆడపిల్ల జీవితంలో జరగాలి. ఆ తరువాత మాతృత్వం... సృష్టి అంటే ఇదే మరి!".

*(ఇంకా వుంది)*

balaramanee@gmail.com




# ఎందుకీ సందె గాలి?

**-బలభద్రపాత్రుని రమణి**

**11**

**పాపం పిచ్చి పిన్ని 'మిస్'గా ఉండిపోయి నేను 'మిస్' అయిపోయాను అనుకుంటోంది. "కాదు... అందరి జీవితాల్లో పెళ్ళి తరువాత జరగాల్సింది నాకు ముందే జరిగిపోయింది అని చెప్పేస్తేనో! ఏవంటుందో?... అమ్మో! మిన్ను విరిగి మీద పడదూ... ఈ విషయం టీ.వీ. కన్నా ముందే అందరికీ పాకిపోదూ! ఏదో జరగకూడనిది జరిగిపోయినట్లు అమ్మా నాన్న కుప్పకూలిపోరూ? పాత సినిమాల్లోలా సింబాలిక్‌గా నా జీవితం చిరిగిన విస్తరితోనో, తెగిన పతంగం తోనో పోల్చుకుని మంచం పట్టరూ?**



"ఏవిటే ఆ మౌనం? ఉలుకూ పలుకూ లేకుండా?" అంది పిన్ని.

"ఆలోచిస్తున్నా" అన్నా.

"మా తల్లే.. త్వరగా ఆ పప్పన్నం పెట్టించెయ్యి తల్లీ!" ఆనందంగా అంది పిన్ని.

"హూ... పప్పన్నం" అనుకున్నా.

●●●

సంజయ్ పిలవ లేదుగా, హైదరాబాదు రాకూడదు అనుకున్నా. కానీ శాలినీ మళ్ళీ ఫోన్ చేసింది. "నాకు వున్నదే నువ్వూ సంజూ, నువ్వు రాకపోతే ఎలాగే?" అంది.

ప్రొద్దుటే సూట్‌కేస్‌తో దిగిన నన్ను చూసి అమ్మా నాన్నా చాలా ఆనందపడ్డారు.

"ఎంత చిక్కిపోయావో చూడు!" అమ్మ పాత పాటే అందుకుంది. "ఏ వయసుకి ఆ ముచ్చట అంటారు... నువ్వేమో నా మాట వినవు!"

"నన్ను కనీసం ఇంట్లోకి రానిస్తావా? వెనక్కి వెళ్ళిపోమంటావా?" కస్సుమన్నాను. ఆవిడ నా పుండు మీద కారం జల్లుతోందని పాపం ఆవిడకి కూడా తెలిసి ఉండదు!

"దాన్ని ముందు స్నానం చేసి ఫలహారం చెయ్యనీ" అన్నారు నాన్న.

నేను స్నానం చేసి అమ్మ పెడ్తున్న దోశలూ, కొబ్బరి పచ్చడీ తింటూ, ఊళ్ళో ఎవరెవరికి పెళ్ళి సంబంధాలు కుదిరిపోయాయో, అయిపోయాయో వింటున్నాను!

"ఎన్ని గంటలకి శాలినీ ఇంటికి వెళతావ్?" మధ్యలో అడిగింది.

"లంచ్ టైంకి"

"నేనూ రానా?" అమ్మ అడిగింది.

"నువ్వూ నాన్న కలిసి వెళ్ళండి" అన్నాను.

"నీతో రాకూడదా?"

"నేను డైరెక్ట్‌గా వెళ్ళను" అబద్ధం చెప్పేశాను. అమ్మ ఇంకో అనవసరపు టాపిక్ మొదలెట్టే లోపే నేను గదిలోకి వెళ్ళిపోయాను.

తెల్ల గళ్ళున్న వెంకటగిరి జరీ చీరా, డిజైనర్ బ్లౌజ్ తీసుకున్నాను. చీర కట్టుకుంటే, సంజయ్ తల్లి త్రిపురేశ్వరి గారు నన్ను మెచ్చుకోవడం నాకు గుర్తొచ్చింది.

జడ వేసుకుని అద్దంలో చూసుకుంటూ, బొట్టు పెట్టుకుంటుంటే, శాలిని కన్నా నేను అందంగా కనిపించాలనే ప్రయత్నంలో నేను ఇవన్నీ చేస్తున్నానని పించింది!

'ఛీ! నా చదువూ, జ్ఞానం, వయసూ ఇదేనా నాకు నేర్పిన సంస్కారం!' అనిపించింది.

●●●

సంజూ నన్ను చూసి దగ్గరకొచ్చి "ఏవిటింత లేట్‌గా వచ్చావ్? శాలిని దగ్గర ఉండొద్దూ? అల్కాకి హెల్త్ బాలేదు.. నేను మెడిసిన్స్ తీసుకు రావడానికి వెళుతున్నాను" అని వెళ్ళిపోయాడు.

షేవ్ చేసుకోని గెడ్డంతో, లాల్చీ పైజామాలో పొడుగ్గా, బలంగా హుందాగా, ఒక హీరో మిగతా హీరోల్లో ఎవరి డెత్ మోర్నింగ్‌కో వెళ్ళినప్పుడు ఉండేట్లు ఉన్నాడు.

అతని సమక్షంలో ఉండాలనీ, అతని పక్కన నిలబడాలనీ, అతని నోటి నుండి రెండు మధురమైన మాటలు వినాలనీ ఉవ్విళ్ళూరుతున్న నాకు చాలా ఆశాభంగంగా అనిపించింది! బహుశా ఇంటి అల్లుడిగా అప్పుడే బాధ్యతలు స్వీకరించేసినట్లున్నాడు.

శాలినీ నన్ను చూసి హగ్ చేసుకుంది. "లంచ్ దగ్గర కొంచెం అందర్నీ చూసుకో... రాత్రి ఆవిడకి... అదే అల్కాకి చాలా ప్రమాదం అయింది. లేడీ డాక్టర్ని తీసుకొచ్చాడు సంజూ. ఆవిడ బెడ్‌రెస్ట్ అని చెప్పింది. తనని జాగ్రత్తగా చూసుకోవాలి ఇప్పుడు" అంది ఆరిందాలా.

నేను ఈలోపల శాలినీకీ నాకూ కామన్ ఫ్రెండ్స్ వస్తే బిజీ అయిపోయాను. అందరూ లంచ్ చేసి శాలినీకి అల్కాని అప్పగింతలు పెట్టి, జాగ్రత్తలు చెప్పి వెళ్తున్నారు.

నేను ఆశగా అతనికోసం ఎదురు చూస్తూనే ఉన్నాను. నా వైపు చూశాడు. కానీ అతని కోసం శ్రద్ధగా కట్టు

### జరిగిన కథ

పెళ్ళికాని అందమైన సాఫ్ట్‌వేర్ ఇంజనీరు మందారమాల. యూఎస్‌లో స్నేహితురాలు శాలినీ ఇంటికి వెళ్ళినపుడు అక్కడ సంజయ్ మందారమాల హృదయాన్ని ఆకట్టుకుంటాడు. ఇంటిమసీ పెరుగుతుంది. అతడు యూఎస్ నుంచి ముంబయ్‌లో మందార ఫ్లాట్‌కి రావడం, వాళ్ళిద్దరూ అనుకోకుండా మున్నార్ వెళ్లడం, వారి తనువులు ఏకమైపోవడం కలలోలా జరిగిపోతుంది.

ఇంతలో యూఎస్ నుండి శాలూ వస్తుంది. 'సంజూతో నా పెళ్ళి సంగతి గురించి నువ్వే మాట్లాడాలి మందారా!' అని శాలూ అడగ్గానే షాక్ తింటుంది మందార. సంజూని శాలూకి తాను త్యాగం చెయ్యాలా? అని సందిగ్ధంలో పడుతుంది మందార. పెళ్ళికి ముందే తనను తాను సంజూకి అర్పించుకుని తప్పు చేశాననీ, సంజూ తనను పట్టించుకోవడం లేదని ఆవేదన చెందుతుంది మందార. శాలినీ తండ్రి అంత్యక్రియలు దగ్గరుండి జరిపిస్తాడు సంజూ.

ఆ తర్వాత....

**ఊహించనంత వేగంగా మందారను దగ్గరకు లాక్కున్నాడు సంజూ. తన పెదాలతో ఆమె పెదాలను బంధించాడు. ఆ మధురిమను ఆస్వాదిస్తూ కదలకుండా ఉండిపోయిందామె. తనకంటూ ఏమీ మిగల్చకుండా మొత్తం అతడే అయి ప్రాణాలన్నీ పెదవుల్లోంచి లాగేస్తున్న భావనకు గురైంది మందార! ఇంతలో ఎవరో తలుపు కొట్టారు! వాళ్ళిద్దరినీ ఎవరు చూశారు? అప్పుడు ఏం జరిగింది?**



కున్న చీరనీ, చెవుల బుట్టలనీ, చేతి ముత్యపు గాజుల్నీ, మెడలో ఒంటి పేట అటుకుల గొలుసునీ గమనించాడా?

ఇంతలో సంజయ్ పెద్దగా నవ్వుతూ ఎవరితోటో మాట్లాడుతూ కనిపించాడు.

నేను అటు గబగబా వెళ్ళి "ఎప్పుడొచ్చావ్?" అడిగాను.

అతను పక్కకితిరిగి నన్ను చూసి "చాలాసేపైంది.... నిన్ను గమనిస్తూనే ఉన్నాను... భోజనం చేశావా? లేకపోతే పద తిందాం... ఆకలి దంచేస్తోంది" అన్నాడు.

నేను ప్లేట్ అందించే టైంకి "శాలూని తీసుకొస్తాను ఉండు" అని అటు వెళ్ళాడు.

నా మనస్సు చివుక్కుమంది.

నేను తింటుంటే ఇద్దరూ వచ్చారు. "మందారా... సంజూ లేకపోతే ఇదంతా ఎలా మేనేజ్ చేసేదాన్నో నాకు తెలీదు... సంజూ ఈజ్ ఎ గాడ్స్ గిఫ్ట్" అంది శాలిని.

నేను సంజయ్ వైపు చూస్తున్నాను. గభాల్న నా ప్లేట్‌లోంచి చల్ల మిరపకాయ తీసుకుని "మందారా ఇది తిని చాలా రోజులైంది... పప్పులో బావుంటుంది" అని కొరికాడు.

"ఒద్దు సంజూ! కారం... తినకు... స్టమక్ అప్‌సెట్ అవుతుంది. రేపు అసలే ప్రయాణం అంది శాలిని.

సంజూ టక్కున నోటి దగ్గర నుండి తీసేసి "యూ ఆర్ రైట్" అన్నాడు.

నేను చిన్నబోయాను. అతను దాని మాట విన్నందుకే కాదు. రేపు ప్రయాణం అని నాతో చెప్పనందుకు!

"రేపు వెళ్ళిపోతున్నావా?" ఆశ్చర్యంగా అడిగాను.

"ఎస్... అమెరికా కాదు" అన్నాడు.

శాలూ చెప్పింది. "వాళ్ళమ్మగారిని చూడ్డానికి ఇద్దరం వెళ్తున్నాం".

నాకు భూమి కంపిస్తున్నట్లూ, నా చేతిలో ప్లేట్ భరించరానంత బరువుగానూ అనిపించింది.

"ఇద్దరూనా?" అడిగాను.

సంజయ్ బిజీగా తింటున్నాడు. అతని ముక్కుమీద చెమటని శాలిని సుతారంగా టిష్యూతో తుడుస్తోంది.

అతను నా వైపు చూడలేదు!

"వెళ్ళాలిగా" అన్నాడు.

నా కళ్ళు రెండూ నీటి చెలమలు అవుతున్నాయి అని నాకు తెలుస్తోంది!

శాలినీని తీసుకెళ్ళి 'ఇదిగో అమ్మా ఆ కోమలీ గీమలీ కాదు... ఇదిగో నీ కాబోయే కోడలు అని చూపిస్తాడేమో..' ఆవిడ మాత్రం ఏం చేస్తుందీ... ఆశీర్వదిస్తుంది. దాంతో కథ సుఖాంతం.

ప్లేట్ కింద పెట్టేసి, ఈ పెద్దమనిషి చొక్కా పుచ్చుకుని "మరి మున్నార్ ఎందుకూ నా వెంటపడి వచ్చావ్? ఐ లవ్ యూ అన్నావ్? ఆ రాత్రి ఎందుకు తొందరపడ్డావ్?" అని అడిగేస్తే... సంజూ "ఇప్పటికీ ఐ లవ్ యూ... దానికీ పెళ్ళికీ ఏవిటి సంబంధం?" అంటాడేమో బాధ భరించలేక ప్లేట్ పెట్టేసి సింక్‌లో చేతులు కడిగేసుకున్నాను. ఆపుకుందామన్నా దుఃఖం ఆగడం లేదు! ఇతన్నా నేను నమ్మాను.... ఎంతగా ప్రేమించానూ... నా జీవితంలోకి వచ్చినప్పటి నుంచీ నా శ్వాసా... ఆశా... అన్నీ అతనే అనుకున్నాను! ఈ ప్రాస నాకు చాలా బాగా నచ్చింది!

నా భుజం మీద చెయ్యి పడింది. తల తిప్పి చూస్తే "నోరు తెరు" అన్నాడు సంజయ్.

నేను ఇంకా జవాబు చెప్పకముందే నా నోట్లో తమలపాకు చిలకపెట్టి నవ్వాడు.

"నువ్వు నా చిన్నప్పుడు చూసిన కమల్‌హాసన్ సినిమాల్లో హీరో ననుకున్నావా? ఇద్దరు హీరోయిన్స్‌తో రొమాన్స్ చేస్తూ తిరగడానికి?" అడిగాను.

"రొమాన్స్?.... ఎక్కడ చేసానూ?" అమాయకంగా అడిగాడు.

"శాలినీని ఊరుకి తీసుకెళుతున్నావ్... నన్ను కేర్ చెయ్యడం లేదు.. ఒక్కసారి కూడా కాల్ చెయ్యలేదు... అసలు నీ అభిప్రాయం ఏవిటీ?" ఉక్రోషంగా అడిగేశాను.

సీరియస్‌గా నావైపు కాసేపు చూశాడు. "ఏవిటా

చూపు? సమాధానం చెప్పు" అన్నాను.
వెనక్కి తిరిగాడు. వెళ్ళిపోతున్నాడు అనుకున్నాను. తలుపు వేసి నా దగ్గరకొచ్చాడు.
నేను ఊహించనంత వేగంగా నన్ను తన దగ్గరకి లాక్కుని తన పెదవులతో నా పెదవులని బంధించాడు.
నేను చేతనత్వం ఉడిగి... కదలకుండా కేవలం ఆ మధురిమని ఆస్వాదిస్తూ ఉండిపోయాను.
'ఎదలోయల్లో నిదురించే నా కోరిక పాడిన కోయిల గీతం!' మొత్తం తనే అయి నాకంటూ ఏవీ మిగల్చకుండా ప్రాణాలన్నీ పెదవుల్లోంచి లాగేస్తున్న భావన! మొత్తం ప్రాణం ఒకేసారి తోడెయ్యకుండా, ఆగి ఆగి, పీలుస్తున్న రీతిన!
ఎవరో తలుపు కొట్టారు!
నేను ఈ లోకంలోకి వచ్చాను. అతను నన్ను వదిలి పెట్టాడు.
నాకు జవాబు ఇవ్వలేదు. నవ్వుతున్నాడు! ఇదేగా 'నీకు కావల్సింది' అన్నట్లు.
'ఐ థాట్ హిస్ హగ్స్ ఆర్ బాండ్స్, కిసెస్ ఆర్ ప్రామిసెస్!' అతను తల సరిచేసుకుంటూ, గది తలుపు తీసుకుని బయటకి వెళ్ళిపోయాడు.
అల్కా అతనికి ఎదురుపడింది. వింతగా చూస్తూ లోపలికి వచ్చింది. లోపల నన్ను చూసింది. నేను పట్టుబడ్డ దొంగలా చూశాను.... ఏమీ వివరణ ఇవ్వలేదు! మూసి ఉన్న తలుపుల వెనుక ఒక వయసులో ఉన్న యువతీ యువకుల జంట ఏం చేస్తారో ఆమెకి తెలుసు!
అల్కా వచ్చి నా భుజం మీద చెయ్యివేసింది. నా రహస్యం ఏదో ఆమెతో పంచుకున్నట్లు ఫీల్ అయ్యాను.
సిగ్గుతో తల వంచుకోలేదు. ఆమె కళ్ళలోకి లోతుగా చూశాను.
"ఆర్ యూ ఇన్ లవ్ విత్ హిమ్?" అడిగింది.
"ఎస్" చెప్పాను.
"మరి శాలినీ?" సందేహంగా అడిగింది.
ఏం చెప్పాలో తెలీక భుజాలు ఎగరేసాను.
ఆమె మొహంలో భయం కనపడింది!
"మందారా... మందారా..." శాలినీ పిలుపులు వినిపించాయి.
నేను అల్కాని తప్పించుకుని బయటికి నడిచాను.
మరునాడు శాలినీ, సంజయ్ అఖిలేశ్వరం వెళ్ళిపోయారు.
నేను ఆ రాత్రంతా ఏడ్చాను. "నన్ను రమ్మనలేదు... నా ప్రశ్నలకి జవాబులు చెప్పలేదు! తనకి ఏదో హక్కులు రాసిచ్చినట్లు దగ్గరకి లాక్కుని ముద్దు పెట్టుకున్నాడు! ఇది చాలా? ఇంకా విడమర్చి చెప్పాలా అన్నట్లు ఒక చూపు చూశాడు. అసలు దార్లో శాలినీని ఎన్ని ముద్దులు పెట్టుకుంటాడో... ఆ ఆలోచనే భరించలేనిదిగా ఉంది. అసలు ఎందుకు ఏవీ చెప్పడూ?
సంజయ్‌కి ఫోన్ చేశాను. నెట్‌వర్క్ లేదు! హూ... ఒక వేళ ఎత్తినా "ఇదిగో శాలూతో మాట్లాడు" అని ఇచ్చేస్తాడు. నిజంగా ఇతను ఇద్దరు హీరోయిన్లతో హీరో గెంతుతూ పాటలు పాడే సినిమాలు ఎక్కువగా చూస్తూ పెరిగాడా? శుభం సీన్లో హీరోయిన్లు ఇద్దరూ చెరో బుగ్గ మీదా ముద్దు పెట్టడంతో ప్రేక్షకులు ఇంటి కెళ్ళిపోతారేమో కానీ ఆ హీరో పరిస్థితులేవిటీ? ఆలోచించద్దా?
అరె ప్రేమించక... ప్రేమించక ఒక మగాడ్ని ప్రేమిస్తే... ఇలాంటివాడు దొరికాడేంటీ? అందరి ప్రేమలూ సింపుల్‌గా సుఖాంతం అవుతాయిగా!
నేను ఏడుస్తూ ఉండగానే ఫోన్ వచ్చింది. "హలో" ఆ స్వరం దిగంతాల అవతల నుండి వినిపించినా నేను గుర్తు పట్టగలను.
"ఇదేం నెంబర్?" అడిగాను.
"ఇండియా నెంబర్".
"నన్ను వదిలేసి వెళ్ళిపోయావు" అలకగా అన్నాను.
"శాలినీకి ఇక్కడ పని ఉంది. నీకు చెప్పలేదా? రాజమండ్రి దగ్గర వాళ్ళ నాన్నగారి తాలూకు స్థలాలు ఏవో ఉన్నాయట... అమ్మాలి అంది. అందుకే వచ్చింది".
"వెంట ఆడపిల్ల తోడుంటే మజాగా ఉంటుందని నువ్వు తీసుకెళ్ళావు" ఉక్రోషంగా అన్నాను.
"ఆడ పిల్లా? ఎవరూ? నావెంట ఎవరూ రాలేదే?" అన్నాడు.
"ఆటలాడుతున్నావా? శాలినీ రాలేదూ?" కోపంగా అడిగాను.
"శాలినీ యా? ఆడపిల్లా? నీకలా కనిపిస్తుందా?" పెద్దగా నవ్వాడు సంజయ్.
"సంజూ... అది పక్కనే ఉందా?"
"లేదు... మొక్కజొన్న కండెలు కాల్పించుకోడానికి కారు దిగింది. ఒంటరిగా ఉన్నాను... చెప్పు!"
"నువ్వు నేను అడిగిన వాటికి జవాబులు చెప్పలేదు నిన్న" అన్నాను.
"అదేంటీ? చెప్పాగా.. తలుపులు మూసి మరీ! పాపం అక్క చూసేసింది కూడానూ" అన్నాడు.
"అది జవాబా? ఎలా?"
"పిచ్చిదానా... నేను ఎవరితో ఉన్నా నా మనసు నీ దగ్గరే ఉంటుంది! నేను ఆ కోరికతో నిన్ను మాత్రమే తాకగలను.. అర్థం కాలేదా? మట్టిబుర్రా?" అన్నాడు.
ఆ నిమిషం ఎగుర్తూ వెళ్ళి అతని మెడలో చేతులు వేసి వాలిపోయి, అతని వక్షం మీద తలవాల్చి పడుకోవాలనిపించింది! కానీ మళ్ళీ అనుమానాలు... "కానీ... శాలినీ నిన్ను ప్రేమిస్తోందిగా?"
"శాలినీకి మొక్కజొన్న కండె దొరక్కపోతే, ముంత కింద పప్పు తింటుంది... ఏదైనా సరే! పని జరగడం కావాలి... నన్ను ప్రేమించడం లేదు.. ఒకింట్లో దగ్గరగా ఉండడం అలవాటుపడింది కాబట్టి, నన్ను పెళ్ళి చేసుకోవాలి అనుకుంటోంది! అంతే" అన్నాడు.
"నువ్వు అనుకున్నంత తేలిక కాదు సంజూ.... షీ ఈజ్ సీరియస్ ఎబౌట్ యూ!" అన్నాను.
"శాలినీ గురించి నాకు తెలుసా? నీకు తెలుసా?"



# కాజల్ చౌకబేరం!

'బాహుబలి' ప్రభావం స్టార్ హీరోయిన్ల మీద పడినట్టుంది. ఈ సినిమాలో తమన్నా నటనకు మంచి మార్కులు పడడంతో దర్శకనిర్మాతలు ఆమె ఇంటి ముందు క్యూ కట్టే పనిలో ఉన్నారట! వారిని తన వైపు తిప్పుకుని, తమన్నాకు చెక్‌పెట్టే మాస్టర్‌ప్లాన్ కాజల్ వేసింది. అదేమిటంటే, తన రెమ్యునరేషన్‌లో 30 శాతం తగ్గిస్తున్నానని చెబుతోందట! అంతేకాకుండా ఇతర ఖర్చుల విషయంలో కూడా 5శాతం తగ్గింపు ప్రకటించింది. ఈ మొత్తం ప్యాకేజీలో దాదాపు కోటి రూపాయల దాకా కలిసి వస్తుండడంతో తమన్నా వైపు వెళదామనుకున్న దర్శకనిర్మాతలలో రెండో ఆలోచన ప్రారంభమైందట! కాజల్ బాటలోనే మరికొంత మంది స్టార్ హీరోయిన్లు ఉన్నట్లు సమాచారం! మొత్తానికి 'బాహుబలి' సినిమా పుణ్యమా అని కొందరు దర్శకనిర్మాతలు లాభపడుతున్నారని సినీ జనాలు అంటున్నారు.

# పెళ్ళి తర్వాత కూడా లిప్‌లాక్‌లకు రెడీట!



సాధారణంగా హీరోయిన్లు పెళ్ళికి ముందు ఎలా ఉన్నా, పెళ్ళి తరువాత పద్ధతిగా ఉండడానికే ఎక్కువ ఇష్టపడతారు. ముఖ్యంగా శరీరభాగాలు కనిపించే డ్రస్సులకు, లిప్‌లాక్‌లకు 'నో' చెప్పేస్తుంటారు. వీరికి భిన్నంగా మాట్లాడుతోంది అనుష్కశర్మ. పెళ్ళికి ముందు ఎలా ఉంటానో, పెళ్ళి తరువాత కూడా అలానే నటిస్తాను. లిప్‌లాక్‌లకు ఎలాంటి అభ్యంతరం లేదు అంటూ స్పష్టం చేస్తోంది. ఆమె మాటలకు అభిమానులు ఆనందపడుతున్నా, విరాట్‌కి మాత్రం చెమటలు పడుతున్నాయట!

అన్నాడు.

"నువ్వు శాలినీతో మన మధ్య జరిగినది చెప్పేసెయ్.. నేను చెప్పలేకపోయాను" అన్నాను.

"ఓస్... ఇంతేనా? ఇప్పుడే చెప్తా... ఇదిగో వస్తోంది... శాలూ" అని పిలిచాడు. నా గుండెలు గుబగుబలాడాయి. ఫోన్ కట్ అయింది.

నేను దేవుడికి దణ్ణం పెట్టుకుంటూ పడుకున్నాను. శాలిని ఎలా రియాక్ట్ అవుతుందో? నా గురించి ఎన్ని తిడుతుందో... ఎన్నెన్ని మాటలంటుందో? అసలు చెప్పేసి ఉంటాడా? అతను సందేహించడు.. అతనికి ఏదీ సీరియస్ కాదు! చెప్పేసి ఉంటాడు. అమ్మో దాన్ని వచ్చాక ఎలా ఫేస్ చెయ్యాలీ? కళ్ళల్లో కళ్ళు కలిపి ఎలా మాట్లాడాలీ?

'ఒక్క రాత్రికి ఆశ్రయం ఇస్తే... నా జీవితాన్నే దోచేస్తావా? నేను ప్రేమించిన సంజూ తప్ప నీకెవరూ దొరకలేదా?' అని చెడామడా తిడుతుందా?

తల బాదుకుంటూ 'నా జీవితం నాశనం అయిపోయింది... నేను ఇంకెందుకు బ్రతకాలి?' అని ఏడుస్తుందా?

హూ! తక్కువ నోములు నోచి ఎక్కువ ఫలాలు పొందాలంటే ఎలా? నా నోములు ఇంతే! నువ్వే సంజూని చేస్కో" అని భారంగా అని ఇక జీవితంలో పెళ్ళి మాట తలపెట్టదా?

ఇలాంటి ఆలోచనలు తేనెటీగల్లా ఝుమ్మని రొద చేస్తూ నా బుర్ర నిండా తిరుగుతున్నాయి.

"నాన్నగారు పిలుస్తున్నారు... ఎవరో వచ్చారు" అమ్మ గదిలోకొచ్చి చెప్పింది.

శాలినీ ఫోన్‌కోసం ఎదురు చూస్తున్న నాకు ఆ గది వదిలి బయటకి వెళ్ళాలని లేదు.. "అబ్బా... నేను పడుకోవాలి" అన్నాను.

"పది నిమిషాల తర్వాత పడుకోవచ్చులే" అంది.

నేను లేచి వెళ్తుంటే, "తల దువ్వుకో... బూచిలా ఉన్నావు" అని దువ్వెన తెచ్చిచ్చింది. క్లిప్ తీసి దువ్వుకుంటూ "ఎవరొచ్చారూ?" అన్నాను. "తెలిసిన వాళ్ళు అనుకుంట" అంది.

నాకేదో అనుమానం వచ్చేసింది. నేను బయటికి వెళ్ళేసరికి, ఒక కళ్ళజోడు అబ్బాయి కారం బూందీ తింటున్నాడు. పక్కన మంచినీళ్ళ గ్లాసూ, జీడిపప్పు పాకం కూడా ఉన్నాయి.

నాన్న నన్ను చూసి "రామ్మా రా.." అని "మా అమ్మాయి మందారమాల.. ఇతను మా జనార్ధనరావుకి మేనల్లుడు, అమెరికాలో పి.హెచ్.డీ చేసొచ్చాడు. పేరు ప్రేమ్‌కుమార్" అన్నారు.

నేను "హలో" అని కూర్చున్నాను.

"మీరేం చేస్తున్నారూ?" చెప్పాను.

"ఇక్కడకి ట్రాన్స్‌ఫర్ అవుతుందా?" అడిగాడు.

"తెలీదు" అన్నాను.

"నేను ఇక్కడ ఎన్.ఐ.ఎన్.లో చేస్తున్నాను" అన్నాడు.

"గుడ్" అన్నాను.

"ఆస్ట్రేలియా పి.ఆర్.కి అప్లై చేశాను. మీకు ఇంట్రెస్ట్ ఉందా?" అడిగాడు. అతను ఆస్ట్రేలియా వెళ్ళడానికి నాకెందుకూ ఇంట్రెస్టూ అనుకున్నాను.

అమ్మ కాఫీలు తెస్తూ "ఎక్కడ ఉద్యోగాలొస్తే అక్కడికి వెళ్ళాల్సిందేగా బాబూ... నీళ్ళ రుణం.. నిద్ర రుణం.. రాసి పెట్టుంటే తప్పదు" అంది.

నాకు పొగమంచు విడిపోయినట్లు అంతా తేటతెల్లంగా విడిపోయింది!

ఇతను పెళ్ళి చూపులకి వచ్చాడు. అందుకే అమ్మ నన్ను తల దువ్వుకోమంది. ఈ కాఫీలూ టిఫిన్లూనూ!

"నాకు ఇంట్రెస్ట్ లేదు. మీరు వెళ్తే వెళ్ళచ్చు... మీ ఫీల్డు గురించి నాకేం తెలుసు? నేనైతే ముంబైలో ఉద్యోగం చేసుకుంటా. నాకు అక్కడ హాయిగా ఉంది" అన్నాను.

అమ్మ గుడ్లు ఉరిమింది కోపంగా.

నాన్న "దానికేం తెలుసు.. అవన్నీ నెమ్మదిగా మాట్లాడు కోవచ్చులే" అన్నారు.

"ఎక్స్‌క్యూజ్‌మీ! చిన్న పనుంది. మళ్ళీ రాత్రికే నేను వెళ్ళాలి" అని గదిలోకి వెళ్ళిపోయాను.

అమ్మ నా వెనకాలే వచ్చింది.

"అమ్మా... పురాణం విప్పకు. అతను ఉండగా మనం అరుచుకుంటే బావుండదు! అసలు ఈ పెళ్ళిచూపుల ప్రహసనం ఉందని తెలిస్తే నేను వచ్చేదాన్నే కాదు! ప్లీజ్... నువ్వు అరిచి, ఆయాసం తెచ్చుకుని, నన్ను బ్లాక్ మెయిల్ చెయ్యకు! నేను అతన్ని పెళ్ళిచేసుకోను" అన్నాను.

కోపంగా అమ్మ బయటికి వెళ్ళిపోయింది.

బయట నాన్న అతనితో ఏదో చెప్తున్నారు.

"వాళ్ళ ప్రాణస్నేహితురాలి తండ్రి పోవడంతో బాగా డిస్టర్బ్ అయింది..." అంటూ.

మనుషులు ప్రతి సిచ్యుయేషన్‌నీ తమకి అనుకూలంగా ఎంత బాగా మలుచుకుంటారో కదా!

రామాయణంలో పిడకల వేట అంటే ఇదే... ఓ పక్క నేను, సంజయ్ శాలినీకి మా విషయం చెప్పేసి ఉంటాడా? అది ఎలా రియాక్ట్ అయి ఉంటుందీ? అని ఆలోచిస్తుంటే... ఈ పెళ్ళిచూపులు ఒకటీ! 'ఛీ... ఛీ... అమ్మానాన్న మరీ లిబర్టీలు తీసేసుకుంటున్నారు. నాకు ఒక్కమాటైనా చెప్పొద్దూ! ఇలా చెప్పకుండా ఈ 'ప్రేమకుమారుడ్ని' పిలిచేసి చూపించేస్తే... నేను అమాంతం వరించి, ప్రేమలో పడిపోతాను అనుకున్నారా? ఏవిటి వీళ్ళ ఉద్దేశం?

ఫోన్ గుండెల మీద పెట్టుకుని పడుకున్నాను. ఒక్కసారిగా నా గుండెలు అదిరేట్టు మోగింది! ఉలిక్కిపడ్డాను... శాలినీ ఏమో!

●●●

శాలినీ ఎక్సైట్ అయిపోతూ చెప్తోంది. "మందారా.. వాళ్ళ అమ్మగారు ఎంత మంచివారో... కాఫీ ఎంత బాగుందో తెలుసా? పార్వతిగారు పెసరట్లు వేశారూ... అబ్బా... దాని మీద వెన్నపూసా. పక్కన అల్లం పచ్చడీనూ..." అది ఆగకుండా త్రిపురేశ్వరి గారినీ, అఖిలేశ్వరపురాన్నీ తెగ వర్ణిస్తోంది.

"కాశీ దగ్గరికి వెళ్ళొచ్చాం... నేను చాలా సీరియస్‌గా ఒకటి అనుకుంటున్నానే... ఇంకా సంజూకి చెప్పలేదు... నువ్వు కూడా చెప్పొద్దు, టైం చూసి నేనే చెప్తా... సరా? ఇంతకీ ఏవిటంటే... కాశీని మేమిద్దరం ఎడాప్ట్ చేసుకుందామనీ... దాంతో మాతో బాటు

యూ.ఎస్. తీసుకెళ్ళి పోవచ్చు! అతని డ్రీమ్ నెరవేరుతుంది. నాకైతే అతని కేన్సర్ క్యూర్ అయిపోతుందని గట్టిగా అనిపిస్తోంది. అంతగా నేను ఇతన్ని ప్రేమగా చూడలేనేమో అనిపిస్తే... అసలు నేను పిల్లల్నే కనను... పిల్లలు పుట్టకుండా ఆపరేషన్ చేయించుకుంటాను.. ఏవంటావ్? మంచి పనేనా?"

నా గొంతులో వెలక్కాయ వేసి, మంచి పనేనా అంటుందేమిటీ?

సంజయ్‌తో చెప్తే ఇంత మంచి పని కాదంటాడా? అతనికీ ఈ పని ఇష్టమే... కాశీకి మాటిచ్చాడు కూడానూ!

"రాజమండ్రి చుట్టుపక్కల వున్న భూములు నాన్నగారు నా పేరు మీద రాసినవి అమ్మితే, ఓ రెండు కోట్లు వస్తాయి. అవి స్కూల్ బాగు చేసేందుకు ఉపయోగపడ్తాయి... త్రిపురేశ్వరి గారితో మాట్లాడతా. నేను ఉండగా, వాళ్ళనీ వీళ్ళనీ ఆవిడ గ్రాంట్స్ అంటూ దేబిరించడం, అర్థించడం... ఛ... ఛ! నాకేం బావుండ లేదు" అని శాలిని ఇంకా చెప్పుకుపోతోంది.

ఈ దెబ్బతో త్రిపురేశ్వరి గారిని పడగొట్టేస్తుంది. ఆఫ్ట్రాల్ కోమలి తండ్రి ఏ మాత్రం కట్నం ఇస్తాడు? స్కూల్‌కోసం ఆయన ఇచ్చే ఆర్థిక సాయం కన్నా శాలిని చేసేదే పెద్దది! దాంతో ఆవిడా వీళ్ళ పెళ్ళికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చేస్తుంది. ఇంక సంజూ, వాళ్ళమ్మా ఒప్పుకున్నాక అడ్డేముంది వాళ్ళ పెళ్ళికీ?




నేను ఇక్కడ పిచ్చిగా "వినుము చెలీ తెలిపెదనూ పరమ రహస్యం... ఇది పరులెవరికి తెలియరాని మధుర రహస్యం... ఇరువురివీ మనసులూ ఏక మాయెలే... దేహములో భేదమిక లేకపోయెలే..." అని ఇ.వి. సరోజలా పాడుకుంటూ ఆ టైంలోనే ఆగిపోయాను. కానీ ఈ హైటెక్ సాఫ్ట్ వేర్, అమెరికా ఎన్.ఆర్.ఐ. కోడలు కల్పతరువులా వీరికి వరాలు గుప్పించేస్తోంది!

"మందారా... నువ్వూ వస్తే బావుండేది. మేము అంతర్వేది తీర్థానికి వెళ్తున్నాం రేపు స్టీమర్ మీద... ఆంటీ... వస్తున్నా... ఆంటీ పిలుస్తున్నారే... గాజుల మలారం తీసుకుని ఒకతను వచ్చాడు. నాకు గాజులు వేయిస్తున్నారు. ఆవిడ మాటెందుకు కాదనడం? రంగు రంగుల గాజులు వేయించుకుంటా!... బై ...." అది పరిగెత్తింది.

నా చేతిలోంచి సెల్ జారి పడిపోయింది. చేతుల నిండా రంగు రంగుల గాజులతో, పసుపుపచ్చ చీరలో, తలనిండా చేమంతులతో, నుదుట బొట్టుతో, ఒంటి మీద నగలతో శాలినీని ఊహించాను. అదేదో పోలేరమ్మ జాతరలో గణాచారిలా ఊగుతూ కనిపించింది!

ఛీ... నావి కుళ్ళుబుద్ధులు.. అని తల విదిలించి మళ్ళీ ఊహించుకున్నాను. ఈసారి అందంగా త్రిషలా కనిపించింది!

నేను ఒంటరిగా బాల్కనీలో కూలబడ్డాను. శాలినీ, సంజయ్ పెళ్ళి చేసుకుని, కాశీని దత్తత తీసుకుని అమెరికా వెళ్తారు. ఆ తరువాత, ఈఫిల్‌టవర్ దగ్గర హనీమూన్ చేసుకుంటారు!

మంచులో శాలూ గజగజా వణుకుతోంది. సంజూ దాని భుజాల చుట్టూ షాల్ కప్పి, దగ్గరకి తీసుకున్నాడు. అది అతని వైపు తిరిగి అతని పెదవులు అందుకుంది.. ఛీ.. ఆగిపో... ఇంక ఊహించకు... ముందుకి వెళ్ళకు... అని మనసుని వేడుకున్నాను. ఎంతో ఏడుపొచ్చేసింది. వీళ్ళిద్దరికీ నేను అడ్డుగా ఉండకూడదు. ఆ వెళ్ళిపోతున్న ప్రేమ్‌కుమార్ని పిలిచి పెళ్ళి చేసేసుకుని ఆస్ట్రేలియానో, అంటార్కిటికానో వెళ్ళిపోదాం అనిపించింది.

నిన్నటిదాకా ఎన్ని ఆలోచనలు చేశానూ... ఇప్పుడింతలో అన్నీ ఇలా తిరగబడ్డాయి ఏవిటీ?

అమ్మ వచ్చి బాల్కనీలో లైట్ వేసింది. "ప్రేమ్ అన్ని విధాలా నీకు తగిన వరుడు.. ఆలోచించుకో... ఇంకో రెండేళ్ళు పోయాక, మనం ఎంచుకునే స్థితిలో ఉండం... మనని ఎంచుతారు... మొన్నే ఒకావిడ అతనెవరో డాక్టర్... పెళ్ళయిన రెండేళ్ళకే భార్య వదిలేసింది. మీ అమ్మాయికి చూస్తారా అని అడగనే అడిగింది తెలుసా?" అని సంభాషణ ప్రారంభించింది.

నేను లేచి లైట్ ఆర్పేసి నా గదిలోకి వెళ్ళిపోయాను.

"ఆ పొగరే... ఆ పొగరే మంచిది కాదంటాను. ఆడపిల్లకి కావల్సింది వినయం, విధేయత... ఎంత చదివినా, ఎన్ని ఉద్యోగాలు చేసినా, పెళ్ళి చేసుకోవల్సిందే... పిల్లల్ని కనాల్సిందే... కాదంటావా?" ఆమె లేచి నా వెనకాలే వచ్చి అరిచింది.

నేను నిండా ముసుగు పెట్టుకుని పడుకున్నాను.

"నేను చెప్తే ఎందుకు వింటావు.. మీ నాన్న చెప్పాలి నీకు.." అని వెళ్ళిపోయింది.

ఇంక ఇప్పుడు నాన్న వస్తారు కాబోలు అని నిద్రపోతున్నట్లు నటించాను.

కానీ నాన్న నా గదిలోకి రాలేదు.

అమ్మా, నాన్నా డైనింగ్ టేబుల్ దగ్గర మాట్లాడుకోడమో, పోట్లాడుకోడమో కానీ పెద్దగా అరుచుకున్నారు.

రేపు పొద్దున్న అమ్మకి ఆయాసం వస్తుంది అనుకుంటూ పడుకున్నాను.

రాత్రి కలలో సంజూ, శాలినీ కొత్తగా పెళ్ళయి, చెయ్యీ చెయ్యీ కలుపుకుని తిరుగుతున్నట్లూ, వాళ్ళిద్దరి మధ్య తన బొమ్మ వేస్తూ మురిసిపోతూ కాశీ కలలోకొచ్చారు.

సంజూ శాలిని కౌగలించుకుంటున్నట్టూ, దగ్గరకి తీసుకుంటున్నట్టూ కూడా కలలొచ్చాయి. నేను వెక్కిళ్ళు పెట్టి ఏడవడం వల్ల దిండు తడిసిపోయింది.

తెల్లవారుజామున వచ్చిన కలలు నిజం అవుతాయట. నేను లేచి గడియారం చూశాను. మూడున్నర అవుతోంది! అమ్మో!

●●●

"ఏవిటే మంచానికి పూలు కట్టమంటే, అలా కూర్చుండి పోయావ్? లే... నీకూ తొందరలో 'అందాల రాజు వస్తాడూ.. మందారామాల తెస్తాడూ జగమే తథాస్తు అంటుందీ.. నేడే ముహూర్తం అంటుందీ..." అని రాధ పిన్ని పాడుతూ నా మీద గులాబీ రేకులు జల్లుతూ, నవ్వి ఆట పట్టించింది.

గతం లోంచి బయటపడి, నేను ఆవిడకి హెల్ప్ చేశాను.

సాయంత్రం సింపుల్‌గా వైట్ షిఫాన్‌శారీలో, జడలో మల్లెపూలు పెట్టుకుని, శ్రీనాథ్‌తో సౌమ్య కారు దిగింది. దాని మొహంలో ఎంతో అందం కనిపించింది. పెళ్ళి కళ అంటే ఇదేనేమో!

బుగ్గల్లో సిగ్గు దొంతరలకి ఏ మేకప్పూ సరిపోదుగా! శ్రీనాథ్ మొహంలో దీపావళి రోజున టపాసులు ఎండబెట్టుకుని, దీపాలు పెట్టే వేళ కోసం ఎదురుచూసే బాలుడి ఆతృత కనిపిస్తోంది. అతనితో బాటు అతని పిన్నీ, అత్తయ్యా వచ్చారు.

రాత్రి పురోహితుడొచ్చాడు. అమ్మా నాన్నతో బాటు ఇంకో ఐదుగురు దంపతులు తాంబూలాలు తీసుకోడానికి పిలిపించబడ్డారు!

నాకు ఇదంతా చిరాగ్గా ఉంది. పాపం శ్రీనాథ్‌కి సౌమ్యకీ ఎలా ఉందో?

"రమ్యా, నువ్వూ ఈ రోజు మా ఇంట్లోనే పడుకోండి" లక్ష్మి పిన్ని చెప్పింది.

నేను తల ఊపి బయటికి నడిచాను. "నేనెందుకు వెళ్ళాలీ? బావని ఏడిపించవద్దా?" రమ్య గునుస్తోంది.

నాకైతే వాళ్ళని జూలో ప్రదర్శనకి పెట్టి, వీళ్ళంతా చుట్టూ మూగి వాళ్ళకి మరమరాలు వేస్తున్నట్లు అనిపించింది. ఏదో సింపుల్‌గా హోటల్ రూంకి పంపిస్తే ఎంత బాగుండేదీ? ఇంట్లో పెద్దాళ్ళంతా చేరి ముహూర్తం పెట్టి, పురోహితుడు పరీక్ష పేపర్ చేతికిచ్చిన ఇన్విజిలేటర్‌లా... "బాగా రాయండీ" అన్నట్లు... ఈ రోజుల్లో అవసరమా?

రమ్యని లాక్కెళ్ళి కారెక్కాను. "అక్కా... ఫస్ట్ టైం బావకి చాలా టెన్షన్‌గా ఉంటుంది కదా?" రమ్య నన్ను అడిగింది.

"ఏమో నాకేం తెలుసు?" చిరాగ్గా అన్నాను.

"అవునులే. నీకేం తెలుసు?" అంది.

నాకు ఎక్కడో కలుక్కుమంది! నాకు తెలీకేం... బాగా తెలుసు! సంజయ్ ఏం బెరుకు పడ్డాడూ?

"మందారా... రాత్రిపూట కూడా ఇన్ని బట్టలూ... బట్టలకి ఇన్ని హుక్కులూ.... ఆ హుక్కులు ఇంత పదునుగా గుచ్చుకుంటూ అవసరమా?" అన్నాడు.

"సంజూ... నీకు సిగ్గు లేదు".

"సిగ్గు ఉంటే, నువ్వు అక్కడా... నేను ఇక్కడా... తెల్లారిపోయేది" అన్నాడు.

నా పెదవుల మీద సంజూని తలుచుకోగానే చిరునవ్వు వచ్చింది.

"ఏంటి నీలో నీవే నవ్వేసుకుంటున్నావ్?" అంది రమ్య.

"ఏదో గుర్తొచ్చిందిలే... చిన్నపిల్లవి, నీకు చెప్పకూడదు" అన్నాను.

"మందారా... నాకు తెలుసు. ఫస్ట్ టైం ఆడపిల్లల కన్నా మగ పిల్లలకే టెన్షన్ ఎక్కువగా ఉంటుందిట! అది వాళ్ళు ఎగ్జామ్‌లాగే ఫీల్ అవుతారు. ఫెయిల్ అవుతామేమో అని భయం వేస్తుంటుంది పాపం! గర్ల్స్‌కి అంత ఉండదు" రమ్య చెప్తోంది.

"నీకెలా తెలుసే? ఎక్స్‌పీరియన్స్‌డ్‌గా చెప్తున్నావ్?" అన్నాను.

**(ఇంకా వుంది)**

*email:balaramanee@gmail.com*

**"అబ్బా! నీకన్నీ అనుమానాలే... పుస్తకాలు చదవవా ఏవిటి? మా మాధవి అన్నయ్యకి పెళ్ళయిన మూడో రోజునే, ఇతను పనికి రాడు.. అని వదిలేసి వెళ్ళిపోయింది వాళ్ళ వదిన! పాపం... అతను మొహం ఎత్తుకోలేక పోయాడు... పెళ్ళి, చుట్టూ పెద్దవాళ్ళూ, కొత్త అమ్మాయీ, దాంతో పాపం... అతను ఫెయిల్ అయినట్లున్నాడు. తర్వాత ఆ అమ్మాయిని వదిలేసి ఇంకో అమ్మాయిని లవ్‌చేసి చేసుకున్నాడట. ఇప్పుడు ఒక పాప కూడా!" ఆరిందాలా చెప్పింది.**

"నీకు చాలా తెలుసే?" అన్నాను.

"మీ కాలంలో ఏవీ తెలిసేది కాదు.. పప్పుసుద్దల్లా కూర్చునేవారు.. మేం అలా కాదబ్బా... ఇంటర్నెట్ యుగం మాది!" అంది అప్పుడే నన్ను ప్రాచీన యుగంలో జమ కట్టేసింది.

సంజూ ఆ రోజు అస్సలు టెన్షన్ పడలేదే! అదే విటీ... అసలు అతని మొహంలో నా దగ్గర సిగ్గూ, కొత్తా కనిపించనే లేదు. ఎందువల్లా? అతనికి ఇలాంటివి అలవాటా? ఛ... పిచ్చి ఆలోచనలు... అతనికి నేనంటే చాలా ఇష్టం! నాకు నేనే చెప్పుకున్నాను.

"ఏవిటి ఆలోచిస్తున్నావ్?" రమ్య అడిగింది.

"ఏం లేదు.. నువ్వు నా రూంలో పడుకుంటావా? పక్క రూంలో పడుకుంటావా?" అడిగాను.

"నీ పక్కనే... నాకు కొత్త చోట భయం" అంది.

నాకైతే ఇష్టం లేదు.. కానీ దాని పక్కన పడుకోవడం తప్పలేదు.

"విక్కీ డోనార్ చూశావా మందారా?"

"చూడలేదు".

అది ఆ సినిమా కథ చెప్పడం మొదలెట్టింది.

"నాకు నిద్రొస్తోంది" అన్నాను.

"త్వరగా చెప్పేస్తాలే" అది ఫాస్ట్‌గా చెప్తోంది.

నేను వినడం లేదు. నా మనసు మున్నార్‌లో మత్తెక్కించే నైట్‌క్వీన్ పరిమళాలూ, అగరు పొగలూ, మంద్రమైన నీలి కాంతీ, సన్నని రొమాంటిక్ మ్యూజిక్... సంజయ్ ముఖం నా పెదవుల మీదుగా కిందకి వెళ్ళడం... నేను అతని తలని పట్టుకుని "వద్దు... వద్దు" అనడం. "వద్దు" అంటే... ఇలా గట్టిగా పట్టుకోమనా?" సంజూ ఏడిపించడం గుర్తొస్తున్నాయి!





# ఎందుకీ సందె గాలి?

-బలభద్రపాత్రుని రమణి

12


అవును.... ఎందుకు నేను గట్టిగా వద్దనలేదూ?

రమ్య చెప్తూనే నిద్రపోయినట్టుంది. సగం తెరిచిన నోటి నుండి, ఈలలా సన్నని శబ్దం! నాకు మాత్రం నిద్ర పట్టలేదు. తేనె పట్టు మీద రాయివేసినట్లు 'జుయ్యి' మంటూ ఆలోచనలు...

ఉమర్ ఖయ్యాం అంటాడు. "ముక్కు మూసుకుని జీవితం అంతా తపస్సు చెయ్యడం స్వర్గసుఖాల కోసమే అయితే, ఆ స్వర్గసుఖాలు ఇక్కడే దొరుకుతుంటే లోకం పాపం అంటుంది. అదేలా?" జరిగిన కథ అంతా గుర్తుకొస్తోంది. నేనింక ఆలస్యం చెయ్యదలచుకోలేదు! సంజూ... సంజూ... నువ్వు లేకుండా నేను బ్రతకలేను... అని వెంటనే చెప్పాలనిపించింది. టైం చూశా... రాత్రి ఒంటిగంట కావడానికి ఇంకా పది నిమిషాలుంది! ప్రస్తుతం శాలినీతో ఆత్రేయపురంలో ఉన్నాడు.

ధైర్యంగా సెల్ తీసి అతని నెంబరు డయల్ చేశా. మంచి నిద్రలో ఉండి ఉంటాడు. ఎంత మోగినా తియ్యలేదు. ఒక వేళ శాలినీ ఉందని తియ్యలేదా? అతని రూములో శాలినీ ఎందుకు ఉంటుందీ? ఏడుపు ఉప్పెనలా ఎగదన్ను కొచ్చింది.

"మీరు ప్రయత్నిస్తున్న వినియోగదారుడు స్పందించుట లేదు" అన్నమాట కర్ణ కఠోరంగా వినిపించింది. గబుక్కున నొక్కేసి మళ్ళీ ట్రై చేశా పట్టు



దలగా.. రింగ్ అవుతూనే ఉంది.

కన్నీళ్ళు కారిపోతున్నాయి. బలంగా ఒక దెబ్బ నా పొట్ట మీద పడింది. భయంగా చూస్తే రమ్య కాలు వేసింది. ఇంతలో "హలో... మందారా? ఎనీ ప్రాబ్లెం?" అన్న సంజూ గొంతు వినిపించింది. బలం అంతా ఉపయోగించి రమ్య కాలు తీసి, పక్కనపెట్టి, లేచి బాల్కనీలోకి వెళ్తూ "హలో సంజూ.. నీతో అర్జెంటుగా ఒక మాట చెప్పాలి" అన్నా.

"చెప్పు? ఏమయింది? నెల తప్పిందా?" అన్నాడు.

అతను ఆట పట్టిస్తున్నాడని తెలుసు! అది జరిగి చాలా నెలలు అయిపోయింది ఇప్పటికి. ఏ నెలా తప్పలేదు!

"సంజూ... బీ సీరియస్" అన్నాను.

"ఒకే... చెప్పు".

"శాలినీతో నువ్వు ఒంటరిగా వెళ్ళడం నాకు నచ్చలేదు!"

"శాలినితో నువ్వు పరిచయం అవక ముందు కూడా ఆమెతో కలిసి ఒకే ఫ్లాట్‌లో ఉండేవాడిని!"

"సరే... ఉన్నావు.. కానీ మనమధ్య సన్నిహితత్వం ఏర్పడ్డాక, నాకు పొసెసివ్‌నెస్ ఎక్కువైంది... శాలినీ నిన్ను పెళ్ళి చేసుకుని, కాశీని దత్తత తీసుకుంటానంటోంది. ఇవన్నీ వింటుంటే నాకు భయంగా ఉంది సంజూ... నువ్వు నాకు ..." అన్నాను.

"నేను నీకు దూరం అవుతాననా?" అడిగాడు.

"అవును".

"ఇంతరాత్రి ఎలా ఫోన్ చేశావు. మందారా? హక్కుతోనేగా... అదే నమ్మకం...

ప్రేమ ఒక్కటే సరిపోదు రిలేషన్‌లో, నమ్మకం.. అవసరం అయితే నమ్మకం కూడా ఉండాలి! నేనేం వస్తువుని కాదు, ఒకళ్ళకి సొంతం అయిపోడానికో... తాకట్టు అయిపోడానికో... ట్రస్ట్ మీ!" అన్నాడు.

"ట్రస్ట్ ఉంది కానీ.. శాలినీకి నీ మీద పిచ్చిప్రేమ.. అది నీతో బుద్ధిగా ఉంటుందని గ్యారంటీ ఏవిటీ?" ఉక్రోషంగా అన్నాను.

"నేను లొంగిపోతాననా?" అల్లరి ఉంది అతని వాయిస్‌లో... "మందారా.. నేను ఆడపిల్లగా చూసేది ఎవర్నో నీకు తెలుసు.. నీకు నా క్యారక్టర్ గురించి అనుమానమా? నేను కాసినోవానా?" స్ట్రెయిట్‌గా అడిగాడు.

"సంజూ.... ఐ డోంట్ నో..." ఏడ్చేశాను.

"నేను ఎక్కడికీ పోలేదు. నీతోనే ఉన్నాను. మీ కజిన్ పెళ్ళికి వెళ్ళావు కదా... అలా నన్ను కూడా వెడ్ లాక్‌లో బంధించేస్తే బావుండ్ను అనిపిస్తోంది నీకు. ఇట్స్ నేచురల్! అందరూ పెళ్ళి గురించి నిన్ను ఒత్తిడి చేసుంటారు.. అవునా?... కొంచెం ఓర్చుకో.. నా ఎయిమ్స్‌కి రీచ్ అవనీ... అస్తమానం 'నా... మన' కాదు... నిస్సహాయులకీ, ఆర్తులకీ ఏదైనా చెయ్యనీ... ప్లీజ్ సపోర్ట్ మీ! మందారా ఐలవ్ యూ.. బిలీవ్ మీ!" అన్నాడు.

అతను విశ్వజనీనమైన ప్రేమలో తలమునకలుగా ఉన్నాడు. నేనేమో స్వార్థపూరితంగా ఆలోచిస్తున్నాను అనిపించింది.

"ఇక్కడ రేపు బ్లడ్ క్యాంప్ పెట్టిస్తున్నాను. మా ఎం.ఎల్.ఏ. మా స్కూల్‌కి వస్తున్నాడు రెండు రోజుల్లో... దానిని ఎయిడెడ్ స్కూల్‌గా మార్చాలి..." అన్నాడు.

"ఎం.ఎల్.ఏ అంటే కోమలి నాన్నగారా?" అడిగాను.

"ఔను! కానీ నువ్వు అనుకున్నట్లు వాళ్ళ అమ్మాయిని పెళ్ళి చేసుకునే బార్టర్ సిస్టం మీద అయితే ఒప్పుకోను. నిజంగా న్యాయంగా ఈ పేద పిల్లలకి ఆయన సాయం చేయ తలిస్తే చెయ్యమంటాను. ఇక్కడ నా ఫ్రెండ్ ఒకడు కలెక్టర్‌గా వచ్చాడు. అతన్ని కూడా కలవాలి... ఓ సుందర స్వప్నం ఉంది మందారా... అన్నీ నీతో చెప్తాగా.. వచ్చాక.. అప్పటిదాకా ఓర్చుకో... పిచ్చి ఆలోచనలు చెయ్యకు" అన్నాడు.

అతను ఫోన్ పెట్టేశాక అనుకున్నాను. 'నా గురించి పట్టదు. అతని పనులు అతనివే తప్ప!" కానీ అలా అని స్వార్థపరుడు అనుకోడానికి కూడా లేదు! తన బట్టల గురించీ తిండి గురించీ కంఫర్ట్ గురించీ అస్సలు పట్టించుకోడు!

ఇంట్లో ఒకవేళ ఇతన్ని చేసుకుంటానంటే వెంటనే పిలిచి మాట్లాడి ముహూర్తాలు పెట్టిస్తాం అంటారు! కానీ సంజయ్ అస్సలు రెడీగా లేడు! నీ కజిన్‌కి పెళ్ళి అయింది కాబట్టి నీకూ పెళ్ళి మీదకి మనసు పోతోందా? అన్నాడు. ఇంతకన్నా ఏం అనాలి... నాట్ రెడీ అని చెప్పడానికి!

మా మధ్యన జరిగిన ఇన్సిడెంట్ గురించి శాలినీతో అసలు ఎందుకు చెప్పడూ? అని కోపం వచ్చింది.

"శాలినీతో నువ్వెందుకు చెప్పవూ?" మనసు ఎదురు ప్రశ్న వేసింది. మాటలు రాలేదు. దానికి

## జరిగిన కథ

పెళ్ళికాని అందమైన సాఫ్ట్‌వేర్ ఇంజనీరు మందారమాల. యూఎస్‌లో స్నేహితురాలు శాలినీ ఇంటికి వెళ్ళినప్పుడు అక్కడ సంజయ్, మందారమాల హృదయాన్ని ఆకట్టుకుంటాడు. ఇంటిమసీ పెరుగుతుంది. పెళ్ళికాకముందే వారి తనువులు ఏకమవుతాయి. ఇంతలో యూఎస్ నుండి శాలూ వస్తుంది. 'సంజూతో నా పెళ్ళి సంగతి గురించి నువ్వే మాట్లాడాలి మందారా!' అని శాలూ అడగ్గానే షాక్ తింటుంది మందార. సంజూని శాలూకి తాను త్యాగం చెయ్యాలా? అని సందిగ్ధంలో పడుతుంది మందార. పెళ్ళికి ముందే తనను తాను సంజూకి అర్పించుకుని తప్పు చేశాననీ, సంజూ తనను పట్టించుకోవడం లేదని ఆవేదన చెందుతుంది మందార. శాలిని తండ్రి అంత్యక్రియలు దగ్గరుండి జరిపిస్తాడు సంజూ. శాలినీ కూడా సంజూ మీద చాలా ఆశలు పెంచేసుకుంది. అవన్నీ మందారకే ఫోన్‌లో చెబుతోంది శాలినీ. మందార మనసు కుతకుతలాడిపోతోంది. మింగలేక కక్కలేక దిగాలుపడిపోతోంది.

**ఆ తర్వాత....**

చిన్నతనం నుండీ ఫ్రెండ్‌ని, నేనే చెప్పలేక పోతున్నాను.. అతనెలా చెప్తాడూ?

“అయిందా మాట్లాడడం?”

ఉలిక్కిపడి ఇటు తిరిగాను. రమ్య గెడ్డం కింద చెయ్యి పెట్టుకుని నావైపే చూస్తూ కూర్చుని అంది.

“ఎప్పుడు లేచావే?”

“నీకూ బోయ్‌ఫ్రెండ్ ఉన్నాడని నాకు చెప్పలేదేం?” అంది నిలదీస్తూ.

“బోయ్‌ఫ్రెండా?”

“ఏం... రాత్రి రెండు గంటలకి ఆడపిల్లతో మాట్లాడావా? లేక ఆఫీస్‌లో బాస్‌తో మాట్లాడావా?”

“బోయ్‌ఫ్రెండ్‌తో మాట్లాడినట్లు నీకు అనిపించిందా?”

“ఆ!”

“ఏం రొమాంటిక్‌గా మాట్లాడానూ?”

“వినలేదు కానీ పిచ్చీ. నీ కళ్ళలో మెరుపు చూస్తే ఎవరైనా పట్టేస్తారు” అంది.

నేను అద్దంలో చూసుకున్నాను.

“గులాబీలు పాలల్లో ముంచినట్లయ్యాయి... నీ బుగ్గలు!” అంది.

“ఇంకా?”

“తులసికోట ముందు కార్తీక పౌర్ణమినాడు పెట్టిన దీపాల్లా వెలుగుతున్నాయి నీ కళ్ళు!” అంది.

“నీకు చాలా కవిత్వం వచ్చునే” అన్నాను.

“సొంతం కాదులే... ఎవరో రచయితలు రాసినవి కొట్టేశాను.. అదే కొటేషన్!” అంది.

నేను నవ్వి... “పడుకో” అన్నాను.

“ఎవరో చెప్పవా? మా మంచి అక్కవి కదూ!” నా బుగ్గ పట్టుకుని బతిమాలింది.

“టైం రానీ చెప్తాను” అన్నాను.

“దాటి పోయిందేమోనని నా అనుమానం!” అంది.

మాట్లాడలేదు. దుప్పటి మెడ వరకూ కప్పుకుని పడుకున్నాను.

“పోనీ ఎలా ఉంటాడో చెప్పు”.

“బావుంటాడు...” అంటూ ఆవలించాను.

“బావ... ఉంటాడ్లే... ఎలా ఉంటాడు? వర్ణించు” నన్ను కుదుపుతూ అంది.

“పవన్‌కల్యాణ్‌లా..”

“ఆ?”

“మహేష్‌బాబూలా... ఉండడు... అతనిలా అతనే ఉంటాడు!” నవ్వాను.

“చాల్లే ఆనందించాం!... త్వరగా చెప్పు..” అంది.

“నా కళ్ళు అతన్ని తప్ప వేరెవర్నీ ఇష్టపడవు!” చెప్పేసి “గుడ్‌నైట్” అని తిరిగి పడుకున్నాను.

“ఓ మైగాడ్... పీకల్లోతు ప్రేమలో పడిపోయినట్లున్నావ్” అని రమ్య అనడం వినిపించింది.

నేను మెలకువలోనే కలలు కనడం ప్రారంభించాను. తెల్లవారుజాము కలలు నిజం కావాలని! సంజూ నన్ను దగ్గరకి తీసుకుంటున్నాడు.. ఇద్దరం తెల్లబట్టల్లో శాంతి కపోతాల్లా బడిలో తిరుగుతున్నాం... చుట్టూతా పిల్లలు.. నీట్‌గా యూనిఫార్మ్‌లో... ఓపక్క హాస్పిటల్... తలసేమియా పిల్లలు... పువ్వుల మధ్య నవ్వుతూ... త్రిపురేశ్వరి గారు బాదం ఆకులో వేడివేడి చక్కెర పొంగలి తెచ్చారు. దూరంగా వేణుగోపాలస్వామి గుడిలో గంటలు.. ఒకటి... రెండు.. మూడు... నాలుగు... ఐదు... అమ్మ లేచినట్లు ఆవిడ దగ్గు వినిపించింది. హూ... సౌమ్య శోభనం ఎలా జరిగిందో! అనుకున్నాను.

●●●

సౌమ్య వైపు పరికించి చూశాను. చాలా మామూలుగా ఉంది. మధ్యాహ్నం భోజనాల దగ్గర శ్రీనాథ్‌ని వరుసైన వాళ్ళు ఆట పట్టించారు.

“బావా... బలంగా ఉంటుంది ఇంకో రెండు వడలు తిను...” అంటూ.

అతను కూడా ఇబ్బంది పడ్డాడు. హోల్ సిచ్యుయేషన్ నాకెంతో ఇబ్బందిగా అనిపించింది. ‘ఈ పని చేస్తున్నారు వీళ్ళిద్దరూ ఓహో!’ అని చాటింపు వేసినట్లు, ఓ ప్రైవసీ, పాడూ లేకుండా, చాలా అసహ్యంగా అనిపించింది!

పి.కె సినిమాలో కండోమ్స్ పాకెట్ కిందపడితే ‘నాది కాదంటే నాది కాదు అంటారు. మరి పెళ్ళికి ఈ ఇన్విటేషన్ ఈ అట్టహాసాలు ఎందుకు? ఇదీ ఆ పని కోసమేగా?” అని ప్రశ్నిస్తాడు అమీర్‌ఖాన్. అది గుర్తొచ్చింది.

సౌమ్య ఒంటరిగా దొరికినప్పుడు విజయత్త “ఎలా ఉందే? అన్నీ సవ్యంగా జరిగాయా” అని అడగడం మరీ చిరాకు తెప్పించింది.

సౌమ్య ఆ మాటకి ఒక్కసారిగా మండిపడుతూ, “ఏంటి అయ్యేది... గది ముందూ, ఇంట్లో పాతిక మంది పడుకుని ఉండగా.. మాట్లాడుకోడానికి కూడా సిగ్గుపడి చచ్చాం..” అంది.

ఆ మాట శోభనానికి ముందే అది చెప్పలేక పోయినందుకు నాకు చాలా కోపం వచ్చింది.

“అదేవిటే మన ఆచారం ప్రకారం చేశాం..” అని విజయత్త ఏదో చెప్పబోయింది.

“అదే నేనూ అంటున్నాను... మీరు చేస్తే ఈ పని అయిపోదు! మేం అనుకోవాలి!” అది గట్టిగా అంది.

“అయ్యో... ఇంత నోరెందుకో... మా కాలంలో మేం ఇలా మాట్లాడి ఎరగం అమ్మా” అని విజయత్త మొహం ముడుచుకుని వెళ్ళిపోయింది.

నేనెళ్ళి సౌమ్య భుజం తట్టి “బాగా చెప్పావు” అన్నాను. “ముందే శ్రీనాథ్‌తో మాట్లాడాల్సింది అక్కా.. కానీ ఈ పెద్దాళ్ళు అలుగుతారని అతనూ భయపడ్డాడు. ఛీ... ఛీ... చాలా అవమానంగా అనిపించింది” అంది.

“హనీమూన్‌కైనా మీ ఇద్దరే ప్లాన్ చేసుకోండి” నవ్వుతూ అన్నాను.

అదీ నవ్వేసింది.

ఆ రాత్రి మున్నార్‌లో... ఎవరూ మాకు తెలీదు... ఎవరూ మా మాటలు వినరు.. తెల్లవారి ఎవరికీ జవాబులు చెప్పుకోనక్కర్లేదు.. అనే ధీమా మాకు

**పెళ్ళికి ముందే సంజయ్, మందార మున్నార్‌లో రాత్రంతా హాయిగా గడిపేశారు. కానీ తర్వాత సంజూ ఆమెను పట్టించుకోవడం లేదు. ఈలోపు శాలూ అతడి వెంట పడటంతో ట్రయాంగిల్ లవ్ స్టోరీలా తయారైంది మందార ప్రేమ కథ. ఇక లాభం లేదనుకుంది. ఒక అర్ధరాత్రి నిద్దట్లో లేచి కూచుంది. సంజూతో తాడోపేడో తేల్చుకోవాలనుకుంది. అతడికి ఫోన్ చేసింది. అప్పుడు అతను ఏమన్నాడు? మందార లవ్ స్టోరీ ఏమైంది?**



## ప్లీజ్ అలా పిలవకండి!

పాపం క్యూట్ రెజీనా అందరికీ అలా విజ్ఞప్తి చేస్తోంది. ఇంతకీ అసలు కథ ఏమిటంటే....రెజీనా పక్కింటి అమ్మాయిలా ఉంటుందని చాలా మంది అంటూంటారు. నిజానికి ఇది ఓ విధంగా బిరుదు లాంటిదే. కానీ ఇలాంటి మాటల వలన తనకు చాలా అవకాశాలు తప్పిపోతున్నాయని వాపోతోంది రెజీనా. తను పద్ధతిగా ఉండే పాత్రలే కాదు, అవసరమైతే హాట్ హాట్‌గా కూడా కనిపించగలను అంటోంది. ఈ మేరకు ఓ ఫోటో షూట్ చేసి నెట్‌లో వదిలింది. ఇప్పుడా ఫోటోలు చూసిన వారందరూ రెజీనాలో ఇంత గ్లామరు ఉందా? అని ఆశ్చర్యపోతున్నారట!



## తాప్సీకి 'బాహుబలి' నచ్చలేదట!

'బాహుబలి' సినిమా మీద భిన్నాభి ప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. కొంద రికి ఆ సినిమా విపరీతంగా నచ్చితే, మరి కొందరికి నచ్చలేదు. ఆ నచ్చని వారిలో తాప్సీ కూడా ఉంది. ఆమెకి ఆ సినిమాలో తమన్నా క్యారక్టర్ అస్సలు నచ్చలేదట! ఆ క్యారక్టర్ మలచిన తీరు ఇంకా నచ్చలేదట! అంత ప్రాధాన్యం లేని క్యారక్టర్‌ను డైర క్టర్‌గారు ఎందుకు మలిచారు? అంటూ నేరుగా ప్రశ్నిస్తోంది. బయటి వారు ఈ సినిమాపై ఎన్ని కథనాలు రాసినప్పటికీ సినీరంగంలో ఉన్న తాప్సీ ఈ విధంగా ప్రశ్నించడం సాహసమే అని అంటున్నారు సినీ జనాలు.

ఎంత స్వేచ్ఛనిచ్చిందీ? ఎంత ఆనందాన్నిచ్చిందీ అనిపించింది.

కొన్ని ముచ్చట్లు బావుంటాయి.. మరికొన్ని ఆచారాలు ఇబ్బందిగా ఉంటాయి... మార్చుకోవాల్సి నవి మార్చుకోరు! నేర్చుకోవలసినవి నేర్చుకోరు.. ఖర్చూ... డాబూ... మాత్రం ఏ కల్చర్‌లో ఉన్నా ఎడాప్ట్ చేసేసుకుంటారు.

మొన్న ఓ ఫ్రెండ్ ఇంట్లో సంగీత్‌ట! నడి వయసు పిన్నులూ, బాబాయ్‌లూ, అత్తయ్యలూ మావయ్యలూ అంతా వారం నుండీ కొరియోగ్రాఫర్ దగ్గర స్టెప్పులు నేర్చుకుని, తీరా పందిట్లో తప్పుచేసి ఒకళ్ళని ఒకళ్ళు తొక్కుకుని, ఒకరి మీద ఒకరు పడి గలాటా చేశారు!

ఇంక మెహందీ అయితే చేతికి ఐదు వందల రూపాయలట... వచ్చిన ప్రతి వాళ్ళూ రెండు చేతు లకీ పెట్టించుకోవడంతో అక్కడే పాతిక వేలయింది.

ఇంక ఫొటోల్లో వీళ్ళ అసలు మొహాలు, మేకప్‌తో ఉన్నవి కూడా ఉండవు... మనం ఎన్ని లక్షలిస్తే ఫోటోగ్రాఫర్స్ అంత టచప్ చేస్తున్నారట! వీడి యోకీ, ఫొటోగ్రాఫర్‌కే ఇచ్చే డబ్బుతో పెళ్ళికూతురూ, పెళ్ళికొడుకూ ఒక సంవత్సరం హాయిగా దర్జాగా బతికెయ్యొచ్చు! అంత అయింది. లేదా ఏ యూరప్ టూరో నెల రోజులు తిరిగి రావచ్చు. కానీ ఇలా ఆలోచిస్తే మధ్యతరగతి వాళ్ళు అంటారని నామోషీ అందరికీ!

మధ్యాహ్నం ఈ పదహారు రోజులూ మా పిన్నికి వంట చేసి పెడ్తూ సాయంగా ఉన్న సుభద్రమ్మ గారు మా ఇంటికొచ్చారు. ఆవిడకి తొమ్మిది వేలిచ్చి, పట్టుచీర పెట్టిందట పిన్ని.

అమ్మ చేగోడీలు పెట్టింది. "బియ్యం పిండితో చేసినవి వద్దండీ" అంది ఆవిడ.

"ఏం?" అంది అమ్మ.

"నేను మొక్కుకున్నానండీ... అన్నం తిననని, బియ్యంతో చేసినవి కూడా తినను" అందావిడ.

"దేనికీ?" అమ్మ ఆశ్చర్యంగా అడిగింది.

"మా విశ్వం తెలుసు కదండీ, మీలాంటి వాళ్ళం దర్నీ అడిగి ఎం.బి.ఏ. చదివించానా? నిక్షేపం లాంటి ఉద్యోగం వదిలి పెట్టి, ఆ ఫొటోల పెట్టె పట్టుకుని తిరుగుతున్నాడు, నెల తిరిగేసరికి జీతం వస్తే కానీ పిల్లని ఎవరిస్తారు చెప్పండీ? అందుకే వాడు అది మానేసి ఉద్యోగానికెళ్ళేదాకా అన్నం మానేస్తానని కాశీ అన్నపూర్ణకి మొక్కుకున్నాను" అందావిడ.

"అలాగా... అలా మొక్కుకుంటే కోర్కెలు తీర్తాయా?" అమ్మ మొహంలో ఆశ నాకు అర్థ మయింది. ఇప్పుడు నా పెళ్ళి కోసం మొక్కేస్తుంద నుకుంటా!

నేను వెళ్ళి ఆవిడ ఎదురుగా కూర్చుని "ఏమండీ? మీ అబ్బాయి తన భవిష్యత్తు మీద ఆశతో, మీరు పడ్డ కష్టం చూసి, తను చాలా డబ్బు సంపాదించా లన్న ఆశయంతో ఓ వ్యాపారం ఎంచుకున్నాడు... ఔనా?"

"అవునేమో కానీ.. ఉద్యోగం లేకపోతే పెళ్ళి సంబంధాలు రావు!"

"పూర్తిగా వినండి! ఆ అబ్బాయి దీక్షగా కొత్త భవిష్యత్తుకి పునాదులు వేసుకుంటుంటే, మీరేమో అతని కోర్కెలు తీర కూడదనీ భవిష్యత్తు పునా దులు బీటలు వారి మీరన్నట్లు ఎదుగూ బొదుగూ లేని నెల జీతానికి ఉద్యోగం చెయ్యాలనీ ఆ కాశీ అన్నపూర్ణకి అప్లికేషన్ పెట్టారు... అమాయకమైన ఆ అబ్బాయి, తల్లి తన భవిష్యత్తుకి అడ్డం పడు తోందని తెలీక మీకు పండ్లూ ఫలహారాలూ తెచ్చిచ్చి మీ ఉపవాస దీక్షకి సహకరిస్తున్నాడు... నిజంగా అతనికి సక్సెస్ రాకపోతే అతను విచారంతో జీవితం మీద ఆసక్తి పోగొట్టు కుంటాడేమో కానీ పెళ్ళికోసం మనసుకి నచ్చని ఉద్యోగం చేస్తాడని నేను అను కోను!..."

ఆవిడ మొహంలో భయం కనిపించింది.

"నీకెందుకే..." అమ్మ అడ్డం పడబోయింది. నేను ఆగమని చెయ్యి చూపించి, "ఒకవేళ అతను ఎంచుకున్న మార్గంలో విజయం పొంది నెలకో ఇరవై లక్షలు సంపాదిస్తూ, కారూ, పెద్ద ఇల్లూ అన్నీ కొంటే... పెళ్ళికూతురు రాదంటారా?... కోటీశ్వరుడ వ్వాలంటే నెలకి వచ్చే ఇరవై వేల జీతంతో ఎంతకాలం పడుతుందీ? అదే నెలకి ఇరవై లక్ష లొస్తే... " ఆగాను.

భయం స్థానే ఆవిడ కళ్ళల్లో ఆశ కనిపించింది.

"మీ పూజలూ, మొక్కులూ... దేవా నా కొడు కుకి ఇష్టమైన మార్గంలో అతనికి విజయం లభిం చేట్లు చెయ్యి.. అతని ఆశయం ఫలింపచేయి అని ఎందుకు చెయ్యకూడదు? దానికి మీరు అన్నం మానెయ్యకూడదు. బిడ్డ భవిష్యత్తు కాంక్షించే వారైతే బాగా అన్నం తిని పూజలు చెయ్యాలి. ఉప వాసం అంటే దగ్గరగా నివసించడం, ఇలా నీర సంగా ఉంటే భగవంతుడికి దూరంగా ఉంటారు... దగ్గరగా ఉండలేరు!" అన్నాను.

ఆవిడ కళ్ళలో ఆలోచన కనిపించింది.

"బిడ్డలని కని పెంచాం. పెట్టుబడి పెట్టాం అని వారి రెక్కల్ని కత్తిరించకండి.. రెక్కలు సారించి వారి కిష్టమైన దిశగా వారిని ఎగరనివ్వండి.. నిర్బంధించి మీ ప్రేమ అనే పంజరంలో బంధించకండి" అన్నాను.

"ఆ చేగోడీలు ఇటివ్వమ్మా" అని సుభద్రమ్మ గారు ప్లేటు అందుకుని "ఇదిగో మందారమాల తల్లీ... నీ ఎదుటే మొక్కు విడిచేస్తున్నాను.... ఆ అన్నపూర్ణమ్మ తల్లి నా కొడుకు వ్యాపారం వృద్ధిచేసి, వాడికి సంపాదన పెరిగి, మంచి భార్య రావాలి" అని చేగోడీలు కరకరా నమిలింది.

అమ్మ విచిత్రంగా చూస్తోంది ఆవిడ వైపు.

మనుషులు నా మాటలకి మారిపోవడం అమ్మకి ఆశ్చర్యంగా వుంది!

"పిల్లలకి చదువూ సంధ్యలతో బాటు ఆలో చించుకునే శక్తి కూడా పెరిగిందని గ్రహించుకోండి. నువ్వు నా మాట వినకపోతే అన్నం మానేస్తా.. ఉరి పోసుకుంటా... మాట్లాడ్డం మానేస్తా... నీ ఇంటికి రాను... లాంటి బ్లాక్ మెయిలింగ్ కోసం మీ ప్రేమలు వాడకండి" నచ్చ చెప్తున్నట్లు చెప్పాను.

"ఇంతింత చదువుకోలేదుగా అమ్మా... నాకేం తెలుస్తాయి?" అందావిడ బేలగా.

"చదువుకున్నా లాభం లేదు లెండి పిల్లల విష యంలో. పశు పక్ష్యాదులు ఇలా పిల్లల గురించి ఆలోచిస్తాయా? ముసలి తనంలో వాళ్ళని కనిపెట్టు కుని, వాళ్ళు ఉన్న ఊరిలో, ఇంటిలో సేవచేసే పెట్టు బడులు పిల్లలని! ఆలోచించవు.. మనుషులు స్వార్థపరులు కనుక ఆలోచిస్తారు... ఫర్వాలేదు.. మనుషులకి కూడా గుడ్డా, నీడా మిగతా ప్రాణుల కన్నా కష్టం కాబట్టి ఆశిస్తారు... కానీ వాళ్ళని సంకెళ్ళ

లో బంధించి, కనీస ఇష్టాలు త్యాగం చేసి ఇవన్నీ చెయ్యమనడం మాత్రం పిల్లల్ని బానిసలుగా పరిగణించే మనస్తత్వమే".

"అయ్యో అయ్యయ్యో!"

ఆవిడ చెంపలు వేసుకుంది. నేను చెప్తున్నది అర్థం అవుతోందా అన్నట్లు అమ్మ వైపు ఓసారి చూశాను.


"పిల్లలు బావుండాలి... సుఖంగా ఉండాలి అనే తల్లిదండ్రులూ కోరుకుంటారు. వాళ్ళు చిన్నపిల్లలు సరిగ్గా చూసి అడుగు వెయ్యరేమో అని భయం... జాగ్రత్త అని చెప్తాం... అంత మాత్రానికే బానిసత్వం! సంకెళ్ళూ అనెయ్యాలా?" అంది అమ్మ.

ఆవిడ పాయింట్ క్యాచ్ చేసేసింది.

"నేను చెప్పింది మీకు సరిగ్గా అర్థం అయిందిగా... ఇక విశ్వనాథ్ ఆశయానికి అడ్డుపడరుగా?" సుభద్రమ్మ గారిని అడిగాను.

"చచ్చినా అడ్డుపడను. పాపం బిడ్డని నానా మాటలూ అని ఏడిస్తే చిన్నబోయాడు" అంది.

"రిస్క్ తీసుకోకపోతే లైఫ్‌లో పైకి ఎవరూ




ఎదగలేరండీ... ఇన్‌ఫోసిస్ నారాయణస్వామిగారూ, రామోజీరావు గారూ, కేసరీ కుటీరాలూ, స్కూళ్ళూ స్థాపించిన కేసరిగారూ, ఇన్ని హోటళ్ళు పెట్టి ఇంత మందికి ఉపాధి కల్పించిన వెంకటేష్ కామత్‌గారూ, మీలాగే కిందిస్థాయి నుండొచ్చి వ్యాపారాలు పెట్టకుండా, నెలజీతాలకి ఉద్యోగాలు చేసుంటే, ఇంతమందికి ఉద్యోగాలు దొరికేవా?" సూటిగా అడిగాను.

"ఔను పెళ్ళిళ్ళు మానెయ్యడం కూడా సమాజ సేవే!" అమ్మ పెటుక్కున అంది.

"అవునమ్మా.... ఓ రకంగా జనాభా సమస్య వల్లేగా మన దేశంలో దారిద్ర్యం?" అన్నాను.

"చూశారా దాని మాటలు?" అమ్మ కోపంగా అంది.

"మాలమ్మ మాటలు మణిపూసలు.. నిర్మలమ్మ గారూ రొష్టు పెట్టకండి... తనకి ఇష్టమొచ్చినప్పుడు, ఇష్టమైన వాడిని తనే పెళ్ళాడుతుంది. వదిలెయ్యండి. తెలివైన పిల్ల" అంది సుభద్రమ్మ.

అమ్మ సణుగుతూ కాఫీ కలపడానికి వెళ్ళింది.

ఆ సాయంత్రం అమ్మ మందుల కోసం నేను మెడికల్ షాపుకి వెళ్తుంటే... "అక్కా... అని ఓ అబ్బాయి మోపెడ్ ఆపి దగ్గరకొచ్చాడు.

"నేను విశ్వనాథ్... సుభద్రగారి అబ్బాయిని" అన్నాడు.

"అరె.. బాగా పొడుగయ్యావు... గుర్తు పట్టనే లేదు" అన్నాను.

"పొడుగయ్యాను కానీ పెరగలేదు అనుకునేది అమ్మ. కానీ మధ్యాహ్నం నువ్వు క్లాసు తీసుకున్నావటగా.... ఇంటికొచ్చి నన్ను పట్టుకుని ఏడ్చి నీ ఇష్టం వచ్చిన పని చేసుకుని పైకి రా అని దీవించింది. అంతేకాదు... అన్నం తింది! అందుకు నీకు నేను ఎంతో రుణపడి ఉన్నాను అక్కా!" అన్నాడు.

ఆనందంతో నా కళ్ళు నిండాయి.. "నాదేం ఉంది. అమ్మ ప్రేమ! ఆల్ ది బెస్ట్" అన్నాను.

"అమ్మ మనసుకి సరిగ్గా నాటుకునేలా చెప్పావు కదక్కా... అది అందరికీ వస్తుందా? ఓసారి మా ఇంటికి రా అక్కా. ఓ రూమ్ తీసుకుని ఎడిటింగ్ కూడా పెట్టాను. నువ్వు చూడాలి" అన్నాడు.

"అలాగే" అన్నాక వెళ్ళిపోయాడు.

నాకెంతో ఆనందంగా అనిపించింది. ఒకడి భవిష్యత్తుని కాపాడినందుకే నాకింత ఆనందంగా ఉంటే, మరికొన్ని ప్రాణాల్నీ, జీవితాల్నీ కాపాడుతున్న సంజయ్‌కి ఎంత ఆనందంగా ఉంటుందీ... అందుకే పెళ్ళికీ, తన మిగతా సుఖాలకీ అంత తక్కువ ప్రాముఖ్యం ఇస్తాడు! నా సెలెక్షన్ కరెక్టే అనుకున్నాక ఆనందం ఇంకా పెరిగింది.

కోట్లలో ఒక్కడుంటాడు సంజయ్ లాంటివాడు. అతని కోసం అగాథం లాంటి జలనిధిలో ఆణిముత్యానికై వెదికినట్లు... ఓర్మితో వేచి ఉండాలి... తప్పదు అనిపించింది.

సంజయ్ తలపులు మనసు నిండా పరిమళాలు నింపాయి!

"అర్జెంటుగా మెయిల్ వచ్చింది ఆఫీస్ నుండి, ముంబై వెళ్ళి న్యూయార్క్‌కి ఫ్లయిట్ క్యాచ్ చెయ్యాలి. ఒకవేళ మా పెళ్ళి అమెరికాలో అయితే నువ్వొక్క దానివే గెస్ట్‌వి... అల్కాని చూస్కో.... నీతో కాంటాక్ట్‌లో ఉండమన్నా.. బై" అని హడావిడిగా ఫోన్ పెట్టేసింది శాలిని.

నేను టెర్రస్ మీద మల్లెపందిరి కింద కూర్చున్నా. సంజయ్ వైజాగ్‌లో తలసేమియా పిల్లల కోసం పెడ్తున్న బ్లడ్ బ్యాంక్ పనులలో బిజీగా ఉన్నాడని చెప్పింది.

సంజయ్ నెంబర్ డయల్ చేశా. స్విచ్‌డ్ ఆఫ్ అని వచ్చింది.

మల్లెపూలు ఇంతటి సుగంధాలు వీచేదెందుకు? వెన్నెల అంత చల్లదనం కురిపించేదెవరికి? నిదురించిన ఆశలు చిగురించినవెందుకు? చెలికాడు ఇన్ని తలపులు రేపేనెందులకు? అతను తాకితే ఈ నరనరాల వీణలు మ్రోగుట ఎందుకు? నేను నేలపై ఉన్నా నా మనసెందుకు వినువీధిన విహరిస్తున్నది? అతని పేరు వినగానే అర్థం కాని ఈ మైమరపు ఎందుకు కలుగుతోందీ?... నాలో ఇంత కవిత్వముందా?... నవ్వుకున్నాను.

అలా ఆరుబయట క్రింద నేలమీద వాలి పైనున్న చంద్రుణ్ణి చూస్తుంటే, చుట్టూ ఉన్న చుక్కల మీద ఈర్ష్య కలిగింది! ఎంత దగ్గరగా ఉన్నాయో? అతని చల్లదనాన్ని ఎంత ఆనందంగా గ్రోలుతున్నాయో?

ప్రేమ అన్నది ఒక అద్వైతికానందము! ప్రియుడి గురించి ఆలోచిస్తూ గంటలు గంటలు గడపడంలో ఉండే ఆనందం... ఒక్కోసారి ప్రియుడి సమక్షంలో ఉన్నా ఉండదేమో!

'ఎదురు చూపులో రేయెంతో తీయన
అతని రాకతో బ్రతుకే నులి వెచ్చన...
వస్తావను తలపుతో గడవదు కాలమూ...
తీరా తా వచ్చినంత చాలదు యుగమూ!'

ఎంత అద్వితీయమైన భావం ఈ ప్రేమ?

రాత్రి సంజూ ఫోన్ చేశాడు. "వాట్స్ అప్ కూడా పని చెయ్యలేదు డియర్... అందుకే నీకు మెసేజ్ పెట్టలేదు. స్కూల్ బిల్డింగ్స్‌కి కొంచెం మరమ్మత్తులు చేయించడానికి డబ్బు అవసరం అయింది. అమ్మ నగలేవో ఉంటే అమ్మాల్సొచ్చింది! ఆడవాళ్ళకి నగల మీద ఎంత వ్యామోహమో... నా కోడలికి ఇద్దామని దాచారా! అంది... నీ కోడలికి ఈ స్కూల్‌లో పిల్లలు వర్షం నీళ్ళ వల్ల తడుస్తూ కూర్చోవడం కన్నా నగలు ఎక్కువ కాదులే అమ్మా... అలాంటి అమ్మాయి నీ కోడలు కానేకాదు! అన్నాను" అన్నాడు.

"సంజూ! మరి పెళ్ళి విషయం శాలినీ నీతో మాట్లాడలేదా? మన విషయం శాలూకి చెప్పావా లేదా?" కంగారుగా అడిగాను.

"మందారా... నేను అక్కడ కాశీగాడి ప్రాణాల కోసం, వాడిని హైదరాబాద్ తెస్తే ఎక్కడ పెట్టాలా? అని ఆలోచిస్తూ, బడి పనులతో, బ్లడ్ క్యాంప్‌లతో క్షణం తీరుబడి లేకుండా గడిపా... శాలినీ కూడా నాకు సాయం చేస్తూ నా పక్కనే ఉంది... పెళ్ళి గురించి మేం మాట్లాడుకోనే లేదసలు.."

"మరి శాలూ కాశీని దత్తత చేసుకోవడం, తన డబ్బుతో స్కూల్‌ని డెవలప్ చెయ్యడం గురించి మాట్లాడిందిగా..."

"శాలినీ మాట్లాడిన దానికి నేను బాధ్యుణ్ణి కాదు! అమ్మ భోజనాలప్పుడు "నువ్వు కోమలిని పెళ్ళి చేసుకుంటే వచ్చే లాభాలు" అన్న టాపిక్ ఎత్తగానే నేను కరాఖండిగా చెప్పేశా... నాకు ఏజ్ బార్ అయిపోయినా పర్వాలేదు కానీ... నేను ఇంకో రెండేళ్ళ వరకూ ఈ పెళ్ళి మాట తల పెట్టను.. చాలా ముఖ్యమైన పనులున్నాయి. నేను పెళ్ళి చేసుకుని, ఇంట్లోకి కూరలూ, సరుకులు కొంటూ, పిల్లల్ని కంటూ నా పెళ్ళాం బ్రతకడం కన్నా.. అని! అప్పుడు శాలినీ నా పక్కనే కూర్చుని అన్నం తింటోంది. తనకీ అర్థమైంది నా మొండితనం" అన్నాడు.

"కానీ శాలినీని చేసుకోలేనని నువ్వు చెప్పలేదుగా" అన్నాను.

"శాలినీ నన్ను అడగలేదుగా?" అన్నాడు.

అతనితో గొడవపడడం నాకిష్టం లేదు! గొడవపడితే నాకు మనశ్శాంతి ఉండదు.. అంతకన్నా ఓర్పు పట్టడమే మేలు అనిపించింది.

**(ఇంకా వుంది)**

email:balaramanee@gmail.com



13

# ఎందుకీ సందె గాలి?

-బలభద్రపాత్రుని రమణి

**"మందారా... నీతో మాట్లాడితే ఆహ్లాదంగా, మనశ్శాంతిగా ఉండాలి... అంతేకానీ సాధించే టోన్‌తో నువ్వు మాట్లాడి నా మూడ్ చెడగొట్టకూడదు.. ప్లీజ్ బేర్ విత్ మీ డియర్" అన్నాడు.**

**అది బతిమిలాడటం కాదు. శాసించడం! ఓ మగాణ్ణి ప్రేమించేదాకా ఆడపిల్ల ఎంతగొప్ప ఇండివిడ్యుయాలిటీతో ఉంటుందీ?... ఛ! నేను ఇతను ఏం చెప్తే అలా చేసే మరబొమ్మలా ఎందుకు మారానూ?... ప్రేమా?**

"ముంబై రావా?" బేలగా అడిగాను. నా గొంతులో ఎందుకింత బలహీనత? రానంటాడని భయమేమో!

"వస్తా... నువ్వెళ్ళు... రెండు రోజుల్లో వస్తా.. టేక్‌కేర్.. బై బంగారూ!" అన్నాడు.

"బై" అన్నాను. ఈ 'బంగారూ' అనే మూడు అక్షరాలు ఎందుకింత స్పందన కలగ చేస్తున్నాయి? ఆ స్వరం వినగానే శరీరంలోకి జీవనాడి ప్రవేశించినట్లు ఎందుకింత పరవశం? మళ్ళీ అతని గొంతు వినేదాకా, జీవితం వ్యర్థం అన్న వైరాగ్యం ఎందువలన? ప్రేమించిన ప్రతివాళ్ళూ ఇంత బాధ పడుతున్నారా? లేక నేనేనా?

●●●

కాలం మాత్రం ఎవరికోసం ఆగదు! అది పరుగులు పెడుతూనే ఉంటుంది.

టెలేడియం హోటల్ కిటికీ తెరిచి చూస్తుంటే, ముంబై నగరం ఆదరాబాదరా కొంపలు మునిగి పోతున్నట్లు పరుగులు పెడుతోంది. దూరంగా సముద్రం విశ్రాంతి లేని కర్షకుడిలా నురగలు కక్కుతోంది.

డోర్‌బెల్ మోగింది.

పదిహేనవ అంతస్తులోంచి ప్రపంచాన్ని నా కిటికీ గుండా చూస్తున్న నేను వెళ్ళి తలుపు తీశాను. బెల్‌బోయ్ లోపలికొచ్చి కాఫీ సర్వ్ చేశాడు.

"హౌ ఈజ్ ద డే మామ్?" అడిగాడు.

"ఫైన్ థాంక్యూ" అన్నాను.

అతను వెళ్ళాక కాఫీ కప్పు చేతిలోకి తీసుకుని, పేపర్ చదవడం మొదలెట్టాను.

వాస్తవంలో కొస్తే ఫోన్ మోగుతోంది. అల్కా నెంబర్...

"మందారా.... ఎలా ఉన్నావ్?"

"బానే ఉన్నాను. దీపూ ఎలా ఉన్నాడూ?"

"ముంబై వస్తున్నావని నీతూ చెప్పింది. వచ్చావా?"

"అవును.... టెలేడియంలో దిగాను".

"అంత పరాయి దానిని అయిపోయానా?" నిష్ఠూరంగా అంది.

"కాదు.. ఆఫీసు వాళ్ళు ఎరేంజ్ చేశారు".

"ఏదో చెప్తావు... నేనేం శత్రువుని కాదుగా".

"కాదు... ఆప్తురాలివే... ఇంకేవిటీ?"

"దీపూని చూడ్డానికైనా రావా?"

"వస్తాను. ఇవాళ ఏవో మీటింగ్స్ ఉన్నాయి. రేపు మార్నింగ్ వస్తా".

"లంచ్‌కి వచ్చెయ్యి. ఫైవ్‌స్టార్ హోటల్‌లోలా ఉండదు కానీ ఫుడ్... ఏదో చేస్తా" అంది.

"స్టార్ హోటల్‌లా ఉంటే అస్సలు రాను. హాయిగా ఇంటి ఫుడ్‌లా ఉండాలి" చెప్పాను.

"నీ వల్ల నేను మనిషిలా బ్రతుకుతున్నాను" అంది. నీ కేలిబర్‌కి నేను ఉద్యోగం వేయించడం... పెద్ద గొప్పేం కాదు.

"సరే... రేపు మాట్లాడుకుందాం బై" అని ఫోన్ పెట్టేసింది.

కాఫీ కప్పు కిందపెట్టి గుండ్రంగా తిప్పుతూ ఆలోచించాను. ఎవరు ఎవరికి ఎందుకు పరిచయం అవ



### జరిగిన కథ

పెళ్ళికాని అందమైన సాఫ్ట్‌వేర్ ఇంజనీరు మందారమాల. యూఎస్‌లో స్నేహితురాలు శాలినీ ఇంటికి వెళ్ళినప్పుడు అక్కడ మందారమాల హృదయాన్ని సంజయ్ ఆకట్టుకుంటాడు. ఇంటిమసీ పెరుగుతుంది. పెళ్ళికాకముందే వారి తనువులు ఏకమవుతాయి.

'సంజూతో నా పెళ్ళి సంగతి గురించి నువ్వే మాట్లాడాలి మందారా!' అని శాలూ అడగ్గానే షాక్ తింటుంది మందార. సంజూని శాలూకి తాను త్యాగం చెయ్యాలా? అని సందిగ్ధంలో పడుతుంది మందార. పెళ్ళికి ముందే తనను తాను సంజూకి అర్పించుకుని తప్పు చేశాననీ, సంజూ తనను పట్టించుకోవడం లేదని ఆవేదన చెందుతుంది మందార. శాలిని తండ్రి అంత్యక్రియలు దగ్గరుండి జరిపిస్తాడు సంజూ. శాలినీ కూడా సంజూ మీద చాలా ఆశలు పెంచేసుకుంటుంది. అవన్నీ మందారకే ఫోన్‌లో చెబుతోంది శాలినీ. మందార మనసు కుతకుతలాడిపోతోంది. మింగలేక కక్కలేక దిగాలుపడుతూ చివరకు ఓ రోజు సంజూని నిలదీస్తుంది. నిన్నే పెళ్ళి చేసుకుంటాననీ, అయితే తన ఆశయం నెరవేరేదాకా రెండేళ్ళు వేచి ఉండాలనీ మందారను అడుగుతాడు సంజూ. ఆ తర్వాత....

తారో.. ఎవరు ఎవరికి దగ్గర అవుతారో... చెప్పలేం!

శాలినీ పిన్ని నాకింత దగ్గరయింది. కానీ, శాలూ... మా మధ్య మాటలు లేవు!... ఇదంతా జరిగి రెండేళ్ళు అవుతోంది.

సంజూ శాలినీ ముక్తేశ్వరం వెళ్ళాక, నేను సంజూ కోసం ఎదురు చూస్తూ గడిపాను.

శాలినీ న్యూయార్క్ వెళ్ళిపోయింది.

సంజూ ముంబైలో కలుద్దాం అన్నాడు.

అన్నమాట ప్రకారం సంజూ వచ్చాడు.

"చాలా అలసిపోయాను మందారా.. నీ ఒళ్ళో తల పెట్టి కాసేపు పడుకోనా?" అడిగాడు.

నా మనసంతా జాలితో నిండిపోయింది. అతన్ని నా ఒడిలోకి తీసుకుని, నుదుట పట్టిన స్వేదాన్ని నా కొంగుతో అద్ది, పెదవుల మీద చిన్నగా నా పెద వులతో అద్దాను.

"మందారా... నువ్వు హైదరాబాద్ ట్రాన్స్‌ఫర్ చేయించుకుంటా అన్నావుగా... అలా కుదురుతుందా?" అడిగాడు.

"ఎందుకూ?" అడిగాను.

"కాశీని నీ దగ్గర పెట్టుకుంటావా? అక్కడనుండి మాటి మాటికీ రాజమండ్రినో, వైజాగో తీసుకెళ్ళడానికి అమ్మకి ఇబ్బందిగా ఉంది" అన్నాడు.

నేను మౌనంగా ఉన్నాను.

"మందారా... మాట్లాడవేం?"

"నన్ను పెళ్ళి చేసుకుని ఈ సంవత్సరం అమెరికా తీసుకెళతావేమో అనుకున్నాను సంజూ!" అన్నాను.

"అవును... నేనూ అలాగే అనుకున్నాను. కానీ మా ఊరికి ఇంకా నేను చెయ్యాల్సిన పనులు ఉన్నాయి. ముఖ్యంగా ఇల్లు విడిపించడం, బడి డెవలప్ చెయ్యడం, అవి మనకోసం కాదు! చూశావుగా ఎంతమంది అనాథలున్నారో? వారంతా నిరా శ్రయులైపోతారు. అమ్మ అనాలోచితంగా, అమాయ కంగా శరభయ్య గారు డబ్బిస్తారు కదా అని సంతకాలు పెట్టేసింది. హోమ్ ఆయన కుదువ పెట్టుకున్నాడు... కోమలిని నేను కాదన్నానని ఆయనకి కోపం" అన్నాడు.

"సంజూ.... మంచిపని చేస్తున్నావు సరే... కానీ

**సంజూతో పెళ్ళి విషయం ప్రస్తావించింది మందార. నేను మామూలు ఆడపిల్లని! ప్రేమించిన వాడితో పిల్లల్ని కనాలనీ ఓ ఇల్లు కట్టుకోవాలనీ, అనుకునే మామూలు ఆడపిల్లని!' అంది మందార. 'శాలినీ ఇలా ఆలోచించదు తెలుసా?' చటుక్కున అన్నాడు సంజూ. ఆమె అహం జూలు విప్పింది. ఇద్దరి మధ్యా ఏదో సన్నని దారం పుటుక్కున తెగిపోయి నట్టనిపించిందామెకు. మందార ప్రేమ బ్రేకప్ అయిందా? వారిద్దరూ విడిపోయారా?**



మనకీ పెళ్ళయి, మనకో పిల్లాడో పిల్లో పుడితే... అప్పుడు మన జీవితం మొదలవుతుంది కదా... ఇలా నువ్వు నీ పనులూ, ధ్యేయాలూ పెంచుకుంటూపోతే... ఎప్పటికి నన్ను పెళ్ళి చేసుకుంటావ్?" అన్నాను.

"మందారా... వీళ్ళు మన పిల్లలు కాదా?" అడిగాడు నా మొహాన్ని తన చేతుల్లోకి తీసుకుని.

"సంజూ... మన పిల్లలు ఎలా అవుతారూ?"

"వీళ్ళు మన పిల్లలే మందారా? నువ్వు పెంచిన మొక్కా, నీ ఇంట్లో పెరిగే పిల్లి పిల్లా నీదైనప్పుడు.. ప్రాణం ఉన్న పసి పిల్లలు మన పిల్లలు కాకుండా ఎలా పోతారూ?... వాళ్లంతా నా పిల్లలు! ఒక్కొక్కడు కళ్ళు విప్పని పసికందుల్లా నా దగ్గరికి వచ్చిన వాళ్ళు... ఆ గుడ్డు పిల్లలయ్యారు. ఎప్పుడో రెక్కలొచ్చి ఎగిరేవరకూ నేను ఈ చేతుల్తో కాపు కాయాలి... అది నా జీవితం".

స్థిరంగా చెప్పాడు.

ఒక గీత తన చుట్టూ వృత్తంలా గీసి, దాని బయట నన్ను నిలబెట్టి మరీ కరాఖండీగా చెప్పేశాడు.

"నేను.. నీతో జీవితం పంచుకోవాలని ఎదురు చూస్తున్నా సంజయ్!" అన్నాను. అప్పటికే నా కంఠం వణుకుతోంది. కళ్ళు రెండూ నీటి చెలమలే అయ్యాయి.

"నా జీవితం అదే... పంచుకోమనే అంటున్నా... కాశీని నీ దగ్గర పెట్టుకో... ఒక ఏడాదికల్లా అప్పులు తీరుతాయి... ఈ సంవత్సరం కమల, శారదా, నందూ, భార్గవ్ టెన్త్ క్లాసు పరీక్షకి వెళ్తారు.. తరువాత రాజమండ్రిలో వాళ్ళని చేర్పిస్తా.. ఆర్థికంగా బడి కాస్త బాగుపడితే, పిల్లలు జీతాలు కడ్తారు... అప్పుడు నాకూ, అమ్మకీ అంత ఇబ్బంది ఉండదు! నువ్వు ఇందులో పార్ట్ అయితే.. నీకే ఎదురుచూపూ, నిన్ను నేను దూరం పెడుతున్నా అన్న బాధా ఉండదు" అతను నా ఒళ్లోంచి లేచాడు.

పవర్‌కట్! ఒక్కసారిగా చీకటి ఆవరించింది. నా వాజ్‌లోని రజనీగంధ పూలు ఏ కల్మషం లేకుండా సుగంధాలు విరజిమ్ముతూనే ఉన్నాయి.

*రజనీగంధా ఫూల్ తుమ్హారే*
*కయీ బార్ ఏ భీ దేఖా హై*
*యే జో మన్‌కే సీమా రేఖా హై*
*మన్ తోడ్‌నే లగతే హై...*

అతని హావభావాలు చీకట్లో కనిపించడం లేదు.

"సంజూ... నేను మామూలు ఆడపిల్లని! నేను ప్రేమించిన వాడితో ఓ ఇల్లు ఏర్పరుచుకోవాలనీ, పిల్లల్ని కనాలనీ, మేము మాత్రమే మా జీవితంలో ఉండాలనీ, ఇల్లంటే నిశ్చింతనీ, భర్తంటే ఒక రక్షణ అనీ, పిల్లలంటే బ్రతకడానికి కారణాలనీ.. అనుకునే ఆడపిల్లని!"

సంజయ్ మాట్లాడలేదు.

"సంజూ... వింటున్నావా?" అతనికోసం లేచి చేతుల్తో తడిమాను.

"మందారా.... శాలినీ ఇలా ఆలోచించదు తెలుసా?"

మేచ్ బాక్స్ తీసి పుల్ల వెలిగిస్తున్న నా చెయ్యి ఒణికింది.

"శాలినీ నీకు చెప్పిందిగా.. కాశీని దత్తత తీసుకోడానికీ, తన ఆఖరి పైసా దాకా బడికీ, అనాథ ఆశ్రమానికీ ఖర్చు పెట్టడానికీ ఒక సెకనులో నిర్ణయం తీసేసుకుంది. దేనికీ వెనుకాడదు!"

కేండిల్ వెలిగించాను. అది చీకట్లని పారద్రోలింది. సంజూ మొహంలో భావాలు కనిపించలేదు. అటు తిరిగి ఉన్నాడు.

"నీకు శాలినీ సరైనా జోడీ అనిపిస్తోందా సంజూ?" తీవ్రంగా అడిగాను.

అతను నా వైపు తిరిగాడు. "మందారా.. యూ నో... నువ్వంటే నాకెంత ప్రేమో!" నా భుజాల మీద చేతులేసి వెనుక నుండి దగ్గరగా నిలబడి మాట్లాడుతున్నాడు. నేను భుజాలు విదిలించాను.

"నేను స్వార్థపరురాలిని.. నన్ను వదిలెయ్... మీరిద్దరూ మేడ్ ఫర్ ఈచ్ అదర్".

"మందారా.. నా భావం అది కాదు!"

"కొన్ని భావాలు ఇలా అకస్మాత్తుగానే బయట పడతాయి సంజయ్... మీ ఇద్దరివీ విశాలమైన మనసులు.. నాది సంకుచితం!" అన్నాను.

సంజూ నన్ను తన వైపు తిప్పుకుని "హే చెప్పేది వినెహే... ఏదో దగ్గర దానివని నా మనసులో ఉన్నది లౌడ్‌గా బయటికి అనేశాను. దానికి నన్ను దుర్మార్గుణ్ణి చేసి, మీరంతా ఇంతే... అన్నట్లు మాట్లాడేస్తావా? శాలినీ ఇలా ఆలోచించలేదు అన్నాను అది తప్పా?" అని అరిచాడు.

"నేను శాలినీని కాలేను... నన్ను వదిలెయ్" అన్నాను.

"మందారా..." అతను నా గెడ్డం క్రింద వేలుపెట్టి ఎత్తి, తన పెదవులు నా పెదవుల వరకూ తెచ్చాడు. "నా మాట విను.. అర్థం చేసుకో".

"నన్ను వదిలెయ్" గట్టిగా అరిచాను.

సంజయ్ చటుక్కున వదిలేశాడు.

"నా మనసు నీ వశమైందని తెలిసి, నన్ను లోబరుచుకున్నప్పుడూ, నా సర్వస్వాన్నీ నీకు అర్పించినప్పుడు... ఈ వ్యత్యాసాలూ, నీ జీవితంలో బాధ్యతలూ గుర్తు లేవా?" అరిచాను.

"నేను అవన్నీ దాచి నిన్ను మోసం చేశానా? నీ ఫీలింగ్ అదా?"

ఎక్కడో భళ్ళున బద్దలయింది! అతి నాజూకు గాజు తెరలాంటిది మనసు మీద కప్పబడింది. చేజారి భళ్ళున బద్దలయింది!

విరిగిన ముక్కలు అతకించలేం!

"శాలినీతో పోల్చి తొందరపడ్డాను... సారీ! కానీ మందారా నా జీవితం అంతా ఇలాగే ఒడిదుడుకులతో ఎత్తుపల్లాలతో ఉంటుంది!... నువ్వు కోరుకున్నట్లు, నువ్వూ నేనూ, సాయంత్రం అవగానే ఇంటికొచ్చే భర్తా, పిల్లలతో ఆటా, వాళ్ళ హోం వర్క్సూ, మన మూన్‌లైట్ డిన్నర్స్... వారానికి ఓసారి ఔటింగ్, డిన్నర్స్, మూవీస్... రజనీ గంధా పూలూ, ఇలా ప్రశాంతంగా ఉండదు! అర్ధరాత్రి ఎవరికో సీరియస్ అయిందని ఫోన్‌కాల్... నేను అప్పిచ్చిన వాళ్ళ ఇల్లు వేలం వేస్తుంటే, ఫోన్స్, అర్జెంటుగా ఓ చిన్నారి పాపకి రక్తం అరేంజ్ చెయ్యడానికి నా పరుగులూ... వచ్చిన డబ్బుల్లో పొదుపుగా నా ఖర్చులు చూసుకుని మిగతావి బడి కోసం పంపించడం..... ఇలా జటిలంగా ఉంటుంది! నెల తిరిగేటప్పటికీ లక్ష రూపాయలు ఎకౌంట్‌లో పడుతుంటే, భార్యని సిమ్లాకి తీసుకెళ్ళామా ఈ సమ్మర్‌లో డార్జిలింగా అని ఆలోచించే లైఫ్ ఇప్పట్లో ఉండదు!" అన్నాడు.

ఇవన్నీ నేను కోరుకున్నానా? అతని సమక్షం, అతని స్పర్శ, అతని భుజం, అతని పరిష్వంగం... 'నువ్వూ, నేనూ కాదు మనం!' అన్నమాట! ఇతనికోసం మన సంతా హారతి కర్పూరం చేసి వెలిగించుకు కూర్చు



## కష్టమైనా ఇష్టంగానే ఉందట!

రాయ్‌లక్ష్మి తన అదృష్టాన్ని బాలీవుడ్‌లో పరీక్షించుకోబోతోంది. అక్కడ ఓ సినిమా చేస్తోంది. అక్కడి ముచ్చట్లను ఇటీవల ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది. దక్షిణాదికీ,ఉత్తరాదికి చాలా తేడా ఉందట! దక్షిణాదిన షూటింగ్ షెడ్యూల్ అంతా పక్కాగా ఉంటుందట! ఈ పరిస్థితి ఉత్తరాదిన ఉండదని చెబుతోంది. అక్కడ షూటింగ్‌కి ఓ టైమంటూ ఉండదు. మొదట్లో ఇది కొద్దిగా కష్టంగా అనిపించినా, ఇష్టంగా చేస్తుండడంతో ఎడ్జస్ట్ అయిపోయానని చెప్పుకొచ్చింది.

న్నాను. ఇతను కొడిగట్టిన దీపాన్ని ఎడమ కాలితో తన్నాడు!

నేను అచేతనురాలినై కూర్చుండిపోయాను.

"సారీ మందారా... నిన్ను హర్ట్ చేశాను... కానీ ఫాక్ట్ చెప్పక తప్పదు!... నేను అందరిలాంటి ఫ్యామిలీ మేన్‌ని కాదు!" అన్నాడు.

ఇతనేం చెప్తున్నాడు?

సంజూ... నా సంజూ నన్ను వదిలేస్తున్నాడా? మన ఇద్దరికీ పొసగదు అని చెప్పి వెళ్ళిపోతున్నాడా? నేనేం చెయ్యాలి? సంజూ నువ్వు లేకుండా నేను బ్రతకలేను అని అతన్ని చుట్టుకుపోయి ఏడవాలా? ఇప్పుడు నేను ఆపకపోతే, ఇతను నా జీవితం లోంచి శాశ్వతంగా వెళ్ళిపోతాడా? ప్రతి ఉదయం ఇతని కోసమే అనీ, ప్రతి పువ్వూ, ప్రతి నవ్వూ అతనికోసమే అనీ అనుకుంటూ బ్రతుకుతున్న నేను... ఎలా ఇతన్ని పోగొట్టుకోవడం? సంజూ... నా తనువులో ప్రతి నరం నీ సమక్షం కోరుతోంది... నా ప్రతి ఆలోచనకీ ముందూ.... మధ్యలో... వెనకా నువ్వే! నా బ్రతుకు నేను బ్రతకడం మర్చిపోయి చాలా రోజులయింది! నీ కోసమే అనుకుంటూ ఏ డ్రెస్ వేసుకున్నా... నీ కోసమే అనుకుంటూ ఏ వంట చేసినా... నువ్వు పక్కనే ఉన్నావని అనుకుంటూ ఏ సినిమా చూసినా... నువ్వు వింటున్నావ్ అనుకుంటూ ఏ పాట మనసులో 'హమ్' చేసినా... ఇలా ప్రతిక్షణం నా మదిలో నా తనువులో ఇమిడిపోయిన నువ్వు ఇలా ఇప్పుడు నన్ను అదాటున నడిసంద్రంలో వదిలేసి పోతుంటే... ఏం మాట్లాడమంటావు? అసలీ బంధం ఇంత ఓటిదా? నువ్వు వద్దనుకోగానే వీగిపోతుందా?

సంజయ్ తన బ్లేజర్ సోఫా మీద నుండి తీసుకుంటున్నాడు.

మరుక్షణంలో అతను వెనుతిరిగి వెళ్ళిపోతాడు.. నేను వెళ్ళి 'నువ్వు నన్ను వదిలి వెళ్ళకు సంజూ, నేను బ్రతకలేను' అని చుట్టుకుపోనా?

"మందారా... నువ్వు అందరమ్మాయిల లాంటి దానివీ కాదు... సో స్పెషల్... నిన్ను పువ్వులా తన అరచేతుల్లో పెట్టుకుని చూసుకునే వాడు వస్తాడు... యూ విల్ హేవ్ ఏ గ్రేట్ లైఫ్... నేను నీకు అది ఇవ్వలేను! ప్లీజ్ ఫర్‌గివ్ మీ" అన్నాడు.

నా నుదుట చుంబించాడు!

"సంజూ.... డోంట్ లీవ్ మీ" అందామనుకున్నా... కానీ గొంతుకి దుఃఖపు తెర అడ్డుపడి అనలేకపోయాను.

కళ్ళు నిస్తేజంగా గాజుగోళీల్లా అయి శూన్యంలోకి చూస్తున్నాయి. శరీరంలో రక్తం ఘనీభవించినట్లు అస్సలు కదలలేక నిరుత్తరురాలినయ్యాను! అతను వేస్తున్న ఒక్కొక్క అడుగూ, నా మనసుని తొక్కి వెళ్తున్నట్టుగా అనిపించింది.

అతను వెనక్కి తిరిగి చూడాలని నా మనసు ఆరాట పడుతోంది! 'సంజూ' అని దిక్కులు పిక్కటిల్లేలా అరవాలని ఉంది. అరవలేదు... ఆపలేదు... ఆగలేదు!

అహం... నన్ను ఆపేసిందా? ఏదో సన్నని దారం పుటుక్కున తెగిపోయింది. మానవ సంబంధాలు ఉల్లిపొర లాంటివని మరొకసారి తేలిపోయింది!

టేబుల్ మీద అతనికి ఇష్టమని చేసిన మామిడికాయ పులిహోరా, డబల్ కా మీఠా, దొండకాయ గుత్తులు, సాంబారు.... ఎంత ప్రేమగా చేశానూ? ఇంతలో ఏమయింది? ఈ తారీఖు కోసం... అతనితో గడిపే ఈ గంట కోసం.. ఎంతగా ఎదురు చూశానూ? స్నానం చేస్తూ ఎంతగా ఊహించుకున్నానూ? తడి తడిగా.. ముత్యాల్లా జారుతున్న నున్నటి ఒంటి మీద బిందువులని నాలికతో అద్దుకుంటూ, సంజూ నీ కోసమే అని శాండల్ ఉడ్ సోప్‌లో సున్నితంగా రాసుకుంటూ, పాలమీగడ వంటి పావడా, తెలుపు సిగ్గు పడేలాంటి మనసుతో, మెత్తని కాటన్‌చీరలో, ఈ అందమంతా అతనికి తాంబూలంలో పెట్టి అందించడానికి ఎంతగా ఎదురు చూశాననీ?

ఏమయిందీ? భగవంతుడు నాలికకి కత్తిపీటకన్నా ఎక్కువ పదునిచ్చాడు! 'లీవ్ మీ... వదిలెయ్' అన్నది నేనేనా? ఏదీ నా ఫోన్... అతన్ని 'వచ్చెయ్ సంజూ... వచ్చెయ్... ప్లీజ్... నన్ను క్షమించు' అని ఏడిస్తే వచ్చేస్తాడా? ఎక్కువ దూరం వెళ్ళి ఉండడు...అంతలోనే అహం తన జూలు విదిల్చి, సివంగిలా లేచింది. అతను నన్ను శాలినితో పోల్చి మాట్లాడాడు. ఇది మొదలు ప్రతిసారీ శాలిని ఇలా చెయ్యదూ.... అలా చెయ్యదూ... చాలా మంచిదీ, దేవతా అని చెప్తుంటే, నేను ఎలా భరించాలి? అదీ నా స్నేహితురాలితో పోల్చి దాని గొప్పతనం ముందు నా అల్పత్వం చూపిస్తుంటే ఎలా ఓర్చుకోవాలీ? ప్రేమ మనస్సుకి సంబంధించినది... కోరిక శరీరానికి సంబంధించినది... కానీ అహం నా వ్యక్తిత్వానికి సంబంధించిది కదా!

అలా సోఫాలోకి జారి సెల్ మోగుతుందేమో... మోగితే బావుణ్ణు అని చూస్తూనే ఉన్నా.... అది మోగలేదు! ఇక్కడ తలుపు వెయ్యగానే అతని మనసులో ఉన్న నా బొమ్మకి బోల్ట్ పెట్టేసి ఉంటాడు!

అది మొదలు నేను జీవించడం మానేసి బ్రతకడం మొదలుపెట్టాను.

"ఫేషియల్ చేసి ఎన్ని రోజులయింది?"

"షాపింగ్‌కి వెళ్ళి డ్రెసెస్ కొనుక్కుని ఎన్నాళ్ళయింది.'

"ఇష్టమైన వంట చేసి ఎన్ని నెలలయింది?"

ఇలా దగ్గర ఫ్రెండ్స్ అడుగుతుంటే, నా పెదవుల మీద నిర్వేదమైన చిరునవ్వు వెలుస్తోంది!

ముఖేష్ పాటలు వినాలనిపిస్తోంది. జగ్‌జీత్‌సింగ్ గజల్స్‌లో పెయిన్ మనసుకి సెవ్వనగా ఉంది!

"దుపట్టా వెలిసి పోయింది... ఇది వేసుకొచ్చావేంటీ?" అని జయశ్రీ తన కొడుకు బర్త్‌డే పార్టీలో అడిగితేగానీ నేను గమనించలేదు!

ఆ తరువాత అసలు పార్టీలకే వెళ్ళడం మానుకున్నాను.

పగలంతా ఆఫీసులో ఎలాగో అలా గడిచి పోయినా, రాత్రుళ్ళు అతని సెల్‌కి ఫోన్ చెయ్యడానికి మనసు తెగ మొండితనం చూపించేది! చాలాసార్లు చేసి, అతను హలో అన్నాక కట్ చేశాను. సంజూ ఫోన్ చేసి "మాట్లాడు మందారా... మనం మంచి ఫ్రెండ్స్‌లా ఉందాం. తప్పులేదు" అన్నాడు.

"నాకు ఫ్రెండ్స్ చాలామందే ఉన్నారు" ఉక్రోషంగా చెప్పాను.

"నీకు నా ఫ్రెండ్‌షిప్ వద్దా?"

"వద్దు" పెట్టేశాను. ఆ తరువాత వెక్కివెక్కి ఏడ్చాను.

అతను స్పర్శించిన శరీరం. చుంబించిన పెదవులు... నా తనువు లోంచి ఊపిరి మొత్తం పీల్చేస్తున్నట్టుగా ఎంత గట్టిగా పెదవులని తన పెదవులతో బంధించి పీల్చేవాడు.. అతని చెయ్యి సోకని భాగాలున్నాయా నా తనువులో... నా చెవి కొస, ముక్కు, చుబుకం, మెడ వెనుక, వేలికొసలు, పాదాలు... అన్నింటినీ ముద్దు పెట్టుకుంటుంటే "ఛ, అక్కడెవరైనా ముద్దుపెట్టుకుంటారా?" అని పాదాలు వెనక్కి లాక్కుంటే.

"అసలు ముద్దు పెట్టుకోకూడని ప్రదేశం ఏదీ లేదు రొమాన్స్‌లో" అని చెవిలో మంద్రంగా గుసగుసగా... నా శరీరం నా ఆధీనం తప్పి తన ఆధీనంలోకి వెళ్ళేలాగా చేసి... ఎంతటి అల్లరి? ఎంతటి సౌకుమార్యం?

# ప్రేమ కథలే బాగుంటాయి

ఈ మాట అంటోంది కృతిసనన్! తెలుగులో ఒకటి రెండు సినిమాలు చేసిన ఈ చిన్నది ఆ తరువాత బాలీవుడ్ మీదే దృష్టి కేంద్రీకరించింది. ప్రస్తుతం అక్కడ రెండు మూడు సినిమాలతో బిజీగా ఉన్న కృతికి ప్రేమ కథలంటేనే ఇష్టం అట! అలాగని అన్నీ అలాంటివే చేస్తే మొనాటనీ అయిపోతుంది. కానీ యూత్‌కి దగ్గర అవ్వాలంటే ప్రేమ కథలే బెస్ట్ అంటూ చెప్పుకొచ్చింది.



ఎంతటి మొరటుతనం? ఎంతటి కవ్వింపు? ఎంత లాలన? అన్నీ ఒక్కొక్కటిగా.... లోయల్లోకి జారి పోతున్నట్లూ, నింగిలోకి రెక్కలొచ్చి ఎగిరిపోతున్నట్లూ.... తనువంతా దూదిపింజలా తేలికై... కనురెప్పలు మోయలేనంత భారమై మగతలో వాలిపోతూ, అతని వేళ్ళ రాపిడికి తనువంతా గమకాలు పలికి రాగ తరంగిణై, రస రాజ్యాలు ఏలి, శృంగార సీమలో పట్టాభిషిక్తమై, సిగ్గు బట్టలతో పాటే దూరమై... కైపు అతని నాలిక ద్వారా ఒంటికి ఎక్కి, ఎక్కడెక్కడో గిలిగింతలు, ఒడలంతా తుళ్ళింతలు!


ప్రతిరాత్రీ పొగిలి పొగిలి ఏడ్చేలా శరీరం ఎదురు తిరిగేది!

"బ్రేకప్ చాలా నరకం కదూ!" నీతూ కాఫీ తీసుకొచ్చి ఇస్తూ అడిగింది.

"నరకం... ఇంత బాధగా ఉంటుందంటావా?" అనాలోచితంగా అడిగాను.

ఆమె ముందుకి ఒంగి నా చేతిని తన చేతిలోకి తీసుకుని "ఒకసారి ట్రై చెయ్యి. కలిసి ఆ కష్టాలేవో పంచుకో... ఒంటరిగా ఈ బాధ పడలేవు" అంది దయగా.

ఇది నేను కోరుకున్నానా? నేను వద్దంటే పోడానికీ... ఆ రాత్రి అతనే నిర్దయగా, భోజనం అయినా చెయ్యకుండా నా మదిలోంచీ గదిలోంచీ నడిచి వెళ్ళి




పోయాడు. ఇప్పుడు ఇది సరి చెయ్యడం నా ఒక్కదాని వల్లా అయ్యే పనా?

"లాభం లేదు నీతూ! అతను ఎంచుకున్న దారి అది. శాలినీ అతనికి తగిన జోడీ అని ఇప్పటికైనా తెలుసుకున్నాడు. పోనీ అద్దైనా సుఖపడనీ" అన్నా.

"ఇంకేం... సినిమాలోలా శోభనానికి వెళ్ళి శాలినీని తయారుచేసి గదిలోకి పంపి, బాల్కనీలో స్తంభం పట్టుకుని ఏడు!" అంది చిరాకుగా.

నాకు అంత బాధలోనూ "తూరుపు తెల్లతెల్లవారగానే తలుపులు తీసీ తియ్యగానే, చెప్పాలమ్మా... శ్రీవారి ముచ్చట్లు... మన శ్రీవారి ముచ్చట్లు" అనే పాట గుర్తొచ్చింది!

కాఫీ చేదుగా అనిపించి వదిలేశా... శాలినీతో కూడా ఇవన్నీ చేస్తాడా సంజూ అన్న ఆలోచన వచ్చింది! ఎందుకు చెయ్యడూ? భార్యతో కాకపోతే ఇంకెవరితో చేస్తాడూ?

అది రేపు పెళ్ళయ్యాక సిగ్గులేకుండా నాకు ఫోన్ చేసి "మందూ... సంజూ ఏమో అనుకున్నా కానీ యమా రొమాంటిక్ తెలుసా?... అబ్బా ఏం మాట్లాడ్తాడో తెలుసా? మన దగ్గర రహస్యాలెందుకు కానీ అసలు అతను రాత్రి అయితే..." అని తన బెడ్‌రూం సీక్రెట్స్ చెప్పేస్తుంటే, నేనెలా భరించాలి?

అందుకే శాలినీతో కట్ చేశా... దూరం అయిపోయా! నా ఆలోచనల్లోనే నేను అల్కా ఇంటి డోర్ బెల్ మ్రోగించాను.

అల్కా తలుపు తీసి "దేఖ్ కోన్ ఆయే... మందారా ఆంటీ.." అని తన వెనుక నిలబడ్డ చిన్న పాపడితో చెప్పింది.

నేను రెండు చేతులూ జాపి... "దీపూ..." అని ఎత్తుకున్నాను.

"అల్కా" నన్ను కౌగలించుకుంది.

"ఎలా ఉంది ఆఫీస్?" అడిగాను లోపలికి వస్తూ.

"మీరు హైదరాబాద్ వెళ్ళిపోయాక సూనా సూనాగా ఉంది" అని నవ్వింది.

దీపూ నా చేతుల్లోంచి గింజుకుని తన ఆట బొమ్మల వైపు పరిగెత్తి "ఊ... కేట్... సైకిల్..." అని తన కైట్, సైకిల్ ఒక్కొక్కటే తీసి నాకు చూపిస్తున్నాడు.

"ఏ భీ లో..." నా చేతిలో ఉన్న ప్యాకెట్ ఓపెన్ చేసి, కీ ఇస్తే వెళ్ళే కారు బొమ్మ తీసి బయటపెట్టి 'కీ' ఇచ్చాను.

దీపూ ఆనందం పట్టలేక చప్పట్లు కొట్టాడు.

"దీపూ ఆంటీకో హంప్టా డంప్టా బోల్ బేటా" అంటూ అల్కా వాడి ప్రతిభా పాటవాలు ప్రదర్శనకి పెట్టింది.

దీపూ రైమ్స్ చెప్తుంటే చప్పట్లు కొట్టాం. మధ్యలో అల్కా టీ, బిస్కెట్స్, చిప్స్, ఫ్రూట్స్ అన్నీ తెచ్చి మధ్యలో పెట్టింది.

దీపూ అలసిపోయాక మేం టీ తాగుతూ మాట్లాడుకున్నాం.

"శాలినీ సంగతులు ఏవైనా తెలిశాయా?"

తల అడ్డంగా ఊపాను.

అల్కా సానుభూతిగా నా భుజం మీద చెయ్యి వేసింది. "శాలినీ, సంజూ జర్మనీ వెళ్తున్నట్టు నాకు ఫోన్లో చెప్పింది" అంది.

"అల్కా..... ఆఫీసు విషయాలు చెప్పు" టాపిక్ డైవర్ట్ చెయ్యడానికి ట్రై చేశాను.

"హైదరాబాదులో నువ్వు అమ్మా వాళ్ళింట్లో ఉండడం లేదా?" అడిగింది.

"లేదు" అన్నాను.

"వాళ్ళు ఒంటరిగా ఉంటున్నారుగా?" అంది.

"ఒంటరిని నేను. వాళ్ళు కాదు!" అన్నాను.

"కలిసి ఉండమని వాళ్ళు అడగలేదా?" అడిగింది.

"కష్టం... ఓ వయసొచ్చాక అమ్మా నాన్నలతో ఉండడం కుదరదు" అన్నాను.

"బట్... ఇంకా మన ఇళ్ళల్లో..." అని చెప్పబోయింది. నవ్వేశాను.

"భోజనం చేద్దాం పద..." దీపూని పడుకోబెట్టి వచ్చి అంది.

నేనూ లేచి తనకి టేబుల్‌మీద గిన్నెలు పెట్టడంలో హెల్ప్ చేశాను.

దమ్ ఆలూ, రోటీ, పాలక్‌పనీర్, జీరారైస్, రైతా, గులాబ్ జామ్ చేసింది.

"ఎందుకిన్ని?" అడిగాను.

"ఒక్కదానికీ రోజూ ఎలాగూ సింపుల్‌గానే చేసుకుంటాగా" అంది.

"పెళ్ళి చేసుకోమని అమ్మా వాళ్ళు బలవంతం చెయ్యటం లేదా?" అడిగింది.

"చేస్తారు. అందుకే నేను వెళ్ళను" అన్నాను.

"శాలినీ కూడా సెటిలైనట్లే... నువ్వు కూడా...." అంది.

"అల్కా..." అన్నాను విసుగ్గా.

అల్కాని అంకుల్ పోయాక కొన్నాళ్ళు, 'దీదీ' అన్నాను. కానీ స్నేహంతో దగ్గరై, నా ఆఫీసులో ఉద్యోగం వేయించాక 'అల్కా' అంటున్నాను.

"నీకు తెలుసుగా శాలినీ, సంజయ్ దగ్గరైన పరిస్థితులు... ఆ సమయంలో సంజయ్, చాలా హెల్ప్ అయ్యాడు శాలినీకి. నిజంగా అతను దేవుడు!"

"వద్దు అల్కా... అతని గురించి వద్దు... ఇంకేదైనా మాట్లాడు" అన్నాను.

"సినిమా చూద్దామా?" రిమోట్ చేతిలోకి తీసుకుంటూ అంది. ఏదో లవ్‌స్టోరీ, చాలా బోర్‌గా అనిపించింది.

"అసలీ లవ్ అనేది ఎంత వేస్ట్ సబ్జెక్టో ప్రపంచంలో" అన్నాను.

అల్కా కనీకనపడనట్లు నవ్వింది.

"నాకు రెండుసార్లు దూరమయింది... ఏం చెప్పమంటావ్?" అడిగింది.

"యూ ఆర్ లక్కీ.... నీకు దీపూ ఉన్నాడు" అన్నాను.

"ఔను. వాడు లేకపోతే ఏమయిపోయే దాన్నో! అసలు ఆయన అందుకే నాకు కలిశారేమో" అంది కళ్ళు చెమర్చగా.

ఆమె భుజం తట్టాను.

"నేను బయల్దేరుతా..." అని లేచాను.

"రాత్రికి ఉండొచ్చుగా" అంది.

"లేదు... మార్నింగ్ నేనున్న హోటల్‌లోనే సెమినార్.. ఫోన్ చేస్తా" అని లేచాను.

"ఒక్క నిమిషం" అని అల్కా లోపలికి వెళ్ళి ఒక ప్యాకెట్‌తో వచ్చింది... "చూడు... ఈ కలర్ నీకు బావుంటుంది" అని శారీ ఇచ్చింది.

"ఎందుకివన్నీ?"

"ఆడపిల్ల ఇంటికొస్తే ఒట్టి చేతులతో పంపిస్తానా? నాకు శాలినీ ఎంతో నువ్వూ అంతే.... కూతురు వరస" చెప్పింది.

"ఓకే" తీసుకుని ఆమెని హగ్ చేసుకుని "దీపూకి కిసెస్ ఇవ్వు" అని, బయటికి నడిచాను.

'శాలినీ సంజూ ఏ పరిస్థితులలో దగ్గరయ్యారో తెలుసుగా' అన్న అల్కా మాటలు గుర్తొచ్చాయి.

కొన్ని మరిచిపోదామన్నా మరుపు రావు!

కొన్ని గుర్తు చేసుకుందామన్నా గుర్తు రావు!

**(ఇంకా వుంది)**

*email:balaramanee@gmail.com*

# ఎందుకీ సందె గాలి?



-బలభద్రపాత్రుని రమణి

14

**శీతాకాలం మంచు దుప్పటి కప్పి, ఆకాశాన్ని నిద్ర పోమంటోంది. పగలు ఎంతకీ బద్ధకంతో, దుప్పటి తీసి కళ్ళిప్పడం లేదు! అత్తారింటికి ఇష్టం లేనట్లు వస్తున్నట్లు గునుస్తూ వస్తున్నాడు సూర్యుడు!**

**అలాంటి చలికాలం, ఒకరోజు తెల్లవారు జామున, నా ఫోన్ ఆగకుండా మోగింది. కళ్ళు చిట్లించి, లైట్ ఆన్‌చేసి సెల్‌కోసం చెయ్యిజాపి, గడియారం వంక చూశాను. ఇంకా నాలుగు అవలేదు! ఎవరా? అనుకుని సెల్ వైపు చూస్తే 'అల్కా'.**

"హలో... ఏమైంది? దీపూ బాగున్నాడా?" అడిగాను.

"శాలూ కనిపించడం లేదట... సంజూ ఫోన్ చేశాడు" గాభరాగా అంది.

"శాలూ చిన్న పిల్లేం కాదు" చిరాగ్గా అన్నాను.

"రెండురోజులు తనూ ఊరుకున్నాడట" అంది.

బాంబు పేల్చినట్లు ఉలిక్కిపడ్డాను.

"రెండు రోజులైందా?" అడిగాను.

"అవును... పోలీస్ కంప్లైంట్ ఇచ్చాడట ఒకవేళ, తనకి చెప్పకుండా ఇండియా ఏమైనా వచ్చిందా? అని ఫోన్ చేశాడు" అంది.


"అది చెప్పకుండా అలా తిరుగుతూనే ఉంటుంది.... కంగారు పడాల్సిందేం లేదు" అన్నాను.

"నాకు ఎందుకో భయంగా ఉంది" అల్కా గొంతు దుఃఖంతో జీరపోయింది. అంకుల్ పోయాకా శాలూ, అల్కా దగ్గరయ్యారు.

## జరిగిన కథ

పెళ్ళికాని అందమైన సాఫ్ట్‌వేర్ ఇంజనీరు మందారమాల. యూఎస్‌లో స్నేహితురాలు శాలినీ ఇంటికి వెళ్ళినప్పుడు అక్కడ సంజయ్ మందార మాల హృదయాన్ని ఆకట్టుకుంటాడు. ఇంటిమసీ పెరుగుతుంది. పెళ్ళికాకముందే వారి తనువులు ఏకమవుతాయి.

శాలూ కూడా సంజూని కోరుకోవడంతో షాక్ తింటుంది మందార. సందిగ్ధంలో పడుతుంది. పెళ్ళికి ముందే తనను తాను సంజూకి అర్పించుకుని తప్పు చేశానని ఆవేదన చెందుతుంది మందార. మింగలేక కక్కలేక దిగాలుపడుతూ చివరకు మందార ఓ రోజు సంజూని నిలదీస్తుంది. సంజూ మాటలతో మందార అహం దెబ్బతింటుంది. తనతో శారీరకంగా ఏకం అయినప్పుడు ఆశయాలు ఎందుకు గుర్తురాలేదని గట్టిగా అరుస్తుంది. సంజూతో ఎడం పాటిస్తుంది. ఆమెను వదిలి యూఎస్ వెళ్ళిపోతాడు. మనం మామూలు ఫ్రెండ్స్‌గా ఉందాం అన్న సంజూ రిక్వెస్ట్‌ను కూడా మందార తిరస్కరిస్తుంది. ఆ తర్వాత....



"డోంట్ వర్రీ... ఏం కాదు" అన్నాను.
"శాలూ నీకేం ఫోన్ చెయ్యలేదా?" భయంగా అడిగింది.
"లేదు! రెండు సార్లు ఫోన్‌చేస్తే నేను బిజీగా ఉన్నానని చెప్పాను. అందుకే ఈ మధ్య నాకు చెయ్యడం లేదు" అన్నాను.
"ఒకవేళ నీకు ఎక్కడి నుండైనా ఫోన్‌చేస్తే నాకు చెప్పు" అని ఫోన్ పెట్టేసింది.
నేను ఆలోచనలో పడ్డాను. నాకూ కంగారేసింది. సంజూ కంగారుపడుతూ ఫోన్ చేశాడంటే, తప్ప కుండా భయపడాల్సిన విషయమే!
ఆరోజు ఆఫీస్‌కి వెళ్ళానే కానీ మనసు బాగోలేదు. శాలినీ నెంబర్‌కి చాలాసార్లు ఫోన్ చేశాను. అసలు నెట్‌వర్కే లేదు.
సాయంత్రం అయ్యాకా నా పట్టుదలా, ఆత్మస్థైర్యం అన్నీ మంచులా కరిగిపోయాయి. సంజయ్‌కి ఫోన్ చేశాను.
అతను తియ్యలేదు. రికార్డెడ్ మెసేజ్ వచ్చింది. నా మెసేజ్ రికార్డు చెయ్యమని.
"సంజూ... సంజయ్... నేను మందారని... శాలినీ గురించి ఏదైనా తెలిసిందా? ఎక్కడికెళ్ళిందట? తెలి యగానే చెప్పు" అని ఫోన్ పెట్టేశాను.
ఆ రాత్రంతా అదాటుగానే ఉన్నాను. సంజయ్ ఫోన్ చేస్తాడని. మాటిమాటికీ లేచి గడియారం వైపూ, సెల్‌వైపూ చూస్తూనే ఉన్నాను.
ఫోన్ రాలేదు.
తెల్లారి లేట్‌గా లేచాను. బ్రష్ చేసుకుం టుంటే, ఫోన్ మ్రోగింది. ఒక్క అంగలో వెళ్ళి అందుకున్నాను.
అల్కానే చేసింది.
"శాలినీ దొరికిందట" అంది.
శాలినీ వచ్చిందిట అనకుండా, దొరి కిందిట అనేమాట నాకు చాలా ప్రమాద సూచకంగా అనిపించింది.
"శాలినీకి ఏక్సిడెంట్ అయిందిట. హాస్పిటల్‌లో ఉందిట.. పోలీసులు వెతికి పట్టుకున్నారట.. అల్కా ఆగి ఆగి చాలా భయంగా చెప్తోంది.
"అసలేమైంది? కార్ ఏక్సిడెంటా?" అడిగాను.
"కాదు! రేప్..."
నేను మ్రాన్పడిపోయాను.
"వాట్?" అన్నాను.
"అవును.. మాస్ రేప్‌ట... ఆమె స్పృహలో లేదుట. కళ్ళు విప్పి సంజయ్‌ని చూసింది కానీ గుర్తు పట్ట లేదుట... మళ్ళీ మగతలోకి జారిపోతోందిట.. నేను వెళ్దా మనుకుంటున్నాను" అంది.
"దీపూని..." అని ఆగాను.
"తీసుకెళ్తాను... తప్పదు" అంది.
అసలీ విషయం నాకు కొరుకుడు పడలేదు!
"టేక్ కేర్" అన్నాను.
సంజయ్‌కి మళ్ళీ మళ్ళీ రింగ్ చేశాను. చివరికి అతను లిఫ్ట్ చేశాడు.
"సారీ మందారా... శాలూ పరిస్థితి క్రిటికల్‌గా ఉంది! ఎంత మంది చేశారో.. ఏం చేశారో తెలీదు... నేకెడ్‌గా, ఒంటిమీద బట్టలన్నీ చిరిగి వాలికలై పోయి.... రక్తస్రావంలో ఒక చెత్తకుండీలో పడి ఉందిట... రెండు రిబ్స్ ఫ్రాక్చర్ అయ్యాయి.."
"మైగాడ్!" అన్నాను.
"ఇంకా ఇంటర్నల్ ఊండ్స్ ఏమయ్యాయో తెలీదు! డాక్టర్స్ ఎవర్నీ చూడనివ్వడం లేదు" అన్నాడు.
"నేను రానా?" అడిగాను.
"వద్దు... నువ్వు చూడలేవు... అల్కా వస్తోంది" అన్నాడు.
"పోనీ వస్తాను".
"వద్దు" కరాఖండీగా అన్నాడు.
"నేను మళ్ళీ శాలినీకి స్పృహ వచ్చాక ఫోన్ చేస్తాను. వాళ్ళ అన్నయ్య కూడా బయల్దేరాడు వస్తున్నాడు" అని ఫోన్ పెట్టేశాడు.
శాలినిని తలుచుకుంటే నా గుండె చెరువౌతోంది. నా ప్రాణంలో ప్రాణంగా పెరిగిన నెచ్చెలి! ఎంతో ధైర్యంగా "నన్నెవడేం చేస్తాడే?" అనేది మగ రాయడిలా... అలాంటిది.. అది కూడా మగ కిరాత కులకి బలైపోయిందా? 'అసలు బ్రతుకుతుందా? బ్రతికితే ఏవిటి పరిస్థితి?'
అల్కా వెళ్ళిన తరువాత నాకు మళ్ళీ అక్కడ జరిగే విషయాలు తెలిశాయి. శాలినీకి పొట్టలో ప్రేవులు దెబ్బతిన్నాయట. ఒక కన్ను పూర్తిగా కమిలిపోయి, ముఖం అంతా వాచి, పెదవులు పగిలి, గుర్తు పట్ట డానికి వీల్లేని స్థితిలో ఉందిట! అందుకే ననుకుంట సంజయ్, "నువ్వు చూడలేవు... రాకు" అన్నాడు.
ఇంకా మగతలోంచి పూర్తిగా బయటికి రాలేదుట.



పోలీసులొచ్చి వివరాలు రాబట్టడానికి ప్రయత్నిస్తున్నారట... స్పృహ వస్తుంటే, భయంకరంగా ఏడుస్తూ కేకలు పెడ్తోందిట!

ఆ రాత్రి ఎంతటి నరకాన్ని చవి చూపించారో ఆ దుర్మార్గులు. వాళ్ళని మృగాలు అని కూడా అనకూడదు! దేవుడు ఆలోచించే మెదడు ఇవ్వనందు వలనా, అరణ్య న్యాయం వలనా మనుషులని చంపుతుంది మృగం..' కానీ సాటి మనిషిని చంపేవారినీ, ముఖ్యంగా స్త్రీని బలాత్కరించే వాడినీ, 'మృగం' అని కాదు ఆ నీచుడికి సరిపోయే పదం సభ్య సమాజంలో లేనే లేదు.

నేను శాలినీ పరిస్థితి గురించి ఆలోచిస్తూ రోదిస్తూ, ఆఫీసుకి వెళ్ళలేక, ఇంట్లో ఉండలేక నానా నరకం పడ్డాను.

దాదాపు ఎండాకాలం కూడా పూర్తిగా పోయాకా, నాలుగు నెలల తర్వాత శాలినీ ప్రాణాలకి ఏం ఢోకా లేదని ఒక సర్జరీ తరువాత నిర్ధారణ చేశారు. అంతదాకా ఆమెకు ఆహారం, గొట్టాల ద్వారానే పంపారు.

శాలినీ కళ్ళు తెరిచి చుట్టూ చూసి మగవాడు అనే ప్రాణి దగ్గరకి వస్తుంటే, అరుస్తోంది. ఏడుస్తోందిట. ఏదుంటే అది వారి మీదకి విసిరి, దగ్గరకొస్తే కొరుకుతోందిట... ఒక్క సంజూని మాత్రం దగ్గరకి రానిస్తోందిట అల్కా చెప్పింది. ఈ పరిస్థితిలో ఉన్న శాలినీ నుండి ఏ నిజం రాబట్టలేక పోలీసులు రావడం మానుకున్నారట.

శాలినీని డిశ్చార్జ్‌చేసి, ఆమె ఫ్లాట్‌కి తీసుకొచ్చాక, అల్కా కొన్నాళ్ళు ఉండి, తరువాత ఒక హెల్పర్‌ని ప్రభుత్వమే నియమించాకా, దీపుని తీసుకుని తిరిగి వచ్చింది.

ఒకరోజు రాత్రి మళ్ళీ సంజయ్‌కి ఫోన్ చేశాను.

సంజయ్ ఫోన్ తీసి "మందారా... శాలినీ మళ్ళీ మామూలై పోతుంది. నాకా నమ్మకం ఉంది.." అన్నాడు. ఇంతలో శాలూ గొంతు వినిపిస్తోంది. గట్టిగా, భయానకమైన అరుపులతో "లీవ్ మీ... గెట్ అవుట్... స్టే దేర్.. పోరా పో..." అంటూ.

"మందారా మళ్ళీ మాట్లాడ్తా" అని అతను ఫోన్ పెట్టేశాడు.

శాలినీ ఆ పీడకలలో నుండి ఎలా బయటకి వస్తుందో నాకైతే బోధ పడలేదు!

ఒకరోజు వదిన ఫోన్ చేసింది. "పని మీద మీ అన్నయ్య హాలెండ్ వెళ్తున్నాడు. నేనూ వెళ్దామంటే ఒట్టి మనిషిని కాదు, అత్తయ్యగారిని రమ్మందామంటే, ఆవిడకి ఒంట్లో బావుండదు... నువ్వేమైనా రాగలవా?" అని. అమ్మ పోరు వల్ల అన్నయ్య ఆస్ట్రేలియా నుండి బేంగ్లూర్ వచ్చేశాడు.

"వస్తాను. ఎక్కువ రోజులు కాదు కానీ, ఓ పది రోజులు ఫర్వాలేదు" అన్నాను.

వర్షాలు పడ్తున్నాయి. ఆఫీసుకి లీవ్‌పెట్టి బేంగ్లూర్ వెళ్ళాను.

అమ్మ అన్నయ్య, వదినకోసం రకరకాల పచ్చళ్ళు, పొడులూ, ఫలహారాలూ చేసి ప్యాక్ చేసి పంపించింది.

కోడలు అంటే పెద్ద పడకపోయినా, మనవడు 'మనవాడు' కదా! అమ్మకి ప్రేమ. అన్నయ్య నన్ను ఎయిర్‌పోర్ట్‌లో చూడగానే, దగ్గరకి తీసుకుని "చిట్టీ... ఏవిటింత చిక్కిపోయావు? చెంపలు లోపలికి పోయాయి... ఏమైంది?" అన్నాడు.

"వెయిట్ ఏం తగ్గలేదే?" అబద్ధం ఆడాను.

కారు డ్రైవ్ చేస్తూ అడిగాడు సౌమ్య పెళ్ళిలో అడిగాను నీ పెళ్ళిసంగతి, నాకు వదిలెయ్యమన్నావు... ఎవరో అందాల రాజు ఉండే ఉంటాడు... వస్తాడులే... అని వదిలేశాను. కానీ మళ్ళీ ఇప్పటిదాకా ఆ ప్రసక్తే లేదు.. ఎవరైనా ఉన్నారా? ఆర్‌యూ సీయింగ్ సమ్‌వన్?" అడిగాడు.

"నో" అన్నాను.

ఆ మాట చెప్పేముందు హృదయం బాధతో మూల్గిన మూల్గు, ఒక్క నేనే వినగలను.

"అలాంటప్పుడు నేను చూడనా? ఈ వయసులో అమ్మా నాన్నలకి మనశ్శాంతి కావాలి కదా' అన్నాడు.

"నీ ప్రయాణం ఎప్పుడూ?" మాట మార్చాను.

"సరే... ఈ టాపిక్ నీకు ఇష్టం లేకపోతే వదిలేస్తా... కానీ మీ వదినతో అయినా మనసు విప్పి షేర్ చేసుకో... ఈ ఏడు నీ పెళ్ళి చేసెయ్యాలి. రమ్య ఎవర్నో ప్రేమించిందట. దాని పెళ్ళి కూడా అయిపోతే.. అమ్మా, నాన్నా తట్టుకోలేరు! విజయత్త సౌమ్య పెళ్ళిలో 'దీనికి ఏదో చరిత్ర ఉండే ఉంటుంది... లేకపోతే ఇంతకాలం పెళ్ళి చేసుకోకుండా ఉంటుందా?" అని అమ్మ వినేట్లు అందిట" అన్నాడు.

"అమ్మకి ఎవరూ ఏమీ అనకపోయినా సరే! బెంగే!" అన్నాను.

"ఉంటుందిగా" అన్నాడు.

ఇల్లు వచ్చేసింది. శృతి నైటీలో ఎత్తుగా కడుపుతో నిండుగా వుంది. ఎదురొచ్చి కౌగలించుకుంది.

అన్నయ్య శృతిని అలసిపోనివ్వకుండా వంటా, అన్నీ పరుగులు పెట్టి చేస్తున్నాడు.

అన్నయ్య రొటీలు కాలుస్తుంటే, ముచ్చటగా చూశాను.

మగవాడు ఇలా భార్యకి సేవలు చెయ్యడం ముచ్చటైన దృశ్యం!

**శాలిని యూఎస్‌లో గ్యాంగ్‌రేప్‌కు గురైంది. చచ్చిబతికింది. సంజూ ఆమెను కంటికి రెప్పలా కాపాడుతున్నాడు. ఇంకోపక్క ఇండియాలో మందార జీవితంలో కొత్త మార్పు. వదిన శృతి కజిన్ అనురాగ్‌తో ఆమెకు పరిచయం. అతడి సమక్షంలో మొదటిసారి మనస్ఫూర్తిగా నవ్వింది మందార. ఆ మార్పును ఆమె గ్రహించింది. వాళ్ళిద్దరూ అందంగా తయారై డిన్నర్‌కి వెళ్ళారు. అక్కడేం జరిగింది? మందారలో సంజూ జ్ఞాపకాలు కరిగి పోతున్నాయా?**

భోజనాలు చేస్తుండగా, శృతే శాలినీ విషయం ఎత్తింది "నీ ఫ్రెండ్ శాలినీ ఎలా ఉంది? అత్తయ్యగారు చెప్తే నమ్మలేక పోయాను. మా పెళ్ళయ్యాకా, రిసెప్షన్‌లో చూశాను. చాలా చలాకీ అయిన అమ్మాయి. ఆ ట్రామాలోంచి బయట పడిందా?" అడిగింది.

"లేదనుకుంట!" అన్నాను.

"అమెరికా అయినా ఇండియా అయినా, అది ఢిల్లీ అయినా పల్లెటూరు అయినా మగవాడిలో హింసా ప్రవృత్తి ఒకటే కదా.. దే ఆర్ సైకోపాత్స్... ఏదో ఇన్‌సేనిటీ... అబ్‌నార్మాలిటీ... పిచ్చిఆస్పత్రిలో ఉండాల్సిన వాళ్ళు, బయట తిరుగుతుంటే ఇలాగే ఉంటుంది" అంది.

"శృతీ నువ్వు ఈ సమయంలో ఆ విషయాలు ఆలోచించ కూడదు" అన్నాడు అన్నయ్య.

తరువాత నా చేతిలోంచి ప్లేట్ అందుకుని తనే వాష్ చేస్తుంటే, నాన్నగారి తరం ఇలాంటి విషయాలు జీర్ణం చేసుకోగలదా? అనిపించింది.

అన్నయ్య ప్రయాణం మరునాడే, వాళ్ళు ప్యాకింగ్‌లో బిజీగా ఉంటే, నేను కాసేపు టీ.వీ. చూశాను.

శృతి ఆవలిస్తూ వచ్చి "హనీ గుడ్‌నైట్... రేపటి నుండీ మనం ఇద్దరం ఒకే రూంలో పడుకుందాం" అని నా బుగ్గ మీద ముద్దుపెట్టి గదిలోకి వెళ్ళింది.

నేను టీ.వీ. వాల్యూం తగ్గించుకుని ఏదో ఇంగ్లీషు సినిమా చూస్తున్నా. అందులో శృంగార దృశ్యాలు మోతాదు మించి ఉన్నాయి.

అన్నయ్య వాళ్ళ గదిలో నుండి సన్నగా కేకలూ, నవ్వులూ వినిపిస్తున్నాయి.

ఎంతో ఇబ్బందిగా అనిపించింది. సినిమా మీద మనసు లగ్నం చెయ్యడానికి ప్రయత్నించాను.


ఎదురుగా టీ.వీ.లో ఒకరి కౌగిలిలో ఒకరు హీరో హీరోయిన్లు కరిగిపోతూ, గాఢంగా చుంబించుకుంటున్నారు. ఆ ముద్దు... నన్ను పాత జ్ఞాపకాలలోకి బలవంతంగా తోసేసింది. అలా చూస్తుండిపోయాను. ఆ సీన్ అయిపోయింది. టీ.వీ. ఆఫ్ చేసి గదిలోకి నడిచాను.

దిండుకి మొహం ఆన్చగానే విపరీతమైన దుఃఖం వచ్చేసింది.

శాలినీతో సంజూ ఇలాగే రొమేంటిక్‌గా ఉంటాడా, శృంగారం చేస్తాడా అని కుళ్ళిపోయాను.. చివరకి ఒక మతి తప్పిన స్థితిలో ఉన్న శాలినీకి అతను శుశ్రూషలు చేసే పరిస్థితి వచ్చింది!

ఇదా నేను కోరుకున్నది? నేనింత చెడ్డదాన్నా? అనిపించింది.

సంజయ్... నీతో కాకుండా నేను ప్రణయం ఇంకొక



రితో ఊహించుకోగలనా? నీవుగాక ఈ తనువులో రాగాలు ఇంకొకరు పలికించగలరా? అనుకున్నాను.

●●●

అన్నయ్య వెళ్ళిన రెండురోజులకి, వదిన హాస్పిటల్‌కి వెళ్ళింది. ఒక్కదాన్నే హాల్లో కూర్చుని ఏదో పుస్తకం చదువుకుంటున్నాను. బయట వర్షం పడ్తోంది.

డోర్‌బెల్ మోగింది.

లేచి వెళ్ళి తీశాను.

నిలువెల్లా తడిసి నీళ్ళు కారుతూ ఒక ఆగంతుకుడు నిలబడి ఉన్నాడు. నన్ను చూసి ఆశ్చర్యపోతూ "శృతి లేదా?" అడిగాడు.

'బయటకెళ్ళింది... రండి" అని అడ్డం తప్పుకున్నాను.

అతని నుండి కారుతున్న నీళ్ళు డోర్‌మేట్‌ని తడుపుతున్నాయి. ఇబ్బందిగా చూశాడు. నేనెళ్ళి టవల్ తెచ్చి ఇస్తూ 'పరవాలేదు.. రండి" అన్నాను.

అతను లోపలికొచ్చి "అనురాగ్... ఐయామ్ శృతీస్ కజిన్...." అని చెయ్యి కలిపాడు. నేను చెయ్యి కలిపి "ఐయామ్ శ్రీరామ్స్ సిస్టర్" అన్నాను.

"మందారా?" అని నవ్వాడు.

"యా..." నేనూ నవ్వాను.

అతను తల తుడుచుకుని సెటిల్ అయ్యేలోగా నేను టీ చేసి తీసుకొచ్చాను. అతను టీ అందుకుని "ఒకవేళ మీరు టీ ఇవ్వకపోతే నేనే కిచెన్‌లోకెళ్ళి చేసుకుందాం అనుకున్నా..." అని బిస్కెట్ అందులో ముంచి తిన్నాడు.

"మీరు బెంగ్లూర్‌లోనే ఉంటారా?" సంభాషణ ప్రారంభించాను.

"ఏక్చువల్లీ నేను డాక్టర్ని. న్యూరో సర్జన్‌ని... ఇక్కడ బావుంటుందేమో అని ట్రై చేస్తున్నా.. పుట్టిందీ పెరిగిందీ పూనే, హైదరాబాద్ నాకు చాలా ఇష్టమైన ప్లేస్... మూవ్ అయిపోదాం అనుకుంటున్నా" అన్నాడు.

"మీ మిసెస్ ఏం చేస్తారు?" అనాలోచితంగా అడిగేశా.

"ఇప్పుడేం చేస్తోందో? అసలు పుట్టిందో లేదో? నాకేం తెలుసు?" టీ తాగుతూ అమాయకంగా అన్నాడు.

"ఓ! సారీ" అన్నాను. అతనికి పెళ్ళి కాలేదన్న సంగతి అప్పుడు అర్థమైంది. "సరిగ్గా నేను డై చెయ్యలేదా? గ్రే హెయిర్ కనిపిస్తోందా?" అమాయకంగా అడిగాడు.

నేను నవ్వి "అసలు హెయిర్ ఏదో ఒక కలర్‌లో కనిపించడం గ్రేట్ కదా డాక్టర్" అన్నాను.

"మీరేం చేస్తారు?" అడిగాడు.

"సాఫ్ట్‌వేర్... సింగిల్... మా వారూ వీరూ లేరు.." అన్నాను.

"సో... ఎంజాయింగ్ లైఫ్" అన్నాడు.

"యా!" అన్నాను.

"బ్యాచిలర్ లైఫ్ హాయిగానే ఉంది. కానీ నైట్ బెడ్ లైట్ ఆర్పడం, ఒక రాత్రి వేళ బాగా చలి వేసినప్పుడు భార్య లేకపోతే ఇబ్బంది.."

నేను ఇబ్బందిగా చూశా....

అతను పూర్తి చేశాడు. "ఏ.సీ. ఆఫ్ చెయ్యడానికి నేనే లేవాలి... అలాగే ఇలా వర్షంలో తడిసి వస్తే టీ ఇవ్వడానికి ఎవరైనా ఉంటే బావుంటుంది. లేకపోతే మనమే కిచెన్‌లోకి వెళ్ళి 'తుమ్ముతూ' చేస్కోవాలి. రైట్... దేర్ ఆర్ సమ్ అడ్వాంటేజెస్ ఇన్ మేరేజ్..." అతను చెప్తుంటే నేను నవ్వుతూనే ఉన్నాను.

ఇలా నవ్వి ఎంతకాలం అయిందో అనిపించింది. అతను నాన్ స్టాప్‌గా మాట్లాడ్తూనే ఉన్నాడు.

"హైదరాబాద్ అంటే నాకు ఇష్టం.... ఇరానీ ఛాయ్, ప్యారడైజ్ బిర్యానీ, బిర్లామందిర్..." అంటుంటే నేను "ఈట్ స్ట్రీట్... ఇన్‌ఆర్బిట్‌మాల్... సాలార్‌జంగ్ మ్యూజియం" అని అందించాను.

"యాయా... చార్మినార్... గోల్కొండ ఖిల్లా... మందార మాలా.." అన్నాడు.

నేను ఉలిక్కిపడ్డాను.

"మీ పేరు శృతి చెప్పగానే నాకు చాలా నచ్చింది. ఏదో కథలో రాజకుమార్తె లాగా అనిపించింది" అన్నాడు.

"ఓ... నేను తెలుసా?" అన్నాను.

"శ్రీరాం మాటకి ముందు మాట వెనుకా మా మందారా అయితే ఇలా... మా మందారా అయితే అలా...అంటాడు" అన్నాడు.

అన్నయ్య సంగతి నాకు తెలుసు! నిజంగా అలాగే అంటాడు.

"ఫ్రూట్స్ తింటారా?" అడిగాను.

"ఏం మీ బ్రెయిన్ తినేస్తున్నానా?" అడిగాడు.

"మీరు సర్జరీ చెయ్యడమే కాకుండా బ్రెయిన్స్ తింటారు కూడానా?" అన్నాను.

"అప్పుడప్పుడూ" అని నవ్వాడు.

వర్షం ఇంకా పెరిగింది.

"శృతి ఓన్ డ్రైవింగ్‌లో వెళ్ళింది అనవసరంగా" అన్నాను కంగారుగా.

"ఏం ఫర్వాలేదు... వచ్చేస్తుంది. శృతి చాలా ధైర్యస్తురాలు. ఈరోజు మంత్లీ చెకప్పా?" అడిగాడు.. "ఆ... అనుకుంట. వస్తానన్నా... వద్దంది" అన్నాను.

ఆ తరువాత అనురాగ్‌తో మాట్లాడ్తూంటే టైం అలా గడిచి పోతోందని అర్థమైంది. సడెన్‌గా వాల్ క్లాక్ వంక చూస్తే ఎనిమిది గంటలు అయింది. ఆ రోజు ప్రొద్దుటే నేను "డిన్నర్‌కి ఈ రోజు రవ్వదోశ, అల్లం చట్నీ, టొమేటో చట్నీ చేస్తా" అన్నా.

పగలు శృతీ, ఈవెనింగ్ నేనూ వంట చేస్తున్నాం.

"అనురాగ్ మీరు రవ్వదోశ తింటారా?" అడిగాను.

"దోశ అంటే ప్రాణం... ఏ దోశైనా తింటా" అన్నాడు.

నేను కిచెన్‌లోకి నడిచి చట్నీ చేస్తుంటే, వాళ్ళ మెడికల్ కాలేజీ కబుర్లు చెప్తూ అనురాగ్ పచ్చిమిర్చీ, ఉల్లిపాయలూ సన్నగా తరిగాడు.

నేను వేడివేడి దోశలు వేస్తూ "తినడం స్టార్ట్ చెయ్యండి.. ఇలాగే వేస్తుంటే వేడిగా తినాలి" అన్నాను.

అతను తింటూ "అబ్బా... లవ్లీ... ఇంత మంచి దోశ ఎప్పుడూ తినలేదు.." అని వేళ్ళు నాక్కుంటూ అనడం, నాకెంతో నవ్వు తెప్పించింది.

శృతి వచ్చినట్లు ఉంది. డోర్‌బెల్ మోగింది. ఇతను ప్లేట్ తోనే వెళ్ళి "సారీ... వి ఆర్ బిజీ.. కమ్ ఆఫ్టర్ సమ్‌టైం" అన్నాడు సగం తలుపుతీసి.

"చంపుతా... అడ్డం జరుగు" అని శృతి లోపలికొచ్చింది.

నన్ను కిచెన్‌లో చూసి "వీడు ఒట్టి తిండిపోతు.. నీ ప్రాణాలు తినేశాడా ఆకలేస్తోంది అని" అంది.

"లేదు... నేనే ఆఫర్ చేశా" చెప్పాను.

"నాకూ చాలా ఆకలిగా ఉంది. హాస్పిటల్‌లో స్టాఫ్ వదిలి పెట్టలేదు. చాలా రోజులకు వెళ్ళానుగా" అని తనూ ప్లేట్ పెట్టుకుంది.

అమ్మ ఇది చూస్తే ఆడబిడ్డ చేస్తుంటే, మొహమాటం లేకుండా తనే ఫస్ట్ ఎలా తింటుందో అంటుంది. కానీ శృతిలో ఈ సహజత్వం నాకు ఇష్టం! తన మనసుకి నచ్చినట్లు ఉంటుంది, మనని ఉండనిస్తుంది.

తను రోజూ పూజ చేస్తుంది. నేను చెయ్యనని తెలిసి, నాకు హారతి ఇవ్వడానికీ, ప్రసాదం పెట్టడానికీ ట్రై

## తల్లి పాత్రయినా సరే!

అవకాశాలు లేక, ఖాళీగా కూర్చున్న హీరోయిన్లు అన్న మాట కాదు ఇది. అవకాశాలు బాగానే అందుకుంటున్న జాక్వెలిన్ ఫెర్నాండెజ్ అంటోంది. తల్లి పాత్ర చేయడానికి తనకెలాంటి అభ్యంతరం లేదట కానీ, అది సినిమాలో కీలక పాత్ర అయి ఉండాలి అని చెబుతోంది. అలాంటి క్యారెక్టర్లతో తన దగ్గరికి వస్తే తప్పకుండా చేస్తానంటూ ఓపెన్ ఆఫర్ ఇస్తోంది.



చెయ్యడు.

అనురాగ్ ఆపకుండా ఎనిమిది రవ్వదోశలు తిని "మొహమాటంగా ఉంది. ఇక్కడితో ఆపేస్తా" అన్నాడు.

శృతి నవ్వింది "వీడికి మొహమాటమా? ఆ పదమే డిక్షనరీలో లేదు" అని.

తరువాత "నువ్వు తిను... నేను వేస్తా" అంది.

"వద్దు... నేనూ తెచ్చుకుంటున్నా" అని తెచ్చుకుని కూర్చున్నా.

అనురాగ్ తను చూసిన ఒక కామెడీ ప్లే గురించి ఏక్ట్ చేసి చెప్తున్నాడు. మాకిద్దరికీ నవ్వు ఆగలేదు. పొట్టలు చెక్కలయ్యేట్లు నవ్వించగలడు అతను.

రాత్రి చాలా పొద్దుపోయాకా "నేను ఇంక బయలు దేరుతా.. నైట్‌కాల్ మీదున్నా... సో... మిస్ మందారా ఐ మిస్‌యూ... మళ్ళీ వీలైతే ఎల్లుండి కలుద్దాం... నాకు ఇడ్లీ సాంబార్ కూడా చాలా ఇష్టం!" అన్నాడు.

"తిండిపోతు... చెప్పానా?" అంది శృతి.

"నో... ఎల్లుండి అంటే ఆదివారం మనం ముగ్గురం డిన్నర్‌కి బయటికి వెళ్దాం... ఓకేనా?" అన్నాడు.

"డబుల్ ఓకే.. పాపం మందార వచ్చినప్పటి నుండి ఇల్లు కదలనే లేదు" అంది శృతి.

"పర్వాలేదు... ఇలా ప్రశాంతంగా ఇంట్లో బుక్ చదువుకుంటూ కూర్చోవడం నాకెంతో ఇష్టం!" అన్నాను.

"సరే. సన్‌డే ఈవెనింగ్ కమ్ విత్ యువర్ బుక్" అన్నాడు అనురాగ్.

అతను వెళ్ళిపోయాకా గాలీ వానా వచ్చి వెలిసినట్టు నిశ్శబ్దంగా మారింది ఇల్లు.

శృతి అలసిపోయి, టీవీ చూస్తూ సోఫాలోనే వాలి పోయి నిద్రకొరిగింది. లేపి తన గదిలోకి వెళ్ళమని చెప్పాను.

తరువాత నేనూ తన పక్కనే పడుకుని ఆలోచిం చాను. ఎన్నో రోజులకి ఈ రోజు నవ్వాను ఏవిటీ? అని.

అనురాగ్ అంటే ఇష్టం ఏర్పడింది. కానీ మళ్ళీ దిండుకి బుగ్గ ఆన్చగానే సంజయ్ గుర్తొచ్చాడు. అతని తలపులు నన్ను వెంటాడ్తూనే ఉన్నాయి. మళ్ళీ మళ్ళీ అతని స్పర్శ, కోరికా, వెచ్చదనం, గాఢ పరి ష్వంగం తలుచుకుంటా! ఒక రోజైనా తలుచుకోక పోతే మరిచిపోతానేమో అని భయం!


బాధ! ఇదెంత మధురం? కలిసున్నప్పటికంటే ఒకరి నొకరు విడిపోయాకే ఎక్కువ తలుచుకుంటా మేమో... అతని ప్రతి ఉచ్ఛ్వాసం, నిశ్వాసం చెవుల్లో మ్రోగుతూ, అతనితో మాట్లాడ్తున్నట్లు మనకి మనమే చెప్పుకుంటూ... అతను స్పర్శించిన శరీరాన్ని చూసు కుంటూ, అతనితో ఉన్న ప్రతి అనుభూతినీ కోట్లాను కోట్ల సార్లు తిరిగి అనుభవిస్తూ, ఒక మనిషి తల పుల్లో బ్రతుకుతూ చుట్టూ జరిగే ప్రపంచాన్ని పట్టించుకోకపోవడం, లౌకికమైన ఏ బాధా మనసుని అంటక పోవడం ఎంత తీపి?

అతని నెంబర్ డయల్ చెయ్యకుండా మనసుని నిగ్రహించుకోవడం ఎంతటి నరకం? ఒకవేళ చేసినా అతను తియ్యడు! అది మరీ నరకం! ఎందుకు తియ్య లేదో కారణాలు ఊహిస్తూ నేను రాత్రంతా నిద్ర పోను.. శాలినితో సంజయ్ జీవించడం నేను బల వంతంగా జీర్ణం చేసుకున్న సత్యం... కానీ ఒకవేళ సంజయ్ ఈ అపస్మారకంలో ఉన్న శాలినీని వది లేసి... మరొక అమ్మాయిని.. ఆ ఊహే వెయ్యి నరకాల సమానం! ఎలా? ఎలా? ఎలా? ఈ స్థితిని ప్రతి రాత్రీ అనుభవించడం అసాధ్యంగా ఉంది.

పైపైన పెదవుల మీద నవ్వు పూసుకుని తిరగడమే కానీ ఈ రోజులా నేను మనసులోంచి నవ్వి చాలా రోజులయింది. థాంక్స్ టు అనురాగ్!

●●●

అనురాగ్ ఆదివారం ప్రొద్దుటే ఫోన్‌చేసాడు.




"హలో..." అనగానే.

"జాదూ హై నషా హై ... మధుహోషియా...

తుజ్‌కో భులాకే అబ్ జావూ కహా.." అని పాడాడు.

అతని స్వరం అంత తియ్యగా ఉంటుందని తెలిసి ఆశ్చర్యపోయాను.

"సారీ... ఎందుకో గుర్తొచ్చింది" అన్నాడు.

"పాడండి... బావుంది" అన్నాను.

"ప్రత్యక్షంగా వచ్చి..." అన్నాడు. సాయంత్రం ఆరు గంటల కల్లా వస్తానని చెప్పి ఫోన్ పెట్టేశాడు.

సాయంత్రం నేను స్నానం చేసి, జీన్స్ మీద లక్నోటాప్ వేసుకున్నా. శృతి వచ్చి "ఈ శారీ కట్టుకో.." అని వైట్ కాశ్మీర్ సిల్క్ మీద రెడ్ కుట్టు పూలున్న శారీ ఇచ్చింది.

"ఎందుకు?" అడిగాను.

"చీరలో బావుంటావు" చెప్పింది.

"నేను బావుండడం ఎందుకు?" అడిగాను.

"నీ కోసం.. నీ కోసం నువ్వు బావుండవా? చూడు మందారా.. ప్రతీదీ మనం ఇంకొకరి కోసం చెయ్యడం మానెయ్యాలి. నేను రాత్రుళ్ళు స్నానం చేసి ఉడుకు లోన్ స్ప్రే చేసుకోడం, పక్కమీద జాస్మిన్ స్ప్రే కొట్టు కోవడం నా భర్త కోసమే కాదు. నా కోసం కూడా చేస్తాను. మనకి మనం అందంగా ఆహ్లాదంగా ఉండడం చాలా ముఖ్యం... అప్పుడే మనసు కూడా బావుంటుంది" అంది.

తను చెప్పేదీ నిజమే అని ఆ శారీ కట్టుకుని, హెయిర్ అలాగే బ్రష్ చేసి భుజాల మీద నుండి వది లేశా. చిన్న బొట్టు కనుబొమ్మల మధ్య పెట్టి, లైట్‌గా లిప్‌స్టిక్ వేసుకున్నా, నా ఫేవరెట్ బ్లూ లేడీ పెర్ ఫ్యూమ్ స్ప్రే చేసుకున్నా.

"ఇది పెట్టుకో" అని శృతి మెడ చుట్టూ ఉండేట్లుగా ఉన్న పెరల్స్ చైన్ ఇచ్చింది. చెవులకి చిన్నరింగులు మాత్రం మార్చుమన్నాను.

అనురాగ్ అన్న టైంకి వచ్చేశాడు. గడియారం వైపు చూపించాడు ఆరు గంటలయింది. "ఐ యామ్ వెరీ పంక్చువల్" అన్నాడు.

"వాడి మొహం... అసలు మరిచిపోకుండా ప్రోగ్రాంకి, రావడమే ఫస్ట్ టైం" అంది వెనకనుండి శృతి.

"నువ్వు నీ మాస్టర్ శ్రీరాంని చూస్కో... అన వసరంగా కామెంట్స్ పాస్ చెయ్యకు" అన్నాడు.

శృతి ఇంకా హౌస్‌కోట్ లోనే ఉంది.

"అదేంటీ... డ్రెస్ అప్ అవు" అన్నాను.

"అబ్బా... వీడు తంతున్నాడు... పోట్లుగా ఉంది. డాక్టర్ కొంచెం రెస్ట్ తీసుకోమంది... మీ ఇద్దరూ వెళ్ళేసి రండి" అంది.

"అయితే ఇంట్లోనే ఉందాం" అన్నాను.

"నువ్వు వచ్చినప్పటి నుండీ ఎక్కడికీ వెళ్ళలేదు. ప్లీజ్... వెళ్ళిరండి... అనురాగ్ టైం చాలా వేల్యుబుల్... మనకోసం టైం ఎడ్జస్ట్ చేసుకున్నాడు పాపం!" అంది.

"న ఉమ్రకి సీమాహో... నా జన్మ్ క హో బంధన్... హోటోంసే చూలో తుమ్... మేర గీత్ అమర్ కర్ దో... బన్‌జావో మీత్ మెరె... మెరె ప్రీత్ అమర్‌కరో..." అని పాడాడు అనురాగ్. అతనిలో ఇంత ఎనర్జీ చూస్తుంటే ముచ్చటేసింది.

శృతి కోరినట్లే ఇద్దరం బయల్దేరాం.

"ఫెంటాస్టిక్ సెలెక్షన్... మీ శారీ బావుంది" కారు ఎక్కగానే చెప్పాడు.

"శృతిది... థాంక్స్".

"నా పాట నచ్చిందా?" అడిగాడు.

"చాలా..."

"నాకు గజల్స్ అంటే పిచ్చి" చెప్పాడు.

ఒక మంచి రెస్టారెంట్‌కి తీసుకెళ్ళాడు.

నాకు మంద్రమైన మ్యూజిక్, అక్కడి ప్రశాంతతా చాలా నచ్చింది.

"శృతి నాతో చెప్పింది మీ గురించి..." అన్నాడు.

"అవునా?" సూప్ తాగుతూ చాలా క్యాజువల్‌గా అన్నాను.

"మనకి వయసు రాగానే ఎవర్ని చూసినా, వాళ్ళతో కాస్త తిరగగానే, వీళ్ళతో లైఫ్ లాంగ్ సెటిల్ అయిపోతే బావుంటుందేమో అనిపిస్తుంటుంది... ఎందుకంటే అప్పటికి ఇంకా ఎవరూ మనకి తెలియదు కాబట్టి... కానీ అవన్నీ పాసింగ్‌క్లౌడ్స్! కొన్నాళ్ళకి ఏవో కారణాల వల్ల కాలగర్భంలో కలిసిపోతాయి. కొన్ని మన తప్పులూ, కొన్ని వాళ్ళవీ... ఇట్స్ ఆల్ ఎబౌట్ కాంపా టుబులిటీ...

అతనేం చెప్తున్నాడో అర్థమై నిటారుగా అయ్యాను. నా ముఖం ఎర్రబడింది. అతను ఫెయిల్ అయిన నా లవ్ ఎఫైర్ గురించి మాట్లాడ్తున్నాడు.

**(ఇంకా వుంది)**

*email:balaramanee@gmail.com*



15

# ఎందుకీ సందె గాలి?

-బలభద్రపాత్రుని రమణి

**“నేను సౌందర్య అయ్యంగార్‌ని అలాగే మెడిసిన్ చదివే రోజుల్లో ప్రేమించాను. ప్రతివాళ్ళూ మమ్మల్ని కపుల్‌లాగే ట్రీట్ చేసేవారు. నేనూ కొన్నాళ్ళు నా అస్థిత్వం కోల్పోయి మద్రాస్ కాఫీ, పొంగల్, మురుకూ, ఇడ్లీ సాంబార్ మీద బ్రతికేశాను.... రజనీకాంత్ నా ఫేవరెట్ స్టార్... ధనుష్... నా ఫేవరెట్ హీరో... నా హిందీ గజల్స్‌కి చుట్టీ ఇచ్చేసి. కొలవరి... కొలవరి... కొలవరి... కొలవరి... డీ... అని పాడ్తూ తిరిగాను”.**

అతని హావభావాలకి నేను నవ్వకుండా ఉండలేకపోయాను.

“లుంగీ కట్టుకుని ప్రొద్దుటే విభూతి పెట్టుకుని, హిందీ పేపర్ చదువుతూ వాళ్ళ నాన్నని ఇంప్రెస్ చెయ్యడానికి ట్రై చేసేవాడిని. వేడివేడి కాఫీ పై నుండి ఎత్తి పోసుకుని తాగడం ప్రాక్టీస్ చేసి నోరు కాల్చుకున్నాను....”

నేను పెద్దగా నవ్వాను.

ఒకరోజు నటేశన్‌ని చూపించి “ఇతన్ని నేను పెళ్ళి చేసుకుని లండన్ వెళ్తున్నాను. వాళ్ళ నాన్నమ్మకి మా తాతగారు బ్రతికున్నప్పుడు మాటిచ్చారుట” అంది. “ఆ?” అన్నాను.

“పిడుగుమీద అడుగు వేసినట్లు ఫీలయ్యాను. అదేంటీ... నన్ను పెళ్ళి చేసుకోవా? అని అడిగాను. ‘నాకీ ప్రామిస్ సంగతి తెలీక ప్రేమించాను... ‘అప్పాతో ఈ విషయం చెప్తే చంపేస్తాడు...’ అంది.

‘చెప్పద్దు... రిజిస్టర్ మేరేజ్ చేసుకుందాం” అన్నాను.

“నో... అప్పాకి హార్ట్ ఎటాక్ వస్తుంది” అంది. అంటే నీకూ ఆ నటేశన్‌గాడు ఇష్టమేనా?’ హిస్టీరిక్‌గా అరిచాను.

“అరవకు... అసహ్యంగా ఉంటుంది నీ వాయిస్... నెమ్మదిగా మాట్లాడు’ అంది. రహస్యంగా, ‘నీకూ ఆ నటేశన్ గాడు ఇష్టమేనా?” అడిగాను.

అతని మాడ్యులేషన్‌కి నవ్వి నవ్వి నా సూప్ ఒంటిమీద పోసుకున్నాను.

అనురాగ్ కర్చీఫ్‌తో సున్నితంగా దాన్ని అద్ది, నా పెదవులని టిష్యూతో తుడిచాడు.

“థాంక్స్” అన్నాను. అతని కన్‌సర్న్ చాలా సహజంగా ఉంది. తెచ్చి పెట్టుకున్నట్టు కృత్రిమంగా లేదు.

సౌందర్య నా బుగ్గమీద తట్టి “నటేశన్ చబ్బీగా బానే ఉంటాడుగా. బోలెడు ప్రాపర్టీ ఉందిట..” అని

“సారీ అనూ” అని బుగ్గమీద సున్నితంగా ఓ లెంపకాయ వేసి బుద్ధి చెప్పి వెళ్ళిపోయింది! హహ!” అని కోపంగా, వెయిటర్ అని పిలిచి ఆర్డర్ చేస్తూ నా వైపు చూశాడు.


“ప్యూర్ వెజిటేరియన్” అన్నాను.

“ఐ యామ్ ప్యూర్ వెజిటేరియన్” అన్నాడు.

నేను నవ్వాను.

వెయిటర్ వెళ్ళిపోయాక “తర్వాత?” అడిగాను.

“ఏముందీ? వై దిస్ కొలవరిలో నుండి కొల్హాపూరీ కొచ్చేశా... లుంగీ, ఇండియన్ కాఫీహౌస్, ఇడ్లీ సాంబార్‌కి గుడ్‌బై కొట్టేశా... రూపా గంగూలీతో ప్రేమలో పడ్డా... కొన్నాళ్ళు... రసగుల్లా, సింగోడే తిన్నాకా, ఆ అమ్మాయి డామినేషన్ నచ్చక బయట



### జరిగిన కథ

పెళ్ళికాని అందమైన సాఫ్ట్‌వేర్ ఇంజనీరు మందార మాల. యూఎస్‌లో స్నేహితురాలు శాలినీ ఇంటికి వెళ్ళినపుడు అక్కడ సంజయ్ మందారమాల హృదయాన్ని ఆకట్టుకుంటాడు. ఇంటిమసీ పెరుగుతుంది. పెళ్ళికాకముందే వారి తనువులు ఏకమవుతాయి.

శాలూ కూడా సంజూని కోరుకోవడంతో షాక్ తింటుంది మందార. సందిగ్ధంలో పడుతుంది. పెళ్ళికి ముందే తనను తాను సంజూకి అర్పించుకుని తప్పు చేశానని ఆవేదన చెందుతుంది మందార. శాలినీ కూడా సంజూ మీద చాలా ఆశలు పెంచుకుందని తెలిసి, మింగలేక కక్కలేక మందార దిగాలుపడుతూ చివరకు ఓ రోజు సంజూని పెళ్ళి చేసుకోమని నిలదీస్తుంది. లక్ష్యాలు వల్లెవేస్తూ సంజయ్ చెప్పిన సమాధానంతో మందార అహం దెబ్బతింటుంది. తనతో శారీరకంగా అనుభవించినప్పుడు జీవిత లక్ష్యాలు ఎందుకు గుర్తురాలేదని సంజూని ప్రశ్నిస్తుంది. అతడితో ఎడం పాటిస్తుంది. ఫ్రెండ్స్‌గా ఉందాం అంటూ సంజూ చేసిన రిక్వెస్ట్‌ను కూడా మందార తిరస్కరిస్తుంది. శాలినీ యూఎస్‌లో సామూహిక అత్యాచారానికి గురవుతుంది. సంజూ ఆమెను కంటికి రెప్పలా కాపాడుతుంటాడు. ఈ లోపు మందారకు అనురాగ్ పరిచయం అవుతాడు. ఆ తర్వాత....

కొచ్చేశా... ఆ తరువాత ఐదేళ్ళు ఆడపిల్ల వైపు చూస్తే ఎలుకకి పిల్లిని చూసినట్లు ఉండేది! కోపం... అలా స్త్రీ ద్వేషంలో బ్రతికా.."

"అయ్యబాబోయ్" అన్నాను.

"మళ్ళీ నర్స్ మార్గరెట్ ప్రేమ మీద ధ్యాస పుట్టించింది. పూలు పంపించి, ఖరీదైన గిఫ్ట్ ఇచ్చి డిన్నర్‌కి వెళ్దాం అంటే" ప్రభువుకి కోపం వస్తుంది... నా మొగుడు దుబాయ్‌లో ఉన్నాడు" అంది.

నేను మళ్ళీ అతని అభినయానికి పకపకా నవ్వాను.

"ఛ... ఇవన్నీ నాకు అచ్చిరావని వదిలేశా... ఇంట్లో పెద్దాళ్ళు సంబంధాలు చూస్తామంటే చూడ మన్నా.."

"చూశారా?"

భోజనం వచ్చింది.

"తింటూ కూడా మాట్లాడుకోవచ్చు" చెప్పాడు.

ఇద్దరం తింటూ ఉంటే చెప్పాడు.

"వరుసగా ఈనా, మీనా, టీనా గీతా, రీమా సుజాతల్నీ అందర్నీ చూసేశా... ఒకరోజు 'నేను పెళ్ళి చేసుకోను... వాళ్ళు ఎవరూ నా మనసుని టచ్ చెయ్య లేదు' అని డిక్లేర్ చేశా. ఇంట్లో వాళ్ళు నేను మేరేజ్ ప్రూఫ్ అనుకుని వదిలేశారు. నేను విరహ గీతాలూ, గాలిబ్ రుబాయిలూ చెప్పుకుంటూ బ్రతి కేస్తున్నా" అన్నాడు.

"మళ్ళీ పాత గర్ల్‌ఫ్రెండ్స్ ఎప్పుడూ కనపడ లేదా?" కుతూహలంగా అడిగాను.

"ఎందుకు కనపడ లేదూ? సౌందర్య మొన్న ఒకసారి ఎయిర్‌పోర్ట్‌లో కనపడింది. పక్కన ఐదేళ్ళ పిల్లాడూ, మళ్ళీ కేరీయింగ్, దాదాపు వంద కేజీలుం టుందేమో అనిపించింది. నాజూగ్గా తీగలా ఉండేది... అసలు నేను మొదట గుర్తు పట్టలేదు" అన్నాడు.

"మీతో పెళ్ళయితే లావయ్యేది కాదా?"

"అయ్యేది... ఒకవేళ కాకుండా ఉండేదేమో... అది అప్రస్తుతం. కానీ అంకుల్ దగ్గరకెళ్ళు... అని క్యాడ్‌బరీస్ చాక్లెట్ ఒళ్ళంతా పూసుకున్న పిల్లాడ్ని నా ఒళ్ళోకుదేస్తే... నా పిల్లాడైతే ఇలా చిరాకుండేది కాదు.. ఆ వేళ్ళ నాకేసే వాడినేమో!"

"హూ... హూ...హూ..... ఇంక నవ్వించకండి" అన్నాను మనస్ఫూర్తిగా.

"రూపాగంగూలీ అయితే పెళ్ళయిన ఏడాదిలో విడాకులు తీసుకుని "రాగ్... వాడు గురక పెడ్తు న్నాడు... చేపలకూర తినడు... అందుకే వదిలేశా.. మళ్ళీ రీకన్సైల్ అవుదామా? అని ఫోన్ చేసింది."

**సౌందర్య, రూపాగంగూలీ, మార్గరెట్.. ఇలా వాళ్ళందర్నీ ప్రేమించాను. విఫల మయ్యాను. అమ్మ చెప్పిన టీనా, మీనా, రీనా సంబంధాలూ చూశాను నచ్చ లేదు అంటూ తన కథ చెప్పి మందా రను తెగ నవ్వించాడు అనురాగ్. తనకో చాన్స్ ఇమ్మని మందారను సూటిగా అడిగేశాడు. మరి మందార ఏం చేసింది? అనురాగ్ ను ప్రేమిం చిందా? అతడితో పెళ్ళికి సిద్ధపడిందా? లేక ఇంకా మానసిక సంఘర్షణలోనే ఉందా?**



"మరి మీరేమన్నారు?".

"ఆమె చెప్పిన కారణాలు సరైనవి అయితే ఆలోచించేవాడినేమో... కానీ రేపు ముదురు రంగు షర్ట్ వేసుకుంటున్నానని వదిలెయ్యదు అని గ్యారంటీ ఏవిటి?" అన్నాడు.

"మొన్న మా కజిన్ ఒక పెళ్ళి కొడుకుని, ఫార్మల్స్ మీద క్యాజువల్ షూస్ వేసుకుంటున్నాడని రిజెక్ట్ చేసేసింది" అన్నాను.

"ట్రూ... ఆడపిల్లలకి ఏ అలవాట్లున్నా మగ వాడు భరించాలి... మా నాన్న నా హీరో... సూపర్ మేన్ అని ఓ చాదస్తం ముసలాణ్ణి పరిచయం చేస్తే మేం తల ఊపాలి. ఆయనలో ఓ సూపర్‌మేన్‌ని చూడాలి. అదే మా నాన్నంటే నా కిష్టం అని నేను అంటే.. 'వెంటనే ఆయనతోనే ఉండు. నీకు పెళ్ళాం ఎందుకూ?' అని వదిలేస్తుంది!" అన్నాడు.

ఒక రకంగా అనురాగ్ చెప్పేవన్నీ నిజాలే ఏమో!

"బోర్ కొట్టించాను కదూ మందారా?" సడెన్‌గా అడిగాడు.

"నో... ఇంతగా నవ్వి చాలా రోజులయింది డాక్టర్ అనురాగ్" అన్నాను.

"డాక్టర్ అన్నప్పుడల్లా నన్ను దూరం చేసిన ఫీలింగ్ వస్తుంది మందారా" అన్నాడు.

"ఓకే అనురాగ్" అన్నాను.

"మందారా... నా కథలన్నీ విన్నాకా, నేను పిచ్చి వాడిననో, ప్రేమ అంటూ ప్రతి అమ్మాయి వెనుక పడే రోమియోననో అనిపించిందా?" అడిగాడు.

"లేదు!" గంభీరంగా అన్నాను. గొంతు సవరించు కుని "అనురాగ్... ఇవన్నీ నిజాలో కాదో తెలీదుకానీ, ప్రేమ అన్నది ఒకేసారి జరగాల్సిన ఆపరేషన్ కాదు, మళ్ళీ మళ్ళీ అవకాశాలున్నాయి... అని నాకు అర్థం అయ్యేలా, నేను ఇబ్బంది పడకుండా, తెలివిగా, మీరు చేసే నాజూకైన సర్జరీలా చెప్పారు. ఎంతైనా 'న్యూరో' కదా!... ఐ ఎడ్మైర్ యువర్ సెన్సిటివిటీ ఎండ్ హ్యూమానిటీ" అన్నాను.

"మరి నాకో అవకాశం ఇస్తారా మందారా?" అతి సూటిగా అడిగేశాడు.

నేను కళవెళ పడిపోయాను.

"జీవితం మీద ఎప్పుడూ కోపం తెచ్చుకోకు డియర్... అది అవకాశాలు ఇస్తూనే ఉంటుంది". ఇటువంటి స్నేహితుడుంటే చాలు బ్రతికెయ్యచ్చు! అనిపించింది.

"వెళ్దామా?" అడిగాను.

## ఎప్పుడూ కంగారుగానే ఉంటుందట!

రకుల్‌ప్రీత్ సింగ్....దక్షిణాదిన బిజీ బిజీ హీరోయిన్. సక్సెస్‌ను కేరాఫ్ అడ్రస్‌గా మార్చుకున్న రకుల్‌కు సినిమా మొదటిరోజు షూటింగ్‌లో కంగారుగానే ఉంటుందట! ఇప్పటి వరకూ చాలా సినిమాలు చేసినా ఆ కంగారు మాత్రం పోలేదంటోంది. ఇక స్టార్ హీరోల పక్కన నటించడం అంటే మరింత కంగారు పడుతుందట! ఇంతకీ ఆ కంగారు కేవలం షూటింగ్ మొదటి రోజు మాత్రమేనట! ఆ తరువాత షరా మామూలే అంటోంది.



"నాకా అర్హత లేదా?" డైరెక్ట్‌గా అడిగాడు.

"మనసంతా ఒకే రూపం.. అణువు అణువునా అతని మీద ఆరాధనా... నింపేశాను... ఇంకేం మిగిలిందని ఇవ్వడానికి?" అసహాయంగా అడిగాను.

"ఆ రూపం కాలం కరిగించేస్తుంది. ఎన్నో పెనుతుఫానులు ఎదుర్కొని కూడా వృక్షాలు నిలబడడం లేదా? కాలితో ఎంతగా తొక్కేసినా గరిక మళ్ళీ తలెత్తి బాలభానుని స్వాగతించడం లేదా? అయిబాబోయ్... ఏవిటిలా కవిత్వం తన్నుకొచ్చేస్తోందీ?"

నేను నవ్వలేదు.

"జిద్ నా కరో అబ్‌తో రుఖో...
ఏ రాత్ నహీ ఆయేగీ..
మానా అగర్..
కహనా మేరా..
తుమ్‌కో వఫా ఆజాయేగే..."

నా కిష్టమైన 'లాహూ కేదో రంగ్'లో ఏసుదాస్ గజల్ పాడాడు.

"సజదా కరూ
పూజా కరూ
తూహీ బతా క్యాకరూ
లగ్‌తా ఏ తేరే నజర్
మేరా ధరమ్ లే జాయేగే.."

అతను బిల్ పే చేశాడు.

ఇద్దరం కలిసి కారు దగ్గరకొచ్చాం.

కూర్చున్నాక పాట కంటిన్యూ చేశాడు.

ఎంతో తియ్యగా... మంద్రంగా... వేసిన తలుపుని ఎవరో నెమ్మదిగా తియ్యమని తడ్తున్నట్టు... కొద్దిగా ఓరగా అయినా తియ్యమని వేడుకుంటూ, మొండితనం ఒద్దంటూ చిన్న పిల్లాడు మారాం చేస్తున్నట్లుగా...

ఇంట్లోకి వస్తుంటే "మందారా" అని పిలిచాడు. నేను అతని వైపు తిరగగానే తన చెయ్యి జాపాడు. నేను అతని చేతిలో నా చేతిని ఉంచాను. గట్టిగా నొక్కి "థింక్... కీప్ థింకింగ్ ఎబౌట్ మీ... మార్నింగ్ నీ కాల్ కోసం వెయిట్ చేస్తుంటాను" అన్నాడు.

నేను చెయ్యి విడిపించుకుని డోర్ బెల్ ప్రెస్ చేశాను.

శృతి తలుపు తీసి "అప్పుడే వచ్చేశారా?" అంది.

"హోటల్ వాడు రెండు రోజులుండమన్నాడు. మీ ఆడబిడ్డ మొహమాట పడింది" అన్నాడు అనురాగ్.

నాకు సిగ్గేసింది.

"ఒంట్లో ఎలా ఉందీ?" అని శృతిని అడిగాను.

"కొంచెం అన్ ఈజీగా ఉంది. ఇంక ఇప్పటి నుండీ అంతే" అంది.

"ఏం వేసుకుంటున్నావు?" అని అనురాగ్ అడగగానే, ఇద్దరూ మెడిసిన్స్ గురించి డిస్‌కస్ చేసుకోవడం మొదలెట్టారు.

నేను డ్రెస్ చేంజ్ చేసుకోడానికి గదిలోకి వెళ్ళిపోయాను.

ఆ రాత్రి నాకు ఒకంతట నిద్ర పట్టలేదు. శృతి ఆదమరిచి నిద్రపోతోంది. లేచి రెండో బెడ్ రూంలోకి వెళ్ళి బాల్కనీలో నడుస్తూ ఆలోచించాను. అనురాగ్ ముట్టుకున్న చేతివైపు చూసుకున్నాను... ఐస్ ముక్కలా ఉంది!

సంజూ... సంజూకి ఎంతో ద్రోహం చేస్తున్నట్టుగా అనిపించింది.

ఆపుకోలేనంత దుఃఖం వచ్చింది. నా ప్రేమ... నా భావాలు అన్నీ అరిటాకులో పెట్టి అందిస్తే ఆనందంగా అందుకోకుండా నన్ను ఎందుకు దూరం పెట్టావు? నీకు నేను అఖ్ఖర్లేదా? అని నిలదీసి కాలర్ పట్టి అడగాలనిపిస్తోంది.

సంజూ కాకుండా ఇంకో మగాడితో నా జీవితం ఎలా పంచుకోను? ఎలా? ఆ ఊహే భరించరానిదిగా ఉంది!

ఆ రాత్రి నా కన్నీరు మళ్ళీ పచ్చిగా, ఆ రోజే సంజూ నన్ను వదిలి వెళ్ళిపోయినట్లు వచ్చాయి! తెల్లవారుజామున కాస్త కునుకు పట్టింది.

మర్నాడు అల్కా ఫోన్ చేసింది.

"శాలినీ నిన్న తెలివిగా మాట్లాడిందట... ఇలా ఎన్నాళ్ళు ఇంట్లో కూర్చుంటాను? ఆఫీసుకి వెళ్తాను అందట!" అంది.

నాకెంతో సంతోషం వేసింది. దాదాపు ఏడాది పైగా శాలూ తన భయంకరమైన పీడకలలో ఉండిపోయింది. అందులోంచి బయటపడింది అంటే అంతా సంజూ గొప్పతనమే అనిపించింది.

అల్కా కూడా ఆనందంగా "జరిగింది మరిచిపోయి, వాళ్ళిద్దరూ పెళ్ళిచేసుకుని కొత్త జీవితం మొదలు పెడ్తే బావుండును" అంది.

"ఔను" అన్నాను. కడుపులో ఏదో బాధ. కానీ మళ్ళీ స్నేహితురాలు బాగుపడిందన్న ఆనందం.

అల్కా ఫోన్ పెట్టేశాక ఇంక ఆపుకోలేకపోయాను. సంజూకి ఫోన్ చేశాను.

చాలా రింగ్స్ అయి, ఇంక తియ్యడులే అని పెట్టెయ్యబోతుండగా ఫోన్ తీశాడు.

"నేనే" అన్నాను.


"ఎలా ఉన్నావు డియర్?" అన్నాడు.

బిగ్గరగా ఏడవాలనిపించిది. ఈ లోకంలో నేను ఎవరి దగ్గరా ఇలా ఏడవలేను సంజూ! అని చెప్పాలనిపించింది. అతి కష్టం మీద నిగ్రహించుకుని.

"సంజూ... శాలినీ మామూలుగా అయిందట కదా!" అన్నాను.

ఒక పెద్ద నిట్టూర్పు వచ్చింది.



**భార్య:** ఏమండీ! మనం మధ్యాహ్నం వెళ్ళిన షాపుకి మళ్ళీ వెళదామండీ.

**భర్త:** ఏం? ఆ షాపు వాడు మళ్ళీ ఏమన్నా కొత్త డిస్కౌంట్ ఇస్తానన్నాడా?

**భార్య:** అయ్యో... అది కాదండీ. అక్కడ మన చంటాడ్ని మరిచిపోయి వచ్చాను.

"తను ఇన్నాళ్ళూ నిద్రలో ఒక పీడకల కంటూ ఉండిపోయింది.... ఇప్పుడు మెలకువొచ్చి ఆ బాధని నెమరు వేసుకోవడంలో ఇంకా నరకం అనుభ విస్తోంది" అన్నాడు.

"మరి మీ ఇద్దరూ.... పెళ్ళి..." అని ఆగిపోయాను.

"అంటే ఏదైనా రిజిస్టర్ ఆఫీసులో కాయితాల మీద సంతకాలా? మెడలో తాళ్ళు కట్టడమా? ఇవన్నీ ఇప్పుడు అవసరమా? తన శరీరం మీద అయిన గాయాల కన్నా ఇంటర్నల్‌గా అయిన ఊండ్స్ ఇంకా రక్తం స్రవిస్తున్నాయి... ఆమె గుండె లోని భావాలకి గాయం అయింది... రేప్ ఈజ్‌నాట్ ఎ డామేజ్ టు ఓన్లీ ఫిజికల్ ఆర్గన్స్... మెంటల్లీ తన ఫీలింగ్స్ మీద భయంకరమైన కత్తి వేటు పడింది! ఆమె రెక్కలు తెగిన పిచ్చుకలా గిలగిలలాడ్తోంది... తన వెనుక రెండు అడుగులు ఎవరైనా గబగబా వేస్తే భయం... తనతో బాటు లిఫ్ట్‌లోకి ఎవరైనా ఎక్కితే భయం.. ఇంటికి కొరియర్ కానీ, హౌస్ కీపింగ్ వాళ్ళు కానీ వచ్చి తలుపు కొడ్తే భయం... చిన్నపిల్లాణ్ణి చూసినా, ముసలి వ్యక్తిని చూసినా కూడా భయం... ఆమె ఇదివరకటి శాలినీ కాదు... కాలేదేమో.." అన్నాడు.

"సంజూ...." నా దుఃఖం ఆగలేదు.

"ఏడుస్తున్నావా? నీ ఫ్రెండ్ కోసం ఏడుస్తు న్నావా?... షీ ఈజ్ లక్కీ. తన కోసం ఏడ్చే వాళ్ళు ఉన్నారు" అన్నాడు.

"నీ దగ్గరగా ఉంటే భయం ఉండదుగా, సైకాల జిస్టులూ, సైకో థెరపిస్టులూ హెల్ప్ చెయ్యలేరా?" అన్నాను.

"అన్ని ప్రయత్నాలూ చేస్తున్నాను. ఒక్కోసారి నన్నుచూసి కూడా భయపడుతోంది.. జరిగింది తలుచుకుని తలుచుకుని ఏడుస్తుంది... వర్ణించి వర్ణించి చెప్పాలని ట్రై చేసి, చెప్పలేక ఏడుస్తుంది" అన్నాడు.

"మరి నీ పనులు ఎలా చూసుకుంటున్నావ్?" అడిగాను. నా మనసంతా అతని పట్ల జాలితో నిండిపోయింది.

"నీకు చెప్పాలో లేదో తెలీడం లేదు కానీ శాలినీ ట్రీట్‌మెంట్‌కి ఆమె బాలన్స్ అంతా కరిగిపోయింది. అల్కా అక్కడున్న ఫ్లాట్ అమ్మి కొంత పంపించింది. శాలినీ ఇండియా వస్తే ఆమె ప్రాపర్టీ కొంత డిస్పోజ్ ఆఫ్ చేయొచ్చు... కానీ ఆమెని ఈ పరిస్థి తులలో తీసుకొస్తే... ఇండియాలో మేనేజ్ చెయ్యడం మరీ కష్టం ఏమో... ఆమె బిహేవియర్ నార్మల్‌గా లేదు, మాట్లాడ్తూ మాట్లాడ్తూ భయపడి ఏ బల్ల కిందో దాక్కుంటుంది. మొహం మీద బట్ట కప్పు కుని వణికిపోతుంది. రోడ్డు మధ్యలో ఎవర్నో చూసి తిడ్తూ ఏడుస్తుంది... సో... ఏం చెయ్యాలో తెలీడం లేదు... నా బిజినెస్ ఎలాగో ఇంట్లోంచి నడుస్తోంది... ఊళ్ళో అంతా గజిబిజిగా ఉందిట... స్కూళ్ళ ఇన్ స్పెక్టర్ వచ్చి ఇన్‌స్పెక్షన్ చేస్తే గ్రాంట్స్ వస్తాయి... అమ్మకి వయసు అయిపోయింది. నేను ఫోన్ చేస్తే నా బతుకు పాడైపోయిందని పెద్దగా ఏడుస్తోంది. ఆవిడకి పరిస్థితులు వివరించలేను... ఆవిడ అర్థం చేసుకోలేదు! ఏం చెయ్యాలో తోచడం లేదు.. నడి సంద్రంలో తీరం దొరకని ఓడలా అయిపోయింది నా లైఫ్" అన్నాడు.

"పోనీ శాలినీని ఏదైనా శానిటోరియంలో" అని ఆపేశాను.

"ఆ ప్రయత్నం కూడా చేశాను. వాళ్ళు ఏం చేశారో తెలుసా? తనకి గుండు చేయించారు.. పిచ్చివాళ్ళ మధ్య పెట్టారు.. ఆమెని వాళ్ళు ఇంకా హింసించారు... నేను వెళ్ళగానే వచ్చి నా మెడ పట్టేసు కుని... నన్ను ఇంటికి తీసుకెళ్ళమని ఏడిచేది... ఎలా వదిలించుకు వచ్చేవాడినో నాకే తెలీదు... తిండి తిప్పలు లేక ఎముకల పోగులా మారింది. నిజం గానే పిచ్చిచూపులు పడి ఆ పొడవాటి చొక్కాలో, గుండుతో తిరుగుతుంటే, భరించలేక, ఇంటికి తీసు కొచ్చేశాను... ఎవరి వల్ల అయినా, ఆమెని ఆ స్థితిలో వదిలెయ్యడం అవుతుందేమో కానీ, నా వల్ల కాదు" అన్నాడు.

"హౌ కెన్ ఐ హెల్ప్ యూ సంజూ?" హెల్ప్‌లెస్‌గా అడి గాను.

"నీ లైఫ్‌ని చక్కదిద్దుకోవడం ద్వారా... కనీసం నువ్వు ఓ హేపీ లైఫ్ లీడ్ చెయ్యడం ద్వారా, నన్ను ఆనందపెట్టు... గెట్ మేరీడ్.. మేక్ ఎ ఫ్యామిలీ..." అన్నాడు.

"సంజయ్... అది నాకు సాధ్యమా?" ఏడుపు ఆపుకుంటూ అడిగాను.

"మందారా... నేను నీకు అన్యాయం చేశాను.. సారీ... వెరీసారీ... అందుకు ఇలా లైఫ్ అంతా సాధి స్తావా?" బేలగా అడిగాడు.

"ఇట్ వాజ్ ఏన్ ఏక్సిడెంట్.... నువ్వూ శాలినీ లాగే మరిచిపోనంటే ఎలా?" అడిగాడు.

"సంజూ.... నేను నిన్ను తలుచుకోని క్షణం ఉండదు.. ఇది నిన్ను బాధపెట్టడానికి కాదు.. నా పరి స్థితి చెప్తున్నాను" అన్నాను. "ఐ లవ్ యూ" అన్నాను.

"మందారా... నా మీద నిజంగా ప్రేముంటే పెళ్ళి చేసుకో... మన ముగ్గురిలో నువ్వు అయినా సుఖంగా ఉండు.. నా కోసం.. ప్లీజ్!" అన్నాడు.

అతనితో నేను ఇంకేం మాట్లాడగలను? "ప్రయత్నిస్తాను... అప్పుడప్పుడు ఫోన్ చేస్తుండు" అని ఫోన్ పెట్టేశాను.

కన్నీళ్ళు గుండెల మంటలని ఆర్పగలవా? కాలం ఏ గాయమైనా మాన్పగలదంటారు... శరీరం మీదైతే పుండు మచ్చ అయి మానుపడుతుంది... హృదయం మీద అయితే ఎలా మానుపడ్తుంది?

నా భుజం మీద చెయ్యి పడింది. శృతి వచ్చి నిశ్శబ్దంగా వెనుక నిలబడింది. అలా తన చేత్తో సాంత్వన పరుస్తున్నట్లుగా నిమిరింది.

"సంజూ..." అన్నాను.

"ఐ నో... అతన్ని మరిచిపోవడం కష్టం... కానీ అతని లైఫ్‌ని అతన్ని లీడ్ చెయ్యనివ్వక పోవడం ఇంకా నేరం! నువ్వు సెటిల్ అయితే అతను గిల్టీ ఫీలింగ్ లేకుండా హాయిగా ఉంటాడు కదా! ప్రేమించిన వాళ్ళకి ఆ మాత్రం ఆనందం ఇవ్వక పోతే ఎలా?" అంది.

నేను కన్నీళ్ళు తుడుచుకుని ఆలోచిస్తుండి పోయాను.

"ఆలోచించు... నువ్వు తెలివైన దానివి... తెలివైన డెసిషన్ తీసుకో" అని శృతి అక్కడినుండి వెళ్ళిపోయింది.

నేను అనురాగ్ నెంబర్ డయల్ చేశాను.

•••

అనురాగ్ ఒక జలపాతం లాంటి వాడు. కలి శాడంటే కబుర్లతో ఊదరగొట్టేస్తాడు. కానీ హాస్పి

## రోజుకి మూడుసార్లు కావాలంటోంది...



ఈ కోరిక కోరిన రాశీ ఖన్నాను తప్పుగా అనుకో కూడదు! ఈ అమ్మడి కోరికలో ఏమాత్రం అశ్లీలత లేదు. రాశీఖన్నాకి చికెన్ అంటే చచ్చేంత ఇష్టం అట! దాంతో రోజుకి మూడు సార్లు చికెన్ తెప్పించమని దర్శకనిర్మాతల ప్రాణాలు తోడే స్తోందట! చికెన్ దొరికే ప్రాంతాలలో షూటింగ్ చేస్తుంటే ఎలాంటి సమస్యా రాదుకానీ, దొరకని ప్రాంతాలలో చికెన్ తెమ్మని ప్రాణం తీస్తుంటే ఎలా తెప్పిస్తాం? అని దర్శకనిర్మాతలు కొందరు వాపోతున్నారు.

కానీ వారి మాటలతో రాశీఖన్నా ఏకీభవించడం లేదట! 'నేనేమన్నా కొండ మీది కోతి కావాలని అడి గానా? చికెనే కదా అడిగింది' అంటూ దీర్ఘాలు తీస్తోం దట!

టల్‌లో మాత్రం తన పేషెంట్స్, సర్జరీస్ అదే లోకం. ఎన్నిసార్లు ఫోన్ చేసినా తియ్యడు.


ఒక రోజు శృతికి కాస్త నలతగా ఉంటే హాస్పిటల్‌కి తీసుకెళ్తాడని అదేపనిగా అనురాగ్‌కి ఫోన్ చేశా... మెసేజెస్ కూడా పెట్టా. తియ్యలేదు. నేనే క్యాబ్ పిలిచి హాస్పిటల్‌కి తీసుకెళ్ళాను. కాస్త బెడ్ రెస్ట్ అవసరం అని చెప్పారు. ఇంటికి తీసుకొచ్చేశా. అప్పుడు ఫోన్ చేశాడు అనురాగ్, నేను అలిగినట్లు "మీరు బిజీగా డాక్టర్... అందుకే నేనే తీసుకెళ్ళాను. అయినా మధ్యలో బ్రేక్ ఉండదా మెసేజ్ చూడ్డానికి?" అన్నాను.

"అలా అంటే ఎలా బంగారూ? నేను హాస్పిటల్‌లో ఔట్ పేషెంట్స్‌ని చూస్తున్నా, సర్జరీలో ఉన్నా ఫోన్స్ తియ్యను. చాలా ఇన్‌వాల్వ్ అయిపోతాను. నువ్వు ఇవన్నీ అలవాటు పడాలి" అన్నాడు.

డాక్టర్ని చేసుకుంటే లైఫ్ ఎలా ఉంటుందో నేను ఊహించగలను.

కానీ వచ్చాడంటే నిమిషం ఇంట్లో ఉండనీయడు. షాపింగ్, సినిమా, లేదా డిన్నర్ అంటాడు.

నేను వెళ్ళే రోజు దగ్గరకొచ్చింది. అన్నయ్య ఆ మరునాడే వస్తున్నాడు.




శృతి ఇద్దర్నీ కూర్చోపెట్టి పెళ్ళి మాట ఎత్తింది. "మీ ఇంట్లో అయితే ఏమీ అభ్యంతరం ఉండదు నాకు తెలుసుగా..." అన్నాడు.

"మా మందార కూడా పెళ్ళి అంటూ చేసుకుంటే చాలు అనుకుంటున్నారు ఆంటీ, అంకుల్, ఈ విషయం వింటే ఎంత హేపీ అవుతారో" అంది శృతి.

నాకు గుండెల్లో ఏదో తెలీని అలజడి మొదలయింది! నేను నిజంగా పెళ్ళికి రెడీ అయ్యానా? నాకు పెళ్ళంటే చాలా భయం కదా!

"ఓసారి పూనా రావాలి నువ్వు. అమ్మకీ నాన్నకీ నిన్ను చూపిస్తా" అన్నాడు అనురాగ్.

"ఎందుకూ వాళ్ళనే హైదరాబాద్ పిలిపిస్తే సరీ" అంది శృతి.

"ఈ మధ్య కాస్త జర్నీలు చెయ్యలేకపోతున్నారు. పెళ్ళి అంటే ఎటూ తప్పదు" అన్నాడు.

"అయితే మందారా నువ్వు లీవ్ పొడిగించు... ముందు పూనా వెళ్ళి ఆ తరువాత హైదరాబాద్ వెళ్దువుగాని.." అని శృతి డిసైడ్ చేసేసింది.

"ఇది చాలా బావుంది. నేనూ రేపే లీవ్ అప్లై చేస్తా" అనురాగ్ ఎక్సైట్ అయిపోయాడు.

నేను సీరియస్‌గా బీన్స్ కట్ చేస్తూ ఉండిపోయాను. నాకు సంబంధించిన టాపిక్‌లా అనిపించలేదు.

ఆరోజు ఎందుకో వానపడింది. రాత్రి బాల్కనీలో నిలబడితే, మట్టివాసన కమ్మగా ముక్కు పుటాలకి తగిలింది. నైట్‌క్వీన్ పరిమళాలని మోసుకొస్తున్న గాలి, ఒక క్షణం ఆగి నా చెవిలో సరిగమలు పాడింది. నెలవంక సిగ్గుగా మబ్బుచాటుకెళ్ళి మళ్ళీ సిగ్గూ, మనసూ అన్నట్లు బయటకొస్తోంది. నిమిషానికి ఓ రకంగా మారే నా మనసులా ఆకాశంలో మేఘాలు ఆకృతి మారుస్తున్నాయి.

పెరుగుని చిలికినట్లు ఆకాశం వెండి మబ్బు తునకలతో మెరుస్తోంది!

నా మనసు కూడా మధించినట్లయింది.

అనురాగ్...

సంజూ అన్న శబ్దానికి అలవాటుపడినట్లు రేపటి నుండీ ఈ పేరుకి నా మనసు, శరీరం స్పందించాలి.

ఆఖరి సారిగా సంజూ స్మృతులని నెమరు వేసుకోవాలి.

ఆ స్పర్శని అనుభవించాలి... చెంపల మీదుగా కన్నీరు జారుతోంది.

అతని నాలికతో స్పృశించిన ప్రతిచోటా మళ్ళీ తలుచుకుంటూ అందినంత మేర నేను చుంబించాను. గుండె లోతుల్లోంచి ఒకే రాగం... అది మన్మోహనంగా ఒక నామం జపిస్తోంది. అతని రూపం చెరిపెయ్యడానికి కళ్ళు మూసుకుని తల విదిలించాను.

"మందారా.. మై ఏంజిల్..." నా గుండెల మధ్యలోంచి తలెత్తి నా మొహం వంక చూస్తూ పిలుస్తున్నాడు. అతని చిరుగెడ్డం నా గుండెల మీద గుచ్చుకుంటూ... సంజూ... సంజూ... అలా ఎంతో తమకంగా పిలుస్తున్నాను.

"బంగారూ..." కళ్ళు తెరిచాను. అనురాగ్ కనిపిస్తున్నాడు.

అయ్యో... ఇదేంటీ... కళ్ళు నులుముకుని చూశాను.

"రేపే ప్రయాణం, అమ్మా నాన్నా ఎంతో సంతోషిస్తారు నిన్ను చూసి, టాప్స్ జీన్స్ కూడా వేసుకోవచ్చు వాళ్ళ ముందు... మోడ్రన్‌గా ఉండు" ఏదేదో చెప్తున్నాడు.

సడెన్‌గా ఒంగి నా పెదవులు అందుకున్నాడు.

"అనురాగ్" అని అరిచాను.

పెదవులు అరచేత్తో తుడిచేసుకుంటూ చూశాను. అతను లేడు! అంతా భ్రమ!

పెదవులు ఎందుకు తుడుచుకున్నానూ?

సంజయ్ మొదటిసారి ముద్దు పెట్టుకున్నప్పుడు కూడా అలా తుడుచుకోలేదే?

రాత్రంతా కలత నిద్రపోయాను.

ఎయిర్‌పోర్ట్‌కి వెళ్ళేముందు అన్నయ్యా, శృతీ "ఈ సంబంధం వదులుకోకు... అమ్మకీ నాన్నకీ ఈ వయసులో మనశ్శాంతి కలిగించు" అని చాలా చాలా చెప్పారు.

ఎయిర్‌పోర్ట్‌లో కూర్చుని ముంబై వెళ్ళే ఫ్లైట్ కోసం ఎదురు చూస్తున్నాం. అనురాగ్ ఎదురుగా ఉన్న స్వారోస్కీ షాప్‌లోకెళ్ళి ఏదో కొనాలని చూస్తున్నాడు.

నా ఫోన్ రింగ్ అయింది. తీసి చూశాను. ఫ్లైట్ ఎనౌన్స్‌మెంట్ వినిపించి అనురాగ్ హడావిడిగా వచ్చి నా బ్రీఫ్ కేస్ అందుకుంటూ "పద" అన్నాడు.

●●●

తెల్లని పొగమంచు వంకర్లు తిరుగుతూ ఆకాశం వైపు సాగుతోంది. మంచు బిందువులు సోకి గరిక వజ్రాలు పొదిగిన వడ్డాణంలా భూదేవికి వన్నె తెస్తోంది! పూల సోయగాలన్నీ సిగ్గుల బరువుకో, మంచు కురిసిన తరువుకో తలలు వాల్చాయి. ఎక్కడో పలుకుతోంది భూపాల రాగం... సుప్రభాతమై...

"పాలు తెచ్చానమ్మా" అని పార్వతి వచ్చి పలకరించింది.

"అమ్మ లేచారా?" అంటూ పాల గ్లాసు పట్టుకుని లోపలికి నడిచాను.

అలిసిపోయి నిద్రిస్తున్నట్లున్నారు త్రిపురేశ్వరి. నేను వెళ్ళి తల మీద చెయ్యి వేశాను. నుదురు ముట్టుకోగానే, ఆవిడ కళ్ళు తెరవలేదు.. నా చేతిమీద తన చేతిని వేసి "అమ్మా...." అన్నారు.

"ఎలా వుంది?" ఆప్యాయంగా అడిగాను.

కళ్ళు తెరిచి నా వైపు చూసి, "పోతాను అనుకున్న దాన్ని మళ్ళీ వెనక్కి తెస్తున్నావు" అన్నారు.

"ఎక్కడికీ పోరు... మిమ్మల్ని వదిలి... మందులు తీసుకురా కాళీ" అన్నాను.

కాళీ అందుకోసమే ఎదురు చూస్తున్నట్లు మందుల పెట్టెతో వచ్చింది.

"ఈ గుండె ఇంక ఎక్కువకాలం పని చెయ్యదు... ఒక్కసారి వాణ్ణి రమ్మను... పెళ్ళి చేసుకోమని అడగనని చెప్పు" ఆవిడ ప్రాధేయపడ్డారు.

"అలాగే... మందులు వేసుకుని పాలు తాగండి.. ఇప్పుడే ఫోన్ చేస్తున్నాను. మొన్నే సంజయ్ చాలా కంగారు పడ్డాడు. ఈ పాటికి బయల్దేరి ఉంటాడు" అన్నాను.

"నిజంగానా? వస్తాడంటావా?" ఆవిడ చిన్న పిల్లగా ఆశగా చూశారు.

"నిజంగా" అని మందులు మింగించి పాల గ్లాసు ఆవిడకి అందించాను.

"అమ్మా... బత్తాయిలు తెచ్చాను" అని రాములు వచ్చాడు.

"వస్తున్నా" అని ఆవిణ్ణి కాళీకి అప్పచెప్పి లేచి లోపలికెళ్ళాను.

**(ఇంకా వుంది)**

*email:balaramanee@gmail.com*

# ఎందుకీ సందె గాలి?

16



-బలభద్రపాత్రుని రమణి

**"బడిలో, ఆశ్రమంలో పిల్లలంతా అమ్మ గురించి కంగారు పడి పోతున్నారు" అని పని కుర్రాడు రాములు చెప్పాడు. "హార్ట్ ఎటాక్ ప్రమాదకరమే... కానీ ఆవిడ తట్టుకున్నారు. ఇంకేం భయం లేదు అని చెప్పు" అని అతనికి డబ్బులు ఇచ్చాను. అతను వెళ్తుంటే "రాములూ కాశీ ఎలా ఉన్నాడు?" అడిగాను.**

"బావున్నాడమ్మా... చదువుకుంటున్నాడు. కానీ అస్తమానం మీరు వస్తారేమోనని గేట్ దాకా వచ్చి ఎదురు చూస్తున్నాడు" అన్నాడు.

"ఈరోజు అమ్మకి బావుంది! మధ్యాహ్నం అటు వస్తానని చెప్పు" అన్నాను.

"తోటకూర పొడికూర చెయ్యమంటారా? పులుసు చెయ్యమంటారా?" పార్వతి అడిగింది.

"పెసర పప్పులో వేద్దాం... ప్రోటీన్ కదా! నేను చేస్తాను" అని వంటింటి వైపు నడిచాను.

"అమ్మా" త్రిపురేశ్వరి గారి పిలుపు.

చేస్తున్న పని వదిలిపెట్టి అటు పరిగెత్తాను.

"వారం అయింది. తలంతా బంకలా ఉంది.. పైగా ఏకాదశి కూడానూ... స్నానం చేయనా తల మీదా...?" అని అడిగారు.

"తప్పకుండా... కానీ మీరు స్టూల్ మీద కూర్చుంటే చాలు, కుంకుడు కాయ పులుసు వేసి నేనే రుద్దుతాను" అన్నాను.

"నువ్వా?" ఆవిడ ఏదో అనబోయారు. "ఏం మీ అమ్మాయైతే వద్దంటారా?" అడిగాను.

"నువ్వు అమ్మాయి కాదు. అమ్మవే" అన్నారు.

ఆ పూట త్రిపురేశ్వరి గారికి తల రుద్ది, స్నానం చేయించి సాంబ్రాణి పొగ వేస్తుంటే "మరి నీ ఉద్యోగం? నాతో ఉండి పోతే ఎలా?" అన్నారు.


"అవన్నీ తర్వాత ఆలోచిద్దాం... ముందు అన్నం తింటే... మళ్ళీ ఫిజియో థెరపిస్టు వస్తారు" అన్నాను.

లైట్‌గా పెరాల్సిస్ స్ట్రోక్ వచ్చి ఆవిడ కుడి చెయ్యి, కుడి కాలు ఎఫెక్ట్ అయ్యాయి.

"ఈ రోజు అన్నం తినమంటావా? ఏకాదశి..." అని ఆవిడ నసుగుతుంటే, నేను కరాఖండీగా చెప్పాను. "తినాల్సిందే... ఇలాంటప్పుడు చాదస్తాలు ఉండకూడదు... మీరు తినకపోతే మీ రామయ్యకి కూడా ఏవీ పెట్టను... అంతే!".

"అయ్యో... అలా అనకమ్మా... రామయ్యకి





వేళకి పెట్టు... నేనూ తింటాగా" అన్నారు.

తోటకూర పప్పూ, చారూ, వంకాయ కాల్చి పచ్చడీ, ఆవిడకి చిన్నపిల్లలకి పెట్టినట్లు మెత్తగా కలిపి పెడ్తుంటే.

"ఏ జన్మబంధం అమ్మా ఇదీ?" ఆవిడ కళ్ళనీళ్ళు పెట్టుకున్నారు.

నేను ఆవిడకి అన్నం పెట్టి భోజనానికి కూర్చుంటే మళ్ళీ రాములొచ్చాడు. "కూరగాయలు తెచ్చానమ్మా చూసుకోండి" అంటూ.

లేచి వెళ్ళి అవి చూసి, డబ్బులిచ్చి "సొరకాయా, బీరకాయా రోజూ తీసుకురా" అన్నాను.

అతను వెళ్ళిపోతుంటే, వెనక్కి పిలిచి "రా... అన్నం తిందాం" అన్నాను.

అతని మొహం వెలిగింది.

"పార్వతీ రాములుకి ఆకు వెయ్యి" చెప్పాను.



రాములు భోంచేసి ఆకు మడుస్తూ "బండి తెమ్మంటారా అమ్మగారూ మధ్యాహ్నం ఆశ్రమానికొస్తానన్నారుగా?" అన్నాడు.

"బండి ఎందుకు? నడిచొస్తాలే" అన్నాను.

త్రిపురేశ్వరి గారికి కాసేపు దేవీ భాగవతం చదివి వినిపించాను.

విశ్వామిత్రుడు, హరిశ్చంద్రుడితో "నీ రాజ్యం పోయింది. ధనం లేదు. సైన్యమూ నీది కాదు.. నా ధనం ఎలా ఇస్తావు? ఎక్కడినుంచి తెస్తావు?... "నేనివ్వలేను అని ఒక్కమాట చెప్పు నిన్ను వదిలి వెళ్ళిపోతాను" అన్నాడు.

హరిశ్చంద్రుడు అందుకు "నేనూ, నా భార్య, కుమారుడూ ఇంకా జీవించే ఉన్నామని తప్పక నీ అప్పు తీరుస్తాను" అన్నాడు. అంతేకానీ 'నేను ఇవ్వలేను' అనలేదు!

త్రిపురేశ్వరి వింటూ నిద్రలోకి జారడంతో పుస్తకం మూసి ఆలోచనలో పడ్డాను. హరిశ్చంద్రుడే కాదు, ఈ యుగంలో కూడా ఇచ్చిన మాటకో, స్నేహానికో, బంధానికో కట్టుబడి ఉండేవాళ్ళు ఉంటారు! సంజయ్... అంతేగా?

ఆశ్రమానికి వెళ్తుంటే రాములు గొడుగు పట్టుకుని వచ్చాడు.

వారం క్రితం ఎయిర్ పోర్ట్‌లో... అనురాగ్ దగ్గరకొచ్చి "ఫ్లయిట్ ఎనౌన్స్‌మెంట్ వినిపించలేదా? లే... ముంబై ఫ్లయిట్ వచ్చేసింది" అనగానే.

"లేదు అనురాగ్... నేను అర్జెంటుగా వైజాగ్ వెళ్ళి అక్కడి నుండి అఖిలేశ్వరపురం వెళ్ళాలి... ఏమీ అనుకోకు... సారీ" అని నా నిర్ణయం చెప్పేసి వెనుతిరగడం... అతను ఆశ్చర్యంగా చూస్తూ ఉండిపోవడం కళ్ళల్లో మెదుల్తోంది.

"మందారా.. అమ్మకి హార్ట్ ఎటాక్, ఇంకా పెరాల్సిస్ ఎటాక్ కలిపి ఒకేసారి వచ్చాయట. నాకు ఉన్న పళంగా రావడానికి లేదు... నిన్న రాత్రి శాలినీకి ఫిట్స్ వస్తే హాస్పిటల్‌లో జాయిన్ చేశాను. నువ్వు తప్ప... నాకు ఇంకెవరూ ఆప్తులు లేరు సాయం అడగడానికి..." అని అతను చెప్తూ ఉండగానే "నేను వెళ్తాను" అన్నాను.

"వచ్చేశాం" నా ఆలోచనలని చెదరగొడ్తూ అన్నాడు రాములు.

నేను లోపలికి వెళ్ళేసరికీ కాశీ ఎయిరో ప్లేన్ బొమ్మ వేస్తున్నాడు... "కాశీ" అనగానే, "అక్కా" అని పుస్తకం మూసి "రోజూ చూస్తున్నాను... ఇంక ఈవేళ రావు అనుకుని పుస్తకం తెరిచాను.. నువ్వు వచ్చేశావు.

**జరిగిన కథ**

పెళ్ళికాని అందమైన సాఫ్ట్‌వేర్ ఇంజనీరు మందార మాల. యూఎస్‌లో స్నేహితురాలు శాలినీ ఇంటికి వెళ్ళినపుడు అక్కడ సంజయ్ మందారమాల హృదయాన్ని ఆకట్టుకుంటాడు. ఇంటిమసీ పెరుగుతుంది. పెళ్ళికాక ముందే వారి తనువులు ఏకమవుతాయి. శాలూ కూడా సంజూని కోరుకోవడంతో షాక్ తింటుంది మందార. సందిగ్ధంలో పడుతుంది. పెళ్ళికి ముందే తనను తాను సంజూకి అర్పించుకుని తప్పు చేశానని ఆవేదన చెందుతుంది మందార. సంజూని పెళ్ళి చేసుకోమని నిలదీస్తుంది. లక్ష్యాలు వల్లెవేస్తూ సంజయ్ చెప్పిన సమాధానంతో మందార అహం దెబ్బతింటుంది. తనను శారీరకంగా అనుభవించినపుడు జీవిత లక్ష్యాలు ఎందుకు గుర్తురాలేదని సంజూని ప్రశ్నిస్తుంది. అతడితో ఎడం పాటిస్తుంది. ఫ్రెండ్స్‌గా ఉందాం అంటూ సంజూ చేసిన రిక్వెస్ట్ ను కూడా మందార తిరస్కరిస్తుంది. శాలినీ యూఎస్‌లో సామూహిక అత్యాచారానికి గురవుతుంది. సంజూ ఆమెను కంటికి రెప్పలా కాపాడుతుంటాడు. ఈ లోపు మందార జీవితంలోకి డాక్టర్ అనురాగ్ ప్రవేశిస్తాడు. అతడామెను బాగా ఆకర్షిస్తాడు. సంజూ కూడా మందారను త్వరగా పెళ్ళిచేసుకోమని ప్రోత్సహిస్తాడు. మందారను తన తల్లిదండ్రులకు చూపించడానికి ఊరు వెళ్ళేందుకు ఆమెను తీసుకుని విమానాశ్రయానికి వెళతాడు. కానీ సంజూ తల్లికి అస్సలు ఆరోగ్యం బాగోలేదని తెలిసిన మందార మాత్రం అనురాగ్‌ను వదిలి సంజూ తల్లి దగ్గరకు తూర్పుగోదావరిజిల్లా వెళ్ళిపోతుంది. ఆ తర్వాత....

సంజూ బాబు కూడా అంతే! అనుకోనప్పుడే వస్తాడు" అన్నాడు ప్రేమగా.

అతని తల మీద చెయ్యి వేసి "ఎలా ఉన్నావు?" అడిగాను.

"అమెరికా వెళ్ళాను. చూడు ఎంత బలంగా తయారయ్యానో?" అన్నాడు.

కాశీ నిజంగానే బాగున్నాడు.

మిగతా పిల్లలు కూడా నా చుట్టూ మూగారు. "అమ్మ ఎలా ఉందీ?" అని అడుగుతున్నారు. "రోజూ అమ్మకోసం ప్రార్థన చేస్తున్నాం" అన్నారు.

"మీరంతా ఇన్ని ప్రార్థనలు చేస్తుంటే అమ్మకేం అవుతుంది చెప్పండీ? ఆవిడ మళ్ళీ మామూలుగా అయి మీ దగ్గరికి వస్తారు త్వరలో" అన్నాను.

ఆయా కన్నీళ్ళు తుడుచుకుంటూ "రాజమండ్రిలో పెద్ద డాక్టర్ ఏవన్నారమ్మా?" అంది.

"చెయ్యీ కాలూ రోజూ ఎక్సర్‌సైజులు చేయించాలి మళ్ళీ మామూలుగా రావడానికి. ఇంక బడి విషయాలూ, డబ్బుల విషయాలూ ఆలోచించకూడదు" అన్నాడు.

"సంజయ్‌బాబు ఎప్పుడొస్తాడూ?" ఆమె అడిగింది.

"త్వరలో..." నాకు తెలిసిన జవాబు అదే!

మిగతా పిల్లలంతా కూడా అన్నాలు తినేసొచ్చి నా చుట్టూ మూగారు. "ఏదైనా కథ చెప్పక్కా?" ఒక అమ్మాయి అడిగింది.

"నే చెప్పనా?" అందరి లోకీ చిన్నవాడు అడిగాడు. "చెప్పు" అన్నాను.

ఒక కుందేలూ, ఒక తాంబేలూ... మరేమో మరేమో... అవి పోటీ పెట్టుకున్నాయి... ఎవరు తొందరగా పరిగెడ్తారని.."

"మాకు తెలుసు కథ.." అంతా గోలగా అరిచారు.

"అక్కే చెప్పాలి.... చెప్పక్కా" అని నా చెయ్యి పట్టుకుని బతిమిలాడడం మొదలు పెట్టారు.

"మీరంతా సూపర్‌మేన్ అంత బలవంతులు అవ్వాలి కదా... అందుకే ఈ రోజు గరుత్మంతుడి కథ చెప్తా.." అని నేను గరుత్మంతుడి కథ జనమే జయ యాగం నుండీ చెప్పడం మొదలుపెట్టాను. కథ పూర్తి చేస్తుండగా, నా సెల్ మోగింది.

"మా నాన్నగారి ఫోన్... మాట్లాడి వస్తా" అని లేచి పక్కకు వెళ్ళాను. "నాన్నా" అనగానే, నాన్న "ఏవిటమ్మా ఇదీ? ఎక్కడున్నావ్? ఎవరావిడ? ఆఫీసూ, ఇల్లూ వదిలిపెట్టి ఈ తిరుగుడు ఏవిటీ? అనురాగ్ ఏమనుకుంటాడు చెప్పూ?" అని మొదలు పెట్టారు.

పక్కనుండి అమ్మ తారకస్థాయిలో "అసలు దీనికేం సంబంధం అని అడగండి? కన్నతల్లికి ఒంట్లో బాలేకపోతే లీవ్ దొరకదు అంటుంది. ఆవిడెవర్తికో హార్ట్ ఎటాక్ వచ్చిందని వారాల తరబడి ఉండిపో తుందా? నిక్షేపం లాంటి సంబంధం కుదిరిందని ఆనందపడ్తుంటే ఇలాంటి పని చెయ్యచ్చా? అసలు ఆడపిల్ల అనే ఇంగితం... బుద్ధీ... జ్ఞానం ఏవైనా ఉన్నాయా?" అని అరుస్తోంది.

"నిర్మలా... నేను మాట్లాడ్తున్నాగా? ఆగు..." నాన్నగారు నచ్చ చెప్తున్నారు.

"నాన్నా.. నాకు కావలసిన వాళ్ళే... నా మీద నమ్మకం ఉంచండి... ఈవిడ మీద చాలామంది అనాథలు ఆధారపడి ఉన్నారు... ఈవిణ్ణి అనాథలా వదిలెయ్యలేను.. త్వరగా కోలుకోవాలి... వీలైనంత త్వరగా వస్తాను.. మీరు నా జీవితం నన్ను జీవించ నీయండి... నేనేం చిన్నపిల్లని కాను!" అని ఫోన్ పెట్టేశాను.

ఆ నిమిషంలో వాళ్ళ మీద చాలా కోపం వచ్చినా, మళ్ళీ చాలా జాలి కలిగింది. తమ పిల్లలు పెద్దయి రెక్కలొచ్చి స్వేచ్ఛగా ఎగిరిపోతుంటే భరించే శక్తిలేని తల్లిదండ్రులు... ఎలాగైనా పెళ్ళి అనే బంధ నంలో ఇరికించి వాళ్ళ బాధ్యతా, అమ్మాయి మీద యజమాని తనం ఇంకొకరికి అప్ప చెప్పాలనుకుం టారు పాపం! అదే ఆమెకి మంచిదనుకుంటారు. 'న స్త్రీ స్వాతంత్ర్యమర్హతే' అన్న సుభాషితం బాగా నమ్ముతారు.

ఆశ్రమం నుండి వస్తూ ఉంటే, నాన్నగారూ,

**మందార అఖిలేశ్వరపురంలో సంజూ ఇంటికి వెళ్ళింది. ఆవిడకు హార్ట్ఎటాక్, లైట్‌గా పక్ష వాతం. వారాలతరబడి అక్కడే ఉండిపోయి ఆమెను కంటికి రెప్పలా చూసుకుంటోంది. మిగతా సమయాల్లో గ్రాంటు పొందటానికి వీలుగా స్కూలు స్టాండర్డ్స్ పెంచడానికి నడుం కట్టింది మందార. ఇంతలో ఒక విలన్ క్యారెక్టర్ ప్రవేశించింది. ఎవరా విలన్? ఎవరి రూపంలో ఆ విలన్ రంగ ప్రవేశం చేశాడు? మందార ఏం చేసింది?**

చూసి ఇన్‌స్పెక్టర్ గారు మురిసిపోవాలి" అంది.

నేను ఆ రోజంతా ఏ పని చేస్తున్నా అదే ఆలోచిస్తూ గడిపాను. అకస్మాత్తుగా కాశీ వేసే బొమ్మలు గుర్తొచ్చాయి. తృప్తిగా అనిపించింది.

"నవంబరు పద్నాలుగున స్కూలులో ఫంక్షన్... పిల్లలకి పాటలూ, డాన్సులూ నేర్పాలి.... అలాగే వాళ్ళ చేతికళలూ, చిత్రలేఖనం లాంటివి ప్రదర్శనకి పెట్టాలి" అని మర్నాడు టీచర్స్‌కి మీటింగ్ పెట్టి



## మమ్మీకి మస్కా కొట్టి మరీ పెట్టిందట!

*'కిక్ 2'లో ముద్దు సీన్ విన్న వెంటనే రకుల్‌తో పాటు ఆమె మమ్మీ కూడా కొంత అభ్యంతరం పెట్టిందట! కానీ దర్శకుడు తప్పదనడంతో షూటింగ్‌కు తనతో పాటు వచ్చిన తన తల్లిని పక్కకు పంపించి మరీ ఆ సీన్‌లో నటించిందట! సినిమా రిలీజ్ అయిన తరువాత ఆ సీన్ చూసి రకుల్ మదర్ తెగ ఆశ్చర్యపోయిందట! ఈ సీన్ ఎప్పుడు చేశావంటూ కూతురిని బెదరగొట్టిందట కూడా!*

అమ్మా "ఆవిడెవరు?" అని అడిగిన ప్రశ్న గుర్తొచ్చింది!" ఏం చెప్పాలి?

"సంజయ్ అని శాలినీ ఫ్రెండ్... నేను అతనితో ఒక రాత్రి గడిపాను... వాళ్ళమ్మ" అనా?

"శాలినీని కంటికి రెప్పలా చూసుకుంటు న్నాడే సంజయ్... వాళ్ళమ్మ" అనా?

అసలు త్రిపురేశ్వరి నాకేమౌతారని సంజయ్ "అమ్మకి బాలేదు.. నీకన్నా ఆప్తులు నాకు లేరు.." అనగానే రెక్కలు కట్టుకుని ఇక్కడ వాలిపోయాను?

ఎం.బి.ఏలో నా క్లాస్‌మేట్ నీరజ ఫోన్ చేసింది. "మందారా... నాన్నగారితో మాట్లాడాను. మీ డీ.ఈ.ఓతో ఈ రోజే మాట్లాడ్తా అన్నారు. నువ్వు ఇన్‌స్పెక్ష న్ లోపల పిల్లలకి కాస్త తర్ఫీదు ఇవ్వు... ఎంత రికమెండేషన్ అయినా స్కూల్‌కి గ్రాంట్స్ రావా లంటే కొన్ని స్టాండర్డ్స్ తప్పవు కదా" అంది.

అది ఎడ్యుకేషన్ మినిస్టర్ గారి పి.ఏ. గారి అమ్మాయి.

"నీరజా... చాలా థేంక్స్" అన్నాను.

"నో మెన్షన్.. నేను చెప్పింది మాత్రం గుర్తుంచుకో.. పిల్లల్ని చెప్పాను.

తరువాత పేరెంట్స్‌తో సెపరేట్‌గా మీటింగ్ పెట్టి, పిల్లల్ని ఎంత శుచిగా శుభ్రతగా స్కూలుకి పంపాలో, వాళ్ళ బట్టలు ఉతకడం, ఇస్త్రీ, కాలి మేజోళ్ళ నుండీ తీసుకోవాల్సిన శ్రద్ధా, అందువల్ల బడికొచ్చే లాభాలూ అన్నీ పూసగుచ్చినట్లు చెప్పాను.

అందరూ తలలూపారు.

పిల్లలు సాయంత్రాలూ స్కూలు బిల్డింగ్‌కి వెళ్ల కూడా వేస్తామన్నారు. చాలా ఉత్సాహంగా రిహా ర్సల్స్ మొదలయ్యాయి.

నేనూ వీలైనప్పుడల్లా స్కూలుకి వెళ్ళి పిల్లలకి ఎస్సే రైటింగ్సూ, డిబేట్లూ నిర్వహించి, వాటి అన్నింటినీ ఇంటికి తెచ్చి దిద్దుతున్నాను.

త్రిపురేశ్వరి ఆసక్తిగా నేను చెప్పేవన్నీ విని "ఇవన్నీ నాకు తెలీలేదు.. ఎంతైనా చదువుకున్న వాళ్ళు చదువుకున్న వాళ్ళే" అని మెచ్చుకుంటున్నారు.

ఆ పూట అలాగే నేను వాళ్ళ చేతిరాత పుస్త కాలు ఇంటికి తెచ్చి చూస్తున్నాను.. పార్వతి మజ్జిగ చిలికి వెన్న తీస్తోంది.

"ఏమ్మా... ఉన్నారా?" అంటూ పెద్దపెద్ద కేకలూ, అంగలూ వేసుకుంటూ ఓ పెద్దాయన ఇంట్లోకి వచ్చారు.

పార్వతి చప్పున లేచి "శరభయ్య గారు, మన ఎం.ఎల్.ఏ గారు. అమ్మకి చెప్తా" అని లోపలికి

వెళ్ళింది.

నేను నమస్కారం పెట్టి "రండి కూర్చోండి" అన్నాను.

ఆయన నన్ను ఎగాదిగా చూసి "ఏమ్మా నువ్వేనా హైదరాబాద్ నుండి వచ్చావటా? ఆ పిల్ల లున్న అనాథాశ్రమం మా దగ్గర కుదువ బెట్టారు. ఇంకా బడి విషయంలో నువ్వేదో పెద్దపెద్ద పైరవీలు చేస్తున్నావుట... నేను ఉండగా స్కూళ్ళ ఇన్‌స్పెక్టర్ నన్ను అడక్కుండా, నా సలహా తీసుకోకుండా ఆ బడిలో అడుగైనా పెట్టడు. జవహర్‌లాల్ స్కూల్ అని ఎన్నిసార్లు నేను గ్రాంట్స్ కోసం ప్రయత్నించానో నీకు తెలుసా? ఇప్పుడు నీకేం సంబంధం అని ఈ స్కూల్ విషయాల్లో కలగ చేసుకుంటున్నావు? పెద్ద నేనొక్కణ్ణి ఇక్కడ ఉన్నానని నీకు పట్టదా?" అని గొంతు పెంచి అరిచాడు.

"చూడండీ.. నేను సంజయ్ ఫ్రెండ్‌ని! మంచి పని చెయ్యడానికి స్కూల్‌తో ఏం సంబంధం ఉండాలండీ?" అన్నాను.

"ఇది మీ సిటీ కాదు... పల్లెటూరు! ఇక్కడ అతి తెలివి, హద్దులు మీరడం పనికి రాదు! ఏ సంబంధం లేకుండా ఒకరింట్లో ఇన్ని రోజులు ఉండడం కూడా అనుమానాలకి దారి తీస్తుంది" అన్నాడు.

"శరభయ్యా" ఆ స్వరానికి నేను సైతం ఉలిక్కి పడ్డాను.

పార్వతి భుజాన్ని ఆసరా చేసుకుని నిలబడి ఉన్నారు త్రిపురేశ్వరి.

"ఇవాళంటే నువ్వు ఎం.ఎల్.ఏ వేమో, ఒక నాడు మా ఇంట్లో మోదుగు ఆకులు ఏరుకుని విస్తళ్ళు కుట్టి అమ్ముకునే వారు మీరు. మా వారు ఉన్నప్పుడు ఎంత అడిగితే అంత పత్రం అదీ లేకుండా నీకు చేబదులు ఇచ్చేవారు. ఇప్పుడు ఆస్తులు పెంచుకుని, పదవులు ఏలినా... నా గుమ్మంలో కొచ్చి నా ఇంట ఉన్న అతిథిని నీ ఇష్టానికి మాట్లాడ్డానికి నీకు అధికారం లేదు" అంది ఆవిడ.

"మీరు వెళ్ళి పడుకోండమ్మా...." నేను ఆవిణ్ణి పట్టుకున్నాను.

"త్రిపురమ్మా... మరీ అంత తీసి పారేయకు! నీ బడికోసం ఎంతగా తిరిగానో నీకూ తెలుసు... ఇలా ఎవరో వచ్చి నీ ఇంట్లో చేరి, నా పరువు మర్యాదలు లెక్క చెయ్యకపోతే, చూస్తూ కూర్చుంటా అనుకోకు" అన్నాడు గొంతు పెంచి శరభయ్య.

"ఏం చేస్తావో చేస్కో... నీ చాతకానితనం నలుగురికీ తెలుస్తుందేమో అని నీ భయం... నా కొడుకు నీ కూతుర్ని చేసుకోను అన్నాడని నీకు ఎప్పటినుండో కడుపులో కాల్తోంది. ఎంత కోపం వచ్చినా, నువ్వు నా గుమ్మంలో కొచ్చావే కానీ, ఎన్నడూ ఏదీ యాచించి నేను నీ గుమ్మంలోకి రాలేదు. గుర్తుంచుకో" అంది త్రిపురేశ్వరి.

"మధ్యలో నా కూతురి గొడవెందుకు? నీ కొడుక్కి అసలు పెళ్ళి ఎప్పుడో అయిపోయి ఉంటుంది. లేకపోతే పోయిన సారి ఓ ఆడపిల్లతో వచ్చాడు. ఇప్పుడు ఈ అమ్మాయి వచ్చింది. వీళ్ళతో అసలు అతనికేమిటి స్నేహం? వీళ్ళంతా నీ బడీ, ఆశ్రమం విషయాల్లో ఎందుకు కలగ చేసుకుంటున్నారు" అన్నాడు.

"అది అడగడానికి నువ్వెవరు? నీకేం హక్కు ఉంది? అసలు ఇలా గుమ్మంలోకొచ్చి అరిచేటంత ధైర్యం నీకెలా వచ్చింది? వీలైతే ఆ అనాథ పిల్లలకీ తలసేమియా పిల్లలకీ సాయం చెయ్యి, దానం చెయ్యి లేదా, చేతకాదని చేతులు ముడుచుకుని కూర్చో! అంతే కానీ ఇలా ఇంకొకరి ఇంటికొచ్చి నీ ముచ్చు పెత్తనం చెలాయించాలని చూడకు!" అందావిడ.

శరభయ్య లేచి నిలబడి కండువా సరి చేసుకుని "నేను చెయ్యలేని పని ఈ పిల్ల ఎలా చేస్తుందో, ఏం జరుగుతుందో నువ్వూ చూడమ్మా... నేనూ చూస్తా" అని హూంకరించి బయటికి నడిచాడు.

త్రిపురేశ్వరి "వెళ్ళు... మళ్ళీ పూలదండతో, మమ్మల్ని అభినందించడానికి రా" అందావిడ.

"కూర్చో అమ్మా" అని ఆవిణ్ణి కూర్చోపెట్టడానికి ప్రయత్నిస్తున్నా. ఆవిడ నా మాట వినకుండా "హూ! ఈ పిల్ల కేం సంబంధం? అని అడుగుతాడా వాడు. వాడి కూతుర్ని నా కొడుకు కాదన్నాడని వాడి కోపం... అందుకే మన పనులు జరగకుండా చూస్తున్నాడు. నా కొడుకుని అనేటంత వాడా వీడూ? తను తన సుఖం అనేమాట లేకుండా పగలూ రాత్రీ సాటి వాళ్ళకోసం పాటు పడే మా సంజయ్‌తో వీడికి పోటీనా?" ఆవిడ పార్వతిని కూడా వదిలించుకుని రెండు అడుగులు వేశారు.

"అమ్మా..." అని పార్వతి పట్టుకోబోయింది.

"ష్" అని నేను పార్వతిని ఆపేశాను. ఆవిడ నెమ్మదిగా పడక కుర్చీ వరకూ వెళ్ళి అందులో కూర్చోడానికి ప్రయత్నించి, ఇంకా కోపంగానే "నా ఇష్టం ఈ అమ్మాయిని నా ఇంటి కోడల్ని చేసుకుంటా, అడగడానికి వాడెవరూ అంట?" అని చెయ్యి నా ఆసరా కోసం జాపి నా భుజం మీద వేసి, నెమ్మదిగా ఒంగి కుర్చీలో కూర్చున్నారు.

నా కళ్ళల్లో కన్నీళ్ళు వచ్చాయి. ఆనందంగా ఆవిడ పక్కన మోకాళ్ళ మీద కూర్చున్నాను.

"అమ్మా మీరేం చేశారో చూశారా?" అడిగాను.

"ఆ!.. ఆవేశంలో... నిన్ను అడగకుండా, అనాలోచితంగా నిన్ను కోడల్ని చేసుకుంటా అన్నాను. అన్నారు నా గెడ్డం పుచ్చుకుని.

"అదికాదు... మీ అంతట మీరు రెండు అడుగులు వేశారు కుర్చీదాకా. మీ కాలు మీ అంతట మీరే కదిపారు" అన్నాను.

ఆవిడ నమ్మలేనట్లు, ఆశ్చర్యంగా నా వైపు తన కాలి వైపు చూసుకుని, "నిజమేనా?" అన్నారు.

"నిజం అమ్మా" కాళీ ఆనందంగా పక్కన చేరి ఆవిడ మీద చెయ్యివేసి అంది.

"పార్వతీ... నువ్వు చూశావా?" ఆవిడ అడిగింది.

"చూశానమ్మా మీరు కోపంగా నడుస్తుంటే, పడి పోతారేమోనని నేను ఆపబోతే అమ్మాయి నన్ను ఆపారు" అంది పార్వతి. ఆవిడ ఆప్యాయంగా నా బుగ్గలు నిమిరి "నువ్వు మా అమ్మవే... అమ్మలగన్న అమ్మవి... రాజరాజేశ్వరివి" అన్నారు.

"మీరు ఆవేశ పడకూడదు! ఇలాంటి శరభయ్యలు మనని ఏమీ చెయ్యలేరు... పార్వతీ హార్లిక్స్ తెచ్చిపెట్టు" అన్నాను.

"ఏవిటమ్మా బయటదాకా వచ్చారూ?" అంటూ పోస్ట్ మాస్టర్ సూర్యనారాయణ, పక్కనే పెట్టి పట్టుకుని ఫిజియోథెరపిస్టూ వచ్చారు.

"రండి... రండి... ఇంకో నాలుగు రోజుల్లో అమ్మ నడిచి మీ ఆస్పత్రికొస్తారు" అన్నాను.

సూర్యనారాయణ గారు శరభయ్య రంకెలు

## మళ్లీ అదరగొట్టింది...



కెరీర్ మొదలెట్టిన ఐదు సంవత్సరాల తరువాత గానీ రాధికా ఆప్టే తన విశ్వరూపం చూపించలేదు. గత సంవత్సరం నుంచీ మరీ రెచ్చిపోతోంది అంటున్నారు బాలీవుడ్ జనాలు. లిప్‌లాక్‌లు, న్యూడ్ ఫోటోషూట్‌లు, లిప్‌లాక్‌లు, హాట్ షార్ట్ ఫిలిమ్స్‌లో నటిస్తూ బాలీవుడ్ సెక్స్‌బాంబ్‌లకే వణుకు పుట్టిస్తోంది. ఇప్పుడు తాజాగా ఓ లిప్‌లాక్ సీన్‌లో నటించింది. లిప్‌లాక్‌లు మామూలేగా...కొత్తగా చెప్పుకొనేదేమిటి? అనుకుంటే పొరపడినట్టే. ఈ సీన్‌లో కేవలం కొద్ది సెకన్లు మాత్రమే నటించాల్సి ఉండగా, రాధిక మాత్రం కట్ చెప్పిన తరువాత కూడా ఆ సీన్‌లోంచి బయటకు రాలేకపోయిందట! దీంతో దర్శకుడితో సహా యూనిట్ సభ్యులందరూ అవాక్కయ్యారట!

వేస్తూ వెళ్ళడం గురించి వివరాలు అడిగారు. త్రిపురేశ్వరి గారు ఫిజియో థెరపీ చేయించుకునేసరికి శరభయ్య ఇంటికొచ్చి సవాల్ విసిరి వెళ్ళాడని, మొత్తం పూసగుచ్చినట్లు చెప్పారు.

ఆరోజు ఆవిడ ఆవేశంగా, ఎంతో కొత్తగా కనిపించారు. ఆ ఫయర్, పట్టుదలే అనుకుంట సంజయ్‌కీ వచ్చింది అనిపించింది.


●●●

పిల్లలంతా నేను నేర్పిస్తున్న 'యక్ష ప్రశ్నలు, నాటికలో ఉత్సాహంగా నటిస్తూ రిహార్సల్స్ చేస్తున్నారు.

చేతిలో 'లాప్‌టాప్' పట్టుకుని ఆకాశంలో రెక్కల గుర్రం మీద ఎగురుతున్నట్లుగా కాశీ పెద్ద కాన్వాస్ మీద తన బొమ్మ గీసి దానికి రంగులు దిద్దుతున్నాడు.

ఇంగ్లీషు గ్రామర్ క్లాసెస్ హైస్కూల్ వాళ్ళకి నేనే తీసుకుంటున్నాను. ఆ పూట లెటర్ రైటింగ్ కాంపిటీషన్ పెడ్తే ఇంగ్లీషులో, దాదాపుగా పిల్లలంతా బాగా రాశారు. నాకు చాలా ఆనందంగా అనిపించింది.

మధ్యాహ్నం నేను భోజనానికి ఇంటికి వెళ్ళలేదు. లెటర్ రైటింగ్ పుస్తకాలు దిద్దుతూ ఉండి పోయాను.



రాములు క్యారేజిలో భోజనం పట్టుకొచ్చాడు. "అమ్మా... చేతులు కడుక్కోండి" అన్నాడు.

"కాసేపాగు" అన్నాను.

"అమ్మ కోప్పడ్తోంది... ఇప్పటికే ఆలస్యం అయిందని త్వరగా రండమ్మా" అన్న ఆ మందలింపులో ఎంతో ఆప్యాయత.

లేచి చెయ్యి కడుక్కుని క్యారేజీ విప్పాను. ఆవపెట్టిన అరటి ఊచకూర, దోసకాయ పప్పు... గబగబా కలిపి ఒక ముద్ద నోట్లో పెట్టుకున్నానో లేదో "పోస్ట్" అంటూ సూర్యనారాయణ గారు వచ్చారు.

"రండి బాబాయ్‌గారూ... భోం చేద్దాం" అన్నాను.

"నువ్వు తినమ్మా... శుభవార్త తెచ్చాను" అని కవర్ చూపించారు.

"ఏవిటీ?" ఆత్రుతగా ఎడమచేత్తో అందుకున్నాను.

డి.ఈ.ఓ గారు ఇన్‌స్పెక్షన్‌కొచ్చి గ్రాంట్స్ గురించి పై అధికారులకి రికమెండ్ చేస్తామని, డేట్ పదహారు అని పంపించారు.

"గాడ్!... వెరీగుడ్..." అని గబగబా ప్లేట్‌లో పెట్టుకున్నది తినేసి లేచి చేతులు కడుకున్నాను. ఈ విషయం చెప్పడానికి టీచర్స్ స్టాఫ్ రూంలోకి పరిగెత్తాను.

రాధారాణి ఎగిరి గంతేసింది. భానుమతిగారు "అంతా మీ చలవేతల్లీ... ఈ స్కూల్ ఇక్కడ ఉందనే విషయమే ఎవరికీ పట్టలేదు అసలు.." అంది.

మళ్ళీ అందరం పిల్లలకి నిశ్శబ్దంగా ఉండమని నోటీస్ పంపి మీటింగ్ పెట్టుకున్నాం. పిల్లలకి తర్ఫీదు వేగవంతం అయింది.

బడి వదిలేశాక కూడా అవే మాట్లాడుకుంటూ ఉన్నాం. సూర్యనారాయణగారూ, ఇంకో ఇద్దరు పెద్దలూ తేగలు కాల్పించుకుని మా కోసం బడికొచ్చారు. త్రిపురేశ్వరి గారు ఇది విని భయంగా "మరి పిల్లలు శ్రద్ధగా తయ్యారయి వస్తున్నారా? ఆయన అడిగిన వాటికి సమాధానాలు చెప్పగలరా?" అని అడిగారు.

"అన్నీ నేను చూసుకుంటానమ్మా... మీరేం భయపడకండి" అన్నాను.

ఆరోజు రాత్రి ఆఫీస్ నుండి బాస్ అసలు మళ్ళీ ఉద్యోగానికొస్తావా? లేదా? మెడికల్‌లీవ్‌గా కన్సిడర్ చెయ్యమంటావా? అని అడిగాడు. ఒకనెల నా పర్సనల్ పనులు మూలంగా రాలేనని జవాబిచ్చాను.

రాత్రి సంజూకి కాల్ చేశాను. "మందారా.. శాలూ రాత్రి బాల్కనీ కిటీకీలోంచి దూకెయ్యబోయింది.. అది పిచ్చి వల్ల కాదు. పూర్తిగా తెలివి రావడం వల్ల... ఈ శరీరాన్ని నేను భరించలేను. ప్రేమించలేను.. చచ్చిపోతాను అంటోంది. మళ్ళీ హాస్పిటల్‌కి పంపించాను. నేను ఏవీ చెయ్యలేని అసహాయ పరిస్థితిలో ఉన్నాను. అమ్మకి నువ్వు దగ్గరగా ఉన్నావనే ఊహే ఎంతో ధైర్యం ఇస్తోంది నాకు.... మందారా.. నీకు నేను ఏం చేసినా రుణం తీరదు" అన్నాడు.

"సంజూ... నాకేం చెయ్యనవసరం లేదు... అమ్మ కోసం నువ్వు రావాలి" అన్నాను.

"తప్పకుండా వస్తాను. వీలైతే శాలినీని తీసుకుని వచ్చి ఆ ప్రాపర్టీ డీలింగ్స్ చెయ్యాలి. ఆ ప్రయత్నంలోనే ఉన్నాను. డబ్బులు తీసుకు వచ్చి ఆ శరభయ్య జప్తులో ఉన్న బిల్డింగ్ విడిపించాలి... ఇప్పుడే నా బిజినెస్ మళ్ళీ పెరుగుతోంది" అన్నాడు.

అసలే ప్రాబ్లెమ్స్‌లో ఉన్న సంజూకి శరభయ్య గొడవ చెప్పడం కరెక్ట్ కాదు అనిపించింది. చెప్పలేదు.

"సంజూ సోమవారం ఇన్‌స్పెక్షన్... మీ ఫ్రెండ్ నీరజ ఫాదర్ చాలా హెల్ప్ చేస్తున్నారు" అన్నాను.

"ఎంత మంచిమాట చెప్పావు మందూ" అన్నాడు. కాసేపు నిశ్శబ్దం తరువాత "అనురాగ్ విషయం... ఏం చేశావు? నా వల్ల మళ్ళీ నీ లైఫ్... గాడి తప్పింది కదూ?" అన్నాడు.

"ఇప్పుడా విషయం అనవసరం" అని కట్ చేశాను. నేను అతనితో అనురాగ్ విషయం చెప్పకపోతే బావుండేదనిపించింది.

"త్వరలో వస్తానని అమ్మతో చెప్పు.... పగలు ఆవిడతో నేను మాట్లాడ్తా అన్నానని చెప్పు. టేక్ కేర్" అని ఫోన్ పెట్టేశాడు.

ఆ రాత్రి మళ్ళీ జాగరణే అయింది. శాలినీ పరిస్థితీ సంజూ జీవితం ఈ విధంగా అస్థిరంగా ఎందుకు అయ్యాయి అని.

తెల్లవారు జామున నిద్ర పట్టింది.

●●●

సోమవారంనాడు అందరం పెందరాళే స్కూల్‌కి వెళ్ళాం. పిల్లల చేత ప్రార్థనాగీతం, ప్లెడ్జ్ చెప్పించాం. క్లాస్‌రూమ్స్ అందంగా అలంకరించి ఉన్నాయి. నల్లబొగ్గు, ఉమ్మెత్త ఆకులూ కలిపి నూరి బోర్డులకి పట్టించి ధగధగ మెరిసేట్లు చేశారు. పిల్లలు 'వెల్‌కమ్' అని బోర్డు మీద రాశారు.

ఇన్‌స్పెక్టర్ కోసం అందరం ఆత్రుతగా ఎదురు చూస్తున్నాం. మధ్యాహ్నం అయిపోయింది. అప్పుడొచ్చింది ఫోన్. నేనే తీశాను.

"ఇనస్పెక్టర్ గారికి వేరే పనులు వచ్చాయి. అందువలన ఇన్‌స్పెక్షన్‌కి రాలేకపోతున్నారని" నేను పొందిన ఆశాభంగం అంతా ఇంతా కాదు! టీచర్లు నావైపే ఆశగా చూస్తున్నారు... పిల్లలు ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు. "రావడం లేదుట" అని నీరసంగా కుర్చీలో కూలబడ్డాను. "ఏం... ఎందుకు? ఎప్పుడొస్తారుట?" అందరూ ఒకేసారి ప్రశ్నలు వేస్తున్నారు.

అమ్మకేం చెప్పాలి? ఇదే నా మెదడుని తొలిచేస్తున్న ప్రశ్న.

మళ్ళీ ఫోన్ మోగింది. తీసి "హలో" అన్నాను. "పిల్లకాకికేం తెలుసు ఉండేలు దెబ్బ? ఈ శరభయ్యకి తెలీకుండా, అంగీకారం లేకుండా ఈ ఊళ్ళోకి ఎవరూ అడుగు పెట్టలేరు.. మీ ప్రయత్నాలు వ్యర్థం" అని శరభయ్య గొంతు వినిపించింది.

"మీ పెద్దరికం అధికారం ఊరికి ఉపకారం చెయ్యడానికి ఉపయోగించండి... లేదంటే రేపు వచ్చే ఎలక్షన్ల నాటికి మీరు నామినేషన్ వెయ్యడానికి కూడా జనం ఒప్పుకోరు" అన్నాను.

"నువ్వు త్వరగా వెళ్ళిపోతే మంచిది. ఈ ఊరి సంగతి నీకు అనవసరం" అన్నాడు.

నేను ఫోన్ పెట్టేశాను.

ఇదేమిటీ మాటిమాటికీ నన్ను ఊరు వదిలి పెట్టి పొమ్మని వార్నింగ్‌లిస్తాడూ! రెండు చేతుల్తో తల పట్టుకుని శరభయ్య నిర్వాకం గురించి టీచర్లకి చెప్పాను.

అందరూ బాధగా తలోమాట మాట్లాడారు.

**(ఇంకా వుంది)**


*email:balaramanee@gmail.com*



# ఎందుకీ సందె గాలి?

-బలభద్రపాత్రుని రమణి

17



**చీకటి పడుతుంటే లేచి ఇంటిదారి పట్టాను.**

**త్రిపురేశ్వరి గారు వాకిట్లోనే వాలు కుర్చీ వేసుకుని కూర్చుని ఎదురు చూస్తూ కనిపించారు.**

**"ఇవాళ రాలేదమ్మా... మళ్ళీ వాళ్ళకి కుదిరినప్పుడొస్తారట" అని నా మొహం చూపించకుండా లోపలికి నడిచాను.**

స్నానం చేసినా ఇంకా ఒళ్ళూ, మనసూ వేడిగా సెగలు కక్కుతున్నట్లు అనిపించింది. ఈ శరభయ్యలాంటి పొలిటీషియన్ల వల్ల ఎంతమంది నష్టపోతున్నారో కదా... వాళ్ళని ఎందుకు ఎన్నుకుంటారు? వీళ్ళు ప్రజాప్రతినిధులా? శవాలని పీక్కు తినే రాబందులా? అనుకున్నాను.

రాత్రి భోజనం చెయ్యాలనిపించలేదు! సంజూ నన్ను విడిచి పోయినప్పుడు కూడా ఇంత ఓటమి ఫీల్ అవలేదు!

నీరజకి ఫోన్ చేశాను.

"ఏమైందో నేను ప్రొద్దుట కనుక్కుంటానే... వీలైతే ఓసారి హైదరాబాదెళ్ళి మినిస్టర్ గార్ని కలు... డాడీ హెల్ప్ చేస్తారు.." అంది.

అవును అదే సరైన పని అనుకున్నాను. ఏదో చిన్న హోప్ మళ్ళీ!

"ఏ తోడూ లేని నాడూ... నీ నీడే నీకు తోడూ... జగమంతా దగా చేసినా చిగురంత ఆశని చూడూ... చిగురంత ఆశ... కొండంత వెలుగూ..."..

•••

కలగా పులగంగా మాటలు వినిపిస్తున్నాయి. రెప్ప తెరుద్దామంటే కళ్ళు మంటలుగా, రెప్పలు పోట్లుగా ఉన్నాయి.

"సూర్యనారాయణా... వెళ్ళి డాక్టరుగార్ని తీసుకురా".

"అమ్మా ఇది దిష్టే... నూనెగుడ్డ తడిపి తెస్తాను. దిష్టి తీద్దాం".

"ఒకటే సంధి ప్రేలాపనలు కూడానూ రాత్రంతా" పార్వతీ, అమ్మా, కాళీ అంతా మాట్లాడుతూ ఉండడం వినిపిస్తోంది.

"ఒళ్ళు అగ్గిలా కాల్తోంది. ఇది పైత్య జ్వరమే... డాక్టర్ గారికి కబురంపాను. రాములు తీసుకొస్తున్నాడు" అని సూర్యనారాయణ గారు అంటున్నారు.

నీరసంగా కళ్ళిప్పి చూశా. అంతా చుట్టూ ఉన్నారు.

మళ్ళీ రెప్పలు మూసేశా... కాసేపటికి జబ్బమీద చల్లగా స్పర్శ... తరువాత సూది గుచ్చిన నెప్పి!

ఎవరు వీళ్ళంతా... నేను ఇలా నిస్సహాయంగా వీళ్ళమధ్య ఎందుకు పడుకుని ఉన్నానూ? వీళ్ళకి ఎందుకు నా గురించి ఇంత ఆదుర్దా? ఏమౌతానని? శరభయ్య అన్నట్లు ఈ ఊరికీ నాకూ ఏం సంబంధం? వీళ్ళంతా సంజయ్ తాలూకు మనుషులు! అది నా బాదరాయణా సంబంధం? పుట్టి బుద్ధి ఎరిగాక స్వంత బాబాయిలూ, మేనత్తల ఇళ్ళల్లో కూడా లేని నేను... ఇదే నా స్థలం... వీళ్ళే నా వాళ్ళు... అన్నట్లు ఈ ఊళ్ళో ఎలా ఉన్నాను? నీళ్ళ రుణం... నిద్ర రుణం లేక పోతే ఒక్కరోజైనా అక్కడ ఉండము అని తాతయ్య అంటూ ఉంటారు! అలా ఆలోచిస్తూ మగతలోకి జారిపోయాను.

## జరిగిన కథ

పెళ్ళికాని అందమైన సాఫ్ట్‌వేర్ ఇంజనీరు మందారమాల. యూఎస్‌లో స్నేహితురాలు శాలినీ ఇంటికి వెళ్ళినప్పుడు అక్కడ సంజయ్ మందారమాల హృదయాన్ని ఆకట్టుకుంటాడు. అతడికి సర్వస్వాన్నీ అర్పిస్తుంది. పెళ్ళిచేసుకోమని అడిగితే, తనకు కొన్ని లక్ష్యాలున్నాయంటూ అప్పుడే పెళ్ళి వద్దంటాడు. ఆమె అహం దెబ్బతింటుంది. ఈలోగా ఆమెకు అనురాగ్ పరిచయమవుతాడు. కానీ సంజూని మరువలేకపోతుంది మందార. సంజూ తల్లి హార్ట్ ఎటాక్‌కు గురైందని తెలిసి అఖిలేశ్వరపురం వెళ్ళి ఆమెకు సేవలు చేస్తూ, గ్రామంలో ఆమె స్థాపించిన స్కూలు అభివృద్ధికి కృషిచేస్తూ వారాల తరబడి అక్కడే ఉండిపోతుంది. ఆ స్కూలు అభివృద్ధి చెందకుండా స్థానిక ఎమ్మెల్యే శరభయ్య ఆమెకు ఆటంకాలు సృష్టిస్తూ ఉంటాడు.

ఆ తర్వాత....

మళ్ళీ కళ్ళు తెరిస్తే "చెయ్యి కదపకు... సెలైన్ ఉంది" అన్నారు.

కళ్ళు తెరిచి చుట్టూ చూశాను.

"ఈవేళ్టికి రెండు రోజులైంది... జ్వరం జారలేదు.. ఆహారం తీసుకోవడం లేదు. అందుకే కార్లో రాజమండ్రి తీసుకొచ్చేశాం.." సూర్యనారాయణగారు చెప్పారు. పక్కన ఝాన్సీ, రాధారాణీ అందరూ ఉన్నారు.

ఓసారి కళ్ళు విప్పి అందర్నీ పరికించి చూశాను. "అమ్మ ఎలా ఉందీ?" అడిగాను.

"అమ్మ చాలా కంగారు పడుతోంది. నాకోసం వచ్చి ఈ పిల్ల ఇలా మంచాన పడిందేవిటి అని తెగ ఇద్దైపోతోంది" అన్నారు ఆయన.



డాక్టర్ గదిలోకి వచ్చి థర్మామీటర్ నా నోటిలో పెట్టారు. తీసిచూసి "పర్వాలేదు.. బ్లడ్‌టెస్టు రిపోర్ట్ రావాలి ఇంకా.. నార్మల్‌కొస్తే రేపు ఇంటికెళ్ళచ్చు" అన్నారు.

సెల్‌ఫోన్ చూశాను. నీరజవి రెండూ, అన్నయ్యదీ, అనురాగ్‌దీ మిస్డ్ కాల్స్ ఉన్నాయి.

నీరజ చెప్పినట్లు హైదరాబాద్ వెళ్ళి ఎడ్యుకేషన్ మినిస్టర్ గారిని కలుసుకోవాలనుకున్నాను. తానొకటి తలిస్తే దైవమొకటి తలచాడన్నట్లు కళ్ళు మూసుకుంటే అమాయకమైన పిల్లల మొహాలూ... త్రిపురేశ్వరిగారి కళ్ళూ... సంజూ గొంతులో ఎక్సైట్‌మెంట్... టీచర్ల కళ్ళల్లో ఆశాభంగం... అన్నీ గుర్తొస్తున్నాయి. పొలిటిక్స్ గురించీ పొలిటీషియన్స్ గురించీ ఏవీ తెలీకుండానే సాదాగా నా జీవితం అయిపోతుంది అనుకున్నాను. కానీ విధి అలా జరగనివ్వలేదు. శరభయ్య మొహంలో దర్పం... గొంతులో హేళనా... మనసులో విషం... ఎంత మరిచిపోదామన్నా మరిచిపోలేక పోతున్నాను!

విధి ఎన్నో విలనీ పనులు చేసింది నా పట్ల... ఓర్చుకున్నాను.. మనుషులు చేస్తుంటే ఓర్చుకోలేక పోతున్నాను!

నుదురంతా చెమట్లు పట్టాయి... మళ్ళీ మత్తులోకి జారిపోయినట్లున్నాను.

●●●

అర్థరాత్రో, తెల్లవారుజామో కూడా తెలీడం లేదు. ఎవరో నా నుదుటి మీద చెయ్యి వేసి చూస్తున్నారు. తడి బట్టతో నుదురంతా తుడుస్తున్నారు. ఆ స్పర్శ బాగా తెలిసినట్లు ఉంది. కళ్ళు విప్పడానికి ప్రయత్నించాను. రెప్పల్లో సూదులు గుచ్చుతున్న ఫీలింగ్... వెలుగు భరించలేక మళ్ళీ మూసేశాను. ఒక తియ్యని స్పర్శ నా నుదుటి మీద... ఆ పెదవుల స్పర్శ నాకు పరిచితం.. గబుక్కున కళ్ళు తెరిచా.. నా పక్కన కూర్చుని నా నుదిటి మీద చుంబిస్తున్న సంజయ్... నా పక్కనే కూర్చుని ఉన్నాడు. నా కళ్ళలోకి చాలా ఆత్రుతగా, ప్రేమగా చూస్తున్నాడు.

"సంజూ..." నమ్మలేనట్లు అన్నాను.

"మందారా... మై ఏంజిల్..." నా చెయ్యి తన చెంపకు ఆన్చుకున్నాడు. నేను కనురెప్ప ఆర్పడం మరిచిపోయి చూస్తుండిపోయాను. ఎక్కడ రెప్ప వేస్తే ఈ స్వప్నం కరిగి పోతుందో అన్నట్లు.

"ఎలా ఉందిరా?" మెత్తని స్వరంతో అడిగాడు.

"స్వర్గంలో ఉన్నట్లు... ఎప్పుడు చచ్చిపోయాను సంజూ?" అడిగాను.

"మళ్ళీ నాకోసం పుట్టేశావుగా..." అతని ముద్దులు వెన్నెల అంత చల్లగా, పువ్వులంత మెత్తగా ఉన్నాయి.

"ఇది నిజమా?" ఇంకా అపనమ్మకంగానే అడిగాను.

"నిజం" నా బుగ్గ పట్టుకుని గిచ్చాడు.

"అబ్బా!" అన్నాను.

"చూశావా... నిజం!... ఇంక పడుకో".

"అబ్బా... పడుకునే ఉన్నాను... ఎంతకాలం అయిందో కూడా ఇక్కడికొచ్చి?"

"మూడు రోజులయింది... నేను ఉదయం వచ్చినప్పటి నుండి నువ్వు కళ్ళు తెరుస్తావని ఎదురు చూశాను. ఎదురుగా ఉండి మాట్లాడలేక... ఎంత అవస్థపడ్డానో... ఎన్నెన్ని మాటలు మాట్లాడెయ్యాలని తపనగా అనిపించిందో?" అన్నాడు.

నేను అతని చెయ్యి నా గుండెల మీద ఉంచుకుని గట్టిగా పట్టుకున్నాను. ఇలా దగ్గరగా కూర్చుని మధురమైన మాటలు చెప్తున్న వాడల్లా మాయమైపోతాడేమోనని... ఈ నిమిషం ఇలా జ్వరం తెప్పించిన ఆ దేవుడికి ఎంతో రుణ పడిపోయాను! నేనూ... సంజూ తప్ప మిగతా ప్రపంచం అంతా మిథ్య... అబద్ధం అనిపించింది!

"నా కోసం ఎదురు చూశావా?... నేను నీ కోసం ఎంతగా ఎదురు చూశానో.... ఎంత పిచ్చెక్కిపోయానో తెలుసా?" దుఃఖం కరిగి కళ్ళనుండి కారిపోతోంది. కొంత మనీభవించి గుండెల్ని పట్టేసింది.

అతను నా ముంగురులతో ఆడ్తూ "ఐ టూ మిస్ యూ డియర్" అన్నాడు.

"తెల్లారితే వెళ్ళిపోతావని భయంగా ఉంది" అన్నాను.

"ఈ క్షణం నిలిచిపోనీ" అన్నాను.

అతను ముందుకి వంగి నా ముక్కు చివర ముద్దు పెట్టుకున్నాడు.

"గెట్ వెల్ సూన్... రేపు ఇంటికెళ్ళిపోవాలి" అన్నాడు.

"అవును... వెళ్ళిపోదాం" అన్నాను.

"అమ్మ నీ గురించి తప్ప ఇంకో మాట మాట్లాడటం లేదు మందూ... అమ్మ నా మీద ఇన్నేళ్ళుగా పెంచుకున్న ప్రేమ నువ్వు రెండు వారాల్లో కాజేశావు" అన్నాడు నవ్వుతూ.

"అమ్మ... అమృతం... ఆవిడంతే... ప్రేమించడం తప్ప ఇంకేం రాదు" అన్నాను.

అతను నా పక్క నుండి కబుర్లు చెప్తుంటే అలాగే కళ్ళు మూసుకుని సుషుప్తిలోకి జారిపోయాను. శాలినీ గురించి అడగలేదు. గుర్తు రాక కాదు.. ఆ సమయంలో అతని మొహంలో కనిపిస్తున్న ప్రశాంతత చెదరగొట్టడం ఇష్టం లేక అడగలేదు! నా జీవితంలో అతి మధురమైన క్షణాలు... మునార్‌లో గదిలో పరుపు మీద కాదు..

ఇలా సంజూ చేతిని పట్టుకుని, ఒక చేతికి సెలైన్ పెట్టించుకుని నిస్త్రాణగా పడుకోవడంలోనే... ఇవే... ఇవే... నా వండర్‌ఫుల్ మూమెంట్స్ అనిపించాయి!

●●●

మర్నాడు మధ్యాహ్నానికి డాక్టర్ గారొచ్చి చూసి,

**ఎమ్మెల్యే శరభయ్య చేసిన హేళన మందార గుండెను రగిలించింది. ఇంతలోనే ఆమె జ్వరపడింది. రాజమండ్రి ఆసుపత్రిలో చేర్పించారు. యూఎస్ నుండి సంజయ్ వచ్చి ఆమె చెంత కూర్చున్నాడు. నమ్మలేకపోయింది మందార. స్వస్థత చేకూరాక ఆమెకు ఆశ్చర్యం కలిగించే సంఘటనలు జరిగాయి. ఏమిటా సంఘటనలు? సంజూ ఆకస్మికంగా అమెరికా నుండి ఎందుకు ఊడిపడ్డాడు?**

మళ్ళీ బ్లడ్ రిపోర్ట్స్ చూసి "ఫరవాలేదు. తీసుకెళ్ళండి" అన్నారు. కాశీ తెచ్చిన చారన్నం స్పూన్‌తో తినిపించాడు సంజయ్. అతని కళ్ళల్లోకి చూస్తూ తినేశాను. రుచిగా అనిపించింది.

కారు తీసుకొచ్చాడు. తనే డ్రైవ్ చేస్తూ తనే పక్కన కూర్చున్నాడు. దారంతా అతని మీదకి వాలి వెనక సీట్లో కాశీ, రాములు ఉన్నారని కూడా పట్టించుకోకుండా కూర్చుంటే హాయిగా ఉంది. పసుపుపచ్చ ఆవ చేలు గాలికి ఊగుతూ మమ్మల్ని చూసి జావళీలు పాడ్తున్నట్లు లయబద్ధంగా ఊగుతున్నాయి!

తుమ్మచెట్ల మీద గిజిగాడి గూళ్ళూ, రెక్కలు చాచి నీళ్ళ మీదుగా ఎగుర్తున్న కొంగలూ, నిటారుగా నిలబడి, కుండలు గొంతుకి కట్టుకున్న తాడిచెట్లూ, జ్ఞాపకాల్లా రెప్పపాటు కాలంలో వెళ్ళిపోతున్న టెలీఫోన్ స్తంభాలూ.... అన్నీ బావున్నాయి. సంజూ పక్కన ఉండడం వల్ల!

సంజూ మధ్యలో ఆపి కొబ్బరి బోండాలు తాగించాడు. సన్నగా ఈల వేస్తూ తనకిష్టమైన హిందీ పాటలు పాడాడు.

కాశీ కబుర్లూ, కాశీని ఆట పట్టించిన విషయాలూ నాకు చెప్పుకొచ్చాడు.

"విమానం తలుపు దగ్గర నిలబడకండి బాబూ పడిపోతారంది ఇది" అంటూ కాశీని ఆట పట్టించి నవ్వాడు.

"ఏదో తెలీక అన్నానులే బాబూ.... అప్పుడు చిన్నపిల్లనీ" అంది కాశీ.

"మరి ఇప్పుడు పెద్దదానివైపోయావా?" మళ్ళీ నవ్వాడు.

"నిజంగా భయం లేదా బాబూ ఆకాశంలో అంత ఎత్తున ఎగుర్తుంటే?" రాములు ఈసారి కళ్ళు పెద్దవి చేసి అడిగాడు.

"నీకు కార్లో భయం వేస్తోందా? నాకు విమానంలో వెయ్యడానికీ? ఇలాగే ఉంటుంది" రాములుకి చెప్పాడు.

నేను సంజయ్ భుజం మీద వాలి కళ్ళు మూసుకుని వాళ్ళ కబుర్లు వింటుంటే, ఎంతో హాయిగా ఉంది! ఇల్లొచ్చేదాకా టైమే తెలీలేదు.

ఇంట్లో పండగ వాతావరణం కనిపిస్తోంది. త్రిపురేశ్వరి గారు చాలా ఉత్సాహంగా కనిపించారు. నన్ను దగ్గరకి తీసుకుని కౌగలించుకున్నారు.

సంజూ కోసం ఎవరెవరో ఊళ్ళో వాళ్ళంతా వచ్చారు. అతని ఫ్రెండ్స్ కూడా వచ్చారు. కాఫీలూ, మజ్జిగలూ ఎడతెరిపి లేకుండా వీధిలోకి వెళ్తున్నాయి.

నేను స్నానం చేసి చీర ఒంటికి చుట్టుకుని, బాత్‌రూం లోంచి గదిలోకి వచ్చి అలవాటుగా తలుపు దగ్గరకి వేసి, చీరవిప్పి, ఇంకో చీర అందుకుంటూ ఉండగా సంజయ్ తలుపు తోసుకుని వచ్చేశాడు!

నేను 'కెవ్వు' మన్నాను.

అతని పెదవుల మీద కొంటె నవ్వు కనిపించింది.

"సారీ" అని తలుపు వేసి వెళ్ళిపోయాడు.

నేను సిగ్గుపడి గబుక్కున చీర అందుకున్నాను. చీర కట్టుకుని అద్దంలో చూసుకుంటూ ఉండగా నా సెల్ మోగింది. మళ్ళీ అనురాగ్ ఫోన్...

వాగ్దానాలు... మన ప్రతి చిరునవ్వు, ప్రతి మాటా మనకి సంకెళ్ళు వేస్తాయని మరిచిపోతుంటాము.

"హలో" అన్నాను.

"హలో బంగారూ... నన్ను పూర్తిగా మరిచిపోయావా?" అన్నాడు.

"ఔను" అని ఎలా చెప్పడం?

"పాతబంధాలలోంచి బయటపడి కొత్త జీవితంలోకి రావడానికి ఎంత టైం పడ్తుందీ?"

'అసలు నాకు సాధ్యమా అది?' ఆలోచిస్తూ ఉండిపోయాను.

"మీ అన్నయ్య ఈ సన్‌డే కల్లా హైదరాబాద్ వస్తావు" అన్నాడు.


'అలా ఎందుకు అన్నాడబ్బా?'

"మాట్లాడు డియర్.... నీ మౌనం ఇక్కడ ఓ మనసుని కోస్తోంది తెలుసా?"

'ఆ బాధ నేను ఎన్నోసార్లు అనుభవించినదే అనురాగ్!'

"అనురాగ్... నేను త్వరలో నీకు కాల్‌చేసి మాట్లాడ్తాను. ప్లీజ్ గివ్ మీ సమ్ టైం" అన్నాను.

"ఓకే డియర్... బావున్నావుగా?" అన్నాడు.



**గాడిదకున్న నాలుగు కాళ్ళూ దానికి స్పష్టంగా కనిపించే విధంగా దాని కళ్ళు అమరి ఉంటాయి.**

"యా"

"ఓకే... కాల్‌మీ... ఎదురు చూస్తుంటాను" అని పెట్టేశాడు.

అద్దం ముందు నిలబడి 'నేనెటు ప్రయాణం చేస్తున్నానూ? తెడ్డులేని పడవ నన్ను ఏ దరికి చేరుస్తుందీ? చేరుస్తుందా? ముంచుతుందా? అని ఆలోచిస్తూ ఉండిపోయాను.

"మందారా... రావచ్చా?" సంజూ కంఠం. తలుపు నెమ్మదిగా తడుతూ...

'వేయబోవని తలుపు....
తీయమంటూ పిలుపు...
రాధకెందుకో నవ్వు గొలుపు!
సంజూ నవ్వుతూ వచ్చాడు.

"కమ్... కమ్... కమ్... సర్‌ప్రైజ్ ఫర్ యూ..." అని తొందర పెట్టాడు.

'నువ్వున్నప్పుడు కాలాన్నీ
నువ్వు లేనప్పుడు నవ్వునీ
పారేసుకోవడమేగా జీవితం!'

"ఏవిటి అలా చూస్తున్నావు?" అడిగాడు.

"సుఖదుఃఖాలు జంటగానే ఉంటాయి... సుఖంతో నేను శయనించినప్పుడు.... దుఃఖం నా దిండు క్రింద ఉంటుంది".

"వాట్ డియర్? మూగనోము పట్టావా?" నవ్వుతూ అడిగాడు నన్ను దగ్గరకి తీసుకుని.

'నీ గానం వింటూ...
నన్ను మృత్యువుకి వదిలేసి...
నీతో కలిసి పయనించనా?...!'

"మాట్లాడవా?" నా గెడ్డం పట్టుకుని కళ్ళల్లోకి చూస్తూ అడిగాడు.

'స్వర నాళాలని చీల్చుకుని పైకి రావాలనుకునే భావోద్వేగం సైతం మాటల్ని సమాధి చేసి
చూపుల భాషకే దాసోహం అంటోంది".

"పద.... మనం స్కూల్‌కి వెళ్ళాలి" అని తొందర పెట్టాడు.

కారు ఎక్కాక ఇంకా సర్‌ప్రైజ్... అమ్మ కూడా ఎక్కారు... "ఏవిటి విశేషం అమ్మా?" కుతూహలంగా అడిగాను.

"వెళ్ళేదాకా ఆగు తెలుస్తుంది" సంజయ్ డ్రైవింగ్ చేస్తూనే చెప్పాడు.

మేం వెళ్ళేసరికే స్కూల్ అంతా హడావిడిగా ఉంది. ఎడ్యుకేషనల్ మినిస్టర్ గారి పేరుతో, ఫోటోతో, స్వాగతం చెప్తూ బ్యానర్స్ ఉన్నాయి.

నేను ఆశ్చర్యంగా సంజయ్ కేసి చూశాను.

అతను నవ్వాడు.

టీచర్లు అంతా హడావిడి పడుతూ, పరుగులు పెట్టారు. పిల్లలు మినిస్టర్ గారి కారు చూడగానే చప్పట్లు కొట్టారు.

ఆయన స్టేజీ మీదకి రాగానే కాశీ చేత పూల దండ వేయించారు. అమ్మని కూడా వేదిక మీదకి తీసుకెళ్ళారు.

సంజయ్ స్కూల్ గురించి మాట్లాడుతూ "ఈ బడి డబ్బులు లేక అభివృద్ధి చెందడం లేదనే అందరిలా నేనూ అనుకున్నాను. కానీ కాదని నా స్నేహితురాలు మిస్ మందార మాల నిరూపించింది. మా పిల్లలకి సరైన శిక్షణ ఇస్తే మిగతా కాన్వెంట్ పిల్లల కన్నా కూడా చురుకైన వాళ్ళవుతారని తను రుజువు చేసింది! ఇప్పుడు ఇది ప్రభుత్వ గుర్తింపు పొందక పోయినా 'జవహర్‌లాల్ స్కూల్'గా కొత్త జీవం పోసుకుని అభివృద్ధి వైపు సాగుతోంది" అన్నాడు.

అందరూ కరతాళ ధ్వనులు చేశారు.

శరభయ్య గారు ఆలస్యంగా వచ్చారు. ఆయనకి కూడా దండ వేశారు. మొహం గంటు పెట్టుకుని కూర్చున్నాడు.

మినిస్టర్‌గారు మాట్లాడుతూ 'త్రిపురేశ్వరి'గారి లాంటి అమ్మలు ఊరూరా ఉండాలని పొగిడారు. సంజయ్ తనకి ఎయిర్‌పోర్ట్‌లో కలిసి, తను వి.ఐ.పీ లాంజ్‌లో ఉంటే, కార్డ్ పంపి లోపలికి వచ్చి, అన్నీ ఎంత కూలంకషంగా చర్చించిందీ... అతను మిగతా

వాళ్ళల్లా 'ఈ దేశం నాకేమిచ్చింది?' అనుకోకుండా 'నేనేం ఇవ్వగలను ఈ దేశానికి?' అనుకునే యువకుడు అని మెచ్చుకున్నారు. తరువాత "ఇంత కొంచెం కాలంలో టీచర్లకీ, పిల్లలకీ, పేరెంట్స్‌కీ వాళ్ళ విధుల పట్ల అవగాహన కలిగించిన మిస్ మందార మాల ఏదీ?' అని అడిగారు.

అంతా చప్పట్లు కొడుతుండగా "ప్లీజ్ కమ్ టు డయాస్" అని నన్ను పిలిచారు.

సంజయ్ పూలదండ తీసి "పెద్దవారు మీరు ఇవ్వండి" అని శరభయ్యకి ఇచ్చాడు.

నేను కొత్తగా, వింతగా, నా శరీరం గాలిలో తేలిపోతుండగా వేదిక మీదకి వెళ్ళాను.

"చాలా సంతోషం అమ్మా" అని శరభయ్య పూలదండ చేతికి ఇచ్చాడు.

'నువ్వే వస్తావు పూలదండతో అభినందించడానికి' అని అమ్మ ఆనాడు ఆవేశంగా ఊగిపోతూ అన్న మాటలు గుర్తొచ్చి ఆవిడ వైపు చూశాను. దయగా కళ్ళతో నవ్వారు. నేనెళ్ళి ఆవిడ పాదాలకి నమస్కారం చేసి కుర్చీలో కూర్చున్నాను.

మినిస్టర్ గారి స్పీచ్ ఇన్‌స్పైరింగ్‌గా సాగింది.

"ఇప్పుడు మిస్ మందార మాట్లాడతారు" అని రాధారాణి మైక్‌లో చెప్పేసరికి, బేలగా సంజయ్ వైపు చూశాను.

'వెళ్ళు' అన్నట్టు కనుసైగ చేశాడు.

నేను మైక్ దగ్గరికి నడిచాను. అంతా కలలా ఉంది! గొంతు సవరించుకున్నాను...

"గౌరవనీయులు విద్యాశాఖ మంత్రిగారికీ, ఎం.ఎల్.ఏ గారికీ, అమ్మకీ, ఈ స్కూల్ ఉపాధ్యాయులకీ, పిల్లలకీ, పెద్దలకీ నమస్కారాలు.. మనం ఏం చెయ్యగలమో మనకి తెలీదు... మనకి జీవితంలో సంజయ్‌లాంటి వ్యక్తులు తారసపడి కొన్ని పనులు చేయిస్తుంటారు.. చేసేదాకా మనం చేస్తున్నామని మనకి తెలీదు! అలాంటి శక్తులు వాళ్ళు! ఎక్కడో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా ఉద్యోగం చేసుకుంటూ, ప్రతి నెలా టార్గెట్స్ రీచ్ అవడానికి క్రింది వాళ్ళని హింస పెడుతూ పై వాళ్ళ హింసలకి తలొంచుతూ, రేట్ రేస్‌లో ముందుకి పోతున్న నాకు... ఓ పిల్ల తెమ్మరలా అఖిలేశ్వర పురం.... ఇక్కడ మధ్యాహ్నాలు వినపడే గొల్లపిల్లవాడి మురళీస్వరం... బడిగంట... జవహర్ స్కూల్... సీతాకోక చిలకల్లాంటి పిల్లలూ... చల్లని నీడనిచ్చే అమ్మా... పిల్లల కాంపొజిషన్ పుస్తకాలూ.....

ఇదే దేశ భవిష్యత్తూ అని నాకు అనిపించేటంత ఏకాగ్రత... ఓసారి ఆలోచించుకుంటే నాకు 'ఎలోన్ ఇన్ వండర్‌లాండ్'లో లాగా ఉంది! ఇన్ని అనుభవాల మధ్య ఈ రోజు మంత్రి గారి సమక్షంలో మాట్లాడడం.. అసలు నేనేనా అనిపిస్తోంది! నేను కాదు... సంజయ్... ఇదంతా తన గొప్పతనం... కాశీ ఈ రోజు క్యాన్సర్ రాకాసిని జయించాడన్నా... ఈ పిల్లలు అనాథలుగా కాకుండా ఓ 'అమ్మ' ఒడిలో పెరుగుతున్నారన్నా... ఈ ఊరి ప్రజలు సంజూ మాటకి కట్టుబడి ఉంటున్నారన్నా... అతని నిస్వార్థం... అతని పట్టుదలే కారణం... కాబట్టి ఈ అవకాశాన్ని నాకు ఇచ్చిన సంజయ్‌కి నేను రుణపడి ఉంటాను. అలాగే నేనీ పని చెయ్యలేనన్న పెద్దలకి కూడా రుణపడి ఉంటాను.... జైహింద్".

ఈ ఆఖరి మాట అంటూ శరభయ్య గారి వంక చూశాను. చటుక్కున తలొంచుకున్నాడు!

"జయ జయ జయ ప్రియభారత
జనయిత్రీ దివ్యధాత్రి
జయ జయ జయ శతసహస్ర నరనారీ
హృదయ నేత్రి..."

ఇద్దరు అమ్మాయిలు కమ్మగా పాడుతున్నారు.

"జయ మదీయ మధుర గేయ
చుంబిత సుందర చరణా!"

మంత్రిగారు స్కూల్‌కి ప్రభుత్వ గుర్తింపు తెస్తానని వాగ్దానం చేసి, పిల్లలని మెచ్చుకుని, నన్ను ప్రత్యేకంగా మెచ్చుకుని, సంజూ భుజం మీద చెయ్యి వేసి కారు దగ్గరకి నడుస్తూ మాట్లాడుతూ వెళ్ళారు.

అందరిలో చాలా చాలా ఉత్సాహం!

అమ్మ అసలు రోగచ్ఛాయలు లేకుండా మాట్లాడుతూ ఉత్సాహంగా కనిపించింది!


సంజయ్ అందరికీ భోజనాలు ఏర్పాటు చేశాడు. సూర్యనారాయణ గారు పెత్తనాన్ని భుజం మీద కండువాగా వేసుకుని "మీకోసం పనసపొట్టు కూర, గుమ్మడికాయ దప్పళం, పప్పూ, పూర్ణం బూరే, పులిహోరా అన్నీ దగ్గరుండి చేయించా.... తినండి... తినండి" అని అందరికీ వడ్డించారు.

"ఈ హడావిడిలోనే, వేడుకగా సంజూ బాబు పెళ్ళి కూడా చేయించేయండి అమ్మా" ఝాన్సీ టీచర్ అంది.

## మనమీదేనరోయ్!

సరసి





## టెన్షన్ పడుతున్న జేజమ్మ

పడితే గిడితే హీరోలు పడాలి కానీ, జేజమ్మ అదేనండి అనుష్క టెన్షన్ పడడం ఏంటి? అంటున్నారు సినీ జనాలు. అయితే అనుష్క టెన్షన్‌కు ఓ లెక్కుంది అంటున్నారు వారు. అనుష్క నటించిన రెండు సినిమాలు ఒకేరోజు విడుదల కావడమే ఈ టెన్షన్‌కూ కారణమట! రెండూ విభిన్నమైన సినిమాలు కావడంతో అభిమానుల రియాక్షన్ ఎలా ఉంటుందో అని తెగ కంగారు పడుతోందట!



నేను కళవెళ పడ్తూ చూశాను.

అమ్మ చిరునవ్వే సమాధానంగా నవ్వింది.

శరభయ్యని భోజనం చెయ్యమంటే కడుపులో కాస్త గడబిడగా ఉందంటూ తేలుకుట్టిన దొంగలా జారుకున్నాడు! అందరూ నవ్వుకున్నారు...

ఎక్కడ చూసినా నవ్వులే... ఉత్సాహం వెల్లివిరుస్తోంది.

కాశీ కొత్త బట్టల్లో ఆనందంగా నా దగ్గరకొచ్చి నిలబడ్డాడు.

"ఏంట్రా?" అడిగాను.

"వెళ్ళిపోవద్దు. ఇక్కడే ఉండండి" ఆ మాటకి నా పరిస్థితి గుర్తొచ్చింది! నేను ఏవిటి? నేను ఎవరు? వెళ్ళిపోక ఈ ఊళ్ళో ఉండిపోడానికి కారణం ఏముంది?

సంజూ దూరంగా పిల్లలతో పరిగెత్తి ఆడుతూ కనిపిస్తున్నాడు.

ఆకాశం వైపు చూశాను. ఆ ఎర్రెర్రని కళ్ళ సూరీడు మేఘాలతో మంతనాలాడుతూ అన్నీ తానే అయి ఊరిస్తాడు.... కానీ ఏ ఒక్కరికీ సొంతం కాదు... ఇతనూ అంతే!

'ఇప్పుడు ఈ సంతోషాన్ని అనుభవించకుండా రేపటి గురించి ఎందుకు నీకు చింత?" అంటాడు.

'లవ్ ఇన్ ద మూమెంట్ ప్రతి చోటా సాధ్యమా? అనురాగ్ నా కాల్ కోసం... నే చెప్పే జవాబు కోసం ఎదురు చూస్తున్నాడు! ఏం చెప్పాలి?

"నిన్నల్లా జ్వరపడి లేచావు... పద ఇంటి కెళ్దాం... కాసేపు పడుకుందువుగాని..." అన్నారు అమ్మ.

సంజూ మమ్మల్ని ఇంటి దగ్గర దింపి, ఫ్రెండ్స్‌తో మళ్ళీ వెళ్ళిపోయాడు.

నన్ను వాకిట్లోనే ఉంచి మళ్ళీ ఉప్పు దిగదుడిచి పారేయించారు 'అమ్మ'.

•••

సూట్‌కేస్ తీసి బట్టలు సర్దుకుంటుంటే "ఈ ప్యాంట్లూ షర్టులూ అన్నీ మీవేనా? ఇవి కూడా వేసుకుంటారా?" అని కాళీ ఆశ్చర్యంగా అడిగింది.

నేను నవ్వి తలూపాను.

అమ్మ అలకగా ఉంది "వెళ్ళిపోయే వాళ్ళు ఇంతలా బంధాలు పెంచుకోవటం ఎందుకో?" అంది.

నేను సంజయ్ కోసం ఎదురు చూస్తూ నిలబడ్డాను.

"నువ్వు భోంచెయ్యి... వాడిని నమ్ముకోకు" అంది అమ్మ.

ఆవిడ ఇంట్లో మసులుతోంది చేతికర్ర సాయంతో. పార్వతి బొబ్బట్లు వత్తుతోంది. తియ్యటి వాసన ఇల్లంతా ఆవరించింది.

సంజయ్ వస్తూనే "రెడీనా? అన్నీ సర్దుకున్నావా?" అడిగాడు.

"ఆ! భోజనానికి నీ కోసం చూస్తున్నా" అన్నాను.

"నువ్వు చేసెయ్యి... నాకు టైం లేదు" అని గదిలోకి నడిచాడు. అమ్మ మంచం మీద కూర్చుని ఆవిడకి ఒక ప్యాకెట్ ఇచ్చాడు.

"మందారా" ఆవిడ పిలిచింది.

లోపలికి వెళ్ళగానే "ఇట్రా" అనిపిలిచి "చెయ్యి జాపు" అన్నారావిడ.

నేను చెయ్యి జాపగానే, పాతకాలం కడియాల్లాంటి గాజులు తీసి నా చేతులకి తొడిగారు.

"ఏవిటమ్మా ఇవీ?" అడిగాను.

"నా గాజులు... నీకు ఇవ్వాలనిపించింది" అన్నారు.

"నేను చేసిన దానికి ముట్టచెప్పేస్తున్నారా?" అడిగాను.

"కాదు... ఈ పని చెయ్యకుండా పోతే... ఆత్మ తట్టుకోలేదు" ఆవిడ నోటికి నా అరచెయ్యి అడ్డు పెట్టాను.

"మళ్ళీ వస్తావుగా?" చిన్నపిల్లలా అడిగారు.

"వస్తాను".

"పద... భోంచెయ్యి" అన్నారు.

తోటలోంచి కోసుకొచ్చిన లేలేత బెండకాయల వేపుడూ, మచ్చావు పాలు తోడుపెట్టిన పెరుగూ, పార్వతి చేసే తియ్యటి ముక్కల పులుసూ... అన్నీ ఈ వేళతో ఆఖరు అనుకున్నాను.

సంజయ్ కారు తీస్తుండగా కాశీ పరిగెత్తు కొచ్చాడు. చేతిలో పెయింటింగ్ ఉంది. "అక్కా నీ కోసం" అన్నాడు.

నవ్వుతూ తీసి చూశాను. అది నేనే... పోలికలు బాగా కనిపిస్తున్నాయి. చీర కట్టుకుని, తల నిండా పూలు పెట్టుకుని, కూర్చుని వీధిలో ముగ్గేస్తున్నట్లు వేశాడు.

"బావుంది" అన్నాను.

సూర్యనారాయణ గారూ, కుటుంబంతో వచ్చారు. కాశీకి కెమేరా ఇచ్చాను. "ఇది నా గిఫ్ట్" చెప్పాను. నా సెల్‌ఫోన్ నిండా వీళ్ళ మొహాలూ, మమతలూ, తియ్యని జ్ఞాపకాలూ నిండిపోయాయి.

స్కూల్ బిల్డింగ్ దగ్గర ఆగి టీచర్స్ అందరికీ వీడ్కోలు ఇచ్చాను. అందరూ భారమైన మనసులతో చెయ్యి ఊపారు. ఒకళ్ళిద్దరు కౌగలించుకుని కంట తడి పెట్టారు కూడా.

కారు స్టార్టు అయ్యాక ఎగదన్నుకొచ్చింది నా దుఃఖం. "మందారా... ఎందుకు ఏడుస్తున్నావ్?" అడిగాడు సంజయ్.

"సంజూ... వీళ్ళందరినీ వదిలి వెళ్ళాలనిపించడం లేదు" అన్నాను.

"వెళ్ళాలి... ఈ పల్లెటూళ్ళో పిల్లలకి పాఠాలు చెప్పుకుంటూ ఉండిపోతావా మరీ?" అడిగాడు.

"ఏమో... ఆనందం ఉన్న పనేగా చెయ్యాలీ?" అన్నాను.

అతను మాట్లాడలేదు. ఓ చెయ్యి జాపి నన్ను దగ్గరకి తీసుకున్నాడు.

"సంజూ.... మళ్ళీ నన్ను మరిచిపోతావు కదూ! వదిలేసి హాయిగా ఉంటావు కదూ?" ఉక్రోషంగా అడిగాను.

"శాలినీ హైదరాబాదులో ఉంది తెలుసా?" అన్నాడు.

నా శరీరం నిటారుగా అయింది.

మరిచి పోవాలనుకుంటున్న వాస్తవం ఎదురైనట్లు అయింది.

"నువ్వు తనని కలవాలి... నీకోసం కలవరిస్తోంది" అన్నాడు.

నా కళ్ళల్లోంచి అప్రయత్నంగా కన్నీరు జారిపడింది.

"అమ్మో... నాకంత ధైర్యం ఉందా?" అన్నాను.

"తప్పదు... అల్కా తనని తీస్కుని హైదరాబాద్ వచ్చింది. జూబ్లీహిల్స్‌లో ఉన్న వాళ్ళ నాన్నగారి ఇంట్లో ఉన్నారు. వెళ్ళి చూడు.. నేను ఇక్కడ అన్నీ చూసుకుని నెక్స్ట్ వీక్ వస్తాను" అన్నాడు.

**(ఇంకావుంది)**

email:balaramanee@gmail.com

# ఎందుకీ సందె గాలి?



**-బలభద్రపాత్రుని రమణి**

18

**నా భుజం మీద వేసిన తన చేతిని చూశాను. నన్ను ఎయిర్‌పోర్ట్‌లో వదిలిపెడ్తూ, దగ్గరకి తీసుకుని "అనురాగ్ విషయం.... ఏం చేశావ్?" అన్నాడు.**

**"ఆ రోజు ఎయిర్‌పోర్ట్‌లో ఉన్నప్పుడు నీ ఫోన్ రాకపోతే ఈ పాటికి మిసెస్ అనురాగ్ అయి ఉండేదాన్ని సంజూ" అన్నాను.**

"సారీ" అన్నాడు.

"ఐ యామ్ హ్యాపీ... నీకు పనికి వచ్చినందుకు" అన్నాను.

"మందారా... నీకు అనురాగ్ అంటే ఇష్టం ఏర్పడలేదా?" సీరియస్‌గా అడిగాడు.

"నీలా ఇంతమందిని ప్రేమించడానికి నా మనసు పుష్పక విమానం కాదు సంజూ..." ఇంత నిష్ఠూరంగా నేను సంజయ్‌తో మాట్లాడడం చాలా తక్కువ.

"సారీ..." అతను ఏదో చెప్పబోయాడు. నేను సూట్‌కేస్ తోసుకుంటూ వెనక్కి తిరిగి వెళ్ళిపోయాను.

"మందారా..." సంజూ పిలుస్తున్నాడనీ నేను వెనక్కి చూసానని అతడు ఆశిస్తున్నాడనీ నాకు తెలుసు, అయినా నేను ఆగలేదు. వెళ్ళిపోయాను.

ఫ్లైట్ ఎక్కాక తల చుట్టూ స్కార్ఫ్ కట్టుకుని, అది కాస్త మొహం మీదుగా లాక్కుని వెక్కి వెక్కి ఏడ్చాను.

ఆ దేవుడు ఎందుకిలా మనసుని గిచ్చి ఏడిపిస్తాడో తెలీదు! అన్నీ తనే అనుకుని, నేనే అసలు లేననుకుని మమేకం అయి ఓ స్వప్న ప్రపంచంలో తేలిపోతుంటే, చెంపమీద కొట్టి ఒక నెట్టు నెడ్తాడు! ఇంత బాధ ప్రేమలో ఉంటుందని అందరికీ తెలుసా... లేక నాకేనా? ప్రేమించుకున్న వాళ్ళందరూ ఇంత బాధ పడుతున్నారా?

సంజయ్‌కి తెలీదా నా మనసు... ఈ తనువు ఎవరి స్పర్శకి పులకిస్తుందో... ఎవరి ఊసుకి వికసిస్తుందో? ఎందుకలా మాట్లాడతాడు?

బాగా ఏడ్చాక, కళ్ళు తుడుచుకుని అనుకున్నాను. వెళ్ళాక చెయ్యాల్సిన పనులు. ఒకటి శాలినీని చూడడం... రెండు అనురాగ్‌తో పెళ్ళికి ఒప్పుకోవడం... ఎవరికోసమో నేను ఏడుస్తూ కూర్చుని, నా వాళ్ళందరినీ ఏడిపించడం సరైన పని కాదు అనిపించింది.

హైదరాబాద్‌లో దిగగానే అనురాగ్‌కి మెసేజ్ పెట్టాను.

•••

"ఇక్కడి నుండి మళ్ళీ మన జర్నీ కంటిన్యూ అవుతుందా మందారా?" అనురాగ్ నవ్వుతూ అడిగాడు.

నేను నా గదిలో కాశీ ఇచ్చిన పెయింటింగ్ పెట్టడానికి మేకు కొడుతున్నాను.

అతనికి జవాబు చెప్పలేదు. అతను హైదరాబాద్‌లోనే ఉన్నాడనీ, నేను మెసేజ్ పెట్టగానే, నా కన్నా ముందే మా ఇల్లు చేరి నా కోసం ఎదురుచూస్తూ కూర్చుంటాడనీ నేను అస్సలు అనుకోలేదు.

"చాలా బావున్నావు" అన్నాడు పెయింటింగ్ చూస్తూ. నేను ఉత్సాహంగా కాశీ గురించి చెప్పాను.

తలుపుమీద నాక్ చేసింది అమ్మ. "కమిన్" అన్నాను. కాఫీ, బిస్కెట్స్ తీసుకొచ్చింది.

"అమ్మా నేను తెచ్చిన పూతరేకులూ, మామిడి తాండ్రా, జంతికలూ అనురాగ్‌కి తీసుకురా" అన్నాను.

"అమ్మో! అవన్నీ ఇప్పుడా? వద్దు... తర్వాత తింటాను" అన్నాడు.

"అనురాగ్... శాలినీని చూసి రావాలి... ఎప్పుడు వెళ్దాం?" అడిగాను.

"నేను రావాలా?" సంశయంగా అడిగాడు.

"ఏం?" అన్నాను.

### జరిగిన కథ

**పె**ళ్ళికాని అందమైన సాఫ్ట్‌వేర్ ఇంజనీరు మందారమాల. యూఎస్‌లో స్నేహితురాలు శాలినీ ఇంటికి వెళ్ళినప్పుడు అక్కడ సంజయ్ మందారమాల హృదయాన్ని ఆకట్టుకుంటాడు. అతడికి సర్వస్వాన్నీ అర్పిస్తుంది. పెళ్ళిచేసుకోమని అడిగితే, తనకు కొన్ని లక్ష్యాలున్నాయంటూ అప్పుడే పెళ్ళి వద్దంటాడు. ఆమె అహం దెబ్బతింటుంది. ఈలోగా ఆమెకు అనురాగ్ పరిచయమవుతాడు. కానీ సంజూని మరువలేకపోతుంది. అఖిలేశ్వరపురం వెళ్ళి సంజూ తల్లికి సేవలుచేసి ఆమెకు స్వస్థత చేకూరుస్తుంది. స్కూలు వాతావరణం మార్చేసి, పిల్లల్ని తీర్చిదిద్ది సంజూ చేయలేనిన పనిని స్వల్పకాలంలో సాధిస్తుంది మందార. డిఈఓ ప్రశంసలు పొంది నిధులు రప్పించేందుకు మార్గం సుగమం చేస్తుంది. ఆ తర్వాత....

"డెలికేట్ సిట్యుయేషన్... నేను ఉంటే?" అన్నాడు.

"నాకు ఒక్కదానికీ వెళ్ళడానికి భయంగా ఉంది. అమ్మని తీసుకెళ్తే ఏం మాట్లాడుతుందో అని భయం!" అన్నాను.

"ఫేస్ ఇట్... ఆ భయం పోతుంది. ఒంటరిగానే వెళ్ళు" అన్నాడు.

"ఐ నో" అన్నాను.

అనురాగ్ వెళ్ళే ముందు "అమ్మా వాళ్ళకి ఏం చెప్పను?" అన్నాడు.

"కొంచెం టైం ఇవ్వు అనురాగ్" అన్నాను.

"ఓకే... చాలా ఏళ్ళుగా అలవాటే ఈ టైం ఇవ్వడాలు డియర్" అని నవ్వి, "బై" అని వెళ్ళిపోయాడు.

అమ్మానాన్న ఆనందంగా కనిపించారు. బహుశా నేను అనురాగ్‌ని కలిసినందుకు అనుకుంట. నేను ఇంక పెళ్ళికి అడ్డు చెప్పనని వాళ్ళు నమ్మారు.

రమ్య వచ్చింది. "మందారా" అని ఆనందంగా నన్ను కౌగలించుకుంది. "వినయ్‌తో నా పెళ్ళి... ఆ రోజు ధనుష్ గాడి బారి నుండి నన్ను రక్షించావు... అంతా నీ వల్లే" అంటూ నన్ను కౌగలించుకుంది.

"పోనీలే... వినయ్‌నైనా నిజంగా ఇష్టపడ్డావు" అన్నాను.

రమ్య మాటలన్నీ వినయ్ గురించే. "అమెరికాలో జాబ్ వచ్చిందక్కా... అమెరికా వెళ్ళిపోతాం. సౌమ్య ఎటూ అక్కడే ఉంది. అమ్మా నాన్నా ఏటా రావచ్చు.. అక్కడ ఆర్నెల్లూ... నా దగ్గర ఆర్నెల్లూ... గ్రీన్‌కార్డు కూడా అప్లై చేసి అక్కడ స్థిర పడొచ్చు" అంది.

"బావుంది" అన్నాను.


భోజనాల దగ్గర నాకు త్రిపురేశ్వరి గారూ, పార్వతీ, కాశీ బాగా గుర్తు వచ్చారు.

"ఏవిటే ఆ తిండి? నా వంట సయించడం లేదా?" అంది అమ్మ. అది నిజమే అని చెప్తే భరించగలదా?

రమ్య తాటాకుల మీద వాన పడ్డట్లు టపటపా మాట్లాడి, వెళ్ళిపోయాకా మళ్ళీ ఇల్లంతా నిశ్శబ్దం ఆవరించింది.

ఆ రాత్రి మళ్ళీ సంజయ్ గుర్తొచ్చాడు. నవ్వుతూ ఆస్పత్రిలో నేను కళ్ళు తెరిచేసరికి ఎదురుగా ఉన్న సంజయ్ రూపం... దాన్ని తుడిచేసి అక్కడ అనురాగ్‌ని ఎలా తీసుకురావడం? ఆ

**అఖిలేశ్వరపురంలో సంజూ చేయలేని పనిని రెండు వారాల్లో సాధించి చూపించింది మందార. ఆ పని పూర్తయింది. ఇక తర్వాత శాలినీని మామూలు మనిషిని చేసే బాధ్యత భుజాన వేసుకుంది. ఇదంతా చూసి సంజూ ఆమెను ఏమన్నాడు? ఆమె శ్రమంతా వృధా అయిపోయిందా? ఆ క్షణంలో ప్రాణం పోయినా పర్వాలేదని మందారకు ఎందుకు అనిపించింది? అనురాగ్‌తో ఆమె పెళ్ళి సంగతి ఏమైంది?**



రాత్రి నన్ను నిద్రాదేవి కరుణించడానికి చాలా ప్రయత్నం చేయాల్సొచ్చింది.

అపార్ట్‌మెంట్ బెల్ నొక్కి కాసేపు సంశయంగా, వెనక్కి వెళ్ళిపోదామా అనుకున్నాను. ఈ రకంగా శాలినీని కలవడానికి నేను ఆలోచిస్తానని ఎన్నడూ అనుకోలేదు!

ఎంతకీ తలుపు తెరవలేదు. నేను వెనక్కి తిరిగి వెళ్ళిపోడానికి టైం ఇస్తున్నట్లుగా మళ్ళీ బెల్ ప్రెస్ చేశా. ఈసారి తలుపు తెరుచుకుంది. అల్కా తలుపు తెరుస్తూనే "హాయ్ మందారా... ఇంత లేట్ చేశావేమిటి? నిన్నే వస్తావన్నాడు సంజయ్" అంది.

"నిన్నంతా..." అని పొడిగా వదిలేసి, అల్కా వెనకాలే వచ్చిన దీపూని ఎత్తుకున్నాను.

"శాలినీ లోపలుంది" అని బెడ్‌రూంలోకి తీసుకెళ్ళింది. ఫర్నీచర్ లేదు. రెండు కుర్చీలూ, ఒక టీపాయ్ ఉన్నాయి. బెడ్ రూంలో కిందే పరుపు మీద శాలినీ పడుకుని ఉంది. అది శాలినీ? నేను వెనక్కి తిరిగి అల్కా వైపు అనుమానంగా చూశాను.

"ఇప్పుడే అన్నం పెట్టాను. పడుకుంది" అంది.

బక్కచిక్కి, పుల్లల్లాంటి చేతులూ, కాళ్ళతో, అప్పుడప్పుడే జుట్టు వస్తున్న గుండుతో, ఓ పొడవాటి నైటీలో, బాగా నల్లబడి, గుర్తుపట్టడానికి వీల్లేకుండా ఓ పక్కకి తిరిగి పడుకుంది శాలిని.

నాకు ఏడుపు ఆగలేదు! స్టైలుగా, ప్యాంటూ, షర్టులలో, నిర్లక్ష్యంగా వదిలేసిన జుట్టుతో, ఉత్సాహం అంతా తనకే సొంతం అన్నట్లు, పై నుండి జలజలా పారే జలపాతంలా మాట్లాడుతూ, ధైర్యంగా 'మగరాయుడిలా' అని అమ్మ అనేట్లు తిరిగిన శాలినీ ఇదేనా?

రేప్... ఇది శారీరకంగా జరిగే చర్యకాదు... ఏ కాలో చెయ్యో ఏక్సిడెంట్‌లో పోగొట్టుకోవడమూ కాదు... ఆడపిల్ల మనో ధైర్యాన్ని హత్యచేసే ప్రక్రియ! ఆ హంతకులకి ఈ చట్టాలు విధించే శిక్షలు చాలవు! కిరాతకం అనిపించినా, నడి వీధిలో అంతకంతా అనుభవించేట్లు చేసి, అంగాలు ఖండించి, చంపడమే సరైన పని అని పించింది! ఇంకొకడు భయంతో అయినా ఆగుతాడు... అసలెందుకు ఈ దుర్మార్గం? పువ్వులాంటి ఆడదాని మీద ఈ పిచ్చికుక్కల దాడిని ఏ ఉన్మాదం ఉసికొల్పుతుంది? వాడూ ఓ అమ్మ కడుపులో నుండి వచ్చినవాడే కదా... తోబుట్టువులు ఆడపిల్లలు ఉంటారు కదా?

శాలినీ ఒంటిమీద మచ్చలు... ఆమె మనసు నిండా కూడా కనిపించని మచ్చలు!

స్పార్టకస్ చదివాక ఆ బానిసల్ని పెట్టిన నరక హింస గుర్తుకు వచ్చి నేను కొన్ని రోజులు మామూలు మనిషిని కాలేకపోయాను. ఆ బానిసత్వం... అసమానతా... అమానుషత్వం... చివరికి అంతరించాయి! కానీ ఈ అసమానతా? సృష్టి ఉన్నంతవరకూ స్త్రీ పురుష అసమానత వల్ల ఈ దురాగతాలు జరుగుతూనే ఉంటాయా? ఎక్కడ ఏ ఆడపిల్ల మీద సామూహిక అత్యాచారాల వార్త విన్నా... ఆ తరువాత ఆ పిల్ల శారీరకంగా, మానసికంగా, చిరిగిన బట్టల్లా బలహీనంగా, మతిచలించి కనిపించినా, అసలు ఆ పైవాడు ఉన్నాడా? ఉండీ ఈ దుశ్చర్యల్ని ఎలా సహిస్తున్నాడూ? అసలు దేవుడు అనేవాడు నమ్మకం అని తెలుసు! నమ్మొచ్చా? అనిపిస్తూ ఉంటుంది.

నిర్భయ... అని ఆ పిల్లకి పేరుపెట్టారు. కానీ ఆ రాత్రి ఢిల్లీలో బస్సులో ఆరుగురు మదాంధుల బారిన పడి, వారి రాక్షసత్వానికి శరీరం తూట్లు పడుతుంటే, ఏడ్చే శక్తి కూడా పోయి... ఏ అంగంలో ఏ దుర్మార్గుడు ఏం గుచ్చుతున్నాడో కూడా అర్థం కాక.... ఎంతమంది దేవుళ్ళని శపించి ఉంటుందో ఆ పిచ్చి తల్లి? ఒకవేళ బ్రతికిఉంటే ఆమె పరిస్థితి ఎలా

ఉండేది? ఎప్పటికైనా మళ్ళీ మామూలు మనిషి అయ్యేదా?

ఒక ఆడపిల్లని చెరిచి, సుఖం అనుభవించి, ఆమె పేగులు తీసి ఆనందించిన ఆ మగమృగాల పక్షాన వాదించే న్యాయవాదులూ, అండగా ఉండే అధికారులూ, ఇంకా మాట్లాడే ఆ పిశాచాలూ! భగవాన్... ఇదా ప్రజాస్వామ్యం... అసలు నువ్వు ఉన్నావా అని నీ ఉనికినే అనుమానించాల్సిన ఈ పరిస్థితులు ఎందుకయ్యా?

నా కళ్ళ నుండి నీళ్ళు కారిపోతూ, కదలలేక మెదలలేక బొమ్మలా ఉన్న నా పరిస్థితి చూసి, నా భుజం మీద చెయ్యి వేసింది అల్కా. పక్కగదిలోకి వెళ్ళాం.

సాయంత్రం సైకియాట్రిస్ట్ దగ్గరకి తీసుకెళ్ళాలి... కూర్చో.. నీ మానసిక పరిస్థితి నాకు అర్థం అవుతోంది.. కానీ మనం ఏమీ చెయ్యలేము.. ఆమెని మామూలు మనిషిని చేసే ప్రయత్నం తప్ప... అసలు ఇప్పుడేం చూస్తున్నావు...

ఆ సంఘటన జరగగానే నేను వెళ్ళానా.... అప్పుడైతే ఒంటి నిండా గాజు పెంకులు గుచ్చుకున్న గాయాలూ, ఇనపరాడ్లతో కొట్టిన కముకు దెబ్బలూ, అపస్మారకంలో పడి ఉన్న పిల్లని చూసి 'అసలు బ్రతికే ఉందా? చచ్చిపోయిందా?' అనిపించేది.... దేవుడు ఉన్నాడో లేడో కానీ సంజూనే అప్పుడు దేవుడు! ఒళ్ళంతా శుభ్రం చేసి, గాయాలకి క్రమం తప్పకుండా డ్రెస్సింగ్ చేసి, బలవంతంగా అన్నం తినిపించి, ప్రాణాలు కాపాడాడు. ఎన్ని మందులిచ్చినా ఆగకుండా రక్తస్రావం..."

"ఒద్దు... చెప్పకు!'" నేను దబ్బున నేల మీద కూలిపోయాను.

ఆ స్థితిలో ఉన్న నా స్నేహితురాలూ... దేవుడిలాంటి సంజయ్‌ల మీదా నేను అప్పుడప్పుడూ ఈర్ష్యపడిందీ! అతను నన్ను వదిలేసి అక్కడ ఏ స్వర్గసుఖాలు అనుభవిస్తున్నాడో అనుకున్నానా? తన బాధలు తనే భరిస్తూ, కేవలం ఆనందాలు మాత్రం ఇతరులకి ఇచ్చే ఆ మనిషిని నేను తప్పు పడితే పంచ మహాపాతకాలు చుట్టుకుంటాయి అనిపించింది!

"రెండేళ్ళు గడిచాయి... ఇంకా ఎన్నేళ్లు గడవాలో?" అల్కా ఆలోచనగా అంది.

"నన్ను గుర్తు పడుతుందా? మామూలుగా మాట్లాడుతుందా?" అనుమానంగా అడిగాను.

"అన్నీ మామూలుగానే చేస్తుంది. నువ్వే చూడు" అని దీపూని జోకొడుతున్నదల్లా వీడిని పడుకోపెట్టి వస్తాను అని లోపలికి వెళ్ళింది.

"అమ్మా" ఆ పిలుపు శాలినీది. ఉలిక్కిపడ్డాను. "అమ్మా..." మళ్ళీ పిలిచింది.

"వస్తున్నా" అని అల్కా పలికింది.

విధి ఎంత విచిత్రం? ఒకనాడు ఆమెని పిన్నిగా కూడా అంగీకరించని శాలూ ఇప్పుడు "అమ్మా' అని అల్కాని పిలుస్తోంది.

అల్కా లోపలికి వెళ్ళింది. నాకింకా ధైర్యం చాలలేదు. బయటే కూర్చున్నాను.

"మందారా... మందారా లోపలికిరా... శాలినీ రమ్మంటోంది" అంది అల్కా.

నేను శక్తినంతా కూడగట్టుకుని లేచి లోపలికి వెళ్ళాను.

శాలినీ గోడకి జేరబడి కూర్చుని ఉంది! నన్ను చూసింది. నవ్వలేదు. కదలలేదు. గాజు గోళీల్లాంటి కళ్ళతో చూసింది.

"శాలూ" అన్నాను.

దానిలో చలనం లేదు!

"మందార..." అంది అల్కా.

అది నెమ్మదిగా తల ఊపింది. నేను దగ్గర కెళ్ళి దాని భుజం మీద చెయ్యివేశాను. చప్పున దూరం జరిగి, అక్కడ చేత్తో దులిపేసుకుంది.

"మనిషి తగిలితే అలాగే చేస్తోంది" అంది అల్కా.

"శాలినీ... నన్ను గుర్తుపట్టలేదా? నేనే... నీ మందారని" అన్నాను.

"తెలుసు... నాకేం పిచ్చిలేదు" అంది. ఊహించని ఆ జవాబుకి షాక్ అయ్యాను. "అది కాదే... అలా కొత్తవాళ్ళని చూసినట్టు చూస్తుంటేనూ..." అన్నాను.

"మరేం చెయ్యాలి?" అంది.

"మనం కలిసి ఎన్ని రోజులయిందీ? కలిసినప్పుడు ఎలా ఉండేవాళ్ళం?" అని చెప్పబోయాను.

శాలినీ తల పట్టుకుంది. కాసేపటికే అటూ ఇటూ ఊగడం మొదలెట్టింది.

"మళ్ళీ తలనెప్పి వచ్చిందా? టాబ్లెట్ ఇస్తానుండు" అని అల్కా లేచి టాబ్లెట్ తెచ్చి నోట్లో పెట్టి నీళ్ళు తాగించింది.

శాలినీ కాసేపటికి నార్మల్ అయి అలాగే నిస్తేజంగా చూస్తూ కూర్చుంది.

ఇంతలో బెల్ మోగింది. అల్కా లేవబోతుంటే, భయంగా "వద్దు... వద్దు... తలుపు తెరవద్దు" అని అరిచింది.

"పని మనిషి అయి ఉంటుంది. పరవాలేదు.. మేం ఇద్దరం ఉన్నాంగా భయం లేదు" అని అల్కాలేచి వెళ్ళింది.

శాలినీ గోడవైపు తిరిగి, మొహం గోడకి అదిమి పట్టి కూర్చుంది. ఇది పిచ్చేనా? లేక జరిగిన దారుణానికి వచ్చిన అదురా? దీనికి చికిత్స ఉందా? ఇంక మళ్ళీ మామూలు మనిషి అవుతుందా?



**ఒక లెడ్ పెన్సిల్‌తో 35 మైళ్ళ పొడవుగల గీతను గీయవచ్చు.**

## అంత ఓవరాక్షన్ వద్దమ్మా?



నిన్న మొన్నటి దాకా చిన్న చిన్న హీరోలతో చేసి పేరుతెచ్చుకున్న రాశిఖన్నా ఒక్కసారిగా రూట్ మార్చేసింది. ఇప్పుడు చిన్న హీరోలు రాశి కంటికి ఆనడం లేదు. ఎంతసేపూ టాప్ హీరోల వైపే చూస్తోంది. ఈ మధ్య నారా రోహిత్ సినిమాలో అవకాశం వచ్చినా ఏవేవో కారణాలు చెప్పి చేయను పొమ్మంది రాశి. ఈ ప్రవర్తనకు కారణం 'బెంగాల్ టైగర్' సినిమా! రవితేజ లాంటి పెద్ద హీరోతో చేసిన తరువాత చిన్న సినిమా ఎందుకు చేస్తాను అంటూ దీర్ఘాలు తీస్తోందట! రాజును చూసిన కళ్ళతో మొగుడ్ని చూస్తే మొట్టబుద్ధవుతుంది అన్న చందంగా, పెద్ద హీరోలతో చేసిన తరువాత రాశికి చిన్న హీరోలు ఆనడం లేదని సినీజనాలు అంటున్నారు. మరీ ఇంత ఓవరాక్షన్ చేస్తే ముందు ముందు కష్ట పడవవలసి వస్తుందని వారు జోస్యం చెబుతున్నారు.

అల్కా టీ పెట్టి తీసుకొచ్చింది. సాయంత్రం దాకా ఇద్దరం శాలినీ ఎదురుగా కూర్చున్నాం. పెద్దగా మాట్లాడుకోలేదు.

దీపూ నిద్ర లేచి వచ్చాకా, శాలినీ వాడిని దగ్గరకి రానిచ్చింది. వాడు తన బొమ్మలు తెస్తే, వాడితో ఆ రైలు పట్టాలు సరిగ్గా పెట్టడం, రైలు పెట్టెలు క్రమంలో పెట్టడం లాంటి ఆటలు ఆడడం చేసింది. కానీ అప్పుడూ నవ్వలేదు!

బహుశా తనకి ఆ పసివాడి వల్ల మాత్రం ప్రమాదం లేదనుకున్నట్లుంది! ఎంతటి అభద్రతా భావం!

శాలినీని సాయంత్రం హాస్పిటల్‌కి తీసుకెళ్ళడం గగనమే అయింది. బయటికివెళ్ళాలి అనగానే, "రాను" అంటూ ఇంట్లోకి పరిగెత్తి దాక్కుంది. ఆమెకి అల్కా మంచి మాటలు చెప్తూ సంజయ్ అక్కడికి వస్తాడని చెప్తూ వేరే బట్టలు మార్చి, తలకి స్కార్ఫ్ కట్టి తయారుచేసింది.

"మందారా... నువ్వూ వస్తావా? వాళ్ళు అక్కడికి వస్తారేమో... పోలీసులకి చెప్పారా... వాళ్ళు నిన్ను కూడా పట్టుకుంటారు... రేప్ చేస్తారు.. చంపేస్తారు.. జాగ్రత్త... ఒంటరిగా తిరగకు" అంటూ ఏడుస్తూ చెపుంది.

సైకియాట్రిస్ట్ వందనా రాజగోపాల్ దగ్గర అపాయింట్‌మెంట్ తీసుకున్నవాళ్ళు చాలామంది ఎదురుచూస్తున్నారు. అసలు ఇలాంటి పేషెంట్స్ ఉంటారని నేను ఎప్పుడూ అనుకోలేదు.

శాలినీ రిపోర్ట్స్ అన్నీ చూసి దానితో ఒంటరిగా మాట్లాడతానన్నారు ఆవిడ. ఇద్దరే గదిలో మిగిలారు.

అల్కా నా వైపు చూసింది "షీ ఈజ్ ఏ వాకింగ్ డెడ్‌బాడీ" అంది బాధగా.

"నో... అది మామూలు మనిషి కావాలి... అవుతుంది" అన్నాను.

గంట తర్వాత వందన మమ్మల్ని లోపలికి పిలిచి "వారానికి రెండురోజులు పొద్దుటి నుండీ సాయంత్రం దాకా ఇక్కడ వదిలి పెడతారా? లేక ఒక వారం ఇన్‌పేషంట్‌గా ఎడ్మిట్ చేస్తారా?" అంది.

"నేనుండను" అని శాలినీ పెద్దగా అరిచి లేచి పరిగెత్తబోయింది. నేను వెళ్ళి పట్టుకున్నాను. ఒక్క తోపు తోసింది. వెళ్ళి కిటికీమీద పడ్డాను... తలుపు నా ముక్కు చివర గుచ్చుకుంది.

"ఐ విల్ కాల్ సంజూ.... సంజూ... సంజూ" అని అల్కా సెల్‌కోసం చెయ్యి జాపింది.

"ఒద్దు ఉండద్దు... సరేనా? కామ్ అయిపో... కామ్ అయిపో" అని అల్కా గింజుకుంటున్న ఆమెని కావిలేసుకుని ఆపింది. బయటికి తీసుకెళ్ళింది.

చిన్నపిల్లలా వెక్కిళ్ళుపెట్టి ఏడుస్తూ "కొడ్తారు... షాక్‌లు పెడ్తారు... నేను భరించలేను... టూ పెయిన్‌ఫుల్..." అంటున్న శాలూని చూస్తే, నా కడుపులో ఏదో మెలి తిరుగుతున్న బాధ!

'ఇదేనా జీవితం? గాలిబుడగ లాంటిదా? ఎవడైనా చిదిమెయ్యచ్చా?'

వందన కొన్ని టాబ్లెట్స్ రాసిచ్చి "ఇలా రోజూ తీసుకు రావడం మీకు కష్టం అనే ఇక్కడ ఉంచమని చెప్పాను" అంది.



## ఆ రెండింటికి హ్యాండ్ ఇచ్చిందిగా?

ఐరన్ లెగ్‌నుంచి గోల్డెన్‌లెగ్‌గా మారిన తరువాత శృతిలో చాలా మార్పులే వచ్చాయంటున్నారు సినీ జనాలు. గతం కన్నా ఇప్పుడు కథల మీదా, తన పాత్రల మీదా ఎక్కువ దృష్టి పెడుతోంది. అందులో భాగంగానే తెలుగు సినిమా నుంచి తప్పుకోగా, తాజాగా మరో హిందీ సినిమా నుంచి కూడా తప్పుకుంది. బాలీవుడ్‌లో దర్శకుడు వచ్చి కథ కొద్దిగా చెప్పగానే శృతికి వెంటనే నచ్చి చేస్తానని చెప్పిందట! ఆ తరువాత ఆ దర్శకుడు తిరిగి మిగతా కథ చెప్పిన తరువాత తన పాత్రకు అంత ప్రాముఖ్యత లేదంటూ నటించనని చెప్పేసిందట! సినిమాల ఎంపికలో జాగ్రత్త అవసరమే కానీ, ఒప్పుకున్న సినిమాల నుంచి తప్పుకుంటూంటే, చివరికి ఎవరూ ఛాన్స్ లివ్వరమో అని అంటున్నారు టాలీవుడ్ జనాలు.

"మీతో నేను మాట్లాడచ్చా?" అడిగాను.

"ఎస్?" అంది.

"నేనూ శాలినీ చిన్నప్పటి నుండీ కలిసి పెరిగాము... ఇలా అనుకోని సంఘటనతో పిచ్చిదానిలా తయారయ్యింది... అది మామూలు పరిస్థితికి వస్తుందా?... రావడానికి మేమేం చెయ్యాలి?" సూటిగా అడిగాను.

"ఇది ఆమె మనసుకి తగిలిన గాయం... తాను అందులోంచి బయటికి రావాలనుకున్నా రాలేకపోతోంది. తన వైపు నుండి అసహాయురాలు.. సో... రెండు వైపులా ఫోర్స్ మనమే పెట్టి బయటికి తీసుకురావాలి.. ఐ యామ్ గివింగ్ హర్ ట్రాంక్విలైజర్స్.... ఇంతకన్నా డాక్టర్స్ ఏం చెయ్యగలరు? మత్తు మరుపునిస్తుందని ట్రై చేస్తాం... కానీ ఆమె బాల్య స్నేహితురాలు అంటున్నారు కనుక.. ఆమె ఇష్టాలు మీకు బాగా తెలుస్తాయి... ఆమెకి ఇష్టమైన మాటలు మాట్లాడుతూ, ఇష్టమైన చోట్లకి తీసుకెళుతూ.... ఇష్టమైన పనులే చేస్తూ... ఆ రోజులు మళ్ళీ తిరిగొచ్చాయని నమ్మించండి! ఎక్కడా సానుభూతి అన్న ఒక పవనం కూడా వీచకుండా చూడండి... ఐ హోప్ ఇట్ విల్ గివ్ పాజిటివ్ రిజల్ట్స్" అంది.

"థాంక్యూ డాక్టర్... ఐ విల్ ట్రై మై లెవెల్ బెస్ట్" అని ఫీజ్ కోసం పర్స్ తెరిచాను.

"సంజయ్ ఇచ్చేశాడు. హీ ఈజ్ మై ఫ్రెండ్" అందావిడ.

నమస్తే పెట్టి బయటకి నడిచాను.

శాలినీ చెయ్యి పట్టుకుని "మనం ఇంక ఇక్కడికి రావడం లేదు శాలూ... అసలు ఆసుపత్రికే రాము ఇంక, నీకేం కాలేదు" అన్నాను. శాలినీ నమ్మలేని విషయం వింటున్నట్లు నా వైపు చూసింది.

"ఔను నిజం! ఎప్పుడూ ఇంక హాస్పిటల్‌కి రానవసరం లేదు. నాతో వచ్చెయ్యి. సమ్మర్ హాలిడేస్‌లో మనం ఎలా ఎంజాయ్ చేసేవాళ్ళం? అలాగే మనం ఆడుకుంటూ, మంచి పాటలు వింటూ, ఓల్డ్ మూవీస్ చూస్తూ, నీకు విసుగుపుడితే షాపింగ్ చేస్తూ, హాయిగా ఉందాం.. మనకి సెలవులు.. పద!" అన్నాను.

"మందూ!" మొదటిసారి నా వైపు ఆనందంగా చూసింది శాలిని.

"ఎస్... మనిద్దరమే... అల్కా ఆఫీస్‌కి వెళ్ళాలి కదా..." అన్నాను.

అల్కా చెయ్యి వదిలేసి నా చెయ్యి పట్టుకుంది. దాని చెయ్యి వణికిపోతోంది. నా బాల్య స్నేహితురాలు, కౌమారంలో కలలు కలబోసుకున్న నెచ్చెలి, ఇప్పుడు జాతరలో తప్పిపోయిన పసిపాపలా నా చెయ్యి అసహాయంగా పట్టుకుని బేలగా చూస్తోంది. దీనికి నేను తోడు అవ్వాలి... ధైర్యం చెప్పగలగాలి. మళ్ళీ జీవితంలోకి నడిపించగలగాలి. ఆ శక్తినివ్వు భగవాన్!

•••

సంజయ్ ఫోన్ చేశాడు రాత్రి.

"యూ ఆర్ టేకింగ్ టూ మచ్ రిస్క్" అన్నాడు.

"నువ్వు చాలా ట్రై చేశావ్ సంజూ... లెట్ మీ ఆల్సో ట్రై... జస్ట్ ఫర్ వన్‌మంత్" అన్నాను.

నిశ్శబ్దం.

"మాట్లాడవేం? నా మీద నమ్మకం లేదా?" అడిగాను.

"మందారా... ఒకనాడు నువ్వు అందర్లా స్వార్థపరురాలైన అమ్మాయివే అనుకున్నాను... శాలూ అయితే అలా అనదు! అన్నాను. వేటగాడి బాణం తగిలిన లేడిలా విలవిలలాడుతూ నన్ను చూసిన ఆ చూపు... అప్పుడేం అనిపించలేదు! ఎందుకంటే నేనూ పురుషుణ్ణేగా? ఇప్పుడు మాత్రం.. ఆ చూపు గుర్తొస్తే చాలా గిల్టీగా అనిపిస్తోంది. పల్లెకెళ్ళావు... నీ జీవితాన్ని కాసేపు 'పాజ్'లో పెట్టి, అదే నీ జీవితం అన్నట్టు పిల్లల కోసం పాటు పడ్డావు! నేను చెయ్యలేని పనులు రెండు వారాల్లో చాలా చేశావు! శరభయ్య లాంటి వాళ్ళు 'ఉండేలు' దెబ్బ రుచి చూసేటట్లు చేశావు! పిల్లలకీ టీచర్లకీ ఓ నమ్మకం కలిగించావు! ఇప్పుడు నీ స్నేహితురాలి కోసం నీ స్వేచ్ఛ, సమయం, ఆనందం, ఉద్యోగం త్యాగం చేస్తా అంటున్నావ్... నీ ముందు నేను చాలా అల్పుడిలా కనిపిస్తున్నాను మందారా".

"అదేవిటి సంజూ... నువ్వేగా నా ఇన్‌స్పిరేషన్... ఎంత మందికి నీడనిస్తున్నావ్? సాయం చేస్తున్నావ్?"

"ఇవన్నీ చేస్తున్నాననే గర్వం నాలో ఏ మూలో మిగిలి ఉంది మందూ... ఆ అహంతోనే నీ కాల్స్ తీసుకోలేదు అనుకుంట! నా స్నేహం కోసం.... రవ్వంత ప్రేమకోసం అలమటిస్తున్న నిన్ను అలక్ష్యం చేశాను.. నాకు తెలుసు! ఒకసారి నీ శరీరాన్ని మనసుని ఆక్రమించాక నువ్వెంత పరాధీనవయ్యావో... నీ ప్రేమలో మునిగి నేను నా పనులు ఎక్కడ మానేస్తానో అనే భయంతో నిన్ను కావాలనే పట్టించుకోలేదు! నీ మిస్‌డ్‌కాల్ చూసినప్పుడల్లా ఎంత బాధ పడేవాడినో తెలుసా? హహ! మగవాడి దౌర్బల్యం కూడా 'బిజీ' అన్న మాటతో గొప్పగా చూపించుకుంటాడు... కానీ వీడు మీ జాతిముందు నిర్బలుడు మందారా! అందుకే తెచ్చి పెట్టుకున్న ప్రగల్భాలూ, జాత్యహంకారం! స్వంతవాళ్ళకి ఒక ఫోన్ కాల్ చెయ్యడానికో, కాసేపు ప్రేమగా మాట్లాడ్డానికో సమయం లేనంత బిజీగా ఎవడూ ఉండడు! కానీ... మాట్లాడితే పట్టుబడిపోతాం అన్న భయం... మీ ఆధీనంలోకి వచ్చేస్తామేమో అన్న బలహీనత! ఓ తెచ్చిపెట్టుకున్న దర్పం గోడలా కట్టుకుని అహం పెంచుకుంటూ అదే భద్రత అనుకుని 'అభద్రతాభావం'తో గడిపేస్తుంటాం. మోస్ట్ ఆఫ్ ది మెన్ ఆర్ లైక్ దిస్... మిమ్మల్ని సంతోషానికి వాడుకున్నప్పుడు తప్ప మిగతా వేళల్లో తన కష్టం చెప్పుకోడానికి కూడా సమానంగా చూడలేము! సాయం తీసుకోవడానికి కూడా చిన్నతనంగా ఫీల్ అవుతాం.... కానీ... మీ సాయం లేకుండా ఏమీ చెయ్యలేం! అసహాయులం!" అన్నాడు.

సంజూ... సంజూ... నా గొంతుకి గుండె అడ్డం పడి ఏమీ మాట్లాడనివ్వలేదు. నా ప్రేమ వ్యర్థం అవలేదు. అతను గుర్తించాడు. నేను స్వార్థపరురాలిని కాదు... అతను నమ్మాడు... ఎంతో సంతోషంగా అనిపించింది! ఈ క్షణం ప్రాణం పోయినా చాలు అనిపించింది.




"వచ్చేవారం శాలినీ సంతకాల కోసం వస్తాను. ఈలోగా నువ్వు ఆమెని మేనేజ్ చెయ్యలేకపోతే వందనా హాస్పిటల్‌లో జాయిన్ చెయ్యి. మాట్లాడాను.... మందారా... ఇంకో విషయం... డబ్బేమైనా కావాలా?" అడిగాడు.

నాన్నా, అన్నయ్యా తప్ప నన్ను ఎవరూ ఎప్పుడూ ఇలా అడగలేదు! వాళ్ళూ ఈ మధ్య నేను చాలా పెద్దదాన్ని అయిపోయాను అని అడగడం మానేశారు! ఇంతకాలం తరువాత నా పట్ల తన బాధ్యతగా ఒక వ్యక్తి అలా అడిగేసరికి చాలా ఆనందంగా అనిపించింది.

"వద్దు సంజూ" అన్నాను.

"శాలరీ కూడా రాదేమో..." ఆగాడు.

"ఉన్నాయి" అన్నాను.

"నీ దగ్గర చాలా ఉన్నాయి మందారా... యూ ఆర్ రిచ్" అని నవ్వాడు.

'ఉంది' అన్న ఫీలింగే కదా ఐశ్వర్యం!

ఆ రాత్రి శాలినీ పక్కనే పడుకున్నాను. నిద్ర మాత్రల ప్రభావంలో నిశ్చింతగా నిద్ర పోతోంది. 'ఇవి తగ్గించాలి' అనుకున్నాను.

●●●

శాలినీతో జీవితం నిజంగానే ఒక సవాల్ అయింది. అంతలోనే ఏడ్చేది! డోర్‌బెల్ మోగితే దాక్కునేది. బాత్‌రూంలోకెళ్ళి లోపల గడియ పెట్టుకుని గంటలు గంటలు బయటికి రాదు! అన్నం తినిపించడం బ్రహ్మ ప్రళయమే! మందులు వేసుకోమంటే ఒకసారి నా చెంప మీద 'చెళ్ళు'మని కొట్టి "నాకేం కాలేదన్నావుగా?" అంది.

ఒక్కోసారి ఏ పాత ఫోటోలో చూపిస్తూ, పాటలు వినిపిస్తూ, దాని మొహంలో ఆనందం చూసి 'అమ్మయ్యా' అనుకుంటుంటే, నా వైపు అనుమానంగా చూస్తూ "ఇవన్నీ ఎందుకు చేస్తున్నావు? వాళ్ళని పిలిచి నన్ను అప్పగించడానికా? నువ్వు వాళ్ళల్లో దానివే... నాకు తెలుసు.. సంజూ... సంజూ.. అని ఏడుస్తూ ఫోన్ తీసుకుని సంజూ నెంబర్ నొక్కి ఏడుస్తూ ఏదేదో మాట్లాడేది. తన బట్టలన్నీ ఒక దానిమీద ఒకటి వరుసగా వేసేసుకునేది. నిద్రలో లేచి పీడకల వచ్చి, బెడ్ వెట్టింగ్ కూడా చేసేసేది!

ఇవన్నీ భరించడానికి నేను సంసిద్ధం అయ్యే తీసుకొచ్చాను! కానీ అమ్మా నాన్నా సాధింపు నుండి మాత్రం రక్షించుకోలేక పోతున్నాను.

"అనురాగ్‌ని పెళ్ళి చేసుకుంటావ్... జీవితం ఒక గాడిన పడుతుంది అని మురిసిపోతుంటే మళ్ళీ ఇదేవిటీ? పాపం ఆ పిచ్చిదాన్ని ఏ హోమ్‌లోనో చేర్పించరాదా?" అని అమ్మ ఫోన్‌చేసి మొత్తుకుంది! నేను 'తప్పదమ్మా' అనగానే తిట్టడం మొదలెట్టింది. 'నీకు శని ఉందే.. నీ జాతకం సరిగ్గా లేనట్టుంది. ఏ ఘడియలో కన్నానో... నీకన్నా చిన్నది ఆ రమ్య పెళ్ళి కూడా అయిపోతుంది.. అందరూ మా మొహాన ఉమ్మేస్తారు. ఏ జన్మలో ఏ పాపం చేసుకున్నామో... నువ్వు పుట్టావు.. మీ నాన్నేమో ఏవీ అనలేరు! అన్న ఏమో వాడి స్వార్థం వాడు చూసుకుని హాయిగా ఉన్నాడు" అంటూ.

అన్నీ భరించడం అలవాటు చేసుకున్నాను. నాకు తెలుసు. ఇలాంటి యుద్ధాలు మొదట కుటుంబంలోనే మొదలౌతాయి. పాపం సమాజం తన పని తను చేసుకుపోతూ ఉంటుంది.... ఏం పట్టించుకోదు!

నేను శాలినీని ఇంట్లో పెట్టి, అది నిద్రపోతూ ఉండగా బజారు పనులు చేసుకుంటున్నాను. పని మనిషిని తోడు పెడితే అది ఈ అమ్మాయిని బెదరగొట్టేస్తోంది!

నేను బయటికి వచ్చి బజారుకి వెళుతుంటే, అక్కడ నిలబడి చూస్తున్న పిల్లల్లో ఒకడు, "పిచ్చి అమ్మాయి ఉందా అక్కా? మా అమ్మ చెప్పింది... చదువుకోకపోతే మీ ఇంట్లో పిచ్చి అమ్మాయికి పట్టిస్తా అని" అన్నాడు.

చుట్టుపక్కల ఇళ్ళ వాళ్ళు శాలినీ మీద 'పిచ్చి' ముద్ర వేసేశారన్నమాట! హహ.... వాళ్ళకన్నా అది చాలా తెలివిగా ఉంది! సాటి వాళ్ళమీద సానుభూతి అందుకోలేకపోతే, విషం చిమ్మేవాళ్ళు పిచ్చివాళ్ళు... అది కాదు!

**(ఇంకా వుంది)**

*email:**balaramane@gmail.com***



# ఎందుకీ సందె గాలి?

19

-బలభద్రపాత్రుని రమణి

**ఒక రోజు బెల్‌కొట్టి, తలుపు తీసేసరికి ఓ అమ్మాయి బాగా మేకప్ అయి, ఒళ్ళంతా కనిపించే బట్టల్లో నవ్వుతూ రెండు చేతులూ జోడించి "నేను హాసినీ... కెమేరామెన్ వెంకట్‌తో... చానెల్ నుండి వచ్చాం... గ్యాంగ్ రేప్ అయిన అమ్మాయి మీ ఇంట్లో ఉందట కదా! దానిమీద స్పెషల్ ప్రోగ్రాం... థర్టీ మినిట్స్ చెయ్యడానికొచ్చాం" అంది.**

**టీ.వీ. కెమేరాలు లిఫ్ట్‌లో తెస్తున్నారు అప్పుడే పక్కింటి వాళ్ళూ, ఎదురింటి వాళ్ళూ యమా ఉత్సాహంగా తొంగి చూస్తున్నారు. వీళ్లైతే కెమేరాలోకి వచ్చెయ్యడానికి!**

"ఎవర్ని అడిగి వచ్చారు? ఎదుటివాళ్ళ పర్సనల్ జీవితాలు పబ్లిక్‌కి టెలీకాస్ట్ చేసే హక్కు మీకు లేదు... దయచేసి వెళ్ళిపోండి" అని తలుపు వెయ్యబోయాను. ఆ అమ్మాయి ఆపి... "ప్లీజ్... కనీసం ఆమెవి కొన్ని బైట్స్ ఇస్తే, కథనం మేం రాసుకుని ప్రసారం చేసుకుంటాం... ప్లీజ్ మేడం" అని బతిమిలాడింది.

"ఏం తెలుసని రాసుకుంటారు? మీ అభూత కల్పనలా? దాన్ని ఈ మాత్రం మనశ్శాంతిగా బ్రతకనివ్వకుండా రోడ్డున పడేస్తారా? ఇదేనా మీ జర్నలిజం? ఇంకోసారి వస్తే పోలీస్ రిపోర్ట్ ఇస్తాను" అని లిటరల్‌గా ఆమెని తోసి తలుపు వేసుకోవాల్సి వచ్చింది.

ఇదీ మన జనం, ప్రసార మాధ్యమాలూ చేసే సాయం!

ఆ రోజు నుండీ పనిమనిషి మీద వదిలి వెళ్ళడానికి కూడా భయంగా ఉంది.

ఒకరోజు ఒకాయన వచ్చాడు. "నమస్కారం... నా పేరు భగవంతరావు... వినే ఉంటారు అన్నాడు".

నేను తల అడ్డంగా ఊపాను.

"సినిమాలు డైరెక్ట్ చేస్తాను. మీ ఫ్రెండ్ జీవితకథ తెరకెక్కించాలనుకుంటున్నాను. కొంచెం ఆమెతో మాట్లాడచ్చా?" అన్నాడు.

"భగవంతరావు గారూ... దానివల్ల ఉపయోగం?" అడిగాను.

"సోషల్ అవేర్‌నెస్ అమ్మా, జనం ముఖ్యంగా అమ్మాయిలు అప్రమత్తంగా ఉంటారు" అన్నాడు.

"కానీ... ఇప్పుడిప్పుడే అవన్నీ మరిచిపోతున్న నా ఫ్రెండ్ మళ్ళీ ఆ పీడకల తలుచుకోవడం నా కిష్టం లేదు.. మా ట్రీట్‌మెంట్ వ్యర్థం అయిపోతుంది. మీ సహాయానికి థాంక్స్ వెళ్ళి రండి" అన్నాను.

"నేనెటూ ఈ సినిమా తీస్తాను. కరెక్ట్ ఇన్‌ఫర్మేషన్ ఇస్తే మంచిది" అన్నాడు.

"మీరెటూ రెండు ఐటెం డాన్సులూ, దానికి లేని పర్సనల్ కథా జోడించి అబద్ధాలే తీస్తారు. దానితో మాట్లాడకపోతేనే మంచిది!" అన్నాను.

ఆఫీసుకి వెళ్ళడం మానేశాను. శాలినీతో కబుర్లు, చిన్నప్పుడు తీసుకున్న ఫోటోలు చూసుకోవడం, అప్పుడు చదువుకున్న చందమామలు చదువుకోవడం, సాయంత్రాల్లో కార్లో అలా బైటికి తీసుకెళ్ళి, కిందకి దింపకుండా తిప్పి తీసుకొచ్చెయ్యడం చేస్తున్నాను.

ఒకరోజు ఇడ్లీ పిండి మిగిలిపోతే దిబ్బరొట్టె వేశాను. "దిబ్బరొట్టెపై ఆవకాయ.. అమ్మ ఇలాగే పెట్టేది... నాన్నకేమో తేనె వేస్తే ఇష్టం కదా!" అని నవ్వుతూ అడిగింది.


దాని మొహంలో నవ్వు మొదటి సారి చూశాను.

"వేసవి సెలవుల్లో అమ్మ మధ్యాహ్నం పడుకుంటే, పుల్లలకి చింతపండూ ఉప్పూ, మిరపకాయలూ దంచిపెట్టి లాలీపప్ అంటూ నాకుతుంటే భలే ఉండేది కదూ.. చెయ్యనా?" అడిగాను.

"రేగు వడియాలు... అంగడి కొట్టుకుపోతున్నా వదిలి పెట్టేవాళ్ళం కాదు" అంది.

"అవును... ముందు దిబ్బరొట్టె తిను" అని పెట్టాను. "పైది నాది... లోపల నీది" అంది.

చిన్నప్పటి నుండీ దిబ్బరొట్టె చేస్తే శాలూతో



### జరిగిన కథ

పెళ్ళికాని అందమైన సాఫ్ట్‌వేర్ ఇంజనీరు మందారమాల. యూఎస్‌లో అమెకు సంజయ్ పరిచయమవుతాడు. అతడికి సర్వస్వాన్నీ అర్పిస్తుంది. తన లక్ష్యాలు నెరవేరేదాకా పెళ్ళి ఊసెత్తొద్దంటాడు. ఆమె అహం దెబ్బతింటుంది. మందారకు అనురాగ్ పరిచయమవుతాడు. కానీ సంజూని మరువలేకపోతుంది. అఖిలేశ్వరపురం వెళ్ళి సంజూ తల్లికి సేవలుచేసి ఆమెకు స్వస్థత చేకూరుస్తుంది. స్కూలు వాతావరణం మార్చేసి, పిల్లల్ని తీర్చిదిద్ది సంజూ చేయలేని పనిని స్వల్ప కాలంలో సాధిస్తుంది మందార. డిఈఓ ప్రశంసలు పొంది నిధులు రప్పించేందుకు మార్గం సుగమం చేస్తుంది. అనురాగ్‌తో పెళ్ళిమాట వదిలేసి శాలినీని తిరిగి మామూలు మనిషిని చేసే బాధ్యతను తన భుజాన వేసుకుంటుంది మందార. ఆ తర్వాత....

అదే పేచీ. రోస్ట్ అయిన పార్ట్ అది తినేసేది.

నేను తేనె కూడా తెచ్చి ముంచి దాని నోటిలో పెట్టాను.

డోర్‌బెల్ మోగింది.

శాలినీవైపు భయంగా చూశాను. అలా మోగగానే బాత్‌రూంలోకో, మంచం కిందకో దూరి పోతుంది.

అది దిబ్బ రొట్టె తింటూ పట్టించుకోలేదు. 'అమ్మయ్య' అనుకుని లేచెళ్ళి ఐ గ్లాస్‌లోంచి చూశా. ఎదురుగా అనురాగ్ ఏదో ప్యాకెట్ పట్టుకుని..

తలుపు తెరిచాను.

పూవులు పట్టుకుని లోపలికొచ్చాడు.

"హాయ్.... ఎలా ఉన్నావు బంగారూ" అన్నాడు.

"బాగానే ఉన్నాను. ఫోన్ అయినా చెయ్య కుండా ఇలా?" ఆశ్చర్యంగా చూశాను.

"ఫోన్‌చేస్తే నువ్వు రావద్దు అంటావు.. అందుకే ఇలా.." అన్నాడు.

"రండి" అని లోపలికి తీసుకొచ్చాను.

శాలినీ ప్లేట్‌తో వచ్చి "ఎవరు? ఎందుకు వచ్చాడు? వెళ్ళిపోమను.. పో... పో!" అని అరవడం మొదలెట్టింది.

"శాలూ... నా ఫ్రెండ్... అలా అనకూడదు" అని దాన్ని గట్టిగా పట్టుకున్నాను. అనురాగ్ చిన్నగా నవ్వాడు.

"శాలినీ... ఐ యామ్ డాక్టర్ అనురాగ్" అని చెయ్యి కలపడానికి చెయ్యి జాపాడు.

అది అందుకోలేదు. "నాకు డాక్టర్ వద్దు.. పొమ్మను" అంది.

"నేను మందారా ఫ్రెండ్‌ని" అన్నాడు.

"కాదు... మందారకి నేనూ సంజూ ఫ్రెండ్స్" అంది.

"సరే... కూర్చోండి మనం ఫ్రెండ్‌షిప్ చేసు కుందాం" అన్నాడు.

"ఒద్దు..." అంది బ్లంట్‌గా.

"అరె... ఇక్కడ ఏమైందీ?" అనురాగ్ ముందు కొచ్చి. ఆమె నుదురు ముట్టుకున్నాడు. శాలినీ వెంటనే తోసెయ్యాబోయింది.

"దెబ్బ... అమ్మో... ఇలా వదిలేస్తే ఎలా?" అని ఆమెని అలాగే దగ్గరకి లాగి వేలితో రాశాడు. "మందారా ఆయింట్‌మెంట్ తీసుకురా" అన్నాడు.

శాలినీని సోఫాలో కూర్చోపెట్టి మందు రాశాడు. "మా హాస్పిటల్లో ఏం చేస్తామో తెలుసా?" అడిగాడు.

"ఏం చేస్తారు?" శాలినీ అడిగింది.

జేబులోంచి క్యాడ్‌బరీస్ చాక్లెట్ తీశాడు. "ఇదిచ్చి కట్టు కట్టేస్తాం" అని ఆమెకి ఇచ్చాడు. తీసుకుంది. "ఫ్రెండ్స్?" అని చెయ్యిజాపాడు.

ఓ నిమిషం ఆలోచించి చెయ్యి కలిపింది.

"మందారా కాఫీ ఇస్తావా?" అడిగాడు.

"టిఫిన్ కూడా తెస్తాను" అని లోపలికి నడి చాను.



# వామ్మో విద్యాబాలన్?

'డర్టీ పిక్చర్ తరువాత విద్యాబాలన్ పేరు దేశమంతా మారుమ్రోగిపోయింది. ఆ సినిమాతో విద్యా స్టార్ హీరోయిన్ రేంజ్‌కి చేరిపోయింది. ఇప్పుడు ఆ స్థాయిని కూడా అధిగమించిందని అంటున్నారు బాలీవుడ్ జనాలు! ఇందిరాగాంధీ జీవిత చరిత్ర ఆధారంగా నిర్మిస్తున్న సినిమాలో విద్యా బాలన్ మెయిన్ క్యారెక్టర్ చేస్తోంది. ఇందుకు గాను పద్దెనిమిది కోట్లు అడిగిందట! విద్యాబాలన్‌కు ఉన్న క్రేజ్‌ను దృష్టిలో పెట్టుకుని దర్శక నిర్మాతలు అంత మొత్తం చెల్లించడానికి అంగీకరించారట! ఇది కార్యరూపం దాలిస్తే ఇంత వరకూ ఏ హీరోయిన్ ఇంత పెద్ద మొత్తంలో పారితోషికం తీసుకోలేదన్న ఘనతను కూడా విద్యాబాలన్ మూట కట్టుకుంటుందని అంటున్నారు బాలీవుడ్ జనాలు.



నేను టిఫిన్ ప్లేట్‌తో వచ్చేసరికి శాలినీతో అనురాగ్ కబుర్లు చెప్తున్నాడు.

"ఒకావిడకి నిప్పంటే భయం అంది. అసలు స్టౌ దగ్గరకే వెళ్ళదట... నేను కళ్ళకి గంతలు కట్టుకుని నడవగలరా?" అన్నాను.

"నడవగలను" అంది.

"పది అడుగులు చాలు" అన్నాను.

ఆమె సరేనంది. కళ్ళకి గంతలు కట్టి నడిపించాను. సగంలో ఆమెకి డౌట్ వచ్చి గంతలు విప్పిచూసి, 'కెవ్వు'మంది. ఎందుకంటే ఆమె నిప్పుల మీద నడుస్తోంది. భయంగా కేకలు వేస్తూనే ఉంది. నేను చెప్పా "వెనక్కి వెళ్ళినా ఐదు అడుగులే! ముందుకి వచ్చినా ఐదు అడుగులే... కానీ ముందుకి వస్తే విజయం.. వెనక్కి వెళ్తే అపజయం! ఏం చేస్తారో నిర్ణయించుకోండి.... ఆమె ఆలోచించి ఆ 'ఐదు అడుగులూ' ముందుకే వేసింది!"

"నిజమా?" అంది శాలినీ.

"ఔను! ఇంకెప్పుడూ నిప్పుకి భయపడలేదు".

"గుడ్!" చప్పట్లు కొట్టింది.

"కదా... అందుకే ఇవాళ మనం ముగ్గురం బయటికి వెళ్తున్నాం... అందరు మనుషులూ నడిచే చోటుకి".

"అమ్మో! ఒద్దు... వాళ్ళు వస్తారు" అంది భయంగా. "ఎవరు?"

"దొంగలు.. రేప్ చేసే వాళ్ళు... తర్వాత చంపేసి, చెత్త కుండీలో పారేస్తారు. ఒళ్ళంతా ఇనపరాడ్లతో కొడతారు.. ఇంకా.." అని గొంతు తగ్గించి "ఒద్దు... చెప్పకు" అంది.

"నా దగ్గర పిస్టల్ ఉంది. వెంటనే షూట్ చేసేస్తాను. చచ్చిపోతారు" అన్నాడు.

"ఏదీ?" అంది అమాయకంగా.

"కార్లో ఉంది" అన్నాడు.

నేను టిఫిన్ ప్లేట్ చేతికిస్తే...

"దిబ్బ రొట్టె... బావుంటుంది.. తినండి" అంది.

నాతో కాకుండా ఇంకొకరితో అది అంత ఫ్రెండ్లీగా మాట్లాడడంతో నేను ఆశ్చర్యంగా చూశాను.

"ఇంకొక ఆవిడకి నీళ్ళంటే భయం" టిఫిన్ తింటూ చెప్పాడు.

"నీళ్ళల్లోకి తోసేశారా?" అడిగింది.

నేను, అనురాగ్ కూడా నవ్వాము.

"షిప్‌లో తీసుకెళ్ళా... ఇలా మిమ్మల్ని కార్లో తీసుకెళ్లినట్లు.." అన్నాడు.

"తగ్గిందా భయం?" అడిగింది.

"ఆ, రోజూ రెండు పూట్లా ఇప్పుడు స్విమ్మింగ్ చేస్తోంది" చెప్పాడు.

"ఐ కాంట్ బిలీవ్ ఇట్... యూ ఆర్ ఏ గ్రేట్ డాక్టర్" అంది.

"అనురాగ్" అన్నాడు.

"ఆ... అనురాగ్" అంది.

"శాలినీ మీరు పాటలు పాడేవారుటగా... మందార చెప్పింది. ఇప్పుడు ఓ పాట పాడ్తారా?" అడిగాడు.

"వాతాపి.. గణపతీం భజే..." అని తొడమీద తాళం వేసి పాడి పెద్దగా నవ్వేసింది.

**శాలినీ మెల్లిమెల్లిగా మానవ ప్రపంచం లోకి రావడం ప్రారంభించింది. ఇదంతా మందార చేసిన కృషే. అనురాగ్ ఆమెకు తోడుగా నిలిచాడు. మందార తనను పెళ్ళి చేసుకుంటుందని అనురాగ్ గాఢంగా విశ్వసిస్తున్నాడా? కానీ మందార ఏమీ పట్ట నట్టే ఉందేం? ఆమె ఆలోచనలు ఎటుపోతున్నాయి? అనురాగ్ ఆమెనుంచి ఏమాశించాడు? మందార తల్లి ఏమంది?**

"అలా కాదు...'నా కోయీ వుమంగ్ హై" అని కటీ పతంగ్‌లో పాట చాలా బాగా పాడేదానివిగా" అన్నాను.

"నా కోయీ వుమంగ్ హై... నా కోయీ తరంగ్ హై..." అని పాడి ఆపేసింది "గుర్తుకి రావడం లేదు" అంది.

అనురాగ్ అందుకున్నాడు.

"మేరీ జిందగీ హై క్యా
ఎక్ కటీ పతంగ్ హై"
ఆకాశ్ సెగరీ షై ఏక్ బార్ కట్ కే ఏసే
దునియా ఫిర్ న పూఛా, లుటాహై
ముజ్‌కో క్రైసా
నా కిసీకాసాత్ హై, నకిసి కాసంగ్.." శాలినీ అనుకోకుండా అందుకుని "మేరీ జిందగీ హైక్యా.. ఇక్ కట్ పతంగ్ హై" అని పాడింది.

నేను ఆనందంగా చప్పట్లు కొట్టాను. నా కళ్ళు రెండూ నీటి చెలమలే అయ్యాయి.

అనురాగ్ కార్లో నన్నూ, శాలినీని రామకృష్ణా మిషన్‌కి తీసుకెళ్లాడు. మొదట కారు దిగనంది.

"నా దగ్గర పిస్టల్ ఉంది. భయం లేదు" అన్నాడు.

కిందికి దిగింది.

గుండుతో, కాషాయం కట్టుకున్న స్ఫురద్రూపి అయిన ఒక స్వామీజీ దగ్గరకి తీసుకెళ్ళి పరిచయం చేశాడు. శాలినీ అనురాగ్ వెనుక దాక్కుంది.

స్వామీజీ చెయ్యి ఎత్తి ఆశీర్వదించారు.

"పిస్టల్ తియ్యి" అంది రహస్యంగా.

"స్వామీజీ మంచి ఆయన. దేవుడితో మాట్లాడతారు" చెప్పాడు.

"దేవుడు ఏడీ?" అడిగింది.

స్వామీజీ నవ్వి "నీలో ఉన్నాడు కదమ్మా" అన్నారు.

తన వైపు చూసుకుంది.

ఆయన పటిక బెల్లం పెట్టారు. మేము కళ్ళకి అద్దుకుని నోట్లో వేసుకుంటే తనూ అలాగే చేసింది!

అనురాగ్ కళ్ళు మూసుకుని ధ్యానంలో కూర్చున్నాడు.

"ఎందుకు కళ్ళు మూసుకున్నాడు?" నన్ను అడిగింది.

"దేవుడు కనిపిస్తాడు" చెప్పాను.

తనూ కళ్ళు మూసుకుంది.

"ఇలా కూర్చోవాలి" చూపించాను. పద్మాసనం వేసుకుని కూర్చుంది.

నేనూ కళ్ళు మూసుకుని ధ్యానంలో కూర్చు

న్నాను.

"మందారా.... అనురాగ్ గొంతు వినిపించి కళ్ళు తెరిచాను".

"శాలినీ ఏది?" అడుగుతున్నాడు.

శాలినీ లేదు!

నేనూ కంగారుగా లేచాను.

"శాలినీ... శాలినీ..." అంటూ బయటికి పరిగెత్తాను.

"మతి స్థిమితం లేదు. వైట్ చుడీదార్ వేసుకుంది. ఇటుగా వచ్చిందా?" అనురాగ్ అందర్నీ అడుగుతున్నాడు.

నేనూ భయంగా గేట్ దగ్గరకి పరిగెత్తాను. బయట రోడ్డు మీద కార్లూ బస్సులూ వేగంగా తిరుగు తున్నాయి.

అనురాగ్ పరిగెత్తుకొచ్చాడు. "కనిపించిందా?" అడిగాడు.

"లేదు... అనురాగ్... ఏమైపోయిందీ?" ఏడ్చేశాను.

"భయపడకు" అన్నాడు కానీ అతనికీ కంగారుగానే ఉంది.

అక్కడున్న వాచ్‌మెన్‌ని శాలినీ గురించి అడుగుతున్నాడు.

"మందారా... అన్న అరుపు వినిపించింది. వెనక్కి తిరిగి చూస్తే శాలినీ, చేతులనిండా పువ్వులు. ఆమె వెనకాలే తోటమాలి "అరె... పువ్వులు కొయ్యకూడదమ్మా.. తప్పు" అంటున్నాడు.

"దేవుడికి..." అని పూలు వెనకాల దాచేసుకుంటూ అంది.

నేనూ అనురాగ్ నిశ్చింతగా ఊపిరి పీల్చుకున్నాం.

"అనురాగ్..." రాధానాథ్ స్వామి పిలిచారు.

అనురాగ్ శాలినీ చెయ్యి పట్టుకుని ఆయన దగ్గరికి తీసుకెళ్ళాడు.

"ఆమెకి పిచ్చిలేదు! జ్ఞాపకాలు ఉన్నాయి. ప్రస్తుతం కావల్సింది మరపు!" అన్నారు స్వామీజీ.

"అవును" అన్నాడు అనురాగ్.

ముగ్గురం ఇంటికొస్తూ ఉండగా అనురాగ్ చెప్పాడు. "రేపు మళ్ళీ షికారుకి వెళ్దాం" అని.

●●●

హిప్నాటిస్ట్ గంగాధర్ మమ్మల్ని చూసి, నవ్వుతూ ఎదురొచ్చాడు.

శాలినీ తన దుపట్టా ఒంటి నిండా కప్పుకుని అనురాగ్‌తో "పిస్టల్ తెచ్చారా?" అంది.

"తెచ్చాను. ఇతను నా ఫ్రెండ్ గంగాధర్" అని "శాలినీ... సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, ఇంటెలిజెంట్ గర్ల్" అని గంగాధర్‌కి ఇంట్రడ్యూస్ చేశాడు.

"గ్లాడ్ టు సీ యూ... రండి" అని గంగాధర్ లోపలికి తీసుకెళ్ళాడు.

ఒక అబ్బాయి బోర్లా పడుకుని చేతులూ, కాళ్ళూ కొట్టుకుంటున్నాడు ఒట్టి నేల మీద.

"ఏమైందీ?" అడిగాను ఆశ్చర్యంగా.

"ఈత కొడ్తున్నాడు. ఇంగ్లీషు ఛానెల్ ఈదడం జీవిత లక్ష్యం అట!" అన్నాడు.



# తమన్నాను భయపెట్టిన యాడ్!

తెల్ల పిల్ల తమన్నా ఓ యాడ్ గురించి భయపడింది. అసలు సంగతేమిటంటే...ఓ ఫేస్ క్రీమ్ యాడ్‌లో నటించమని తమన్నాను అడిగారు. ఆ ఫేస్‌క్రీమ్ వాడితే ముఖ వర్చస్సు పెరుగుతుందనీ, రంగు వస్తారని తమన్నా చెప్పాలి. ఇందుకోసం రెమ్యునరేషన్ ఎంత అడిగినా ఇస్తామన్నారు నిర్వాహకులు. అయితే ఆ యాడ్ చేయను పొమ్మంది తమన్నా! ఆ యాడ్‌లో తను చెప్పినట్టు ముఖం రంగు మారకపోయినా...భవిష్యత్తులో కంపెనీ వారు ప్రకటించిన ఫలితాలు రాకపోయినా, తన మీద కేసు పెట్టే అవకాశం ఉందని తమన్నా భయపడింది. సరిగ్గా ఇలాంటి కేసుల్లోనే పలువురు సినీ నటులు ఇరుక్కున్న సందర్భాలు గుర్తుకు వచ్చి తమన్నా ఆ యాడ్‌లో నటించకూడదన్న నిర్ణయం తీసుకుందట!

"అయ్యో... ఎంతసేపూ?" అన్నాను.

గంగాధర్ అతని దగ్గరికి వెళ్ళి "చాలు... నీళ్ళల్లో ఎక్కువ సేపు ఉంటే జలుబు చేస్తుంది... కమాన్... స్లోలీ... ఓపెన్ యువర్ ఐస్" అన్నాడు.

అతను కళ్ళు నెమ్మదిగా తెరిచి, ఆయాసపడ్తూ "చాలా సేపు ఈత కొట్టేశా డాక్టర్" అన్నాడు.

"ఒళ్ళు తుడుచుకో" అని టర్కీ టవల్ అతని మీదకి విసిరేసి ముందుకి నడిచాడు గంగాధర్.

"మీరు చెప్తేకానీ అతను కళ్ళు తెరవడా?" ఆశ్చర్యంగా అడిగాను.

"ఔను! ట్రాన్స్‌లోకి ఎవరు పంపించారో, వాళ్ళ వాయిస్‌కే కళ్ళు తెరుస్తారు" అన్నాడు గంగాధర్.

శాలినీని ఒక చైర్లో కూర్చోపెట్టి, అనురాగ్‌తో కబుర్లలో పడ్డాడు.

శాలినీ చుట్టూ చూసి నాతో "వెళ్ళిపోదాం.. ఇది హాస్పిటల్" అంది.

"కాదు... ఇది జిమ్... వ్యాయామం చేస్తారు" అన్నాను.

శాలినీ అనుమానంగా చూస్తోంది.

"శాలినీ... ఈ చంపకమాలతో మీకు ఎప్పటినుండీ ఫ్రెండ్‌షిప్?" సడెన్‌గా అడిగాడు గంగాధర్.

"చంపకమాల కాదు... మందారమాల" అంది.

"ఓహ్!" అని తలమీద కొట్టుకుని "చూశారా... ఏదీ జ్ఞాపకం ఉండదు. మందారమాల ఎప్పటి నుండీ తెలుసు?" అడిగాడు.

"చిన్నప్పటి నుండీ" అంది.

"నేను ఎలా చూస్తున్నానో అలా చూడండి" అన్నాడు.

శాలినీ అతని వైపు చూసింది.

"నా కళ్ళల్లో ఏం ఉందీ?" అడిగాడు.

ఆమె అతని కళ్ళల్లోకి చూస్తోంది. "యూ ఆర్ ఇన్ ఎ డీప్ స్లీప్" అని కాసేపు చెప్పాడు. అది కళ్ళు మూసేసుకుంది.

"శాలినీ... మనం ఇప్పుడు ఒక చోటికి వెళ్తున్నాం. ఆ చోటు... ఏరోప్లేన్‌లో వెళ్ళాలి... చీకటి... రాత్రి... ఒంటరిగా" అని అతను చెప్తుంటే శాలినీ కళ్ళు భయంతో పెద్దవి అవుతున్నాయి.

"అక్కడ నలుగురు... మీ వెంటపడ్డారు".

"కాదు... ఆరుగురు..." అంది. "నో... ఒద్దు ఒద్దు... నన్ను వదిలెయ్యండి" అని ఏడుస్తూ పెద్ద పెద్దగా అరుస్తోంది.

"వాళ్ళని పోలీసులు కాల్చేశారు. గన్‌తో కాల్చేశారు. శాలినీ.. నా మాట వినిపిస్తోందా?"

ఆమె అరుపులు క్రమేణా తగ్గాయి.

"అవన్నీ మరిచిపోతున్నాం... అసలు మనం ఎక్కడికీ వెళ్ళలేదు... ఎవరూ నీ వెంటపడలేదు. ఏమీ కాలేదు.. చూడు... నువ్వు నా ఎదురుగా కేన్ కుర్చీలో కూర్చున్నావు... అనురాగ్... మందారమాలా నీ ఎదురుగా ఉన్నారు. అవునా?"

గంగాధర్ నెమ్మదిగా ఆమె చెవిలో చెప్తూ నీకు ఏమీ జ్ఞాపకం లేదు. నెమ్మదిగా కళ్ళు తెరు... కళ్ళు తెరు.. స్లోలీ.. నామాట వినిపిస్తోందా? నువ్వూ నేనూ, మందారమాలా, అనురాగ్ మాత్రమే ఈ

గదిలో ఉన్నాం... కళ్ళు తెరు" అంటున్నాడు.

శాలినీ కళ్ళు తెరిచింది.

టీ వచ్చింది. అందరికీ టీ ఇచ్చాడు బోయ్. "కాస్త వేడి టీ తాగి రిఫ్రెష్ అవండి" అన్నాడు గంగాధర్.

శాలినీ టీ తాగుతోంది. మొహంలో కాస్త ప్రశాంతత కనిపించింది.

గంగాధర్ అనురాగ్‌కి సైగచేసి బయటికి నడిచాడు. "షీ నీడ్ త్రీ ఆర్ మోర్ సిట్టింగ్స్... మెదడులో ఆ సంఘటన కూర్చుండి పోయింది అని చెప్పున్నాడు. నాకూ వినిపించింది. కానీ గొప్ప ధీమాగా అనిపించింది. శాలినీ ఇంక అన్నీ మరిచిపోతుంది అన్న భావనే నాకు ఎవరెస్ట్ ఎక్కినంత గొప్పగా ఉంది!

శాలినీ లేచి నిలబడింది. గంగాధర్ ఆమెతో "మళ్ళీ మనం ఇంకోసారి కలవాలి... మీ పాట వినాలి" అన్నాడు.

శాలినీ తల పట్టుకుంది. "ఏమైందీ?" కంగారుగా అడిగాను.

"ఎవరీయన?" అడిగింది.



నేను కంగారుగా గంగాధర్ వైపు చూశాను.

"గుండె సింప్టమ్... మరిచిపోవడం స్టార్ట్ అయింది" అన్నాడు.

"అయితే నీ ఫీజు గురించి కూడా మరిచిపో అనురాగ్" నవ్వాడు.

అనురాగ్ సాయంత్రం ఆ రోజు మమ్మల్ని ఇంటి దగ్గర డ్రాప్ చేసి వెళ్తుండగా, నేను "థాంక్స్ అనురాగ్.. మీరు శాలూ కోసం చేస్తున్నదానికి నేను ఎంతో రుణపడి పోతున్నాను" అన్నాను.

"రుణపడాలి అనేగా ఏంజిల్" అని నవ్వాడు.

అనురాగ్ వైపు సందిగ్ధంగా చూశాను.

"కాబోయే కోడల్ని కలవాలని అమ్మా నాన్నా తహతహలాడుతున్నారు. నువ్వు శాలినీతో తలమునకలుగా ఉన్నావని, నేనే ఆ మాట దాటేస్తున్నాను" అన్నాడు.

నా మనసులో స్తబ్దత! ఎంతో నైరాశ్యం! ఏవిటీ భావం? అతన్ని కాదంటున్నానా? కావాలంటున్నానా? వదులుకోలేని బంధాలు... సమాజం ఆమోదించలేని అనుసంధానాలు!

"నో ప్రాబ్లం... టేక్ యువర్ టైం" అని అనురాగ్ వెళ్ళిపోయాడు.

శాలినీతో కార్డ్స్ ఆడుతున్నాను. దాని జుట్టు కొంచెం కొంచెంగా పెరిగి రబ్బర్ బాండ్ కొస్తోంది. ఇప్పుడు మొదట్లోలా గంగాధర్ దగ్గరకి రావడానికీ, అతనితో మాట్లాడ్డానికీ గొడవ చెయ్యడం లేదు! అది ఆ పీడకలని మర్చిపోతోందన్న కాన్ఫిడెన్స్ నాకు వచ్చేసింది.

అల్కా పిల్లాణ్ణి తీసుకుని వచ్చింది. శాలినీ దీపక్‌ని చూడగానే ఆనందంగా చేతులు జాపింది. ఆరోజు వాడితో చాలా సేపు మాట్లాడింది. ఆడుకుంది.

అల్కా నా చేతులు పట్టుకుని "తూనే జాదూ కియారే!" అంది. ఆమె శాలినీ మామూలుగా అవడం పట్ల ఆనందం వ్యక్తం చేసింది.

"లీవ్ దొరికిందా?" కాలీఫ్లవర్ కట్ చేస్తూ అడిగాను.

"తప్పదుగా. సంజూ రమ్మన్నాడు" అంది.

"ఔనా?" ఆశ్చర్యంగా చూశాను.

"శాలినీ స్థలాలు ఏవో అమ్మాలట. నా సంతకాలు కూడా కావాలన్నాడు. కొన్ని అమ్మాలట. కొన్ని షేర్స్‌లో పెట్టాలట. దీపూ భవిష్యత్తు కోసం ప్లాన్ చేస్తున్నాడు" అంది.

హూ! అందరి భవిష్యత్తుల గురించీ ప్లాన్ చేస్తాడు. విరాగంగా అనిపించింది.

అనురాగ్ తల్లిదండ్రులూ, అమ్మా నాన్నా మా పెళ్ళి గురించి మాట్లాడుకుంటున్నారట. ఎంత విచిత్రం? ప్రతిఘటించాలి అని కూడా అనిపించట్లేదు. ఏదో జరగనీ అన్నట్లు... నా జీవితం నాది కాదు. నేను ప్రేక్షకురాలిని మాత్రమే అన్నట్లుగా ఉంది.

"నాకు ఆలూ ఫ్రై కావాలి... దీపూకి కూడా!" అంటూ దీపక్‌తో రైలు ఆట ఆడ్తూ శాలినీ వంటింట్లోకి వచ్చింది.

"అలాగే" అన్నాను.

అల్కా నాతో "చాలా మారింది కదూ!" అంది.

"ఇది చాలదు అల్కా. ఇలా చిన్నపిల్లలా తన గురించి తనకే పట్టనట్లు ఉంటే ఎల్లకాలం నువ్వో, నేనో సంజూనో చూసుకోలేం. తన కెరీర్, తన చదువూ, తన ధైర్యం తనకి తిరిగి వచ్చెయ్యాలి. కొన్నాళ్ళు సంజూ పడ్డాడు. తర్వాత నువ్వు, మళ్ళీ నేను... ఇలా చైన్‌లా శాలినీని ఓ బర్డెన్‌గా మనం భరిస్తూ పోలేము" అన్నాను.

"ఆ రోజు వస్తుందా?" అల్కా అనుమానంగా అంది.

"వస్తుంది" నమ్మకంగా చెప్పాను.

అల్కా వచ్చాక కాస్త మనసుకి శాంతిగా ఉంది! మనిషికి మనిషి తోడు అని ఎందుకు అంటారో నాకు అర్థం అయింది. ఆ రాత్రి ఎంతకీ నిద్రపట్టలేదు.

జీవనచక్రం ఎటుపడితే అటు తిరిగిపోతోంది. దాని మీద నా అదుపు తప్పిపోయింది అనుకున్నాను.

అనురాగ్ ఆ చక్రాన్ని తన ఆధీనంలోకి తెచ్చుకుని, నేను తిప్పుతాను, నన్ను అనుసరించు అంటాడా? నేను అతన్ని నమ్మి విశ్రాంతిగా ఉండాలా?

శీతాకాలం పొద్దుటే పచ్చపచ్చని పూలమీద ముత్యాల బిందువులని పొదువుకుంటున్న పుడమి మీదకి ఏడు గుర్రాల మీద దూసుకొచ్చేవాడు, ఎర్రెర్రని కళ్ళ వాడు, నీలం రంగు పులుముకుని, ఎంత వేగంగా కరవాలం ఝళిపిస్తాడూ! మంచు అంతా ఆవిరై, తడారిన పెదవులతో అతని వైపు చూస్తుంటే, వెచ్చవెచ్చని ముద్దులు గుమ్మరిస్తాడా?

చుక్కాని లేని నావలాంటి నా జీవితం తీరం చేరనుందా?

•••

మా అమ్మ అంత అకస్మాత్తుగా వచ్చేసరికి నాకు కాలూ చెయ్యీ ఆడలేదు! లోపల అల్కా పిల్లాడిని బుజ్జగిస్తోంది. వాడు శాలినితో పోట్లాడి ఏడుస్తున్నాడు. శాలినీ తనకేం పట్టనట్లు పేకలతో మేడ కడుతోంది!

"అమ్మా... నువ్వా?" అన్నాను తలుపుతీసి.

"ఎలా ఉన్నావు? అనకుండా ఎందుకొచ్చావ్ అంటావా?" అంది నిష్ఠూరంగా.

"రా" అన్నాను.

అల్కా వచ్చి నమస్కారం చేసింది. "మంచి నీళ్ళు కావాలా?" అడిగింది.

"మా ఇంట్లో మేమే పరాయి వాళ్ళం అయ్యాం... ఇయ్యి తల్లీ" అంది.

ఇటువంటి మెలోడ్రామా సీనుల్లో ఎలా నటించాలో నాకు తెలీదు. ఎదురుగా కూర్చున్నాను.

"నాన్నగారు ఎలా ఉన్నారు?" అడిగాను.

"ఎలా ఉంటారేం? సమాజం చేసే హేళన భరించలేక ఇంట్లోంచి బయటకి రావడం లేదు" అంది.

"మంచిదేగా అమ్మా... సమాజం అయినా మన గురించి పట్టించుకుంటోంది. సామాన్యంగా స్వంత వాళ్ళకే టైం ఉండడం లేదు పట్టించుకోడానికి" అన్నాను.

"ఆంటీ... నాకు గోంగూర పచ్చడి చేసి పెడతారా? అట్ల తద్దెనాడు నేనూ మందారా గోరింటాకు పెట్టుకుని, వెన్నెల్లో నిద్రపోతే, తెల్లవారుజామున లేపేవారు కదా... భలే ఉండేవి ఆ రోజులు!" అంది శాలినీ సడెన్‌గా తల ఎత్తి.

"అవునమ్మా.. చేసి పెడతాను" ప్రసన్నంగానే అంది అమ్మ.

*email:balaramanee@gmail.com*

**(ముగింపు వచ్చేవారమే)**



# ఎందుకీ సందె గాలి?

-బలభద్రపాత్రుని రమణి

20

**"దసరా పండగొస్తే, మీరు మా ఇద్దరికీ ఒకే రంగు పరికిణీ, ఓణీలు కొనేవారు కదూ!" అని అమ్మ దగ్గరకొచ్చి ఆవిడ కాళ్ళ దగ్గర కూర్చుంది శాలినీ.**

**"అవును.. ఓ ఏడు నా పట్టుచీర బావుంది అని నువ్వంటే, ఇద్దరికీ ఎరుపు పట్టు పరికిణీలు కుట్టించాను. పూలజడలు కుట్టాను. గుర్తుందా?" అమ్మ అడిగింది.**

**"మా అమ్మకి జడ కుట్టడం వచ్చేదికాదు. అమ్మ మైసూర్ పాక్ బాగా చేసేది కదూ...." శాలిని నెమ్మదిగా అమ్మ వడిలో తల పెట్టడం, ఆవిడ దాని జుట్టు సవరిస్తూ మాట్లాడడం, నాకెంతో ఆశ్చర్యం కలిగించింది!**

అమ్మ అందరిలా బంధాలకీ, ప్రేమలకీ లొంగే మనిషే! ఎటొచ్చీ తన కూతురి జీవితం గురించి ఆలోచిస్తే వచ్చే బాధ వల్ల అందరి మీదా కోపంగా కనిపిస్తుంది.

శాలినీ అమ్మని చూసి చాలా సంతోషంగా కనిపించింది. ఆ పూట అందరం కలిసి భోంచేశాం.

తర్వాత నన్ను ఒంటరిగా కలిసి "అనురాగ్ వాళ్ళ అమ్మానాన్నలు వస్తాం అన్నారు. ఇంక త్వరగా ముహూర్తాలు పెట్టుకుంటే మంచిదేమో" అంది.

నేను ఏమీ మాట్లాడలేదు.

"ఫిబ్రవరిలో పెట్టుకుందాం" అంది.

అంటే మధ్యలో రెండు నెలలు మాత్రం ఉన్నాయి.

"రమ్య పెళ్ళి కూడా బాబాయ్ ఫిబ్రవరిలోనే అంటున్నాడు. డేట్స్ తెలుసుకుంటాను" అంది.

"ఆలోచించి చెప్తాను" అన్నాను.

"నువ్వు ఆలోచించింది చాలు... మమ్మల్ని ఆలోచించనీ" అంది.

నేను మౌనంగా కూర్చున్నాను.

"వస్తాను" లేచింది.

"నేను దింపుతాను" లేచాను.

"వద్దు, ఆటోలో వెళ్ళిపోతాను" అంది. ఆవిడతో ఇంకాసేపు ఒంటరిగా ఉంటే ఏ గుడిలోనో పెళ్ళి జరిపించేసి కానీ ఊరుకోదు అనిపించి, ఊరుకున్నాను.

అమ్మ వెళ్ళిపోయింది. కానీ మనసంతా అలజడి నిండిపోయింది. అనురాగ్ వాళ్ళ అమ్మానాన్నా... కొత్త బంధాలు.. పాతవి ఇంకా ఒకదారిన పడలేదు! అప్పుడే కొత్తవాటికి నేను సిద్ధంగా ఉన్నానా?

సాయంకాలం అనురాగ్ వచ్చాడు. అమ్మ చెప్పిన మాటలే చెప్పాడు. "నెక్స్ట్ సన్‌డే అమ్మా వాళ్ళు వస్తాం అన్నారు. నేను ఇక్కడ కొత్త పోస్టింగ్ తీసుకోవాలి. రెండు రోజులు పూనే వెళ్ళి వస్తాను" అని.

అల్కా టీ తెచ్చి ఇచ్చింది. సిప్‌చేసి చెప్పాడు. "మందారా ఆవిడ దగ్గర టీ పెట్టడం నేర్చుకో" అని.

మామూలుగా అయితే నవ్వేసేదాన్ని. కానీ నా జీవితం ఇంతేనా ఇంక అనిపించింది!

శాలినీని గంగాధర్ దగ్గరకి అల్కాతో కలిపి తీసుకెళ్ళాడు అనురాగ్.

ఒంటరిగా కూర్చున్నాను.

ఒంటరితనం నాకు చాలా సంవత్సరాలు అలవాటు. కానీ గత కొద్దికాలంగా నేను ఒంటరిగా రాత్రుళ్ళు నిద్ర కూడా పోవడం లేదు. శాలినీ ఏం చేస్తోందో? లేచి ఎటుపోతోందో... అన్న ఆదుర్దా.

అందరిలాగే చదువుకునే రోజుల్లో చాలా కలలు కన్నాను! కలల రాకుమారుడు దొరకలేదు. తీరా అందాలరాజు వస్తాడూ.... మందారమాల తెస్తాడూ... జగమే తథాస్తు అంటుందీ అనుకుంటే, అంతా ఎదురు తిరిగింది!

నా స్నేహితురాలు అతని మీద మొదట హక్కులు నావి అంది. అది కావాలంటోందిగా అని



### జరిగిన కథ

పెళ్ళికాని అందమైన సాఫ్ట్‌వేర్ ఇంజనీరు మందారమాల. యూఎస్‌లో అమెకు సంజయ్ పరిచయమవుతాడు. అతడికి సర్వస్వాన్నీ అర్పిస్తుంది. తన లక్ష్యాలు నెరవేరేదాకా పెళ్ళి ఊసెత్తొద్దంటాడు. ఆమె అహం దెబ్బతింటుంది. మందారకు అనురాగ్ పరిచయమవుతాడు. కానీ సంజూని మరువలేకపోతుంది. అఖిలేశ్వరపురం వెళ్ళి సంజూ తల్లికి సేవలుచేసి ఆమెకు స్వస్థత చేకూరుస్తుంది. స్కూలు వాతావరణం మార్చేసి, పిల్లల్ని తీర్చిదిద్ది సంజూ చేయలేని పనిని స్వల్పకాలంలో సాధిస్తుంది మందార. డిఈఓ ప్రశంసలు పొంది నిధులు రప్పించేందుకు మార్గం సుగమం చేస్తుంది. అనురాగ్‌తో పెళ్ళిమాట వదిలేసి శాలినీని తిరిగి మామూలు మనిషిని చేసే బాధ్యతను తన భుజాన వేసుకుంటుంది మందార. అనురాగ్ సహాయంతో శాలినీ దాదాపు మామూలు మనిషిగా మారింది. ఆ తర్వాత....

వదిలేద్దాం అంటే... మనసు ఇది... అంత తేలిగ్గా మాట వింటే ఇన్ని సినిమా కథలెందుకూ? దానికి కళ్ళేలు లేవు... ఇష్టం వచ్చినట్లు తిరుగుతుంది... ఈలోగా అనుకోని ఉపద్రవం... శాలినీ మతి చాంచల్యం... నేను నా జీవితాన్ని అది ఎటు తిరిగితే అటు తిరగనిచ్చాను... ఇలా చేతులు కట్టుకుని ఆదివారం పెళ్ళి చూపులూ, ఫిబ్రవరిలో పెళ్ళీ అంటే, తల ఊపి కూర్చున్నాను. 'నీకిష్టమా?' అని ఎవరూ అడగటం లేదు.

ఈ వయసులో ఇంకా ఇష్టాలేమిటీ? దొరికినదే జీవితం అన్నట్లు ఉన్నారు!

డోర్‌బెల్ మోగింది.

అప్పుడే వచ్చేశారా అనుకుంటూ వెళ్ళి తలుపు తీశాను.

ఎదురుగా తెల్లని లాల్చీలో, గెడ్డంతో, వెచ్చని చిరునవ్వుతో సంజయ్!

"సంజయ్!" అని ఆశ్చర్యంగా, అతని మెడ చుట్టూ నేను చేతులు ఎప్పుడు వేశానో నేనే గమనించ లేదు. అతను నన్ను అమాంతం గాల్లోకి లేపి ఇంట్లోకి తీసుకొచ్చేశాడు.

"ఫోన్ అయినా చెయ్యలేదే?" అతని గెడ్డం కింద తలదూర్చి అడిగాను.

"నువ్విలా ఆశ్చర్యపోవాలనీ..." నా నుదుటి మీద ముద్దు పెట్టుకుని చెప్పాడు.

"శాలినీ ఏదీ?"

"అనురాగ్‌తో హిప్నాటిస్ట్ దగ్గరికి వెళ్ళింది" అన్నాను.

నన్ను గబుక్కున దూరంగా జరిపాడు.

బహుశా అనురాగ్ పేరు వినడం వల్ల అనుకుంట! "మందారా... నీ పెళ్ళిట కదా!

**శాలినీకి పూర్తిగా నయం అయిపోయింది. అమెరికా వెళ్ళిపోవాలని నిర్ణయించుకుంది. ఇంతలో మే పదవతేదీన అనురాగ్‌కి, మందారకి పెళ్ళి ముహూర్తం పెట్టారు. మందార ఒక యాంత్రికమైన బొమ్మలా మారిపోయింది. శాలూ అడిగింది మందారని. నువ్వు అనురాగ్‌ని ప్రేమించి పెళ్ళి చేసుకుంటున్నావా? అని. అందుకు మందార ఏమని సమాధానం చెప్పింది? అనురాగ్‌తో మందార పెళ్ళి జరిగిందా? వాళ్ళు సుఖంగా ఉన్నారా?**



అల్కా చెప్పింది" అన్నాడు.

"సంజయ్... చేసుకోమంటావా?" అడిగాను.

"మందారా... అనురాగ్‌ని చేసుకుంటే నీ జీవితం నిలకడగా ఉంటుంది. మంచి ఉద్యోగం... డాక్టర్ పెళ్ళాంగా హోదా, సంఘంలో పేరూ, ఇలా అల జడులూ, సడెన్‌గా వచ్చే ఉపద్రవాలూ లేకుండా పెళ్ళీ, పిల్లలూ, సంసారం అన్నట్లు సాఫీగా ఉంటుంది" అన్నాడు.

"ఇవన్నీ కాదు... చేసుకోమంటావా?" అడిగాను.

సంజయ్ నా చేతిని తన చెంపకి ఆన్చుకున్నాడు.

"శాలినీకి మనమధ్య జరిగిన విషయం చెప్పేసి, నిన్నే చేసుకుంటానని చెప్పమని నన్ను చాలా ఒత్తిడి చేశావు. అలాగే చెప్తా అన్నాను. కానీ చెప్పలేదు.. ఎందువల్ల అంటావ్?" అడిగాడు.

"శాలినీ తట్టుకోలేదనీ... అది నీకు ఎక్కువ ఫ్రెండ్ కాబట్టీ" అన్నాను.

"కాదు.... ఆ విషయం... మున్నార్‌లో గోడల మధ్యే ఉండిపోవాలి... ఎటువంటి సమయంలో అది ఎవరికీ తెలీకూడదు! నీ జీవితానికి ప్రతిబంధకం కాకూడదు అనుకున్నాను" అన్నాడు.

"అప్పుడే నన్ను వదిలెయ్యాలి అని ప్లాన్ చేశావా?" కోపంగా అడిగాను.

"కాదు... నువ్వు వదిలెయ్యాలి అనుకుంటే నీకు చాన్స్ ఇచ్చాను" అన్నాడు.

నేను దూరంగా జరిగి కూర్చున్నాను. కోపం వచ్చిందని తను గ్రహించాడు.

"మందారా... తాడూ బొంగరం లేదు. గాలి ఎటొస్తే అటు కొట్టుకుపోయే గాలిపటాన్ని... ఈ అద్భుత సౌశీల్యవతికి ఏం ఇవ్వగలను?" అన్నాడు.

"నాటకాల డైలాగులు చాలు... నన్ను వదిలించుకోవాలి అనుకుంటున్నావు... అంతేగా?" అన్నాను.

సంజయ్ నవ్వాడు.

"కరెక్ట్‌గా చెప్పాను కదా?" ఉక్రోషంగా అడిగాను.

నన్ను దగ్గరకి తీసుకుని "ఇప్పుడు చెప్పు... అలా అనిపిస్తోందా?" అన్నాడు.

ఏం చెప్పను? ఆ స్పర్శలో మంత్రం ఉంది!

"నన్ను ఎందుకు ఏడిపిస్తావు?" అని మాత్రం అన్నాను.

"ఆకలేస్తోంది" సడెన్‌గా అన్నాడు.

"అరెరే... నీకు కనీసం కాఫీ ఇవ్వలేదు" అని లేచి కిచెన్‌లోకి వెళ్ళాను.

నేను పరోటాలు చేసి, ఆలూ కూరతో సంజయ్‌కి పెడ్తుంటే, అతను అఖిలేశ్వరపురం విషయాలు చెప్పుకొచ్చాడు.

"బడికి గ్రాంట్స్ వచ్చాయి. కాశీని మళ్ళీ



# వారిని వెయిట్ చేయమంటోంది

"సుబ్రహ్మణ్యం ఫర్ సేల్' సినిమాతో రెజీనా జాతకమే మారిపోయిందంటున్నారు టాలీవుడ్ జనం. నిన్న మొన్నటి దాకా అవకాశాల కోసం ఆమె ఎదురు చూస్తే, ఇప్పుడు ఆమె డేట్ల కోసం దర్శక నిర్మాతలు ఎదురు చూడవలసి వస్తోందట! చేతిలో నాలుగైదు సినిమాలు ఉండడంతో తన డేట్లు కావాలంటే కొంత కాలం వెయిట్ చేయాల్సిందే అంటోందట రెజీనా. యంగ్ హీరోలతో సినిమాలు చేస్తున్న దర్శక నిర్మాతలకు ఆమె మంచి ఆప్షన్ కావడంతో ఎంత కాలమైనా ఆమె డేట్ల కోసం ఎదురు చూద్దామని అనుకుంటున్నారట దర్శకనిర్మాతలు.

పెట్‌స్కాన్ చేయించా... వాడికి నయం అయింది. అమ్మకి కాలూ, చెయ్యీ కొద్దిగా పని చేస్తున్నాయి. రాములూ, పార్వతీ, కాశీ, టీచర్లూ అందరూ నిన్ను అడిగామని చెప్పమన్నారు. శరభయ్యగారు కోమలికి పెళ్ళి ప్రయత్నాలు చేస్తున్నారు! ఎందుకోమరి నన్ను చూస్తే మాత్రం తప్పుకు పోతున్నారు" అని నవ్వాడు.

"హాయిగా కోమలిని చేసుకుంటే బోలెడు ఆస్తీ, పరపతీ వచ్చేవి నీకు!" అన్నాను.

"అసలీ పెళ్ళిళ్ళు ఎందుకు చేసుకుంటారో ఇప్పటికీ నాకు అర్థం కాని ప్రశ్నే.... నీకు అర్థం అవుతుందా మందూ?" నిమ్మకాయ పచ్చడి వేలితో అద్దుకుని రుచి చూస్తూ అన్నాడు సంజయ్.

"ఇలా ఒకత్తి జన్మంతా వండి పెడుతుందనీ" అన్నాను కోపంగా.

"యా... దేరీజ్ పాయింట్! నీ చేతి వంటకి తిరుగు లేదు" అని నవ్వాడు. వత్తుతున్న అప్పడాల కర్రతో ఒక్కటేశాను నెత్తిమీద!

"అరె... కార్టూన్లు అన్నీ అతిశయోక్తులు అనుకున్నాను... నిజంగా మీ ఆడాళ్ళకీ అప్పడాల కర్రకీ అవినాభావ సంబంధం ఉందనుకుంట!" అన్నాడు.

"చాలామంది ఆడాళ్ళకి కొట్టాలనిపిస్తుంది కానీ కొట్టలేరు" అన్నాను.

"ఓహో! అలాగా..." అమాయకంగా అన్నాడు.

"అనురాగ్‌ని చూస్తే కూడా ఇలా కొట్టాలనిపిస్తుందా?" అడిగాడు.

"అనిపించదు" ఠక్కున చెప్పాను.

"చూశావా... ఎంత మంచివాడో?" అన్నాడు.

"అవును... చాలా మంచివాడు!" అన్నాను.

అలాకొట్టాలి అనిపించకపోవడం ఎంత తప్పో చెప్పాలనుకున్నాను. కానీ డోర్‌బెల్ మోగింది.

"వచ్చినట్లున్నారు... వెళ్ళి తలుపు తీశాను.

శాలినీ, దీపూలతో అల్కా లోపలికి వచ్చింది. "అనురాగ్ వాళ్ళ పేరెంట్స్ వస్తున్నారని ఎయిర్‌పోర్ట్‌కి వెళ్ళిపోయాడు. నేను ఆటోలో వచ్చేశా" అంది.

ఆ నిమిషం అనురాగ్ రాకపోవడం, ఎంతో ఆనందంగా అనిపించింది!

చెయ్యి కడుక్కుని సంజయ్ బయటికి వచ్చాడు.

శాలినీ ఒక్కసారిగా 'సంజూ' అంటూ వెళ్ళి రెండు చేతులూ అతని మెడ చుట్టూ వేసి, చిన్న పిల్లలా గట్టిగా కావలించుకుంది!

నా కళ్ళ ముందే, అతను దాన్ని దగ్గరకి తీసుకుని, వీపు నిమురుతూ "హౌ ఆర్ యూ శాలూ?" అన్నాడు.

"నువ్వు ఎందుకు వెళ్ళిపోయావ్? నీతో మాట్లాడను పో!" అది ఏడుస్తోంది.

"ఇంకెప్పుడూ వెళ్ళిపోను.... సరేనా?" ఆమెని బుజ్జగిస్తున్నాడు.

అలా ఆ దృశ్యం బొమ్మలా చూస్తూ నిలబడ్డాను.

ఇందాక నేనూ అలాగే అతను నా సొంతం అనుకుని గారాలు పోయాను. శాలినీ పరిస్థితి తెలిసినా, మనసులో కలుక్కుమంది!

"శాలూ నీకు తగ్గగానే మనం అమెరికా వెళ్ళిపోతున్నాం... నిజం" అని సంజయ్ చెప్తున్నాడు.

నేను అక్కడ నుండి తప్పుకున్నాను. వంట గదిలోకి వెళ్ళి వంట చేస్తున్న అల్కాకి సాయం చేస్తూ ఉండిపోయాను.

ఎందుకో మనసంతా కొడిగడుతున్న దీపం వాసన వేస్తోంది! తెలుసు... ఇంక ఈ వత్తి వెలగదు.. చమురు అయిపోయిందని... అయినా ఎందుకీ ఆరాటం?

నా భుజం మీద అల్కా చెయ్యి పడింది! ఆమె కళ్ళు ఎంతో దయని వర్షిస్తున్నాయి! "ఒద్దు... దయా... సానుభూతీ వల్ల నాకు ఏమీ ఒరిగేది లేదు... వాటితో ఎవర్నీ శాసించలేను.. బంధించలేను" అని అరవాలనిపించింది.

శాలినీకి సంజయ్ కబుర్లు చెప్తుంటే, రోజూ ఆకలి లేదనీ తిననని పేచీలు పెట్టేదల్లా బుద్ధిగా తినేసి "అమ్మపెట్టిన ఆవకాయ నాకు వెళ్ళేటప్పుడు ఓ బాటిల్‌లో ఇవ్వు" అంది.

"వీ.వీ.ఎస్. వాళ్ళు నన్ను మళ్ళీ జాబ్‌లోకి తీసుకుంటారంటావా సంజూ?" అని అడిగింది.

"నేను నీకు ప్లేస్‌మెంట్ చూస్తా... వర్రీ అవకు!" సంజూ హామీ ఇచ్చాడు.

తరువాత దీపూతో సంజూ బాల్ ఆడుతుంటే, శాలినీ చప్పట్లుకొడుతూ ఉత్సాహంగా కనిపించింది! అది నాకు చెందని ప్రపంచంలా అనిపించింది!

అమ్మ దగ్గర నుండి ఫోన్ వచ్చింది.

"రేపు అనురాగ్ తల్లిదండ్రులు వస్తున్నారు... నువ్వు ఎన్ని గంటలకి వస్తున్నావని?.."

"ప్రొద్దుటే వస్తా" చెప్పాను.

ఆ రాత్రి ఒంటరిగా బాల్కనీలో ఉయ్యాలలో కూర్చుని ఉన్న నా దగ్గరకి సంజయ్ వచ్చి నా పక్క కూర్చున్నాడు.

నేను గబుక్కున లేచాను.

"అదేం?" అన్నాడు.

"వెళ్ళి పడుకోవాలి. ప్రొద్దుటే అనురాగ్ వాళ్ళ అమ్మా నాన్న వస్తున్నారు. మా ఇంటికెళ్ళాలి" అన్నాను.

"ఓ!"

ఆ మసక వెలుతురులో అతని మొహంలో ఏదో పోగొట్టుకున్న ఫీలింగ్ చూడాలని ఆశ పడ్డాను!

కానీ, అతను "కాసేపు కూర్చో మందూ... వెళ్ళొచ్చులే... నేను తీసుకెళ్ళి దింపుతాగా!" అన్నాడు.

"అనురాగ్ చాలా మంచివాడు. నన్ను ఎప్పుడూ హర్ట్ చెయ్యలేదు!" అన్నాను.

"అవును" అన్నాడు. నేను ఆశించిన రియాక్షన్ లేదు.

"ఎవరి జీవితంలో మనం ఆఖరి ప్రయారిటీనో వారి జీవితంలో మనం ఉండకూడదు.." అన్నాను.

"ఎన్ని ప్రయారిటీలుంటాయీ సాధారణంగా?" అన్నాడు.

"నీతో వితండవాదం నేను చెయ్యలేను. నా లైఫ్ ఇప్పటికైనా ఒక దగ్గర కుదురుకోనీ... నీలా గాలికి కొట్టుకుపోయే..." అని ఉక్రోషంగా ఆగాను.

"అరెరే.. మర్చిపోయాను... చూడు! నువ్వు గాలికి కొట్టుకుపోయే... అంటే గుర్తొచ్చింది... కాశీ నీ కోసం ఇది పంపించాడు.." అని జేబులోంచి చిన్న అట్టపెట్టెతీసి నాకు అందించాడు. దానిలో గులాబీ రేకు ఉంది... చిన్నభూతద్దం తీసి ఇచ్చి "చూడు" అన్నాడు. భూతద్దంలో చూస్తే నా కారికేచర్ ఉంది! ఎంతో ముచ్చటగా అనిపించింది.

"గులాబీ రేకు మీదా?" మురిసిపోతూ అన్నాను. అప్పటిదాకా ఉన్న ఉక్రోషం పోయింది.

"నువ్వు గులాబీ రేకు కన్నా సున్నితం కాబట్టి అలా గులాబీ రేకు సెలెక్ట్ చేసుకున్నాడు" అన్నాడు.

"కాశీకి థాంక్స్ చెప్తాను పొద్దుటే" అన్నాను అనాలోచితంగా కూర్చుంటూ.

"నీ పెళ్ళికి తీసుకొస్తాలే... అవునూ.... నేను ఇండియాలో ఉండగానే చేసుకుంటావా పెళ్ళి?" అడిగాడు.

చెంపమీద ఈడ్చికొట్టినట్లు ఫీలయ్యాను.

"గుడ్‌నైట్" లేచి వెళ్ళిపోబోయాను మళ్ళీ. నా చెయ్యి పట్టుకున్నాడు.

"నీకా అర్హత లేదు!" కోపంగా అన్నాను.

"రియల్లీ?" గట్టిగా గుండెల మీదకి లాక్కున్నాడు.

"నీ ఉద్దేశం ఏమిటీ? నేను ఇంకొకరి భార్యని

కాబోతున్నాను" ఏ మాత్రం విడిపించుకోకుండా అన్నాను.

"నువ్వు సన్యాసివా?.... నాకంత నిగ్రహం లేదు. వదిలెయ్" అన్నాను.

వెంటనే వదిలేశాడు!

కొన్ని మాటలు అన్నందుకు జన్మంతా విచారించేట్లు చెయ్యడంలో ఈ మగాళ్ళున్నారే! సిద్ధహస్తులు!

"పిల్లికి చెలగాటం... ఎలుకకి ప్రాణసంకటంలా ఉంది తెలుసా నా పరిస్థితి!" అన్నాను.

"నన్నేం చెయ్యమంటావ్?" అడిగాడు.

"నువ్వు చెప్పు... నన్నేం చెయ్యమంటావో?" అన్నాను.

"నీకు మంచి ఫ్యామిలీ, డాక్టర్ భర్త అమర్చిన జీవితం, అన్నింటికన్నా ముందు నిన్ను ప్రాణంగా ప్రేమిస్తున్నవాడు ఒకవైపూ.... ఇంకో వైపు తాడూ బొంగరం లేనివాడూ... ఈ రోజు అమెరికాలో అఘాయిత్యానికి గురైన స్నేహితురాలి బాధ్యత అంటాడు. రేపు ఎవరో అనాథ పిల్లాడికి క్యాన్సర్ ట్రీట్‌మెంట్ అంటాడు. తలసేమియా పిల్లలంటాడు. బడి అంటాడు... ఆశ్రమం అంటాడు.. అప్పులంటాడు.. ఎటు గాలివీస్తే అటు కొట్టుకుపోయే గాలి పటం లాంటి వాడు... ఇద్దరిలో ఎవరు కావాలంటే నిన్ను...

"ఊ.... అంటే?" ఉక్రోషంగా అడిగాను.

"బుద్ధి లేకుండా రెండోదే అంటావు.... అని తెలుసు! కానీ నేనేం ఇవ్వగలను నీకు?" అన్నాడు.

"తెలీని వాడికి ఏదైనా చెప్పచ్చు... కానీ అన్నీ తెలిసిన వాడికి ఏమీ చెప్పలేం సంజయ్... నన్ను కాసేపు కవ్వించి ఆడుకున్నావు... నీకు అప్పుడూ తెలుసు... నీ జీవితం ఇదని... ఇప్పుడూ తెలుసు! తెలియనిదల్లా నాకే... పిచ్చిమొద్దుని... అని వెళ్ళిపోయాను.

ఆ రాత్రి అల్కా పక్కన పడుకున్నాను కానీ మళ్ళీ అతను వస్తాడనీ... ఓదారుస్తాడనీ ఎంతో ఆశగా ఎదురు చూశాను!

నా కన్నీళ్ళు దిండుని తడిపెయ్యడం మినహా ఆ రాత్రి కొత్తగా జరిగిందేమీ లేదు!

●●●

"మేము కొత్తగా చెప్పేదేం ఉందీ? మా అనూకి ఇష్టమైతే.. మాకూ ఇష్టమే! శృతి మా అన్నగారి అమ్మాయి... ఆల్రెడీ మీ ఇంట్లో సభ్యురాలైంది... మీ కుటుంబం గురించి ఇంతకన్నా ఏం తెలియాలి?" అన్నాడు అనురాగ్ తండ్రి.

అమ్మ వద్దంటే తగిలించిన ముత్యాల బుట్టలు చెవులకి బరువుగా వేళ్లాడ్తున్నాయి. కట్టుకున్న ఆర్గండీ చీర. ఎంత పలుచగా ఉన్నా బరువనిపిస్తోంది.

"అయితే ఎంగేజ్‌మెంట్‌కి డేట్ ఫిక్స్ చేసుకుందాం" నాన్న ఉత్సాహంగా అన్నారు.

"అన్ని ఫార్మాలిటీస్ అవసరం అంటారా అంకుల్?" అనురాగ్ అడిగాడు. "డైరెక్ట్ పెళ్ళి అయితే బావుంటుందిగా?"

"నేను ఒక్కమాట కూడా మాట్లాడకుండా ఇవన్నీ పట్టనట్లు నిమిత్త మాత్రురాలిలా కూర్చున్నాను.

వాళ్ళల్లో వాళ్ళే కలగాపులగంలా మాట్లాడుతున్నారు. చివరికి మే పదిన పెళ్ళి అని నిర్ణయించేశారు!

"మందారా ఏవీ మాట్లాడవేం?" అనురాగ్ అడిగాడు.

"నీతో ఒంటరిగా మాట్లాడాలి" అన్నాను.

"ఇప్పటిదాకా మీ ఇద్దరూ మాట్లాడుకోనే లేదా అయితే?" వాళ్ళ అమ్మ నవ్వింది.

"కమ్ ఆన్..." అనురాగ్ లేచి నిలబడ్డాడు.

## విడాకులిచ్చినా సరే...

'సర్ మీరు నాకు విడాకులు ఇచ్చినా ఫర్వాలేదు. నేను మాత్రం ఎప్పుడూ మీ సంతోషాన్నీ, సుఖసంతోషాలను కోరుకుంటాను' అంటూ ట్వీట్ చేసింది సమంత. సమంత ట్వీట్ చూసి చాలా మంది నోరు వెళ్ళబెట్టారట! సమంతకి పెళ్ళే కాలేదు. ఇక విడాకుల సంగతి ఏమిటని? కొందరు జుట్టు కూడా పీక్కున్నారట! ఇంతమందిని ఇన్ని రకాల ఇబ్బందులకు గురిచేసిన సమంత అసలు ఆ ట్వీట్ ఎందుకు చేసిందంటే... మురుగ నిర్మాణంలో కోలీవుడ్‌లో ఓ సినిమా చేసింది. ఆ సినిమా టీం మొత్తం సమంతకు తెగ నచ్చేశారు. ఎంతగా నచ్చారంటే, షూటింగ్ చివరి రోజు కంట నీరు కూడా పెట్టుకుంటూ సెట్‌లోంచి వెళ్ళిపోయింది. ఇటీవలే ఆ చిత్రనిర్మాత మురుగన్ పుట్టినరోజు జరిగింది. ఆ సందర్భంగా ఆ ట్వీట్ చేసింది. విడాకులంటే సమంత ఉద్దేశం సినిమా పూర్తవడం అన్నమాట! మొత్తానికి తన ట్వీట్‌తో సమంత అందరినీ ఒక్కసారిగా కన్ఫ్యూజ్ చేసి పారేసింది.



నేను లేచి అతని వెంట బయటకొచ్చాను అనురాగ్ కారు తీశాడు.

"ఎక్కడి కెళ్దాం? కాఫీ డే?" అడిగాడు.

"ఊ..." తల ఊపాను.

ఇద్దరం ఎదురెదురుగా కూర్చున్నాకా "టూ కపాచినో" అని ఆర్డర్ చేశాడు.

"చెప్పు" అన్నాడు.

"ఐ యామ్ నాట్ వర్జిన్" అన్నాను.

అనురాగ్ కాఫీ కప్పు వైపూ, నా వైపూ చూసి "షుగర్ ఎంత?" అన్నాడు.

"అనురాగ్... ఈ మాట చెప్తున్నానని నేను లూజ్ క్యారెక్టర్‌డ్ అనీ అనుకోవద్దు..." అన్నాను.

"మందారా... నువ్వు చెప్పావు... చెప్పకపోతే నాకు తెలీదు.. నా క్యారెక్టర్ నువ్వు అడగలేదు! అదే ఈ దేశంలో ఆడపిల్లల దౌర్భాగ్యం! క్యారెక్టర్ అనేది ఆడదానికే సంబంధించిన విషయం అనుకుంటారు" అన్నాడు.

"నీకు ఇంతకన్నా వివరాలు అవసరం లేదా?" అడిగాను.

"లేదు" అన్నాడు.

"అనురాగ్ నీ అంత మంచివాణ్ణి నేను భరించలేను" కన్నీళ్ళొచ్చాయి.

టిష్యూ ఇచ్చాడు.

"ఐ నో... ఇట్స్ సంజయ్" అన్నాడు.

అతనివైపు ఆశ్చర్యంగా చూశాను.

"పెద్దవాళ్ళు ముహూర్తాలు పెడ్తున్నారు. నాకు నువ్వంటే ఇష్టం... నీకు నేనంటే ఇష్టమా కాదా? అది చెప్పు చాలు!" అన్నాడు.

కాఫీలో షుగర్ కలుపుతూ, ఆ వలయాలు చూస్తూ ఉండిపోయాను.

●●●

శాలినీతో వందనా రాజగోపాల్ విడిగా మాట్లాడింది.

"గ్రేట్! షీ ఈజ్ ఆల్‌మోస్ట్ నార్మల్" అంది.

నేనూ సంజయ్ ఆనందంగా చూశాం.

"తను యూ.ఎస్. వెళ్ళిపోయి జాబ్‌లో చేరతానంటోంది. ఫర్వాలేదా?" అడిగాడు సంజయ్.

"అబ్‌సల్యూట్లీ నో ప్రోబ్లెం" అని ఆవిడ కొన్ని మెడిసిన్స్ రాసిచ్చింది.

"ఇదంతా మందారమాల గారి వల్లే.. ఐ థింక్ షీ హేడ్ హార్డ్ టైమ్స్" అంది.

"మందార ఏదైనా చెయ్యగలదు.. మా ఊళ్లో రెండు వారాలుండి, టీచర్స్‌నీ, పిల్లల్నీ మోటివేట్ చేసి వండర్స్ క్రియేట్ చేసింది... బెడ్‌లో పక్షవాతంతో పడి ఉన్న మా అమ్మని నడిపించింది. కానీ... మా మందూకి తన పవర్ తెలీదు!" సంజయ్ నవ్వుతూ అన్నాడు.

ఈ పొగడ్తలా నేను ఆశించింది అతని నుండి అన్నట్లు చూశాను.

"మీ స్నేహం చూస్తుంటే, ఈ లోకం ఇంకా కాస్త మంచిగా ఎందుకుందో అర్థం అవుతోంది సంజయ్... శాలినీ కోసం నువ్వు ఎంత టైం, ఎంత కెరీర్ వదిలేసుకున్నావో నాకు తెలుసు! అలాగే మందార... ఇలా కొంతమంది అయినా అనుకోకపోతే ఈ సమాజం ఏమైపోతుందీ?" అంది వందన.

"నేనంత గొప్పదాన్ని కాదు డాక్టర్... నేనేం చేసినా సంజయ్ పీస్‌ఫుల్‌గా ఉండడం కోసమే చేశాను" అన్నాను.

"అఫ్‌కోర్స్... ఇలాంటి గొప్ప స్నేహితురాలిని

పొందినందుకు సంజయ్‌ని అభినందించాల్సిందే మరి" అందావిడ.

"అనురాగ్‌తో నీ పెళ్ళట కదా!" శాలినీ నా గదిలో కొచ్చి అకస్మాత్తుగా అడిగింది.

"అవునే" అన్నాను.

నన్ను గట్టిగా కౌగలించుకుంది. ఆ తర్వాత "నువ్వు అతన్ని ప్రేమించావా?" అడిగింది.

"పెద్దవాళ్ళు చూశారు" అన్నాను.

"ఓ! గుడ్... ఐ యామ్ సో హ్యాపీ" అంది.

"నువ్వు ఇలాగే హ్యాపీగానే ఉండాలి" అన్నాను.

శాలినీ కళ్ళు కిందకి వాల్చేసి "ఊ" అంది.

"నీకు నేనేం ఇవ్వగలనూ? నువ్వు నా కోసం ఉద్యోగం కూడా మానేశావు... ఎంతో చేశావు... ఐ ఓ యూ సో మచ్" అంది.

"నువ్వేం ఇవ్వఖ్ఖర్లేదు... ఇందాకా అన్నావే ఐ యామ్ హ్యాపీ అనీ... అలా హ్యాపీగా ఉండు చాలు" అన్నాను.

"మందారా... సంజూ గురించి నీ అభిప్రాయం ఏవిటీ? అతను ఇలాగే పిచ్చివాళ్ళనీ, అనాథ పిల్లల్నీ చూసుకుంటూ లైఫ్ గడిపెయ్యాలా?" అంది.

ఒకనాడు తన పెళ్ళి గురించి నన్ను మాట్లాడమని అది అడగడం, తండ్రిని పిలిపించడం గుర్తొచ్చింది! అన్నీ సజావుగా జరిగి ఉంటే ఈ పాటికి వాళ్ళ పెళ్ళి అయి ఉండేదేమో!

"సంజయ్‌కి నువ్వు ఉన్నావుగా?" అడిగాను.

"మందారా... నీ స్వార్థం నువ్వు చూసుకుని, సంజయ్‌ని నాలాంటి మతిలేని దానితో వదిలేసి వెళ్ళిపోతున్నావ్ కదూ!" అంది.

"శాలూ..." అన్నాను ఆశ్చర్యంగా.

"లోకం తీరే అంత! నువ్వూ అంతే... అందరూ అంతే కదా?" అంది.

ఇది తెలివిగా మాట్లాడుతోందా? పిచ్చిగా మాట్లాడ్తోందా? నాకు అర్థం కాలేదు.

హఠాత్తుగా నన్ను కౌగలించుకుని వెక్కివెక్కి ఏడ్చింది. నాకు తెలిసింది. నువ్వూ సంజూ ప్రేమించుకున్నారని... మీ ఇద్దరూ కలిసి మున్నార్ వెళ్ళారనీ... నేను మధ్యలోకి రాకపోతే ఈపాటికి మూడేళ్ళ బాబు ఉండేవాడు మీకు! నేను మీ ఇద్దరి జీవితం అస్తవ్యస్తం చేసేశా... అయినా నన్ను ఓపిగ్గా భరించారు! పగలూ రాత్రీ సంజయ్ నన్ను మామూలు మనిషిని చెయ్యడానికి కన్నతల్లిలా పాటుపడ్డాడు. నా వల్ల సంజూ నీకు దూరం అయ్యాడని కోపం పెట్టుకోకుండా నేను బాగుపడాలని, అందరినీ ఎదిరించి, నువ్వు పోరాడావు! మీ ఇద్దరూ ఇంత గొప్పవాళ్ళైతే... మరి నేనేనా అంత అల్పురాలినీ? స్వార్థపరురాలినీ? మిమ్మల్ని వేరుచేసి ఇంకా పాపం మూట గట్టుకోనా?... చెప్పవే? ఈ గిల్ట్ నా జీవితం అంతా మోస్తూ తిరగనా? నాకు మీరు వేసే శిక్షా ఇదీ?"

"శాలూ...." అన్నాను. ఏం చెప్పాలో నాకు అర్థం కాలేదు.

"నీకు డబ్బూ, హోదా, ప్రేమా, రక్షణా, ఆస్తీ ఇవన్నీ ఇచ్చే భర్తా, సెక్యూరిటీ గార్డు అక్కర్లేదు. సంజయ్ చాలు! అతను లేకుండా నువ్వు ఆనందంగా ఉండలేవు. ఉండవు... నా మాట విను... అనురాగ్‌తో నేను మాట్లాడ్తాను. అతను అర్థం చేసుకుంటాడు! అదే ముహూర్తానికి నువ్వు సంజూని పెళ్ళిచేసుకో... ఆ పిచ్చివాడికి తెలీదు.. వాడేం పోగొట్టుకుంటున్నాడో... అతనికి పోయాక తెలుస్తుంది!" అంది.

శాలినీ ఒకప్పటి నా స్నేహితురాలిలా మాట్లాడింది! షీ ఈజ్ బ్యాక్... ఎస్స్! షీ ఈజ్ బ్యాక్!

అది నాకు ప్రపంచంలో అన్నింటికన్నా ఎక్కువ ఆనందం కలిగించిన విషయం! అల్కా ఈ నిజాలన్నీ దానికి చెప్పేసినందుకు కాస్త అలకొచ్చినా క్షమించేశా!

●●●

నా సామాన్లు కొన్ని నీ దగ్గర ఉండిపోయాయి... పంపించవూ?

నువ్వు మొదటిసారి నన్ను ముట్టుకున్నప్పుడు నీ వేళ్ళకి అంటిన నా ప్రేమోన్మత్త మరకలు అంటిన నా చీరచెరగు గుసగుసలు!

వెన్నెల రాత్రుల్లో నా మధుర స్మృతులు సగం తడిసి సగం ఎండి నీ చెవుల్లో పాడిన సరిగమలు!

నగ్నంగా మనం పైన కోరికా, క్రింద జీవితం పరుచుకుని పడుకున్నప్పటి భావప్రాప్తుల అసంఖ్యాక జ్ఞాపకాల పుటలు...

నా సామాన్లు నీ దగ్గర కొన్ని ఉండిపోయాయి... పంపించెయ్యవూ?

నువ్వు లేనప్పుడు చిరునవ్వుల్నీ, ఉన్నప్పుడు కాలాన్నీ పోగొట్టుకునే మాయాదండం!

తిరిగి ఇచ్చెయ్యవూ?

నీ స్మృతులు లేని మృతకళేబరాన్ని, ఓసారి నీ మృణ్మయ పాత్రలోని అమృతాన్ని చిలకరించి తిరిగి బ్రతికించే ఆ క్షణాలు!

నాకు తిరిగి ఇచ్చెయ్యవా?

నా సామాన్లు నీ దగ్గర కొన్ని ఉండిపోయాయి.. పంపించవూ?"

సంజయ్‌కి నేను రాసిన ఆఖరి ప్రేమలేఖ ఇదే!

●●●

తెల్లవారు జామున కిర్ర్ర్‌మని మోగుతోంది ఫోన్.

"అబ్బా... అప్పుడే తెల్లారిందా?" అనుకుంటూ ఫోన్ తీశాను.

"ఇంకా నిద్రలేవలేదా అమ్మగారూ? అవతల నా కొడుకు గ్రాడ్యుయేషన్ సెర్మనీ... మీరు ఇంకా టికెట్ కొనుక్కున్నారా లేదా? నీ మొగుడేదో హోమ్ ఫర్ ది ఏజ్డ్ పెడ్తున్నాడట, నిజమేనా? నువ్వు ఆయనకి తగిన ఇల్లాలివే... నిన్ను అనుకుని ఏం లాభం? అమెరికా ఎప్పుడు బయల్దేరుతున్నారు? ముందు అది చెప్పు?" గొడవగా అరుస్తోంది శాలినీ.

"అబ్బా... నువ్వు మాట్లాడనిస్తే కదే నన్నూ" అంటున్నాను.

"ఇదిగో కాశీ మాట్లాడతాడుట.." అని ఫోన్ వాడికిచ్చేసింది.

"నా గ్రాడ్యుయేషన్ సెర్మనీకి మీరు వస్తున్నారా? అమ్మ ఈజ్ ఏంగ్రీ! సంజూ బాబూతో మాట్లాడాలి.. ప్లీజ్ వేక్ హిమ్ అప్ పిన్నీ" అంటున్నాడు.

"సంజూ... సంజూ.... నీ దత్తపుత్రుడు లైన్‌లో ఉన్నాడు ఇదిగో..." అని ఫోన్ ఇచ్చేశా.

సంజూ నిద్రలో "కాశీ నాన్నా... వస్తాం రా.. వస్తాం... ఇదిగో మీ పిన్ని హోం ఒకటి తగిలించింది నాకు... ఆ పనుల్లో బిజీగా ఉండీ... సరే... సరే... త్రిపుర లేచింది.. దాని గొంతు వింటావా?" అని మా ఐదేళ్ళ పాపకి ఫోన్ ఇచ్చేశాడు.

"హాయ్ అన్నా... హౌ ఆర్ యూ?" అని ముద్దుముద్దుగా మాట్లాడ్తుంటే,

"నా తల్లి... మా అమ్మ" అని సంజూ దాన్ని ముద్దాడుతున్నాడు.

ఈయనకేం నిద్ర మంచం మీద నుండే ఎన్ని కబుర్లన్నా చెప్తాడు... నేను స్కూల్‌కి వెళ్ళాలి.... అత్తయ్యకి వంటలో హెల్ప్ చెయ్యాలి... ట్రావెల్ ఏజెంట్‌తో మాట్లాడాలి... కాశీని సూట్‌లో చూడాలి... అబ్బో... ఎన్నెన్ని పనులో...

సంజయ్ మాత్రం నా చుట్టూ తన ప్రపంచాన్ని విస్తరించి, హాయిగా చిద్విలాసంగా, చిన్నదానితో "గుమ్మాడమ్మా గుమ్మాడీ... గోగులు పూచే గుమ్మాడీ" అని ఆడుకుంటున్నాడు.

ఇద్దర్నీ మురిపెంగా చూసుకున్నాను.

(అయిపోయింది)

email:balaramanee@gmail.com



**రేజర్ బ్లేడును కూడా కరిగించ గలిగినంత శక్తివంతమైన ఆమ్లద్రావణాలు మన ఉదరంలో ఉన్నాయి.**

